ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, మార్చి 28, 2008

**12** వ శా. స. XIII స. వాల్యూం -- **VI** నంబరు -- **2**

శక సంవత్సరము – **1930**, చైత్రం – **8**

**FRIDAY, THE 28TH MARCH, 2008**

**12 L.A. XIII S. VOL-- VI No. - 2**

**8 - Chaitra, 1930 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | ః | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ గురునాథ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి.ఎల్. నర్సింహారావు |
| | | శ్రీమతి వి.ప్రభ |
| | | శ్రీమతి వై. వెంకటరమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
(పదమూడవ సమావేశము ః ముప్పది రెండవరోజు)
శుక్ర వారము, మార్చి **28, 2008**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్పవ్యవధి ప్రశ్నలు

4. సభా సమక్షములో ఉంచిన పత్రములు

5. ప్రకటన

   1. నక్షత్రపు గుర్తుగల, గుర్తులేని మరియు స్వల్పవ్యవధి ప్రశ్నలను సభాసమక్షమున పెట్టుట గురించి

   2. సభా సమక్షములో పెట్టబడిన ప్రశ్నలు, 344 మరియు 74 నిబంధనలకు సంబంధించి గౌరవ సభ్యులకు సంబంధిత మంత్రులు నేరుగా సమాధానములు పంపుట గురించి

6. ప్రభుత్వ బిల్లులు

   1. 2008, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు

   (2008/ఎల్.ఎ.బిల్లు నెం.21)

   మరియు

   2. 2008, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (నెం.2)

   (2008/ఎల్.ఎ.బిల్లు నెం.22)(ఆమోదించబడినవి)

7. ప్రకటన

సభ్యులకు వర్కింగ్ లంచ్ ఏర్పాటు గురించి

8. ప్రభుత్వ బిల్లులు (కొనసాగింపు)

9. ప్రకటన

అవిశ్వాస తీర్మానంపై చర్చ నిమిత్తం శాసనసభ సమావేశాలను పొడిగించడం గురించి

10. ప్రభుత్వ బిల్లులు (కొనసాగింపు)

----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR SPEAKER: You are loaded with agenda today.

Adjournment motions have been received today. Adjournment motion given notice of by Sri Nara Chandrababu Naidu Garu and others regarding alleged large scale corruption in allotment of lands, mining lands and projects and alienation of High Court lands causing inconvenience to the common man, is disallowed.

Adjournment motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding alleged non-recognition of village servants belonging to S.C., S.T., B.C. and minorities as Class-IV employees and non-payment of minimum wages to them, is disallowed.

Adjournment motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding issuance of white ration cards to the eligible pink card holders and to issue white ration cards to all the eligible persons and also to enhance the income limit up to Rs.60000/- per year, is disallowed.

Adjournment motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding alleged negligent attitude of the Central Government in assisting the State Government in all fields with particular reference to the supply of gas, is disallowed.

Adjournment motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding payment of compensation to the ryots who lost their crops and gardens during the recent untimely heavy rains in the State, is disallowed.

Adjournment motion given notice of by Sri Gummadi Narsaiah Garu regarding construction of many major industrial corridors in coastal areas, is disallowed.

Hon'ble Members, today there is Appropriation Bill. All the aspects which you wanted to raise through adjournment motions can be covered in the discussion on Appropriation Bill. Kindly avail of that opportunity.

(తెలుగుదేశం, సీపీఐ మరియు సీపీఎమ్(ఐ) పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కొణిజేటి రోశయ్య: నాకు కళ్లు సక్రమంగానే ఉన్నాయి. పైకి వెళ్లలేదు. మీకు కళ్లు పైకి వెళితే, సరిదిద్దుకొని క్రిందకు చూడండి. నాకు అన్నీ సవ్యంగా ఉన్నాయి. సమయం వచ్చినప్పుడు మీరు ఏమి మాట్లాడుతున్నారో, ఏమి జరిగిందో అన్నీ అక్షరాలతో సహా చెపుతాను. మీరు నోరు జారి మాట్లాడిన మాటలు మీకే తగులుతాయి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు, రోశయ్య గారూ మీరు ఏమి మాట్లాడుతున్నారో తెలుస్తోందా అంటూ అరవ సాగారు. )

మిస్టర్ స్పీకర్: అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో ఇచ్చిన దానిని అప్రాప్రియేషన్ బిల్లులో టేక్ అప్ చేద్దాం.

(తెలుగుదేశం, సీపీఐ మరియు సీపీఎమ్(ఐ) పార్టీ సభ్యుల నుండి తిరిగి అంతరాయం)

శ్రీ కొణిజేటి రోశయ్యః అధ్యక్షా, తమరు నోటీసు చేశారు. సభ మొత్తం నోటీసు చేస్తుంది. నేను నోరు కూడా విప్పలేదు. దయాకర్ రావుగారు రోశయ్య గారికి కళ్లు కనపడవు, కళ్లు పైకి పోయినట్లు ఉన్నాయని చేతులతో కూడా చూపించారు. నాకు చూపు సరిగా లేదని నన్ను కూర్చోమంటారా? నాకు కళ్లు సవ్యంగా ఉన్నాయి. చూపు సవ్యంగా ఉంది. మీలో ఎవరికయినా కళ్లు సరిగా లేకపోతే సరిదిద్దుకోమన్నాను. సభలోకి వచ్చీ రాగానే ఎందుకు అలా మాట్లాడతారు? సభలోని సభ్యులందరికీ, అందరి సంగతీ కనిపిస్తోంది.

మిస్టర్ స్పీకర్ః జనార్థన్ రెడ్డి గారూ, you will get ample opportunity. అప్రాప్రియేషన్ బిల్లు స్టార్ట్ కాగానే మీకు అవకాశం ఉంటుంది. ఆఫ్టర్ క్వొశ్చెన్ అవర్ మనం టేక్ ఆప్ చేద్దాం. నోముల నర్సింహయ్య గారూ, చాడా వెంకట రెడ్డి గారూ మీకు నేను చెప్పాను. ఈ రోజు అప్రాప్రియేషన్ బిల్లు కాబట్టి, దాని మీద మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఏవయితే ఉన్నాయో, you can take up in Appropriation Bill. మీరు వివరంగా చర్చించాలి. మీరు ఇచ్చిన వివరాలను బట్టి మినిష్టర్ గారు స్పందిస్తారు. అప్రాప్రియేషన్ బిల్లు వచ్చినప్పుడు మీరు అన్ని అంశాల మీద వివరంగా మాట్లాడండి. Please don't waste time.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్)ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఫైల్ పెట్టమని చెప్పినా మంత్రిగారు ఫైల్ పట్టడం లేదు.

శ్రీ పి.కేశవ్(ఉరవకొండ)ః అధ్యక్షా, రక్షకులే భక్షకులవుతున్నారు.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**L.A.Q.No.9446**

MR.SPEAKER: Q.No.9446 has been withdrawn at the request of the Member.

Today, technically it is supposed to be the last day. The matters you raised under adjournment motions are all very serious matters. You can discuss them in the Appropriation Bill. Immediately after Question Hour, we can take up if you all agree. Kindly cooperate. You are losing time.

ఉ.8.40

## జంపని సమీపంలోని ఎస్.వి.ఆర్. చక్కెర కర్మాగారం విక్రయం

ప్రశ్న నెం.282(9402 ఎల్)

సర్వశ్రీ డి. నరేంద్ర కుమార్(పొన్నూరు), కె.బలరామకృష్ణమూర్తి(అద్దంకి), వి. నరేందర్ రెడ్డి(మహబూబాబాద్), కె. అచ్చెన్నాయుడ్(హరిశ్చంద్రాపురం), పి. నారాయణస్వామి నాయరం(భోగాపురం), కె.సుబ్బారాయుడు(నర్సాపూర్) – గౌ.సహకార శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) గుంటూరు జిల్లాలోని జంపని వద్ద ఎస్‌విఆర్ చక్కెర ఫ్యాక్టరీ విక్రయానికి సంబంధించి విక్రయ ఒప్పందం కుదుర్చుకున్న విషయం వాస్తవమేనా?

(ఆ) కొనుగోలు చేసిన కంపెనీ ఈ ఫ్యాక్టరీని ఒక సంవత్సరానికి పైగా నడిపిన తరువాత, విరమించుకున్న విషయం కూడా వాస్తవమేనా?

(ఇ) కంపెనీ చెల్లించదగిన నష్టపరిహారానికి సంబంధించి, పూర్తి చేయాల్సిన ఇతర లాంఛనాలకు సంబంధించి మంత్రి మండలి ఉప సంఘం ఏదేని నిర్ణయం తీసుకోవడం జరిగిందా?

(ఈ )అయితే, ఉప సంఘం చేసిన సిఫార్సులు ఏమిటి?

(ఉ)సదరు సిఫార్సులను అమలు చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**సహకార శాఖ మంత్రి (శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్):**

(అ) అవునండీ

(ఆ) అవునండీ. 2002లో రిట్ పిటీషన్ నెం.8766 విషయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన 25-02-2003 తేదీ గల తమ తీర్పులో, 1964 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 12-ఎ విభాగం కింద సహకార ఫ్యాక్టరీలను ప్రయివేటీకరించేందుకు నిర్ణయం తీసుకునే ప్రక్రియనంతటిని కొట్టివేస్తూ, తీర్పు ఇచ్చిన కారణంగా ఈ లావాదేవీ నుండి జెఎస్‌సిఎల్ విరమించుకున్నది.

(ఇ, ఈ ) ఎన్‌విఆర్ చక్కెర ఫ్యాక్టరీలలోని ఉద్యోగులకు సంబంధించిన రిటేయిన్ అలవెన్సు నిమిత్తం రూ. 29,29,068/-ల మొత్తాన్ని ఎన్‌విఆర్ చక్కెర ఫ్యాక్టరీ నుండి జెఎస్‌సిఎల్ తీసుకున్న బిస్ షుగర్ అండ్ స్టోర్ప్స్ విలువను జెఎస్‌సిఎల్ నుండి రికవరీ చేయాలని మంత్రివర్యుల బృందం 8-2-2005వ తేదీన జరిపిన తమ సమావేశంలో నిర్ణయించింది.

(ఉ) పై నిర్ణయాన్ని అమలు చేయడమయింది.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : స్పీకర్ సార్, మంత్రిగారి యొక్క సమాధానం సభను తప్పుదోవ పట్టించే విధంగా ఉంది. వారి సమాధానం వాస్తవాలకు విరుద్ధంగా ఉంది. నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ ఫ్యాక్టరీని అమ్మాలన్న ప్రతిపాదన చేసినపుడు కొంత మంది కోర్టుకు వెళ్లారు. రిట్ పిటీషన్ నంబర్ 6824 ను హైకోర్టులో వేయడం జరిగింది. ఇప్పుడు మంత్రిగారు ఏం చెపుతున్నారంటే, రిట్ పిటీషన్ నంబరు 8766 లో హై కోర్టు తీర్పు ఇచ్చింది, ఈ యొక్క లావాదేవీలు జెఎస్‌సిఎల్ విరమించుకుంది అనే అంశం ఏదయితే చెపుతున్నారో, అది పూర్తిగా వాస్తవ విరుద్ధం మంత్రిగారూ. సభను తప్పుదోవ పట్టించే విధంగా చెప్పడం సరైంది కాదు. రిట్ పిటీషన్ నంబరు 6824 లో కొంత మంది ప్రయివైటేజేషన్ మీద కోర్టుకు వెళ్లారు. కోర్టుకు వెళ్లిన తర్వాత, ఈ ఫ్యాక్టరీ అమ్మాలన్న ప్రతిపాదన వచ్చినపుడు ఆ అమౌంట్‌ను జెఎస్‌సిఎల్ కంపెనీ ప్రభుత్వం దగ్గర డిపాజిట్ చేసింది. సేల్ అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. అయితే హైకోర్టులో రిట్ పిటీషన్ ఉన్నందు వల్ల దాని యొక్క రిజల్టు మీద ఆధారపడి నిర్ణయం జరిగే విధంగా ముందుకు రావాలని ప్రభుత్వం కోరితే, ఆ కంపెనీ ముందుకు రాలేని పరిస్థితి. ఏకపక్షంగా ఆ అగ్రిమెంట్‌ను మేము రద్దు చేసుకుంటున్నామని ఆ కంపెనీ లెటర్ పంపించింది. మంత్రిగారికి ఇక్కడ ఒక విషయం తెలియచేస్తున్నాను. రిట్ పిటీషన్ నంబరు 6824/2003 infructuous కింద హైకోర్టు కొట్టివేసిన మాట వాస్తవమా కాదా అని అడుగుతున్నాను. రెండవది, 8-2-2005వ తేదీన జరిగిన క్యాబినెట్ సమావేశపు నిర్ణయాలను ఈ సభ ముందు పెట్టారు. మంత్రిగారిని నేను అడుగుతున్నాను -- జంపని సహకార చక్కెర కర్మాగారానికి మేనేజ్‌మెంట్‌కు మధ్య జరుగుతున్న వివాదం ఆనాటి క్యాబినెట్ ముందు ఉంచిన మాట వాస్తవమా కాదా? దానికి మంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. తర్వాత రైతు ప్రతినిధులు కోర్టుకు వెళ్లినపుడు, Implementation Secretariat ఒక అఫిడవిట్ ఫైల్ చేయడం జరిగింది. కొనుగోలు చేసిన కంపెనీకి సహకార కంపెనీకి మధ్య ఉన్న

వివాదాలు ఏవయితే ఉన్నాయో, ఆ వివాదాలన్నీ కూడా Implementation Secretariat ఫైలు చేసిన అఫిడవిట్‌లో ఉన్నాయి. వాటిని చదివి వినిపిస్తాను. "The matter was placed before the Cabinet Sub-Committee at its meeting dated 4.9.2003. Based on the decision of C.S.C., action is being taken for determining the amount payable to NVR Sugars towards the depreciation of plant and machinery, licence fee and retaining allowance for seasonable employees."

అధ్యక్షా, మంత్రిగారు ఏం చెపుతున్నారు? 8-2-2005వ తేదీన క్యాబినెట్ సమావేశంలో దీని మీద నిర్ణయం తీసుకున్నట్లుగా చెపుతున్నారు. నేను మంత్రిగారి దృష్టికి తీసుకుని వచ్చేదేమిటంటే, 4-9-2003 న ఈ అంశం మీద క్యాబినెట్ సమావేశంలో చర్చించిన మాట వాస్తవమా కాదా? దీని మీద ఆనాటి క్యాబినెట్ సబ్ కమిటీ కూడా స్పష్టమైన ఆదేశాలిచ్చింది. దాంట్లో స్పష్టంగా చెప్పింది ఏమిటంటే, ఏదయితే ప్రయివేట్ కంపెనీ ఒక సంవత్సరం పాటు ఆ కంపెనీని నడిపిందో దానికి, ఎన్.వి.ఆర్. షుగర్ ఫ్యాక్టరీకి మధ్య ఉన్న ఈ వివాదం పరిష్కారం చేసే విధంగా ఒక ఇండిపెండెంటు ఏజెన్సీని నియమించాలని ఒక నిర్ణయం తీసుకున్న మాట వాస్తవమా కాదా మంత్రిగారు చెప్పాలి.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ : అధ్యక్షా, గౌ.సభ్యులు రిట్ పిటీషన్ నం.6824/2003 విషయంలో నేను తప్పు దోవ పట్టిస్తున్నట్లుగా చెప్పారు. ఇంతకు ముందు ఎన్.వి.ఆర్. షుగర్స్ ఫ్యాక్టరీ వాళ్లు ప్రయివేటైజేషన్ పైన రిట్ పిటీషన్ ఫైల్ చేయడం జరిగింది. అందులో కోర్టు పాస్ చేసిన రిమార్క్స్ నేను ఇక్కడ చదివి వినిపిస్తాను. "Certain members of NVR Sugars filed writ petition 6824/03, questioning the sale of assets of NVR Sugars, but no stay order was passed. In view of this JSCL was requested in May,2003 to bear the balance purchase price and complete the transaction. Subject to the result of the writ petition, JSCL replied stating that the priviso subject to the result of the writ petition was not acceptable to them and requested to treat the matter closed and referred the sum of Rs.382.50 lakhs plus EMD Rs.20 lakhs paid by JSCL by them to NVR Sugars on account of the sugar value taken from NVR Sugars and store material issued to JSCL by NVR Sugars. At para 4 of the said letter dated 12th March, 2004, addressed to the Implementation Secretariat, JSCL has stated as under: "The following amounts are only to be paid as per our record. The sugar value taken from NVR Sugars store material issued to JSCL by NVR Sugars. Total amount paid by JSCL to NVR Sugars--ఈ విధంగా మొత్తం అమౌంట్ కలిపి రూ. 12,12,068 అయింది. ఇది చెల్లించాలని వారు పిటీషన్ వేయడం జరిగింది.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : సార్, నేను మంత్రిగారిని అడిగేది ఒకటే. ఇక్కడ మంత్రిగారు ఏం చెపుతున్నారు, ఏదయితే జైపూర్ షుగర్ ఫ్యాక్టరీ ఉందో, మేనేజ్‌మెంట్ పెట్టిన దాన్ని గురించి చెప్పారు. అయితే, మంత్రిగారు ఎన్‌విఆర్ షుగర్ ఫ్యాక్టరీ, మేనేజ్‌మెంట్ అడుగుతున్న విషయాలు ఇక్కడ ఎందుకు చెప్పడం లేదని అడుగుతున్నాను. నేను మంత్రిగారిని స్పష్టంగా అడిగింది ఒక్కటే అధ్యక్షా. 4-9-2003న క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో ఎన్.వి.ఆర్. షుగర్ ఫ్యాక్టరీ, అలాగే జైపూర్ కంపెనీకి మధ్య ఉన్న వివాదాల మీద చర్చ జరిగిన మాట వాస్తవమా కాదా? 4-9-2003వ తేదీ మూడు గంటలకు ఫైనాన్స్ మినిస్టర్‌గారి ఛాంబర్‌లో జరిగిన సబ్ కమిటీ మీటింగ్ ప్రొసీడింగ్స్ కూడా ఇక్కడ చదివి వినిపిస్తాను. క్యాబినెట్ సబ్ కమిటీ ఇందులో స్పష్టంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదేమిటంటే, "Cabinet Sub-Committee decided that JSCL has used sugar mill for the season 2002-03 on licence base and got back from the sale of the panel of Implementation Secretariat and get the depreciation and compensation amount determined based on the industry norms of Andhra Pradesh and

neighbouring States.” ఇది వాస్తవమా కాదా అని స్పష్టంగా మంత్రిగారు చెప్పడం లేదు. అక్కడ ఉన్న మొత్తం మెషినరీని వాడుకున్నారు. అక్కడ ఉన్న స్టోర్స్‌ను వాడుకున్నారు....

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారు చెపుతారు.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ : అధ్యక్షా, వాస్తవానికి ఈ ట్రాన్సాక్షన్ అంతా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగింది. అయితే సిక్ ఇండస్ట్రీస్‌కు సంబంధించి నోటిఫికేషన్ ఇష్యూ చేసే అర్హత, అథారిటీ ఆర్.సి.ఎస్.కు చెందిన జాయింట్ కమీషనర్‌కు ఉంటుంది. అయితే వారికి ఉన్న పవర్స్‌ను Implementation Secretariat యొక్క Principal Secretary కు డెలిగేట్ చేయడం జరిగింది. అయితే దీని కోర్టు తప్పుపట్టి ప్రిన్సిపల్ సెక్రటరీ గవర్నమెంట్‌కు ఒక ఏజెంట్‌గా వ్యవహరిస్తాడు, కాబట్టి అతను ఇండిపెండెంటు అథారిటీ కాడు, జాయింట్ కమీషనర్ నుండి పవర్స్ తీసుకోవడం తప్పు అని మొత్తం నోటిఫికేషన్‌ను రద్దు చేయడం జరిగింది.

ఉ. 8 . 50

ఆ నోటిఫికేషన్ రద్దుచేయడం జరిగింది . దానిపై ఏదైతే హయ్యస్ట్ బిడ్డర్ ఉన్నారో వారిని ఒక సీజన్ నడిపించుకోమని చెప్పడం జరిగింది . సీజన్ టైం ఉంది . నడిపించుకోమని చెప్పారు . వారు నడిపించారు . వారు రెమిట్ చేసిన ఎమౌంట్‌లో రు . 150 లక్షలు తగ్గించుకుని మిగిలింది రిటర్న్ చేశాము . కోర్టు డెసిషన్ ఉన్నపుడు మేము ఫర్దర్‌గా ఎగ్రిమెంట్ చేసుకోడానికి సిద్ధంగాలేము . ఎందుకంటే వీరు కండిషన్ పెట్టారు . అవుట్‌కం ఆఫ్ ద జడ్జిమెంట్ అదే పెట్టినందుకు వారికి కూడా అదే జడ్జిమెంట్ వర్తిస్తుంది కాబట్టి చేసుకోడానికి వీలులేదని, వారు ఎమౌంట్ రిటర్న్ చేయాలని అప్లికేషన్ పెట్టుకున్నారు . దానిపైన లీగల్ ఒపీనియన్ తీసుకుంటే ఫ్యాక్టరీ రెంట్ తీసుకోడానికి వీలులేదు . ఏదయితే షుగర్ వాడారో దాని ఎమౌంట్, ఇఎండి ఎమౌంట్ రిటర్న్ చేయాలని అంటే రు . 29 .29 లక్షలు పట్టుకుని మిగిలింది రిటర్న్ చేయాలని లీగల్ ఒపీనియన్ వచ్చింది . దానిపైన ఎమౌంట్ రిటర్న్ చేయడం జరిగింది .

MR. SPEAKER: That is enough. Question No. 9496 ..

( టిడిపి నుండి అంతరాయం )

Anything specific?

శ్రీ డి . నరేంద్రకుమార్ ః స్పీకర్ సర్, మీరు మా రెస్క్యూకు రావాలి . నేను మంత్రిగారిని సూటిగా అడిగాను. 4 .9.2003 నాడు క్యాబినెట్ ఈ విషయంలో చర్చించి ఒక ఇండిపెండెంట్ ఏజెన్సీని నియమించాలని నిర్ణయం తీసుకుందా లేదా అని అడుగుతున్నాను . దానికి సమాధానం చెప్పలేదు . క్యాబినెట్ డెసిషన్ తీసుకున్న మీదట జె . కృష్ణమూర్తి అనే చార్టెడ్ ఎకౌంటెంట్‌ను ఈ వివాదాల పరిష్కారం కోసం ఒక ఇండిపెండెంట్ ఏజెన్సీగా నియమించుతూ, షుగర్‌కేన్ కమీషనరు లెటరు నెం . 12486, తేదీ ః 13 . 11 . 2003 నాడు ఆయనను నియమించారా లేదా ? కృష్ణమూర్తిగారు మూడు ప్రత్యామ్నాయాలు సూచించారు . అందులో మొదటిది ఏదయితే వాళ్లు సంవత్సరం పాటు వాడుకున్నారో దానికి ఒక కోటి 29 లక్షల రూపాయలు ఫీజు నిమిత్తం అని

నిర్ణయించి, రెండవదాంట్లో ఒక కోటి 38 లక్షల రూపాయలు, మూడవ దాంట్లో ఒక కోటి 48 లక్షల అని నిర్ధారించి, వీటన్నింటిలో మొదటి ప్రతిపాదన బాగుందని చెప్పి ఒక కోటి మూడు లక్షల రూపాయలు కాంపెన్సేషన్ క్రింద నిర్ధారించి ఆ ఇండిపెండెంట్ ఏజెన్సీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు . ఇంప్లిమెంటేషన్ సెక్రటేరియట్ వాస్తవమా లేక నియమాలకు విరుద్ధంగా ఉందా లేదా అని కాదు . సెక్రటేరియట్ తరఫున హైకోర్టులో వేసినపుడు స్పష్టంగా ప్రభుత్వం పేర్కొంది . ఇది రిట్ పిటీషన్ నెం . 23517/2003 , ఇక్కడ మంత్రిగారు వాస్తవాలు చెప్పడంలేదు . ఎందుకు భయపడుతున్నారో నాకు తెలియడంలేదు . ప్రభుత్వం వేసిన ఎఫిడవిట్‌లో " In this connection, it is submitted that feasibility of forfeiting the earnest money deposit of Rs. 20-00 lakhs and the sum of Rs. 3.62 crores paid by J.C.S.L. towards the part payment of purchasing price and also for the payment of balance purchases are under the examination of the Government. " మంత్రిగారు చాలా తప్పుదోవ పట్టిస్తున్నారు . షుగర్‌ఫ్యాక్టరీలో రైతాంగం 75 వేల టన్నులు ఆడిస్తే 55 వేల టన్నులకు మాత్రమే పేమెంట్ చేశారు . ఇంకా 22 వేల టన్నుల పేమెంట్ ఇవ్వలేదు . ఇచ్చింది పార్ట్‌పేమెంట్ ఇచ్చారు . రు 1 . 30 కోట్ల పేమెంట్ ఆగిపోయి ఉంది . మంత్రిగారు దాని గురించి మాట్లాడడం లేదు .

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ : అధ్యక్షా, ఎప్పుడయితే, ఎగ్రిమెంట్ జరిగిందో, ఫ్యాక్టరీ దగ్గర ఎమౌంట్ ఎప్పుడయితే కట్టించుకుని సీజన్ నడిపించడానికి అవకాశం కలిగించిన తరువాత, హైకోర్టులో సివిల్ కేసులో ఎగైనెస్ట్‌గా తీర్పు వచ్చినపుడు, నా డబ్బులు కూడా నాకు ఇవ్వండి, తీర్పు ప్రకారం చేయడానికి మేము సిద్ధంగా లేమని అర్జీ పెట్టుకోవడం జరిగింది . దానిపై లీగల్ ఒపీనియన్ తీసుకుని సబ్‌కమిటీ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ నిర్ణయం చేసి లీగల్ ఒపీనియన్ తీసుకుంటే వేరే చార్జీలు వేయడానికి లేదు, కేవలం రిటర్నింగ్ ఎలవెన్స్ రు . 17 .17 లక్షలు, షుగర్‌స్టార్ మెటీరియల్‌కు రు . 12 . 12 లక్షలు మొత్తం రు . 29 . 29 లక్షలు రికవర్ చేసుకుని బ్యాలెన్స్ ఎమౌంట్ ఇవ్వాలని నిర్ణయం రావడంతో, ఆ విధంగా చర్య తీసుకున్నాము . పేమెంట్ గురించి వారు అడుగుతున్నారు . అది నాకు రిలేటెడ్ ప్రశ్న కాదు . దానికి ప్రత్యేకించి షుగర్ ఇండస్ట్రీస్ మినిస్టరు గారికి సెపరేట్ ప్రశ్న వేస్తే సమాధానం వస్తుంది .

( టిడిపి గౌరవసభ్యులు శ్రీ డి. నరేంద్రకుమార్ పోడియం దగ్గరకు వచ్చారు )

శ్రీ డి . నరేంద్రకుమార్ : సార్, మంత్రిగారు సరైన సమాధానం చెప్పడంలేదు . రైతులకు ఇంకా బకాయిలు రావలసి ఉంది . ప్రైవేటు కంపెనీకి దీనిని ధారాదత్తం చేశారు . పేమెంట్ గురించి మేము అడగడంలేదు . రు . 1 .50 లక్షలకు క్యాబినెట్ సబ్‌కమిటీ రిజల్యూషన్ ఇచ్చింది . ఇది రైతుల డబ్బు . రైతులకు రావలసిన డబ్బు . ఇందులో స్పష్టంగా ఉంది . మంత్రిగారిని దీనిపైన సమాధానం చెప్పమనండి .

MR. SPEAKER: As far as the payments are concerned, the Minister has stated that the subject matter comes under the purview of Minister for Sugar. ముందు మీరు మీ సీటుకు వెళ్లండి .

శ్రీ డి . నరేంద్రకుమార్ : అక్కడ ప్రజలు చచ్చిపోతున్నారు సార్, మంత్రిగారిని రమ్మనండి . మేము ఛాలెంజ్ చేస్తున్నాము .

మిస్టర్ స్పీకర్ : మీరు ఈ విధంగా రావడం ఏమిటి ? This is not proper. As far as the payment is concerned the Minister has made it clear that the subject matter is being dealt by a different ministry. దీనిపై కోర్టు డెసిషన్ చెప్పారు .

శ్రీ డి . నరేంద్రకుమార్ : సార్ రు . 3 . 69 కోట్ల స్కాము జరిగింది .

MR. SPEAKER: If you are not satisfied with the reply given by the Minister, you can register your protest. మీరు ఇక్కడమ వచ్చి అడగడం ఏమిటిది ? It is not a good attitude.

శ్రీ డి . నరేంద్రకుమార్ : సార్, మేము ఏమి అడిగాము . కంపెనీకి చెల్లించిన నష్టపరిహారానికి సంబంధించి మంత్రిమండలి ఉపసంఘం ఏదన్నా నిర్ణయం తీసుకున్నారా ? అని అడిగాము . మంత్రివర్గం నిర్ణయం చెప్పారు . 4 . 9 . 2003 నాడు క్యాబినెట్ సబ్‌కమిటీ ఈ అంశం మీద పూర్తిగా చర్చించింది . ఇండిపెండెంట్ ఏజెన్సీ ........

MR. SPEAKER: You are just repeating the same aspect. ఇంతకుముందే చెప్పారు .

శ్రీ డి . నరేంద్రకుమార్ : స్పీకర్ సర్, మీరు రికార్డులు చూడండి . మంత్రిగారు చెప్పారో లేదో మీరు రికార్డులు వెరిఫై చేయించండి . 2003 క్యాబినెట్ రిజల్యూషన్ గురించి మినిస్టరుగారు మాట్లాడడం లేదు .

MR. SPEAKER: Minister Garu! Do you want to add anything else?

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ : స్పీకర్ సర్, గత తెలుగుదేశం ప్రభుత్వంలో 2002 సంవత్సరంలో ఎన్‌వి ఆర్ కోపరేటివ్ షుగర్‌మిల్, జంపని గుంటూరు జిల్లా యొక్క ఆస్థులు మరియు వ్యాపార కొనుగోలు కొరకు బిడ్స్‌ను కోరడమయింది . మొత్తం హిస్టరీ చెబుతున్నాను సార్ . ఆయన ఏమి అడుగుతున్నారో నాకు అర్థం కావడంలేదు . అట్టి ప్రకటన ద్వారా వచ్చిన బిడ్స్ ఆధారంగా జైపూర్ షుగర్ కంపెనీ లిమెటెడ్ వారి బిడ్ రు . 14 . 50 కోట్లు ఎక్కువ హయ్యస్ట్ కొనుగోలుదారుగా నిర్థారించడమయింది . జైపూర్ షుగర్స్ లిమిటెడ్ కంపెనీ 25 శాతంగా క్రింద రు . 362 . 50 లక్షలు 25 . 12 . 2002 నాడు చెల్లించడమయింది .
ఉ. 9.00

అదే రోజు సేల్ అండ్ పర్చేజ్ అగ్రిమెంట్ మరియు లైసెన్స్ అగ్రిమెంట్‌కు ఒప్పందం చేయడం జరిగింది. అందులో నిబంధనల మేరకు 2002-03 సీజన్‌లో ఎన్‌విఆర్ కోపరేటివ్ షుగర్ మిల్స్‌లో చెరుకు గానుగ ఆడుకోవడానికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఎందుకంటే ఈ ట్రాన్‌శాక్షన్ జరుగుతున్న మధ్య కాలంలో

క్రషింగ్ సీజన్ వచ్చింది. నేను అమౌంట్ పార్ట్ పేమెంట్ చేసాను కాబట్టి నాకు అవకాశం ఇవ్వమంటే వారికి చెరకు క్రషింగ్ చేసుకునేందుకు అవకాశం ఇవ్వడం జరిగింది.

చిత్తూరు, అనకాపల్లి, నిజామాబాదు, రేణిగుంట కోపరేటివ్ షుగర్ మిల్లులకు సంబంధించిన రిట్ పిటిషన్ కూడా సేమ్ టైపాఫ్ అగ్రిమెంట్ గురించే రిట్ పిటిషన్ ఫైల్ చేయడం జరిగింది. జారీ చేసిన ఉత్తర్వులు తేది 25-2-2003 ప్రకారం ఆస్తులు మరియు వ్యాపారం కొనుగోలు కొరకు సంబంధించిన బిడ్స్ కొరకు తీసుకున్న నిర్ణయాన్ని చట్ట విరుద్ధంగా నిర్ణయించడం జరిగింది. ఆ జడ్జిమెంట్‌ను బేస్ చేసుకుని జైపూర్ షుగర్స్ కంపెనీ లిమిటెడ్ వారు కూడా మాకు వర్తించదు, రేపు ఇబ్బంది అవుతుంది, కాబట్టి బ్యాలెన్స్ అమౌంట్ తీసుకుని ట్రాన్స్‌ఫర్ చేయమని అడగడం జరిగింది. అయితే సబ్జెక్ట్ టు అవుట్‌కమ్ ఆఫ్ ది రిట్ పిటిషన్ అని అన్నారు. అట్లా కండిషన్ పెడితే నాకు అక్కర లేదు, నా అమౌంట్ నాకు రిటర్న్ చేయమని అడగడం జరిగింది. వీరు రు.150 లక్షలను పట్టుకుని తక్కిన అమౌంట్ రిటర్న్ చేయడం జరిగింది. తరువాత క్యాబినెట్ సబ్ కమిటీలో ఫ్యాక్టరీని వాడుకున్నారు కాబట్టి దానికి రెంట్ కట్టాలని నిర్ధారించడం జరిగింది. బిస్ షుగర్ గురించి ఇంత అమౌంట్ కట్టాలి, వేజెస్‌కు ఇంత కట్టాలి అన్నట్లుగా నిర్ధారించడం రిగింది. దానిపైన ఇంత అమౌంట్ కట్టాలని అగ్రిమెంట్‌లో లేదు కాబట్టి మేము కట్టము అని, అగ్రిమెంట్‌లో ఫ్యాక్టరీని మొత్తం తీసుకున్నాము కాని రెంట్ కట్టే అవకాశమే లేదని వారు చెప్పడం జరిగింది.

అట్టి పరిస్తితులలో ఎన్‌విఆర్ కోపరేటివ్ షుగర్ మిల్స్ వారి ఆస్థులు మరియు వ్యాపారం కొనుగోలు కోసం రిట్ పిటిషన్ నెం .6824/2003 లో హైకోర్టులో విచారణలో వున్నందునవల్ల, హైకోర్టు నిర్ణయం తీసుకోనందువల్ల, జైపూర్ షుగర్స్ కంపెనీ లిమిటెడ్ వారిని మిగతా మొత్తం చెల్లించవలసిందిగా కోరడం జరిగింది. అట్టి చెల్లింపును హైకోర్టు తుది ఉత్తర్వుల మేరకు స్వీకరించడం జరుగుతుందని చెప్పడం జరిగింది.

జైపూర్ షుగర్స్ కంపెనీ లిమిటెడ్ వారు అట్టి నిబంధనను అంగీకరించలేదు. వారితో కుదిరిన ఒప్పందాన్ని 18-8-22003 నాడు రద్దు చేసుకోవడం జరిగింది. అదంతా 2003లో జరిగింది. జైపూర్ షుగర్స్ కంపెనీ లిమిటెడ్ నుంచి రావలసిన బకాయిల మొత్తం రానందువల్ల వారు చెల్లించవలసిన మొత్తం రు.382.50 లక్షలు, 20 శాతం మొత్తం క్రింద రు.362.50 లక్షలు మరియు ఇఎండి క్రింద చెల్లించవలసిన రు.20 లక్షలునుంచి రు.50 లక్షలను మినహాయించి మిగిలిన మొత్తం రు.232.50 లక్షలను చెల్లించడం జరిగింది. రు.150 లక్షలను పట్టుకున్నాము. 9-9-2004 నాడు జరిగిన మంత్రివర్గ ఉపసంఘంలో స్వతంత్ర సిఏ నిర్ధారించిన మేరకు రు.138.42 లక్షలను కార్మికులకు చెల్లించవలసిన బకాయిలు, లైసెన్స్ రుసుము, యంత్ర పరికరాల తరుగుదల , మొత్తం రు.150 లక్షలనుంచి మినహాయించడానికి నిర్ణయించడం జరిగింది.

జైపూర్ షుగర్స్ కంపెనీ లిమిటెడ్ వారు రు.150 లక్షలను తిరిగి చెల్లించమని 7-10-2004 నాడు సవివరంగా వారి సమస్యలపై ప్రభుత్వానికి అర్జీని పెట్టుకోవడం జరిగింది. అట్టి అర్జీలో నిబంధనలకు విరుద్ధంగా లైసెన్సు రుసుము, యంత్ర పరికరాల రుసుము నిర్ణయించడం జరిగింది. ప్రభుత్వం కలుగజేసుకుని న్యాయం చేయవలసిందిగా అర్థించడం జరిగింది. అట్టి అర్జీ తేది 7-10-2004 నాడు న్యాయ శాఖ పరిశీలనకు పంపించడం జరిగింది. న్యాయ శాఖ ఈ అంశానికి సంబంధించి అన్ని విషయాలనూ పరిగణలోకి తీసుకుని, పైన తెలిపిన అగ్రిమెంట్‌లో లైసెన్స్ రుసుము గురించి కాని, యంత్రాల తరుగుదల రుసుము గురించి కాని,

జైపూర్ షుగర్స్ కంపెనీ లిమిటెడ్ వారి నుంచి రుసుము వసూలు చేయడానికి తగిన షరతులు విధించలేదు కాబట్టి చట్ట ప్రకారం అట్టి మొత్తం మినహాయించడానికి వీలు కాదని చెప్పడం జరిగింది.

దాని తరువాత న్యాయశాఖ సూచించిన విధంగా కార్మికులకు చెల్లించవలసిన బకాయిలు క్రింద, బిస్ షుగర్‌కు రు.29,29,068 ను మినహాయించి మిగిలిన మొత్తం రు.1,20,70,932 జైపూర్ షుగర్స్ కంపెనీ లిమిటెడ్ వారికి 26-11-2004 నాడు చెల్లించడం జరిగింది. 8-2-2005 నాడు జరిగిన మంత్రివర్గ ఉపసంఘు సమావేశంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని సమర్థించడం జరిగింది.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

283

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
13వ సమావేశం

ప్రశ్న నెం.9496

శ్రీ ఎస్. ఉదయభాను,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన సర్వశిక్షా అభియాన్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) రాష్ట్రంలో ఓపెన్ స్కూళ్లను మూసివేసిన విషయం వాస్తవమేనా;

బి) పథకం క్రింద పనిచేసిన దాదాపు 27,000 మంది హెల్పర్లు, టీచర్లు, తమ జీవనోపాధిని కోల్పోయిన విషయం వాస్తవమేనా;

సి) వారికి ప్రత్యామ్నాయ ఉపాధిని సమకూర్చడమయిందా; కానట్లయితే వారికి ఎప్పటిలోగా ప్రత్యమ్నాయ ఉపాధిని కల్పించడమవుతుంది;

డి) అందుకు సంబంధించిన విధి విధానాలు ఏమిటి?

సమాధానం

ఎ) లేదండీ.

బి) లేదండీ.

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(పై సమాధానం గౌరవనీయులైన సర్వశిక్షా అభియాన్, వయోజన విద్య, పౌర గ్రంథాలయాల ఎస్ఐఇటి శాఖ మంత్రి గారి ఆమోదం పొందింది.)

యు.ఓ. నోటు. నెం. 4521/ఎస్ఇ-కార్యక్రమాలు-II/ఎ2/2008, తేదీ:19-3-2008.

శ్రీ ఎస్. ఉదయభాను : అధ్యక్షా, ఇటువంటి కాన్సెప్ట్ స్కూల్స్ మన రాష్ట్రంలో ఎన్ని పని చేస్తున్నాయి? రాష్ట్ర వ్యాప్తంగా కాన్సెప్ట్ స్కూల్స్‌లో ఎంత మంది విద్యార్థులు చదువుకుని బయటకు వచ్చారు? ఈ కాన్సెప్ట్ స్కూల్స్‌లో టీచర్లు ఎంతమంది పనిచేస్తున్నారు? ఆ టీచర్లకు శాలరీలు ఎట్లా పే చేస్తున్నారు ? అట్లాసే ఈ

కాన్సెప్ట్ స్కూల్స్‌లో వున్న బిల్డింగులను, మూసివేసిన తరువాత వాటిని ఏమి చేస్తున్నారో చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

( తెలుగుదేశం సభ్యులనుంచి తీవ్ర అంతరాయం )

MR. SPEAKER: It is not good. I can allow you once, twice or thrice. Is that the way you behave in the House?

శ్రీ ఎం .హనుమంతరావు ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠంలో '' దాదాపు 27000 మంది టీచర్లు, హెల్పర్లు తమజీవనోపాధిని కోల్పోయారన్న విషయం వాస్తవమేనా '' అని గౌరవ సభ్యులు అడిగారు. అసలు 27000 సెంటర్లను ఎప్పుడూ ఓపెన్ చేయలేదు. ప్రస్తుతం 1501 స్టడీ సెంటర్లు మాత్రమే పని చేస్తునాయి. మొత్తం 23 జిల్లాలలో ఒక్కొక్క జిల్లాకు 60 నుంచి 65 వరకూ సెంటర్లు కనపడుతున్నాయి కాని ఎప్పుడూ 27000 మంది టీచర్లను ఎపాయింట్ చేసిన పరిస్థితులు లేవు. టీచర్ కౌన్సిలర్ ఒకరు మాత్రమే వుంటారు. తాత్కాలిక ప్రాతిపదిక మీదనే నెలకు రు.600 జీతం మాత్రమే వారికి ఇవ్వడానికి అవకాశం వుంది.

దీనివల్ల లాభం పొందిన విద్యార్థులు ఎవరున్నారని సభ్యులు అడిగారు. అసలు ఇందులో చేరిన విద్యార్థులు, మధ్యలో బడి మానివేసిన పిల్లలు, అట్లానే వయోజన శాఖ ఆద్వర్యంలో నడపబడుతున్న నిరంతర విద్యా కేంద్రాల ద్వారా వచ్చే వారు, దూర విద్యా కేంద్రాల ద్వారా వచ్చే విద్యార్థులు ఎవరైనా వుంటే వారు, ఇందులో చదువుకోడానికి అవకాశం వుంటుంది.

ఈ సార్వత్రిక విద్యా పీఠాలలో 1991-92 నుంచి, 2006-07 వరకూ 8.78 లక్షల మంది విద్యార్థులు చదువుకోవడం జరిగింది. ఇందులో 4.27 లక్షల మంది ఉత్తీర్ణులు అయ్యారు, దాని వల్ల అనేక మంది విద్యార్థులు రకరకాలైన ఉద్యోగాలు చేసుకుంటున్నారు. చాలా మంది డ్రైవర్లుగా కాని, హోమ్ గార్డులుగా కాని చాలా చోట్ల చేరడం జరిగింది.

( తెలుగుదేశం సభ్యులు పోడియం వద్దకు వచ్చారు )

MR. SPEAKER: You cannot disrupt the House in this manner. మీరు ఇందాక ఇక్కడకు వస్తే నేను చెప్పాను, you can register your protest అనేది నేను చెప్పాను, లేదు, మాట్లాడతానని అన్నారు.

Please go back to your seats. This kind of behaviour cannot be tolerated. Are you threatening the Chair from there? The House cannot run as per your whims and fancies. Behave yourself and sit down. Enough is enough. It is totally unbecoming on the part of Member. What is this?

(INTERRUPTIONS FROM SRI D. NARENDRA KUMAR)

Are you threatening me this way? What kind of behaviour is this? Please go back to your seats. The Minister has given detailed statement on that. What more do you want? This is not good. I am sorry! This is not the way, kindly be seated.

(At that juncture, the Hon'ble Members standing at the podium went back to their seats)

(INTERRUPTIONS FROM SRI D. NARENDRA KUMAR)

Narendra Kumar, please sit down. There is limit for any ones tolerance.

శ్రీ కె. రోశయ్య ః సర్, ఒక్క నిమిషం . యాక్చువల్‌గా ఈ రోజు అప్రాప్రియేషన్ బిల్ డే. లాస్ట్ డే అవుతుంది కాబట్టి దాని ఇంపార్టెన్స్ దానికి వుంది. రెండోది, హౌజ్‌లో తమరు 4 సార్లు అనుమతి ఇచ్చిన తరువాత కూడా ఈ రకంగా చెయిర్ మీదకు రావడమనేది మేమైతే జీర్ణించుకోలేకపోతునాము. ఇది పద్ధతి కాదు, సభా గౌరవానికి భంగకరంగా వుంటుంది. సర్, వారు నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టారు. దాని మీద పైనుంచి క్రిందకు, క్రింద నుంచి పైకి, అడ్డం గాను, నిలువుగాను కడిగి పెట్టండి. మీకు అవకాశం వచ్చినపుడు, మీ సీట్లలో మీరు కూర్చుని మీకు కావలసిన పద్ధతిలో కావలసిన విషయాలను అడగండి.

తమరు ఎన్నిసార్లు డైరక్షన్ ఇచ్చినా, చెయిర్ మీదకు దాడి చేసినట్లుగా రావడం గౌరవప్రదం కాదు. వారు చాలా కాలం ప్రభుత్వంలో వున్న వారు, సభను నడిపిన వారు, గౌరవ మర్యాదల గురించి తెలిసిన వారు, సర్దుబాటు చేసుకుని సభను హుందాగా జరుపుకోడానికి సహకరించమని కోరుతున్నాను. ఇప్పటికే ప్రజలు ఏమనుకుంటున్నారో ఆలోచించండి.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

మీరు చాలా సచ్చరిత్రులు, మీకు మించిన ధర్మాత్ములు, చ్ఛట్టబద్ధంగా వుండేవారు లేరని, నేను అధర్మంగా నడిచేవాడినని జనం అనుకుంటున్నారు.

( తిరిగి అంతరాయం )

బలరామకృష్ణమూర్తి గారూ, నేను లెజిస్లేటివ్ అఫెయిర్స్ మినిస్టర్‌గా సభను హుందాగా నడపవలసిన అవసరం వుంది కాబట్టి నేను ఇస్యూలోకి వెళ్లలేదు. నాకు సమాచారం తెలిసినా, సముచితం కాదు, నేను మాట్లాడకూడదని నేను మాట్లాడలేదు. నాకు సంబంధించింది కాదు కూడా. కాని సభను సజావుగా నడుపుకోవలసిన బాధ్యత అందరి మీదా వుంది. ఆ విధంగా చూడవలసిన బధ్యత లెజిస్లేటివ్ అఫెయిర్స్ మినిస్టర్‌గా నా మీద కూడా వుంది.

## భూ గరిష్ఠ పరిమితి చట్టం అమలు

ప్రశ్న నెం. 284(9407)

శ్రీ గుమ్మడి నర్సయ్య – గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచాచం తెలియజేస్తారా ః

(అ) రాష్ట్రంలో వ్యవసాయ భూమి గరిష్ట పరిమితి చట్టానికి సవరణలను తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా ?

(ఆ) సదరు భూ గరిష్ట పరిమితి చట్టం విధింపు కారణంగా లక్షలాది ఎకరాల అధిక భూమిని పేదలకు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చిన విషయం వాస్తవమేనా ?

(ఇ) అయితే, ఆ విధంగా పంపిణీ చేసిన భూములు నిర్మాణంలోవున్న కొత్త సాగునీటి ప్రాజక్టుల ఆయకట్టు క్రిందకు వస్తాయా ?

(ఈ ) భూ గరిష్ట పరిమితి చట్టానికి సంబంధించిన కేసులో సుప్రీం కోర్టు 1983 మార్చిలో ఇచ్చిన తీర్పును అమలు చేయడానికి తీసుకున్న చర్యలేమిటి ?

(ఉ) లేనట్లయితే, ఈ విషయంలో చర్యలు తీసుకోనందుకు గల కారణాలేమిటి ?

రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖా మంత్రి ( శ్రీ ధర్మాన ప్రసాదరావు ):

(అ) రాష్ట్రంలో భూ సంస్కరణల శాసనాల అమలుకు సంబంధించి కోనేరు రంగారావు కమిటీ కొన్ని సిఫార్సులను చేసింది. ప్రభుత్వం ఈ సిఫార్సులను అంగీకరించి, అమలుపరచేందుకు ఆమోదించింది. వీటిలో భూమి చట్టాలు, నియమావళి, రెగ్యులేషన్లకు సవరణలు చేరి వున్నాయి.

(ఆ) భూ కమతాలపై గరిష్ట పరిమితిని విధించిన తరువాత, వ్యవసాయం కోసం 5.93 లక్షల ఎకరాల గరిష్ట పరిమితి మిగులు భూమిని భూమి లేని పేదలకు అసైన్ చేయడమయింది / కేటాయించడమయింది.

(ఇ) గరిష్ట పరిమితి మిగులు భూమిని సమీకరించిన అన్ని జిల్లాలలో అట్టి భూమిని పంపిణీ చేయడమయింది. కొత్త సాగునీటి ప్రాజక్టుల ద్వారా కొన్ని భూములకు కూడా ప్రయోజనం చేకూరుతుంది.

(ఈ ) శ్రీ మహ్మద్ అఫ్రపుద్దీన్ దాఖలు చేసిన సిఆర్‌పి నెం 743/76 లో సుప్రీం కోర్టు తీర్పును దృష్టిలో వుంచుకుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ 19-9-1989 తేదీన 1989 ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల (వ్యవసాయ కమతాలపై గరిష్ట పరిమితి ) సవరణ బిల్లును ఆమోదించింది. గవర్నరు గారు భారత రాజ్యాంగంలోని 31-ఎ(1) పరిచ్ఛేదంలోని నిబంధనల క్రింద భారత రాష్ట్రపతి గారి పరిశీలన, ఆమోదం కోసం సదరు బిల్లును నిలిపి వుంచారు. చట్టానికి తదుపరి సవరణలు ప్రభుత్వం పరిశీలనలో వున్నాయి.

(ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ గుమ్మడి నరసయ్య : అధ్యక్షా, నేను భూ గరిష్ట పరిమితి చట్టానికి సంబంధించి మంత్రి గారిని ప్రశ్నిస్తే, మంత్రి గారు దానికి సమాధానం చెబుతూ ***" ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ 19-9-1989 తేదీన 1989 ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల (వ్యవసాయ కమతాలపై గరిష్ట పరిమితి ) సవరణ బిల్లును ఆమోదించింది. గవర్నరు గారు భారత రాజ్యాంగంలోని 31-ఎ(1) పరిచ్ఛేదంలోని నిబంధనల క్రింద భారత రాష్ట్రపతి గారి పరిశీలన, ఆమోదం కోసం సదరు బిల్లును నిలిపి వుంచారు. చట్టానికి తదుపరి సవరణలు ప్రభుత్వం పరిశీలనలో వున్నాయి. గవర్నరు గారు భారత రాజ్యాంగంలోని 31-ఎ(1) పరిచ్ఛేదంలోని నిబంధనల క్రింద భారత రాష్ట్రపతి గారి పరిశీలన, ఆమోదం కోసం సదరు బిల్లును నిలిపి వుంచారు. చట్టానికి తదుపరి సవరణలు ప్రభుత్వం పరిశీలనలో వున్నాయి "*** అని చెప్పారు. భూ సంస్కరణలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 1973లో ఒక చట్టం చేసింది. దాని మీద కొందరు కోర్టుకు వెళ్లడం జరిగింది. కోర్టుకు వెళ్లిన తరువాత మన రాష్ట్ర ప్రభుత్వం వాటిని సవరణ చేయడం కోసం చేసిన సవరణలు వున్నాయి. ఈ సవరణలను సుప్రీం కోర్టు 1982-83 కాలంలో అసలు అటువంటి అవకాశాలు ఏమీ ఇవ్వడానికి వీలు లేదని ఒక డైరక్షన్ ఇచ్చింది.

మరి మన రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ఇచ్చిన డైరక్షన్‌ను ఫాలో అవుతుందా, లేక హైకోర్టు చేసిన సవరణలను ఫాలో అవుతుందా అనేది అర్థం కాకుండా వుంది. సుప్రీం కోర్టు , ఇంతకు ముందు మన రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టం చక్కగా వుంది, దానిని అమలు చేయాలని చెప్పడం జరిగింది. మరి హైకోర్టు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకోవద్దని చెప్పడం జరిగింది. మన రాష్ట్రంలో భూ గరిష్ట పరిమితి చట్టం పశ్చిమ

గోదావరి జిల్లా, ఆదిలాబాదు, ఖమ్మం జిల్లాలలో ఇంకా అమలు జరగడం లేదు. ఈ పరిమితి చట్టానికి మించిన భూముల ఆక్యుపేషన్‌లో వున్నాయి. వాటిని అన్నిటినీ చూసినపుడు, మనం ఊళ్లలోకి వెళ్లి ఈ భూమి ఎవరిదని అడిగితే ఫలానా దొర వారిదని చెబుతారు. రికార్డులు చూస్తే మాత్రం వేరే పేర్లు వుంటాయి. ఆ విధంగా బినామీ పేర్లతో భూములను దాచిపెట్టుకుంటారు.

మరి మంత్రి గారు ఇచ్చిన సమాధానం ప్రకారం *" గవర్నరు గారు భారత రాజ్యాంగంలోని* ***31-ఎ(1)*** *పరిచ్ఛేదంలోని నిబంధనల క్రింద భారత రాష్ట్రపతి గారి పరిశీలన, ఆమోదం కోసం సదరు బిల్లును నిలిపి వుంచారు. చట్టానికి తదుపరి సవరణలు ప్రభుత్వం పరిశీలనలో వున్నాయి "* అని చెప్పారు. అంటే భారత రాష్ట్రపతి గారి ఆమోదం ఇంకా రాలేదు. ఎక్కడి భూమి అక్కడ వుంది. ఎవరి భూమి వారికి వుంది.

మరి కోనేరు రంగారావు గారి కమిటీ సిఫార్సుల మేరకు అమలు చేసారా అంటే అది జరిగినట్లుగా కనిపించడం లేదు. మొన్నా అడిగాము, ఇప్పుడూ అడుగుతున్నాము. పెద్దల దగ్గర దాగి వున్న భూములను ఎప్పుడు బయటకు తీస్తారు ? 6 లక్షల ఎకరాల భూమిని పంచామని అంటున్నారు. మా దగ్గర వున్న భూములకు మీరు హక్కులు కల్పించారు కాని, కొత్తగా పంచలేదు. హక్కులు కల్పించిన వాటినే పంచామని అంటున్నారు. ఇప్పటి వరకూ ఎవరూ పట్టించుకోకపోతే కనీసం హక్కులైనా కల్పించారు. అసలు భూములే లేని పేద వారికి ఈ భూములను ఇవ్వాలి. భూ పరిమితి చట్టం ద్వారా పెద్దల దగ్గర దాగి వున్న భూములను బయటకు తీసి భూములు లేని పేదలకు పంచాలి. అటువంటి ప్రయత్నాలు ఏమీ జరుగుతున్నట్లుగా కనిపించడం లేదు. మంత్రి గారు చెప్పిన సమాధానంలో రాష్ట్రపతి గారి ఆమోదం కొనం వేచి వున్నామని చెప్పారు. మరి భూస్వాముల దగ్గర దాగి వున్న భూములను ఎప్పుడు బయటకు తీస్తారో చెప్పవలసిన అవసరం వుంది.

ఉ.**9.20**

**భూమి లేని పేదలకు ఎప్పుడు పంచుతారో చెప్పమనండి. కొన్ని ఉదాహరణలు చెబుతాను. మా సత్తుపల్లి ప్రక్కన చింతలపూడి దొరల దగ్గర భూములు ఉన్నాయి. కడియం నారాయణరెడ్డి పేరుతో అక్కడ పెద్ద దొరగారి భూమి అని జనం అంటున్నారు. కాగితాలు దొరగారి పేరు మీద ఉండవు. ఆ విధంగా 500 ఎకరాలు బయటకు తీసాము. ఎన్నో ఆందోళనల ఫలితంగా బయటకు వచ్చిన చట్టాలను అమలుచేయకుండా తొక్కి పెట్టడం సరైంది కాదు. ఆ విధంగా ఆంధ్రప్రదేశ్‌లో 1973లో చేసిన చట్టాన్ని అమలుచేయాలని లేదంటే, సవరణ చేస్తే ఏ విధంగా చేస్తారు? దాని ప్రకారంగా ఆ భూములు తీసుకోవడానికి ఏమి ప్రయత్నం చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.**

**శ్రీ చాడా వెంకటరెడ్డి(ఇందుర్తి): మంత్రిగారి సమాధానం ఏలా ఉందంటే, నీళ్లలో వేలు పెట్టుకొని చప్పరించినట్లుగా ఉంది. కనీసం అందులో చక్కెర వేస్తే అయినా తియ్యగా ఉంటుంది. ఈ సమాధానం ఏ మాత్రం కూడా సమస్యకు పరిష్కారం అయ్యే పద్ధతిలో కనబడడం లేదు. కేవలం దాటవేసే విధంగా సమాధానం ఉంది. ఇప్పుడు రాష్ట్రంలో వ్యవసాయ భూమి గరిష్టపరిమితి చట్టానికి సవరణ తేవాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోందో లేదో చెప్పాలి. దీనికి సంబంధించి కోనేరు రంగారావు సిఫారసులు ఉన్నాయి. అమలు పరచే ప్రయత్నం చేస్తామన్నారు. తదుపరి సవరణలో'డి' గురించి చెప్పారు. ఈ భూ సంస్కరణల చట్టానికి సంబంధించిన విషయాల గురించి అసలు సవరణ తీసుకువస్తారా లేదా? దానికి సంబంధించి క్లియర్‌కట్‌గా ప్రభుత్వం నుండి జవాబు**

ఉంటుందా, లేదా? కోర్టులో పెండింగ్‌లో కేసులు ఉన్నాయని అంటున్నారు. ఎంతకాలం పెండింగ్‌లో ఉంటాయి? **1983** అంటే, ఈ రోజు **2008. 25** సంవత్సరాలు కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. ఇక్కడ భూమి అంటున్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటున్నారు. పేదలకు భూములు పంచుతామన్నారు. లక్షల ఎక రాలు పంచుతామంటున్నారు. దీనికి సంబంధించిన విషయంలో ఏమి చర్యలు ఇప్పటివరకూ తీసుకున్నారుట కోనేరు రంగారావు కమిటి చేసిన సిఫారసులు ఉన్నాయి. అవి కాగితాల మీద వ్రాసుకున్నంత మాత్రాన ఫలితం రాదు. గుడ్డివారికి కావలసినవి కళ్లు. భూములు ఇవ్వాలి , పని జరగాలి. దీనికి సంబంధించిన విషయాలపై మంత్రిగారు ఎప్పటిలోగా ఆ సమస్య పరిష్కారానికి సీరియస్‌గా ప్రయత్నిస్తారు? మూడవ పాయింట్ **1983**లో సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చింది. చట్టానికి సవరణ తేవాలని అన్నారు. ఈ మధ్య కాలంలో ప్రాజెక్టులు కడుతూ ఉన్నారు. మెట్ట పోయి,మాగాణి అయింది. డ్రై పోయి వెట్ అయింది. అటువంటి దశలో ప్రభుత్వా నికి చిత్తశుద్ధి ఉంటే, పేదల పక్షం అయితే దళిత, బలహీన,బడుగు వర్గాల పక్షం అయితే దీనికి సవరణ తీసుకు రావడానికి మళ్లీ దీని మీద ఆలోచన చేస్తారా? దీనికి సంబంధించిన విషయంలో అడుగుతున్నాను. దీనికి సవ రణలు ఎప్పటిలోగా తీసుకువస్తారు? ఎంత కాలం నాన్చుతారు? ఇప్పటికే ఈ చట్టం భూ స్థాపితమయి ఒక విధంగా అరకొరగా నామమాత్రంగా పంపిణీ జరిగింది. ఇచ్చిన భూస్వాములు ముందుకు వచ్చి ఇచ్చారు. చాలా మంది కోర్టుకి వెళితే పెండింగ్‌లో కేసులు ఉన్నాయి. దీనికి సంబంధించి ప్రభుత్వ వైఖరి ఏమిటి? చట్టా నికి సవరణ తీసుకువస్తారాఅని అడుగుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: మంత్రిగారిని తమ ద్వారా ఒక స్పష్టమైన వివరణ అడిగేదేమంటే, మన రాజ్యాంగంలోని **31 'ఏ' క్లాజ్ 1** క్రింద రాష్ట్రపతి పరిశీలనలో ఉందని చెబుతున్నారు. ఆ ఆమోదం కొరకు సదరు బిల్లు నిలిపి ఉంచారని అన్నారు. చట్ట సవరణ పరిశీలన అన్నారు. పట్టణ భూగరిష్ట పరిమితికి సంబంధించి పైన ఉన్న భారత సర్కారు చేసింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి కాబట్టి మనం వదలు కుంటున్నామని నిన్ననే అన్నారు. **31 'ఏ'** అంటే, రైట్ టు ప్రాపర్టీ. దీనికి సంబంధించి భూ సంస్కరణల చట్టం వచ్చి మనం సవరించాము. దాని తరువాత సుప్రీంకోర్ట్, పార్లమెంట్‌కి సంబంధించిన వాగ్వివాదం వాటికి సంబంధించి ఇష్యూస్ మీద పార్లమెంట్ సుప్రీమ్ అన్నది ప్రూవ్ అయింది. దీనిని బేస్ చేసుకొని పట్టణ భూ గరిష్ట పరిమితి చట్టం ప్రకారం పట్టణంలో ఉన్న ల్యాండ్ లార్డ్స్‌కి ఒక న్యాయం, పల్లెల్లో ఉన్న వారికి ఒక న్యాయమా? లేదనుకుంటే, వీరు, వారు, వీరుఅని కాంప్రమైజ్ అయి పట్టణంలో చేస్తాము, పల్లెలలో వదులుతామన్నారా? సుప్రీం కోర్ట్ సింపుల్ సేల్ డీడ్స్ ఆర్ నాట్ వాలిడ్అని తీర్పు ఇచ్చింది. క్యాటగారికల్‌గా తీర్పు ఇచ్చింది. భూస్వాముల భూములలో, ఇసుకలో నీరు పోతే మాయం అన్నట్లు సింపుల్ సేల్‌డీడ్‌తో మాయం అయ్యాయి. ఆ భూములకు సంబంధించి సుప్రీం కోర్ట్ తీర్పు బయటకి వెళ్లడానికి వీలు ఉందా అనేది ప్రశ్న సారాంశం. ఇక్కడ ఆకుకు అందదు,పోకకు పొందదు, వాస్తవాలు తెలియదు, ఇది అన్యాయం అనేది ప్రశ్న ఉద్ధేశం. సింపుల్ సేల్‌డీడ్ అసైన్ చేయబడిందని అన్నారు. నాకు తెలుసు. అసైన్ చేయడానికి భూ పంపిణీకి తేడా ఉందనిపిస్తుంది. భూ పంపిణీకి అలాట్‌మెంట్ చేసి నామినల్ ప్రైస్ తీసుకుంటాము. ల్యాండ్ మన దగ్గర తీసుకున్న వారితో దీనికి అది లేదు. కాబట్టి మిమ్ములను అడుగుతున్నాను. అధికారులు తగిన విధంగా గైడ్ చేయలేదు కాబట్టి ఒక్కసారి పరిశీలించండి. వీరూ, వారు కలిసి లేకుంటే, పట్టణ ప్రాంత ల్యాండ్ లార్డ్స్ కాంప్రమైజ్ అయ్యారా? పల్లె ప్రాంతం వారికి సంబంధం లేదా? ఆ పెద్ద మనిషి పేరు మాటి మాటికి కోనేరు రంగారావు పేరు రికార్డ్‌లో వ్రాశారు. ఎందుకు? వారి పేరు ముంచి ఇబ్బందిపెడుతున్నారు. ఇది అన్యాయం. ఏమి చేశారు. నేను ఈ మధ్య ల్యాండ్ సిసిఐ ఆఫీస్‌కి వెళ్లాను. కమీషనర్ గారితో, ఏమి? ఎంతవరకూ పని వచ్చింది అంటే, అసలు నేను ఏమి చేయాలో నాకు తెలియడం లేదంటున్నారు. వారు

మమ్ములను వేస్తున్నారు. కమీషనర్ ఏమి చేయాలో, ఏమి చేయవద్దో తెలియడం లేదంటున్నారు. భూమి పంపిణీ విషయంలో ఒక చిన్న కథ ఉంది. నేను బ్రతికినట్లు బ్రతుకుతా. నేను చేస్తున్నట్లు చేయి, నేను ఉన్నట్లే ఉండు అని మా తెలంగాణాలో చెబుతూ ఉంటారు. బార్యాభర్తలు ఇద్దరూ ఉంటారు. వారి ఇంటికి తరచూ చుట్టాలువస్తూ ఉంటారు. ఆరోజు చుట్టాలు లేరని వారు ఒక కోడిని తీసుకువస్తారు. ఈలోగా ఎవరో వస్తారు. అప్పుడు ఇద్దరూ కొట్టుకున్నట్లు యాక్ట్ చేస్తారు. వాడు చూస్తూ చూస్తు వెళ్లిపోతాడు. వీళ్లిద్దరూ కొట్టుకుంటున్నారు, నాకేమి పెడతారుఅని బయటకు వెళ్లిపోయాడు. అతను బయటకు వెళ్లగానే మన ప్లాన్ సక్సెస్ అనుకొని , నేను కొట్టినట్లే కొట్టాను, నువ్వు ఏడ్చినట్లే ఏడ్చావు అతను వెళ్లిపోయాడుఅని బార్యాభర్తలు ఇద్దరూ అనుకుంటుంటే, నేను కూడా పోయినట్లే పోయి వచ్చానని బయటకు వెళ్లినతను మళ్లీ లోపలికి వచ్చి చెబుతాడు. ఈ భూ సంస్కరణలకు సంబంధించి పంచుతున్నట్లే పంచుతున్నారు. అయితే దొరల భూములు ఒక్క సెంట్ కూడా కదలడం లేదు. వారి దగ్గరే ఉన్నాయి. మా రాములపల్లి దొరవారిభూమి పంచారు. అంతా ఆయన దగ్గరే ఉంది. మా మంత్రిగారికీ తెలుసు. మేము భూపోరాటంలో మా జెండాలు పెట్టాము. వారు పంచారు . ఎల్లయ్య, పుల్లయ్య పేరు మీద ఇచ్చారు. కానీ అంతా ఆయనే చూసుకుంటున్నారు. ఇలా ఎందుకు? ఈ విషయంలో చిత్తశుద్ధి కావాలి. సమగ్ర భూ పంపిణీకి ఆ రోజు కామ్రెడ్ సుందరయ్యగారు మహానుభావులు, మహానేత భూయజ్ఞం అన్నారు. ఇప్పుడయినా, ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః ఇక్కడ కోనేరు రంగారావుగారి సిఫారసులుఅని ప్రతిసారి ఎందుకు అంటున్నారని అన్నారు. కోనేరు రంగారావుగారు ఈ ప్రభుత్వంలోనే ఒక సీనియర్ మెంబర్. వారి అధ్యక్షతన ఒక కమిటి మనకు రెకమెండేషన్స్ ఇచ్చింది. **1973**లో వచ్చిన వ్యవసాయ సీలింగ్ భూములకు సంబంధించిన చట్టానికి ఒక సవరణ వారు సజెస్ట్ చేశారు. అది మొన్ననే శాసనసభలో ఆమోదం పొందడం జరిగింది. దానికే, **73**కు సవరణ పాస్ చేశాము. దాని ద్వారా నర్సింహయ్యగారు చెప్పిన సమస్య పరిష్కారం అవుతుంది. లేకుంటే, కొన్ని ప్రాంతాలలో మిగులు భూమిగా గుర్తించింది పేదలకు పంపిణీ చేసినా అలాట్‌మెంట్ ఆర్డర్ ఇచ్చినా టైటిల్‌డీడ్ ఇవ్వకుండా ఉంది. అనుభవించేవారు వేరేవారున్నారన్నారు. మొన్న తీసుకువచ్చిన **14**వ సవరణ ఫ్రీ ఆఫ్ కాస్ట్ టైటిల్ డీడ్ ఇచ్చే అవకాశం వచ్చింది. అలాట్‌మెంట్ ఆర్డర్ ఇచ్చి మినిమం **50** సార్లు ల్యాండ్ సెస్ చెల్లిస్తేతప్ప టైటిల్ ఇవ్వరాదని ఉంటే, గ్రామీణ ప్రాంతాలలో ఆనాటి రోజులలో ఎలా జరిగిందంటే, ఇటువంటి భూమి ఇచ్చినట్లు గ్రామీణ ప్రాంతాలలో ఉంటే పోయింది, వాస్తవం కాదనడం లేదు. **1973** నుండి నేటివరకూ ఉన్న సమస్య.

~~శ్రీ ధర్మాన ప్రసాదరావు~~(శం ): ఏకంగా టైటిల్ డీడ్ ఇచ్చే కార్యక్రమాన్ని రంగారావుగారి కమిటీ సిఫార్సుల మేరకే చేస్తున్నాము. రంగారావు గారి కమిటీ సిఫార్సులను ఏమీ పట్టించుకోవటం లేదని మీరు ప్రతిసారి చెప్పటానికి ప్రయత్నం చేస్తున్నారు. అది కరెక్ట్ కాదని మనవి చేస్తున్నాను. మీరు చేసిన ఉద్యమంలో మీరు కొన్ని సజెషన్స్ ఇచ్చారు. అవన్నీ పరిశీలించి అనేక అభిప్రాయాలు తీసుకున్న తరువాత ఒక రకమైన పరిష్కారాన్ని ప్రభుత్వం ఫైనల్‌గా ఆమోదించి పెట్టింది. మేము ఆమోదించలేదనే మీ అభిప్రాయం కరెక్ట్ కాదు. ఎందుకంటే రంగారారావు గారి సిఫారసుల మేరకు ఇక్కడ ఇదే సభలో రెండు సవరణలు ఆమోదించామంటే ఏమీ చేయకపోతే మరి ఆ సవరణలు అయిపోతాయా? మీరు చెప్పినట్టు చేస్తే ప్రభుత్వం చేసినట్లు మీరు చెప్పినట్లు చేయకపోతే అది చేయనట్టా? ఈ ప్రభుత్వం వచ్చిన ఈ నాలుగేళ్లలో పేదలకు ఏమీ చేయలేదని సిపిఎం, సిపిఐ పార్టీ సభ్యులు మరియు గుమ్మడి నరసయ్య గారు హృదయపూర్వకంగా ఒకసారి గుండె మీద చేయివేసుకొని చెప్పమనండి. కాబట్టి రంగారావు గారి సిఫారసులను అమలు చేయటం లేదన్న మాట కరెక్ట్‌కాదు. కనుక మీరు ఈ శాసనసభలో కొన్ని సలహాలివ్వండి. వాటిని అమలు చేయడానికి ప్రయత్నిద్దాం. అలాగే సీలింగ్ యాక్ట్‌కు సంబంధించి సుప్రీం కోర్టు హైకోర్టు ఫ్యూస్ విషయంలో కొంత లిబరల్‌గా వ్యవహరించాలని అందులో వున్న లొసుగులను కంట్రోల్ చేయాలని చెబితే ఆనాడున్న ప్రభుత్వం 1989లో అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ చట్టానికి, అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టానికి సవరణలు చేసింది. అవి రెండూ కేంద్ర చట్టాలు. రాష్ట్ర ప్రభుత్వానికి భూమి యాజమాన్య హక్కులుంటాయి కనుక మనం అమలు చేస్తున్నాము. అలాంటప్పుడు దాని అమలులో వచ్చిన సమస్యలను దృష్టిలో పెట్టుకొని సుప్రీం కోర్టు ఆదేశాల దృష్ట్యా 1989లో చేసిన చట్టానికి సవరణలు చేయవలసివుంది. ఇప్పుడు దానిపై గవర్నర్ అసెంట్ అయ్యింది రాష్ట్రపతి అసెంట్ కావలసివుంది. రాష్ట్రపతి ఆమోదం లభించేవరకు రాష్ట్ర ప్రభుత్వం దానిపై ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో వుంటుంది. మన రాజ్యాంగ వ్యవస్థలో కోర్టులకు, చట్టసభలకు సంబంధించి దేని పరిధి దానికి వుంటుంది. కోనేరు రంగారావు గారి కమిటీ అంటే ఇతరులది కాదు. ఈ రాష్ట్ర కేబినెట్‌లో ఆయన సీనియర్ మంత్రి. దళితుల గురించి, పేదల గురించి, బడుగు, బలహీన వర్గాల ప్రజల స్థితిగతుల గురించి పరిపూర్ణమైన అవగాహన వున్న వారన్న ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు వారిని అధ్యక్షులుగా పెట్టి కమిటీని నియమించటం జరిగింది. వారు ఇచ్చిన సిఫారసులను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నాము. వారు మొత్తం 104 సిఫారసులు చేస్తే 90 రెకమెండేషన్స్‌ని ఆమోదించాము. 60 రెకమెండేషన్స్‌పై ఆర్డర్స్ పాస్ చేయటం జరిగింది. ఈ సభలోనే రెండు బిల్లులు సవరణ పొందాయి. ఇంకొక బిల్లు పరిశీలన పూర్తయి లా డిపార్ట్‌మెంటులో చట్టం చేయటానికి వీలుగా ఫైనల్ స్టేజ్‌లో వుంది. దానికి సంబంధించి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ జిల్లా కలెక్టర్లకు పంపించటం జరిగింది. రంగారావు గారి కమిటీ సిఫారసుల గురించి చాల మందిలో ఒక అపోహ వుంది. ఆయన సిఫార్సులపై ఆర్డర్స్ ఇచ్చిన వెంటనే వాటి ప్రయోజనం కలుగుతుందనుకుంటున్నారు. దాని సారాంశం అది కాదు. చాలా చట్టాలో వున్న లాంగ్ పెండెన్సీని నివారించే విధంగా చట్టాల్లోని ఇర్రెగులారిటీస్‌ను సరిచేసేవిధంగా చాలా సజెషన్స్ అందులో వచ్చాయి. వాటి తాలూకు రెకమెండేషన్స్‌ని ప్రభుత్వం ఆమోదించి నిర్ణయం తీసుకుంది. ఆ సిఫార్సుల తాలూకు ఫలితాలు సుదీర్ఘకాలంలో వస్తాయి. తప్ప వెంటనే కాదు. అయినప్పటికీ ఆ సిఫార్సులపై ఏమీ అమలు టజరగడం లేదని ప్రతిసారి ప్రజలకు చెప్పడానికి ప్రయత్నం చేయడం కరెక్ట్ కాదు.

నేను ఐదవ విడత భూపంపిణీ కార్యక్రమంలో కూడా ఆ కమిటీ సిఫార్సుల మేరకు మూడున్నర లక్షల ఎకరాల భూమి విషయంలో టైటిల్ ఇచ్చే కార్యక్రమాన్ని చేస్తున్నాము. అలాగే గుమ్మడి నరసయ్య గారు పేదలకిచ్చిన భూములు ఇంకా పెద్దల దగ్గరనే వున్నాయన్నారు. ఇంకా సరెండర్ చేయని అలాంటి వాటి విషయంలో ఏకంగా టైటిల్ డీడ్ ఇచ్చి పేదవారిని పూర్తి హక్కు దారులను చేస్తాము. గడచిన 60 సంవత్సరాల కాలంలో అనేక సందర్భాలలో పేదలకు పెద్దయెత్తున ఇచ్చిన భూములకు సంబంధించి రు. 500 కోట్లు ఖర్చు పెట్టి వాటిని అభివృద్ధి చేయటానికి చర్యలు తీసుకున్నాము. ఈ ప్రభుత్వం వచ్చాక ఇప్పటికే నాలుగు విడతలుగా ఆరు లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేయటం జరిగింది. వారు సాగుచేసుకుంటున్నదే ఇచ్చారని కొంతమంది సభ్యులు అన్నారు. వారు సాగు చేసుకుంటున్న దానికి సంబంధించి వారికి పట్టాలివ్వడం మంచిదేనని గుమ్మడి నరసయ్య గారు అంగీకరించారు. అయినా కొంతమందికి వాస్తవాలు ఒప్పుకోవడానికి మనసు అంగీకరించలేదు. ఈ ప్రభుత్వం వచ్చాక పేదలకు 80 లక్షల ఇళ్లస్థలాలిచ్చి వాళ్లకు ఇళ్లు కూడా కట్టించి ఇవ్వడం జరిగింది. ఇవన్నీ పేదలకోసం చేసినవి కావా? కోనేరు రంగారావు గారి కమిటీ సిఫార్సుల మేరకు చేసినవి కావా? వారు చేసిన 104 సిఫార్సులకు సంబంధించి 90 సిఫార్సులకు ఆల్‌రెడీ ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. ఇవ్వాళ సంప్రదాయ గిరిజనులకు సంబంధించి ఒక్కొక్క కుటుంబానికి పదెకరాల భూమి ఇవ్వాలన్న కేంద్ర చట్టంపై మేము ఎక్సర్‌సైజ్ చేసి ఇవ్వబోతున్నాము. ఈ ప్రభుత్వం పేదలకు సంబంధించి వారిని అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటుంది. మా ప్రభుత్వం చేసే కార్యక్రమాల విషయంలో ఇతర ప్రభుత్వాలతో ముడిపెట్టడానికి వీలు లేదు. మా ప్రభుత్వం పేద వారికి సంబంధించి అనేక లెజిస్లేషన్స్ తెచ్చింది. అనేక చట్టాలు చేసింది. ఎంతో డబ్బును వారికోసం కేటాయించి ఖర్చు చేస్తున్నది. కాబట్టి ఆ చట్టానికి సంబంధించి రాష్ట్రపతి ఆమోదం లభించేంత వరకు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో వుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్.రాజేశ్వర రావు: అధ్యక్షా, గౌరవ రెవిన్యూ శాఖ మంత్రి గారి సుదీర్ఘమైన సమాధానంలో భూ పంపకం గురించి జనరల్‌గా వివరించారు. దానిపై మళ్లీ నేను చర్చించదలచుకోలేదు. నిర్దిష్టంగా అగ్రికల్చరల్ ల్యాండ్ సీలింగ్ యాక్టు పూర్తిగా రాష్ట్ర పరిధిలో వున్న సబ్జెక్టు. రాష్ట్ర పరిధిలో వున్న ఆ సబ్జెక్టుపై అప్పుడు 70 వదశకంలో చేసిన చాలా స్పష్టమైన చట్టమది. దానిపై నిబంధనలు, రూల్స్ చాలా స్పష్టంగా ఇవ్వడం జరిగింది. వాటిపై ప్రైవేట్ సేల్స్ మొదలు చేసినా లేక మధ్యలో సృష్టించినా చెల్లదు. వందల మంది భూస్వాములు లక్షల ఎకరాల భూముల్ని తమ స్వాధీనంలో పెట్టుకోవటానికి transfer of property act అనేది వేరే వుంది. transfer of property అంటే agreement between parties amounts to a law కాబట్టి ఆ విధంగా అది హైకోర్టుకు వెళ్లిన సందర్భంలో స్టే ఇవ్వబడింది. దానిపైన సుప్రీం కోర్టుకు వెళితే మనమే గెలిచాము. సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పిందేమిటంటే తగు సవరణ చేయనిదే ఆ ప్రైవేట్ డీడ్స్ చెల్లవని చెప్పింది. ఆ భూమి అదివరకే పంపకం జరిగిన లాభోక్తలకు చెందేందుకు అనుగుణంగా దానిని సవరించాలన్నారు. అలా సవరించడానికి వీలుగా రాష్ట్రపతి ఆమోద ముద్ర సాధించడానికి ఇంత అలస్యమా? రాష్ట్ర ప్రభుత్వం దానిపై తగిన చర్య తీసుకోదా? ఇంత సుదీర్ఘ జాప్యం జరగడం విషయంలో రాజకీయ దురుద్దేశం స్పష్టంగా కనపడుతుందన్న అనుమానం ప్రజలకు కలగడానికి అవకాశమున్నది కాబట్టి బినామీ పేర్లతో చేసిన అమ్మకాలను తిరగదోడి పేద ప్రజలకు న్యాయం కలిగించాలని నా సూటి ప్రశ్న. ప్రభుత్వం ఆ విధంగా ఆలోచించి దీనిని అమలు చేస్తారా?

శ్రీ గుమ్మడి నరసయ్య: అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ మేము బద్నాం చేస్తున్నామన్నారు. బద్నాం చేసేదానికి కాదు. మా బాధ అవేదనంతా 1973లో ఈ చట్టం చేస్తే ఇప్పటికి 31 సంవత్సరాలు దాటింది. అయినా పక్కన పెట్టబడింది.

అట్లాగే 1/70 చట్టం చేసి 34 సంవత్సరాలైంది. అది కూడా అమలు జరగడం లేదు. దీనికి కారణం ఇవ్వాళున్న గవర్నమెంటు, ఈ మంత్రిగారు అని నేనడం లేదు. ఈ 34 సంవత్సరాల్లో అధికారంలో వున్న ప్రభుత్వాలన్నీ కూడా పూర్తిగా విఫలమయ్యాయి.

~~ఈం.~~

ఉ.9.40

వాటిని అమలు చేయకుండా పెండింగులో పెట్టాయి. మీరు అనుకోగానే కాదు కదా అని మంత్రిగారు అంటున్నారు. కోనేరు రంగారావు కమిషన్ సిఫారసులు ఏమయ్యాయి? ప్రజా ఉద్యమాల వెలుగులో ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం వుంది . మేము చట్టం చేశాం, ఏమీ అభ్యంతరం లేదు, బ్రహ్మాండంగా అమలు చేస్తామని చెప్పి ప్రక్కన పెడుతున్నారు. ఈ పద్ధతి వల్ల ప్రజలకు అన్యాయం జరుగుతుంది కదా, ప్రజలను మీరు మోసం చేస్తున్నారు కదా. మీరు ఏ పద్ధతిలో అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం . ఇప్పటి వరకు పంచిన భూములే గాకుండా ఈ భూపరిమితి చట్టం క్రింద కు వచ్చే భూములను బయటకు తీయాలి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సార్, 1973 చట్టం చేసిన తర్వాత సుమారుగా 6 లక్షల ఎకరాల భూమి పంపిణీ చేయడం జరిగింది. ఇంకొక 2.73 లక్షల ఎకరాలు కోర్టుల్లో చిక్కుకపోయి వివిధ స్టేజీలలో వున్న మాట వాస్తవమే. వీటిని స్పీడ్‌గా డిస్పోజ్ ఆఫ్ చేయించడానికి అవసరమైన న్యాయవాదులను పెట్టుకునే ఏర్పాటు చేస్తోంది ప్రభుత్వం . వెంటనే కోర్టుల్లో పరిష్కారం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం . అలాగే 1989 లో తీసుకొచ్చిన సవరణ చట్టం రాష్ట్రపతి ఆమోదం కోసం వెళ్లింది. ఇది వచ్చేంతవరకు ఈ సవరణల మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి వీలుపడదు, దాన్ని పరిశీలించే కార్యక్రమం చేస్తాం . దీని విషయంలో రెండో అభిప్రాయం లేదు. వీలైనన్ని ఎక్కువ బీద కుటుంబాలను ఈ భూమికి హక్కుదారులుగా, హోదాదారులుగా చేయాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం వుంది. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సభ్యులకు మీద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఒక్క విషయం చెబుతాను, అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : కోర్టులో పెండింగులో వున్నాయని చెప్పారు కదా మంత్రిగారు. He said that he will expedite this. Already it is 9.45 a.m. You can take up later. Immediately after Question Hour, Appropriation Bill is there. Any way, at some point of time, I have to close this Question Hour. ఈవిధంగానైతే ఎక్కువ ప్రశ్నలు రావన్నదే మా ఆవేదన.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, మాకు ధర్మాన ప్రసాదరావుగారి మీద మంత్రిగా ప్రేమ వున్నా, అంతకంటె రెట్టింపు ప్రేమ మాకు భూమి మీద వుంది సార్. భూపంపిణీకి సంబంధించి మీరు వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదు. మీరు పరిపాలనలోకి వచ్చారు, తర్వాత ఇతరులు వచ్చారు, మళ్లీ మీరు వచ్చారు ఇప్పుడు . లంకలో పుట్టినవన్నీ రాక్షసులుగా తయారయ్యాయి. భూగరిష్ట పరిమితి చట్టం క్రింద రావలసిన భూములు రానీయకుండా చేస్తున్నారు. అడ్వకేట్లను ఎంగేజ్ చేశామంటున్నారు. ఇప్పటి వరకు ఎంతమంది అడ్వకేట్లు మారిపోయారో తెలియదు. ఎంగేజ్ అయిన వాడు ఎక్కడ ఎంగేజ్ చేయడుతున్నాడో. కాబట్టి ఈ ప్రభుత్వానికి భూసంస్కరణల పట్ల చిత్తశుద్ధి లేదు, అమలు చేయడం లేదు. అందుకే లక్షలాది ఎకరాలను భూస్వాములు బినామీ పేర్లతో ఎంజాయ్ చేస్తున్నారు. భూసంస్కరణలు అమలు చేయడంలో ఈ ప్రభుత్వం బయటకు ఒకటి, లోపల ఒకటి చెబుతోంది. ఏనుగు దంతాలు బయటకు అగుపడేవి వేరు, లోపల నమిలేవి వేరుగా వుంటాయన్న పద్ధతిలో చేస్తున్నారు. మీరు భూయజ్ఞం చేస్తామని చెబుతున్నారే తప్ప భూసంస్కరణలు అమలు చేసే యజ్ఞం చేయడం లేదు. ఈరోజున్న పరిస్థితుల్లో మంత్రిగారు ఏదో నచ్చజెప్పితే అది ఇక్కడి వరకే

తప్ప, సమగ్ర భూపంపిణీ జరగకపోవడం వల్ల మీరు ఎన్ని చేసినా, పెన్షన్లు ఇచ్చినా, ఇళ్లు కట్టిచ్చినా, మిమ్ములను జనం ఖచ్చితంగా ప్రక్కన పెట్టే కార్యక్రమంలో వున్నారు, ఇప్పుడైనా సరే సరిదిద్దుకోమంటున్నాం . రాష్ట్రపతి దగ్గరకు పంపిస్తే అది ఎప్పుడు వస్తుంది? 1989 నుంచి అది అక్కడే ఉంటుందా ? దీన్నిబట్టి మీ చిత్తశుద్ధి తెలుస్తుంది. పొద్దున్నుంచి రాత్రి వరకు దేశ రాజధాని ఢిల్లీకి హైదరాబాదు నుంచి రోజూ 20 సార్లు తిరుగు తుంటారు కదా . రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఇదంతా ఇష్టం లేని కాపురంగా ఈ భూగరిష్ట పరిమితి చట్టం వుంది. పేదలకు భూములు ఇవ్వడంలో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందింది, పేదలకు భూములు ఇవ్వకపో వడానికి నిరసనగా మా సిపియం పార్టీ వాకౌట్ చేస్తున్నాం .

(సిపియం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. )

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, మంత్రిగారి సమాధానం సమస్య పరిష్కారానికి దోహదపడేలా లేదు. భూ యజ్ఞం చేస్తున్నామని చెప్పారు. మేము కూడా చెప్పాం, గతంలో ఆక్రమించుకున్న వారికి రెగ్యులరైజ్ చేస్తే మంచిదే అన్నాం . మేమేదో ఆరోపణలు చేస్తున్నట్లుగా మంత్రిగారు అన్నారు, అది కరెక్ట్ కాదు. ఆవిధంగా రెగ్యులరైజ్ చేయడం మంచిదే. వారికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడం మంచిదే. పదేపదే భూసంస్కర ణల చట్టం గురించి చెప్పాం . పెద్దలు రాజేశ్వరరావుగారు చాలా స్పష్టంగా చెప్పారు, నేను కూడా ఈ సభలో అనేక సందర్భాలలో ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చాను. తెల్లకాగితాల మీద రాసుకున్న దస్తావేజులు చెల్లవని హైకోర్టు తీర్పు చెప్పింది. అయితే హైకోర్టు తీర్పుకు భిన్నంగా, తెల్లకాగితాల మీద రాసుకున్న దస్తావేజులు చెల్లు తాయని సుప్రీంకోర్టు తీర్పునివ్వడం జరిగింది. కాబట్టి దానికి సంబంధించి చట్టాలు తీసుకరావాలి. దీనికి మీనమేషాలు లెక్కబెట్టనవసరం లేదు, కాలయాపన చేయవలసిన అవసరం లేదు, తాత్సారం చేయవలసిన అవ సరం అంతకన్నా లేదు. కోనేరు రంగారావు కమిషన్ సిఫారసులు అమలు చేస్తున్నామని చెబుతున్నారు, ఎక్కడ అమలవుతున్నాయి, కాగితాలకే పరిమితం అవుతోందని చెబుతున్నాం . భూసంస్కరణల చట్టానికి 1989 లో సవరణ చేశామంటున్నారు, ఆ సవరణ అమలు చేయడానికి 19 సంవత్సరాలు పడుతుందా? పెండింగులో పెట్టి 19 సంవత్సరాల నుంచి నానుస్తున్నారు. అందువల్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనే విషయం అర్థమవుతోంది. అందువల్ల మీరు ఎన్ని చేసినా, ఈ రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక సమస్య పెల్లుబుకు తోంది, పెరుగుతోంది. అంతరాలు పెరిగిపోతున్నాయి, భూమికి సంబంధించిన సమస్య ప్రధానమైనది, జటిల మైనది, సున్నితమైనది. భూపంపిణీకి సంబంధించి, భూసంస్కరణల చట్టం అమలు కోసం ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రాము పెట్టకుండా దాటవేసే పద్ధతిలో , తాత్కాలికంగా భ్రమలో పెట్టే పద్ధతిలో మంత్రిగారి సమాధానం అసంపూర్తిగా వుంది కాబట్టి దానికి నిరసనగా సిపిఐ పార్టీ తరపున మేము వాకౌట్ చేస్తున్నాం .

శ్రీ గుమ్మడి నర్సయ్య : అధ్యక్షా, 1973 లో తెచ్చిన చట్టం వల్ల 16 లక్షల ఎకరాలు బయటకు తీశారు. అందులో ఒక ఐదు లక్షల ఎకరాలు మాత్రమే పంచారు. మిగిలినది ఏమి చేశారో చెప్పలేదు. మేము అడిగిన వాటికి సరైన సమాధానం రాలేదు. చట్టం తెచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు ఎక్కడెక్కడ ఎంతెంత భూమి వుందో లెక్కలు చెప్పలేదు, ఎంత బయటకు తీస్తారో చెప్పలేదు. అది చెప్పకుండా చేస్తున్నామని దాటవేసే పద్ధతిలో మంత్రిగారి సమాధానం వుంది. ఈ సమాధానాన్ని మేము అంగీకరించడం లేదు. మంత్రిగారి సమాధానం సరిగా లేదు కాబట్టి దానికి నిరసనగా మా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాం .

(సిపిఐ – యంయల్ సభ్యులు శ్రీ గుమ్మడి నర్సయ్య సభ నుంచి వాకౌట్ చేశారు. )

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః సార్, నేను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రంలో భూసంస్కరణలకు సంబంధించి 1973 చట్టం అమలు చేయడం ద్వారా 8.35 లక్షల ఎకరాల భూమిని మిగులు భూమిగా గుర్తిసే, అందులో సుమారుగా ఆరు లక్షల భూమిని పంపిణీ చేయడం జరిగింది. దానికి కూడా కొన్ని చిన్నచిన్న అడ్డంకులు వుంటే వాటిని తొలగించి తద్వారా ఆ హక్కులు కల్పించడానికి ఒక సవరణ కూడా మనం తీసుకరావడం జరిగింది. ఇంకొక రెండు లక్షల చిల్లర ఎకరాల భూమి హైకోర్టులో, అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో , సుప్రీంకోర్టులో వివిధ స్థాయిల్లో న్యాయ వివాదంలో చిక్కుకుని పోయింది. దాన్ని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం . నోముల నర్సింహయ్యగారు నిన్నటి వరకు కాంగ్రెస్ పార్టీ చేసేది కరెక్ట్, కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయండని అన్నారు . ఆయన మళ్లీ ఇప్పుడు ఏమి చెబుతున్నారంటే, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయమని ప్రజలకు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. మీరు చెప్పిన మాటలు ప్రజలు అర్థం చేసుకోగలరు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా, దూరంగా ఎందుకుంటారు ప్రజలు? భూములకు పట్టాలు ఇస్తున్నందుకా? వారి కడుపు నింపడానికి పెన్షన్లు ఇస్తున్నందుకా? వాళ్లు ఉండడానికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు శాంక్షన్ చేస్తున్నందుకా? ఎందుకుంటారు సార్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా? ఈ రాష్ట్రంలో ఆకలి కేకలు లేకుండా చేయాలని రేపటి నుంచి రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వాలని డాక్టర్ వై.యస్. రాజశేఖర్‌రెడ్డిగారు నిర్ణయం తీసుకున్నందుకా? నర్సింహయ్యగారు చెబుతున్నటు వంటి మాటల వల్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మకుండా పోరని, ప్రజలు చాలా విజ్ఞతతో ఉంటారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఉ.9.50

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మిత్రులు నోముల నర్సింహయ్య గారు ఉంటే బాగుండేది. వారు ఒక మాట అన్నారు. మీ ప్రభుత్వం సరిగ్గా పని చెయ్యడం లేదు, అందుకని ప్రజలకు మీ మీద నమ్మకం పోయింది, మిమ్మల్ని ప్రజలు దూరం పెడుతున్నారని అన్నారు. అది జరగడం లేదు. వారు ఎన్ని పోరాటాలు చేసినా ప్రజలు ఎందుకు వాళ్లను తీసుకొచ్చి లోపల కూర్చోపెట్టడంలోదో నాకు అర్థం కావడం లేదు. సిద్ధాంతాల కోసం పోరాటం చేస్తున్నప్పుడు, ప్రజలు వాళ్లను లోపలకు తీసుకురావాలి కదా!

## సూక్ష్మ సేద్యం అమలు

ప్రశ్న నెం. 285(8878)

శ్రీ దేవినేని రాజశేఖర్(కంకిపాడు) – గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రెండు లక్షల ఎకరాలలో సూక్ష్మ సేద్యాన్ని అమలు పరచాలనే ప్రభుత్వ ఉద్దేశ్యం విఫలమైన విషయం వాస్తవమేనా,

ఆ. వివిధ ప్రాజెక్టుల క్రింద కాలువల నిర్మాణం పూర్తి అయినప్పటికీ, ఫీడర్ కాలువలను త్రవ్వడానికి చర్యలు తీసుకోనందున, రైతులు నీటిని వినియోగించుకోలేకపోయిన విషయం కూడా వాస్తవమేనా,

ఇ. అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య)**

అ. లేదండీ. పైలట్ ప్రాతిపదికన రైతుల స్వచ్ఛంద భాగస్వామ్యంతో ఎత్తిపోతల సాగునీటి పథకాలలో సూక్ష్మ సేద్యాన్ని అమలుపరచాలని ప్రతిపాదించడం జరిగింది. 2007 ఖరీఫ్‌లో ఏఎమ్ఆర్‌పిలో 5400 ఎకరాల కోసం 16,17 డిస్ట్రిబ్యూటరీలలో ఈ సాగును చేపట్టమయింది. ప్రభుత్వం రు. 1956.30 లక్షల మొత్తాన్ని మంజూరు చేసింది. నామినేషన్ ప్రాతిపదికన సంపుల నిర్మాణ పనిని చేపట్టడమయింది. మిగిలిన ప్రాంతాల కోసం, ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయడానికి స్వచ్ఛంద భాగస్వామ్య రైతుల జాబితాను తయారు చేయడమవుతుంది.

ఆ. లేదండీ. పంపిణీ వ్యవస్థను పూర్తి చేయడం కోసం ఒకే సమయంలో అన్ని ఇతర డిస్ట్రిబ్యూటరీలలోని పంట కాలువలను పూర్తి చేసేందుకు చర్య తీసుకోవడమవుతున్నది. సంపులను, నిర్మించబడిన 16,17 డిస్ట్రిబ్యూటరీలలో మాత్రమే సంపులను నిర్మించడమవుతున్నది. సూక్ష్మ సేద్యం వ్యవస్థలను ఏర్పాటు చేయడమవుతున్నది, పంట కాలువలను తొలగించడమయింది.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ దేవినేని రాజశేఖర్: అధ్యక్షా, ఒక చిన్న సజెషన్. మాకు ఇంతింత మెటీరియల్ ఇస్తున్నారు. ఆ మెటీరియల్‌ని ఎవరూ మోసుకెళ్లరు. ఎట్లాగో మీరు మాకు ల్యాప్‌టాప్స్ ఇచ్చారు కాబట్టి ఈ మెటీరియల్‌కి సంబంధించిన సీడీలు ఇస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్: ఈ మెటీరియల్ అంతా ఒక డిపార్ట్‌మెంట్‌కి సంబంధించినది కాదు. వేరియస్ రిపోర్ట్స్ ఇవి.

శ్రీ దేవినేని రాజశేఖర్: సీడీలు ఇవ్వమనండి బాగుంటుంది. ఈ మెటీరియల్ చాలా ఎక్కువగా ఉంది.

మిస్టర్ స్పీకర్: ఎం.ఎల్.ఏ అంటే బరువు, బాధ్యత అన్నీ మొయ్యాలి. మీకు ఇబ్బందిగా ఉంటే సరే. మన లైబ్రరీలో కూడా ఈ మెటీరియల్ ఉంటుంది.

శ్రీ దేవినేని రాజశేఖర్: అధ్యక్షా, అసలు ఈ సూక్ష్మ సేద్యం సక్సెస్ అయ్యిందా అని మంత్రి గారిని అడుగుతున్నాను. వివిధ ఎత్తిపోతల పథకాలు చెపడుతున్నారు, అక్కడ సూక్ష్మ సేద్యం అని పెట్టడం, దానికి సంబంధించి కాలువలు తవ్వకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పంట కాలువలు లేకపోవడం వల్ల నీళ్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ కూడా ఉంది. ఏ.ఎం.ఆర్ ప్రాజెక్టును తీసుకుందాము. అక్కడ కాలువల నిర్మాణం పూర్తి అయ్యింది. ఆ ప్రాజెక్టు కింద సూక్ష్మ సేద్యం అన్నారు, పంట కాలువలు తవ్వడం ఆపుచేశారు. కాంట్రాక్ట్ ఇచ్చి మళ్లీ ఆపు చేశారు. మంత్రి జానారెడ్డి గారు కూడా ఈ విషయమ్మై సి.యం గారికి ఒక లేఖ రాసారని నేను పేపర్‌లో చదివాను. ఖరీఫ్ సీజన్‌ల్ 2.7 లక్షల ఎకరాలలో సూక్ష్మ సేద్యం చేస్తామని అన్నారు. పరికరాలు అమర్చి, నీటిని సరఫరా చెయ్యడానికి ఏ కంపెనీ కూడా సిద్ధంగా లేదని చెబుతున్నాను. దీనికి సంబంధించి అనధికారంగా పిల్ల కాలువలు తవ్వడం, తద్వారా నీటి కోసం ఘర్షణలు జరుగుతున్న మాట వాస్తవమా కాదా అని మంత్రి గారిని అడుగుతున్నాను. పిల్ల కాలువలు త్రవ్వాలని, ఇ.పి.సి ప్యాకేజ్‌లో భాగంగా ఉండగా, ఈ పనులను తొలగించడం వల్ల ప్రభుత్వానికి నష్టం,

కాంట్రాక్టర్లకు లాభం వచ్చే మాట వాస్తవమా కాదా? ఏదైనా ఒక ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రాక్టికల్‌గా చూడమనండి. సక్సెస్ అయిన తరువాత పెట్టమనండి. సూక్ష్మ సేద్యం ఎక్కడా సక్సెస్ కావడం లేదు. ఏ.ఎం.ఆర్.పిలో 5400 ఎకరాల కోసం 16,17 డిస్ట్రిబ్యూటరీలలో ఈ సాగును చేపట్టమయింది, దరిదాపు రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసామని చెప్పారు. పోనీ అక్కడైనా ఈ సూక్ష్య సేద్యం సక్సెస్ అయ్యిందా? ఏ.ఎం.ఆర్.పి ఎగువ కాలువను సూక్ష్మ సేద్యం నుండి పూర్తిగా మినహాయించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవసభ్యులు ఈ సూక్ష్మ సేద్యం ఎక్కడైనా విజయవంతం అయ్యిందా అని అడుగుతూ ఏ.ఎం.ఆర్.పి దగ్గర ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఒక విషయం వారి దృష్టికి, సభ దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్రంలో సూక్ష్మ సేద్యం కార్యక్రమాన్ని గత సంవత్సరం, మూడు లక్షల ఎకరాలలో చేపట్టడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, ఇప్పటివరకూ ఎనిమిది లక్షల డెబ్బై అయిదు వేల ఎకరాలలో సూక్ష్మ సేద్యం కార్యక్రమాన్ని విజయవంతంగా చేసాము. దీనికి కేంద్రప్రభుత్వం నలభై శాతం, మన రాష్ట్ర ప్రభుత్వం ముప్పై శాతం మొత్తం డెబ్బై శాతం సబ్సిడీతో సూక్ష్మ సేద్యాన్ని ఎంకరేజ్ చెయ్యడం జరుగుతుంది. ఎత్తిపోతల పథకంలో భాగంగా ఈ సూక్ష్మ సేద్యాన్ని ప్రారంభించాము. అత్యంత ఎక్కువ ఖర్చుతో, అత్యంత ఎక్కువ ఎత్తుకు, ఎత్తిపోసి, వచ్చిన నీటిని సమర్థవంతంగా వాడుకోవడానికి సూక్ష్మ సేద్యాన్ని ప్రారంభిస్తే బాగుంటుంది, రైతులకు మేలు జరుగుతుందని భావించాము. ఈ పథకం క్రింద ఆరుతడి పంటలు వేయవలసిన అవసరం ఉంది. ఆరుతడి పంటలలో సూక్ష్మ సేద్యం విజయవతంగా నడుస్తుంది కాబట్టి ఏ.ఎం.ఆర్.పిలో ప్రయోగాత్మకంగా 5400 ఎకరాలలో చేపట్టాలని నిర్ణయించాము. ఇందులో అనేక ఇబ్బందులు రాజకీయంగా కలిగించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ఈ విషయంపై అర్థం చేసుకునే అవకాశం ప్రభుత్వానికి ఇవ్వకముందే, కొన్ని పత్రికల వారు రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి, వారి అభిప్రాయాలు తీసుకున్నారు. కొన్ని రాజకీయా పార్టీలు ఆయా గ్రామాలకు వెళ్లి ప్రజలకు రెచ్చగొట్టే కార్యక్రమం చేసినందువల్ల ఈ కార్యక్రమం ఆలస్యంగా జరుగుతుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. వీటన్నిటినీ అధిగమించి, గత జూలైలో ఏ.ఎం.ఆర్.పిలో ఈ ప్రయోగాత్మక పథకాన్ని చేపట్టడానికి అధికారులు వెళ్లారు. జూలై, 2,3,6,7 తేదీలలో అధికారులు నిరసనను ఎదుర్కొన్నారు. జూలై, 10వ తేదీన రైతులను సమావేశపరచి, వాళ్లకు విశదీకరించే కార్య క్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. జూలై, 11,12,13 వ తేదీలలో మూడు అంశాలపై చర్చ జరిగింది. వారికి సహాయాన్ని అందించాలని, వారి సందేహాలను నివృత్తిపరచాలని రైతులు కోరారు. పంట పూర్తి అయిన తరువాత ఈ సంపులను నిర్మించాలని అన్నారు. సంపుకు కావలసి స్థలం రైతు దగ్గర ఉంటుంది. దానికి నష్టపరిహారం ఇప్పించాలని వారు కోరారు. సూక్ష్మ సేద్యానికి కరెంట్ కూడా ఉచితంగా ఇస్తామని చెప్పి రైతులను ఈ కార్యక్రమానికి ఒప్పించడం జరిగింది. ఈరోజు 5400 ఎకరాలకు గాను 5000 ఎకరాలకు రైతులు ఒప్పందం చేసుకున్నారు. దాదాపు మూడు వందల పైచిలుకు సంపుల నిర్మాణాం పూర్తి అయ్యింది. అరవై మోటార్లు కూడా ఫిక్స్ చెయ్యడం జరిగింది. ఈ సంవత్సరం ఇక్కడ ప్రయోగాత్మకంగా చేపట్టిన తరువాత మిగిలిన ప్రాంతాలలో చేస్తాము. రైతులను కష్టపెట్టకుండా, రైతుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. పంట కాలువల నిర్మాణాలను దీని నుండి తొలగించడం జరిగిందని చెబుతున్నారు. ఏ.ఎం.ఆర్.పిలో 16,17 డిస్ట్రిబ్యూటరీలలో తప్ప రాష్ట్రంలో మిగతా ఎత్తిపోతల పథకాలలో పంట కాలువల నిర్మాణాలను చేపట్టమని ఆదేశాలిచ్చాము. పంట కాలువల నిర్మాణం ఈ రెండింటిలో మాత్రమే జరగడం లేదు. పంటకాలువలు చేపట్టకపోవడం వల్ల ఇబ్బంది అవుతుందనే మాట చెప్పారు. ఇదే ఏ.ఎం.ఆర్.పిలో గత ఇరవై సంవత్సరాల నుండి ఒక్క ఎకరానికి నీళ్ల ఇచ్చే

పరిస్థితి లేకపోయింది కాబట్టి, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పంట కాలువలను నిర్మించి, నీళ్లు అందించే విధానాన్ని సానుకూలంగా చేపడుతుందని సభ దృష్టి తీసుకొస్తున్నాను.

ఉ.10.00

(తెలుగుదేశం సభ్యులు తమకు ప్రశ్నించే అవకాశమివ్వాలని కోరుతూ తమ తమ సీట్లనుంచి లేచారు)

(శ్రీ టి.దేవేందర్‌గౌడ్ నుంచి అంతరాయం)

MR.SPEAKER: He did not mention any one. It is very clear. After 9.30 all single supplementaries. Kindly listen to me. Now, the question No.8899 Minister for Major Irrigation and Medium Irrigation.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ః అధ్యక్షా, హోం మంత్రిగారు నల్గొండ జిల్లాకు సంబంధించినవారు. వారిని ఈ విషయంలో మాట్లాడమని చెప్పండి. హోం మంత్రిగారు లేచి మాట్లాడాలి. ప్రజలను మోసం చేస్తున్నారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, వారి పార్టీవారే మోసం చేస్తున్నారు.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్(మేడ్చల్)ః అధ్యక్షా, మంత్రి జానారెడ్డిగారు మైక్ తీసుకొని మాట్లాడమని చెప్పండి. తమాషాలు చేస్తున్నారు.

## సీలేరు నదిపై రిజ ర్వాయరు నిర్మాణం

ప్రశ్న నెం . 286 (8899)

సర్వశ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం), టి.వీరభద్రం(ఖమ్మం), కె.వెంకట నరసయ్య(మధిర), నోముల నరసింహయ్య, ఎం.ఏ.గఫూర్(కర్నూల్), జె.రంగారెడ్డి(మిర్యాలగూడ), కె.లక్ష్మణమూర్తి(నాగూరు), ఎం.నరసింహ(ఇబ్రహీంపట్నం) – గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) చింటూరు, వి.ఆర్.పురం మండలాలలోని గిరిజన గ్రామాలకు సాగునీటి సౌకర్యాన్ని కల్పించడాకి ఖమ్మం జిల్లా, చింటూరు మండలంలోని సీలేరు నదిపై నేలకోట గ్రామం వద్ద ఒక రిజర్వాయరును నిర్మించాలనే ప్రతిపాదన ఏదెనా వుందా;

ఆ) అయితే, అందుకయ్యే వ్యయమెంత, సాగు కిందకు వచ్చే విస్తీర్ణమెంత;

ఇ) రాష్ట్రంలో కొనసాగుతున్న సాగునీటి అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రిజర్వాయరును నిర్మించడానికి తీసుకొనే చర్య ఏమిటి?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖామంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య)ః**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, ఖమ్మం జిల్లా చింటూరు మండలంలోని నేలకోట గ్రామంవద్ద కొత్త ప్రాజెక్టు కట్టాలని అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్యగారు 1978లో రాసిన "ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర నీటి పథకాలు'' అనే పుస్తకంలో స్పష్టంగా తెలియజేశారు. సీలేరు నదిపై నేలకోట గ్రామం దగ్గర డైవర్షన్ స్కీం కడితే ఇరిగేషన్ మరియు విద్యుదుత్పత్తికి కూడా ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో ప్రతిపాదనలు ఆనాటినుంచి ఉన్నాయి కానీ మంత్రిగారు సమాధానంలో లేదండీ అంటున్నారు. రెండవ, మూడవ ప్రశ్నలకు సమాధానంగా ఈ ప్రశ్న ఉత్పన్నం కాదన్నారు. 1975 నుంచి ఇప్పటివరకు ఈ ప్రాజెక్టు గురించి వివిధ రూపాల్లో ప్రజలు కోరుతున్నారు. అనేక రకాలుగా అధికారులు సర్వేలు కూడా చేశారు. సీలేరు నదిపై నేలకోట గ్రామం దగ్గర ప్రాజెక్టు కడితే చింతూరు, వి.ఆర్.పురం మరియు కూనవరం మండలాలలోని అనేక గిరిజన గ్రామాలకు సాగునీరు, తాగునీరు అందుతుంది. ఆ గ్రామాలు ప్రస్తుతం వర్షపునీటిపై ఆధారపడి మాత్రమే జీవనం సాగిస్తున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మిస్తే గిరిజన గ్రామాలలోని యాభై వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని గతంలో అంచనా వేశారు. ఈ విషయంలో నీటిపారుదల అధికారులు కూడా సర్వే చేశారు. మంత్రిగారు సమాధానం చెబుతూ ఒక్క ముక్కలో లేదని సమాధానం చెప్పారు. ఇలా చెప్పడం చాలా అన్యాయం, అక్రమం. ఇప్పటికైనా మంత్రిగారు మరొకసారి ఆలోచించి పొల్లూరు దగ్గర ప్రాజెక్టు కడితే సాగునీటి సౌకర్యంతోబాటు, విద్యుదుత్పత్తికి కూడా ఉపయోగపడుతుంది కావున ఇది చాలా ముఖ్యమైనది.

ఈ ప్రాజెక్టు గురించి సీపీయం పార్టీ చాలా కాలం నుంచి ఆందోళన చేస్తున్నారు. నేలకోట దగ్గర సీలేరు నదిపై కట్టాలని ఎంతో కాలంనుంచి కోరుతున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 1982లో అంచనాలు తయారుచేసినపుడు 84 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని, సాగునీరు, తాగునీరుతోబాటు విద్యుదుత్పత్తి కూడా చేయవచ్చునని రిపోర్టులో స్పష్టంగా ఉంది కావున మంత్రిగారు మరొకమారు పరిశీలించాలని కోరుతున్నాను. దీనివలన మూడు మండలాలలో ఉన్న 99 శాతం గిరిజనులకు ప్రయోజనం కలుగుతుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు జలయజ్ఞం కార్యక్రమం తీసుకొచ్చే ముందు పుచ్చలపల్లి సుందరయ్యగారు చెప్పినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందడానికి వీలవుతుందని, వారే నాకు ప్రేరణ అని రెండు మూడు సార్లు చెప్పారు. అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య గారు చెప్పిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని నేలకోట గ్రామం వద్ద సీలేరు నదిపై ప్రాజెక్టు నిర్మించడానికి అనేక మార్గాలు, అవకాశాలున్నాయి కావున మంత్రిగారు స్పష్టమైన హామీని ఇచ్చి, ప్రాజెక్టు నిర్మించినచో ఆ ప్రాంతంలోని గిరిజనులకు, రైతులకు మేలు కలుగుతుంది. కావున వెంటనే ఈ ప్రాజెక్టు నిర్మించాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ఈ ప్రశ్న వేసినందుకు గౌరవ శాసనసభ్యులను మనసారా అభినందిస్తున్నాను. ఎందుకంటే పట్టువదలని విక్రమార్కునిలా ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రాజెక్టు రెండున్నర దశాబ్దాలనుంచి పెండింగ్‌లో ఉంది. 2002వ సంవత్సరంలో ఈ సభలోనే ఈ ప్రాజెక్టుపై చర్చించినపుడు కూడా అదే సమాధానం, సమాచారం వస్తున్నది. కానీ ఇక్కడ సమస్య ఏమంటే అప్పుడైనా, ఇప్పుడైనా ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలోని ప్రాంతాలు ముంపుకు గురయ్యే పరిస్థితి ఉంది. రెండోది, ఆ ప్రాజెక్టు ప్రాంతం పూర్తిగా రిజర్వ్ ఫారెస్ట్‌లో ఉంది. సుమారు యాభై కిలోమీటర్లదూరం కాలువలు తవ్వాలి. మూడవది, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంవల్ల ఇప్పుడు ప్రతిపాదించబడిన ఏరియా కొంతవరకు మునుగుతున్న అంశం. నాల్గవది, ఈ ప్రాజెక్టు నిర్మాణంవల్ల కేవలం పద్నాలుగు వేల ఎకరాలకు మాత్రమే నీటిసరఫరా చేసే అవకాశాలున్నాయని, ప్రతిపాదిత డ్యాం నిర్మాణ ఖర్చు ఎక్కువ అవుతుందని, నీటిని తరలించడానికి దూర

ప్రాంతాలకు కాలువలు తవ్వవలసి రావడంతో వయబులిటీ లేదని తెలిసింది. ఐదవది, అంతరాష్ట్ర జలవివాదాల సమస్యలు పరిష్కరించే దశలో దశాబ్దాలు గడుస్తున్న నేపథ్యంలో............

(అంతరాయం)

I have a better answer for pending two and half decades. ఇప్పటికే ఒరిస్సాతో మనకున్న అనుభవం దృష్ట్యా, రెండెకరాల ముంపు గురించి సమస్య దాదాపు నలభై సంవత్సరాలు పెండింగ్ ఉన్నా, ఇప్పటికీ అనుమతులు లభించలేని సందర్భంలో ఈ ప్రాజెక్టు విషయమై ఇబ్బందులున్నాయి. ఈ ప్రాజెక్టు విషయమై నిన్న నేను అధికారులతో చర్చించిన సందర్భంలో నేలకోట గ్రామందగ్గర ప్రాజెక్టు నిర్మాణం చేపట్లడానికి ఇబ్బందులున్నాయని అధికారులనుంచి సమాధానం రావడం జరిగింది. అది కూడా కేవలం పద్నాలుగు వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అవసరాలలు తీర్చడానికి అవకాశమున్నందున, వేరే రూపంలో అయినా అనగా ఎత్తిపోతల పథకాలద్వారా అయినా ఆ ప్రాంతానికి నీరందించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. నేలకోట దగ్గర కాకపోయినా, రిజర్వ్ ఫారెస్ట్ నుంచి కాకపోయినా, ఇతర రాష్ట్రాల అభ్యంతరం లేకుండా మన రాష్ట్ర పరిధిలోనే ఎత్తిపోతల పథకాలద్వారా తీసుకొనే అవకాశాలన్నీ పరిశీలించమని కోరడమే కాకుండా సమగ్రంగా సర్వే చేసి, ఇన్వెస్టిగేషన్ చేయడానికి నిన్ననే అధికారులను ఆదేశించడం జరిగింది. పట్టువదలని విక్రమార్కునిగా ప్రయత్నాలు చేస్తున్నందుకే గౌరవసభ్యులను నేను అభినందిస్తున్నాను. ఆ ప్రాంత గిరిజనులకు కూడా అన్ని కార్యక్రమాలు చేసి, నీటి అవసరాలు తీర్చాలని ఆ ప్రశ్ననే మరొకసారి ఆరు సంవత్సరాల తరువాత ఈ సభలో చర్చించి సాధించడానికి చేసే ప్రయత్నాలు హర్షించదగినవి. జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా వారి కోరిక నెరవేరే విధంగా ప్రయత్నిస్తామని ఈ సభ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, ఈ ప్రశ్న ఈ సభలో 1999లో, 2002లో ప్రస్తావనకు వచ్చింది. అప్పటి భద్రాచలం శాసనసభ్యులు బుజ్జిగారు ఆనాడు శాసనసభలో ఈ అంశాన్ని ప్రస్తావించారు. అప్పటి ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడుగారు వారికి రాసిన లేఖ కూడా నాకు వచ్చింది. అందువలన అత్యంత ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టును సీలేరు నదిపై నేలకోట గ్రామం వద్ద చేపట్టాలి. మంత్రిగారు సమాధానం చెబుతూ ఒరిస్సాతో జలవివాదముందని చెప్పారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడితే ఒరిస్సాతో అటువంటి ఆటంకం ఉండదు. అది కేవలం డైవర్షన్ స్కీం మాత్రమే కావున ఒరిస్సాలోని ఒక్క గ్రామం కూడా ముంపుకు గురికాదు. అక్కడ ప్రాజెక్టు కట్టడానికి ఇతర రాష్ట్రాలతో ఎటువంటి వివాదం లేదు కావున వెంటనే చేపట్టినచో చింటూరు, వి.ఆర్.పురం, కూనవరం మండలాలలోని దాదాపు 99 శాతం గిరిజన జనాభా ఉన్నందున వారికి ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. ఈ ప్రాంతం పోలవరం ప్రాజెక్టు ముంపు పరిధిలో లేదు. కావున ఎటువంటి ఆటంకాలు లేకుండా, ఇతర రాష్ట్రాలతో వివాదం లేకుండా ఉన్న మంచి పథకం. ఈ ప్రాజెక్టు నిర్మించనచో విద్యుదుత్పత్తి కూడా చేయవచ్చు కావున తక్షణం చేపట్టాలని కోరుతున్నాను. ఈ ప్రాజెక్టుకోసం ఎప్పుడు సర్వే చేస్తారో మంత్రి గారు చెప్పాల్సిందిగా కోరుతున్నాను. రెండు రోజుల క్రితం నేను దుమ్ముగూడెం ప్రాజెక్టు గురించి కూడా ఈ సభలో ప్రస్తావించాను. దుమ్ముగూడెం మరియు నేలకోట ప్రాజెక్టులు రెండూ నా నియోజకవర్గంలో నిర్మించవలసిన ముఖ్యమైన ప్రాజెక్టులు. ఈ ప్రాజెక్టులు నిర్మించినచో గిరిజన ప్రాంతాలకు నీరువచ్చి సస్యశ్యామలం అవుతాయి. కావున ఈ రెండు ప్రాజెక్టులకు వెంటనే చేపట్టడానికి స్పందించి, చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.10

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. నేలకోట వద్ద ప్రతిపాదన చేస్తున్న ఈ పథకం కష్టతరమైన పథకం అని చెప్పాను. కానీ దీన్ని సమీక్షించే సందర్భంలో ఏ ప్రాంతానికైతే నీళ్లు అవసరమని కోరుతున్నారో ఆ ప్రాంతం నీటి అవసరాలు తీర్చడానికి నిన్ననే అధికారులతో సమీక్షించడం తోబాటు ఆ ప్రాంతంలో వివాదాలేవీ లేకుండా నీటి సరఫరా చేసే పథకానికి రూపకల్పన చేయమని తద్వారా అవసరమైన మేరకు ప్రైవేట్ కన్సల్టెన్సీ ద్వారా పూర్తి స్థాయి డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారుచేయమని ఆదేశాలు ఇచ్చాను. 2002 లో అప్పటి ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. ఆ తరువాత ఈ ప్రభుత్వంలో మీరు రిప్రజెంటేషన్ ఇచ్చారు. ఇది ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయం పద్ధతులు ఈ వ్యవస్థలో ఆలోచన చేయలేదు. కేవలం నేలకోట వద్ద ప్రతిపాదన మాత్రమే అధ్యయనం చేయడం వల్ల ఇప్పటివరకు దాని మీద ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడం దురదృష్టకరం. అయినప్పటికీ నిన్ననే ఇది పూర్తి స్థాయిలో ఆయా గిరిజన ప్రాంతాలకు నీటి సరఫరా చేయడానికి ప్రభుత్వం తప్పనిసరి చర్యలు తీసుకోవలసి ఉంది. అవసరమైతే గౌరవ శాసన సభ్యులు గారిని కూడా నా ఛాంబర్‌లోకి పిలిచి అధికారులతో చర్చించి వారి సమ్మతి మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామనే మాట ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

MR.SPEAKER : Question No. 287(9089) has been withdrawn by the Member. Now Question No. 9402, Minister for School Education……

## త్రిభాషా సూత్రం క్రింద ఉర్దూను తప్పనిసరిగా బోధించుట

ప్రశ్న నెం.288(9402-యు)

Sarvasri Akbaruddin Owaisi(Chandrayanagutta), Mumtaz Ahmed Khan(Yakutpura), Mohd.Muqtada Khan(Karwan), Syed Ahmed Pasha Quadri(Charminar) and Mohd.Moazam Khan(Asifnagar) - Will the Minister for school education be pleased to stater:

a) The question is whether it is a fact that the 3 language formula is not effectively implemented in our State;
b) Whether it is also a fact that the Government has provided for compulsory teaching of Urdu Language under this formula to the students of Linguistic minorities; and
c) if so, the details thereof?

**MINISTER FOR SCHOOL EDUCATIONSRI C.DAMODAR RAJA NARASIMHA :**

a) No Sir.
b) No Sir
c) Does not arise

MR.SPEAKER: Owaisi Sab, it has become very easy for you.

SRI AKBARUDDIN OWAISI : Sir, answer to each and every of my question is like that. Hon'ble Speaker Sir, first and foremost the most important thing is that I was not able to understand the answers given to me. I would like to read question a) Whether it is a fact that 3 language formula is not effectively implemented in our State? For that the answer is no. Question b) Whether it is also a fact that the Government has provided for compulsory teaching of urdu language under this formula to the students of

linguistic minorities. Again the reply is no. If the Hon'ble Minister is saying 'No' for question (a), for the question (b) also, it should have been 'No". For the first question Sir, Hon'ble Minister should have said "Yes", but he has said "No". How is it possible Sir? For the first question, it should have been said "Yes", but the Hon'ble Minister has said "No" for it. Sir, I am unable to understand this.

MR.SPEAKER : Minister will explain it.

SRI AKBARUDDIN OWAISI : Sir, after the Minister explains it, I will ask the next question.

MR.SPEAKER: Minister garu, some basic doubts.

SRI C. DAMODARA RAJA NARASIMHA : The question is whether it is a fact that the 3 language formula is not effectively implemented . It is effectively implemented is the answer.

SRI AKBARUDDIN OWAISI : Sir, about this 3 language formula, there is a very old history. This 3 language formula was evolved in 1947. Later on an education policy was framed in 1986, which said that there should be 3 languages i.e., Hindi, English and modern language or a southern India language. In 1972 a Gujral Committee was constituted. Again Government of India constituted by resolution dt. February, 15 1990 a Committee of experts to examine the implementation of the recommendations of Gujral Committee. This was accepted and admitted by all the Constitutional authorities on consensus and the State Government has also agreed upon the acceptance of this 3 language formula. But in our State the schools of English language have completely ignored the students belonging to linguistic minority and forced to forego the right of learning their own mother tongue.

I would like the Hon'ble Minister to let this House know that the manner in which the 3 language formula is implemented in our State and the number of schools in which this facility is provided. The standard belonging to Urdu speaking minority who desired to learn their language whichever might be their medium of instruction or other than mother tongue are forced to learn their language of medium the official language Telugu and national language Hindi by this method.

Sir, further I would like to know whether this 3 language formula was implemented in respect of students. Pursuing their studies in Telugu or English medium whether the Government is aware that the missionary schools, corporate schools in city or else was not providing teaching urdu as 1st language schools and minority students were forced to opt for hindi. Sir, all these missionary schools corporate schools and other schools follow a curriculam and course provided and given by the State Government and again the State Government gives them the recognition for the school. But they are not following this 3 language formula. For this what is the Government doing. The urdu is at the verge of finishing In all the schools it is a mandatory and constitutional obligation for al the schools to have It is 3 language formula to provide education as a first language to a student who has his mother tongue as Telugu or Hindi or Sanskrit or any language. If we see in the Government syllabus Government calenders 3 language formula Telugu is shown, Hindi is shown and Sanskrit is shown and Urdu is not shown. Why is Urdu not shown in that. I would like to know through you the replies for all these questions and lastly this is a very broad subject. Through you I would like to request the Hon'ble Minister to please call for a meeting so that we could bring all the grievances and injustices caused to urdu language so that we could sort out the issue.

SRI C.DAMODARA RAJA NARASIMHA : Speaker Sir, the Government of A.P. introduced education Rules in 2003 through G.O.Ms. 86. 3 language formula had been followed. There are 3 types of schools. Telugu medium, English medium and the other media . In these 3 types, there are 3 types of schools Telugu, English and other media schools. In Telugu medium, the first language is Telugu second language is Hindi and the 3rd language is English. In the English Medium classes 1 to 10 the first language is mother tongue i.e., Telugu 2nd language is Hindi and in other media i.e., Urdu media Tamil media the 1st language is Urdu or Tamil or Kannada. The Hon'ble Member has said that Urdu is neglected particularly in schools despite the recognition Urdu is not being given the prominence. To a certain extent it is a fact sir. Particularly as far as the state syllabus is concerned we are implementing completely. There may be some discrepancies but with regard to CBSE and ICSE we give the recognition but ultimately it is left to the Central Board and they have 2 optional languages. It is the prerogative of the management. Therefore, as the Hon'ble Member has said it is a very large subject and I will definitely call the members to my chambers we will discuss and sort it out.

SRI AKBARUDDIN OWAISI : About the prerogative of the management no Sir it is not the real prerogative of the management. It is the state Government and the Central Government which gives them the curriculum and the course which they are following and at the same time it is the State Government and the Central Government which gives them the recognition. So, it is compulsory it is for them to abide by a law which has been passed by parliament and it is also been accepted by the State Government. They are totally ignoring and there are many other facts also. This is such a big report. That is the reason I request through you to ask the Hon'ble Minister to please call for a meeting so that they can sort out all these issues. All these missionary schools, corporate schools a meeting should be called upon for them and they should be clearly given instructions that we are following the formula of 3 languages and any student with any mother tongue they should be provided it is very clearly stated if a student of mother tongue with Urdu is studying in English medium from 3rd to 8th class he should be provided Urdu as a 2nd language but that is not getting carried and any student studying in Telugu Medium again the same implies to him . From 3rd class to 8th class 2nd language should be compulsory as Urdu because Urdu is his mother tongue if the mother tongue is Hindi the same should be followed.

MR. SPEAKER : Your point is well taken. He said he will call for a meeting. Anyway Minister garu would you like to reiterate once again.

SRI AKBARUDDIN OWAISI : Lastly about the state of Urdu it is very pathetic. The primary school buildings are 432 own buildings are 145 and rented buildings are 287. In Hyderabad for the last 10 years more than 100 Urdu Medium Schools are closed. Upper Primary School the total schools are 64 own buildings are 34 and rented buildings are 34. As far as the vacancy position is concerned, the total teaching posts are sanctioned for 259463 present vacancy 29000. In primary schools Head Master the sanctioned posts are 113. Present 63 vacancies 44%. High Schools also Urdu medium I am talking about sanctions 62 present 36 and 26 42% are again vacant. I request that many schools which do not have toilets, electricity, play ground. I request though you in this meeting the Urdu schools state and the vacancy position of teaching staff should also be addressed in the meeting.

SRI C.DAMODARA RAJA NARASIMHA : Yes everything will be addressed.

MR. SPEAKER : Question No. 289(8869) has been withdrawn by the Member.

ఉ.10.20

## ఐ.డి.పి.ఎల్. భూముల స్వాధీనం

ప్రశ్న నెం .290( 9402 – కె)

సర్వశ్రీ టి. దేవేందర్ గౌడ్, నాగం జనార్దన రెడ్డి(నాగర్ కర్నూల్), కె. హరీశ్వర్ రెడ్డి(పరిగి), జి. సాయన్న(సికింద్రాబాద్ కంటోన్మెంట్), పి. కేశవ్, కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం – గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలోని హైదరాబాదు, బాలానగర్‌లో ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యుటికల్స్‌కు సంబంధించిన 891 ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనపర్చుకున్నదా ?

ఆ) ఏపిఐఐసి కి, సదరు భూములను అప్పగించిన గత ప్రభుత్వ ఉద్దేశమేమిటి?

ఇ ) ప్రభుత్వం, ఏ అవసరాలకు ఆ భూములను వినియోగిస్తుంది, ఆ వివరాలేమిటి ?

**రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రిగారు (శ్రీ ధర్మాన ప్రసాదరావు) ః**

అ) అవునండీ.

ఆ) ఏపిఐఐసికి భూమిని అప్పగించడానికి సంబంధించి గత ప్రభుత్వ ఉద్దేశం ఈ ప్రభుత్వానికి తెలియదు. ఏమైనప్పటికీ, 1994, ఫిబ్రవరిలో బాలానగర్ మండలంలోని 891 ఎకరాల 38 గుంటల విస్తీర్ణం గల ప్రభుత్వ భూమిని లైఫ్ సేవింగ్ డ్రగ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కోసం పరిశ్రమను నెలకొల్పేందుకు మెసర్స్ ఐడిపిఎల్ కు కేటాయించడం జరిగింది. కేటాయింపు నిబంధనలను ఉల్లంఘించినందుకు చట్ట ప్రకారం తగు రీతిగా కార్య విధానాన్ని పాటి స్తూ, ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడమయింది.

ఇ) ఇతరులు ఎవ్వరూ ఆక్రమించుకోకుండా చూసేందుకు ఈ భూములను ఎపిఐఐసి ఆధీనంలో ఉంచడమయింది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః స్పీకర్ సార్ ఈ ఐడిపియల్ గురించి మనకందరకూ తెలుసు, ఇది చాలా ప్రతిష్టాత్మకమైనటువంటి ఔషధాలకు సంబంధించిన ఫ్యాక్టరీ, హైదరాబాదులో మొన్నటివరకు కొనసాగుతూ వచ్చింది. దానిని రివైవ్ చెయ్యడానికి మేము చాలా ప్రయత్నం చేశాము మరియు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను రిక్వెస్ట్ చెయ్యడం జరిగింది. కానీ వివిధ కారణాలవల్ల వారు సరైన పద్ధతిలో స్పందించని కారణంగా చాలా యూనిట్లు మూత పడ్డాయి. 1961వ సంవత్సరంలోనే దానికి 891 ఎకరాలు ఇవ్వడం జరిగింది. నా నియోజకవర్గం చాలావరకు ఇందులోకి వస్తుంది. చాలా మంది కార్మికులు ఈ రోజు విఆర్‌ఎస్ తీసుకొని వెళ్లిపోయారు. కొంతమంది క్వార్టర్స్‌లో ఉన్నారు. కూడా 174 మంది ఇప్పటికీ ఉన్నారు. మిగతా కొన్ని క్వార్టర్స్ ఖాళీగా ఉన్నాయి. అక్కడ ఉన్న అందరూ నానా ఇబ్బందులు, బాధలు పడుతున్నారు. ప్రభుత్వం APIIC ని హాండోవర్ చేసుకున్నామని చెపుతోంది. కానీ ఇంకా అక్కడ కాంట్రొవర్సీ జరుగుతోంది. IDPL వారు కొందరు కోర్టుకు వెళ్లి APIIC ని తీసుకోకుండా అడ్డుకుంటున్నారు. IN BETWEEN కార్మికులను క్వార్టర్స్‌ను ఖాళీ చేసి వెళ్లిపొమ్మని చెబుతున్నారు. పదివేల కోట్ల రూపాయలకు సంబంధించిన ఆస్తులు నగరం నడిబొడ్డున ఉన్నాయి. కొన్ని వేలమంది కార్మికులు చాలా దయనీయ పరిస్థితిలో ఉన్నారు. కనీసం ఆ స్థలాలను వారికి ఇండ్ల పట్టాలుగా ఇవ్వడానికి మీరు ఏమైనా ప్రయత్నం చేస్తారా? లేదా ఇది కూడా

తీసేసుకుని అమ్మేస్తారా? APIIC పరిస్థితి ఏమిటి? PLAN OF ACTION ఏమైనా ఉందా? ఎందుకోసం మీరు హాండోవర్ చేసుకున్నారా? దీని మీద మీరు ఫర్దర్‌గా ఏం చెయ్యబోతున్నారో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఈ భూమిని LIFE SAVING DRUGS తయారు చెయ్యడానికి ప్రభుత్వం కేటాయించింది. ఏ పర్పస్ కోసమైతే ప్రభుత్వం ఆ స్థలాన్ని ఇచ్చిందో ఆ పర్పస్ డీవియేట్ అవుతున్నట్లుగా ప్రభుత్వం దృష్టికి వచ్చినప్పుడు దీనికి నోటీసు ఇచ్చి ప్రభుత్వం ఈ భూమిని రెజ్యూమ్ చేసుకుంది. నోటీసు మీద వారు రిప్లై ఇచ్చారు. సీజ్ చేసిన తరువాత ఉన్నత స్థాయి అధికారులతో ఒక కమిటీ జరిగింది. రిప్లై ప్రభుత్వానికి శాటిస్‌ఫాక్టరీ గా లేదు కనక ఈ భూమిని రెజ్యూమ్ చేసుకొని APIIC కి ఇవ్వలేదు. సేఫ్ కస్టడీలో పెట్టడానికి మాత్రమే APIIC కి ఇవ్వడం జరిగింది. దీనిమీద వెంటనే కమీషనర్ అప్పీల్స్ కు అప్పీలు చేసుకున్నారు. కలెక్టరు నిర్ణయం మీద హైకోర్టు కూడా వారు పిటీషన్ వెయ్యడం జరిగింది.
ఉ.10.30

ఈ పిటిషన్ డిస్‌పోజ్ ఆఫ్ చేస్తూ కమీషనర్ ఆఫ్ అపీల్సుకి డిస్‌పోజ్ ఆఫ్ చేయమని ఒక డైరక్షన్ ఇచ్చింది. అంతవరకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి స్టే గ్రాంట్ చేసింది. నిజంగా లీగల్‌గా చెప్పాలంటే నేడు హైకోర్టు స్టే చేసింది. ఈ కేసు అంతా కమీషనర్ ఆఫ్ అపీల్సు డిస్‌పోజ్ ఆఫ్ చేయాలి, ఫైనల్ ఔట్‌కమ్ వచ్చిన తరువాత కమీషనర్ ఆఫ్ అపీల్సు నిర్ణయం తీసుకుంటారు. తరువాత భూమి అంటే ఏమి చేయాలి అనే దానికి ఒక అభిప్రాయం వుంటుంది. అలాంటి సందర్భంలో అందులో వున్నటువంటి కార్మికులు లేదా క్వార్టర్సులో నివసిస్తున్నవారు, అంట్లాంటి అంశాలు గురించి ఉన్నత స్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. అంతవరకు కోర్టు జడ్జిమెంటు రాకుండా ప్రభుత్వ చర్యని కోర్టు సమర్ధిస్తుందా లేదా అన్నది తెలియకుండా ఇలాంటి సందర్భంలో మాట్లాడడం సబ్‌జ్యుడిషియస్ అవుతుందని నేను అభిప్రాయపడుతున్నాను. సందర్భం వచ్చినప్పుడు సభ్యులు చెప్పిన సూచనలు సానుభూతితో ప్రభుత్వం పరిశీలిస్తుందని మాత్రం మనవిచేస్తున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ప్రభుత్వం ఈ విషయంలో ఉల్లంఘన క్రింద ఉన్నది ఏరకంగా తీసుకొనే ప్రయత్నం చేసింది దానికి చాలా అడ్వాన్సు అయినారు. ఇక్కడ మా ఇంటరెస్టు అల్లా కార్మికులకు సంబంధించినది. ఈరోజు మంత్రిగారు ఏమంటున్నారు, మేము ఇంతవరకు తీసుకోలేదు ఎపిఐఐసి మాత్రమే దీనికి కాపలాకాయడానికి ఇచ్చామని చెబుతున్నారు. వాస్తవంగా అక్కడ జరుగుతుంది ఏమిటంటే వర్కర్సును మీరు వెళ్లిపోండి లేకపోతే అరెస్టు చేస్తామని గొడవపెడుతున్నారు. అందులో ఒక స్కూలు వున్నది, ఆ స్కూలు ఏమి అవుతుంది, స్కూలు పరిస్థితి ఏమి కావాలి? క్వార్టర్సులో ఉన్న కార్మికుల పరిస్థితి ఏమి కావాలి, ఆల్‌రెడీ కొన్ని క్వార్టర్సులో ఉన్నారు. మా డిమాండ్ అల్లా ఇన్ని సంవత్సరాలు పనిచేసినటువంటి కార్మికులు పెద్ద కోటీశ్వర్లు, లక్షాదికార్లు కాదు, ఒక్కొకరు అయితే బిక్షం ఎత్తుకుంటున్నారు. అంత దయనీయమైన పరిస్థితిలో ఉన్నారు. వాళ్లను మధ్యలో విఆర్‌ఎస్ ఇచ్చి బలవంతంగా పంపించారు. చాలా బాధపడుతున్నారు. అందులో 30, 40 సంవత్సరాలు పనిచేసిన కార్మికులు , మీరు 890 ఎకరాలు తీసుకుంటున్నారు, వాళ్లు తలదాచుకోడానికి స్థలం ఇవ్వాలని చెప్పి మేము డిమాండ్ చేస్తున్నాము. 174 మంది కార్మికులు ఇప్పటివరకు ఉన్నారు, వాళ్లకి విఆర్‌ఎస్ ఇచ్చేటప్పుడు రెండు లక్షల రూపాయలు కట్ చేసుకున్నారు. మీరు క్వార్టర్సులో ఉన్నారని చెప్పి 2 లక్షల రూపాయలు తీసుకున్నారు. ఇవాళ ఏమి చెబుతున్నారు అంటే ఆల్‌రెడీ రెండు లక్షల రూపాయలు రెంట్‌లో ఎడ్జస్టుమెంటు అయిపోయినాయి మీరు వెళ్లి పొమ్మని చెబుతున్నారు. ఇది చాలా

అన్యాయంగా వుంది. మంత్రిగారు జవాబు అంతా చెప్పి సబ్‌జ్యూడిషియస్ అవుతుంది కనుక నేను ఏమి ప్రామిస్ చేయను అని అనకుండా మీరు కార్మికుల యొక్క ఇంటరెస్టు ప్రొటక్టు చేయాలి. ఇప్పుడు 890 ఎకరాలు మామూలు విషయం కాదు. నగరం నడిబొడ్డులో వుంది. అందులో పనిచేసిన కార్మికులకు కనీసం ఫ్లాట్ కట్టిస్తారా కనీసం 200, 150 గజాలు ఎదోరకంగా వాళ్లు తలదాచుకొనడానికైనా సరే వాళ్లకి ఖచ్చితంగా ఇస్తామని అంతవరకు ఫర్దర్‌గా మేము ఏలాంటి చర్య తీసుకోమని మంత్రిగారు హామీ ఇవ్వాలని చెప్పి నేను రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. జిల్లా కలక్టర్ రిజంప్షన్ మీద కన్సిడర్ అపీల్సులో ఒక అపీలు వుంది. ఇది కాకుండా ఐడిపిఎల్ హైకోర్టులో ఒక ఆర్డర్ తెచ్చింది. రిజింప్షన్ స్టే చేస్తే కన్సిడర్ అపీలుకు మెరిట్స్ మీద డిస్‌పోజ్ ఆఫ్ చేయమని డైరక్షన్ ఇచ్చింది. అది ఒక ప్రాసెస్ జరుగుతోంది. కార్మికులు సంక్షేమం దానికి సంబంధించి అది డిఫరెంటు యాస్‌పెక్ట్ దానికి కార్మిక చట్టాలు ఉన్నాయి, చట్టాలు వున్నప్పుడు చట్టాల పరిధిలో వారికి చేయడం జరుగుతుంది.ఈ భూమి ఏమి చేయాలనేటటువంటిది నిర్ణయం తీసుకోవడం ఇంకా చాలా సమయం వుంది. ఆ సమయం వచ్చినప్పుడు ఈ విషయాలు మనం చర్చిద్దాము. ఇప్పుడు కేవలం భూయాజమాన్యానికి సంబంధించిన సమస్య, యాజమాన్యం కోసం ఒక రకమైన లీగల్ ఫైట్ జరుగుతోంది. లీగల్ ఫైట్ ఎండ్ అయిన తరువాత కార్మికుల సంక్షేమం చట్టాలు ఉన్నాయి, ఆ కార్మిక డిపార్టుమెంటు వున్నది భూ మి లేనటువంటి వాళ్లు ఇలాంటి నిరాశ్రయులైనటువంటి వారు ప్రభుత్వం ఒక విధానం రాష్ట్రంలో వుంది. దాని పరిధిలో ఎక్కడెక్కడ వారు వస్తే వాళ్ల సంక్షేమం చేస్తుంది. కార్మికుల పట్ల ప్రభుత్వానికి సానుభూతి వుంది. చాలా సందర్భాలలో కార్మికులను ఆదుకోవడం జరిగింది. ఎప్పుడు కూడా ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలిస్తామని ప్రశ్నకు సమాధానం చెప్పడం సాధ్యం కాదని మనవిచేస్తున్నా ను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, నేను మంత్రిగారిని అడిగేది, వీళ్లకి దేశం అంతా యూనిట్స్ ఉన్నాయి , ఇక్కడ మాత్రం యూనిట్ క్లోజ్ చేస్తామంటే మేము చాలా అడ్డుపడి ఆరోజు స్పెషల్ ప్యాకేజి క్రింద రివైవ్ చేయాడానికి చాలా ప్రయత్నం కూడా చేశాము. కాని ఇప్పటికి ఈ ప్రభుత్వం తల్చుకుంటే గట్టిగాకొట్లాడితే ఖచ్చితంగా రివైవ్ అవడానికి ఇప్పటికి చాన్సు ఉన్నది.కాని దానిని వదిలి పెట్టివేసినారు. ఈ భూమి మీద కూడా కన్నువేశారు. ఎట్లాగయినా సరే భూమిని రెజ్యూమ్ చేసేసుకుని మరల అమ్మివేసుకోవాలని వీళ్ల యొక్క ప్రయత్నంగా స్పష్టంగా మాకు కనిపిస్తుంది. కనుక ఫస్టు ఆఫ్ ఆల్ మీరు రివైవ్ చేయండి. ఇన్‌కేస్ రివైవల్ లోపల కేంద్ర ప్రభుత్వం నుంచి ఏదైనా ప్రాబ్లమ్ వచ్చినట్లయితే కనీసం అందులో పనిచేసే కార్మికులకు ఇళ్ల స్థలాలు అయినా ఇస్తారా? ఖచ్చితంగా ఇస్తారా అనేది ఎస్యూరెన్సు మంత్రిగారు ఇవ్వాలని లేదా తరువాత అది అయింది, ఇది అయింది అంటారు. ఇంతలోపల చాలామటుకు వీళ్లు అడ్వాన్సు అయినారు. ఇవాళ పోలీసులను పంపించి ఖాళీ చేయాలి చేయకపోతే మిమ్ములను అందరిని జైల్లో పెడతామని వాళ్లను బెదిరిస్తున్నారు. ఫర్దర్‌గా మూవ్ కాకూడదని ఉన్న వాళ్లను క్వార్టర్లో ఉండడానికి అనుమతించాలి. ఖచ్చితంగా వాళ్లకి ఫ్లాట్ ఇస్తామని అస్యూరెన్సు ఇవ్వాలని ఆ తరువాత మేము ఇంతగా వదిలి పెట్టము. మేము ఖచ్చితంగా మీరు ఏ విధంగా తీసుకుంటారో మేము కూడా చూస్తాము. ఖచ్చితంగా కార్మికులను తీసుకొనిపోతాము అక్కడ కూర్చొంటాము. ఎంత చేసిన బలవంతంగా అయినా సరే తీసుకొనే ప్రయత్నం చేస్తున్నారు. కనుక కార్మికులకు అందులో ఖచ్చితంగా ఇళ్ల స్థలాలు దాని కోసం తగిన విధంగా చర్య తీసుకోవాలని మంత్రిగారికి తెలియచేస్తున్నాను. లేదా అది రివైవ్ ఆఫ్ ద ఫ్యాక్టరి దాని కోసం మీరు ప్రయత్నం చేయండి ఎట్టి పరిస్థితులలోను వారికి ఇవ్వండని చెప్పి కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, చాలా స్పష్టంగా చెప్పాను ఏ ఇండస్ట్రీ కోసం భూమిని కేటాయించారో ఏ కండిషన్‌తో తీసుకున్నారో ఆ భూమిని ఆ పర్పస్ కు యుటిలైజ్ చేయడంలేదు. కనుక ప్రభుత్వం రెజ్యూమ్ చేసుకుంది. ప్రభుత్వం అంటే కలక్టరు స్థాయిలో రెజ్యూమ్ చేసుకోవడం జరిగింది. వాళ్లు కోర్టుకు వెళ్లారు, కోర్టు ఇంకా ఏమి చెబుతుందో కోర్టు ముందు ఎలాంటి వాదనలు చేస్తున్నారు. కోర్టు అల్టిమేట్‌గా ఏలాంటి జడ్జిమెంటు ఇస్తుందో తెలియకుండా ఆ భూమిని నేను పంచుతానని చెప్పడం ఆల్‌రెడీ ఒక ఇండస్ట్రీకి ఇవ్వడం జరిగింది. డివియేట్ అవుతున్నారని గమనించి ప్రభుత్వం రెజ్యూమ్ చేసుకోడానికి ప్రయత్నం చేసింది. కోర్టు స్టే చేసింది ఈ స్టేజిలో భూమిని పంచుతామని అంటే అసలు జడ్జిమెంటు ఏమి వస్తుంది? ఇండస్ట్రీ రివైవ్ చేయడానికి వాళ్లు ముందుకు వస్తారా, కోర్టు ఇంకా అదర్ రిలీఫ్ వాళ్లకి ఏమి ఇస్తుంది చేయకుండా భూమి మీద నేను కమిట్‌మెంటు అవడం అనేది భావ్యంగా వుండదు. ఇట్లాంటి డిమాండ్ మీరు చేయడం కూడా సందర్భం కాదు. కార్మికుల పట్ల ప్రభుత్వానికి సానుభూతి ఉంటుంది. వారి అవసరాలు తీర్చడంలో ఉన్నటువంటి నిబంధనల మేరకు ఉన్న చట్టాల మేరకు అన్నీ విధాల వారిని ఆదుకొనే ప్రయత్నం చేస్తుంది.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, మా ఆందోళన కార్మికులు ముఖ్యమంత్రిగారిని కలవడానికి వచ్చారు. మాకు క్వార్టర్సు ఉన్నాయి సర్ అంటే నథింగ్ డూయింగ్ మీరు ఖాళీ చేయండి అని అన్నారండి. మీరు ఈ విధంగా ఇక్కడ మాట్లాడుతారు, మేము కార్మికుల గురించి సానుభూతితో ఉన్నామని అసలు మీకు విషయం తెలియక మాట్లాడుతున్నారా లేకపోతే తప్పుదారి పట్టిస్తున్నారా? ముఖ్యమంత్రిగారి దగ్గరకు వచ్చి వాళ్లు పిటిషన్ ఇచ్చి సర్ 2 లక్షల రూపాయలు కట్ చేశారు మేము ఉంటామని అంటే నథింగ్ డూయింగ్ ఖాళీ చేయండని చెప్పి అక్కడ చెబుతున్నప్పుడు వాళ్లని బయటకు పంపించే ప్రయత్నం అక్కడ జరుగుతా వున్నది. మంత్రిగారిని నేను ఒక క్వొశ్చన్ అడుగుతున్నాను. సరౌండింగ్ ఏరియాలోపల చాలా ఫ్యాక్టరీస్ ఉన్నాయి. చాలా ప్రయివేటు వ్యక్తులకు కూడా ఇదే పద్ధతిలో కొన్ని వేల కేటాయింపులు చేశారు. మీరు చేశారు, మేము చేశాము, ప్రభుత్వం అనేది కేటాయింపులు చేసింది. ఒక వేళ వాళ్లు అనుకున్న పర్పస్ కాకుండా వేరే పర్పస్‌కు వాటిని వాడినట్లయితే ఆ విధంగా వాటియొక్క సమాచారం మీ దగ్గర ఎన్ని ఫ్యాక్టరీస్ ఉన్నాయని అనేది ఉన్నదా? ఐడిపిఎల్‌ని రెజ్యూమ్ చేసుకున్నట్లుగా మీరు అన్నిటిని రెజ్యూమ్ చేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారా? అటువంటి లిస్టు ఏమైనా వుంటే శాసన సభ ముందు పెట్టవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఐడిపిఎల్‌కి స్పెసిఫిక్‌గా క్వొశ్చన్ వేశారు. ఐడిపిఎల్ సమాచారం వస్తుంది. వారు కూడా మంత్రిగా చేశారు. మీరు ఏదన్నా ప్రశ్న అడిగితే ఆ ప్రశ్నకు సంబంధించిన సమాచారం వస్తుంది. మోర్‌ఓవర్ భూమి ప్రభుత్వానిది ఇంకా ఇండస్ట్రీ, మెనేజ్‌మెంటు ఆ సమస్యలు అన్ని ఇండస్ట్రీ డిపార్టుమెంటు అయినప్పటికి సమగ్రమైన విషయం చెప్పాను. ముఖ్యమంత్రిగారు కార్మికుల పట్ల డిఫరెంటుగా ఉన్నారని ఒపినియన్ ఇవ్వడం కోసం మీరు ప్రయత్నం చేస్తున్నారు అది కరెక్టు కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం తాలుకా చర్యలు మీరుచూస్తున్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో వుండే నిరుపేదలందరికి ఇళ్లు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము. ఎవరి కేటగిరిలోవచ్చినా ఇళ్లు లేకుండా చేసే కార్యక్రమం లేదు. కార్మికులకు సంబంధించిన కార్మిక చట్టాలు ఉన్నాయి చట్టాలు ఏమి చెబితే ఆ మేరకు కార్మిక శాఖ చేస్తుంది. ఈ భూమికి ఫైనల్ ఔట్‌కమ్ వస్తే తప్ప ప్రభుత్వం ఒక స్టాండ్ తీసుకోలేదు. అలాంటి సందర్భంలో ప్రభుత్వం లిబిరల్‌గా వుంటుందని మనవిచేస్తున్నాను.

ఉ.10.40

## పాఠశాలల్లో కంప్యూటర్ ఆధారిత విద్యాబోధన

ప్రశ్న నెం.89(8924)

శ్రీ నాదెండ్ల మనోహర్ (తెనాలి) – గౌరవనీయులైన పాఠశాల విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని కంప్యూటర్ ఎయిడెడ్ లెర్నింగ్ 100 పాఠశాలల నుండి 5000 పాఠశాలలకు విస్తరించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు(శ్రీ సి. దామోదర్ రాజనర్సింహ):**

అ) అవునండి.

ఆ) 2007-08 నుండి 2011-2012 వరకు 5 సంవత్సరాల కాలం పాటు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని మంజూరు చేసింది. ఇది ఒక మ్యాచింగ్ పథకం. కేంధ్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 75:25 దామాషాలో నిధులను సమకూరుస్తాయి. రాష్ట్రంలోని 5000 ఉన్నత పాఠశాలల్లో 2007-08 నుండి 2011-2012 సంవత్సరాలలో కంప్యూటర్ విద్యను అందించడం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.250.00 కోట్లను మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం రూ. 85.00 కోట్ల మొత్తాన్ని సమకూర్చింది.

టెండరు ప్రక్రియ ద్వారా అమలు ఏజెన్సీలను గుర్తించడమవుతున్నది. టెండర్లను పిలవడమయింది. వాటి ఖరారు ప్రక్రియ జరుగుతున్నది.

## మెట్‌పల్లి పురపాలక సంఘంలో ఫార్మసీ కళాశాల ఏర్పాటు

ప్రశ్న నెం. 230(9071)

శ్రీ కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి) – గౌరవనీయులైన న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) మెట్‌పల్లి మునిసిపాలిటీ పరిసర ప్రాంతాలలో ఫార్మసీ కళాశాల లేనందున సదరు మునిసిపాలిటీలోని పేద, గిరిజన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య లేమిటి?

**న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్యా శాఖ మంత్రి (ఆర్. చెంగా రెడ్డి)**

అ) లేదండీ.

ఆ) మెట్‌పల్లి ప్రాంతంలో ప్రస్తుత నిబంధనల ప్రకారం ఒక ఫార్మసీ కళాశాలను నెలకొల్పేందుకు ఆసక్తి చూపే ఏదేని ప్రైవేటు యాజమాన్యానికి ప్రభుత్వం, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి అనుమతినిస్తుంది.

SRI KOMOREDDY RAMLU: అధ్యక్షా, I am thankful to the Hon'ble Minister. He has very positively responded. సార్, తమరి ద్వారా మంత్రి గారి దృష్టికి ఒక విషయం తీసుకొని వస్తున్నాను. మా నియోజక వర్గంలో తిరుమల ఇంజనీరింగ్ కాలేజీ అని గత ప్రభుత్వం మంజూరు చేసింది. Remote area అని చెప్పి, కోరుట్ల మెట్‌పల్లి మధ్యన ఎకీన్‌పూర్ గ్రామములో ఆ తిరుమల ఇంజనీరింగ్ కాలేజీని తెచ్చారు. అక్కడ వున్న యజమాన్య లాభాలు రావడం లేదు. రూరల్ ఇంజనీరింగ్ కాలేజ్ అన్న ఉద్దేశంతోటి, అక్కడ నష్టం అవుతున్నది అనే ఉద్దేశంతోటి, ఎక్కువ లాభాలు రావాలని, హైదరాబాద్‌కు షిఫ్ట్ చేయాలని, ఆయన అప్పుడు ప్రయత్నం చేస్తే, ఆ ప్రయత్నంలో భాగంగా ఆ బిల్డింగ్ బ్లాస్ట్ అయిపోయిందని, తప్పుడు రిపోర్టు ఇచ్చినప్పుడు, ఆ రిపోర్టు ప్రకారంగా ఆయనకు లక్షలాది రూపాయలు నష్ట పరిహారం అనవసరంగా ఇవ్వడమే కాకుండా, ఆ కాలేజీని రంగా రెడ్డి జిల్లాకు షిఫ్ట్ చేయడం జరిగింది. తిరుమల ఇంజనీరింగ్ కాలేజీ బ్యాక్ వర్డ్ ఏరియాకు ఇచ్చిన కాలేజీని, ఒక నక్సలైట్ ఎఫెక్టెడ్ ఏరియాకు ఇచ్చిన కాలేజీ ఏదైతే వున్నదో, హైదరాబాద్‌కు తీసుకొని వచ్చినప్పుడు, గత అనేకసార్లు అసెంబ్లీలో చర్చకు వచ్చింది. చాలాసార్లు దాని మీద ప్రభుత్వం ఎంక్వైరీ చెప్పించి, అతనికి ఆ బిల్డింగ్‌ను ఏదైతే మిస్ డ్రా చేసినందుకు, లేకపోతే ఆ బిల్డింగ్ డ్యామేజ్ అయినందుకు నష్ట పరిహారానికి ఇచ్చిన డబ్బులు, వాపస్ తీసుకోవడం, తర్వాత అతని మీద కేస్ నమోదు చేసి, మరల ఆ కాలేజీని వాపస్ తీసుకొని వచ్చేందుకు, ఒక ఉన్నతాధికారిని అక్కడికి పంపించాలని, మీ ద్వారా మనవి చేసుకుంటున్నాను. ఒక ఉన్నతాధికారిని అక్కడ పెట్టి, ఒక టైమ్ బౌండ్ ప్రొగ్రామ్ 10, 15 రోజుల లోపల, అతనికి ఇచ్చిన నష్ట పరిహారాన్ని వెనుకకు తీసుకొని, ఆ కాలేజీని మరల వాపస్ చేయుటకు ఏర్పాటు చేయలని, మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. చెంగా రెడ్డిః అధ్యక్షా, బీ ఫార్మసీకి సంబంధించిన ప్రశ్న ఇది. ఇది ఇంజనీరింగ్‌కు సంబంధించిన ప్రశ్న కాదు. కాని, గౌరవ సభ్యులు అడిగారు, కాబట్టి, దాన్ని ప్రభుత్వం పరిశీలన చేస్తుంది. ఈ బీ ఫార్మసీకి ఏమైనా అవసరం వస్తే, అఖిల భారత సాంకేతిక విద్యా మండలికి పూర్తి అధికారం వుంది. వారు నిర్ణయం తీసుకున్నారు. కావాలంటే, ప్రైవేట్ యజమాన్యంలో పెట్టుకుంటే, ప్రభుత్వానికి ఏమి అభ్యంతరం లేదు.

SRI KOMIREDDI RAMLU: Sir, I once again thank the Hon'ble Minister for his kind assurance. కాని, ఏదైతే తిరుమల ఇంజనీరింగ్ కాలేజీకి 15 రోజుల లోపు ఒక ఉన్నతాధికారిని పంపించి, ఆ ఇచ్చిన డబ్బును వాపస్ తీసుకొని, ఆ కాలేజీని మరల మెట్‌పల్లి, కోరుట్ల మధ్యన ఎకీన్‌పూర్‌కు తీసుకొని, ఆ బిల్డింగ్ కూలిపోకుండా కూడా మీరు ఆ బిల్డింగ్‌కు డబ్బులు ఇచ్చినారు. కాలేజీని ఇక్కడకు పంపించారు. 15 రోజుల లోపు మీ డైరక్టర్‌ను గాని, లేకపోతే మా కలెక్టర్ గారు కాని, యస్పీతో గానీ ఎంక్వైరీ చేయించి, ఆ డబ్బులు వాపసు ఇప్పించి, ఆ కాలేజీని వాపస్ తెప్పించాలని అడుగుతున్నాను.

SRI R.CHENGA REDDY: So far I have no information Mr. Speaker Sir. But I will get it examined.

MR.SPEAKER: Yes, that's good.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## రాళ్లపాడు జలాశయం గేట్లు పనిచేయకపోవుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.290–ఎ( 9398-ఓ)

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి (కందుకూరు)– గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగు నీటి శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాళ్లపాడు రిజర్వాయరు గేట్లు పని చేయకపోవడం వల్ల రిజర్వాయరు నిల్వ సామర్థ్యం 14 అడుగులకు పరిమితమైన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, స్తంభించిన గేట్లను పునరుద్ధరించడానికి, మరమ్మతు చేయడానికి తీసుకున్న చర్యలేమిటి?

ఇ) ఈ పనులను ఎప్పటిలోగా ప్రారంభించి పూర్తి చేస్తారు?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (పొన్నాల లక్ష్మయ్య )**

అ) అవునండీ.

ఆ) 2007, అక్టోబరులో రిజర్వాయరులోకి భారీగా నీరు చేరడం వల్ల, 23-10-2007 తేదీన రాళ్లపాడు ప్రాజెక్టు పాత రెగ్యులేటరు 1వ గేటు ఊడిపోయింది. అవసరమైన తాత్కాలిక మరమ్మతులను తక్షణమే చేసి గేటును దాని అసలు స్థానంలో తిరిగి పెట్టడమయింది. శాశ్వత మరమ్మతులు చేయడానికి సీతానగరం పిడబ్ల్యు వర్క్స్ షాపు వద్ద రూ.35.60 లక్షల మొత్తాన్ని డిపాజిటు చేయడమయింది. అయితే, సిల్ మట్టానికి మించి నీటి మట్టం 8 అడుగులు వున్నందున పనులను చేపట్టడానికి వీలుకాలేదు.

ఇ) గేట్లకు మరమ్మతులు చేపట్టడానికి డ్రైసిల్ కండిషను అవసరం. ప్రస్తుతం, రిజర్వాయరులో 14 అడుగుల 6 అంగుళాల వరకు నీరు వుంది. వేసిన పంటల కోసం 2008, మార్చి వరకు ఈ నీరు అవసరం. డ్రైసిల్ కండిషను ఏర్పడి వెంటనే, గేట్లకు శాశ్వత మరమ్మతు పనులను చేపట్టి 2008, జూలై నాటికి పూర్తి చేయడమవుతుంది.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి: అధ్యక్షా, ఈ రాళ్లపాడు రిజర్వాయరు అనేది, మా నియోజక వర్గంలో సుమారు 20,000 ఎకరాలకు డైరెక్టుగా, ఇంకొక్క 20,000 ఎకరాలకు ఇన్‌డైరెక్టుగా ఆయకట్టు నీరు అందిస్తున్న ప్రాజెక్టు, అధ్యక్షా, ఇది మధ్య తరహా ప్రాజెక్టు ఇది. దీనికి సంబంధించి ప్రతి సంవత్సరం మెకానికల్ డివిజన్, సీతానగరం, విజయవాడ వారు, దీనికి మరమ్మతులు నిర్వహించే కార్య క్రమము చేపడుతున్నారు. అయితే, వారు వచ్చి ఈ నిర్వహణ కోసం, 8వ నెలలో అక్కడ వచ్చే గేటులను ఒకసారి కండిషయన్ చెక్ చేసే విధానంలో పాత వాటిలో మొదటి గేటు, ఇది వాళ్ల trial runలో ఇది స్థానభ్రంశం చెందింది. వెంటనే మెకానికల్ డివిజన్ , సీతానగరం, విజయవాడ వారు మరమ్మతు చేపట్టి వుంటే, నీరు వృధా అయ్యేది కాదు. కాని, వారు వెంటనే మరమ్మతు చేయని కారణంగా ప్రమాధం ఏర్పడింది. దీనిని ప్రైవేటు వారు, వారి యొక్క సహకారంతో తాత్కాలికంగా మరమ్మతు చేశారు. ఈ తాత్కాలిక మరమ్మతులకు ఎంత ఖర్చు పెట్టారు? రెండవది అధ్యక్షా, ఇలాంటి ప్రమాదాలు ఏర్పడేటప్పుడు lower riparian rights క్రింద రాళ్లపాడు రిజర్వాయర్‌కి, గండిపాల్లెం రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకొనే హక్కు lower riparian rights క్రింద కల్పించి వున్నారు. ఆ రకంగా ఎంత నీటిని గండిపాల్లెం రిజర్వాయర్ నుంచి రాళ్లపాడు రిజర్వాయర్‌కు ఎంత కేటాయింపులు చేస్తున్నారు?

అలాగే, దీనికి వున్న మొత్తం 10 గేటులలో, కేవలం 1 గేటు మాత్రమే వీళ్లు trial run జరిపారు. మిగత గేట్ల పరిస్థితి ఏమిటి? సుమారు 54 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఈ పాత గేట్లు, ఈ రోజుకు కూడా పూర్తి స్థాయిలో మరమ్మతులకు ఎప్పుడు నోచుకోలేదు. ఈ గేట్లను కూడా trial run చేస్తే, వీటిలో కొన్ని గేట్లు తిరిగి ప్రమాదంలో వుండే ఉద్దేశంలో వుంది. కాబట్టి, వీటిని శాశ్వత మరమ్మతులు చేపట్టి, ఈ గేట్లు మార్చే పరిస్థితి ఏమైనా వుందా అని మీ ద్వారా అడుగుతున్నాను. అలాగే, ప్రాజెక్టు పైన వున్న రోడ్డు అధ్వానంగా వుంది. వర్షాలు పడి గుంటలు వచ్చి, ప్రాజెక్టు యొక్క main ఆనకట్టకు, ఇది ప్రమాదకరంగా తయారు అవుతుంది. కాబట్టి దీనికి ఏమైనా మరమ్మతులు చేసి, దీని మీద వున్న రెండు జిల్లాలకు సంబంధించిన రహదారిని ఎప్పుడులోపు మరమ్మతులు పూర్తి చేస్తారని, మీ ద్వారా అడుగుతున్నాను. అలాగే, ఈ ప్రాజెక్టులో వుండే సిల్ట్ కొట్టుకొనిపొవడాని కోసం 2 స్కౌర్‌వెంట్స్ వున్నాయి. దీనికి సంబంధించి, ఈ స్కౌర్‌వెంట్స్‌ను ఆపరేటివ్ చేయకుండా, ఎప్పుడు మరమ్మతు చేయకుండా, వాటికి శాశ్వితంగా సీల్ వేయడం జరిగింది. దీని వల్ల ప్రాజెక్టులో సిల్ట్ ఇంత వరకు పేరుకొని పోయి, 1.1 టియంసి సామర్థ్యం గల ప్రాజెక్టు, ఈ రోజు 0.9 టియంసి సామర్థ్యమునకు రావడం జరిగింది. కాబట్టి ఈ స్కౌర్‌వెంట్స్ కూడా మీరు మరమ్మతు చేయించే ఉద్దేశంలో వున్నారా? అని మీ ద్వారా అడుగుతున్నాను. అధ్యక్షా, అలాగే, ఇది 1996వ సంవత్సరంలో ఈ ప్రాజెక్టు కొట్టుకొనిపోయినప్పుడు, దీనికి సంబంధించి ఒక రింగ్ బండ్ ఫామ్ చేశారు. ఈ రింగ్ బండ్‌ను ఇంత వరకు తొలగించ లేదు. ప్రాజెక్టు పూర్తి అయినప్పటికీ కూడా రింగ్ బండ్ అలాగే పెట్టారు. దీని వల్ల ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యం మరింతగా తగ్గిపోయే ప్రమాదం వుంది. ఈ రింగ్ బండ్ తొలగించే ఆలోచనలో వుందా అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవ సభ్యులు అడిగినట్లుగా శాశ్వితంగా మరమ్మతులు చేపట్టడం కోసమే సుమారు రూ.35 లక్షలు సీతానగరం పిడబ్ల్యు వర్క్స్ షాపుకు డిపాజిటు చేయడమయింది. ఇది చేయకపోవడానికి కారణం కూడా చెప్పాను. పంట వున్న నేపథ్యంలోపల, పంట పూర్తి అయిన తర్వాత, పంట కోతలు అయిన తర్వాత ఇది నీటిని విడుదల చేసి మరమ్మతులు చేయవలసిన అవసరం వుంది. ఈ సందర్భంగా వచ్చే వారంలోపే, ఈ పని మొదలు అవుతుందని, నేను ఆశిస్తున్నాను. దీనికి సంబంధించిన శాశ్వత మరమ్మతులు, అదే విధంగా స్కౌర్‌వెంట్స్ కూడా ప్రస్తావనకు తీసుకొని వచ్చారు. దీని విషయంలో కూడా పరిశీలన చేసి, అవసరమైన చర్యలు చేపడుతాము. అదే విధంగా రింగ్‌బండ్ విషయం కూడా ఇక్కడ ప్రస్తావనకు వచ్చింది. దీని మీద ప్రత్యేకంగా దృష్టి సారించి, ఏలాగు రిజర్వాయర్ నుంచి నీటిని తీసి వేస్తున్నాము. కాబట్టి, ఈ మరమ్మతులు అన్ని చేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేస్తామని చెబుతూ, తర్వాత అక్కడ వున్న రోడ్డు మరమ్మతుల విషయం కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నారు. దీని విషయంలో వెంటనే అధికారులతో చర్చించి, దానికి అవసరమైన నిధులు కూడా ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తాను.
ఉ.10.50

శ్రీ ఎమ్ మహీధర్ రెడ్డి: అధ్యక్షా, రిజర్వాయర్ గేట్లను 55 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు. సరైన నిర్వహణ లేని కారణంగా 55 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఈ గేట్ల వద్ద ప్రతి సంవత్సరం వేసవి కాలం ముందు సిల్ట్ తొలగించాలి. అది చేసినప్పుడు వాటికి ఉన్న చైన్లు తెగిపోవడం మరియు రోలర్లు జామ్ అవడం వల్ల గేట్లు పని చేయడం లేదు. పని చేయకుండా ఉన్న 10 గేట్లను మార్చే ఉద్దేశ్యం ఉందా? వీటిని ఏ నిధులతో మార్చాలనుకుంటున్నారు? ప్రాజెక్టు ఆధునికీకరణలో ఈ అంశాన్ని కూడా చేరుస్తున్నారా, లేదా ? దీని మీద ప్రతిపాదనలు ఉన్నాయా, లేదా అని అడుగుతున్నాను.

శ్రీ కె. బలరామకృష్ణమూర్తి(అద్దంకి): రాళ్లపాడు ప్రాజెక్టుకు సంబంధించి 1996 లో దాదాపుగా 220 కోట్ల రూపాయలతో రిపేర్లు చేయించడం జరిగింది. ఈ మధ్య ఒక గేటు స్టక్ అయ్యి రిపేర్ చేయడానికి వీలు గాక, సెంట్రల్ వర్క్‌షాపు నుండి ఇంజనీర్లను కూడా పిలిపించడం జరిగింది. ఇంజనీర్లు గేట్లను రిపేర్ చేయలేక చేతులెత్తేశారు. ఆ సమయంలో ఒక ప్రైవేటు మెకానిక్ వచ్చి దాన్ని రిపేరు చేయడం జరిగింది. మన ఇంజనీర్లు దాని మీద ఎంత శ్రద్ధ తీసుకున్నారు అనడానికి అది ఒక నిదర్శనం. దానిలో సిల్ట్ తొలగించి, స్టోరేజ్ కెపాసిటీని కూడా పెంచవలసి ఉంది. కెనాల్స్ కూడా చాలా వరకు గండ్లు పడి ఉన్నాయి. గండ్లు పడిన చోట్ల రిపేర్లు చేస్తే స్టోరేజి కెపాసిటీ పెంచే అవకాశం ఉంటుంది. అదేవిధంగా రోడ్ల నిర్మాణం విషయంలో, రోడ్లు అన్నీ పెద్ద పెద్ద గుంటలు పడి ప్రయాణం చేయడానికి కూడా చాలా ఇబ్బందికరంగా ఉంది. రోడ్ల నిర్మాణం లక్షలతో అయ్యే పని కాదు. రోడ్ల నిర్మాణానికి కావలసిన నిధులను కేటాయించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రకాశం జిల్లాకు సంబంధించి రాళ్లపాడు ప్రాజెక్టు చాలా ముఖ్యమైనది. దీనిని కూడా దృష్టిలో పెట్టుకొని మంత్రిగారిని సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: రాళ్లపాడు ప్రాజెక్టు నిర్మాణం 1958 లో పూర్తి అయ్యింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన స్పిల్ వే మరియు గేట్ల నిర్మాణం చాలా పురాతనమైనది. మరమ్మత్తులు చేపట్టాలంటే రిజర్వాయర్ నీటి మట్టాన్ని స్పిల్ లెవల్‌కి తీసుకురావలసి ఉంది. పంటలు ఉన్న నేపథ్యంలో ఈ కార్యక్రమం చేపట్టబడలేదు. ఇవి పాతకాలపు నాటి గేట్లు కాబట్టి నీటిని తీసివేసిన తర్వాత పూర్తి స్థాయిలో మరమత్తులు చేపట్టడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఈ విషయంలో ఎవరికీ ఎటువంటి అనుమానాలు ఉండవలసిన అవసరం లేదు. కెనాల్ బ్రీచెస్ గురించి కూడా ప్రస్తావన తీసుకువచ్చారు. క్యాచ్‌మెంట్ ఏరియా ట్రీట్‌మెంట్ గురించి కూడా మాట్లాడారు. దీనిలో సిల్ట్ ఉందని, దీనిలో నీటిమట్టం పూర్తి స్థాయిలో వచ్చే విధంగా చేపట్టవలసిన చర్యల గురించి ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో వ్యవహరిస్తోంది. గతంలో దాదాపుగా 22 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టామన్నారు. దురదృష్టమేమిటంటే గతంలో చేపట్టిన నిర్మాణంలో ఎక్కడయితే గండ్ల పడ్డాయో అక్కడే మళ్లీ గండ్లు ఏర్పడడం కొంత దురదృష్టకరమైన విషయము. అయినా, పూర్తి స్థాయిలో ఈ ప్రాజెక్టులో నీరు నిల్వజేయడానికి వీలుగా, మరమత్తులు చేపట్టడానికి వెంటనే చర్యలు చేపడతాము.

## కరీంనగర్ జిల్లా, గోదావరిఖనిలోని సింగరేణి కాలరీస్ వద్ద భూములు, ఇళ్లను క్రమబద్ధీకరించుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 290-బి (9404-ఎస్)

శ్రీ కె.లింగయ్య(నేరెళ్ల) – గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని నిర్మించిన గృహాలను క్రమబద్ధీకరించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా?

ఆ) కరీంనగర్ జిల్లా, గోదావరిఖనిలో రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో పనిచేస్తున్న కార్మికులు, సదరు కంపెనీ నుండి రాజీనామా చేసిన కార్మికులు నిర్మించిన సుమారు 30 వేల గుడిసెలను క్రమబద్ధీకరించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వున్నదా?

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

రెవిన్యూ, సహాయ, పునరావాస, పట్టణ భూగరిష్ట పరిమితి శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు) :

అ) అవునండీ. కట్టడాల ద్వారా లేదా ఇతర విధంగా నిర్దిష్ట కేటగిరీల అన్ అసైన్డ్ ప్రభుత్వ భూముల స్వాధీనత విషయంలో చెల్లింపు ప్రాతిపదికన హక్కులను ధృవీకరించడానికి 16-2-2008 తేదీ గల రెవిన్యూ (అసైన్.పిఓటి) శాఖ జిఒ.ఎంఎస్.నెం. 166 ను ప్రభుత్వం జారీ చేసింది. వర్తించేటట్లయితే ఈ జి.ఒ.లోని నిబంధనను ఎస్‌సిసిఎల్ స్వాధీనత క్రమబద్దీకరణకు వర్తింప చేయడవవుతుంది.

ఆ) లేదండీ

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కాశిపేట లింగయ్య: అధ్యక్షా, మంత్రిగారు ఉదహరించిన విధంగా జీవోఎమ్ఎస్ నెం.166 ఇచ్చి , రాష్ట్రంలో కబ్జాలలో ఉన్న స్థలాలను రెగ్యులరైజ్ చేసేందుకు అనేక అంశాలను పొందుపరచి ఒక జీవో ఇవ్వడం జరిగింది. దీనికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి, మన రెవెన్యూ మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కాలరీస్ కంపెనీ, గోదావరిఖనిలో 1960 నుండి ఈ రోజు వరకు ఆనాడు బొగ్గు బావులు ప్రారంభించబడినవో, ఆ రోజు ఇవ్వవలసిన వసతులు ఇవ్వకుండా, ఎక్కడపడితే అక్కడ వాళ్లు కట్టడాలు కట్టుకొని ఆ బొగ్గు బావులలో పని చేసిన కార్మికులకు ఈ జీవోలు వర్తించే విధంగా, సుమారుగా 30, 40 సంవత్సరాల నుండి ఆ స్థలాలను నివేశన స్థలాలు చేసుకొని భూగర్భంలోని బొగ్గు తీసే కార్మికులకు ఈ జీవోను వర్తింపజేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? అక్కడి కార్మికులు సుమారు 30 వేల గుడిసెలను ఆ స్థలాలలో వేసుకొని 30, 40 సంవత్సరాల నుండి అందులోనే నివాసం ఉంటున్నారు. 166 జీవోను వారందరికీ వర్తింపజేసే విధంగా ప్రభుత్వం ఏమైనా నిర్ణయం తీసుకుంటోందా అనే విషయం తెలియజేయవలసిందిగా మనవిజేస్తు న్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, 166 జీవో గురించి నేను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇతరులకెవ్వరికీ అసైన్ చేయబడినవి ప్రభుత్వ భూములుగా గుర్తించబడినటువంటివి మాత్రమే 166 జీ.వోలో అసైన్ చేయబడతాయి. రాష్ట్రంలో చాలా కాలంగా బీద వారు ఇలాంటి భూములలో ఇళ్ల నిర్మాణం చేసుకొని ఉన్న వారికి 166 జీ.వో వర్తిస్తుంది. బీదవారికి 80 చదరపు గజాల వరకు స్థలం ఫ్రీ ఆఫ్ కాస్ట్ కూడా ఇస్తున్నాము. నేను పూర్తిగా చెప్పిన తర్వాత వారు మాట్లాడితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్: మీరు ఎన్ని సమాధానాలు చెప్పినా లింగయ్య గారు మళ్లీ అడుగుతారు.

శ్రీ కాశిపేట లింగయ్య: అధ్యక్షా, గతంలో కంపెనీ దగ్గర ప్రభుత్వం కొన్న భూమే, దానిని మేము దానిని కాదనడంలేదు. సింగరేణి కాలరీస్ ప్రభుత్వ రంగ సంస్థ. పరిసర ప్రాంతాల్లో నివసించే కార్మికులందరూ, బొగ్గు గనులలో పనిచేసే కార్మికులే. కనుక వారు నిరుద్యోగులై ఉండి వారి పిల్లలు కూడా నిరుద్యోగులుగా ఉన్నారు. గతంలో 2,00,000 ఉద్యోగస్తులు ఉన్న సింగరేణి కంపెనీ ఉద్యోగస్థులను ఈ రోజు 60,000 మందికి తీసుకువచ్చారు. కాబట్టి దయచేసి ప్రభుత్వం సానుకూలంతో పరిశీలించి వారికి కూడా ఈ జీవో వర్తించే విధంగా ఆలోచన చేయమని నేను మనవిజేస్తు న్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః గౌరవ సభ్యులు కాశిపేట లింగయ్య గారి ఆవేదనను నేను అర్థం చేసుకున్నాను. వారు 30,000 మంది కార్మికుల తరఫున మాట్లాడటం కూడా ధర్మంగానే ఉంది. నేను సింగరేణి అధికారులను కూడా పిలిపించి మాట్లాడితే ఈ భూమి కంపెనీకి ఎలియనేట్ చేయడం జరిగింది. కంపెనీ గడచిన కొన్ని సంవత్సరాలుగా నిర్వహణ నష్టాలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వం నుండి తీసుకువచ్చిన లోన్ల మీద దీనిని కేంద్రప్రభుత్వాలకి మార్ట్‌గేజ్ చేశారు. నిజానికి ఈ భూమి మీద స్వేచ్ఛగా హక్కు తీసుకొనే అధికారం కంపెనీకి కూడా లేని పరిస్థితి ఉంది. రాష్ట్రప్రభుత్వం నుండి కంపెనీకి భూమి వెళ్లింది. కానీ కంపెనీ, తన అవసరాల కోసం కేంద్రప్రభుత్వానికి ఏజెన్సీలకి మార్ట్‌గేజ్ చేసింది. దీనిలో ఇంత కాంప్లికేటెడ్ వ్యవహారం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం నేరుగా రెగ్యులరైజ్ చేసే అవకాశం రాదు. మీరు చెప్పిన కొన్ని క్యాటగిరీలలో కొంత మంది ఉద్యోగస్తులు ఇతరులు ఉన్నారు. ఇతరత్రా సందర్భాలలో వారికి సహాయం చేయడానికి ఉండే అవకాశాలను మళ్లీ మనం పరిశీలిద్దాం. మీరు ఈ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే సందర్భం వచ్చినప్పుడు సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తాం. సింగరేణి క్యాలరీస్‌కు రెగ్యులరైజ్ చేసే అవకాశమే లేదు. ఇది మార్ట్‌గేజ్ చేసి ఉంది. ఇంకా ఆ సమస్యలే పరిష్కారం కాకుండా కంపెనీకే పూర్తి హక్కులు దఖలు పడని పరిస్థితులు నేడు ఉంటే వారు కోరిన ప్రకారం సాధ్యం కాదనే విషయం అధికారులందరూ చెప్పారు. సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటే చేద్దాం.

మిస్టర్ స్పీకర్ః శైలజానాథ్ గారూ, ఈ రోజు మీ పుట్టిన రోజు. సభ తరఫున మీకు పుట్టిన రోజు శుభాకాంక్షలు. మీరు ఇచ్చిన తేదీలే రికార్డులలో ఉన్నాయి. సత్యనారాయణ రెడ్డిగారు మీరు పుట్టినప్పుడు నిజంగానే సభ పుట్టలేదు. మీరు, పెద్దలు రాజేశ్వరరావుగారు,రోశయ్యగారు సభలో ఉన్నందుకు చాలా సంతోషం.

ఉ.11.00

MR. SPEAKER: I have received the Notice of No Confidence Motion against the Council of Ministers from Sri N. Chandrababu Naidu Garu and others, which is as follows:

" This House expresses No Confidence in the Council of Ministers". I request Sri Chandrababu Naidu to move the motion.

SRI N. CHANDRABABU NAIDU: Hon'ble Speaker sir, I beg to move:

" That this House expresses No Confidence in the Council of Ministers "

MR. SPEAKER: Motion moved. The question is:

" That this House expresses No Confidence in the Council of Ministers "

(Ayes: 42)

MR. SPEAKER: Forty-two Members are in favour of granting leave to the Motion, which is more than 1/10th of the total strength of the House and the leave is granted. The time and date of discussion will be fixed in consultation with the Business

Advisory Committee, which I will be convening during the tea break. I request the Members of Business Advisory Committee to attend the meeting.

Now, tea break for fifteen minutes.

(Then the House adjourned at 11.02 a.m., for fifteen minutes tea break.)

( విరామానంతరం సభ తిరిగి మ . 12 . 12 గంటలకు ప్రారంభమయింది )

( గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

MR. SPEAKER: All the papers are deemed to have been laid on the table of the House.

1. A copy of the Report of District & Sessions Judge (Retired) Sri K. Padmanabhya Goud Commission of Enquiry together with the Memorandum of Action Taken thereon, on the death of Sri Obulesu S/o Peddanna of Akkannapalli village, Tadpatri Mandal due to alleged torture while in police custody on 18.09.1997 of Tadpatri Rural Police Station of Anantapur District, as required under Section 3(4) of the Commissions of Inquiry Act, 1952.

2. A copy in each of the Twelfth to Nineteenth Annual Report and consolidated Memorandum of the Institution of Andhra Pradesh Lok Ayukta and Upa Lok Ayukta for the years 1996 to 2003, as required under Section 12(6) of Andhra Pradesh Lok Ayukta Act, 1983, along with reasons for delay.

3. A copy of the Annual Report and Memorandum of the Andhra Pradesh Public Service Commission for the year 2004-05, as required under Clause 2 of Article 323 of the Constitution of India.

4. A copy of the 7th Annual Report of the Eastern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2006-07, in compliance with Sections 617, 619-A and 619-B of the Companies Act, 1956.

5. A copy of the 36th Annual Report & Accounts of the Non-conventional Energy Development Corporation of Andhra Pradesh Limited for the year ended 31st March, 2005, along with reasons for delay, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

6. A copy of the Report of the Comptroller and Auditor General of India (Commercial) for the year ended 31st March, 2007, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

7. A copy of the Report of the Comptroller and Auditor General of India (Local Bodies) for the year ended 31st March, 2006, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

8. A copy of the Report of the Comptroller and Auditor General of India (Revenue Receipts) for the year ended 31st March, 2007, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

9. A copy in each of the Review Report on the Accounts of Zilla Parishads and Mandal Parishads for the years 1989-90 to 1997-98 as required under Section 11 (2) of the Andhra Pradesh Audit Act, 1989.

Before that, I have some Announcements.

## ప్రకటన

### 1. నక్షత్రపు గుర్తుగల, గుర్తులేని మరియు స్వల్పవ్యవధి ప్రశ్నలను సభాసమక్షమున పెట్టుట గురించి

I am to announce that as per the proviso to rule 41 and also sub rule 7 of rule 51 of the Rules of Procedure and Conduct of Business in Andhra Pradesh Legislative Assembly, answers to 104 starred questions, 27 un-starred questions and 52 Short Notice Questions which were not included in the lists upto 28.03.2008 are placed on the table of the House. They shall form part of the proceedings of the House.

### 2. సభా సమక్షములో పెట్టబడిన ప్రశ్నలు, 344 మరియు 74 నిబంధనలకు సంబంధించి గౌరవ సభ్యులకు సంబంధిత మంత్రులు నేరుగా సమాధానములు పంపుట గురించి

I am also to announce to the House in respect of starred, un-starred and short notice questions and notices under rule 74 and 344 which were admitted and communicated to the Departments for which answers have not been received, the Ministers concerned are directed to furnish the replies directly to the Hon'ble Members.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2008, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (2008/ఎల్.ఎ.బిల్లు నెం.21)

మరియు

### 2. 2008, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (నెం.2) (2008/ఎల్.ఎ.బిల్లు నెం.22)(ఆమోదించబడినవి)

SRI K. ROSHAIAH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2008."

MR. SPEAKERf: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2008."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

SRI K. ROSHAIAH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill, 2008 be taken into consideration."

MR. SPEAKER: Motion moved.

**THE ANDHRA PRADESH APPROPRIATION (NO.2) BILL, 2008 (L.A.BILL NO. 22 OF 2008)**

SRI K. ROSHAIAH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2008."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2008."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

SRI K. ROSHAIAH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2008 be taken into consideration."

MR. SPEAKER: Motion moved. Now discussion on both the Appropriation Bills.

డా . ఎన్ . జనార్ధన రెడ్డి : అధ్యక్షా, రోశయ్యగారికి వయస్సు పైబడింది . రెండురెండుసార్లు ఇంట్రడక్షన్ చేస్తున్నారు .

MR. SPEAKER: More than the Bill, your notices are much heavier.

డా . ఎన్ . జనార్ధన రెడ్డి : ఎంటైర్ క్యాబినెట్‌కే ఇద్దామని అనుకున్నాను గానీ కొంతమందికే ఇచ్చాను . I may be allotted two and a half hours time.

MR. SPEAKER: I will go with size and content.

డా . ఎన్ . జనార్ధన రెడ్డి : కనీసం మూడుగంటలు ఇవ్వండి సార్ .

MR. SPEAKER: We are on the Appropriation Bill which has to be initiated by you and then wind up by your Party. So many Parties will have to speak and thereafter reply by the Hon'ble Minister. ఇవన్నీ కూడా 12 . 15 వరకు కావాలి . Keeping these in view, I request you to continue and then అరగంటలో ముగించండి .

డా . ఎన్ . జనార్ధన రెడ్డి : సార్, మినిమం, తమరు కూడా ఇక్కడ ఉన్నపుడు మూడు గంటలు మాట్లాడారు . ఇది కూడా ఉంది .

మిస్టర్ స్పీకర్ : ప్రారంభించండి .

డా . ఎన్ . జనార్ధన రెడ్డి : అధ్యక్షా, 2008 09 రాష్ట్ర బడ్జెటు అప్రాప్రియేషన్ బిల్‌ను నేను వ్యతిరేకిస్తున్నాను . ఇది రాజకీయపరమైన వ్యతిరేకత కాదు . ఇది కేవలం బడ్జెట్ అంతా కూడా మిసప్రాప్రియేట్ అవుతున్నందుకే నేను వ్యతిరేకిస్తున్నాను . సామాన్యుడిని వంచించే బడ్జెట్, సంపన్నుడి కొమ్ముకాసే నిర్ణయాలు, అవినీతి అక్రమాలకు అంతే లేకుండా పోయింది . పేదల నడ్డి విరిగేవిధంగా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, వైద్యసౌకర్యాలు, రవాణా సౌకర్యాలు, విద్యారంగంలో అవినీతి, ఆకాశమే హద్దుగా అవినీతి సాగుతున్నది . ప్రపంచ రాజకీయ చరిత్రలో కని విని ఎరుగనిరీతిలో అవినీతి పరిపాలన మన రాష్ట్రంలో, ఈ ప్రభుత్వంలో కొనసాగుతున్నది . అవినీతి ఆరుపాదాలతో గజ్జెకట్టి నృత్యం చేస్తున్నది . కాదేదీ కవితకనర్హం అని ఆనాడు కవుల మాట . కాదేదీ అవినీతికి అనర్హం అని ఈనాటి పేదల మాట . ఇదే ప్రభుత్వ పనితీరు . ఎందెందు వెదికినా అందందే అవినీతి . సమాజంలో ఏ వర్గం సంతోషంగా ఉన్నారో చెప్పండి . కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, యువకులు, దళితులు, మహిళలు, మైనారిటీలు అందరూ వంచనకు గురయ్యారు . బడ్జెటు ప్రతిపాదనలు కేవలం సంఖ్యలు అంకెల విన్యాసంగా మారింది సార్ . బడ్జెటు తయారీలో పారదర్శకత లేదు . పేరుకు మాత్రమే పన్నులేని బడ్జెటు . వాస్తవానికి పన్నుల పరిధిలో ఏ వర్గంలేదో చెప్పమనండి .

మ. 12.20

అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఆదాయాన్ని ఏ విధంగా సమకూర్చుకుంటున్నదో ఒకసారి చూస్తే, మద్యం అమ్మకాల ద్వారా పేదవాడి ముక్కు పిండి వసూలు చేస్తున్నది. గతంలో రోశయ్య గారు చెప్పేవారు. కాంగ్రెస్ పార్టీ యొక్క మానిఫెస్టోలో అంచెలంచెలుగా మద్య నిషేధాన్ని అమలు చేస్తామని చెప్పారు. కాని రోశయ్య గారు ఉక్కు పాదంతో మద్యం అమ్మకాలను పెంచుతున్నారు, మద్యాన్ని త్రాగిస్తున్నారు. ఫైనాన్స్ మినిష్టర్ గారు దగర దగ్గరగా రు.10000 కోట్లు సమకూర్చుకుంటున్నారు. ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే. మహిళలు ఈ ప్రభుత్వాన్ని పూర్తిగా అసహ్యించుకునే పరిస్థితి వుంది. మధ్యతరగతి ప్రజలు పైసా పైసా కూడబెట్టి ఒక చిన్న స్థలమో, వాహనమో కొనుక్కుంటే వేసే పన్ను చాలాఎక్కువగా వుంటోంది.

చివరికి అర్చకులు, క్షురకులు మొదలైన వర్గాలను కూడా వదిలిపెట్టకుండా సర్వీసు ఛార్జ్ వసూలు చేస్తున్నారు. ఈ విధంగా మీరు వసూలు చేస్తున్న పన్నును బడా కాంట్రాక్టర్లు, మీ ఇంజనీర్లూ, మీరూ, దోచుకుంటున్నారు. గౌరవనీయులైన పెద్దలకు మనవి చేస్తునాను. 8 కోట్ల మంది ప్రజల నుంచి పన్నులు వసూలు చేసిన డబ్బులతో కొద్ది మందిని కోటీశ్వరులుగా, మహా కోటీశ్వరులుగా చేస్తున్నారు. మీరు పని చేస్తున్నది ఎవరి కోసం ?

ఒక్క కాంట్రాక్టరుకు అవసరమైనపుడు ఒక్క పూటలో ఎల్లంపల్లి ప్రాజక్ట్‌కు రు.400 కోట్లు అంచనాలు పెంచారు. 30 లక్షల మంది బిసి విద్యార్థులకు రు.40 కోట్లు స్కాలర్‌షిప్‌ల కోసం కావాలంటే 3 ఏళ్ల పాటు నానా ఆగచాట్లు పడి, లాఠీ ఛార్జ్ జరిగి లాఠీ దెబ్బలు తిని పోరాటం చేయవలసి వచ్చింది. సిమెంటు రేటు పెరిగిందని, స్టీల్ రేటు పెరిగిందని, ఫ్యూయల్ రేటు పెరిగిందని, కాంట్రాక్టర్లు అడిగిందే తడవుగా వారికి రే ట్లు పెంచుతున్నారు. నెల నెలా సమీక్షించి బిల్లులు పే చేస్తున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో దాపురించింది. అదే ఒక నిరుపేద ఇల్లు కట్టుకుంటానంటే స్టీలు, సిమెంట్, వంటి వస్తువుల ధరలు పెరిగినప్పటికీ, వారికి ఇచ్చే సబ్సిడీ మొత్తం పెంచడం లేదు. కేవలం రు.7000 మాత్రమే పేదవాడి ఇంటికి సబ్సిడీ ఇస్తున్నారు. అంతకు మించి ఇవ్వడం లేదు.

నేను ఈ మధ్య ఒక గుడికి వెళితే అక్కడ ఒక పూజారి కలిసారు. ఈ ప్రభుత్వం గురించి ప్రజలు ఏమనుకుంటున్నారని అడిగాను. ఈ విధంగా వారు చెప్పిన విషయం చూస్తే – రామ రావణ యుద్ధం ముగిసింది, రావణాసురుడు చచ్చిపోయాడు. రాక్షస సేన క్షతగాత్రులై రణక్షేత్రంలో ఆర్తనాదాలు చేస్తున్నారు. రాముడు వారిని చూడడానికి వెళ్లాడు. వారు రామునితో ' రామా, నీకు, రావణాసురునికీ తగాదా వస్తే, మధ్యలో మేమేమి పాపం చేసాము, ఇదేమైనా న్యాయమా, అర్థాంతరంగా మా ప్రాణాలు వదులుకోవలసి వస్తోంది, మళ్లీ మేము భూమి మీద పుట్టే వరం ఇవ్వమని '' అడిగారు. దానికి రాముడు వరం ప్రసాదించారు.

ఈ రాక్షస సేన మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో పుట్టినట్లు తెలుస్తోంది. ఎక్కడ చూసినా అరాచకాలు, భూ కబ్జాలు, మానభంగాలు, లూటీలు, హత్యలు తాండవిస్తున్నాయి. రాముడు వరం ఇచ్చినా, ఇవ్వకపోయినా, రావణాసురుడి రాక్షస సేన మళ్లీ పుట్టి ఈ రాక్షస కృత్యాలు సాగిస్తున్నట్లుగా కనపడుతోంది. అట్లాగే మొన్ననే ఐటి సమ్మిట్ పేరిట గొప్ప ప్రతిష్టాత్మకంగా ఒక పెద్ద సమావేశాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. అక్కడ, ఐటి అధికారులు, హైదరాబాదులో మా ఆస్థులకు రక్షణ లేకుండా పోయిందని ఓపెన్‌గా అధికారులతో మొర పెట్టుకున్నారు. పరిస్థితి ఏ స్థాయికి దిగజారిపోయిందో గమనించమని తమరిని కోరుతున్నాను. మళ్లీ మరొకసారి ఈ రాక్షస సేన, రావణాసుర వధ జరిగితే తప్ప, రాష్ట్రంలో వున్న ప్రజలు ప్రశాంతంగా పడుకునే పరిస్థితి లేదు. రాజకీయంగా మిమ్మల్ని అంతమొందిచక తప్పదు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

ఇదే ప్రభుత్వం మొట్టమొదటి సెషన్‌లో మహా గొప్పగా మేము జలయజ్ఞం చేస్తున్నామని చెప్పారు. 8 ప్రాజక్టులను 2 సంవత్సరాలలో, 18 ప్రాజక్టులను 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పారు. మొత్తం 26 ప్రాజక్టులకూ రు.46000 కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారు. ఈ రోజు చూస్తే, ప్రీ క్వాలిఫికేషను పెట్టారు. దానికి వున్న నిబంధనలు ఏమిటి ? ఏమి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు ? కేవలం ఇద్దరికి మాత్రమే ఎలిజిబిలిటీ వస్తే 9 మందిని సెలక్ట్ చేసారు. కొన్ని నిబంధనలను సడలించారు. హైకోర్టు మిమ్మల్ని తప్పు పట్టింది, మీ ప్రభుత్వం మీద స్ట్రిక్చర్స్ పాస్ చేసింది. దానిని కూడా ఖాతరు చేయకుండా టెండర్లను పిలిచారు. గతంలో వున్న ఇపిసికి భిన్నంగా పిలిపించారు. గతంలో ఇ-ప్రొక్యూరుమెంట్ వుండేది. ఈనాడు మళ్లీ డబ్బాలు పెట్టారు. ఇదే పులివెందల వారు వచ్చారు, ఘర్షణలు పడ్డారు, కొట్టుకున్నారు. పేపర్లలో కూడా వచ్చాయి, అందరమూ చూసాము. ఇన్ని నిబంధనలను ఎందుకోసం పెట్టారు ? ఆ పనిచేసే కాంట్రాక్టరు మంచి ఎక్స్‌పీరియన్స్ వున్న కాంట్రాక్టరు అయి వుండి, టెక్నికల్‌గా, ఫైనాన్షియల్‌గా సరియైన మెషినరీ, మెన్‌ను కలిగిన వాడు అయి, సరియైన టైమ్‌లో, సరియైన నాణ్యతతో పనులు పూర్తి చేస్తాడనే ఉద్దేశ్యంతో ప్రీ క్వాలిఫికేషను పెట్టారు. జిఒ నెం 94కు అనుగుణంగానే చేసారు.

( మేడమ్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు )

కాని సబ్ కాంట్రాక్టులను ఎవరికి ఇచ్చారో ఒకసారి ఆలోచించుకోవాలి. సబ్ కాంట్రాక్టర్లను చూస్తే, ఈ రాష్ట్రంలో ఇన్ని పనులు జరుగుతున్నాయి కదా రోశయ్య గారూ, రాష్ట్రంలో ఒక్క క్యాటగిరీ (1) కాంట్రాక్టరు పనులు చేస్తున్నారా ? ఈ సబ్ కాంట్రాక్టులు చేసే వారంతా ఎవరు ? మీకు సంబంధించిన వారు కాదా ? ఈ సబ్ కాంట్రాక్టర్లలో ఒక్కరికైనా అర్హత వుందా ? మీరు పెట్టిన నిబంధనలకు ఎవరైనా సరిపోతారా ? ఎట్లా వారు పనులను చేస్తున్నారు ? ఈవాళ నేను ఒకటే మిమ్మల్ని అడుగుతున్నాను.

ఏ మాత్రమూ అర్హత లేని వారు, అనుభవం లేని వారు, కనీసం క్యాటగిరీ (2) లో కూడా క్వాలిఫై కాని వారు క్యాటగిరీ (1) లో సబ్ కాంట్రాక్టులు చేస్తున్నారు. ఎటువంటి టెక్నికల్ క్వాలిటీ లేదు. వారు కడుతున్న ప్రాజక్టులు ఎట్లా వున్నాయో చూస్తున్నారా ? అట్లా కట్టడం వల్లనే పైపులు పగులుతున్నాయి, కాల్వలు తెగిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితులలో అప్రాప్రియేషన్ బిల్లును ఎట్లా సపోర్ట్ చేయాలో చెప్పమని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇరిగేషన్ డిమాండ్లు పెట్టారు, మంత్రి గారు లేరు. నావి 6 ప్రశ్నలు వచ్చాయి. ఒక్క దానికీ సమాధానం ఇవ్వలేదు. అన్నిటికీ సమాధానం ఇవ్వకుండా తప్పించుకుని పోయారు. కనీసం ఫైనాన్స్ మినిస్టర్ గారు కొన్నిటికైనా సమాధానం చెబుతారని భావిస్తున్నాను. ఇపిసి టర్న్ కీ అనే పద్ధతిని ప్రవేశపెట్టారు. ఏ విధంగా దానిని అమలు చేస్తున్నారు ? గతంలో మీరు పిలిచినపుడు ఏ విధంగా వుంది ? దేవాదుల ప్రాజక్టు వుంది. దేవాదుల ప్రాజక్టును ఆ రోజు వ్యాబ్‌కోస్‌కు ఇచ్చి, డిపిఆర్ తయారు చేసి, ఎంక్వైరీ చేసి, ఇన్‌వెస్టిగేషన్ చేసి, డిజైన్ చేసి, డ్రాయింగ్ చేసి మొత్తం కాస్ట్‌కు ఒక నిర్ధారణకు వచ్చిన తరువాత చీఫ్ ఇంజనీర్‌తో వెడ్డింగ్ చేసి టెండరు డాక్యుమెంట్ చేసి, దానిని నోట్‌లో పెట్టి, ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఆ రోజు టెండర్లను పిలిచాము. అంతే కాకుండా ఈ టెక్నికల్ బిడ్, ఫైనాన్షియల్ బిడ్ రెండూ ఎలిజిబిలిటీ క్రైటీరియాగా పెట్టి, టెక్నికల్ ఎవాల్యుయేషన్ అయిన తరువాత అందులో అర్హులైన వారికి మాత్రమే ఫైనాన్షియల్ బిడ్ ఓపెన్ చేసే ఎలిజిబిలిటీ కండిషన్ పెట్టాము.

మ.12.30

అదే విధంగా వచ్చిన తరువాత మొత్తం డిజైన్స్ అన్నీ సిఓటితో టోటల్‌గా ఎవాల్యుయేట్ చేసిన తరువాతనే ఆ పనులు వారికి అప్పచెప్పాము. ఈ రోజు ఉన్న పరిస్థితి చూస్తే, అన్ని నిబంధనలు తీసివేశారు. ఆనాడు దేవాదులకు మేము ఇచ్చిన దానిలో ఎస్కలేషన్ క్లాజ్ లేదు. ఈ రోజు ఈ క్లాజ్ పెట్టి అదనంగా డబ్బులు చెల్లిస్తున్నారు. ఈ రోజు దేవాదుల రెండూ, పిలిచారు. దానిలో ఎస్కలేషన్ క్లాజ్ పెట్టారు. జాయింట్ టెస్టింగ్ 100 శాతం చేయాలని నిబంధన పెట్టాము. ఈ రోజు కేవలం 5 శాతం సరిపోదని నిబంధన పెట్టారు. పేమెంట్ ఎరెక్షన్ ఆఫ్ పైప్‌లైన్స్ తరువాత చేయాలని పెట్టాము. ఈ రోజు అడ్వాన్స్ పేమెంట్ పైపులకు పెట్టే విధంగా నిబంధనలను మార్చారు. ఆ రోజు ఐపియం 1500 ఉండింది. ఈ రోజు రు.387 కోట్లకు ఎక్కువ ఇచ్చారు. అంతేకాకుండా, ఈ రోజు కల్వకుర్తి త్రవ్వడానికి అది కూడా మూడు, నాలుగు గజాల లోపల పోయేవి దానికి కూడా పెట్టడానికి ఉంటుంది. దానికి కూడా 60 శాతం హార్డ్ రాక్ అన్నారు. ఏ విధమయిన ఇన్వెస్టిగేషన్ చేయలేదు. 60 శాతం రాక్ అంటే మట్టికి రు.30 ఇచ్చేది ఉంటే క్యూబిక్ మీటర్‌కి సగటున రు.150 ఇస్తున్నారు. 5 రెట్లు ఎక్కువగా పేమెంట్ చేస్తున్నారు. ప్రజాధనం లూటీ అవుతోంది. ఏ విధంగా పేదల నుండి ముక్కు పిండి పన్నుల రూపంలో వసూలు చేస్తున్నారో ఏ విధంగా మిస్ యూజ్ చేస్తున్నరో తెలుస్తోంది. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లేదు. ఈ రోజు డైరెక్టర్ ఆఫ్ అకౌంట్స్ అబ్జక్షన్ చేస్తే, ఈ మధ్యనే ఒక మెమో ఇష్యూ చేశారు. అది కూడా కేవలం ఒక శెక్రటరి రు.5,217 కోట్లు అని మెమో ఇష్యూ చేశారు. ' బారహ్ ఖూన్ మాఫ్ ' అన్నట్లు, ఎన్ని తప్పులు చేసినా పేమెంట్ చేయమన్నా అగ్రిమెంట్‌లో తప్పులు ఉన్నా ఎస్టిమేట్‌లో తప్పులు ఉన్నా, బ్యాంక్ గ్యారెంటీలో తప్పులు ఉన్నా, ఏమి ఉన్నప్పటికీ మొత్తానికి మొత్తం ఎస్కలేషన్ క్లాజ్ పెట్టి మెమో ఇష్యూ చేశారు. ఇన్ని వేల కోట్ల ప్రజా ధనం వారికి ఇస్తూ ఉంటే, దానికి కనీసం మంత్రివర్గంలో చర్చించకూడదా? సెక్రటరి లెవెల్ అధికారి ఆ విధంగా చేసే అధికారం ఉందా? ఒక కమిటిని వేశారు. 11 మందితో ఆ కమిటి వేస్తే కేవలం ఇద్దరు మాత్రమే సంతకాలు పెట్టారు. 9 మంది

సంతకాలు పెట్టలేదు. నేను రైట్ టు ఇన్ఫర్మేషన్ క్రింద తీసుకున్నాను. ఎలా వ్యాలిడిటి ఉందో. నాకు అర్థం కావడం లేదు. తమ ద్వారా రోశయ్యగారిని ఈ ప్రజా ధనం లూటీని ఆపమని కోరుతున్నాను. కంట్రోల్ చేయాలని కోరుతున్నాను. నేను ముఖ్యమంత్రిగారిని కలిసాను. ఈ కల్వకుర్తిలో చాలా ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయి. ప్రజా ధనం దోపిడీ అవుతోంది. అక్రమాలు జరుగుతున్నాయి. అన్యాయం జరుగుతోంది అంటే వారు నాకు చెప్పింది ఏమంటే, చూడండి జనార్ధన్, నేను ఎటువంటి ఇంజనీర్లను, ఐఏఎస్ అధికారులను, శెక్రటరీస్ని వేశానంటేఅని చెప్పారు. సతీషచంద్ర, హీరాలాల్ సమారియా, రాజీవ్ రంజన్ మిశ్రాను వేశాను. మంచిదే. కానీ, సతీష్చంద్ర, హీరాలాల్ సమారియా ఇప్పుడు ఇద్దరూ లేరు. వారు ఇచ్చిన ఆర్డర్స్ ఒకవేళ ఒప్పుకొని పనులను 100 క్యూబిక్ మీటర్లను చేస్తామనీ, 70 లేక 80 చేస్తే మిగిలిన డబ్బు తక్కువ చేసిన పని ప్రభుత్వానికి జమ చేయాలని వారు ఆర్డర్స్ ఇస్తే, అదే విధంగా మా సెకండ్ లిఫ్ట్ లోపల బిహెచ్ఇఎల్., మోటార్స్ పెడతామని ఆర్డర్ ఇస్తే, వారు ఈ ప్రాజెక్ట్ నాణ్యత కోసం ప్రయత్నం చేస్తే, వారు పనికి రారని ఏమి చేశారో చూడండి. తక్షణం సతీష్చంద్రగారు వచ్చారు, నాణ్యత లేదని చెప్పారు. 15రోజుల తరువాత వేరే డిపార్ట్మెంట్కి ఆయనను మార్చారు. హీరాలాల్ సమారియా గారు బిహెచ్ఇఎల్., సెకండ్ లిఫ్ట్ పెట్లాలని ఆర్డర్ ఇస్తే ఇప్పుడు మరొక ఆయనను ఆదిత్యనాథ్ దాస్అనే వారిని పెద్ద మనిషిని తీసుకువచ్చారు. ఆయన పేరు దాస్ అయితే మంచిగానే ఉంది. దాసుడు, ఎవరికి? కాంట్రాక్టర్స్కి, తప్పుడు దార్లకు. ఒక్కసారి వినండి, ఉదహరిస్తాను. తప్పు ఈ విధంగా జరుగుతోంది.

శ్రీ కొమిరెడ్డి రాములుః అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఒక ఐఏఎస్., అధికారి పేరు చెప్పారు. ఆదిత్యనాథ్ దాస్అని చెప్పారు. దాస్ అన్న పేరు వారి తల్లిదండ్రులు ఆయన పెద్దవారయి ఐఏఎస్.,అవుతారనుకొని పెట్టారో. ఏ పేరయినా కానివ్వండి, కొమిరెడ్డి రాములు, రోశయ్య, రాజశేఖరరెడ్డి, మారెప్ప, ఏ పేరు అయినా, ఎవరయినా, దాస్అని అనిఉంటే ఫరవాలేదు. వారిపేరుతో కాంట్రాక్టర్కి దాసుడు, ఇంకొకరికి అంటే ఎలా? ఎవరు కాంట్రాక్టర్? కావాలంటే కాంట్రాక్టర్ని పాయింటవుట్ చేయమనండి. జైలుకి పంపించమనండి. దొంగతనం చేస్తే వసూలు చేయమనండి. ప్రభుత్వాన్ని అనమనండి. అలా ఐఏఎస్., అధికారిని అనడం కాదు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః మీరు అన్నీ వ్రాసుకొని మీకు అవకాశం ఇస్తాను, అప్పుడు చెప్పండి.

డా. కె. రోశయ్యః జనార్ధనరెడ్డిగారిని కోరేదేమంటే, వారు కూడా చాలా కాలం ప్రభుత్వంలో ఉండి పని చేశారు. ఏ ఆఫీసర్ని డిఫెండ్ చేసే అవకాశం లేదు. వారి పేరు పెట్టి మాట్లాడడం ధర్మం కదు. తమకూ తెలుసు. కానీ ఫలానా క్యాడర్ ఆఫీసర్ ఫలానా తారీఖున ఈ తప్పు చేశారని వారుచెప్పవచ్చు. కానీ ఒక ఆఫీసర్ పేరు చెప్పి చెప్పడం మంచిది కాదు. అడ్మినిస్ట్రేషన్లో అలా జరగదు. చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ అయి వస్తూ కంటిన్యూ అవుతున్నారు. ఇప్పుడున్న వారు అంతే. ప్రభుత్వం మారినా యంత్రాంగం మారదు. దయచేసి డిగ్నిఫైడ్ చర్చలో వారి పేరు తీసుకువచ్చి వారు డిఫెండ్ చేసుకోడానికి ఆస్కారం లేకుండా ఉంటే బాగుండదు. వారుచెప్పవలసింది ఏమంటే, ఫలానా శెక్రటరి, ఆ పిరియడ్లోఅని డేట్ కూడా అవసరం లేదు, ఆఫీసర్ పేరు కాకుండా ఆ పిరియడ్లో ఆ ఆఫీసర్అని చెప్పమనండి, నోట్ చేసుకొని నేను చూస్తాను.

డా. జి. చిన్నారెడ్డిః గౌరవ సభ్యులు జనార్ధనరెడ్డిగారు అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడేటప్పుడు మా పైన అలిగేషన్ చేస్తామని చెప్పి మాకు నోటీసులు ఇచ్చారు. మేము ఇబ్బంది పడడం లేదు. కానీ సభలో లేని వారి మీద ఈ విధంగా నోటీస్ అందుకోని వారి మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ పోతే ఈ రోజు సతీష్‌చంద్రగారిని ఇరిగేషన్ శెక్రటరీగా చేశారు. వారు వచ్చి కల్వకుర్తి ఇరిగేషన్ లిఫ్ట్ పనులు బాగా లేదని చెబితే మరుసటి రోజు మార్చారని చాలా తప్పుగా వారు మాట్లాడుతున్నారు. ఈ రోజు హీరాలాల్ సమారియాగారు శెక్రటరీగా ఉన్నప్పుడు కల్వకుర్తి లిఫ్ ఇరిగేషన్‌లో మొదటి లిఫ్ట్‌లో బిహెచ్‌ఇఎల్ మోటార్స్ పెట్టారు. మూడవ లిఫ్ట్‌లో బిహెచ్‌ఇఎల్ మోటార్స్ పెట్టారు. రెండవ లిఫ్ట్‌లో బిహెచ్‌ఇఎల్ మోటార్స్ ఉంటే బాగుంటుందని సూచన చేశారు, తప్ప పెట్టాలని ఆర్డర్ ఎక్కడా లేదు. ఈ రోజు పెట్టమని చెప్పినా పెట్టలేదు. అందుకే మార్చారు. ఈ రోజు వచ్చిన ఆదిత్య నాథ్ దాస్‌గారు దీనికి వ్యతిరేకంగా పోతున్నారని ఇలా తప్పుడు ఎలిగేషన్ చేయడం మంచిది కాదని వారికి తెలుసు. తెలిసినా తప్పు మాట్లాడడం సరైనది కాదు. వారు పద్ధతిగా మాట్లాడితే బాగా ఉంటుందని మనవిచేస్తున్నాను.

**మ.12.40**

డా.ఎన్.జనార్ధన రెడ్డిః మేడమ్, నేను మాట్లాడుతున్నప్పుడు ముగ్గురు ఇంటర్వీన్ అయ్యారు. ఆ మేరకు నాకు కొంత సమయం ఎక్కువ ఇవ్వాలి.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః మీరు మూడు గంటల సేపు మాట్లాడడానికి పర్సనల్‌గా అపీల్ చేశారు. మీ వెనకవాళ్లు మాటి మాటికీ మీకు సపోర్ట్‌గా మాట్లాడి టైం వేస్ట్ చేయొద్దని చెప్పండి.

డా.ఎన్.జనార్ధన రెడ్డిః మేడమ్ స్పీకర్, మా గౌరవ మంత్రి చిన్నారెడ్డి గారి పరిస్థితి చూస్తే నాకు నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదు. బిహెచ్‌ఇఎల్ ఎక్స్‌పర్ట్స్ కమిటీని 1.9.2005న వేశారు. ఆ రోజున హీరాలాల్‌సమారియాగారు కచ్చితంగా బిహెచ్‌ఇఎల్ వాళ్లే చేయాలని ఆర్డర్స్ ఇస్తే ఆయన మంత్రిగా జిల్లా ప్రాజెక్టుల, జిల్లా ప్రజల ప్రయోజనాలు కాపాడాల్సిన బాధ్యత వున్న మంత్రి గారు కమీషన్ కోసం మా జిల్లా ప్రాజెక్టులను నాశనం చేస్తూ నాకు అడ్డుపడే హక్కు వుందా అని అడుగుతున్నాను.

(డా. జి.చిన్నారెడ్డి గారి నుండి అంతరాయం)

అయ్యా నేనేమీ గృహ హింస చేసి జైలుకు పోలేదు...... దోపిడీలు చేయలేదు...... అవినీతి చేయలేదు......

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః జనార్ధన రెడ్డి గారూ, మీరు సబ్జెక్టు గురించి మాట్లాడండి...... మీరు ప్రతిదానికీ కౌంటర్ ఇస్తూపోతుంటే మీకు కేటాయించిన టైం తగ్గిపోతుంది. మీరు ఒక డాక్టర్.... మీరు ఆవేశపడొద్దు. ఉద్రేకపడితే ఏమవుతుందో మనందరికీ తెలుసు. మీరు ప్రశాంతంగా మాట్లాడండి.....

డా. ఎన్.జనార్ధన రెడ్డిః మేడమ్ స్పీకర్, మీరు కూడా మహిళ. గృహ హింస విషయంలో మీరు కూడా ఖండించాలి మేడమ్......

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః అటువెపూ ఇటువైపూ చెబుతూనే వున్నాను..... మీరు ఉద్రేకపడితే మీ ఆరోగ్యానికే మంచిది కాదు. ఉద్రేకపడకుండా ప్రశాంతంగా మాట్లాడండి.

డా. ఎన్.జనార్ధనవ రెడ్డిః థాంక్యూ డాక్టర్...... థాంక్యూ ఫార్ యువర్ అడ్వైజ్ మేడమ్......

మేడమ్ డెప్యూటీ స్పీకర్, ఏ ఇన్వెస్టిగేషన్, డిజైన్ లేకుండా మట్టికి రాయి క్రింద పేమెంట్ చేస్తున్నారు. అది ఒకసారి చూడమని చెబుతున్నాను. నేను కొన్ని మాత్రమే మీ దృష్టికి తీసుకొస్తున్నాను. అధ్యక్షా, 550 పేజీల విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు రిపోర్టులో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం విషయంలో రాసిన విషయాలు ఒకసారి చదవండి చిన్నారెడ్డి గారూ..... ఓపిక తెచ్చుకొని చదవండి.......

(కల్వకుర్తి విషయం తప్ప వేరే ఇస్యూ లేదా అన్న వ్యాఖ్యలు డా.జి.చిన్నారెడ్డి గారినుంచి వినిపించాయి)

డా. ఎన్.జనార్ధన రెడ్డిః నాజీవితాశయం, నా జీవిత ధ్యేయం అదే........ నా ప్రాంత రైతుల మేలు కోసం ఆ రోజు నేను కలలు కని సాధించుకున్న ప్రాజెక్టు అది. దానిని కొల్లగొడుతూ వుంటే, సర్వనాశనం చేస్తూంటే, మంత్రి గారు కక్కుర్తిపడి పాడు చేస్తూంటే ఎట్లా వూరుకోమంటారు?

మేడమ్ ఈ రిపోర్టులోని 18వ పేజీలో వున్న దానిని ఒకసారి చదివి వినిపిస్తాను మేడమ్..... The firm - M/s. NEC IVLCSU has not only proposed to install different make of pumps and motors in the tender, but during execution of work proposed another make of pumps and motors for whatever reason, the modification was proposed by the firm. The department should have used the opportunity to insist for use of BHEL Motors and pumps as provided in the Lifts 1 and 3. Though one Committee has recommended for the same on 03.08.2006, there was no effort from authorities to at least ascertain from M/s. BHEL whether they would be able to comply with the equipment for lift-2 also. On the other hand, Madam, ఇక్కడ ఒక విషయం వినాలి...... ఇది కాంట్రాక్టర్ల రాజ్యం అనడానికి ఈ ప్రభుత్వంలోని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమీషన్ ఇచ్చిన రిపోర్టు చూస్తే తెలుస్తుంది. మేడమ్, on the other hand, the contractor has succeeded in getting approval for whatever he has proposed - అన్నది చూస్తే ఇంతకంటే సిగు చేటైన విషయం వుంటుందా? దీనిలో .........

(శ్రీ జి.చిన్నారెడ్డి గారి నుంచి అభ్యంతరాలు) మేడమ్, ఈ రన్నింగ్ కామెంటరీని ఆపించండి .......

మేడమ్ స్పీకర్, I am reading ... అడిషనల్ ల్యాప్సెస్ ఏమేమున్నాయో, వాటికి రెస్పాన్సిబుల్ ఆఫీసర్ ఎవరనే దానికి సంబంధించి చదివి వినిపిస్తాను..... Name and designation of the Officer - Sri M. Sathi Reddy, the then Project Administrator and Superintending Engineer, I&CAD, presently under suspension అంటే ఆయన దీని విషయంలో సస్పెండ్ కాలేదు. వేరే దానిలో సస్పెండ్ అయ్యారు. Lift-2: Improper evaluation of technical bid of M/s. NEC IVLCSU - as Sri M. Sathi Reddy, qualified bidder for lift-2 - knowing fully well that the same was dis-qualified in case of lift - 3 based on the same technical details. మూడవ లిఫ్టుకేమో క్వాలిఫికేషన్ లేదంటారు రెండవ లిఫ్టుకేమో యస్సంటారు? ఎట్లా మేడమ్ ఇది? Accepted further details, after tender opening, it is resolved in making a non-responsive bid as a responsive bid - evaluation clause 1.39.3.48 - incorporated different annexure-K in Agreement other than the one which was uploaded on line. Lift-3 - accorded permission for sub-contracting during execution in violation of clause 1.11.10. 3.7 of tender document under G.O.Ms.No.94, I&CAD Department, dt. 1.7.2003. As he is not the bid accepting authority, he is not competent to do so. Packages 28, 29, 30 for sub-contracting in package 28, 30 though he is not a bid accepting authority, in violation of specific agreement clause 36 item (b), not incorporated as a necessary amendment in payment schedule, basic parameters etc., misled. ఇది ఒక ఫైండింగ్ చూడండి మేడమ్. Vigilance and Enforcement Department enquiry by submitting an agreement with corrections in case of

package 30, but in the original document no corrections were found. నేను డిఆర్‌సి మీటింగ్ జిల్లా పరిషత్ మీటింగుల్లో దీని గురించి రెయిజ్ చేస్తే దానికి వీరు ఎస్ఇ గారితో కుమ్మక్కై నన్ను వెకిలి చేశారు. ప్రాజెక్టుల్లో అవినీతి గురించి 550 పేజీల రిపోర్టు ఇచ్చినా ఇంకా వీళ్లు మాట్లాడుతున్నారు. రోశయ్య గారూ, వినాలి ...... ఇవ్వాళ మేం ఆ ప్రాజెక్టు గురించి బైట కాని ఎక్కడైనా కాని మాట్లాడితే ఆ కాంట్రాక్టర్‌ను పిలిపించుకొని గోల్కొండ హోటల్‌లోనో లేక సెంట్రల్ కోర్టు హోటల్‌లోనో సమావేశమవుతారు. అక్కడికి వెళ్లేటప్పుడు ఒట్టి చేతులలో వెళతారు. తిరిగి వచ్చేటప్పుడు సూట్‌కేసులు పట్టుకొస్తారని ఇవ్వాళ పేపర్లలో ప్రముఖంగా ప్రచురించబడ్డాయి. ఆ హోటళ్లలోవీరు నిర్వహించిన సమావేశాల సారాంశమేమిటో కనీసం జిల్లా ప్రజలకైనా చెప్పమనండి.

అధ్యక్షా, ఇంకొకటి ....... ఎస్ఆర్ఎస్‌పి వరద కాలువకుసంబంధించి నేను ఒక ప్రశ్న అడిగాను. ఈ ప్రశ్న మార్చి 13న ఇదే సభలో వచ్చింది. దానిలో ఎ, బిసి అన్నింటికీ అవునన్నారు. డి కి మాత్రం లేదన్నారు. ఇవ్వాళ చూడండి సి. లో రెండవ కేటగిరీ విషయంలో ఎస్ఆర్ఎస్‌పి వరద ప్రవాహకాలువ కోసం అందిన టెండర్ల విషయంలో సుమారు 28నుండి 40 శాతం తక్కువకు వేస్తే అవునండీ డి.కి సంబంధించి పని స్వభావం ఒకేవిధంగా వున్న ఒకటవ కేటగిరిలో పైన పేర్కొన్న అన్ని టెండర్లను కలిపి అధిక రేట్లకు టెండర్లు దాఖలు చేయడానికి వీలు కల్పించడం జరుగుతున్నందువల్ల ప్రభుత్వానికి రు. 250 కోట్ల నష్టం వస్తుందన్న విషయం వాస్తవమేనా అంటే లేదండీ అంటారు మంత్రి గారు. మొట్టమొదట ఏడు కేటగిరీలకు టెండర్లు పిలిచినప్పుడు మొత్తం దాని విలువ రు. 521 కోట్లు దానిలో లెస్ పోతే రు.348 కోట్లకు టెండర్లు వేశారు. రెండవ కేటగిరీలో కాంపిటీషన్ వుండి 33 శాతం లెస్‌తో టెండర్లు వేయడం వల్ల దాదాపు రు. 172 కోట్లు సేవ్ అయ్యింది. దానిని ఏమి చేశారు?

మ.12.50

ఈరోజు రోశయ్యగారు చెప్పాలి, కాలువలు త్రవ్వడానికి కేటగిరీ-II లో కాంపిటిషన్ వుంటే, 33 శాతం less కు వస్తే, ఈ ప్రభుత్వం కేటగిరీ-I కు ఎందుకు ఇవ్వాలి? 33 శాతం లెస్ అంటే కొంచెం కాదు కదా ! వేల కోట్ల రూపాయలకు టెండర్లు పిలిచినపుడు 33 శాతం అంటే చాలా వేల కోట్లలోనే ఉంటుంది కదా ! అటువంటిది కేటగిరీ-I క్రింద మార్చి అంచనాలను రూ. 631 కోట్లకు పెంచి, వీళ్లు టెండర్లు పిలిస్తే రూ. 627 కోట్లకు వచ్చింది. రూ. 349 కోట్ల పనిని రూ. 627 కోట్లకు అగ్రిమెంటు చేసుకున్నారు. ఇది మీ మంత్రి గారు చెప్పిందే. సవినయంగా మనవి చేస్తున్నాను, రోశయ్యగారు ఒకసారి ఫైలు తెప్పించుకుని చూడండి, ఎవరు తప్పు చేశారో తెలుస్తుంది? యస్.ఇ. పంపి ఉండవచ్చు . అది ఎవరు యాక్సెప్ట్ చేశారు, గవర్నమెంట్ యాక్సెప్ట్ చేసింది. ఇన్ని అవకతవకలకు ఈరోజు ఎవరు బాధ్యులు, అధికారంలో వున్న వాళ్లే బాధ్యులు కదా గవర్నమెంటు యాక్సెప్ట్ చేసినప్పుడు . హై పవర్ కమిటీ ఎలా అప్రూవ్ చేసింది? మంత్రిగారు ఎలా చేశారు, ముఖ్యమంత్రిగారు ఎలా చేశారు? ఇన్ని తప్పులు జరుగుతూ వుంటే దానికి సమాధానం ప్రశ్నలో ఆరోజు రాలేదు. కనీసం ఇప్పుడైనా చెప్పాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇక ఎల్లంపల్లి ప్రాజెక్టు విషయానికి వస్తే, ఇది విచిత్రం . ఈ ప్రభుత్వానిది విచిత్రమైన పరిస్థితి. ఆరోజు 17 రోజులు ఇక్కడ చర్చ జరిగింది. 17 రోజులు చర్చ జరిగితే, ఎల్లంపల్లి ప్రాజెక్టులో రూ. 391 కోట్ల అవినీతి జరిగితే .....

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః మీకు ఇంకా ఎంత సమయం కావాలి?

డాక్టర్ యన్ . జనార్థన రెడ్డి ః ఇంకా రెండు గంటలు కావాలి మేడమ్ .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః ఒక గంటలో ముగించండి, తర్వాత వేరే వాళ్లు మాట్లాడడానికి అవకాశం ఇస్తాను. ఒక గంటలో ముగించండి, తర్వాత ఒక్క నిముషం కూడా ఎక్కువ ఇవ్వను.

డాక్టర్ యన్. జనార్థన రెడ్డి ః గంటన్నరలో ముగిస్తాను మేడమ్ . ఇదేమి విచిత్రమో గానీ ఈ ప్రాజెక్టులో మూడు రకాలైన ఎస్టిమేషన్స్ వున్నాయి. ఒకటి – రెండు లక్షల ఎకరాలకు రూ. 1366 కోట్లు, ఇదేమో పూర్తిగా డీటెయిల్డ్ ఎస్టిమేట్. ఏ ఒక్కటి కూడా లేకుండా చేసిన ఎస్టిమేషన్. రెండోది – 1757.18 కోట్లకు . ఎక్స్‌ట్రాక్ట్స్ వున్నాయి. రోశయ్యగారూ, ఒకసారి తెప్పించుకుని చూడండి. మీ మంత్రిగారికి పంపమంటే పంపుతాను.

(అంతరాయం )

డాక్టర్ యన్. జనార్థన్ రెడ్డి ః మేడమ్, ఆ రన్నింగ్ కామెంట్రీ ఆపించండి.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః ఒక రాజీకి వద్దాం . ఎవరైనా రన్నింగ్ కామెంట్రీ చేయాలనుకుంటే, సీట్ల దగ్గర నిలబడి చేతులెత్తండి, నేను పేర్లు రాసుకుంటాను . తర్వాత మాట్లాడడానికి అవకాశం ఇస్తాను, ఏమి కామెంట్ చేశారో చెబుతాను. అప్పుడు మీకు డిస్టర్బెన్స్ వుండదు.

డాక్టర్ యన్. జనార్థన రెడ్డి ః థ్యాంక్యూ మేడమ్, ఇంకొక కాస్ట్ ఎస్టిమేషన్ వుంది. ఒకవేళ వీళ్లు రూ. 1757 కోట్లకు టెండర్ యాక్సెప్ట్ చేసి వుంటే , అది అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్‌కు వచ్చేసరికి రూ. 1682 కోట్లకు వచ్చింది. ఆ టెండర్లు ఎంత సాగదీసినా, అక్కడి ప్రక్క, ఇక్కడి ప్రక్క లారీలు కట్టి గుంజినా సాగలేదు, రూ. 1682 కోట్లకే వచ్చింది. మేడమ్, మీద్వారా రోశయ్యగారికి పంపిస్తున్నాను, ఎందుకంటే సంబంధిత మంత్రిగారికి పంపించినా ఉపయోగం లేదు కాబట్టి .

(సభ్యులు డాక్టర్ యన్. జనార్థన్ రెడ్డిగారు తన దగ్గర ఉన్న పేపర్లను శ్రీ కె. రోశయ్యగారికి పంపించారు. )

ఇ–ప్రొక్యూర్‌మెంటులో సి–1 ఇండియాకు సంబంధించి నెట్‌లో తీసుకున్న ఎక్స్‌ట్రాక్ట్ ఇది. రోశయ్యగారూ, ఒకసారి చూడండి ఎంత విచిత్రంగా వుందో . ఈ టెండర్ 15 వ తేదీ నాడు రిసీవ్ అయితే, 15 నాడు సాయంత్రం 4గంటల 6 నిముషాల 15 సెకండ్లకు దీని ఐబియం వ్యాల్యూ అప్‌లోడ్ చేశారు. అయితే 18.3.05 నాడు ఒక డెప్యూటీ ఇ.ఇ. ఇది incorrect, దీన్ని correct చేయండని చెబుతూ అని యస్.ఇ. కి ఒక లెటర్ రాశారు. తర్వాత ఆ యస్. ఇ. – సి–1 ఇండియాకు అడ్రస్ చేస్తూ, IBM value is incorrect. Corrected value will be uploaded shortly soonafter the receipt of the same from the Consultant. తర్వాత మళ్లీ అదే 18వ తేదీ నాడు IBM value is now corrected as Rs.1725.50 crore. 18 వ తేదీనాడు ఈ లెటర్స్ వచ్చాయి. రోశయ్యగారు మీకు ఇచ్చిన దాంట్లో ఒకసారి చూడండి. 18 నాడు incorrect అని లెటర్ రాస్తే, 17.3.05 నాడు 7గంటల 13 నిముషాల 28 సెకండ్లకు given IBM

value is incorrect అని చెప్పారు. అదే 17.3.05 నాడు మళ్లీ 8 గంటల 2 నిముషాల 27 సెకండ్లకు tender notice procurement అని ఇచ్చారు. ఆ డీటెయిల్స్ అన్నీ మీకు ఇచ్చాను. దీంట్లో ఏమి చెప్పారంటే the given IBM value for the above tender is incorrect. Value will be uploaded shortly. మొత్తం ఎక్స్‌ట్రాక్ట్స్ మీకు పంపించాను. ఈరోజు ముఖ్యమంత్రిగారు కూడా సభలో వున్నారు. ఆయనకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే ఈ ఎల్లంపల్లికి సంబంధించి యస్.ఇ. 18 వ తేదీనాడు సి-1 ఇండియాకు incorrect అని చెప్పి లెటర్ రాశారు. అయితే 17 వ తేదీ నాడు ఒకసారి 7.13 నిముషాలకు , మరొకసారి 8.02 నిముషాలకు incorrct అని చెప్పి ఎవరు అప్‌లోడ్ చేశారు? చీఫ్ మినిస్టర్‌గారి ఆఫీసా, మినిస్టర్ గారి ఆఫీసా, లేక ది గ్రేట్ సీతాపతి ఆఫీసా, ఎవరు చేశారు ఒకరోజు ముందే. దీని మీద ఏమి జవాబు చెబుతారో దయచేసి రోశయ్యగారూ, ఒకసారి డాక్యుమెంట్స్ తెప్పించుకుని చూడండి. ఇదే హౌస్‌లో ముఖ్యమంత్రి గారు చెప్పారు.

(అంతరాయం )

మేడమ్, ముఖ్యమంత్రిగారికి నవ్వు వస్తోంది. ముఖ్యమంత్రిగారికి తెలియకుండా వుందా ఇది? మీ ఇంజినీర్లు చేసినవే, సంతకాలతో వున్నాయి. మీరు ఆరోజు పది రిజర్వాయర్లంటే, 16 రిజర్వాయర్లు చేసి ........

(అంతాయం )

మీ మంత్రిగారు ఈ 1366 కోట్ల అంచనాతో 1.36 లక్షల ఎకరాలకు కట్టాడు. ఇంతకంటె ఘోరం ఏమీ వుండదు. ఇంతకంటె ఏమి సాక్ష్యం కావాలి మీకు? ఆత్మసాక్షిగా చెప్పండి, ముఖ్యమంత్రిగారికి కావాలంటే టోటల్ రికార్డులు పంపిస్తాను, మీకు చిత్తశుద్ధి వుందా, రెండు సంవత్సరాలు దాటిపోయింది. 02.03.2006 నాడు మేము ఇక్కడ డిస్కస్ చేశాం .

డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి : డెలిబరేట్‌గా, ఇంటెన్షనల్‌గా, కావాలని, కాలిక్యులేటెడ్‌గా ఈ విషయంలోనే తప్పుడు సమాచారం ఇచ్చామని మీ పార్టీకి సంబంధించిన నాయకుడు అసెంబ్లీలో చెప్పిన దాని మీదనేనా మీరు ఇంత సేపూ మాట్లాడుతున్నది? తెలియక అడుగుతున్నాను.
మ. 1.00

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు, వారికే అతితెలివి ఉందని అనుకొంటున్నారు. రాష్ట్రానికి వారు ముఖ్యమంత్రి. ముఖ్యమంత్రి బాధ్యత ఏమిటి? ఈ ఫైల్స్ అన్నీ తెప్పించుకొని చూడాలి కదా. మేము డెలిబరేట్‌గా పెట్టామా లేదా అనే విషయం కాదు. సంఖ్యాబలం, మందబలం ఉందని ఎలక తప్పించుకున్నట్లుగా ఉచ్చులోనుండి తప్పించుకుపోయారు. ఈరోజు తప్పే జరగనట్లు మాట్లాడుతున్నారు. ఎందుకు లోకాయుక్త రిపోర్ట్‌కు అడ్డం పడుతున్నారు? కాగ్ ఏమి చెప్పింది? 359 కోట్ల రూపాయలు ఎస్టిమేట్స్‌కి సంబంధించి కాంట్రాక్టర్లకు అనుచితంగా లబ్ధి చేకూర్చేందుకు పెంచారని కాగ్ చెప్పినా కూడా ఈ ప్రభుత్వానికి బుద్ధి రాకాపోతే మేము ఏమి చెయ్యాలి?

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, ఫస్ట్ ఇరిగేషన్ మినిస్టర్ గారి దగ్గర ఫైల్స్ పెట్టాము. ఇతర అపోజిషన్ పార్టీల సభ్యులు వచ్చి వాటిని చూసారు. తెలుగుదేశం పార్టీ సభ్యులు అక్కడికి వచ్చి, ఒక పేచీ

పెట్టుకొని ఆ ఫైల్స్‌ని చూడడానికి నిరాకరించి అక్కడ నుండి పారిపోయిన విషయం వాస్తవమా కదా? ఇతర పార్టీ సభ్యులు చూసినప్పుడు, వారు ఎందుకు చూడలేదు? వాళ్లు ఫ్యాబ్రికేట్ చేసి పెట్టిన డాక్యుమెంట్ బయటపడుతుందనే ఉద్దేశ్యంతో చూడలేదు. అది వాస్తవమా కాదా? ఫైల్స్ చూపించలేదనడం ఎంతవరకూ సమంజసం అమ్మా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ : అధ్యక్షా, ఎల్లంపల్లి ప్రాజెక్ట్ పై 15 రోజులు ఇక్కడ చర్చ జరిగింది. ఆ రోజు టెక్నికల్‌గా ఒక చిన్న మాట దొర్లించిన తరువాత, దాని కంటెంట్‌ను మార్చి, గొడవపెట్టుకొని బయట పడ్డారు. ముఖ్యమంత్రి గారు ఇక్కడే ఉన్నారు. ఇదే ఎల్లంపల్లి ప్రాజెక్ట్ పైన కాగ్ రిపోర్ట్ ఇచ్చింది. మేము ఆ రోజు ఇచ్చిన ప్రతి డాక్యుమెంట్‌ను కన్‌ఫార్మ్ చేస్తూ డీటెయిల్డ్‌గా వారు జవాబు చెప్పారు. దానికి మీరు ఏ విధమైన జవాబు చెబుతారు? మీ మంత్రితో సహా అందరినీ లోకాయుక్త విచారించింది. విచారించి ఒక రిపోర్ట్‌ని కూడా తయారు చేసింది. ఆ రిపోర్ట్‌ని తెప్పించుకొని ఎందుకు హౌస్‌లో పెట్టరని అడుగుతున్నాను. నేను 100 పర్సెంట్ ఖచ్చితంగా చెబుతున్నాను. 356 కోట్ల రూపాయలని కాగ్ చెప్పింది. 400 కోట్ల రూపాయలు మిస్ యూజ్ అయిన విషయం వాస్తవం, వాస్తవం, వాస్తవం, వాస్తవం. దానికి మేము కట్టుబడి ఉంటాము. కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఈరోజు ఒక విషయం చెప్పారు. ఆ రోజు నేను కూడా సెక్రటేరియేట్‌కి వెళ్లాను. మిమ్మల్ని ఫైల్ పెట్టమంటే, సంబంధించిన రికార్డ్స్ పెట్టకుండా, సంబంధం లేని రికార్డ్స్ పెట్టి చూసుకోండి అంటే ఎవరు చూస్తారు? కాన్‌స్టిట్యూషనల్ బాడీ అయిన CAG చెప్పింది. ఏ విధంగా మిస్ యూజ్ చేశారనే విషయాలను ప్రతి పేరాగ్రాఫ్‌లో చెప్పారు. లోకాయుక్త విచారణ జరిపింది. లోకాయుక్త రిపోర్ట్‌ను పెట్టమని చెప్పండి. పొరపాటు జరగలేదని లోకాయుక్త చెప్పి ఉంటే, మేము విత్‌డ్రా చేసుకుంటాము, పబ్లిక్‌గా క్షమాపణ చెబుతాము. లోకాయుక్త పొరపాటు జరిగిందని చెబితే, ఒక్క నిమిషం కూడా ఈ ప్రభుత్వం ఈ హౌస్‌లో ఉండడానికి వీలు లేదు. లోకాయుక్త రిపోర్ట్‌ను హౌస్‌లో పెట్టమనండి. It is totally a legal body. లీగల్ బాడీ విచారణ చేసింది. మా కాగితాలు అంటే తప్పు అని చెప్పవచ్చు. మీరిచ్చిన కాగితాలపై వారు విచారణ చేశారు. మీరిచ్చిన దానిపై న్యాయవిచారణ జరిపారు కదా, మీరిచ్చిన ఇన్‌ఫర్మేషన్‌ను కాగ్ చూసింది కదా ! మీరిచ్చిన దానిపై లీగల్ స్క్రూటినీ జరిగింది కదా ! మీరిచ్చిన కాగితాలను బేస్ చేసుకొని, అధికారుల స్టేట్‌మెంట్స్‌ని బేస్ చేసుకొని వాళ్లు జడ్జిమెంట్ ఇచ్చారు. ఆ జడ్జిమెంట్‌ను బయట పెట్టమనండి. ఈ ఒక్క విషయం పై ముఖ్యమంత్రి గారిని చెప్పమనండి. లోకాయుక్త రిపోర్ట్‌ను ఈ హౌస్‌లో పెట్టమని చెప్పండి. ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లో మీరు తిన్నారు, తిన్నారు, తిన్నారు. మీరు తిన్నారని తిన్నారని నేను వందసార్లు అంటాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, చర్చ పక్కదారి పడుతున్నట్లుంది. పాపం, నాగం జనార్ధనరెడ్డి గారు అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడతానని మొదలుపెట్టారు. వారికి ప్రాజెక్టుల మీద థరోగా నాలెడ్జ్ ఉంది కాబట్టి సుమారు గంటంపావు నుండి మాట్లాడుతున్నారు.

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి : నలభై నిముషాల నుండే సార్.

శ్రీ కె. రోశయ్య : నలభై నిమిషాలా ? అంటే గడియారం తప్పుందేమో, ఒకసారి చూసుకోవాలి.

మేడమ్ డిప్యూటి స్పీకర్ : వారు మధ్యాహ్నం 12.15 నిమిషాలకు మొదలుపెట్టారు.

శ్రీ కె. రోశయ్య : వారు అప్రాప్రియేషన్ బిల్లుకు సంబంధించి, వారికి నచ్చినటువంటి సబ్జెక్ట్ పై, తెలిసిన సబ్జెక్ట్‌పై మీ పర్మిషన్‌తో , మీరిచ్చిన టైంలో మాట్లాడానికి వారికి సంపూర్ణమైన స్వేచ్ఛ ఉంది. వారు రిటెన్‌గా కూడా ఇచ్చారు. వారు ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నారు. మేము సైలెంట్‌గా వింటున్నాము. దేవేందర్‌గౌడ్ గారికి , నాగం జనార్థన్‌రెడ్డి గారికి చాలా అనుభవం ఉంది. కాగ్ రిపోర్ట్‌లో ఉన్న అంశాన్ని దృష్టిలో పెట్టుకొని, అదే ఫైనల్ జడ్జిమెంట్ అని, సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ ఇచ్చిన జడ్జిమెంట్‌గా భావిస్తే ఎట్లా? వాళ్ల పరిపాలనా కాలంలో ఎన్నోసార్లు కాగ్, కర్రుకాల్చి వాతపెట్టింది. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ వర్క్స్‌లో ఎలక్ట్రిసిటీ జనరేషన్ కోసం కొన్ని వేల కోట్ల రూపాయలు అదనంగా ఇచ్చారనే మాట రాసారు కదా ! ప్రొసీజర్ అందరికీ తెలుసు. వాస్తవాలు తెలిసీ కూడా ఈ విధంగా మాట్లాడితే కష్టం. ఆఫీసర్స్‌తో విచారించేటప్పుడు, రిలెవెంట్ రికార్డ్స్ చూపించడంలో, ఎస్టిమేట్స్, రిసీట్స్ చూపించడంలో కాని, వారిచ్చిన ఇన్‌ఫర్మేషన్ ఇన్‌కరెక్ట్‌గా ఉంటే they will make a note of it. దానికి హెడ్ అఫ్‌ది డిపార్ట్‌మెంట్‌కి 15 రోజులు గడువు ఇస్తారు. హెడ్ అఫ్ ది డిపార్ట్‌మెంట్‌కి ఇచ్చినతరువాత కన్సర్న్డ్ సెక్రటరీకి, ఆరు వారాలు టైం ఇచ్చి, నోటీసులు ఇస్తారు. ఆయన దగ్గర నుండి వచ్చిన సమాధానం తృప్తికరంగా ఉంటే ఆ కామెంట్‌ను డ్రాప్ చేస్తారు. ఆయన సమాధానం ఇవ్వకపోయినా, ఇచ్చిన సమాధానం సరిగ్గా లేకపోయినా they will make it as a comment. ఆ విధంగా ఉంటుంది. మీ పార్టీ తరపున రామకృష్ణుడు గారు PAC ఛైర్మన్‌గా ఉన్నారు.

రామకృష్ణుడు గారు ! నేను ఏమి అనడంలేదండోయ్ ! మళ్లీ జనార్థన్‌రెడ్డి గారి లాగ నా పేరు తీసారంటారేమో ! రామకృష్ణుడు గారు అనే పేరు నేను తీసేస్తున్నాను. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ గారు ఇవన్నీ పరిశీలిస్తారు. దాంట్లో ఉన్నటువంటి ఛార్జెస్‌ను కల్ అవుట్ చేసి, ఒక వైపు కన్సర్న్డ్ డిపార్ట్‌మెంట్‌ను కూర్చోబెట్టుకొని, మరొక వైపు ఏ.జీ ఆఫీసర్లను కూర్చోబెట్టుకొని రికన్సైల్ చెయ్యడానికి, తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తారు. వారికి, ఇది సవ్యంగా లేదనే భావన కలిగితే they will make a comment. ఈ transaction సరిగ్గా లేదు, దీంటో పొరపాటు జరిగింది, అవినీతి జరిగిందని ఎవరైతే భావిస్తారో అప్పుడు కామెంట్ రాస్తారు. కామెంట్‌తో కూడిన రిపోర్ట్, దాని మీద తీసుకున్నటువంటి యాక్షన్ కలిపి ఈ శాసనసభలో పెట్టాలి. Because, Public Accounts Committee is a Committee appointed by the Assembly , not by the Government. కాబట్టి ఇక్కడ రిపోర్ట్ పెట్టాలి. ఇంత ప్రొసీజర్ ఉంటే, దాంట్లో ఉన్నదే ఫైనల్ అనుకొంటున్నారు. ఆ విధంగా అనుకుంటే, అంతకు ముందు వచ్చింది కూడా ఫైనలే కదా ! వాటి మీద సెపరేట్‌గా చర్చ పెట్టుకుందాము. వారి 9 ఏళ్ల పరిపాలనా కాలంలో, కాగ్ రిపోర్ట్ ఎన్ని రకాల కామెంట్స్ చేసిందో, ఎంత తీవ్రమైన కామెంట్స్ చేసిందో నేను చూపిస్తాను. అలాగే, ఈ గవర్నమెంట్‌పై చేసిన కామెంట్స్‌ని వాళ్లను చూపించమనండి. దానిపై సెపరేట్‌గా చర్చ పెట్టుకుందాము. రెండూ లింక్ చేసి మాట్లాడి టైం వేస్ట్ చేసుకోవడం సరైనది కాదు. వారు ఏమి మాట్లాడదలచుకున్నారో వారికిచ్చిన టైంలో మాట్లాడమనండి, నేను వారికి అడ్డం రాను. ఒక అంకెను పట్టుకొని వారు మాట్లాడుతున్నారు. ప్రతిపక్ష నాయకులు, అనుభవం కలిగిన వారు, ముఖ్యమంత్రిగా పనిచేసిన వారు ఈ శాసనసభలో చెప్పారు. మీరు strategy తో కావాలనే ఒక తప్పుడు అంకెను పెట్టారు, దానిపై సరైన సమాధానం ఇస్తారా లేదా అని అన్నారు. మీరంతా పారిపోయారని అంటే ఎట్లా? మీరిచ్చిన రిపోర్ట్‌లో తప్పు ఉందని వారు అడ్మిట్ చేశారు. కాగ్ రిపోర్ట్ కంటెంట్స్ మీద సెపరేట్‌గా చర్చ పెట్టుకోడానికి మాకు అభ్యంతరం లేదు. ఈ అప్రాప్రియేషన్ బిల్లుకు ఎంత ఇంపార్టెన్స్ ఉందో అందరికీ తెలుసు. ఇలాగే చర్చ సాగితే తమకు ఏమి చెయ్యాలో తెలుసు. అప్రాప్రియేషన్ బిల్లు పాస్ కావాలి. లేదంటే, వారికి కాని నాకు కాని జీతం రాదు. మనకి రాకపోయినా ఫరవాలేదు. ప్రభుత్వోద్యోగికి ఒక్క రూపాయి కుడా రాదు. పోస్టు కార్డు కొనడానికి కూడా ప్రభుత్వానికి అధికారం ఉండదు. అప్రాప్రియేషన్ బిల్లు పాస్‌కాకపోతే

ట్రెజరీ నుండి డబ్బులు డ్రా చెయ్యడానికి వీలు లేదు. ఇది కాన్స్‌టిట్యూషనల్ పొజిషన్ కాబట్టి దాని ఇంపార్టెన్స్‌ను దృష్టిలో పెట్టుకొని అప్రాప్రియేషన్ బిల్లును పాస్ చేసుకోవాలని చెబుతున్నాను.
మ.1.10

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డిః అధ్యక్షా, దేవేందర్ గౌడ్‌గారు మాట్లాడుతూ లోకాయుక్త రిపోర్టు గురించి మాట్లాడారు. లోకాయుక్త రిపోర్టులను వారు అధికారంలో ఉన్నప్పుడు 1996 నుంచి ఎందుకు సభలో పెట్టలేదు? మీ అవినీతి బయటికి వస్తుందని పెట్టలేదా? 1996 నుంచి 2003వరకు లోకాయుక్త రిపోర్టులను ఇప్పుడు మేం సభ ముందు ఉంచాం. అప్పుడు మీది అసమర్థ ప్రభుత్వం కాబట్టి సభలో రిపోర్టులుపెట్టలేదా? లేక అవసరం లేదని పెట్టలేదా? మీ అవినీతి బయటికి వస్తుందని పెట్టలేదు. లోకాయుక్త రిపోర్టుల గురించి ఇప్పుడు సభలో ఇంత గట్టిగా మాట్లాడుతున్నవారు, వారు అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాల కాలంలో ఎందుకు పెట్టలేదు? మా ప్రభుత్వం చాలా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తున్నది. పదిహేడు రోజులు ఈ సభలో చర్చ జరిగిన తర్వాత, సభ ముందు ఫైళ్లు ఉంచుతామని చెబితే, ఫైళ్లను చూడకుండా వెళ్లి తరువాత మరొక అంశం చేపడితే ఎవరు ఏమి చేస్తారు? మీ ప్రభుత్వ కాలంలో కాగ్ రిపోర్టులు పుంఖాను పుంఖాలుగా వచ్చాయి. వాటిమీద కూడా చర్చించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. మీరు సిద్ధంగా ఉన్నారా? లోకాయుక్త రిపోర్టులు సభ ముందుంచిన ప్రభుత్వం రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వమని, మేం పారదర్శకంగా పరిపాలన చేస్తున్నామని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను. రాజశేఖరరెడ్డిగారు వేసినన్ని సీబీఐ ఎంక్వయిరీలు ఏ ప్రభుత్వమూ వేయలేదని అందరూ గుర్తుపెట్టుకోవాలి. ఏసీబీ కేసుల విషయంలో మీలాగా మేం కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోలేదు. ఐఎంఎఫ్ ఎల్ చెల్లింపు విషయంలో 550 కోట్ల రూపాయలు అదనంగా చెల్లించిన కేసులో, అసెట్స్ కేసుల్లో మీరు హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, కిరణ్‌కుమార్ రెడ్డిగారు చాలా చక్కగా మాట్లాడారు. అన్ని రిపోర్టులు పెట్టారు కానీ అసలు మేం అడిగిన రిపోర్టు సభ ముందు ఉంచలేదు.

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

వినండి. మేం అధికారంలో ఉండగా లోకాయుక్త రిపోర్టులను సభ ముందుంచలేదు. మా పరిపాలనా కాలానికి సంబంధించిన రిపోర్టులు ఇప్పుడు మీరు సభలో పెట్టారు. అందుకు సంతోషం. ఆ రిపోర్టులో ఏమి లేదు. ఎల్లంపల్లి ప్రాజెక్టు విషయంలో నాలుగు వందల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని లోకాయుక్త చెప్పిన రిపోర్టును సభలో ఎందుకు పెట్టలేదని అడుగుతున్నాను. ఇప్పుడు కూడా ఆ రిపోర్టును ఎందుకు సభలో పెట్టలేదని ప్రశ్నిస్తున్నాను. ఆ రిపోర్టు తప్ప మిగతా రిపోర్టులు సభ ముందుంచారు. పెద్దలు రోశయ్యగారు మాట్లాడుతూ నా పేరు తీసివేస్తున్నానని చెప్పారు. నా పేరు తీయడానికి ఆయన ఎవరు? తీస్తే అధ్యక్ష స్థానం తీయాలి.

మేడం డిప్యూటీ స్పీకర్ః ఆయన అన్న మాటను సవరణ చేసుకున్నారు.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, మీరు చెప్పాలి కానీ, ఆయనకు ఏమి హక్కు ఉంది? ఆయన మాట్లాడుతూ పీఏసీ కమిటీ గురించి మాట్లాడారు. పీఏసీ కమిటీలో ఉన్న ప్రొసీజర్ ప్రకారం ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించినంతవరకు అన్నీ కూడా స్క్రూటినైజ్ చేసి సమాచారమంతా తీసుకుంటారు. పీఏసీ

కమిటీగా మేం అడిగితే కావసిన సమాచారం, ఫైళ్లు అధికారులు ఇవ్వలేదు. కానీ కాగ్‌కు కావలసిన సమాచారమంతా ఇచ్చారు. ఢిల్లీనుంచి స్పెషల్ కమిటీ వచ్చి చెక్ చేసి, ఫైనలైజ్ చేస్తారు. ప్రభుత్వం పంపిన సమాచారాన్ని కాగ్ తీసుకుని పరిశీలించిన తరువాత అందులో 359 కోట్ల రూపాయల ఖర్చు అక్కరలేకపోయినా చేశారని చెప్పారు. This is only for the benefit of the contractors అని స్పష్టంగా కామెంట్ చేశారు. అలా కామెంట్ చేసిన దానిమీద సభలో రిపోర్టు పెట్టారా? దాని గురించి పీఏసీ రెండు నెలల క్రితమే రిపోర్టు అడిగింది.

పీఏసీ కమిటీలో కాంగ్రెస్ పార్టీ సభ్యులే ఎక్కువగా ఉన్నారు, ఉభయ కమ్యూనిస్టు పార్టీల సభ్యులూ ఉన్నారు. కమిటీ ఏకగ్రీవంగా ఎల్లంపల్లి విషయం గురించి సమీక్షించాలని అనుకున్నాం, ఆడిట్ పేరాలను పరిశీలించాలని కూడా అనుకున్నాం. తరువాత అధికారులను పిలిచి ఎల్లంపల్లి ప్రాజెక్టు అంచనాల పెంపుదలకు సంబంధించిన ఫైళ్లు అన్నీ కమిటీ ముందు ఉంచమని చాలా స్పష్టంగా ఆదేశించడం జరిగింది కానీ కీ డాక్యుమెంట్లను కమిటీకి అందించలేదు. ఇప్పటికి కీ డాక్యుమెంట్లను కోరి రెండు నెలలు అయింది. మేం వారిని ఒక నెలలో కమిటీ ముందుంచమని అధికారులను ఆదేశించాం. మరలా రిమైండ్ చేస్తే, ప్రత్యేకంగా అడిగితే ఫైళ్లన్నీ లోకాయుక్తలో ఉన్నాయని, తీసుకరావడానికి వీలుపడదని చెపుతున్నారు. పీఏసీ కానీ, శాసనసభ కమిటీలు గానీ ఏమైనా రికార్డులను అధికారులనుంచి కోరినచో ఇంతకు ముందు అందించని సందర్భాలున్నాయా అని రోశయ్యగారిని చెప్పమంటున్నాను. పీఏసీకి రికార్డులు ఎందుకు ఇవ్వలేదు.

లోకాయుక్త, హైకోర్టు దగ్గర ఫైళ్లు ఉన్నప్పుడు వారి నుంచి ప్రత్యేక అనుమతి తీసుకొని ఆ ఫైళ్ల కాపీలు తీసుకొనే వీలుంది. అలా తీసుకోవచ్చు. Lok-Ayukta is nothing but a court. ఆ ఫైళ్లు అన్నీ కమిటీ ముందు ఉంచితే ప్రభుత్వం చెప్పింది నిజమా, కాగ్ చెప్పింది నిజమా అని పరిశీలించడానికి అవకాశముంటుంది. ఆ అవకాశమే పీఏసీ కమిటీకి ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదు. మీ అధికారులు ఎందుకు పీఏసీకి కోరిన సమాచారం, ఫైళ్లు ఇవ్వలేదు. పీఏసీలోని మీ పార్టీ సభ్యులు ఇప్పుడు సభలో ఉన్నారు కదా, వారిని కూడా అడగండి. సబ్ కమిటీ వేయమంటే సబ్‌కమిటీ వేశాం, అయినా దానిలో చిన్న సమస్యలున్నాయి. మేం చేయవలసింది మేం చేస్తున్నాం . కాగ్ ఎప్పుడు కూడా ప్రభుత్వం అన్ని రిపోర్టులు తెచ్చుకుని రిపోర్టు ఇస్తుంది. నేను కూడా ఆర్థికమంత్రిగా పనిచేశాను. పీఏసీ కమిటీలో ఆడిట్ పేరాలను ఎగ్జామిన్ చేస్తున్నాం, కొన్ని రికార్డులను సబ్మిట్ చేస్తున్నారు కానీ ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించిన ఫైళ్లు మాత్రం సబ్మిట్ చేయడంలేదు. అందులోని కీ డాక్యుమెంట్లను ఎందుకు అందజేయడంలేదో ప్రభుత్వం చెప్పవలసి ఉంది. మీరు అధికారంలో ఉన్నందున, మీ అధికారులను మీరు డైరెక్ట్ చేయండి. వెంటనే లోకాయుక్తనుంచి ఫైళ్లు తెప్పించి పీఏసీకి ఫైళ్లు సబ్మిట్ చేయమని స్పష్టంగా, కఠినంగా చెప్పండి. దానిలో నిజం ఎంత వుందో తేలుస్తామని మంత్రి రోశయ్యగారిని మనవి చేస్తున్నాను.

(లక్ష్మయ్యగారు చెప్పిందే చెబుతారని తెలుగుదేశం సభ్యులు వ్యాఖ్యానించారు)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, తెలుగుదేశం వారి ప్రవర్తన చూస్తున్నారు కదా! ఎల్లంపల్లి ప్రాజెక్టు గురించి ఈ సభలో పద్దెనిమిది రోజులు చర్చ జరిగింది.

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

మీరు చెప్పేది అదే మహానుభావా! కొత్త విషయం మీరు చెబితే నేను వివరణ ఇవ్వడానికి, చెప్పడానికి బాగుంటుంది. మీరు ఇలా మాట్లాడం దురదృష్టకరం. ఈ సభలో ఎల్లంపల్లి విషయమ్మై చర్చ జరిగిన తర్వాత నా ఛాంబర్‌లో ఫైళ్లను అన్నింటినీ పరిశీలనకు ఉంచిన తరువాత కూడా మరలా అదే విషయాన్ని మరలా చెప్పడం బాగాలేదు. వారు తెచ్చిన కాగితాలు తప్పుడు కాగితాలు.

DR.NAGAM JANARDHAN REDDY: I will resign. Are you ready to resign.

SRI PONNALA LAKSHMAIAH: I am not yeilding. ఈ సభలో లోకాయుక్త గురించి మాట్లాడారు. ఒకసారి ఆలోచించండి. అసలు విషయాలు ప్రజలకు కూడా తెలియాలి. ఈ విషయంలో లోకాయుక్త రిపోర్టు ఇచ్చిన తరువాత, దానిని ప్రభుత్వం దాస్తునట్లుగా సభలో ఆరోపణలు చేయడం బాగాలేదు. లోకాయుక్త ఈ ప్రభుత్వానికి ఇంతవరకు రిపోర్టు ఇవ్వలేదు. రాని రిపోర్టులు సభలో పెట్టమని మాట్లాడవం వారికి మాత్రమే చెల్లుతుంది, మాకు చెల్లదు. ఎందుకంటే రిపోర్టు ప్రభుత్వానికి రాలేదు, రాని రిపోర్టులో ఏముందో ఎవరికీ తెలియదు. కావాలనే రాని రిపోర్టులు సభలో పెట్టాలని సభలో మాట్లాడి, జనాలను నమ్మించి వారిని తప్పుదోవ పట్టించడానికి ఈ సభను వారు వాడుకుంటున్నారు. వారు వాస్తవాలు చెప్పడంలేదు. కాగ్ రిపోర్టు గురించి మాట్లాడుతున్నారు. ఈ రాష్ట్రాన్ని చాలా సంవత్సరాలు పరిపాలించిన నాయకులు కాగ్ రిపోర్టు గురించి మాట్లాడుతున్నారు. కాగ్ రిపోర్టుల గురించి ఈ సభలో మాట్లాడే ముందు మీరు కాగ్ రిపోర్టులో గతంలో వచ్చిన విషయాలన్నింటిమీద, అవినీతికి............

మేడం డిప్యూటీ స్పీకర్: లక్ష్మయ్యగారూ, కొంచెం చిన్నగా మాట్లాడండి. కాస్త స్వరం తగ్గించి మాట్లాడండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, నన్ను ఏమి చేయమంటారు? నాకు ఒక దురలవాటు ఉంది. ఎప్పుడైతే అబద్ధాలు, అసత్యాలు సభ ముందు ఉంచడానికి ప్రతిపక్ష సభ్యులు ప్రయత్నిస్తున్నారో, ఎప్పుడైతే ఆరోపణలే ధ్యేయంగా ఉపన్యాసాలు చేస్తారో, అప్పుడు నా గొంతు పెంచడం నాకు అలవాటు అయింది. ఈ రోజు మీరు చెప్పినా, ఇంకెవరు చెప్పినా ఆ గొంతు తగ్గదు. వారు వాస్తవాలు చెప్పినచో ఆ స్థాయి తగ్గుతుంది. వారు అసత్యాలు చెప్పకుండా ఉంటే నేను నవ్వుతూ మాట్లాడతాను. ఆ విషయాన్ని మీరు గమనించాలని మీకు రెండు చేతులతో నమస్కరించి కోరుతున్నాను.

మ.1.20

కాగ్ గురించి మాట్లాడే ముందు తమ 9 సంవత్సరాల పరిపాలనలో కాగ్ ఏవైతే అంశాలు ప్రస్తావించిందో అన్ని వేల కోట్ల రూపాయలు తాము అవినీతికి పాల్పడ్డామని ఈ సభలో ఒప్పుకొన్న తరువాతనే మిగతా వాటి మీద ఆరోపణలు చేయాలని నేను కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, దీని మీద చర్చ అనవసరం. నేను నేరుగా అడుగుతున్నాను. మీరు కాగ్‌కి కీ డాక్యుమెంట్లు ఏమి సమర్పించారో, ఆ కీ డాక్యుమెంట్లు, ఆ కీ డాక్యుమెంట్ల కాపీలు ఈ సభలో పెడతారా? పెట్టరా? లేకపోతే పీఏసీ కన్నా కొద్ది రోజులలో పంపిస్తారా? దానికి సమాధానం చెప్పండి. ఫైలు చూపించాము, మీరేమీ చూడలేదు అంటున్నారు. ఇవన్నీ కాదు, వారి టెర్మినాలజీ ప్రకారంగా కెడీస్ అంటారు.

ఆ కేడీస్ అన్నీ కూడా వాళ్ల దగ్గర ఉన్నాయి, ఆ కెడీస్ అన్నీ ఇక్కడ సమర్పించండి. తరువాత మేము రెవ్యూ చేస్తాం లేకపోతే అసెంబ్లీ రెవ్యూ చేస్తుంది.

## ప్రకటన

## సభ్యులకు వర్కింగ్ లంచ్ ఏర్పాటు గురించి

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మీరంతా ఆందోళనగా ఉన్నారు కాబట్టి ఒక ప్రకటన అనౌన్స్ చేస్తున్నాను. I am to annouce to the House that working lunch has been arranged at 1.30 PM today for the Honourable Members in the inner lobby of Assembly Hall and for the Press behind the Committee Room No.1 of the Assembly Buildings. All the Members and the Press are requested to participate in the working lunch. ఇప్పుడు సమాధానం చెప్పండి.

# ప్రభుత్వ బిల్లులు (కొనసాగింపు)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : మేడమ్, మిత్రులు రామకృష్ణుడు గారు చెప్పాల్సిన వన్నీ చెప్పారు. తరువాతేమో ఈ కీ డాక్యుమెంట్లు ఇస్తారా లేదా అని మాత్రమే చెప్పమంటున్నారు. దానికి కూడా సమాధానం చెబుతాము. దాచడానికి ఏమీ లేదు, బెదిరే పరిస్థితి ఏమీ లేదు. కాకపోతే ఇవన్నీ మాట్లాడిన వాళ్లు మీకు తెలియని విషయాలు ఏమన్నా ఉన్నాయా? ఇన్ని సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. అధ్యక్ష స్థానంలో కూడా ఉన్నారు. ప్రస్తుతం పీఏసీ అధ్యక్షులుగా ఉన్నారు. ఈ ప్రభుత్వం మీరు అడిగినవి ఇవ్వదు అనే రీతిలో మాట్లాడటం మంచిది కాదు. జెరాక్స్ కాపీలు ఇమ్మని మేము లోకాయుక్తను ఇప్పటికే అడిగాం. మేము మీరు అడిగిన వాటన్నిటికి కాపీలు అందచేస్తాం. కాగ్ ఏయే అంశాల మీద సూచనలు ఇచ్చిందో వాటన్నిటికీ కూడా మామూలు పద్ధతిలో మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడైనా, ఇప్పుడైనా ఏదైతే అవసరం అవకాశాన్ని తీసుకొని పూర్తి సంతృప్తి సమాధానాలు ఇవ్వడానికి ప్రభుత్వం తప్పనిసరిగా ఇస్తుంది.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఈ సమస్య మీద సభలో ప్రతిపక్షంగా ఉండే మేమందరం కూడా ఎప్పుడు ఏ సమాధానం ప్రభుత్వం నుంచి రాబట్టాలన్నా ప్రశ్న మేమడుగుతాం, ప్రభుత్వం దగ్గర సమాచారం ఉంటుంది. కరెక్ట్ సమాచారం ప్రభుత్వం ఇస్తుంది. ఆరోజు కూడా నేను ఈ విషయమే చెప్పాను. దాన్ని ఆసరాగా తీసుకొని డాక్యుమెంట్లు అన్నీ కూడా సీల్డు కవర్‌లో స్పీకర్‌కి పంపించాం. స్పీకర్ గారు చూసిన తరువాత మీరు ముందుకు రాకపోతే తిరిగి మాకు పంపించారు. డాక్యుమెంట్లన్నీ కూడా కలెక్ట్ చేసి పెట్టాం. ఆరోజు మేము ఇచ్చిన రికార్డులు తప్పుడువని మీరు మాట్లాడుతున్నారు. CAG is Constitutional Authority, CAG ని మేము నియమించలేదు. మేము చెప్పిన రికార్డులను వారు ఖరారు చేసారు. రోశయ్య గారూ, మీరు 13 సంవత్సరాలు ఆర్థిక శాఖా మంత్రిగా ఉన్నారు. నేను కూడా ఈ రాష్ట్రంలో సుమారు 8 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నాను. CAG రిపోర్టు వచ్చిన తరువాత........ రాజశేఖర్ రెడ్డి గారూ అంత ఆనందం అవసరం లేదు. నీ ఎగతాళి, నీ వెకిలి నవ్వు ప్రపంచానికి అంతా తెలుసు. దీనికి సమాధానం చెప్పే పరిస్థితిలో నువ్వుండాలి. నువ్విప్పుడు ఏడవలేక నవ్వుతున్నావు. నవ్వాలని కాదు, ఏడవలేక నవ్వే పరిస్థితికి వచ్చింది. నేను ఆర్థిక శాఖా మంత్రి గారిని ఒకటే అడుగుతున్నాను. మేము రికార్డులన్నీ మీకు ఇచ్చాం. ఆ రికార్డులనే కాగ్ ఖరారు చేసింది. మీరు ప్రభుత్వాన్ని నడపుతున్నప్పుడు రు.359 కోట్లు అనుచితంగా కాంట్రాక్టర్లకు ఇచ్చారని చాలా స్పష్టంగా రాసారు. తరువాత లోకాయుక్త కూడా తప్పు పట్టింది. లోకాయుక్త

constitutional గా నియమించిన వ్యక్తి. అటానమస్ బాడీ. ఆయన ప్రభుత్వంలో ఉండే పెద్దలందరినీ పిలిచారు. మంత్రి గారు బోనులో నిలబడి సమాధానం చెప్పారు. రికార్డులు రాలేదని పదే పదే అసంతృప్తి వ్యక్తం చేశారు. నేను అడిగే రికార్డులు ఇవ్వడం లేదు, ప్రభుత్వం సహకరించడం లేదు, కావాలని అడ్డుపడుతున్నారని చెప్పి ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫైనల్‌గా ఆయన రిపోర్టు ఇచ్చారు. ఈ రిపోర్టును రాకుండా మీ గవర్నమెంటులో పనిచేసే అడ్వయిజర్ సీతాపతిరావు గారు నేరుగా కోర్టుకి వెళ్లారు. కోర్టులో కూడా జడ్జిమెంట్ ఇచ్చారు. వెంటనే forth with ఆ రిపోర్టును గవర్నమెంటుకి పంపించమని లోకాయుక్తకు డైరెక్షన్ ఇచ్చారు. డైరెక్షన్ ఇచ్చిన తరువాత ఎప్పటి నుంచో రికార్డులు పెట్టమని పీఏసీ అడుగుతున్నది. మీరు రికార్డులు పెట్టరు. ఇప్పుడు కూడా పెట్టరు. మా MLAలు రెండు సార్లు, ఒకసారి చీఫ్ సెక్రటరీ దగ్గరకు వెళ్లి అడిగితే తెప్పిస్తామని చెప్పారు. రెండవ రోజు ఈ సభలో మమ్మల్ని సస్పెండ్ చేసినప్పుడు మా MLAలు అందరూ లోకాయుక్త దగ్గరకు వెళ్లారు. ఇన్ని జరిగిన తరువాత ప్రభుత్వంలో ఉన్న మీకు బాధ్యత ఉందా, లేదా అని నేను అడుగుతున్నాను. మీరు తప్పు చేయకపోతే ఆ రికార్డులన్నీ స్పీకర్ ముందర పెట్టండి. రోశయ్య గారూ, ఒక విషయం గుర్తు పెట్టుకోండి. ఇదే సభలో జనార్ధన్‌రెడ్డి గారు ప్రతిపక్ష నాయకులుగా ఉంటే ఒక ఇల్లు అన్యాయంగా కట్టారని సెక్రటరీ రికమెండ్ చేసినా ఇల్లీగల్‌గా కట్టారని చెప్పి ఇదే మాదిరిగా మాట్లాడితే హౌస్ కమిటీ వెళ్లి చూసి వచ్చింది. రికార్డులన్నీ స్పీకర్ గారి దగ్గరకు పంపించాం.ఈ రోజు ఇక్కడ మాట్లాడే వ్యక్తులు బాధ్యత లేకుండా మాట్లాడటం లేదు. రామకృష్ణుడు గారు ప్రభుత్వ రికార్డులన్నీ తెప్పించి ప్రతిపక్షంలో పెట్టిన సందర్భాలు ఉన్నాయి. అదే మాదిరిగా నేను కూడా ఏ విషయం వచ్చినా సీరియస్‌గా తీసుకొన్నాను. మీరెందుకు సీరియస్‌గా తీసుకోలేక పోతున్నారు. మేమేదన్నా మాట్లాడితే మీ వెనకాల కావాలని ఎప్పుడెప్పటివో రికార్డులు తీసుకు వస్తున్నారు. ఈ రోజు రిపోర్టులు పెట్టామంటున్నారు. నాలుగు సంవత్సరాలు అయింది. అధికారం మీ దగ్గర ఉంది. మీరు యాక్షన్ తీసుకోండి. ఊరికే మాయ మాటలు మట్లాడవద్దు. మీకు చేతనైన పని చేయమని నేను కోరుతున్నాను. ఇప్పుడు కూడా చెబుతున్నాం రు.359 కోట్లు మీరు దారుణంగా దోచి పెట్టారు. ఇది వాస్తవం, ఇప్పటికైనా యాక్షన్ తీసుకోవాలి గానీ ఊరికే మాటలు చెప్పవద్దు. దయచేసి ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారిని, ఆర్థిక మంత్రిగారిని అడుగుతున్నాను. మీరు యాక్షన్ తీసుకొంటారా? తీసుకోరా? ఇంకా మీకు ఏ రిపోర్టులు కావాలి? లోకాయుక్త ఇచ్చింది, కాగ్ ఇచ్చింది, మేము రిపోర్టులన్నీ పెట్టాం, ఇన్ని పెట్టానా ఎందుకు యాక్షన్ తీసుకోరని మేము నిలదీస్తున్నాం. అంటే దీన్నిబట్టి మీరు కాంట్రాక్టరు పక్షాన ఎంత క్లియర్‌గా ఉన్నారో, ఏ విధంగా దోచి పెట్టారో ఇదొక ఉదాహరణ మాత్రమే. దాని కోసం మీరు సమాధానం చెప్పే పరిస్థితిలో ఉండాలి.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, మీరేమో మాట్లాడమని చెబుతున్నారు. వారేమో వద్దని చెబుతున్నారు. నేను ఎవరి మాటను వినాలి?

శ్రీ పి.కేశవ్ : మేము వద్దంటే మీరు మాట్లాడటం మానివేస్తారా?

శ్రీ కె.రోశయ్య : రన్నింగ్ కామెంటరీ వద్దు మిత్రమా అని ఎన్నో రోజులుగా చెబుతున్నాను. నువ్వు ఆగుతున్నావా? ప్రతిపక్ష నాయకులు ఒక మాట చెబుతున్నారు. ప్రభుత్వంలో అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చినప్పుడు తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మీకు ఉన్నదా?లేదా? ఆ బాధ్యతను నిర్వర్తిస్తారా లేదా అని అడిగారు. తప్పనిసరిగా ఆ బాధ్యతను నిర్వహించవలసిన కర్తవ్యం ఉంటుంది. బాధ్యతల నిర్వహణకు కూడా ఒక ప్రొసీజర్ ఉంటుంది. వారికి తెలియంది కాదు. తెలిసి కూడా ఈ రకంగా మాట్లాడుతున్నారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ సుప్రీం కోర్టు జడ్జి హోదాలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాచే నియమించబడతాడు. ఆ

పదవిలో రాజకీయాలతో నిమిత్తం లేని ఒక స్థాయి అధికారిని నియమిస్తారు. వారు ప్రొసీజర్‌లో ఏమి చెప్తారంటే ఇవి మా పరిశీలనలో వచ్చిన కామెంట్లు, మా పరిశీలనలో ఇక్కడ తప్పు జరిగినట్లుగా ఉంది అని అంటే దాంట్లో కూడా unintentional benefit కాంట్రాక్టరు పొందాడు అని అన్నారు. అదే కాదు, మరొక సందర్భంలో అంతకు ముందు ఇంటెన్షనల్‌గా హైక్ చేసారు అని ఉన్నది.

మ. 1.30

కనుక నేను అనేదేమంటే కాగ్ రిపోర్టు ఆధారంగా ఆ నాడు గానీ, ఈ నాడు గానీ straight away చర్య తీసుకోలేము. It goes to Public Accounts Committee. ఆ కమిటీ క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత ఏ శాసనసభ ఐతే ఆ కమిటీని నియమించిందో, ఆ శాసనసభలో నివేదికను, యాక్షన్ టేకెన్ రిపోర్టును ప్రవేశపెట్టవలసిన అవసరం ఉంది. ఇది ప్రొసీజర్. ఈ ప్రొసీజర్ కు భిన్నంగా చెయ్యమని మీరు కోరలేరు, నేను చెయ్యలేను. ఇది మొదటిది.

రెండవది ఆరోపణలు వచ్చినప్పుడు స్పందించాలి నేను స్పందించాను అని మీరు అన్నారు. నిజమే నేను మరలా వెనక్కి వెళ్లి మాట్లాడడానికి కాదు కానీ, మీరు పరిపాలించినప్పుడు ఎన్ని తీవ్రాతితీవ్రమైన ఆరోపణలు వచ్చాయి? ఏ ఒక్క ఆరోపణకైనా మీరు నిలబడి జ్యుడీషియల్ ఎన్‌క్వైరీ లేదా సిబిఐ ఎన్‌క్వైరీ వేశారా? సోమశేఖర్ కమీషన్ ఒక్కటి వేశారు. దాని గతేమైందో తెలుసు. రిపోర్టు ఇంతవరకు రాలేదు. లోకాయుక్త అంటున్నారు. లోకాయుక్త రిపోర్టు గవర్నమెంటుకు ఇంకా రాలేదు. నేను అడిగితే తెలిసిందేమంటే సుప్రీంకోర్టులో స్టే ఇచ్చారు. అందుకని రిపోర్టు రాలేదు అన్నారు. ఒకవేళ మాకు రిపోర్టు వచ్చి ఉంటే దాన్ని రహస్యంగా రాలేదని నేను చెప్పడానికి వీలు లేదు. అన్నిటికంటే ముఖ్యమైనది రాని రిపోర్టు కాపీలు వారి దగ్గర ఎలా ఉన్నాయి ? కాగ్ రిపోర్టు అందరికీ తెలిసిన రిపోర్టు. లోకాయుక్త రిపోర్టు ప్రభుత్వానికి రాలేదు.

Sri N.Chandrababu Naidu, the then Chief Minister and 7 others dealt under 13(i) (d) 2 & 3 of P.C. Act. 1988 to the tune of 550 crores by paying amounts in contravention of the tender condition No.27 for the years 1997-98 to 1999-2000. Vigilance report in Cr.No.361/CND/R1/1998 to the Government in June, 1999. No action was taken by the Government. The same complaint dated 25-9-2002 given to DGP of ACB. Based on his findings and reported decision of the Hon'ble Supreme Court in AIR 1984 in S.C.No.718 in a case between A.R. Anthula Vs Ramdas Srinivas Nail. The Principal Special Judge, for ACB referred the matter under Sec. 156(3) Cr.P.C. to DG, ACB for investigation.

ఇది స్పష్టంగా చెప్పిన మాట. ఇలా చెబుతూ పోతే అంతకు ముందు పరిపాలనలో జరిగినవి ఎన్నో ఉన్నాయి. కాగ్ రిపోర్టు మీద డిస్కషన్ వస్తే సభ్యులు వేరే ఏదో మాట్లాడుతుంటే ఈ విధంగా అసలు సమస్య పక్కదోవ పడుతోంది. ఇవాళ అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడే టైము. కానీ సమయమంతా వారు కేవలం ఇరిగేషన్ ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నారు. మేమనేదేమంటే కాగ్ రిపోర్టు మీద ప్రజెంట్ గవర్నమెంటు, ప్రీవియస్ గవర్నమెంటు మీద వచ్చిన ఆరోపణలగురించి మనం బహిరంగంగా చర్చించుకుందాము. బహిరంగ సభ అంటే రోడ్డు మీద కాదు, స్పీకరు గారి అనుమతితో సమయం తీసుకుని శాసన సభలో చర్చించుకుందాము. అవసరమనుకుంటే డాక్యుమెంట్లు మీరు పట్టుకు రండి, మేము పట్టుకు వస్తాము. అంతేకానీ మధ్యమధ్యలో మీరు ఒకటని, మేము రెండని ఇలా సభా సమయాన్ని వృథా చెయ్యడం మంచిది

కాదు. జనార్దనరెడ్డి బయటకు వెళ్లినట్లున్నారు. వారికి సమయం ఇవ్వండి. మూడు సంచుల నిండా ఏవో డాక్యుమెంట్లు పట్టుకు వచ్చారు అందులో ఏమేమి ఉన్నాయో చూద్దాం .

శ్రీ చాడ వెంకటరెడ్డి : మేడమ్ స్పీకర్, ఈ రోజు అప్రాప్రియేషన్ బిల్లు మీద చర్చ జరుగుతోంది. ఏదైనా ఈ చర్చకు సంబంధించి ఆరోపణలు, ప్రత్యారోపణలతోనే ఈ సభ నడిచిపోతోంది. అసలు సమస్య మరుగున పడి పోతోంది. మేము ప్రత్యేకించి ఎల్లంపల్లికి, శ్రీపాద సాగర్ ప్రాజెక్ట్‌లకు సంబంధించి ఫైల్స్ పెట్టండి అని అడిగితే అసెంబ్లీ నుండి మాకు వచ్చిన సమాధానమేమంటే – ఇరిగేషన్ డిపార్టుమెంటు నుండి మాకు సమాచారం రాలేదు. లోకాయుక్తలో ఉన్నాయి వచ్చాక పెడతాము అన్నారు. ఏ ప్రభుత్వ హయాంలో తప్పులు జరిగినా వాటికి తప్పకుండా ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. దానిని దాటవేసే పరిస్థితి ఉండకూడదు. ఎలాగో అవిశ్వాస తీర్మానంపై మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నారు. అందుకని ఇప్పుడు అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడితే ప్రజలకు కొంతైనా మేలు చేకూరుతుంది. కనుక ఆ రకమైన చర్చ కొనసాగించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి : మేడమ్ స్పీకర్, ఈ పరిస్థితి చూస్తే ఈ రోజు కూడా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూసమయం అంతా వృథా చేస్తున్నారు. మాకు మాట్లాడడానికి సమయం దొరకడం లేదు.దయచేసి పాయింట్ వారీగా కొంచె ఎవరి పరిమితుల్లో వారు కాస్త గౌరవ ప్రదంగా మాట్లాడితే మంచిది.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : అలా కామన్‌గా సలహా ఇవ్వండి. మాకు కూడా కాస్త సహాయం చేసినవారౌతారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : రోశయ్యగారు చెప్పినదానికి చిన్న క్లారిఫికేషన్ ఇవ్వదలుచుకున్నాను. లోకాయుక్త రిపోర్టు మాకు రాలేదు. అందులో ఏమున్నదో మాకు తెలియదు. హైకోర్టు వారు ఇచ్చినది కూడా సీల్డు కవర్‌లో ఉంది. వీళ్ల అడ్వైజర్ హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. రెండునెలల క్రితం హైకోర్టు వారు దీనిని విత్‌డ్రా చేస్తూ forthwith whom ever is concerned లోకాయుక్త రిపోర్టు పంపించమన్నారు. రెండునెలలు అవుతోంది ఇప్పటివరకు మాకు అందలేదు. మేమందరం హౌస్ నుండి సస్పెండ్ అయిన తరువాత వారి దగ్గిరకు వెళ్లాము. ఆ రోజు విచారణ చేసిన జడ్జిగారు రిటైర్ అయ్యారు గనక వారు జడ్జ్‌మెంట్ సీల్డు కవర్ లో ఇచ్చారు. ఇప్పుడు ఆనంద్ రెడ్డి గారిని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అపాయింట్ చేశారు. ప్రతిపక్ష శాసనసభ్యుల అవస్థ ఏమిటనేది ప్రజలు తెలుసుకోవాలి. ఈ యొక్క పీరియడ్ ను వాళ్లు ఉపయోగించుకొని వాళ్ల అడ్వైజర్‌ను ఢిల్లీకి పంపించి సుప్రీంకోర్టు నుండి స్టే తీసుకువచ్చారు.
మ.1.40

ఇక్కడ ఉన్నటువంటి అపోజిషన్ పార్టీ నుంచి ఎటువంటివి మాకు సబ్‌కమిటికి మాత్రము ఒక్కటి కూడా మీరు పంపకుండా ఆ యొక్క రికార్డ్సు అన్నీ అక్కడ సీత్ర చేశారు. ఇంత ట్యాక్ట్‌ఫుల్‌గా మీరు బయటకు రాకుండా ఈ విధంగా చేసి ఈ నాడు మేము మాట్లాడితే పైగా మా మీద ఎదురుదాడి చేసి మేము ఏదో తప్పుడు కాగితాలు ఇచ్చి మేము ఏదో చేస్తునట్లుగా చెప్పడం, సిఏజి చెప్పడమే కాకుండా, మేము చెప్పితిమి లోకాయుక్త రిపోర్టు ఇవ్వమని చెప్పి నోరు నెత్తి కొట్టుకుంటిమి, మళ్లీ ఇప్పటికి మీరు చెప్పేటివి అన్ని తప్పుడు అని మాట్లాడడం అంటే ఇది ఎంతవరకు సమంజసం? ఈ యొక్క అపోజిషన్ పార్టీ ఇంత కంటే ఏమి

చేయాలనేది ఒకసారి మీరు చెప్పండి. ఇంకో విషయం మీరు చెబుతున్నారు. గతంలో ఏదో జరిగిపోయిందని చెబుతున్నారు. 4 సంవత్సరాలు అయినది. అనేక విధాలైన కమిటీలు మీరు వేసినారు. అనేక విధాలైన ఎంక్వైరీలు మీరు ఆర్డర్ వేసినారు. 4 సంవత్సరాలు అయినది. ఏమైనది అంటే ఈ నాడు మీకు అధికారం వున్నది. ఒకవేళ అధికారంలో వున్నటువంటి వ్యక్తి ఎదుటివ్యక్తి పొరపాటు చేసినాడు అని చెప్పి ఒకవేళ మీరు నమ్మితే మీ ధర్మాన్నీ మీరు నిర్వహించాలి. ఖచ్చితంగా వ్యక్తులను శిక్షించాలి. ఆయొక్క సర్వాధికారం మీ దగ్గర వున్నది. యంత్రాంగం మీ దగ్గర వున్నది. ఎవరిని వద్దు అని అనడంలేదు శిక్షించండి అంతే తప్పా మీ తప్పులు ఏమైనా బయటకు వచ్చినప్పుడు ఎదురుదాడి చేయడానికి ఉపయోగించుకొనే ప్రయత్నం అది మంచి పద్దతి కాదు. మీరు చేతనైన పని మీరు చేయండి, మీకు అధికారం లేదా? యంత్రాంగం లేదా శిక్షించే సర్వాధికారాలు మీకు ఉన్నాయి. ప్రజలు మీకు అధికారం ఇచ్చినారు కదా మరి ఏ పని చేయకుండా ఎక్కడైనా మీ అవినీతి బయటకు వచ్చినప్పుడల్లా ఎదురు దాడి చేయడానికి అది ఏమైందని ఇక్కడ ఉన్నటువంటి వ్యక్తి, ముఖ్యమంత్రిగా వున్న వ్యక్తి హైకోర్టు నుంచి కేసు ఎందుకు విత్‌డ్రా చేసుకున్నట్టు రాష్ట్ర ప్రజలకు చెప్పమనండి, హైకోర్టుకు చెప్పమనండి, ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తిపైన కోర్టుకు ఎందుకు వెళ్లావు తరువాత ఎందుకు విత్‌డ్రా చేసుకున్నావు, వారిని చెప్పమనండి అది అంతా వదిలి పెట్టి ఏదో ఎదురు దాడి చేయడం మంచి పద్దతి కాదు. చేసిన తప్పు ఒప్పుకుంటారా లేకపోతే ఖచ్చితంగా ఇప్పటికి ఇంకా లీగల్‌గా ఇంకొక 6 మాసలు మేము ఏదో తప్పించుకున్నాము తరువాత ఎట్లా అయితే అట్లా అవుతుంది అని మీరు అనుకోవచ్చు. కాని జరిగిన పొరపాటు ఖచ్చితంగా బయటకు వస్తుంది. ఏదైనా ఒక వ్యవస్థ, ఈ రాష్ట్రంలో, దేశంలో అన్ని వ్యవస్థలు చచ్చిపోలేదు. ఏదైనా ఒక వ్యవస్థ మిమ్ములను దోషులుగా తప్పనిసరిగా శిక్షిస్తుందన్న సంగతి మర్చిపోవద్దు అని చెప్పదల్చుకున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నేను దాడికి ప్రతిదాడి చేయడం కాని మీరు దాడిచేశారని కూడా అనలేదు. దయచేసి దేవేందర్‌గౌడ్‌గారు గుర్తు తెచ్చుకోండి . లోకాయుక్త రిపోర్టులో స్పష్టంగా మీరు దోషులని చెప్పారని అది తీసుకురండి బయట పెట్టండని ఒకటికి నాలుగు సార్లు మాట్లాడారు. లోకాయుక్త రిపోర్టులో స్పష్టంగా మీరు దోషులని చెప్పారని మాట చెప్పి ఇప్పుడు మాకు ఏమి తెలియదు ఏమి రాసేడో మాకు తెలియదు అంటే ఒ.కె. ఫైనల్ స్టేట్‌మెంటు మీ స్టేట్‌మెంటు అదే అయితే we accept it. మీకు ఏమి తెలియదు అంతవరకే. నాకు సంబంధించి కూడా నేను ఆ విషయం చూచి కాని తెలిసి కాని కాదు, విన్నమాట చెప్పాను నేను. హైకోర్టులో ఒక పిటీషన్ వేశారని ఆపటానికి దానిపైన మళ్లీ సుప్రీం కోర్టుకి వెళ్లారని వినడం తప్ప నాకు ఏమి విషయం కూడ తెలిసి కాదు. ఏమైనా గవర్నమెంటుకి లోకాయుక్త రిపోర్టు వచ్చినప్పుడు ప్రొసీజరల్‌గా దానిపైన తప్పకుండా గవర్నమెంటు చర్య తీసుకుంటుంది. మీరు ఒక మాట అన్నారు, 4 రోజులు గడవవచ్చు, నెల రోజులు ఆలశ్యం కావచ్చు, 4 సంవత్సరాలు ఆలశ్యం కావచ్చు, ఎప్పుడు తప్పుచేసినా శిక్షకు గురికావలిసిందేనని మంచి మాట చెప్పారు. మీరు వేదంలాగా మాట చెప్పారు. ఆ మాట అందరం అంగీకరించాము. దానిలో ఏముంది కాకపోతే మ్యాటర్ ఆఫ్ టైమ్ తరువాత మీరు ఇంకొకటి కూడా అన్నారు. ఇదివరిలో జరిగిన తప్పుల మీద మీరు ఏ రకమైన ఎంక్వైరీలు అన్నా వేసుకోండి చర్యలు తీసుకోండి, మీరు ఒకవేళ మాట చెప్పాలి కాబట్టి చెప్పివుంటారేమో కాని చర్యలు తీసుకోడానికి కొన్ని ప్రొసీజర్సు ఉంటాయి. ఇందులో మీకు తెలియంది కాదు వారికి తెలియంది కాదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

4 సంవత్సరాలు పెద్ద టైమేకాదు మీరు మొత్తం 16 సంవత్సరాల మూడు మాసాలు పరిపాలన చేశారు. నిన్న మాట్లాడుతూ చెప్పారు ఇంత తప్పులు ఉన్నాయి ఎంత కాలంగా ఉన్నాయని, మీరు ఏమి చేశారు అంటారా,మాట్లాడాలా కనుక అది కాదు యాక్చ్యువల్‌గా గవర్నమెంటు నోటీసుకు వచ్చిన తరువాత దాచిపెట్టవలసిన అవసరం లేదు. అది మీరు అడిగినప్పుడు చూపించవలసిన అవసరం వుంటుంది. నేను మీతో నూటికి నూరుపాళ్లు ఏకీభవించేది ఏమంటే తప్పుచేసిన వారు ఎవరైనా 4 రోజులు తప్పించుకోవచ్చు కాని అల్టిమేట్‌గా ఏదో ఒకస్థాయిలో ఎక్కడో ఒకచోట శిక్షింపబడతాడు. శిక్షింపబడాలని మనసారా కోరుకుంటున్నాను.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, ఇక్కడ రెండు యాస్పెక్ట్స్ ఇక్కడ కాగ్ రిపోర్టు అన్నది it is an observation by the Auditor and the Auditor General. ఆ అబ్జర్‌వేషన్‌కు ప్రభుత్వం రిప్లయి ఇస్తుంది. అటువంటిది 350 కోట్ల రూపాయలు అంటున్నారు. నా దగ్గర 1397 కోట్ల రూపాయలు ఒకేప్రాజెక్టుపైన వుంది. లోకాయుక్త అనేది ఒక ఎలిగేషన్ ఒకరు చేస్తే దాని పైన వారు చేస్తున్న ఇన్‌వెస్టిగేషన్, ఇక్కడ మా దగ్గర వుండదు. Allegation on a particular project. It is an allegation against Chandrababu Naidu and 7 others. ఎసిబి కోర్టులో దేవేందర్‌గౌడ్‌గారు దండం పెట్టి ఒక లోకాయుక్త జడ్జి ఇచ్చిన దానికి స్టేకు పోయారు అంటే ఎసిబి స్పెషల్ జడ్జి ఇచ్చిన కేసు రిజిస్టర్ చేయమని దానిపైన ఎందుకు పోయినారు? This is on the Chief Minister. It is on the project. ఒక ఎలిగేషన్ ఒక ప్రాజెక్టుపైన చేశారు. ఇక్కడ పర్సనల్‌గా చంద్రబాబునాయుడు 7గురు అదర్సు చేశారు. అది స్పష్టంగా 550 కోట్ల రూపాయలు చంద్రబాబునాయుడు 7గురు ఇతరులని కేసులో వుంది. There is a lot of difference. అది ఒక ప్రాజెక్టులో ఒక ఎమౌంటు వచ్చింది ఎలిగేషన్‌పైన లోకాయుక్త ఇచ్చింది. ఇక్కడేమో ఎసిబి కోర్టు పర్సనల్‌గా అతనిపైన, 7గురు ఇతరులపైన కేసు రిజిస్టర్ చేయమంటే ఎంక్వైరీ జరగకుండా ఎందుకు స్టే తెచ్చారు? ఫస్టు మీరు దండం పెట్టారంటే అక్కడ పెట్టి ఎసిబి కోర్టులో వెకేట్ చేసుకొని దాని ఇన్‌వెస్టిగేషన్ జరగనీయకుండా దోషులు ఎవరు? 550 కోట్ల రూపాయలు రానియండి ఇది ప్రాజెక్టు ఎక్సెస్ అయినది అనే ఎలిగేషన్ మాత్రమే ఈ రెండిటికి చాలా తేడా వుంది. ముఖ్యమంత్రిగారికి కాని మంత్రిగారికి కాని ఎవరికి సంబంధంలేదు. క్లారిటి ఎందుకు రావాలంటే ఇవాళ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఖచ్చితంగా వుంది. ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడుగారుపైన 550 కోట్ల రూపాయలు ఎక్సెస్ పేమెంటు ఇచ్చారు అనే ఎలిగేషన్ ఎల్లంపల్లి ప్రాజెక్టులో, ఆ ప్రాజెక్టుకి 300 కోట్ల రూపాయలు ఎక్కువ ఇచ్చారు, ఇది ఎలిగేషన్ దీనిలో చాలా డిఫరెన్సు వుంది అది గమనించాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:అధ్యక్షా, నేను ఇంతకుముందు మాట్లాడినప్పుడు చాలా స్పష్టంగా చెప్పాను. రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చినారు ఈ నిండు సభలో కూడా మళ్లీ ఒకసారి ఆ మాట మాట్లాడినారు. గౌరవ ప్రతిపక్షనాయకుడు లేచి మళ్లీ అదే వరసలో మాట్లాడినారు, మీరు రికార్డు చేయండమ్మా, నేను ఇంతకుముందు లోకాయుక్తలో మంత్రి కూడా బోనులో నిలబడి సమాధానం చెప్పినాడని నేను మీలాగా అబద్ధం చెప్పేవాడిని కాదు. నేను సాక్షిగా మంత్రిని లోకాయుక్త పిలిస్తే నేను వాలంటిరీగా వెళ్లాను. మూడు గంటలసేపు అనేక ప్రశ్నలకు....................

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

వారెంటు ఇస్యూ చేసేదా లేదా అది న్యాయపరంగా ఉండే అంశాలు నా కంటే మీకు ఎక్కువ తెలుసు ఎందుకంటే కోర్టుకు పోయి స్టే తెచ్చుకున్నారు. ఇవి అన్నీ వాళ్లకి బాగా తెలుసు. నేను సమాధానం చెప్పిన వ్యత్యాసం ఏమంటే

నాయకుడు, ఉపనాయకుడు బయట ఏదో అభిప్రాయబేధాలు ఉన్నాయని మాత్రమే చదువుతున్నాము. నిండు సభలో కూడా టోటల్‌గా వ్యత్యాసం మాటలు మాట్లాడతారని నేను అనుకోలేదు. మ.1.50

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః టోటల్‌గా వ్యత్యాసం మాటలు మాట్లాడుతారని అనుకోలేదు. వారి నాయకుడు ఏమో రిపోర్టు ఇచ్చినట్లుగా, ప్రభుత్వం హౌజ్‌లో పెట్టడం లేనట్లుగా, దాని మీద చర్య తీసుకొనట్లుగా, వారు మాట్లాడితే, అసలు రిపోర్టే రాలేదు. రిపోర్టు గురించి మాకు తెలియనే తెలియదని, వాళ్ల ఉప నాయకుడు అంటున్నారు. ఇక్కడే ఇంత వ్యత్యాసం వుంది. ఇది కేవలం ఆరోపణ కోసమే కాని, మరొకటి కాదు. ఈ విషయాల అన్నింటి మీద కూడా మేము స్పష్టంగా చెప్పడం జరిగింది. First of all, it is repetition. Under the Rule, this cannot be allowed. Please kindly look into the Rule. The Government is not afraid of anything. We have clarified many times. We have even clarified in the Lokayukta. We will clarify everywhere. Let the report come. Action will be taken if anything is found improper.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః ఇప్పుడు రోశయ్య గారు చదివిన, లేకపోతే కిరణ్ కుమార్ రెడ్డి గారు చెప్పిన వారే వాళ్ల అఫిడవిట్ వేస్తే, అఫిడవిట్ చదవి, మీరు వాస్తవమనే విధంగా మాట్లాడుతున్నారు. ఇంత దారణంగా అంటున్నారు. ఇది బాధాకరం. మీరు చెప్పేది చూస్తా వుంటే ఎద్దు ఈనింది అంటే గాటికి కట్టేయమన్నట్లు, మీరు మాట్లాడే పరిస్థితి వచ్చింది. అధ్యక్షా, ఇదే ముఖ్య మంత్రి గారు ల్యాండ్ గ్రాబింగ్ కేసులో కోర్టు జడ్జిమెంట్ ఇస్తే, హై కోర్టుకు, సుప్రీం కోర్టుకు వెళ్లి ఆ భూమి తెచ్చుకున్న సందర్భాలు వున్నాయి. గజానికి రూ. 1,000 కట్టి, ఆ భూమి ఇవ్వమన్న సందర్భాలు వున్నాయి. అది ఈ రోజు రూ. 1,00,000 చేస్తుంది. ఆ విధంగా కోర్టులో తెచ్చుకొని, అది కూడా నాకు ఇల్లు లేదని చెప్పి, క్యాబినెట్‌లో రెగ్యులరైజేషన్ చేసుకొని, ఇప్పుడు కమర్షియల్ కాంప్లెక్స్ కట్టే పరిస్థితి వచ్చింది. రాజ శేఖర రెడ్డి గారూ మరిచిపోవద్దు. ఇక్కడ మీరు కావాలని, ఒక కేసు వేయించారు. ముఖ్య మంత్రిగా వుంటే, నా మీద ఎసిబి కోర్టులో కేసు వేయిస్తే, అది ఎసిబిలో రెఫర్ చేయమని చెప్పి, రిజిస్టర్ చేయమన్నారు. దానిపై తెచ్చారు. అది ఎదో, ఇప్పుడు రోశయ్య గారు అయిపోయినట్లు, కన్‌ఫర్మ్ అయినట్లు, దీనికి దానికి కన్‌ఫర్మ్ చేస్తున్నారు. రోశయ్య గారు అఫిడవిట్ చూడడం, అదేదో వాస్తవం అన్నట్లు బుకాయించడం, నేను మిమ్మలను అడిగింది, ప్రభుత్వంలో మీరు వున్నారు. రూ. 359 కోట్లు కాంట్రాక్టరుకు కట్టబెట్టారని, మేము చెప్పాము. డాక్యుమెంట్లు మేము ఇచ్చాం. సిఏజి కూడా అబ్జర్‌వేషన్ ఇచ్చారు. ఈ డాక్యుమెంట్లు చూసి వారు కూడా చెప్పారు. లోకాయుక్త కోర్టుకు కూడా పోయింది. వారు కూడా రిపోర్టు ఇస్తున్నారు. ఎందుకు మీరు ఉలిక్కి పడుతున్నారు. మీరు ప్రభుత్వంలో వున్నారు. కదా, నేను సూటిగా క్వొశ్చన్ అడుగుతున్నాను. రోశయ్య గారూ మీరు ఆర్థిక మంత్రిగా వున్నారు. నాకు ఇలాంటి సందర్భాలు చాలా వున్నాయి. నేను ముఖ్య మంత్రిగా వున్నప్పుడు, ఏదైతే సిఎజిగాని విజిలెన్స్ నుంచి రిపోర్టులు వస్తే, ఆ రిపోర్టులని ఎగ్జామిన్ చేస్తాం . అదే విధంగా ఆర్థిక మంత్రిగా వున్న రామకృష్ణుడు గారు చేశారు. మీరు ఏమైనా చేశారా? అవన్ని వదిలి పెట్టండి. రికార్డులని తెప్పించి, నేను చూశానని మీకు ధైర్యం వుంటే, అన్ని రికార్డులు మీరు చూసిన తర్వాత, మాకు కూడా ఆ రికార్డులు పెట్టండి. మమ్ములను కన్‌విన్స్ చేయండి. ముఖ్య మంత్రి గారు కూడా చూశారని చెబుతున్నారు. అందుకే మేము అడుగుతున్నాం. ప్రతి రోజు మీరు ప్రభుత్వంలో వున్నారు. మేము 4 సంవత్సరాల నుంచి ప్రతి పక్షంలో వున్నాము. మేము ఏదైనా అడిగితే, మీరు సోమశేఖర కమిషన్ గురించి చెబుతున్నారు. దగ్గర దగ్గర 23 ఎంక్వైరీలను వేశారు. 4 సంవత్సరాలు అయింది, చర్య తీసుకోండి. మేము కాదని అనలేదు కదా. దానికి దీనికి లింక్ పెట్ట వద్దు. దయచేసి ఏ మాత్రం నీతి

నిజాయితీ వున్నా, మీరు ప్రభుత్వ ధనాన్ని కాపాడాలంటే, యాక్షన్ తీసుకొమని అన్ని ప్రతి పక్ష పార్టీలు కోరుతున్నాయి. ఆ పని చేయండి.

శ్రీ కె. రోశయ్య: చంద్రాబాబు నాయుడు గారు మీరు ఒక మాట కన్‌క్లూజన్‌లో చెప్పారు. నీతి నిజాయితీ వుంటే ఎంక్వైరీ చేయమన్నారు. ఆ నీతి నిజాయితీలతోనే నేను మాట్లాడుతున్నాను. ఆ నీతి నిజాయితీలు లేకుండా నేను మాట్లాడం లేదు. నేను మీ కాలంలో ఆర్థిక మంత్రి, సిఏజి రిపోర్టులని పూర్తిగా చదివి, పేరాగ్రాఫ్ ప్రకారంగా, ఏ ఏ డిపార్టుమెంట్‌లో ఏమేమి జరిగిందో తెలుసుకున్న మాట ఇప్పుడు వార్తగా వింటున్నాను. నాకు అయితే తెలియదు, అది ఆర్థిక మంత్రి గారి డ్యూటీ అని కూడా నేను ఇంత కాలంగా కూడా నేర్చుకోలేదు. నాకు తెలియదు. ఇప్పుడు మీరు చెప్పారు. కాబట్టి, నేను మా వారిని కూడా అడిగి తెలుసుకోడానికి ప్రయత్నం చేస్తాను. మీరు నన్ను ఎడ్యుకేట్ చేశారు, థ్యాంక్స్. 4 సంవత్సరాలుగా వున్నారు. ఏ ఎంక్వైరీ పూర్తి అయిందని అన్నారు. నేను ఒక మాట అన్నాను. మీ 9 సంవత్సరాల పదవీ కాలంలో మీ పైన ఎన్నో ఆరోపణలు వచ్చాయి. ఒక దాని పైన అయినా ఎంక్వైరీకి అంగీకరించారా? అంటే అది వదలి పెట్టి, మీరు ఏదో మాట్లాడితే ఎట్లా? నేను అది ఫైనల్ అని చెప్పలేదు. ఆ కంటెంట్స్ ఇలా వచ్చాయి, కామెంట్స్ అని నేను చెప్పాను. అదే ఫైనల్ అని చెప్పలేదు. అలాగే, There is a procedure. ఈ ప్రొసీజర్ మీకు కూడా తెలుసు. కాగ్ రిపోర్టును పిఏసి చూస్తుంది. వెనుకటి రోజులలో పిఏసి ప్రొసీడింగ్స్‌ను ఛైర్మన్ గాని, ఇతర సభ్యులు గాని బయటకు చెప్పే ఆస్కారం కూడా వుండేది, కాదు. ఇటీవల రూల్స్ మార్చినట్లు వున్నది. హౌస్ కమిటీలు ఏవి వేసినా ప్రెస్‌ను వెంట తీసుకొని వెళ్లుతున్నారు. రూల్స్‌లో పొవిజన్ వున్నప్పటికి కూడా నేను ఒకటి మనవి చేస్తున్నాను. కాగ్ రిపోర్టులో అనేకమైనటువంటి డిపార్టుమెంట్స్ మీద కామెంట్స్ వుంటాయి. నేను ప్రతి కామెంటును ఈ 4 సంవత్సరాల కాలం నుంచి తెప్పించుకొని చూశాననే పచ్చి అబద్దమైన మాట నేను చెప్ప లేను. ఒక వేళ మీ ప్రభుత్వంలో వున్నటువంటి వాళ్లు అలాంటి సహాసం చేసి, చెప్పే పక్షంలో వున్నట్లైతే నేను తెప్పించి, వాళ్లను ఒక పేరాగ్రాఫ్ అడుగుతాను. వారు ఏమి చూశారో, ఏమి యాక్షన్ తీసుకున్నారో మీరు చెప్పండి.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: మంత్రి గారు మూడు గంటలు లోకాయుక్తకు పోయారని చెప్పారు. ఆయన బయటకు వచ్చి ఇజ్రాయిల్ టెక్నాలజీ తర్వాత ఆరు గంటలు నాకు భోజనం కూడా పెట్టలేదని, నాకు చెక్క కుర్చీ ఇచ్చారని ప్రెస్‌కు స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు. అది పొరపాటు కాదమ్మ. కోర్టు గాని, వేరే ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ గాని, ఎవరికైనా పిలిచినప్పుడు వారు ఇస్తారు. It is a declaration by Sri N. Chandrababu Naidu and signed by Sri N. Chandrababu Naidu. ఆయన హౌస్ సైట్ గురించి చెప్పారు. చంద్రాబాబు నాయుడు గారు ఎంఎల్‌ఏగా వెంకటేశ్వర హౌసింగ్ సొసైటీలో ఒక హౌస్ సైట్ తీసుకున్నారు. అక్కడ బంజారాహిల్స్‌లో ఆయన ఇళ్లు కట్టుకోలేదమ్మా? జూబ్లీహిల్స్‌లో ఎట్లా తీసుకుంటాడు? కోఆపరేటివ్ సొసైటీలలో ఎట్లా తీసుకుంటాడు? రెండు కోఆపరేటివ్ సొసైటీలలో రెండు మెంబర్‌షిప్‌లు ఎట్లా తీసుకుంటాడు? రెండు కో ఆపరేటివ్ సొసైటీస్‌లో మెంబర్‌షిప్‌లు వుండేట్లుగా వుండవచ్చునా అమ్మ? రెండు ప్లాట్లు ఎట్లా పెట్టుకున్నారు? కొనుక్కునే దానికి కూడా ఒక సొసైటీలో వుంటే, వారే సొసైటీలో కొనుక్కోకూడదు. స్పష్టంగా It is a criminal act liable for prosecution. ఇన్ని తెలిసి మరల మాట్లాడుతారా అమ్మా. ఇప్పుడు నేను తీసుకున్న ప్లాట్‌కు సొసైటీలో, నా ప్రక్కన వున్నా దానికి డబ్బులు కట్టాను. వాళ్లు ఎప్పుడు అబ్జెక్షన్ అన్నారో, నాకు అర్హత వున్న కూడా, వాళ్ల మంత్రులకు, వాళ్ల క్యాబినేట్ డెసిషన్‌లో పెట్టి ఇచ్చినప్పటికి కూడా I have taken back my money and given it to the Society. I

have left it to the Society. అబ్జెక్షన్ తెలియజేస్తానే, 120 మందికి ఆ సొసైటీలో ఎక్సెస్ ల్యాండ్స్ ఇచ్చిన, వాళ్ల క్యాబినేట్‌లోనే పాస్ చేసి, ప్రక్కన వున్న భూమి ఇచ్చిన తర్వాత కూడా నేను ఆ భూమి వెనుకకు ఇవ్వడం జరిగింది. నేను తప్పుడు అఫిడివిట్ ఎవరికి ఇవ్వ లేదు. లేక రెండు స్థలాలు తీసుకో లేదు. ఒకసారి మాట్లాడే ముందర, మన గురించి కూడా ఆలోచన చేసుకొని మాట్లాడితే బాగుంటుందని, నేను కోరుతున్నాను.

మ.2.00

శ్రీ నారా చంద్రబాబునాయుడుః స్పీకర్ గారూ, హౌసింగ్ సొసైటీలలో రెండు ఇళ్లు ఉండకూడదనే రూల్ ఎక్కడయినా ఉంటే యాక్షన్ తీసుకోండి. వెంకటేశ్వర సొసైటీలో ఒక స్థలం తీసుకొని ఇల్లు కట్టుకున్నాను. నేడు జూబ్లీహిల్స్‌లో ఒక సైట్ తీసుకొని ఇల్లు కట్టుకున్నాను. ఇందులో ఏమి తప్పు ఉంది? ముఖ్యమంత్రిగారు ల్యాండ్ గ్రాబింగ్ చేస్తే తప్పు లేదు కానీ, నేను లీగల్‌గా స్థలాలు కొనుక్కుంటే తప్పా? What are you talking? మీరు ఏమి మాట్లాడుతున్నారు? నేను లీగల్‌గా స్థలాలు తీసుకోకపోతే వారిని యాక్షన్ తీసుకోమనండి. వెంకటేశ్వర సొసైటీ, జూబ్లీహిల్స్ సొసైటీ రెండూ వేరు, వేరు సొసైటీలు. రెండు సొసైటీలు ఒకటి కాదు.

SRI N. KIRAN KUMAR REDDY : " I N.Chandrababu Naidu S/o. Karjurapu Naidu, aged 34 years, residing at Plot.No. 1325, Jubilee Hills, Hyderabad do hereby solemnly declare on oath and state the following:

I am the allottee of Plot No. 205, Sri Venkateshwara Cooperative Housing Society of A.P. Legislature at Jubilee Hills. I hereby declare that I or my wife or my minor child do not own a house or plot in the twin cities of Hyderabad and Secunderabad. I agree and abide by all the conditions governing allotment of members contained in the by-laws of Sri Venkateswara Cooperative Housing Society of A.P. Legislature." మేడమ్, జూబ్లీహిల్స్ కో-ఆపరేటివ్ సొసైటీలో ఇల్లును జూబ్లీహి ల్స్ సొసైటీలో ఇల్లు కట్టుకున్న తర్వాత కట్టినా, ముందు కట్టినా రెండు సొసైటీలలో ఇల్లు ఉండడానికి వీలు లేదు. It is liable for prosecution. ప్రభుత్వం రెండింటిలో ఒకటి వెనక్కు తీసుకోవాలి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : వారు మాట్లాడటం ముగించలేదు కదా.

శ్రీ ఎన్ కిరణ్ కుమార్ రెడ్డిః అమ్మా, స్పష్టంగా డిక్లరేషన్ ఇచ్చిన తర్వాత అది సబబా? Is it right ? ~~ఈ~~ ఇంటిని సరెండర్ అయినా చేసి ఉండాలి లేక అమ్మి ఇంకొక సొసైటీలో తీసుకున్నా ఫరవాలేదు. సరెండర్ చేయకుండా, డిక్లరేషన్ ఇచ్చి, గతంలో ముఖ్యమంత్రిగా ఉండి చట్టం తె లీదంటే ఏమి చెపుతాము? Ignorance of law cannot be pardoned. It is liable for prosecution. One site has to be taken back. I do not know why the Government is keeping idle.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, కిరణ్‌కుమార్‌రెడ్డి గారు మాట్లాడింది కేసు లేకుండానే కేసును పట్టుకున్నట్లుగా ఉంది. దీనిని డెవిల్స్ అడ్వకేట్ అంటారు. ఎమ్ఎల్ఏల కో-ఆపరేటివ్ సొసైటీ ఫార్మ్ అయినప్పుడు రూల్స్ స్పష్టంగా ఉంటాయి. గవర్నమెంట్ దగ్గర స్థలం అలాట్ చేసుకోకుండా ఉంటే ఆ మెంబర్ అప్లై చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. కిరణ్‌కుమార్ గారు దానినంతా మిస్‌లీడ్ చేస్తున్నారు. Yes, I will tell you. ఎమ్ఎల్ఏల కో-ఆపరేటివ్ సొసైటీ ఫార్మ్ అయినప్పుడు చంద్రబాబునాయుడు గారు 1978లో ల్యాండ్ తీసుకున్నారు. కో- ఆపరేటివ్ సొసైటీలో స్థలం తీసుకోవాలనుకున్నప్పుడు ఒక అఫిడవిట్ ఇస్తారు. ఆ

అఫిడవిట్‌లో చాలా స్పష్టంగా నాకు ఇప్పటివరకూ కూడా గవర్నమెంట్‌కు సంబంధించిన ల్యాండ్ ఎక్కడా అలాట్ కాలేదని చెప్పాలి. రెండో ఇల్లు ఉండకూడదనే విషయం డిక్లరేషన్‌లో ఉండదు. చంద్రబాబునాయుడు గారు వెంకటేశ్వర కో-ఆపరేటివ్ సొసైటీలో 1985 లో స్థలం కొన్నారు, 1990లో ఇల్లు కట్టుకున్నారు. జూబ్లీహిల్స్ కో-ఆపరేటివ్ సొసైటీలో డబ్బులు ఇచ్చి స్థలం కొనుకున్నారు. రాజశేఖర రెడ్డిగారికి , మిగతా సభ్యులకు ఇక్కడ ఎన్ని ఇళ్లు ఉన్నాయి? వెంకటేశ్వర కో-ఆపరేటివ్ సొసైటీలో ఎమ్‌ఎల్‌ఏలకు 1993లో ఒక స్థలం అలాట్‌మెంట్ అయింది. అప్పుడు మాకు కూడా స్థలాలు ఇచ్చారు. మేము కూడా అప్పుడు డిక్లరేషన్లు ఇచ్చాము. 1978 సంవత్సరానికి సంబంధించిన రూల్స్‌ను ఇప్పుడు చదివి రెండు సొసైటీలకు ముడి పెట్టి ఎందుకు మిస్‌లీడ్ చేస్తు న్నారు? ఎందుకు తప్పుడు సమాచారం సభలో ఇస్తున్నారు? అధ్యక్షా, వారు సభలో తప్పుడు సమాచారం ఇవ్వకుండా చూడవలసిన బాధ్యత తమ మీద ఉంది. ప్రస్తుతం ఎమ్‌ఎల్‌ఏలకు స్థలాలు ఇస్తున్న రూల్స్‌ను బయటకు తీయండి. గవర్నమెంట్ దగ్గర నుండి మనం లాభం పొందుతున్నప్పుడు, అంతకుముందు లాభం పొందకుండా వుండాలి అని రూల్ ఉంది కానీ ఎక్కడా స్థలాలు, ఇళ్లు, అపార్టుమెంట్లు కొనుక్కోకూడదనే రూల్ లేదు. రూల్ ఎక్కడుందో కిరణ్‌కుమార్‌రెడ్డి గారు కమిటీలో చూపించండి. వారు భూములు ఇస్తామంటున్న చాలా మందికి భూములు ఇచ్చే పరిస్థితి లేదు. గడచిన నాలుగు సంవత్సరాలలో వారు హైదరాబాదులోని సగం భూములను ఆక్రమించి ఉన్నారు. మరి మీకు ఇళ్లు ఎలా వస్తాయి? రూల్స్‌కు, అఫిడవిట్‌కు వ్యతిరేకంగా మాట్లాడవద్దు. ఇందాక రోశయ్యగారు ఎవరో కోర్టులో వేసిన అఫిడవిట్‌ను తీసుకువచ్చి సభలో చదివి వినిపించారు. కిరణ్‌కుమార్‌రెడ్డిగారు, రోశయ్యగారు చదివిన డాక్యుమెంట్లను సభ ముందు ఉంచవలసిన అవసరం ఉంది. రూల్ 335 : “ If a Minister quotes in the House, a despatch or other State paper which has not been presented to the House, he shall lay the relevant paper on the Table. " వారు డాక్యుమెంట్లు సభలో పెట్టిన తర్వాత వాటిలో ఎంత సారాంశం ఉందో మాట్లాడదాము.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః అమ్మా, వారిని కరెక్ట్ తేదీని చెప్పమనండి. మీరు 1978 అన్నారు. చంద్రబాబునాయుడు గారు 1-01-1984లో స్థలం కొన్నట్లుగా డిక్లరేషన్ ఇచ్చారు. వారు జూబ్లీహిల్స్ సొసైటీలో స్థలం కొన్నప్పుడు డిక్లరేషన్ తీసుకోరా? ఏ సొసైటీలో స్థలం కొన్నా డిక్లరేషన్ ఖచ్చితంగా ఇవ్వాలి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఎన్ కిరణ్ కుమార్ రెడ్డిః ప్రజలు వారిని చూసే నవ్వుతున్నారు. మరెవరిని చూసి నవ్వడం లేదు. వారి అమాయకత్వం చూసి ప్రజలు నవ్వుతున్నారు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః కిరణ్ కుమార్‌రెడ్డి గారూ, వారిని కూర్చోపెట్టాలా, లేదా? మీరు వారికి వినలేదని చెపుతారా? ఏమిటి?

శ్రీ ఎన్ కిరణ్ కుమార్ రెడ్డిః రోశయ్యగారు, నేను quote చేసిన అంశాలు స్పష్టంగా రూల్స్‌ను తెలియజేస్తున్నాయి. Let the Leader of the Opposition say. Why Yanumala Ramakrishnudu garu is saying? Let the Leader of the Opposition say that it is not a mistake.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః కిరణ్‌కుమార్‌రెడ్డి గారూ, మీరు చెప్పాలనుకున్నది చెప్పండి.

శ్రీ ఎన్ కిరణ్ కుమార్ రెడ్డిః రెండు కో-ఆపరేటివ్ సొసైటీలలో స్థలం ఉండడానికి వీలు లేదు. వారు తప్పుడు డిక్లరేషన్ ఇచ్చారు. It has to be taken back by the Government. మేము కోడ్ చేసిన డిక్లరేషన్ రామకృష్ణుడు గారు చెప్పారు. అది ఏసీబీ కోడ్ నుండి మీకు నెంబరు కావాలంటే ఖచ్చితంగా ఇస్తాను. డాక్యుమెంట్స్‌ని కూడా సభలో పెడతాము.

శ్రీ వై.యస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ నేను ల్యాండ్ గ్రాబ్ చేసి హైకోర్టు, సుప్రీంకోర్టుల వరకు వెళ్లి ఇప్పుడు దానిలో కమర్షియల్ కాంప్లెక్స్ కడుతున్నానని అన్నారు.
మ.2.10

అధ్యక్షా, అసైన్డ్ ల్యాండ్స్ నాకు ఉన్నాయని తెలిసిన రోజునే నేను సరెండర్ చేయడం జరిగింది. ఆ విషయాన్ని ఇదే హౌజ్‌లో చెప్పడం జరిగింది. కాని అంతకు ముందు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన పెద్ద మనిషి నా దగ్గర ఇప్పుడు ఎక్కడ ఉన్నాయి, ఎప్పుడో అమ్మేశా కదా అన్నాడు...

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ముఖ్యమంత్రిగారూ ఒక క్లారిఫికేషన్ కావాలి. మీరేమో వారు (శ్రీ చంద్రబాబునాయుడు) తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారని అంటున్నారు. వారేమో ఎనిమిది సంవత్సరాలే అని చెప్పారు.

(సభలో నవ్వులు)

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, దయచేసి తేడా గమనించమని కోరుతున్నాను. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నా కుటుంబ సభ్యులకు సంబంధించి అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయన్న విషయం నాకు తెలిసి, అది ఇంకొకరికి ఎవరికీ తెలియక ముందే , ఇంకొకరు ఎవరూ పాయింటవుట్ చేయక ముందే, నాకు తెలిసిన వెనువెంటనే నా అంతట నేను గవర్నమెంట్‌కు సరెండర్ చేశాను. నా ఒక్కడిదే కాదు, నా కుటుంబ సభ్యులందరివీ కూడా చేశాను. కాని ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆయనకు అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయన్న విషయం తెలిసి, ఆయన గుట్టు చప్పుడు కాకుండా ఇంకొకరికి అమ్మేశాడు......

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు షేమ్ షేమ్ అన్నారు)
(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా ఇదే హౌజ్‌లో ఆనాడు అక్కడే నిలబడి నా దగ్గర ఎక్కడ ఉన్నాయి, ఎప్పుడో అమ్మేశా కదా అన్నాడు. కొంత మంది క్వాలిటీస్ అట్లాగే ఉంటాయి అధ్యక్షా. వారి బుద్ధులు అట్లాగే ఉంటాయి. పుట్టుకతో వచ్చిన బుద్ధులు పుడకలతో కాని పోవంట. సామెతలు ఊరికే రావు. ఇటువంటి పెద్ద మనిషి నన్ను ల్యాండ్ గ్రాబర్ అన్నాడు. అధ్యక్షా, 1984వ సం.లో నేను బంజారాహిల్స్ రోడ్ నంబరు 2 లో దాదాపు రెండు వేల గజాల స్థలాన్ని Nizam's Grand Daughter's Trust నుండి కొన్నాను. అంటే ఎవరి దగ్గర పడితే వారి దగ్గర నుండి కొనలేదు. ఎందుకంటే హైదరాబాద్ నగరంలో ఎక్కడ ఏ స్థలం కొంటే ఎక్కడ చేతులు కాలుతాయో అనే భయంతో. నేను కొంటున్నప్పుడు కూడా ఎవరి దగ్గర కొంటున్నాము అనే విషయం కూడా చూసి Nizam's Grand Daughter's Trust దగ్గర ప్రాపర్టీని ఆనాడు చాలా ఫ్యాన్సీ రేటు ఇచ్చి కొనుగోలు చేశాను. 1984వ సం.లో ఆ స్థలాన్ని కొని, అదే సంవత్సరంలో ఇల్లు కూడా కట్టుకుని, 1985వ సం.లో అనుకుంటా, ఇంట్లో

చేరితే, చేరిన తర్వాత, I am subject to correction, ఒక సంవత్సరం అటు ఇటు ఉండొచ్చు, నేను ఇల్లు కట్టిన దాదాపు 12,13 సంవత్సరాలకు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా, I think it was 1997 లోనో, నేను ఈ ల్యాండ్ ఆక్రమించానని, ఇది ఎన్‌క్రోచ్డ్ ల్యాండో, గవర్నమెంట్ ల్యాండో అని చెప్పి నేను ఇల్లు కట్టిన 12, 13 సంవత్సరాల తర్వాత గవర్నమెంట్ కోర్టుకు వెళ్లింది. 1984 సం.లోనూ వాళ్లే అధికారంలో ఉన్నారు, 1997లోనూ వాళ్లే అధికారంలో ఉన్నారు. వాళ్లు హైకోర్టుకు వెళ్లితే, హైకోర్టు ఏమన్నది అంటే, డాక్యుమెంట్లో కొంత క్లారిటీ లేదు కాబట్టి, the Government also could not prove its case beyond a level అని చెప్పింది. అయినా కూడా గవర్నమెంట్ క్లెయిమ్ చేస్తున్నది కాబట్టి, గజానికి వేయి రూపాయలు కట్టి రెగ్యులరైజ్ చేసుకోమని 1998 లోనో ఎప్పుడో జడ్జిమెంట్ ఇచ్చింది. 1998 లో ఇచ్చిన జడ్జిమెంట్‌కు వ్యతిరేకంగా the Government again went for appeal to the Supreme Court. సుప్రీంకోర్టు కూడా మూడు నాలుగు సంవత్సరాల తర్వాత కేసు విని, whatever the High Court said is right అని చెప్పింది. హైకోర్టు జడ్జిమెంట్ వచ్చిన తరువాతే అనుకుంటా నేను వేయి రూపాయలు కట్టా. ఆ వేయి రూపాయలు కట్టిన తర్వాత కూడా, సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వచ్చిన తర్వాత కూడా, క్యాబినెట్‌కు రెండు సార్లు కాదు మూడు సార్లు వెళ్లినట్లు నాకు గుర్తు, ఆ రోజు చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉండగా, రెవిన్యూ మినిస్టర్‌గా అశోక్ గజపతిరాజు ఉన్నారు. మంత్రులందరూ కూడా హైకోర్టు, సుప్రీంకోర్టు అన్నీ చెప్పాయి, అంతేకాకుండా వేయి రూపాయల చొప్పున కట్టారు కాబట్టి రెగ్యులరైజ్ చేయవలసిందేనని చెప్పినా, క్యాబినెట్‌కు రెండు, మూడు సార్లు వెళ్లినా రెగ్యులరైజ్ చేయలేదు. కావాలని Item deferred అని ఏదో చెప్పారు.

(కక్ష సాధింపు అని కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు అన్నారు)

అటువంటి పరిస్థితుల్లో నేనా ల్యాండ్ గ్రాబర్నా? లేక, ముఖ్యమంత్రిగా ఉండి తన వద్ద అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయని తెలిసీ కూడా అమ్మేసి, నా దగ్గర ఎక్కడ ఉన్నాయి, అమ్మేశా కదా అని చెప్పిన వాడు ల్యాండ్ గ్రాబరా? దయచేసి చెప్పండి అధ్యక్షా.

(షేమ్ షేమ్ అని కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు అన్నారు)

ఇవాళ అంటాడు, ఇడుపులపాయ గురించి. ఇడుపులపాయలో 300 ఎకరాలనుకుంటా, కొంచెం అటు ఇటుగా, నా కుటుంబ సభ్యులందరివీ సరెండరు చేశాను. కొండూరులో వేయి ఎకరాలు సరెండర్ చేశాను.......

డా.ఎన్. జనార్ధన రెడ్డి : ఇంకా చేయలేదు...

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అది అసైన్డ్ ల్యాండు కూడా కాదు. పట్టా ల్యాండ్. పట్టా ల్యాండ్ అయినా మేము పెద్దగా వ్యవసాయం చేయడం లేదు. పేద వాళ్లు అయినా చేసుకుంటారు అనే ఉద్దేశ్యంతో సరెండర్ చేశాను. మరి నేను ల్యాండ్ గ్రాబర్నా? దయచేసి చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడు రోడ్ నంబరు 2లో ఉన్న ఇంటి స్థలంలో .......

డా.ఎన్. జనార్ధన రెడ్డి : ఇది అప్రాప్రియేషన్ బిల్లా మేడమ్?

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ఇప్పుడు తెలిసిందా? అప్రాప్రియేషన్ బిల్లులో ఉన్నామని.

(డా.ఎన్. జనార్దన రెడ్డి నుండి అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ ; (తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి) మీరే కదా పక్కదారి పట్టించింది. మీ కామెంట్స్ వల్లే కదా ఇంత సమయం వృథా అయింది.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ఈ రోజు నేను అక్కడ కమర్షియల్ కాంప్లెక్స్ కడుతున్నానని అదేదో తప్పుగా మాట్లాడుతున్నారు. ఏం తప్పండీ? అక్కడ కమర్షియల్ కాంప్లెక్స్ కట్టకూడదా? కట్టకూడదని ఏదైనా రూల్ ఉందా? చెప్పండి సార్. అక్కడ కమర్షియల్ కాంప్లెక్స్ కట్టడం తప్పన్నట్లుగా మాట్లాడుతున్నారు. వీరేమో ఒక సొసైటీలో స్థలం తీసుకుని, ఇంకొక సొసైటీలో స్థలం తీసుకునేందుకు నాకు ఇల్లు లేదు, నాకు స్థలం లేదు, నాకు గాని, నా కుటుంబ సభ్యులకు గాని, నా మైనర్ పిల్లలకు గాని స్థలం లేదని చెప్పి అఫిడవిట్ ఇచ్చి, రెండవ సొసైటీ నుండి స్థలం తీసుకుంటే తప్పు లేదు. నేనల్లా ఒకటే కోరుతున్నాను. ఆయనకు నిజంగా *చిత్తశుద్ధి ఉంటే, తాను ముఖ్యమంత్రిగా ఉండి, రెండు, మూడు సార్లు క్యాబినెట్‌కు వెళ్లినపుడు, ప్రతిపక్ష నాయకులు కదా అతనికి చెందిన ఈ రెండు వేల గజాల ప్రాపర్టీని హైకోర్టు, సుప్రీంకోర్టు ఆర్డర్లను అనుసరించి* రెగ్యులరైజ్ చేయాలని చెప్పి అప్పటి రెవిన్యూ మంత్రి సంతకం పెట్టిన తర్వాత, మళ్లీ ముఖ్యమంత్రికి వస్తుంది, ముఖ్యమంత్రి కూడా క్లియర్ చేసిన తర్వాత మళ్లీ క్యాబినెట్‌కు వస్తుంది. తర్వాత మళ్లీ ఆయన డెఫర్ చేస్తారు. అటువంటి పెద్ద మనిషి ఆయన అయితే, ఈ మధ్యనే అధ్యక్షా, నాకు సరిగా గుర్తు లేదు, మూడు నాలుగు వారాల క్రితం, ఈయన హెరిటేజ్ ఫుడ్స్‌కు సంబంధించి ..........ఏడీ బుద్ధప్రసాద్? .....

(అంతరాయం)

డా.ఎన్. జనార్దన రెడ్డి : రోశయ్యగారూ, ఇది అప్రాప్రియేషన్ బిల్లా?

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ఓ..కే. ఇంకా సోమవారం కూడా ఉంది కదా, అప్పుడు మాట్లాడుదాం.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, అందరికీ ఒక ఐడియా ఉండాలి. నేను 1978వ సంవత్సరంలో శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత వెంకటేశ్వర కోఆపరేటివ్ హౌజింగ్ సొసైటీలో స్థలం తీసుకున్న మాట వాస్తవం. అప్పుడు రోశయ్యగారు అందరు ఎమ్.ఎల్.ఏ.లకు ఇచ్చినట్లుగానే నాకూ ఇచ్చారు. తర్వాత, 1988-89 లో జూబ్లీహిల్స్‌లో ఇల్లు కట్టుకోవాలనే ఉద్దేశ్యంతో థర్డ్ పార్టీ నుండి స్థలం కొన్న మాట వాస్తవం. థర్డ్ పార్టీ నుండి కొనకూడదా? ఎవరైనా కొనుక్కొంటున్నారు. నేను థర్డ్ పార్టీ దగ్గర కొనుక్కొన్నాను. దాన్ని తీసుకుని వచ్చి ఇక్కడ పెట్టడం ఏమిటి?

మ . 2 . 20

నేను థర్డ్‌పార్టీ దగ్గర కొన్నాను . కావాలని సబ్జక్టును డీవియేట్ చేయడంకోసం చేస్తున్నారు తప్ప నేను సొసైటీ మెంబరు కాదు . సొసైటీ మెంబరు కాదు . మూడవపార్టీ దగ్గర కొంటే తప్పని అంటున్నారు . అది కూడా ఉంటే యాక్షన్ తీసుకోండి . దానిని వదిలిపెట్టారు . ముఖ్యమంత్రి పదే పదే చెబుతున్నాడు నేనేదో అసైన్‌మెంట్ ల్యాండ్ అమ్మేసుకున్నాను అని చెప్పానని చెబుతున్నాడు . నేను కానీ మా కుటుంబసభ్యులు ఎవరిపేరుతోనయినా గాని ఎసైన్‌మెంట్ భూములు ఉండి అమ్ముకుని ఉంటే ఏ చర్యయినా ఈ ముఖ్యమంత్రిగారిని తీసుకోమనండి . సిగ్గులేకుండా మీరు

మాట్లాడుతున్నారు ముఖ్యమంత్రిగారూ, నవ్వుతారు . ఎసైన్‌మెంట్ భూములు పెట్టుకుని 25, 30 సంవత్సరాలు రాజకీయాలలో ఉండి, నాకు తెలియకుండా ఎసైన్‌మెంట్ భూములు మా కుటుంబానికి ఉన్నాయి, నాకు ఉన్నాయి అని చెప్పిన మొదటి ముఖ్యమంత్రి మీరు తప్ప ప్రపంచంలో మరొకరు లేరు . మీరు సిగ్గుపడాలి . బయట 610 ఎకరాలు అని చెప్పి, లోపల 310 చేసి, నిన్న కూడా అదే భూమిపైన మమకారం చావకుండా ఎండోమెంట్స్ ఆక్షన్ వేయించి అదికూడా మీరు కొట్టేసిన మాట వాస్తవం . ఇది బాధపడాలి . నేను ఇంతవరకు ప్రభుత్వభూమి ఒక్కసెంటుగాని, లేక ఎసైన్‌మెంట్ భూమిగానీ మా కుటుంబ సభ్యులకు గానీ, నాకు గానీ ఉంటే ఇప్పుడకూడా రికార్డులు ఉన్నాయి, మీకు చేతనయిన యాక్షన్ తీసుకోమని ముఖ్యమంత్రిగారిని ఛాలెంజ్ చేస్తున్నాను . తప్పుడు సమాచారం చెప్పవద్దు . ఒక విషయం ఇక్కడ ప్రతిపక్షనాయకులను నేను ఒకటే కోరుతున్నాను . ఇది ముఖ్యమంత్రి హుందాతనానికి మంచిది కాదు . ఆయన భూములుపైన, నా భూములుపైన ఒక సిటింగ్ జడ్జితో ఎంక్వయిరీ వేసి మొత్తం తేల్చండి . ఒక ముఖ్యమంత్రిగా ఉంటూ వెకిలినవ్వులు పూర్తిగా బురదలో కూరుకుపోయి, ఎదుటివాడిమీద బురదచల్లడం మీకు తగదు . నేను ఎప్పుడో చెప్పాను . నా ఆస్థులపైన మీ ఆస్థులపైన ఏ విధంగా సంపాదించామో ఒక సిటింగ్ జడ్జిని వేయండి . ఇప్పుడకూడా నేను ప్రూవ్‌చేయడానికి సిద్ధంగా ఉన్నాను . రాజశేఖర రెడ్డిగారూ, ఆ రోజు మీరేమి చేశారంటే బంజారాహిల్స్ ల్యాండ్ ఉంది . కావాలని మీరు చెబుతున్నారు . మొట్టమొదట ల్యాండ్ గ్రాబింగ్ కోర్టుకు వెళ్లింది . వారు కన్‌ఫం చేశారు . మళ్లీ హైకోర్టుకు, సుప్రీంకోర్టుకు వెళ్లారు . అక్కడి ల్యాండ్‌వాల్యూ ఎంత ? మీరు వీకర్ సెక్షనండీ, గజం రు . 1000 కి ఇవ్వడానికి . ఈ రోజు గజం రు . 1 లక్ష 50 వేలు అమ్ముతున్నది . రెండువేల గజాలు రు . 25 వేల కోట్ల ప్రాపర్టీ మీరు తీసుకున్నారే, దీనికి సమాధానం చెప్పండి . ఆ రోజు ఇల్లు లేదని అన్నారు . ఇంటికోసం రెగ్యులరైజ్ చేశారు . ఆ భూమిలో కమర్షియల్ కాంప్లెక్స్ కడుతున్నారు . మీరు మాట్లాడడానికి ఏ విధంగా మాటలు వస్తున్నాయో నాకు అర్థం కావడంలేదు . దయచేసి సబ్జక్టు డీవియేట్ చేయవద్దు . పెద్దమనిషిగా మీరన్నా వ్యవహరించండి రోశయ్యగారూ , రికార్డులు తెప్పించి చూచి మీరన్నా జడ్జిమెంట్ చెప్పండి . నేను ఒప్పుకుంటాను .

శ్రీ ఎన్ .కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, అపోజిషన్ లీడర్ చాలా ఆవేశపడుతున్నారు . నేను సొసైటీ మెంబర్‌ను కానని అంటే ఎట్లా రెగ్యులరైజ్ అవుతుంది ? సొసైటీ మెంబరు కాకుండా హౌస్‌సైట్ ఎట్లా రెగ్యులరైజ్ అవుతుంది ? ఇల్లు ఎట్లా కట్టుకుంటారు? చంద్రబాబు నాయుడుగారు రెవిన్యూ మినిస్టరుగా ఉండగా కొండాపూర్‌లో 56, 57 సర్వే నెంబరు క్రింద హెరిటేజ్‌వారు ఎక్సెస్ డిక్లేర్డ్ ల్యాండ్స్ మూడు ఎకరాలు కొన్నారా లేదా ? ఇప్పుడు ఎకరం ఒక్కింటికీ రు . 20 కోట్ల పైన ఉంటుంది . వాస్తవం కాదా వాళ్ల పేరిట హెరిటేజ్ ఫుడ్ కొరకు ఎక్సెస్ డిక్లేర్డ్ ల్యాండ్స్ ఉన్నాయా లేదా ? కొండాపూర్‌లో మాదాపూర్‌లో ఉన్నాయా లేదా చెప్పమనండి . మాకు లేవు, సరెండర్ చేస్తున్నాను అని చెప్పమనండి . మూడు ఎకరాలు కొండాపూర్‌లో హెరిటేజ్ ఫుడ్స్‌పైన వారి సతీమణి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారా లేదా ? మూడు ఎకరాలు రెవిన్యూ మినిస్టరుగా ఎక్సెస్ డిక్లేర్డ్ ల్యాండ్స్ వారిపేరుమీద ఉన్నాయా లేదా చెప్పమనండి .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : రోశయ్యగారూ, ఇది ఇట్లాగే పొడిగిస్తామంటారా ? దీనిని కన్‌క్లూడ్ చేసి అప్రాప్రియేషన్ బిల్లుకు పోదాము .

( అంతరాయం )

వాదప్రతివాదాలు నిలిపివేసి అప్రాప్రియేషన్ బిల్లుకు పోదాము .

శ్రీ కె . రోశయ్య ః అధ్యక్షా, నేను ఒకటి రెండుసార్లు చెప్పాను . చర్చ పక్కదారి పట్టిందని చెప్పడం జరిగింది . అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడాల్సింది పోయి, అనేకమంది మాట్లాడాల్సిన అవసరం ఉంటే, జనార్థన రెడ్డిగారు మొదలుపెట్టి ఒకచోట, అది డైవర్ట్ అయింది . నేను ఆయనను ఒక్కడినే అనను . ఏమయినా సబ్జక్టు డీవియేటై పోతున్నాము . ఎంతవరకు పోతుందంటే, మీ పర్సనల్ ఎసెట్స్, మీ పర్సనల్ ఎసెట్స్ అని పోతే, ఎంక్వయిరీస్ అని ఎంతదూరం పోతారో ఆలోచించండి . మీరు తీసుకున్న వెంకటేశ్వరా సొసైటీకి నేను ఫౌండర్ ప్రెసిడెంట్ను . అప్పట్లో రాజంపేట నుండి చెంగల రెడ్డిగారు ఉన్నారు . వారు నేను ఇనిషియేట్ తీసుకుని చేయడం జరిగింది. సొసైటి రిజిస్టర్ చేసి ఎంఎల్ఏలుగా ఉన్నవాళ్లకు జంటనగరాలలో ఎక్కడా ప్రాపర్టీ లేనివాళ్లకు ల్యాండ్ ఇవ్వాలనేది ఆ సొసైటీ కండిషన్ . నేను పెట్టింది కాదు . ఆ విధంగా బైలాస్‌లో ఉంది . సొసైటీలో మెంబరుకు మరొకచోట ఎక్కడా ఉండకూడదని ఉంది ల్యాండ్ ఎలాట్మెంట్ చేసేప్పుడు నాకు అక్కడలేదు గానీ తల్లి, భార్య, కొడుకు వీళ్లపేరుతో ఖాళీస్థలం ఉంది . అందుకని నేను డ్రా తీసేప్పుడు నా పేరుపెట్టవద్దని చెప్పాను . టెక్నికల్‌గా నాకు అర్హత ఉన్నా నా ఫ్యామిలీకి ఉంది కాబట్టి నాకు వద్దని ప్రెసిడెంట్‌గా ఉండి నేను అన్నాను . అది వేరే విషయం . అనేకమంది ఆ రోజు నాకు తెలిసి గ్రామాలలో ప్రాపర్టీ ఉండి డిక్లరేషన్ ఇస్తుంటే చూచి, మీకు ఇల్లు ఉంది కదా అంటే, మీరు అన్నీ తెలిసి ఇటువంటి ప్రశ్నలు వేస్తే ఎట్లా అంటే, సరే అది వారికి వదిలిపెట్టాను . నేను చెప్పేది చంద్రబాబు నాయుడుగారు తీసుకోవడం ఏ మాత్రం తప్పు లేదు . ఆనాడు వారికి ప్రాపర్టీ లేదు కాబట్టి ఆ సొసైటీలో శాసనసభ్యులందరికీ ఇచ్చారు కాబట్టి ప్రాపర్‌గానే ఫీడ్ ఇచ్చి తీసుకున్నారు . దానిని తప్పు పట్టడంలేదు . ఇప్పుడు ఎలిగేషన్ ఏమిటంటే, రెండవ సొసైటీలో ప్లాట్ తీసుకున్నారు . నేను చెప్పేది ఓపికగా వినండి . మీరు అనవసరంగా ఇట్లాగే మాట్లాడి ఆయనను ఇబ్బందులలో పెడుతున్నారు . రెండవ సొసైటీ జూబిలీహిల్స్ కోపరేటివ్ సొసైటీ ప్లాట్ థర్డ్‌పార్టీ దగ్గర తీసుకున్నామని అన్నారు . యాక్చుయల్‌గా సొసైటీ బైలాస్‌లో మనం ఎవరం తీసుకున్నా ఆ ల్యాండ్ అమ్మడానికి అవకాశం ఉండదు . ఎవరన్నా మెంబరు అయివుండి ఆయన తీసుకున్న భూమిని మీరు కొనివుంటే, మీరు ఇంత లోతుగా చూచి కొన్నారని నేను అనుకోవడంలేదు . మీరు మెంబర్‌షిప్ కోసం , అక్కడకూడా ఎఫిడవిట్ ఇచ్చి, నాకు ప్రాపర్టీ లేదని చెప్పి తీసుకుంటే, మాత్రం తప్పు అవుతుంది . దీనికి వేరే కోర్టు అవసరం లేదు, రికార్డులు అవసరం లేదు, అందరికీ తెలిసిన విషయం . ఒక సొసైటీలో మెంబరుగా ఉండి మరొక సొసైటీ మెంబరుగా ఉండకూడదు . మీరు జూబిలీహిల్స్ లో మెంబరు కాకుండానే థర్డ్ పార్టీ దగ్గర కొంటే, ఎలా చెల్లుతుందో నాకు తెలియదు . నేను అంత లోతుకు వెళ్లడంలేదు . నా రిక్వెస్ట్ ఏమిటంటే, అప్రాప్రియేషన్ బిల్ మీద డిస్కషన్ జరుగుతోంది . పర్సనల్ ఎలిగేషన్స్ కౌంటర్ ఎలిగేషన్స్‌కు వెళ్లి అసలు ఇష్యూ వదిలి, ఛాలెంజెస్ మీద కౌంటర్ ఛాలెంజెస్ చేసుకోవడం వాంఛనీయం కాదు . దయచేసి ఇప్పటికయినా , రేపు బహుశా రేపు 31 లో నో కానిఫడెన్స్ మోషన్ ఉంది . కొంత స్ట్రెంగ్త్ రిజర్వ్ చేసుకోండి . కావలసినంత వ్యవధి ఉంది . అందువలన అందరికీ చెబుతున్నాను . ..... మీతో వచ్చిన చిక్కు ఇదే . అందరికీ చెబుతుంటే ప్రిజర్వేషన్ చేసుకోండని చెబుతుంటే, మీ ఒక్కరికే చెప్పినట్లు సందేహం ఎందుకు ? ఎవరికీ అవసరం

లేదు .  31, 1 రెండు రోజులు ఉన్నాయి .  అందరూ  ఫ్రీగా మాట్లాడండి .  కనీసం ఇప్పుడు let him confine to Appropriation Bill. మిగిలిన వాళ్లకు మాట్లాడాలనే ఆలోచన ఉన్నవాళ్లకు, మిగిలిన చిన్నచిన్న పార్టీలకు  వారు ఎంత ఇబ్బంది పడుతున్నారో చెప్పడానికి లేదు .  పైకి చెప్పినా, చెప్పకపోయినా  లోపల వంద తిట్టుకుంటూ వుంటారు . వీళ్లు వీళ్లు మాట్లాడుకుంటుంటే మాకు అవకాశం రావడంలేదని. Let us confine to Appropriation Bill. అప్రాప్రియేషన్ మీద  జనార్థన రెడ్డిగారూ, మీరు చాలా టైం మాట్లాడారు . ఇంకా ఎల్లుండి కూడా మాట్లాడడానికి చాలా టైం ఉంది కాబట్టి మీరు ముగించితే మిగిలిన వాళ్లు కూడా మాట్లాడాక అప్రాప్రియేషన్ బిల్లు పాస్ చేసుకుందాము. మ.2.30

డా. నాగం జనార్ధన రెడ్డి : మేడమ్ స్పీకర్ గారూ, నేను డీవియేట్ అయినట్లు చెబుతున్నారు. నేను ఒక్క వెంట్రుకవాసి కూడా డీవియేట్ కాలేదు. రోశయ్య గారు మా మీద జడ్జిమెంట్ ఇస్తున్నారు కాని ల్యాండ్ గ్రాబింగ్ చేయడం మీద ఎటువంటి జడ్జిమెంట్ ఇవ్వడం లేదు. ల్యాండ్ గ్రాబింగ్ చేయడం నేరమా కాదా అనేది చెప్పడం లేదు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : ల్యాండ్ గ్రాబింగ్ మీద హైకోర్టు, సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఇచ్చిన తరువాత నువ్వూ నేను ఏమిటయ్యా జడ్జిమెంట్ ఇచ్చేది ? ఏమైనా అర్థముండాలి మాట్లాడితే. కొంచం కూడా రెస్పాన్సిబిలిటీ లేకుండా ఇట్లా మాట్లాడవద్దు.

డా. నాగం జనార్ధన రెడ్డి : ముఖ్యమంత్రి గారూ అది మీ ల్యాండా ? ప్రభుత్వం ల్యాండ్ కాదా ? దానిని గ్రాబ్ చేయలేదా ? ముఖ్యమంత్రి గారూ మీరు అందుకనే డబ్బు కట్టారు. ఇక్కడ ఫైనాన్స్ మినిస్టర్ గారు వుండాలి, ఇరిగేషన్ మినిస్టర్ గారు వుండాలి. ముఖ్యమంత్రి గారికి ఒక్క విషయం సవినయంగా మనవి చేస్తున్నాను. టెండరు డాక్యుమెంట్లు వున్నాయి. ఎల్లంపల్లికి కాని, ఇంకొక దానికి కాని, టెండరు డాక్యుమెంట్లు వున్నాయి. అందులో వున్న ఒక్క కండిషన్ చదివి వినిపిస్తాను. ఆ తరువాత మీరు ఏమి చెబుతారో చెప్పండి.

............. ప్రిపరేషన్ ఆఫ్ ఆల్ డిజైన్స్ ..............  ముఖ్యమంత్రి గారూ, మీ మంత్రి గారు పదే పదే చెబుతున్నారు, మొత్తం లోకాయుక్త అన్ని కాపీలు వున్నాయని. ............... 5 కాపీస్ టు ది ఇ ఇ ఇన్‌ఛార్జ్ .......... అంటే మంత్రి గారిని గురించి ఏమనుకోవాలో నాకు అర్థం కావడం లేదు. 5 కాపీలు చేయాలని టెండరు డాక్యుమెంట్‌లో స్పష్టంగా వుంది. ఆ 5 కాపీలలో ఒకటి లోకాయుక్త దగ్గర వుంటే, ఆ మిగతా 4 కాపీలలో ఒకటి మాకు ఎందుకు చూపించరని ఆ రోజు స్పష్టంగా అడిగాను. టెండరు డాక్యుమెంట్ కాపీని చదివి, మంత్రి గారికి లెటర్ వ్రాసి, రికార్డుల పరిశీలనకు పోతే అన్ని లోకాయుక్త దగ్గర వున్నాయని చెప్పారు. ఐదు కాపీలనూ లోకాయుక్త వారు తమ దగ్గర వుంచుకుంటారా ? ఈ ప్రభుత్వానికి ఎవరూ చెప్పే పరిస్థితి లేదు.

ఎస్టిమేట్ లేనపుడు ఏ డాక్యుమెంట్ ఆధారంగా పనులు జరుగుతున్నాయి ? పనులైతే ఆగడం లేదు. కల్వకుర్తి ప్రాజక్టుకు సంబంధించి డాక్యుమెంట్లు ఉపలోకాయుక్త దగ్గర వుంటే, కాపీలు కావాలని మేము అడిగితే ఇచ్చారు. మాకే ఇచ్చినపుడు ప్రభుత్వం వెళ్లి మాకు కాపీ కావాలంటే వారికి ఇవ్వరా ? ఈ ప్రభుత్వం ఇంత దుర్మార్గంగా, అవినీతితో నిండిపోయి వుంది. మంత్రి గారు సభను మిస్‌లీడ్ చేస్తున్నారు. రిపోర్టు మా దగ్గర

వుందని అనలేదు, నేను చూసానని అనలేదు. ఆనరబుల్ హైకోర్టు 31-12-2007 నాడు ఫోర్త్‌విత్ సబ్మిట్ చేయమంటే, 2 నెలల 15 రోజుల పాటు ఈ ప్రభుత్వం పడుకున్నది. ఎందుకంటే వీరికి తెలుసు, ఇందులో అవినీతి వున్నదని. సీతాపతిగారు ఏమైపోయాడు ?

ఆయన గవర్నమెంట్ సర్వెంట్ కాడట. గవర్నమెంట్ సర్వెంట్ కానివాడిని రాష్ట్రం మొత్తం అన్ని గవర్నమెంట్ మీటింగులకూ ఎట్లా పంపించారు ? రాష్ట్రం మొత్తం నామీద దాడి ఎట్లా చేయించారు ? హైకోర్టు స్పష్టంగా చెప్పింది, అతను గవర్నమెంట్ సర్వెంట్ అని. రేపు సుప్రీం కోర్టులో కూడా అదే తీర్పు వస్తుంది. వచ్చిన తరువాత తెలుస్తుంది. మేడమ్, నేను ముఖ్యమంత్రి గారి అటెన్షన్‌ను కోరుతున్నాను. 2-3-2006 నాడు ఈ అంశాన్ని లేవనెత్తినపుడు 2 సంవత్సరాల టైమ్ పట్టింది. ఎందుకు దీనిని ఎబిసికి పంపించలేదు, ఎందుకు దీనిని సిఒటికి పంపించి క్షుణ్ణంగా పరిశీలింపజేయలేదు. ఎందుకు దీని గురించి ముఖ్యమంత్రి గారు క్యాబినెట్‌లో దీని గురించి చర్చించలేదు ? ఎందుకంటే వారికి మొత్తం తెలుసు కాబట్టి.

18వ తారీఖు నాడు ఎస్.ఇ. లెటర్ పెడితే వెంటనే అప్రూవ్ చేయబడింది. మంత్రి గారి కార్యాలయానికి ఒకటి వెళ్లింది. ఈ దోపిడీ వెనుక స్పష్టంగా మీ నాయకులు వున్నారు కాబట్టి దీనికి మీరు సమాధానం చెప్పే పరిస్థితి వుందా అని అడుగుతున్నాను. ఇదివరకు నావి తప్పుడు డాక్యుమెంట్లని అన్నారు. నావి తప్పుడు డాక్యుమెంట్లు కాదండీ పొన్నాల గారూ. తిన్నది కక్కిన తరువాత కాని అవి ఒరిజినల్ డాక్యుమెంట్లని మీకు తెలియదు.

నేను ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. 15-12-2005 నాడు ఇదే సభలో క్వశ్చన్ వేస్తే చర్చకు వచ్చింది. చాలా సుదీర్ఘమైన చర్చ జరిగింది. చర్చ జరిగినపుడు రెండవ లిఫ్ట్ గురించి టెండర్ టెక్నికల్ బిడ్ కరెక్ట్‌గా లేదు, దీనిని రిజక్ట్ చేయాలని డిమాండ్ చేస్తే, అదే రోజు మా మంత్రి గారు, ఆనాడు వున్న పిసిసి అధ్యక్షులు అందరూ కలసి జొన్నలగడ్డ పోయారు. తప్పుడు కాంట్రాక్టర్ చేసే ప్రాజక్ట్‌కు భూమి పూజ చేయడానికి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ డిపార్ట్‌మెంట్ రిపోర్టు ఇచ్చింది, తప్పుగా యాక్సెప్ట్ చేసారని. ఎక్కడ వీరి అవినీతిని నేను బయట పెడతానోనని ఆనాడు వున్న చిన్నారెడ్డి గారు, కాంగ్రెస్ సభ్యులందరూ నాపైన రాళ్లతో దాడి చేయించి, భూమి పూజను చేయించుకున్నారు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

సిగ్గు పడాల్సింది పోయి పైగా ' ఆ, ఆ ' అంటున్నారు. జిల్లా ప్రజలందరూ మిమ్మల్ని చూస్తూనే వున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను. మూడవ లిఫ్ట్‌లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో లెన్స్‌లో రిఫ్లాక్షన్ వున్నట్లుగా వుంది. కల్వకుర్తికి సంబంధించి చెబుతున్నాను. ఒకసారి అంకెలను చూడండి. రు.130 కోట్లని వుంటే, అక్షరాలలో రు.108 కోట్లని వుంది. ఏది తీసుకోవాలి ? అక్షరాలలో వున్న దానినే తీసుకోవాలని చట్టం చెబుతోంది. టెండరు డాక్యుమెంట్ కండిషన్స్ చెబుతున్నాయి. అందువల్ల మూడవ లిఫ్ట్‌లో రు.44 కోట్ల దోపిడీ జరిగింది, చూసుకోమని ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను.

ను. 2.40

ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ గురించి చెప్పాలంటే మరొకరకమైన దోపిడి. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దోపిడి. కేంద్ర ప్రభుత్వం కొన్ని నిబంధనలతో కొన్నింటికి ఎక్సైజ్ డ్యూటీ, ఇంపోర్ట్ డ్యూటీ మాఫీ చేసింది. ఇది కూడా వేల కోట్ల రూపాయలది ఉంది. దీనిని కాపాడవలసిన అవసరం ఉంది. దీనిలో జనరల్ ఎగ్జెమ్షన్ చదివి వినిపిస్తాను. ఎక్స్‌ప్లనేషన్‌లో " For the purpose of this notification, water supply plan includes a plant for desalination, demineralization or for purification of water or for carrying out any similar process or processes initiated to make the water fit for agriculture purpose and industrial use. " క్లియర్‌గా వాటర్‌ని ప్రాసెస్ చేసే డీమినరలైజేషన్, డీ సైక్లింగ్ చేసే వాటికి వాడే ప్రక్రియలకు మాత్రమే ఈ ఎగ్జెమ్షన్ ఉండింది. మన కలెక్టర్ ఎడా,పెడా సర్టిఫికేట్లు ఇస్తున్నారు. నిన్న వెళ్లి ఒక ఎస్‌ఎల్‌బిసిలో రిపేరింగ్ మషీన్ ఇనాగ్యురేట్ చేశారు. దానికి ఒక రు.140 కోట్లు ట్యాక్స్ ఎగ్జెంషన్ తీసుకున్నారు. అది పర్మనెంట్‌గా ఫిక్స్ చేసేది కాదు. దానికి ఎటువంటి అర్హత లేదు. రు.140 కోట్లు ఒక ప్రాజెక్ట్‌లో తీసుకుంటే, ఈ ప్రభుత్వం ఎలా పని చేస్తుంది? దయచేసి తమ ద్వారా కోరేదేమంటే, కొద్దిగా మార్చుకోమంటున్నాను. ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే, వారి అధికారులకు ఆదేశాలు ఇవ్వమంటున్నాను. ఇంత అవినీతిమయం అయింది ఈ ప్రాజెక్ట్. రాష్ట్రంలో అన్నీ కూడా ఇలా అయ్యాయి. దయచేసి కాపాడవలసిందిగా కోరుతున్నాను. ఈ చదివింది కూడా ముఖ్యమంత్రిగారికి తమ ద్వారా పంపుతున్నాను. ( పంపించడం జరిగింది ) తెలిసి ఉండే చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారిని తమ ద్వారా శ్రద్ధగా వినమంటున్నాను. 1.36 లక్షల ఎకరాలకు సింగిల్ పైప్ ఎల్లంపల్లిది ఉంటే, దాని ధర రు.402 కోట్లు ఉండింది. దాని తరువాత రెండు పైప్‌లు వచ్చాయి. దాని ధర రు.891 కోట్లు అయింది. దాని తరువాత పెంచినది రు.1,757 కోట్లు , ఎంత పెంచారని అంటే, రు.65 కోట్లకు పైప్‌లైన్ కాస్ట్ పెంచారు. రెండు పైప్‌లైన్స్. దాని తరువాత ఒరిజినల్‌గా అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇచ్చినప్పుడు రు.992 కోట్లకు వచ్చింది. సాగదీయలేకపోయారు. రు.1065 కోట్లకి, రు.992 కోట్లకి, రు.73 కోట్లకు తేడా ఉంది. ఇది గుడ్డిగా నడుస్తుంది. వారికి పంపించిన కాగితాల్లో ఉన్నాయి, చూసుకోమంటున్నాను. ముఖ్యమంత్రిగారు ఇంత గుడ్డిగా ఎలా? టోటల్ రిపోర్ట్ తెప్పించుకోమంటున్నాను. 5 సెట్లు ఉన్నాయి. ఒక సెట్‌తో అయిపోయింది, లోకాయుక్తలో ఉన్నాయని ప్రజలను మభ్యపెట్టి అమాయకులుఅని అనుకుంటే తప్పు. ఖచ్చితంగా, వారి ఇన్‌వాల్వ్‌మెంట్ ఉంది. తరువాత, మరొక డాక్యుమెంట్‌లో కాలువలు త్రవ్వుతున్నారు. దానిలో రాక్ వస్తుంది. ఎక్స్‌కవేషన్ - 3.1.1.3 ఎక్స్‌కవేషన్ క్లాజ్‌లో (m) " During the rock excavation the contractor will not be allowed to dispose off the rubble. The surplus useable shall be allowed to be used in the construction of rock and masonry works to use it as metal in concrete works subject to approval of the Executive Engineer and the cost thereof will be recovered from the contractor's bills. " ఇది కూడా రు.1,000 కోట్ల మీద ఉంటుంది. ఇంత పెద్ద ఎత్తున ప్రాజెక్టులు చేపడుతున్నప్పుడు అక్కడున్నది 60 శాతం రాక్ అన్నారు. అది కూడా కాస్ట్ పెడితే ప్రాజెక్ట్‌వైజ్ కేవలం రు.1 కోటి లేక రు.2 కోట్లు వసూలు చేశారు. ఈ రోజు ఈ ప్రభుత్వంలో చూస్తే, ఒక విచిత్రమైన సంఘటన ఎస్‌ఎల్‌బిసిది ఉంది. నల్గొండ శాసనసభ్యులు ఎవరైనా ఉంటే వినమనండి. ఎస్‌ఎల్‌బిసిలో సొరంగం త్రవ్వారు. దానిలో ఫ్లై యాష్ (బూడిద) పెట్టి లైనింగ్ చేయడానికి పెట్టారు. అక్కడ ఒక ఇంజనీర్ అబ్జక్షన్ చేశారు. ఫ్లై యాష్ కాదు, సిమెంట్‌తో చేయాలని అన్నారు. మా ఇరిగేషన్ సెక్రటరి నావైపు చూస్తున్నారు. తక్షణమే, చీఫ్ ఇంజనీర్‌తో ట్రాన్స్‌ఫర్ చేయించారు. ఆయన ట్రిబ్యునల్‌కి వెళితే ఇది తప్పు అంటే, సెక్రటరికి ఆర్డర్ ఇచ్చారు. ఎవరయినా పనులు చేయాలంటే తప్పా? వారిని ట్రాన్స్‌ఫర్ చేశారు. ప్రభాకరరెడ్డి ...

( అంతరాయం )

సరే, సరే, పేరు చెప్పను. మా దగ్గర మహబూబ్‌నగర్‌లో ఒక చీఫ్ ఇంజనీర్ ఉన్నారు. అప్పటి శెక్రటరి, హరీష్‌కుమార్, ఆయన తప్పు పనులు చేశారని సస్పెండ్ చేయమని ముఖ్యమంత్రి వద్దకు వెళితే, మా జిల్లాకు ఆయనను రు.6,000 కోట్ల పనులకు అధికారిగా వారిని అప్పగించారు. వారు బిహెచ్‌ఇఎల్ మోటార్స్‌కి బదులు అసెంబుల్డ్‌వి పెట్టించారు. ఈ రోజు రు.6,000 కోట్లు సరిపోదు. ఏదయితే జయప్రకాష్ కంపెనీ ఉందో , ఢిల్లీ నుండి కంట్రాక్టర్లను తెచ్చారు. డిల్లీ పెద్దల హస్తం ఉంది వారికి 200 పర్సంటేజ్ ఎక్సెస్ టెండర్ యాక్సెప్ట్ చేశారు.

( అంతరాయం )

అక్కడ నల్గొండ చీఫ్ ఇంజనీర్ ఒప్పుకోలేదు. ఈ రోజు పైసలు వసూలు చేస్తూ ఉంటే, ఇప్పుడు మా మహబూబ్‌నగర్ చీఫ్ ఇంజనీర్‌కి నల్గొండ ప్రాజెక్ట్‌ని అప్పచెప్పారు. ఇంత పెద్ద కన్నులు. ఎంత పెద్దగా ఈ ముఖ్యమంత్రి పరిపాలన సాగుతోందో అర్థం చేసుకోవాలి. ఈ విషయాన్ని తమద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, మీరు మాట్లాడడానికి అనుమతి ఇచ్చారు. వారు అన్నీ రిపీట్ చేస్తున్నారు. అలా రిపీట్ చేయకూడదు. అయినా కూడా తమరు ఏమీ చేయలేరు. ఆయన అలాగే మాట్లాడుతూ ఉంటారు. రెండవ విషయం, ఎంత పెద్ద పచ్చి అసత్యం అంటే, ఎక్సైజ్ డ్యూటీ, సెంట్రల్ కస్టమ్ డ్యూటీ ఈ ప్రభుత్వం దోచిందని అంటున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కస్టమ్స్, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్‌కి వ్రాసారు. " Whether irrigation projects are exempted from the customs duty? " వారు చాలా క్లారిఫై చేసిన తరువాత కలెక్టర్‌గారు కస్టమ్స్ డిపార్ట్‌మెంట్, మద్రాస్‌కి లెటర్ ఇచ్చారు. డ్యూటీ లేని వాటి మీద డ్యూటీ ఉన్నట్లుగా ఆరోపణ చేసినట్లయితే 1986లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ ఉత్తర్వులో దానికి 2004లో వివరణ ఇచ్చారు. ఈ ప్రభుత్వం ఏదో డ్యూటీ ఆక్సెప్ట్ చేయడానికి కాంట్రాక్టర్స్‌కి ఇచ్చారనే అపవాదు వేసి పబ్బం గడుపుకునే విధంగా చేస్తున్నారు. ఒక మాట అబద్ధం చెబుతున్నారని చెప్పిన తరువాత రెండు సార్లు, మూడు సార్లు, నాలుగు సార్లు చెబుతున్నారు. ఫ్లై యాష్ గురించి అన్నారు. అది వాడడం లేదని ప్రభుత్వం చాలా స్పష్టంగా ఇంతకుముందు క్లారిఫై చేసింది. అసెంబ్లీలో సమాధానం చెప్పాము. ఈరకంగా ఎన్నో సార్లు చెప్పినా మళ్లీ అదే చెబుతూ ప్రభుత్వం చేసిందని ఒకటికి నాలుగు సార్లు చెబితే జనం నమ్ముతారేమో అనుకుంటారుకానీ, జనం నమ్మే పరిస్థితి లేదు. వారిది వృధా ప్రయాస.

**మ.2.50**

డా.ఎన్ జనార్ధన రెడ్డి: అధ్యక్షా, నేను కాగితాలు పంపిస్తాను కావాలంటే ఒకసారి what is his explanation అనేది మంత్రి గారిని చూసుకోమనండి. డైరెక్ట్‌గా నది నుండి కొట్టే వాటర్‌కి ఎగ్జెంప్షన్ వుందా? ఇదేదో తప్పు చేసిన వారు మేం పతివ్రతలమన్నట్లు మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. ఇవ్వాళ నేను ఒకటే అడుగుతున్నాను. మీరు desalination గాని, demineralisation కాని, recycling గాని water purify గాని చేశారా? నేరుగా make to fit for industrial and agricultural use అని వుంది. దానిని మీరేమి అయినా ప్రాసెస్ చేశారా చెప్పాలి. మీరు చెప్పింది ప్రజలు వింటారనుకుంటే తప్పు. మేము కేంద్ర ప్రభుత్వం సమ్మతి కూడా తీసుకుంటాము. కేంద్ర ఫైనాన్స్ మినిస్టర్ గారికి కచ్చితంగా రాస్తాము. ఇవ్వాళ ఈ ఇరిగేషన్ సెక్రటరీకి వున్నంత ఇంటరెస్ట్ ఎవ్వరికీ లేదు కాంట్రాక్టర్లకు దోచిపెట్టడానికి మేముకూడా చూస్తునే వున్నాము.

(శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారి నుంచి అభ్యంతరాలు)

మేడమ్, నేనేమైనా తప్పు మాట్లాడానా? మొత్తం అసత్యాలు చెప్పి వీళ్లు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వీళ్ల దగ్గర ఐదు కాపీలు తప్పకుండా వుండాలనేది తప్పా? సంబంధిత ఫైళ్లు లోకాయుక్త దగ్గరున్నాయి కాబట్టి మీ వీళ్ల దగ్గర కాపీలు లేవంటున్నారు. మరి ఏ ఆధారంతో వీళ్లు కాంట్రాక్టర్లకు పేమెంటు చేస్తున్నారు? కాపీలు లేవని చెబుతూ ఈ సభలో వున్న 295 మంది శాసనసభ్యులనూ తప్పుదోవ పట్టిస్తున్నారు. ఐదు కాపీలుండాలని డాకుమెంట్స్ చట్టమే చెబుతున్నది. ఆ కాపీ లు PAO దగ్గర లేవా?, EE దగ్గర లేవా?, CE దగ్గర లేవా? CE,CDO దగ్గర లేవా? అసెంబ్లీ సమావేశాలు జరిగేటప్పుడు ఇవ్వమని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అడిగితే కూడా ఇవ్వరా? రెండుమూడు నెలలు పడుతుందని చెబుతారా? ఇవ్వకుంటే మా తడాఖా చూపిస్తాము. అవి ఇవ్వకుంటే మీకు ఒక్క నిమిషం కూడా అధికారంలో కూర్చునే అర్హత లేదు.

మేడమ్ స్పీకర్, ఈ రోజు ఇరిగేషన్ రంగంలో ఇంతపెద్దయెత్తున అవినీతి జరుగుతూ వుంటేఈ అప్రాప్రియేషన్ బిల్లును ఏవిధంగా సమర్థించమంటారు? ఇవ్వాళ కాకపోయినా రేపైనా మమ్మల్ని ఆపలేరు. రేపు మరిన్ని సాక్ష్యాధారాలతో ఈ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానంపై జరిగే చర్చ సందర్భంగా మొత్తం డాకుమెంటరీ ఎవిడెన్స్‌తో, డాకుమెంటరీ ప్రూఫ్స్‌తో వస్తాము. సరే, మీరు అవినీతికి ఓటేస్తే మీరు గెలవొచ్చు. మా అవిశ్వాస తీర్మానం వీగిపోవచ్చు. కాని మీకు అంతరాత్మ వుంటే, నీతిమంతులైతే, మీకు ఆలోచనా శక్తి వుంటే మమ్మల్ని బలపరుస్తారు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః నేరుగా మాట్లాడుతుంటే కాంప్లికేషన్ అవుతుంది. నేరుగా మాట్లాడుకోకండి ......

డా.ఎన్.జనార్థన రెడ్డిః మేడమ్‌స్పీకర్, ఇక మైనింగ్ విషయానికి వస్తే ఓబులాపురం మైనింగ్ కంపెనీలో అక్రమ మైనింగ్ జరుగుతోందని మేం అన్ని పక్షాల శాసనసభ్యులం 21వ తేది జూలై 2007న వెళ్లినప్పుడు గాలి జనార్థన రెడ్డి గారి ఓబులాపురం మైనింగ్ కంపెనీ అప్పటికే కాలపరిమితి దాటిపోయినా మైనింగ్ చేస్తున్నది. గౌరవ మైనింగ్‌మంత్రి గారికి నేను మనవి చేస్తున్నాను. అమ్మా, అన్ని పార్టీలకు చెందిన శాసనసభ్యులం అక్కడికి పోతే మమ్మల్ని పోలీసులు అడ్డుకున్నారు. మా మీద దౌర్జన్యం చేశారు. మా మీద పెద్ద పోలీస్ ఫోర్సు పెట్టారు. మేము పోయింది కేవలం పది పన్నెండు మంది శాసనసభ్యులం. మమ్మల్నందర్నీ అడ్డుకున్నారు. కాని అక్కడ అవినీతితో అక్రమంగా చేస్తున్న మైనింగ్‌కు పోలీసు సహారా పెట్టారు. ఇంతకంటే దుర్మార్గమైనది ఇంకొకటి వుంటుందా?

చిన్నారెడ్డీ, నిన్న నీవు ఇచ్చిన అప్లికేషన్ మహబూబ్‌నగర్ డిస్ట్రిక్ట్ అడిషనల్ సెషన్స్ కోర్టులో రిజెక్ట్ అయ్యింది. నా తరఫున మాట్లాడుతున్న వకీలుపై నీ రెకెమెండేషన్‌తో జీవోలు తెచ్చారు. రేపు ఈ కేసు అయిన తరువాత నీ సంగతి చెబుతాను.

(డా.జి.చిన్నారెడ్డి గారి నుంచి అభ్యంతరం)

మేడమ్ స్పీకర్, ఆయనను రన్నింగ్ కామెంటరీ ఆపమనండి...... మేడమ్‌స్పీకర్, నేను మీ ద్వారా గౌరవ మైనింగ్ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మినరల్ కన్సెషన్ రూల్స్, 1960 ఆధారం చేసుకొని వీళ్లు 202 జీవో తెచ్చారు. మైన్స్ అండ్ మినరల్ డెవలప్‌మెంట్ రెగులేషన్ యాక్ట్, 1957 దానికి మదర్ యాక్ట్. దాని ప్రకారం రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో పర్మిషన్ ఇవ్వడానికి చట్టంలో ఎక్కడైనా వెసులుబాటు వుందా? ఏవిధంగా వారికి లీజ్ ఎక్స్‌టెండ్ చేశారో చూడండి. 202 జీవోకంటే అంతకుముందున్న జీవో 80లో చాలా క్లియర్‌గా చెప్పారు.

ట్రాన్స్‌ఫర్ ఆఫ్ మైనింగ్ 14.12.1984లో ఇచ్చినప్పుడు ఇది కేవలం 13.12.2004 వరకు మాత్రమే చెల్లుతుందని, తరువాత చెల్లదని ఇచ్చారు. 1984 నుంచి ఎవరైతే కాంట్రాక్టర్స్ వున్నారో ఆ మైనింగ్ ఓనర్స్ మూడు సార్లు హైకోర్టుకు పోయి ఆర్డర్స్ తీసుకొని, బెంచ్‌కు పోయి ఆర్డర్స్ తీసుకొని వాళ్లు మైనింగ్ చేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మళ్లీ వారేం చేశారంటే 202 జీవోలో మళ్లీ the request of M/s. Obulapurm Mining Company Private Limited on par with certain precedents has been considered అని చెప్పి ఆల్‌రెడీ మైనింగ్ చేసి వున్న ఈ కంపెనీకి మళ్లీ 2017 వరకు ఇచ్చారు. ఇవ్వాళ గుడ్డిగా ఎట్లా ఇస్తారని నేను మంత్రి గారిని అడుగుతున్నాను. ఆవిధంగా 152 జీవో ఐదవసెక్షన్ ఎమ్ఎమ్‌డిఆర్ యాక్ట్ ప్రకారం గతంలో పనిచేసి వుంటే వాటిని అలాట్ చేయవచ్చును. కొత్త లీజ్‌కి పర్మిషన్ ఇవ్వాలంటే రీగ్రాంట్ నోటిఫైడ్ ఏరియా వేరే చోట వుంటే ఇవ్వాలి. వారు నోటిఫై చేసిన ఏరియా ఎక్కడుందో ఒక్కసారి మంత్రి గారు సమాచారం తెప్పించుకొని చూడాలని కోరుతున్నాను. మేం కొంతమంది శాసనసభ్యులం అక్కడికి వెళ్లిచూసినప్పుడు ఒక్క చోట కూడా బౌండరీస్ లేవు. పిల్లర్స్ లేవు.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీ కాటసాని రామభూపాల్ రెడ్డి గారు మాట్లాడడానికి ప్రయత్నించసాగారు)

మేడమ్ స్పీకర్, ఇది నేను కాదు చెబుతున్నది....... ఆ మైనింగ్‌కంపెనీ పక్కనున్న మోడీ మైనింగ్ కంపెనీ వాళ్లు సదరు ఓబులాపురం మైనింగ్ కంపెనీ వారు తమ ఏరియాలోని 14 ఎకరాల్లో మైనింగ్ చేస్తున్నారని హైకోర్టులో ఒక పిటిషన్ వేస్తే హైకోర్టు జడ్జ్ గారు ఆ విషయాన్ని పరిశీలించమని డిస్ట్రిక్ట్ జడ్జ్‌ను అక్కడికి పంపించినప్పుడు ఆ డిస్ట్రిక్ట్ జడ్జ్‌గారు అక్కడ బౌండరీస్, పిల్లర్స్ లేవని చెప్పారు.

మ.3.00

No boundaries are fixed, cement pillars లేవు. sketch enclose చేయలేదు. ఏ ప్రొసీజర్ ఫాలో కాలేదని మనవి చేస్తున్నాను. అక్కడ సుగాలమ్మ టెంపుల్ అని ఒక టెంపుల్ వుండాలి. ఓయంసి వాళ్ల చరిత్ర ఎలా వుందంటే – మేము వెళ్లినపుడు ఏమి చెప్పారంటే, అ టెంపుల్ మా ఏరియాలో లేదని చెప్పారు. ఆరోజు మా వెంట వచ్చిన గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను . కర్ణాటక హైకోర్టులో ఒక అఫిడవిట్ ఇచ్చారు, ఆ టెంపుల్ నేను ఆపరేట్ చేస్తున్నటువంటి మైనింగ్ ఏరియాలో , ఆంధ్రప్రదేశ్ బోర్డర్‌లో వుందని అఫిడవిట్ ఇచ్చారు. మమ్ములను ఈ రకంగా అక్కడ వుండే అధికారులు తప్పుదోవ పట్టించారు . యాక్చ్యువల్ వీళ్లు చేయవలసింది 259 ఎకరాలుంటే, దాదాపు కొన్ని వందల ఎకరాలలో వాళ్లు మైనింగ్ చేస్తున్నారు. లక్షల టన్నులు చేస్తున్నారు. మనకు వాళ్లు రూ. 17 నుంచి 20 లు కడుతుంటే, ఈరోజు రూ. 3500 నుంచి రూ. 5000 వరకు ధర పెరిగింది స్టీలుకు . మనకు ఇచ్చే రాయల్టీ మాగ్జిమమ్ రూ. 27లు, వాళ్లు వసూలు చేస్తున్నది దాదాపు రూ. 5వేల వరకుంది. ఈరోజు రైల్వే వ్యాగన్లలో డైరెక్టుగా పంపస్తున్నారు వీళ్లు, ఎవరూ చెక్ చేయడం లేదు. ఎంత క్వాంటిటీ డ్రా చేస్తున్నారో చూడడం లేదు. ఈరోజు టోటల్‌గా ఎక్సెస్‌గా తోడేస్తున్నారు, ఒక సంవత్సరంలో తోడవలసిన మైనింగ్‌ను ఒక్క నెలల్లోనే తోడేస్తున్నారు. ఒకసారి మంత్రిగారు నిజాయితీతో రికార్డులు పరిశీలిస్తే, ఎంత అవినీతి జరుగుతోందో బయట పడుతుంది. ఆరోజు కూడా చెప్పారు,ఈరోజు మళ్లీ రోశయ్యగారికి సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నా ను. ఈరోజు మైనింగ్‌కు సంబంధించి రూ. 17, 20 లు తీసుకునే బదులు, అంత డబ్బు అక్కడ పోతున్నపుడు, ఆ డబ్బు మన ఖజానాకు వస్తే, ప్రభుత్వ సంస్థలచే మైనింగ్ చేయించబడితే, ఈ క్షురకులు, రజకుల మీద పన్నులు వేయనవసరం లేదు. స్కాలర్‌షిప్పుల కోసం పేద విద్యార్థులను లాఠీ దెబ్బలు తినిపించనవసరం లేదు, చేతి వృత్తుల వారి ఇబ్బందు

లను తొలగించవచ్చు ఈ డబ్బును ఎలాట్ చేస్తే . ఫైనాన్స్ మినిస్టర్ రోశయ్యగారికి మనవి చేస్తున్నాను, తక్ష ణమే వీటన్నింటినీ రద్దు చేయండి, ఐరన్ ఓర్ ఎక్కడైనా ఉండనీ, రద్దు చేసి మన రాష్ట్ర ప్రజల ఉపయోగం కోసం, అనంతపురం జిల్లా ప్రజల ఉపయోగకోసం మిరు చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. ఎక్కడ మిన రల్స్ వున్నా అక్కడ ఇష్టారాజ్యంగా తోడుతున్నారు. వారికి బౌండరీస్ లేవు. ఎక్కడ మైనింగ్ వుంటే అక్కడ తోడుతున్నారు. అది 827 ఎకరాలభూమి . వాళ్లు చేయవలసింది కేవలం ఒకటి 64 ఎకరాలు, రెండు, 90 ఎకరాలలో . కాని మొత్తం 827 ఎకరాలలో ఎక్కడ మైనింగ్ వుంటే అక్కడ తోడుతున్నారు. కావున దయ చేసి మైనింగును కాపాడాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ప్రజాధనం కాపాడండి, ఈ లూటీని ఆపమని కోరుతున్నాను.

ఇక చీమకుర్తి విషయానికి వస్తే, మీకు తెలియంది ఏముంది మేడమ్ . గతంలో గ్లోబల్ టెండర్లు పిలిచి నపుడు మిడ్‌వెస్ట్ వాళ్లు క్యూబిక్ మీటరుకు రూ. 44900 ల లెక్కన టెండర్ వేశారు. వాళ్లు హైకోర్టుకు వెళ్లి ఓడిపోయారు. సుప్రీంకోర్టుకు పోతే, ఆ కోర్టులో కేసు ఉండగానే, ప్రభుత్వం outside settlement చేసు కుంది రోశయ్యగారి ఖజానా నింపుదామని. Outside settlement చేసుకుని క్యూబిక్ మీటరుకు రూ. 44900 ల లెక్కన దాదాపు రూ. 9వేల కోట్లు దీని ద్వారా ....

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : ఒక పది నిముషాలలో ముగించండి జనార్ధన్‌రెడ్డిగారూ.

డాక్టర్ యన్. జనార్ధన్ రెడ్డి : ఒక గంటలో పూర్తి చేస్తాను మేడమ్ .

శ్రీ కె. రోశయ్య : దయచేసి total time available at out disposal గురించి ఆలోచించండి. మెయిన్ అపోజిషన్‌గా ధర్మంగా మీకు కావలసిన సమయం తీసుకోండి. మిగిలిన వారిని కూడా మాట్లాడనీ యండి. రూలింగ్ పార్టీ నుంచి కూడా కొంతమంది మాట్లాడుతారు. Appropriation Bill మీద appropriate గా మాట్లాడే వాళ్లుంటే మాట్లాడడానికి అవకాశం వుండాలి . మొత్తం మీరే తీసుకుంటే ఎలా? సమయం చాలకపోవడం ఏమిటి? రెండు రోజుల్లో కావలసినంత మాట్లాడవచ్చు మీరు.

డాక్టర్ యన్. జనార్ధన్ రెడ్డి : వీళ్లు ఇప్పుడే బిల్లును పాస్ చేసుకుని పోవాలని అనుకుంటున్నారు. నా అమూల్య సలహాలు కూడా రోశయ్యగారికి ఇవ్వాలి కదా మేడమ్ ! ఖజానాను నింపుకోవాలనే చెబుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : జనార్ధన్‌రెడ్డిగారూ, మీరు రాష్ట్ర ఖజానాకు నాలుగు రూపాయలు వచ్చే మాటలు చెబుతున్నామని అంటున్నారు, నాకు అంతగా అర్థం కాదు. దయచేసి ఒక చిన్న నోటు రూపంలో పంపిస్తే, I will ever be thankful to you. మీరు పరిపాలన చేసే కాలంలో ఇలా ఖజానా నింపు కోవడం కోసం ఆలో చించలేదా, ఆలోచించి వదలేశారా?

డాక్టర్ యన్. జనార్ధన్ రెడ్డి : టన్ను మూడు వందలున్న మైన్‌ఈరోజు రూ. 4వేలు, 5వేలు అయింది రోశయ్యగారూ. వచ్చే రాయల్టీ మాత్రం పెరగలేదు రోశయ్యగారూ . దాన్ని ఒకసారి పరిశీలించవలసిందిగా సవి నయంగా మనవి చేస్తున్నాను. నేనేమీ చెడ్డగా చెప్పలేదే . మీరన్నట్లు నేను మీతో పర్సనల్‌గా వచ్చి మాట్లాడ తాను. ప్రజలు కూడా మాట్లాడతారు మీతో, ఇప్పుడు కాకపోతే ఎన్నికలపుడు . ఇక అరకులోయలో బాక్సైట్

వెలికి తీసే విషయం . " Government is not Tribal " అని సుప్రీంకోర్టు రూలింగ్స్ వున్నాయి. దీన్ని అడ్డం పెట్టుకుని , గవర్నమెంటు పేరు చెప్పుకుని, మొత్తం ఎంతమంది agitate చేస్తున్నా, ప్రభుత్వం బాక్సైట్ మైనింగ్ చేస్తోంది. అక్కడ 20 వేల మంది జను అయితే మేము వెళ్లి మాట్లాడి వచ్చాం . అక్కడ బాక్సైట్ వెలికి తీయడం మూలంగా అక్కడ వుండే పర్యావరణం పూర్తిగా దెబ్బతిని ఒక్క మొక్క కూడా మొలవని పరి స్థితి వస్తుంది. స్విట్జర్లాండుకు చెందిన ఒక కంపెనీకి ఇసుక నుండి ఇల్మనైట్ అనే ఖరీదైన ఖనిజాన్ని వెలికి తీయడానికి బీచ్ స్యాండును ఇచ్చేస్తున్నారు. అదే విధంగా వి.వి. మినరల్ ప్రైవేట్ లిమిటెడ్, జింపెక్స్ లిమి టెడ్ , రఘురామ్ సిమెంట్స్, బ్రహ్మణి స్టీల్‌కు సంబంధించి ఏమి జీఓలు ఇచ్చారండీ, 151, 152 జీఓ లు గానీ, ఇక్కడ స్టీలు ఫ్యాక్టరీ పెడుతున్నారు, దానికి మైనింగ్ కావాలని చెప్పి మీరు జీఓలు ఇచ్చారు. మంత్రి గారూ ఆలోచించండి. ఈరోజు అదంతా ఎక్స్‌పోర్టు చేస్తున్నారు బయటకు . అక్కడ స్టీలు ఫ్యాక్టరీ వస్తుందో లేదో తెలియదు గానీ ఆలోపల ఇనుప ఖనిజం దొరకదు. విశాఖపట్నంలో వున్న గవర్నమెంటు సంస్థ విశాఖ స్టీల్స్ కు ఇనుప ఖనిజం కావాలంటే ఇవ్వడానికి మీకు చేతులు రావు గానీ గాలి జనార్ధన్‌రెడ్డికి ఇస్తున్నారు.

(అంతరాయం)

అప్పుడు ఒక బుల్లెట్ ప్రూఫ్ వ్యాన్ కూడా ఇచ్చారు, టివిలో చూశాను, ఏమైందో తెలియదు తర్వాత .
మ. 3.10

మేడం ఒక్కటి ఆలోచించండి. ముఖ్యమంత్రి గారి బంధువులకు సంబంధించి, వారి మిత్రులకు సంబంధించి నలభై వేల కోట్ల రూపాయలతో, యాభై వేల కోట్ల రూపాయలతో ఈ రఘురాం సిమెంట్స్, బ్రహ్మణి స్టీల్స్ వంటి ఫ్యాక్టరీలు వస్తున్నాయి. ఈ ఫ్యాక్టరీలు ఎక్కడ నుండి వస్తున్నాయి? ఇక్కడున్న ఓర్‌ను తరలించేస్తే మనకు ఏమీ ఉండదు. ఈరోజు స్టీల్ ధర టన్ను అరవై వేల రూపాయలు పలుకుతుంది. సామాన్యుడు ఇల్లు కట్టుకోలేకపోతున్నాడు. జిందాల్ కంపెనీ కూడా ఉంది. రస్ అల్ ఖైమా అనే ఆయన గిరిజనులను ఖైమా చేసేస్తున్నాడు. గిరిజనులను ఖైమా చేసేంతవరకూ ఈయన వెళ్లేటట్లు లేడు. అక్కడ వెంటనే దీనిని ఆపాలని, పర్యావరణాన్ని కాపాడాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పి.సబిత : అధ్యక్షా, ఓబుళాపురం మైనింగ్ ఫ్యాక్టరీ గురించి, గెలాక్సీ గ్రైనెట్స్ గురించి, బాక్సైట్ త్రవ్వకాల గురించి, సిమెంట్ కంపెనీల గురించి వారు మాట్లాడారు. వాళ్లు 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. మినరల్ అంతా భూమిలోనే ఉంది. ఆరోజు రాష్ట్రప్రజలు వీళ్లకు అబ్జక్షన్ చెప్పారా? కరెక్ట్‌గా ప్లాన్ ప్రకారం చేసి ఉండొచ్చు కదా. బాక్సైట్ గురించి మాట్లాడారు. బాక్సైట్ గురించి ఒక రోజంతా అసెంబ్లీలో చర్చించాము. ఏ.పి.యం.డి.సి ద్వారా చేస్తున్నామని ఆరోజు క్లియర్‌గా చెప్పాము. వీళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేశారు? గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులకి ఇవ్వొచ్చని చట్టాన్ని కూడా సవరించడానికి ప్రయత్నం చేశారు. అసలు వీళ్లకు బాక్సైట్ కంపెనీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. మేము చట్టాన్ని గౌరవించి, గిరిజనులకు లబ్ధి చేకూరేటట్లు బాక్సైట్ కంపెనీలను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుంటే దానిని తప్పు పడుతున్నారు. ఒబుళాపురం గురించి చెప్పారు. ఓబుళాపురానికి సంబంధించి గాలి జనార్ధనరెడ్డి గారికి మైనింగ్ లీజు ఇచ్చింది ఎవరు? వాళ్లు కాదా? ఎప్పుడు ఇచ్చారనే విషయాన్ని కూడా ఈ అసెంబ్లీలో చాలా సార్లు మాట్లాడాము.

వారు ఇంకొక విషయం చెప్పారు. మైనింగ్ లీజ్ గురించి చెప్పారు. మైనింగ్ రూల్స్ ఉన్నాయి. రూల్ నెం. 31 (2) ప్రకారం, లీజు కాలపరిమితి, లీజు మంజూరు చేసిన తేదీ నుండి కాకుండా అగ్రిమెంట్ చేసుకున్న తేదీ నుండి పరిగణనలోకి తీసుకోవాలని చట్టం ఉంది. ఆ రోజు గాలి జనార్థన రెడ్డి గారికి వాళ్లు ఇచ్చారు. గాలి జనార్థన రెడ్డి వాళ్లకు దగ్గర కాబట్టి వాళ్లు ఇచ్చారా? ఈ విధంగా వారు ఆరోపణలు చెయ్యడం భావ్యం కాదు. గాలి జనార్థన రెడ్డి గారికి ఇచ్చినప్పుడు, ఆ రోజు ఎందుకు స్టీల్ ఇండస్ట్రీని పెట్టలేదు? ఆరోజు రాష్ట్రప్రజలకు స్టీల్ అవసరం లేదా? విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఒకటే ఉందని అనుకున్నాప్పుడు, ఆ రోజు ఇంకో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టాలని వారికి ఆలోచన రాలేదా? ఈరోజు రాజశేఖర రెడ్డి గారు ఆలోచని చేసి, ఇంకొక వెనుకబడిన ప్రాంతంలో ఈ ఉక్కు ఫ్యాక్టరీ పెట్టాలని వారు ఆలోచించారు, ఆ ప్రకారం జరుగుతుంది.

అధ్యక్షా, గెలాక్సీ గ్రెనైట్స్ గురించి మాట్లాడారు. గెలాక్సీ గ్రెనైట్స్‌కి సంబంధించి టెండర్స్ పిలిచి ఎందుకు వాళ్లు క్యాన్సిల్ చేశారు? లాభం వస్తుందని అనుకున్నప్పుడు, రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుందని అనుకున్నప్పుడు ఎందుకు క్యాన్సిల్ చెయ్యాలి? తప్పంతా వాళ్లు చేసి ఈ ప్రభుత్వం తప్పు చేసిందని మాట్లాడుతున్నారు. వీళ్ల స్టాండ్ ఏమిటో చెప్పమనండి. 2002 సంవత్సరంలో టెండర్స్ క్యాన్సిల్ చేశారు. రికార్డ్స్ ఉన్నాయి. తెలుగుదేశం పార్టీకి ఈ మైనింగ్ గురించి ఏమి మాట్లాడాలో అర్థం కాక, ఈ ప్రభుత్వం పై అపవాదు వేస్తున్నారు.

అధ్యక్షా, బీచ్ సాండ్ గురించి మాట్లాడారు. ఆరోజు రాష్ట్రంలో బీచ్ సాండ్ లేదా? అప్పుడూ మినరల్ ఉంది, అది ఏ విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధికి ఉపయోగపడుతుందనే ఆలోచన చెయ్యలేదు. మేము ప్రయత్నం చేస్తుంటే అందులో ఏదో ఉంది, ఇందులో ఏదో ఉందని మాట్లాడుతున్నారు. మైనింగ్ రూల్ ప్రకారం, ఫస్ట్ ఎవరు అప్లికేషన్ పెట్టుకుంటే వారికి ఇస్తాము. సరే, ఓబుళాపురం ఐరెన్ ఓర్ గురించి మాట్లాడారు. ఈ పక్క త్రవ్వుతున్నారు, ఆ పక్క త్రవ్వుతున్నారు అని మాట్లాడారు. అక్కడకు అఖిలపక్షాన్ని పంపించడం జరిగింది. వీళ్లేమో ఆరోజు మధ్యలోనే వచ్చేసారు. వెనక్కి వచ్చారు. అఖిలపక్షం వాళ్లందరూ వెళ్లి చూసారు.

అధ్యక్షా, రఘురాం సిమెంట్స్ గురించి మాట్లాడారు. ఆ విషయంలో రిటైర్డ్ జడ్జి చేత ఎంక్వయిరీ చేయించిన ఘనత మా ముఖ్యమంత్రి గారిది. సిమెంట్ కంపెనీల గురించి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న 9 సంవత్సరాలలో 122 సిమెంట్ కంపెనీలకు పర్మిషన్ ఇచ్చారు. అప్పుడు మేము తప్పు పట్టలేదు. రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది, సిమెంట్ ఫ్యాక్టరీలు వస్తాయని మేము అనుకున్నాము. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత ఆరు కంపెనీలకు పర్మిషన్ ఇచ్చాము. అధ్యక్షా, మినరల్‌ను బేరీజు వేద్దాము. 22 సిమెంట్ కంపెనీలకిచ్చిన మినరల్ ఎన్ని కోట్లు అవుతుంది, 6 కంపెనీలకిచ్చింది ఎంత అవుతుందో చూద్దాము. మైనింగ్ రూల్స్ ప్రకారం, ఎవరు ఫస్ట్ అప్లికేషన్ పెట్టుకుంటే వాళ్లకు ఇస్తాము. ఎవరైనా ఫ్యాక్టరీలు పెడతామంటే ఎంకరేజ్ చెయ్యాలి. 122 కంపెనీలకు సంబంధించి అవినీతి ఉంది, చంద్రబాబు నాయుడు తినేస్తున్నాడు అని మేము అనుకోలేదు. ఈ విధంగా మాట్లాడితే రాష్ట్రప్రజలు క్షమించరు. ఐరెన్ ఓర్ రేట్ చాలా తక్కువగా ఉందని చెప్పారు. ఐరెన్ ఓర్ రేట్స్ ఫిక్స్ చేసేది కేంద్రప్రభుత్వం. ఇది రాష్ట్రప్రభుత్వం చేతిలో లేదు. కర్నాటకలో, ఆంధ్రప్రదేశ్‌లో ఈ విధంగా అన్ని రాష్ట్రాలలో ఒకే రేట్ ఉంటుంది. రేట్ పెరిగింది, లాభం వస్తుంది, రాష్ట్రం దోచిపెడుతుందని మాట్లాడడం భావ్యం కాదు.

అధ్యక్షా, నాకు ఒకటి అర్థం కాలేదు. మైనింగ్ రూల్స్ ప్రకారం ఎవరు ఫస్ట్ అప్లికేషన్ పెడితే వాళ్లకు ఛాన్స్ ఇస్తామని, ఓబుళాపురంలో ఆ విధంగా ఇచ్చాము. మీరు చాలా తప్పు చేశారు, APMDC కి ఇచ్చి ఉంటే కోట్ల రూపాయలు వచ్చేవి, మీరు తప్పు చేశారని వాళ్లు అన్నారు. సరే, బాక్సైట్ త్రవ్వకాలు APMDCకి ఇచ్చాము. లేదు, లేదు ఇందులో కూడా పొరపాటు చేశారు, ఎవరికోసమో చేస్తున్నారు, గ్లోబల్ టెండర్స్ పిలిచి ఉంటే బాగుండేదని అన్నారు. సరే, గెలాక్సీ గ్రనైట్స్ విషయంలో గ్లోబర్స్ టెండర్స్ పిలిచాము. అందులో కూడా తప్పు వెతుకుతున్నారు అధ్యక్షా. అసలు వీళ్ల స్టాండ్ ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ప్రభుత్వాన్ని ఎలా తప్పు పట్టాలా అని వీళ్ల ఆలోచన. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మైనింగ్ సెక్టార్ ద్వారా అరవై వేల కోట్ల రూపాయల పెట్టుబడిన సాధించామంటే ఆ ఘనత రాజశేఖరరెడ్డి గారికి దక్కుతుంది. దీని వల్ల ఎంతో మందికి ఉపాధి దొరకడానికి అవకాశం ఉంది. ఒక ప్రణాళిక ప్రకారం మైనింగ్ సెక్టార్ ద్వారా పెట్టుబడులను తీసుకువచ్చే దిశగా ఆలోచిస్తున్న, రాష్ట్ర అభివృద్ధికి పాల్పడుతున్న రాజశేఖరరెడ్డి గారికి మంచి సలహాలు ఇవ్వమని కోరుతున్నాను. ఊరికే ఏదో ఒక అపవాదు వెయ్యడం మంచిది కాదు. చెప్పిందే పది సార్లు చెబితే ప్రజలు నమ్ముతారని అనుకొంటున్నారు. ప్రజలు ఛీ కొడతారు. ఒక సారి క్లారిఫై చేస్తాము, రెండు సార్లు క్లారిఫై చేస్తాము. చెప్పిందే పదే పదే చెబుతుంటే నమ్మడానికి రాష్ట్ర ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరని తెలుపుతున్నాను.

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి : అధ్యక్షా, నేను ఓబుళాపురం వెళ్లాను. అక్కడ ప్రతీ అడుగు పరిశీలించాను. సుగాలమ్మ టెంపుల్ ఎక్కడ ఉందని అడిగాను. నేను సిద్ధాపురం వెళ్లాను. నేను రికార్డ్స్ అడిగాను. కింద అడిగితే పైన ఇస్తామన్నారు. పైన అడిగితే గెస్ట్ హౌస్‌లో ఇస్తామన్నారు. గెస్ట్ హౌస్‌లో అడిగితే అనంతపూర్‌లో ఇస్తామన్నారు. అనంతపూర్‌లో రికార్డ్స్ లేదు. అధికారులు, టోటల్ ఏరియాను లీజ్‌కు ఇచ్చామన్నారు. మేము నిలబడ్డ స్థలానికి సంబంధించి రామచంద్రారెడ్డి ఏ విధంగా అప్లై చేశాడు? నాలుగు హెక్టార్లు మిగిలిందని రామచంద్రారెడ్డి మళ్లీ అప్లై చేసిన విషయం వాస్తవమా కదా? మినరల్స్ గురించి మాకు అనుభవం లేదు. ముఖ్యమంత్రి గారికి అనుభవం ఉంది. స్టడీ చేసే యంత్రాంగం ఆయనకు ఉంది. మెట్రిక్ టన్ను ఓర్, మూడు వందల రూపాయలుంటే అది నాలుగు వేల రూపాయలైతే వాడికి లాభం వస్తుంది, మమ్మల్ని ఏమి చెయ్యమంటారని మంత్రి గారే అన్నారు. మీరు మూడు వేల రూపాయలు అయిన తరువాత ఇచ్చారు. దానిని ఎందుకు క్యాన్సిల్ చెయ్యలేదని అడుగుతున్నాను. గెలాక్సీ గ్రనైట్స్‌కి సంబంధించి సుప్రీంకోర్ట్‌లో కేసు విత్‌డ్రా చేసుకొని అవుట్‌సైడ్ ఎవరు సెటిల్ చేసుకోమన్నారు మంత్రి గారు? ఈ విధంగా చేసే అధికారం మీకుందా?
మ.3.20

దీనిలో అందరూ పూర్తిగా ఇన్‌వాల్వ్ అయి ఖనిజాన్ని దోపిడీ చేస్తున్నారు. నాలుగు మాటలు తీయగా ప్రజలకు చెబితే, చక్కగా చేస్తున్నామని ప్రజలు అనుకుంటారని మీరు అనుకుంటున్నారు. అది చాలా పొరపాటు. మీ దోపిడీని అందరూ చూస్తున్నారు. సుప్రీంకోర్టు కూడా Government is not Tribal, it is non-tribal అని చెప్పింది . అక్కడ మీరు బాక్సైట్‌ను తవ్వి గిరిజనులకు ద్రోహం చేస్తూ, వారిని నాశనం చేస్తున్నారు. రాహుల్ గాంధీ ఒరిస్సాలో ఏమి చెప్పారు? గిరిజనులను ఆదుకొంటామని, బాక్సైట్‌ను తవ్వనివ్వమని ఒరిస్సాలో చెప్పారు, విశాఖపట్నం వచ్చే సరికి ఏమైందో కానీ ఒక్క మాట చెప్పరు. రూల్స్ పాటించడంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఇలా ఉంది. అధ్యక్షా, ఇప్పటికి పదిహేను నిమిషాలు సమయం పూర్తయింది కావున నాకు నాలుగు గంటలవరకు సమయం ఇవ్వండి.

మేడం డిప్యూటీ స్పీకర్: నేను మూడున్నర వరకు అనుమతించాను. అయినా మీరు 3.45 వరకు మాట్లాడండి.

డా.నాగం జనార్ధనరెడ్డి: అధ్యక్షా, నాలుగు గంటలవరకు సమయం కేటాయించండి. నాదర్‌గుల్ భూములను 1959లో అప్పటి ముఖ్యమంత్రి బహుశా నీలం సంజీవరెడ్డిగారు అనుకుంటాను, వారు రాష్ట్రానికి సంపదను సమకూర్చాలనే ఉద్దేశంతో అప్పటి జాగీర్దారుకు వారసులు లేకపోతే 35 లక్షల రూపాయలను చెల్లించి భావి తరాలకోసం భూమి కొంటే, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ జాగీర్దారుకు వారసులు పుట్టుకొచ్చారు. నాదర్‌గుల్ గ్రామంలోని 800 ఎకరాల భూమిని, గ్రామంతో సహా బ్యాంకులో తాకట్టు పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానిది. ఈ భూముల వెనుక ఉన్నవారు ఎవరో చెప్పాలని నేను ఈ ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నాను. దీని వెనుక ఉన్న సలహాదారులెవరో బయటికి చెప్పండి. ఈ భూములను కాపాడండి, అక్కడి రైతులను కాపాడండి. ఆ భూములను ఎన్నో సంవత్సరాలనుంచి సాగుచేసుకుని అనుభవిస్తున్న రైతులను పారద్రోలే హక్కు ప్రభుత్వానికి ఎక్కడుంది? Out of the way వెళ్లి అలాట్‌మెంట్ ఎలా చేశారు?

భూముల గురించి ప్రస్తావన వచ్చిన ప్రతిసారీ ఐఎంజీ భరత్ ప్రస్తావన తీసుకొస్తారు. ఏ రియల్ ఎస్టేట్ సంస్థలకోసం ఆ భూమి ఇవ్వలేదు. ఈ రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేసేందుకు, క్రీడా ప్రాంగణాలను ఏర్పాటుచేసేందుకు, హాస్టల్ నిర్మించేందుకు, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా మన రాష్ట్ర యువతీ యువకులకు ప్రావీణ్యం కల్పించేందుకు అప్పుడు మేం అధికారంలో ఉన్నప్పుడు ఐఎంజీ భరత్‌కు భూమి కేటాయిస్తే, మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఆ భూమిని వెనక్కి తీసుకున్నారు. కానీ మీరు మాత్రం క్యాష్ అండ్ క్యారీ విధానాన్ని పాటిస్తున్నారు. ఆ విధంగా ఎలా ఇస్తున్నారు? మసాజ్ సెంటర్లకు, హిందూజా సంస్థలకు, రహేజాకు, ఫెర్రో అల్లాయ్‌డ్‌కు out of the way ఒక్కొక్క సంస్థకు 250 ఎకరాలు మామిడిపల్లిలో ఇచ్చారే, అప్పుడు మీ పార్టీ శాసనసభ్యులు ప్రశ్నించరు. ఈ రాష్ట్రంలో ఒక్క సెంటు భూమి కూడా లేకుండా ప్రభుత్వ భూములన్నీ అమ్మివేస్తుంటే అవన్నీ చూసి చివరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి కూడా ఇది రాజ్యాంగ ఉల్లంఘన, ప్రభుత్వ నేరమని చెప్పారు.

(ఆ వార్త రాసింది మీ పేపర్ అని వ్యాఖ్యానించారు)

మీ పేపర్ గురించి కూడా చెప్తాను. సర్కారే కబ్జాదారు అని అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగారు వ్యాఖ్యానించారంటే అది మీ పేపర్ అంటున్నారు. రాష్ట్ర హైకోర్టు కూడా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న భూకేటాయింపులను గమనిస్తున్నామని వ్యాఖ్యలు చేసింది. ఇవాళ ఈ రాష్ట్రంలో దేవాలయ భూములను, వక్ఫ్ భూములను, చర్చి భూములను కడకు ప్రభుత్వ భూములను కూడా వదలడంలేదు. ఎక్కడ భూమి కనిపిస్తే ఆ భూమి మనదిరా అని కాంగ్రెస్‌వారు దోచుకుంటున్నారు. పాపం కమ్యూనిస్టు పార్టీలవారు ఇంటి స్థలంకోసం యాభై, అరవై గజాల భూమి కోరుతుంటే వారిపై ముదిగొండలో కాల్పులు జరిపి ఏడుగురిని పొట్టన పెట్టుకున్నారు. రాష్ట్రంలోని భూములన్నీ కబ్జా చేస్తున్నారు. గాంధీ హాస్పిటల్ భూమి తొంభై ఎకరాలను ప్రైవేట్‌వారికి ఇచ్చారు. ఫ్యాబ్ సిటీ, సైన్స్ సిటీలకోసం రైతుల భూములను బలవంతంగా లాక్కొని ఇస్తున్నారు.

సెజ్‌లకోసం వ్యవసాయ భూములను సేకరించరాదని మీ పార్టీ అధినేత సోనియా గాంధీ, ప్రధానమంత్రి చెప్పినా కూడా ఈ ప్రభుత్వం లెక్కలోకి తీసుకోవడం లేదు. బడా భూకబ్జాదారు ప్రభుత్వం అయింది. నేను రంగారెడ్డి జిల్లామీదుగా వెళుతుంటాను. రంగారెడ్డి జిల్లాలో పులివెందుల వచ్చిన వారిని

చూస్తే ప్రజలు వణికిపోతున్నారు. వారు ఇంటి కోసం యాభై, అరవై గజాలు కొనుగోలు చేసి ఉంటే ఆ భూముల్ని కూడా లాగేస్తున్నారు. గతంలో బూర్గుల రామకృష్ణారావు, సంజీవరెడ్డి, ఎన్టీ రామారావు, చంద్రబాబు నాయుడు మీరు అనుకొంటున్నట్లు వారు అనుకొని భూములను అమ్మి ఉంటే ఇప్పుడు సెంటు ప్రభుత్వ భూమి అయినా ఉండేదా?

రోశయ్యగారు చెప్పిన దాంట్లో ఏమున్నదంటే భూముల్ని అమ్మి ఆదాయం చూపించారు. అలా చూపించడం చాలా విచిత్రంగా ఉంది. గ్రామాల్లో భూముల్ని అమ్ముకుంటే ఛీ, పో అంటారు, దివాళాకోరు అంటారు. అటువంటిది, రాష్ట్ర ప్రభుత్వమే భూముల్ని అమ్మి ఆదాయం చూపించే దుస్థితి ఈ ప్రభుత్వానికి దక్కింది. అసలు భూములను అమ్మవలసిన అవసరం ఏమొచ్చింది? ఖనిజ సంపదను సక్రమంగా వినియోగించుకుంటే ఈ విధంగా భూముల్ని అమ్మవలసిన అవసరం లేదు కదా! పేదవాడికి యాభై గజాలు ఇవ్వలేని ఈ ప్రభుత్వం మీవారికి వందల ఎకరాలు ఇస్తున్నారు.

మేడం డిప్యూటీ స్పీకర్: జనార్ధనరెడ్డిగారూ, తవ్వి తవ్వి బాగా ఆకలి అవుతున్నట్లు ఉంది.

డా.నాగం జనార్ధనరెడ్డి: అవును అధ్యక్షా, నేను డయాబెటిక్ పేషెంట్‌ను. మీరూ, నేనూ ఒకే హాస్టల్‌లో ఉంటాం. అందుకే నాలుగు గంటలవరకు మాట్లాడేందుకు అనుమతించమని కోరుతున్నాను.

మేడం డిప్యూటీ స్పీకర్: నాకూ ఆకలిగా ఉంది. మీరూ, నేనూ డాక్టర్లమే. ఇద్దరమూ డయాబెటిక్ పేషెంట్లం కావున తొందరగా ఉపన్యాసాన్ని ముగించండి.

డా.నాగం జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రాష్ట్రానికి ఎంతో మేలు చేశామని చెబుతున్నారు. ప్రకృతి కరుణించి వర్షం కురిసింది తప్ప మీరు రైతులకు ఏమి చేశారు? వ్యవసాయ శాఖామంత్రిగారు మాట్లాడితే వరుణుడు మా పార్టీలో చేరారని, వర్షాలు కురిశాయని అంటారు. వర్షాలు కురిశాయని చెప్పడం కాదు, మీరు ఏమి చేశారో చెప్పండి. గతంలో మేం ఎనిమిది గంటలపాటు ఉచిత విద్యుత్ ఇచ్చి ఒక్క గంట మాత్రమే ఛార్జ్ చేశాం. గతంలో విత్తనాల మీద యాభై శాతం సబ్సిడీ ఇచ్చాం. రైతుల పంటలకు మద్ధతు ధర కల్పించాం. అనంతపురంలాంటి కరవు జిల్లాలకు ఇన్‌పుట్ సబ్సిడీ విపరీతంగా ఇచ్చాం. అటువంటి సమయంలో రైతులకు వరుణుడు సహాయం చేసింది తప్ప మీ ప్రభుత్వం ఏమీ చేయలేదని రోశయ్యగారికి మరొకసారి చెబుతున్నాను.

మ.3.30

కాలు, చేయి కూడదీసుకొని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వలేక పోగా రైతులకు రుణాలు ఇవ్వొద్దని బ్యాంకులను ఆదేశించిన ఘన చరిత్ర మన ముఖ్యమంత్రిది. కరువు కాలంలో పంటలు పండక మనోధైర్యాన్ని కోల్పోయి రైతులు ఎవరన్నా ఆత్మహత్యలు చేసుకొంటే మనం అర్థం చేసుకోవచ్చు. మంచి వర్షాలు పడుతున్న ఈ సమయంలో కూడా ఈ ప్రభుత్వం నిర్వాకం వల్ల 4700 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. ఇంతకంటే సిగ్గుచేటైన విషయం ఏమన్నా ఉందా అని నేను అడుగుతున్నాను.

రైతులను ఎంత ముంచాలో అంత ఈ కాంగ్రెస్ నాయకులు ముంచుతున్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి వలన భూముల రేటు పెరిగి రైతులు కాస్త ఆనందపడే సమయంలో కాంగ్రెస్ నాయకుల కుంభకోణం వలన రాష్ట్రం అంతటా భూముల రేట్లు పడిపోయాయి. ఫ్యాబ్‌సిటీని నాశనం పట్టిచ్చారు. ఢిల్లీలో పెద్దది అనుకొని తీసుకు వస్తే ఒక మంచి ఏజెన్సీని చేయకుండా ....... సార్ నాలుగు గంటల వరకు మాట్లాడతాను.

మిస్టర్ స్పీకర్ : నేను అందుకే మాట్లాడేటప్పుడే అడిగాను. Time proportionate అనేది should I go by the...

(Interruption)

మీరు భీముడి పాత్ర పోషిస్తున్నారు. You have to complete now.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : వోక్స్‌వాగన్ విషయానికొస్తే ఎటు పోయింది సార్ ఆ ఫ్యాక్టరీ? ఎవరి ఘన కీర్తి సార్ ఇది? ఆ మంత్రి గారితో మాట్లాడదామంటే ఆయన భోజనానికి వెళ్లినట్లున్నారు. ఎలాక్ట్రానిక్ సిటీ పోయింది, సైన్సు సిటీ పోయింది. అంటే దీనివలన రైతుల భూములకు ధరలు వచ్చాయా? వీటన్నిటి వలన రైతులు భూముల ధరలు కోల్పోయినారు. అబద్ధాలు ప్రచారం లోకి తీసుకొని వచ్చి ఎవరూ భూములను కొనడానికి ముందుకు రాని పరిస్థితి తీసుకు వచ్చారు. ఎవరైనా భూములను కొంటారు కానీ ఈ ప్రభుత్వం ఉన్న భూములను అమ్ముతున్నది. ఏమి చెప్పాలో అర్థం కావడం లేదు.

MR.SPEAKER : Now few lines on the appropriation related matters. కొంచెమున్నా దాన్ని గురించి చెప్పండి.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : ఈ ప్రభుత్వం ఆదర్శ రైతులను చేసారు. వ్యవసాయ భూములు లేని వాళ్లను, ఆటోలు తోలుకునే వాళ్లను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, రౌడీషీటర్లను వీళ్లను ఆదర్శరైతులు చేసారు. వీళ్లను చూస్తే రైతులు పారిపోతున్నారు. వీళ్లు ఏ విధంగా ఆదర్శంగా ఉంటారో నాకైతే అర్థం కావడం లేదు. నిత్యావసర వస్తువుల ధరల గురించి ఊరిలోకి పోతే మమ్మల్ని అడుగుతున్నారు. ధరలు చాలా పెరిగిపోయాయి. ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పెట్రోలు ధర పెరగదు అని చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : జనార్ధన్‌రెడ్డి గారూ ధరల విషయం ఏమో గానీ మీరు నాలుగు సంవత్సరాల సమయం మొత్తం ఈరోజే వసూలు చేస్తున్నారు. It is 3.30 PM but you are the first Speaker. I will take up full round. When will they speak. In the next five minutes you have to complete please. జనార్ధన్‌రెడ్డి గారూ మీ దగ్గర పేజీలు చాలా ఉన్నాయి on the appropriation related last 2 pages take up చేసుకొని you conclude in the next 5 minutes please. మరలా నాకు మైకు కట్ చేసారని అని let us not waste further time. It has to be a reply from the Honourable Minister. So I am advising you please conclude.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : ధరలు నియంత్రించే ఎలాంటి చర్యలు ఈ ప్రభుత్వం చేపట్టడం లేదు. పక్కా గృహాల గురించి 350 జీఓ గురించి జె.సి.దివాకర్‌రెడ్డి గారు ఇంతకు ముందే చెప్పారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులను తీసుకున్నారు కానీ అక్కడ ఎవరూ సెలక్షన్‌లో ఉండరు. ఇక్కడ చెప్పేది ఒకటీ బయట చేసేది ఒకటి.

మీరు అన్యాయం తప్పితే ఇంకేమి చేయలేరు. అనర్హులకందరకు పెన్షన్లు ఇస్తున్నారు. 30, 40 ఏళ్ల వారు మీకు ముసలోళ్లుగా కనిపిస్తారు, ముసలోళ్లేమో కుర్రోళ్లుగా కనిపిస్తారు.

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి : వారికి ఏమన్నా డౌట్లు ఉంటే చెప్పమనండి. మేము సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : సిద్ధంగా ఉన్నారా? మీరెక్కడ సిద్ధంగా ఉన్నారయ్యా? ఏవి మాట్లాడుతున్నారు? ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశ పెట్టారు. యువకులకు సందేశం ఇవ్వాలి. రు.5 లక్షల రూపాయల షేర్ క్యాపిటల్‌తో వీరు ప్రారంభించారు. అది కూడా ఆరోగ్యశ్రీ పథకానికి కొంచెం ముందు. స్టార్ హెల్తు అండ్ అలైడ్ ఇన్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ 31.03.08 నాటికే అగ్రిమెంట్ అయిపోతుంది. మొట్టమొదట మహబూబ్‌నగర్, అనంతపూర్, శ్రీకాకుళం జిల్లాలలో ప్రారంభమైంది. ఈ కంపెనీ వాళ్లకు రు.25 కోట్లు మిగులుతున్నది. అంటే రు.5 లక్షల పెట్టుబడికి రు.25 కోట్లు మిగులుతున్నది. ఇదేమి అప్రాప్రియేషన్? ఒకసారి రోశయ్య గారిని పరిశీలించమని కోరుతున్నాను. మెడికల్ ఎడ్యుకేషన్ ఏదీ కూడా ఇక్కడ పనిచేయడం లేదు.

మిస్టర్ స్పీకర్ : జనార్ధన్ రెడ్డి గారూ,

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : సంక్షేమం గురించి మాట్లాడకూడదా సార్?

మిస్టర్ స్పీకర్ : సంక్షేమం డిమాండ్లలో అయిపోయిందిలే. ప్లీజ్ కన్‌క్లూడ్.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : వర్షాలు పడ్డాక రహదార్లు ఎట్లా అయిపోయాయంటే గర్భిణీ స్త్రీ బస్సులో ప్రయాణం చేస్తుంటే మధ్యలోనే ప్రీమెచ్యూర్ డెలివరీ అయ్యే పరిస్థితులు ఉన్నాయి. విద్యా విషయానికొస్తే డిపెప్ నిధులు మన సరసాదేవి గారి కుంభకోణం అందరికీ తెలిసిందే. మన తెల్ల పెంట్రుకల ఆయన కుంభకోణం తోటి మన సూరీడి ప్రతాపంతో వెయ్యి కోట్లు మనం నష్టపోయాం. ఇడుపులపాయలో..... ఒక విషయం నేను అడుగుతున్నాను. సరస్వతీ క్షేత్రం బాసరలో ఐఐటి పెట్టాలని మొత్తం రాష్ట్ర ప్రజలు కోరారు. శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసినా అక్కడ సౌకర్యాలు ఏమున్నాయని మన ముఖ్యమంత్రి మోకాలడ్డారు. అయ్యా ముఖ్యమంత్రి గారూ ఇడుపులపాయలో మీ అతిథిగృహం తప్ప మరేమున్నాయి చెప్పండి? ఐఐటి గురుకులం, ఎకోపార్కులు, రైల్వే లైన్లు ఈ రాష్ట్ర చరిత్రలో రు.500 కోట్లు స్టేట్ బడ్జెట్ నుంచి రైల్వే లైనులు వేసిన ఘనత......

మిస్టర్ స్పీకర్ : జనార్ధన్‌రెడ్డి గారూ, ఎప్పుడైతే appropriation bill పైన మాట్లాడతారో certain references వేరే issues చెప్పారు. The focus should be on the budget. కానీ ఇక్కడ బడ్జెట్ మీద చెప్పడం తక్కువ అయింది. That is not the way.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : 42 మంది పార్లమెంటు సభ్యులు ఉండి ఒక్క ప్రాజెక్టు తీసుకు రాకుండా రాష్ట్ర ప్రభుత్వ ధనం వాటికెందుకు పెట్టాలి? రు.50 కోట్లు, రు.40 కోట్లు మనం స్కాలర్‌షిప్పులకు వెచ్చించడానికి వెనుకాడుతున్నాం. 310 ఎకరాలు అసైన్డు ల్యాండును బీదవారికి ఇస్తే ఏమి పోతుంది? అది ఇవ్వలేదు. ముఖ్యమంత్రి గారి గెస్ట్ హౌస్ ఉంది. పక్కన బీద వాళ్లందరూ ఉంటే ఇబ్బంది. అందుకోసమే

ఎకోపార్కు ఇవన్నీ పెట్టారు. వాళ్లంటే వీరికి పడదు. పులివెందులకు రు.8000 కోట్లు..... ప్రతి ఎకరానికి నీళ్లు ఇస్తామన్నారు. మా జిల్లాలో శాసన సభ్యులు, మంత్రులు ఉన్నారు. 60% ఇస్తారట. మేము క్రిష్ణా బేసిన్‌లో ఉన్నాము. మీరు కూడా ఈ ప్రాంతంలో వాళ్లు. అక్కడ పెన్నార్ బేసిన్‌లో ప్రతి ఎకరానికి మన కృష్ణ బేసిన్ నుంచి నీళ్లు తీసుకు పోయి ఇస్తారు. ఇక్కడ పోతిరెడ్డిపాడు ద్వారానే 30 ఎకరాలు ఫ్లడ్ పోతిరెడ్డిపాడుకు ఉంటాయి. శ్రీశైలం వైపు మా ప్రాజెక్టుకు 90 దినాలు ఉంటాయి. మా మంత్రులు నోరు మెదపరు. ఏమైపోయిందో వీళ్ల నోళ్లకు, అన్నీ మూతలు పడ్డాయి. వీళ్ల మంత్రి పదవుల కోసం తాకట్టు పెట్టారు.

కాంగ్రెస్ వారి పరిస్థితి చూస్తూ ఉంటే ముల్లా నస్మీరుద్దీన్ కథ ఒకటి గుర్తుకు వస్తుంది. ఒకరోజు నసీరుద్దీన్ మధ్యాహ్నం సమయంలో ఇంట్లో కాసేపు ప్రశాంతంగా పడుకోవాలనుకొంటాడు. ఇంటి ముందు పిల్లలు చేరి అల్లరి చేయడంతో నిద్ర పట్టదు. వారిని అక్కడి నుంచి పంపడానికి ఉపాయం పన్నుతాడు. ఊరి పెద్ద బంగారు బిస్కెట్లు పంచుతున్నాడు వెళ్లండని పిల్లలకు చెప్పగానే పిల్లలందరూ పరుగులు తీస్తారు. ఆ తరువాత కూడా నసీరుద్దీన్‌కు నిద్ర రాదు. నసీరుద్దీన్ బయటకు వెళ్లడానికి సిద్ధమౌతాడు. నిద్రపోకుండా ఎక్కడకు వెళుతున్నారని భార్య ప్రశ్నిస్తే బంగారు బిస్కెట్లు పంచుతున్నారని నేను చెప్పగానే పిల్లలందరూ పరుగులు తీసారు. ఇంకా రాలేదు. అంటే అక్కడ నిజంగా బంగారు బిస్కెట్లు పంచుతున్నారేమో నేను వెళ్లకపోతే నష్టపోతాను కదా అని ముల్లా కూడా పరుగులు తీస్తాడు. చివరకు నసీరుద్దీన్ తాను సృష్టించిన అబద్ధాన్ని తానే నిజమని నమ్ముతాడు. సరిగ్గా ఇప్పుడు మన ముఖ్యమంత్రి కూడా ముల్లా నసీరుద్దీన్ లాగే తాను సృష్టించిన అబద్దాన్ని తానే నిజమని నమ్ముతున్నారు. జలయజ్ఞం ద్వారా ఆహా ఏమి అభివృద్ధి అంటూ అబద్ధాన్ని ప్రచారంలోకి తెచ్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు నిజమేనేమో అని నమ్ముతున్నారు. పార్టీ వారిని నమ్మించి అధిష్టానాన్ని నమ్మించి చివరకు ఆయన కూడా తాను సృష్టించిన అబద్ధాన్ని నిజమని నమ్ముతున్నారు. జలయజ్ఞంలో కాసుల వర్షం కురుస్తోంది కాంగ్రెస్ నేతల ఇళ్లలో మాత్రమే నన్న వాస్తవం ప్రజలకు తెలుసు. అబద్ధాలను నిజమని నమ్మిస్తూ, మీరు నమ్ముతూ ఎన్ని వేల కోట్ల రుపాయలతో ప్రచారం చేసుకొంటున్నారో వాస్తవం ప్రజలకు తెలుసు.

మ. 3.40

కాంగ్రెస్ పార్టీకి వంద సంవత్సరాల చరిత్ర ఉందని చెప్పుకున్నారు. కొల్లాయి కట్టిన మహాత్మాగాంధీగారి హయాంలో కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం కోసం ఉద్యమిస్తే ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ పార్టీ వారు పట్టపగలే ప్రజలను దోపిడీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి మరో బడ్జెట్ పెట్టే అవకాశం లేదు గానీ, ఉంటే అందులో అవినీతికోసం కూడా ప్రత్యేక కేటాయింపును పెట్టేవారేమో. ఇరిగేషన్ ప్రాజెక్టులకు 30 నుండి 40 శాతం ఎక్సైజ్‌కు కాంట్రాక్టర్లకు ఇస్తున్నారు. 40 శాతం ఎక్సైజ్ పేరు తీసేసి అవినీతి ఫండ్ అని పెడితే సరిపోతుంది. లక్షకోట్ల బడ్జెట్‌లో సగం అవినీతికే కేటాయించారు. అధ్యక్షా, ఈ నాడు ప్రకాశం పంతులుగారి పేరు కాంగ్రెస్ వాదులు మర్చిపోయి ఉంటారు. ఆయన తనకున్న ఆస్తులను అమ్ముకొని స్వరాజ్య పత్రిక ప్రారంభిస్తే ఈ నాడు వేల కోట్ల రూపాయల అక్రమ సంపాదన డబ్బుతోనే పత్రిక ఒకటి పెట్టారు. మా అవినీతికి మీరంతా సాక్షి అన్నట్లుగా పత్రిక ధర తగ్గించారు. సురవరం ప్రతాపరెడ్డిగారు పత్రిక పెట్టారు. ఆయన స్వాతంత్ర్యోద్యమంలో అందరినీ చైతన్యపరచడానికి పెట్టారు. ఈ సాక్షి ఎవరికోసం పెట్టారో చిన్నారెడ్డిగారిని ఆలోచించుకోమని కోరుతున్నాను. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగుతూ తనని ఎవరూ చూడడంలేదనుకుంటుంది . మీరు అలా అనుకోకండి . మీ అవినీతిని అందరూ చూస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలు దాని ఫలితాన్ని చూపిస్తారు.

శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గురించి ప్రస్తావించదల్చుకుంటున్నాను. ఒకసారి ఆయన అధికారిక పనులపై ప్రభుత్వ అతిథి గృహంలో ఉన్నారు. లైటు ఆర్పివేసి కొవ్వొత్తి వెలుగులో ఏదో వ్రాసుకుంటున్నారు. గెస్ట్ హౌస్ వాచ్‌మెన్ ఆత్రుతగా వచ్చి కరెంటుపోయిందా అని అడిగాడు. లేదు నేను ఇంటికి ఉత్తరం వ్రాస్తున్నాను. వ్యక్తిగత పనులకోసం గవర్నమెంటు కరెంటును వాడడం ఎందుకని తీసేశాను అన్నారు. అబ్బాయిగారు ముచ్చటపడి పెట్టుకున్న పత్రికకు కోట్ల రూపాయల విలువచేసే ఫుల్ పేజీ ప్రకటనలు ఇస్తున్న ఈ రోజులలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారు లాంటి వాళ్లు పిచ్చివాళ్లని అనిపిస్తోంది సార్. రెండు రూపాయలకు పత్రిక వేస్తున్నారు. 12.5 లక్షలు సర్క్యులేషన్ అంటున్నారు. రోజుకు రు. 1.5 కోట్లు. అంటే సంవత్సరానికి లెక్క వెయ్యండి సార్.

మిస్టర్ స్పీకర్ : త్వరగా కంప్లీట్ చెయ్యండి.

డా. నాగం జనార్ధనరెడ్డి : సార్, శాంతిభద్రతలు మా తమ్మునికి వదిలిపెట్టాను. ప్రతిపక్ష నాయకుడిని ఎవరైనా సస్పెండ్ చేస్తారా సార్. ఆయనేమి సభాకార్యక్రమాలకు అంతరాయం కలిగించారా? వెల్‌లోకి వచ్చారా? అన్‌పార్లమెంటరీ లాంగ్వేజీ మాట్లాడారా?

మిస్టర్ స్పీకర్ : Janardhan Reddy garu one minute. You are trying to question the decision taken by the House which is not permissible.

డా. నాగం జనార్ధనరెడ్డి : ధన్యవాదాలు చెప్పలేదు సార్.

మిస్టర్ స్పీకర్ : అవసరం లేదు. నేనే చెప్పాను కదా .

డా. నాగం జనార్ధనరెడ్డి : సార్, చాలా విషయాలు ఎల్లంపల్లి గానీ మిగతా విషయాలు గానీ చాలా సార్లు ఎన్నో ప్రాజెక్టుల గురించి ఎన్నో డాక్యుమెంట్లు మేము ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఇంత అప్రాప్రియేషన్ బిల్లు పెడుతున్నప్పుడు మిస్ అప్రాప్రియేషన్ కాకుండా చూడవలసిన బాధ్యత మనమీద ఉంది. ఈ రాష్ట్రంలో సంపద కాపాడే ప్రయత్నం చెయ్యండి. ఈ సంపదను సరైన వాటికి వినియోగించే విధంగా చెయ్యండి రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడండి. ఈ రోజు ఆడపిల్ల హాస్టల్‌లో ఉండాలంటే భయపడుతోంది. ఆయేషా ఉదంతం తీసుకోండి. స్పీకరు గారికి నాకు ఈ మాత్రం సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతున్నాను.

శ్రీ ఎస్.ఉదయభాను(జగ్గయ్యపేట) : అధ్యక్షా, చాలా విషయాలు 2008 -09 సంవత్సరపు బడ్జెట్ పై మరియు ద్రవ్యవినిమయ బిల్లు పై మాట్లాడే అవకాశం వచ్చినందుకు నేను ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నాను. పూజ్యులు మన ప్రియతమ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జన విజ్ఞాన ప్రదాత డా. వై.యస్.రాజశేఖరరెడ్డి గారి నేతృత్వంలో ఉన్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రంగాలలో అభివృద్ధి రికార్డులపై రికార్డులు సాధిస్తోంది. మన ప్రభుత్వం యొక్క విధానాలను అధ్యయనం చెయ్యడానికి ఇతర రాష్ట్రాలనుండి అధికారులు వస్తున్న విషయానికి మనమందరం గర్వించాలి. ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరుగుతున్నటువంటి అభివృద్ధిని ప్రజలందరూ గమనిస్తున్నారు. ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గుప్తుల నాటి స్వర్ణయుగాన్ని మరపిస్తున్న విషయాన్ని మనమందరం గమనించాలి. రాష్ట్ర ప్రభుత్వపు 13వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన పెద్దలు శ్రీ కొణిజేటి రోశయ్యగారు అపర

కౌటిల్యుడు. కురువృద్ధులు, రాజకీయమేటి అయిన శ్రీ రోశయ్య గారికి ఆంధ్రా యూనివర్శిటీ వారు గౌరవ డాక్టరేట్ బిరుదు ఇచ్చారంటే మనమందరం ఎంతో గర్వించతగ్గ విషయం . ఇవాళ ఆంధ్రప్రదేశ్‌ను ఇద్దరు డాక్టర్లు పరిపాలిస్తున్నారు. రోశయ్యగారికి పద్మశ్రీ బిరుదు ఇచ్చినా తక్కువే. రాష్ట్ర ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా, ఎక్కడా ఓవర్ డ్రాఫ్ట్ లేకుండా ఈ నాలుగు సంవత్సరాలలో అన్నిరంగాలకు సమాన ప్రాధాన్యతనిస్తున్నారు. అటు సాగునీటి రంగంలో గానీ ఇటు గృహనిర్మాణ రంగంలో గానీ ఎక్కడా నిధులకు లోటు రాకుండా రాష్ట్ర ఖజానాని ఎంతో పకడ్బందీగా నడిపిస్తూ శ్రీ రోశయ్య గారు పెట్టిన బడ్జెట్ ను మనమందరం హర్షించాలి.

మ.3.50

నిజంగా ఇది ఒక రికార్డు సాధించిందని మనం అందరం కూడా ఒప్పుకోవాలి. గతంలో టిడిపి హాయంలో బడ్జెటు ప్రవేశపెడుతున్నారు అంటే సామాన్య ప్రజల దగ్గర నుంచి వ్యాపారస్థులు కాని ధనిక వర్గాల కాని అందరు కూడా ఎప్పుడు ఎవరి నెత్తిన కొత్త పన్నులు వచ్చిపడతాయోమో అని హడలు ఎత్తిపోయేవారు. అలానే సామాన్యుడి డిప్పపగలుకొట్టి సంవత్సరానికి ఒకటికి రెండు సార్లు ఆ నాటి ప్రభుత్వంలో కరెంటు చార్జెస్ పెంచి ప్రతి సంవత్సరం సామాన్యుడి నడ్డివిరగకొట్టే పరిస్థితి మనందరం కూడా చూశాము. ఈ రోజు పరిస్థితి లేదు. రోశయ్యగారు ఈ 4 సంవత్సరాల వ్యవధిలో 5 సార్లు బడ్జెటు ప్రవేశపెట్టారు. ఈ సారి బడ్జెట్‌లో కూడా ఎక్కడ కొత్త పన్ను కూడా వేయకుండా ఆర్థిక వ్యవస్థని ఎంతో ముందుకు తీసుకొని వెళుతూ ప్రతివాళ్లు కూడా సభాష్ అనేలాగా ఈ ఆర్థిక పరిస్థితిని అందరు కూడా ఇతర రాష్ట్రాలలో కూడా మెచ్చుకొనే పరిస్థితి ఇవాళ మన ఆంధ్రప్రదేశ్‌కే దక్కింది. ఈ రోజు ప్రత్యేకంగా క్రమశిక్షణ వ్యక్తిత్వం మేదస్సు రోశయ్యగారి సొంతం .శ్రీ రోశయ్యగారు ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెటు పరిశీలిస్తే మన ముఖ్యమంత్రిగారు డా. వై. ఎస్.రాజశేఖరరెడ్డిగారు మాత్రమే ఈ రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా సాధిస్తారని అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ బడ్జెటు చూసి ప్రతిపక్షపార్టీ వారు ముఖ్యంగా ప్రతిపక్షపార్టీ నాయకుడు ఈ బడ్జెట్‌కి దశదిశ లేదని వ్యాఖ్యానం చేయడం జరిగింది. నిజంగా ప్రధాన ప్రతిపక్షపార్టి వారికి దశలేదు దిశలేదు కాబట్టే ఇటువంటి వ్యాఖ్యానం చేస్తున్నారు అనే విషయాన్ని మనందరం గమునించాలి. దిశలేదని చెప్పి మీరు అంటున్నారు కాబట్టి దశ దిశ అనేది వారికి ఏమాత్రం కూడా లేదు. ఇవాళ మంచిని మంచిగా చెప్పుకొనే అర్హత వారు కోల్పోయారు. ముఖ్యంగా మన రాష్ట్రాన్ని సందిర్శిస్తున్న ముఖ్యులలో ఇక్క.డ జరుగుతున్న అభివృద్ధిని సంక్షేమ కార్యక్రమాలను అడిగి తెలుసుకొని ఈ విధమైన పథకాలు అమలు చేయడానికి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తున్న విషయాన్ని చూసి మనందరం కూడా గర్వించాలి. ద్రవ్య వినిమయ బిల్లు మీద జరుగుతున్న చర్చలో ఇద్దరు ముగ్గురు సభ్యులు మాత్రమే పాల్గొంటున్నారు. ప్రజాస్వామ్యం మీద, ప్రజల మీద ఏ మాత్రం శ్రద్ధ ఉన్నదో అనే విషయాన్ని మనందరం గమునించాలి. 1994 నుంచి 2004 వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అదోగతిగా ఉన్న విషయం సభలోని సభ్యులందరికి తెలుసు. ఈ రోజు బడ్జెట్‌లో 2,800 కోట్ల రూపాయలు మిగులు క్రింద చూపించడం జరిగింది. ఇది కూడా ఒక రికార్డు. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ కూడా ఒక్క పైసా కొత్త పన్నులు వేయకుండా లక్ష కోట్ల రూపాయలతోటి ఈ బడ్జెటు ప్రవేశపెట్టడం జరిగింది. మన రాష్ట్రం కన్నా జనాభా ఎక్కువ వున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంతో పోల్చుకుంటే అక్కడ వున్న పరిస్థితులు ఆంధ్రప్రదేశ్ పరిస్థితులు చూస్తూవుంటే నిజంగా లక్ష కోట్ల రూపాయలు బడ్జెట్ ప్రవేశపెట్టడం అంటే ఇవాళ భారత దేశమే కాదు ప్రపంచ స్థాయిలో కూడా ఒక రికార్డు అని చెప్పి నేను భావిస్తున్నాను. ఇవాళ ఏదో ప్రభుత్వాన్ని పొగడ్డం కాదు ప్రభుత్వంలో ఉన్నామని చెప్పి చెప్పడం కాదు. నిజంగా అభివృద్ధి జరుగుతుందా లేదా? ఇవాళ లక్ష కోట్ల తోటి బడ్జెట్ ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశ పెడుతున్నారు అంటే ఆర్థిక క్రమశిక్షణ అని ప్రధానంగా నేను భావిస్తున్నాను. అలాగే

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి దక్షతను కూడా మనందరం కూడా చెప్పుకోవాలి. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ రంగంలో కూడా ఆనాడు 2003లో ప్రతిపక్షనాయకుడుగా ఉన్న డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు పాదయాత్రలో చెప్పిన మాటల ప్రకారం నేను అధికారంలోకి రాగానే ఈ రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌లోకి తీసుకొని వెళతాను తప్పనిసరిగా ఆచరణలో చేసి చూపిస్తాను అనే విషయాన్ని మనం చెప్పుకోవాలి. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రతివారు కూడ గమనించాలి సంక్షేమ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజలు క్షేమంగా ఉండాలి, కూడు, గూడు, గుడ్డ అందరికి అందించడమే గాంధీజీ కలలుకన్నా స్వరాజ్యాన్ని అందించాలి. రైతులకు, పారిశ్రామికవేత్తలకు, శ్రామికులకు, రైతుకూలీలకు చేతి వృత్తుల వారికి విప్లవాత్మకమైన మార్పులు తీసుకొని వచ్చి ఎవరి వూహకు అందని విధంగా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. ఇవాళ అనేక పథకాలను ప్రవేశపెట్టి వారి జీవనప్రమాణాలకు లోటులేకుండా రాష్ట్రంలో పనిచేస్తున్న డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వాన్ని అందరం కూడా మనస్ఫూర్తిగా అభినందించాలి. ఇవాళ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ది సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరు చూస్తున్నారు. ఈ సంక్షేమ కార్యక్రమాలకు నిధులు ఏ విధంగా వస్తున్నాయి ఒక్క పన్ను కూడా వేయకుండా సంక్షేమ రంగాన్ని తీసుకొచ్చే డబ్బు రాష్ట్ర ప్రజలందరు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గర్వకారణం . ఇవాళ ప్రతివారు కూడా ధీమాగా తలఎత్తుకొని ప్రజలలోకి వెళ్లుతున్నారు అంటే ఈ రాష్ట్రానికి కాంగ్రేస్ పార్టీకి ఒక గొప్ప శుభపరిణాము. ఏ రాజకీయ పార్టీ కాని ప్రజలు కాని కార్యకర్తలు కాని సంతృప్తిగా ఉన్నారు అంటే ఆ పార్టీ ప్రజల మన్నలను పొంది అధికారంలోకి వస్తుంది. ప్రజాస్వామ్యంలో కోవాలి మనందరికి అనుభవంలో వున్న విషయాన్ని మరొకసారి తెలియచేస్తున్నాను. అదే విధంగా కటిక పేదరికంలో మగ్గిపోయేవారికి ఉపాధి కల్పించడం, పొట్ట కూటికోసం అలమటిస్తూ పొట్టచేతపట్టుకొని సుదూర ప్రాంతాలకు వలసలు పోవడం గ్రామగ్రామాలు ఖాళీ చేయడం, వారి ఇళ్లకు తాళాలు వేయడం ఆ ఇళ్ల ముందు కొంతమందిని కాపలా పెట్టడం, అలాంటి వారిని మనం గ్రామాల్లో అనేకసార్లు చూశాము. దుర్బరమైన దారిద్ర్య పరిస్థితులు గత ప్రభుత్వ పాలనలో కళ్లారా చూశాము చెవులారా విన్నాము, పత్రికల్లో చదివాము. మళ్లి ఇటువంటి దుర్బరమైన పరిస్థితులు రాకుండా ఉండాలనే ఈ ప్రభుత్వం చిత్తశుద్దితో పారదర్శకతతో పనిచేస్తుంది. రైతు, యువత, మహిళ, విద్యార్దుల, అన్ని వర్గాల సంక్షేమం కొరకు ముఖ్యంగా మనజాతిపిత మహాత్మాగాంధీగారు కన్న కలలు సంక్షేమ రాజ్యస్థాపనకు కాంగ్రేస్ పార్టీ కట్టుబడి కంకణం కట్టుకొని దీక్షతో పనిచేస్తున్న విషయం ఇవి అన్ని మనందరం గమనించాలి, ఇందులో ఎటువంటి అనుమానాలకు కాని సందేహలకుగాని తావులేదని ఈసందర్భంగా తెలియచేస్తున్నాను.

సా.4.00

సమాజంలో ఏ వర్గం వారు కూడా తమని ఈ ప్రభుత్వం పట్టించుకో లేదని అసహానం చెందకుండా, బలహీన మైనారిటీ వర్గాల వారి బాగు కోసం బహుముఖ వ్యూహాలను కూడా అమలు చేస్తూ సమృద్ధిగా వారి బాగోగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు సరిపోయే నిధులు కూడా బడ్జెటులో కేటాయించడం తగిన చర్యలు చేపట్టి అన్ని వర్గాల వారికి సేవ చేస్తు మన్ననలను పొందుతున్న విషయాన్ని మనందరం గమనించాలి. ఇటువంటి జన రంజకమైన సంక్షేమాభివృద్ధి ప్రజల అకాంక్షల మేరకు అడుగడుగున నేరవేర్చే మన డైనమిక్ ముఖ్య మంత్రి డా. వై.యస్. రాజ శేఖర రెడ్డి గారు మరల అధికారంలోకి రావాలని, ప్రజలంతా కూడా కంకణబద్దులై వున్నారు. ప్రజలకు కూడు, గూడు, సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వం యొక్క కనీస బాధ్యత. మరి చాలీచాలనీ సంపాదనతో, సరైన తిండి గింజలు కూడా కొనుక్కోలేని వారి కోసం రాష్ట్రం ప్రభుత్వం మరల తిరిగి కిలో 2 రూపాయలకు బియ్యాన్ని కూడా వచ్చే నెల ఉగాది పండుగ నుంచి ప్రారంభించే విషయం కూడా రాష్ట్ర ప్రజానీకానికి తెలుసు. ఈ కిలో 2 రూపాయల బియ్యం గురించి ఆలోచిస్తే, ఈ రోజు మార్కెట్టులో కిలో

బియ్యం 15 రూపాయలు వున్న ఈ సమయంలో కిలో బియ్యం 2 రూపాయలకు ఇస్తున్నామంటే నిజంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ధైర్యంగా తీసుకున్న నిర్ణయం. అనాడు స్వర్గీయ యన్‌టి రామా రావు గారు, ముఖ్య మంత్రిగా వున్నప్పుడు, ఆయన కిలో బియ్యం 2 రూపాయలకు పెట్టినప్పుడు, అది ఆ రోజు కిలో బియ్యం 5 రూపాయలకు మాత్రమే వున్నది. ఆ తర్వాత వచ్చినటువంటి ముఖ్య మంత్రి యన్. చంద్రాబాబు నాయుడు గారు, ఆ పథకానికి తూట్లు పొడిచి, దాన్ని తిరిగి రెండున్నర రూపాయలకు చేయడం, మనందరం కూడా చూశాం. నిజంగా అది అనాడు ప్రజలను మోసం చేయడమే ఈ రోజు మార్కెట్టులో కిలో 15 రూపాయలు వున్న బియ్యాన్ని, 20 కేజీలు ఇస్తున్నాము. మరల అనాడు 20 కేజిలు వున్న, బియ్యాన్ని 15 కేజిలకు తగ్గించారు. ఈ రోజు మరల తిరిగి 20 కేజిల బియ్యం 2 రూపాయలకే ఇస్తున్నారంటే, దీనికి కావాల్సిన రూ. 2,000 కోట్లు బడ్జెటులో కేటాయింపులు చేసిన ఘనత ముఖ్య మంత్రి గారికి దక్కింది. నిజంగా ఇంత ధైర్యంతో, సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకున్నారంటే, ప్రజలందరూ కూడా ఆశ్చర్యపడుతున్నారు. ఈ రోజు మార్కెట్టులో కిలో 15 రూపాయలు వున్న బియ్యాన్ని, తెల్లకార్డు వున్న ప్రతి కుటుంబానికి ఈ రోజు కిలో 2 రూపాయలకు బియ్యం ఇస్తున్నారంటే నిజంగా అది భగవంతుడు ఇచ్చిన వరంగా భావిస్తున్నారు. ఈ రోజు రాష్ట్రంలో కోటి ఎనభై రెండు లక్షల మందికి తెల్లకార్డు వుంటే, వాళ్లందరికి కూడా ఈ రోజు కిలో 2 రూపాయలకు 20 కేజిల బియ్యం ఇస్తున్నారంటే, అది పూర్వ జన్మసుకృతంగా భావించాలి. దానితో పాటు రేపటి నుంచి కంది పప్పు, కిలో పామాయిల్ కూడా ఇస్తున్నారంటే, సామ్యానునికి ఇంత కన్న ఏమి కావాలి దీనితో పాటు పెన్షన్ కూడా ఆనాడు తెలుగు దేశం ప్రభుత్వంలో కేవలం 75 రూపాయలు ఇచ్చే వారు. దానికి ఈ రోజు 200 రూపాయలు ఇస్తూ, అనాడు రాష్ట్రం మొత్తం మీద 12 లక్షల మందికి మాత్రమే పెన్షన్ ఇచ్చే వారు. ఈ రోజు రాజ శేఖర రెడ్డి హయాంలో, ఈ కాంగ్రెసు ప్రభుత్వంలో గత 3 సంవత్సరాల నుంచి కూడా చూస్తే, 42 లక్షల పెన్షన్‌లు పెంచడమే కాకుండా, ప్రతి నెల 1వ తేదీ కల్లా పెన్షన్‌లు వారి తలుపు తట్టి, ఈ రోజు పెన్షన్‌లు ఇస్తున్నారంటే, ప్రజలు ఎంతో సంతోషిస్తున్నారు. ఈ విధంగా 2 రూపాయలకు కిలో బియ్యం, 200 రూపాయల పెన్షన్‌తో ఒక సామ్యానుడు, ఒక ముసలి వాడు, పిల్లలు సరిగా చూడని తల్లిదండ్రులకు ఇది నిజంగా వారి యొక్క పూర్వ జన్మసుకృతమని చెప్పి వారందరూ కూడా భావిస్తున్నారు. ఒక దేవుడి రూపంలో వచ్చిన ముఖ్య మంత్రి డా. వై.యస్. రాజ శేఖర రెడ్డి గారు ఈ విధంగా 200 రూపాయల పెన్షన్, 2 రూపాయలకు కిలో బియ్యం ఇవ్వడంవల్ల వారు చాలా ఆనందమయంగా జీవితాన్ని గడుపుతారనే విషయాన్ని కూడా మనందరం గమనించాలి. అదే విధంగా ఈ రోజు నిజంగా ఆనాటి గుప్తుల యుగం నాటి స్వర్ణయుగం వున్నాదా లేదా వున్న విషయాన్ని పరిశీలిస్తే , ఇందాక చెప్పిన ఉదాహరణలే సాక్ష్యం అధ్యక్షా. ఇటువంటి అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు జరగుతున్నాయంటే, స్వర్ణ యుగం అని మనందరం కూడా చెప్పుకోవాలి. అలాగే ఈ రోజు జాతీయ స్థూల ఆదాయం కూడా మనకు 8.73 శాతం వుంది. అలాగే, రాష్ట్ర స్థూల ఆదాయం, ఉత్పత్తిలో కూడా మరి ఎంతగానో గణనీయమైన అభివృద్ధిని కూడా మనం సాధించాం. ఈ రోజు 10.73 శాతం రాష్ట్ర స్థూల ఆదాయాన్ని కూడా మనం పెంచుకోగలిగాం. ఇది కేంద్రం కన్న రాష్ట్రంలో ఎక్కువ శాతం వచ్చింది. అలాగే, వ్యవసాయ రంగంలో జాతీయ ఉత్పత్తి రేటు కూడా 5.59 శాతం వుంటే, ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యవసాయ రంగంలో అభివృద్ధి 8.38 శాతం. అంటే సుమారు జాతీయ స్థాయిలో కన్నా ఆంధ్ర ప్రదేశ్‌లో 3.5 శాతం వ్యవసాయ రంగంలో ఎక్కువ అభివృది సాధించాం. అలాగే, పారిశ్రామిక అభివృద్ధిలో కూడా జాతీయ స్థాయిలో 8.9 శాతం వుంటే, ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి 9.8 శాతం వుంది. అటు వ్యవసాయ రంగంలో ఇటు పారిశ్రామిక రంగంలో కూడా జాతీయ స్థాయిలో కన్నా రాష్ట్ర ఆర్థిక స్థాయి పెరిగిందంటే, ఇది నిజంగా గొప్ప అభివృద్ధి అని చెప్పుకోవాలి. ఇది అంత కూడా మన ప్రభుత్వానికి నిజంగా మాటలు ఎంత చెప్పిన కూడా తక్కువ అవుతుంది. అటు పారిశ్రామిక రంగం, వ్యవసాయ రంగంలో

జాతీయ స్థాయిలో కన్నా రాష్ట్ర ఆదాయం ఎంతగానో పెంపు అంటే నిజంగా దీనిని మనం ఒక అదృష్టంగా భావించాలి. అలాగే, సేవా రంగంలో కూడా జాతీయ స్థాయిలో 10.73 శాతం వుంటే, మన ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా సేవా రంగంలో 11.73 శాతం. అక్కడ కూడా సుమారు 1.2 శాతాన్ని మనం ఎక్కువగా సాధించాం. అలానే, తలసరి ఆదాయం మన జాతీయ స్థాయిలో 9.35 శాతం వుంటే, మన ఆంధ్ర ప్రదేశ్‌లో 9.55 శాతం వుంది. ఈ విధంగా ఇటు వ్యవసాయ రంగంలో, పారిశ్రామిక రంగంలో, సేవా రంగంలో మరియు తలసరి ఆదాయంలో కూడా ఆంధ్రప్రదేశ్ మెరుగుగా వుందని, మనం అందరం గమనించాలి. రాష్ట్ర అభివృద్ధి చూస్తే, తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో ఆనాడు రాష్ట్ర ఆదాయం 9 సంవత్సరాలలో చంద్రాబాబు నాయుడు గారు ముఖ్య మంత్రిగా వున్నప్పుడు రాష్ట్ర ఆదాయం కేవలం 12 శాతం వుండేది. ఈ 4 సంవత్సరాలలో ముఖ్య మంత్రి డా. వై.యస్ రాజ శేఖర రెడ్డి గారి నేతృత్వంలో ఈ రోజు రాష్ట్ర ఆదాయం 22 శాతం పెరిగింది. ఆనాడు 12 శాతం నుంచి ఇప్పుడు 22 శాతం పెరిగిందంటే, రెట్టింపు ఆదాయాన్ని మనం పొందగలుగుతున్నాం. ఇవన్నియూ కూడా రాష్ట్ర ప్రగతికి సూచికలు అని మీకు తెలియజేస్తున్నాను. వ్యవసాయ రంగానికి వస్తే, ఈ రోజు రాష్ట్రంలో మనకు అందరికీ కూడా తెలుసు. ప్రధాన ప్రతి పక్ష పార్టీ నాయకులకు కూడా తెలుసు. కమ్యూనిస్టు పార్టీ వారికి కూడా తెలుసు. ఈ రోజు రాష్ట్ర ప్రజానీకానికి కూడా తెలుసు. వ్యవసాయ రంగం, సాగునీటి రంగం గాని, వ్యవసాయ రంగం ఎన్ని రంగాలలో ముందుకు వచ్చిందనే విషయాన్ని మనమందరం గమనించాలి. ఆనాడు కాటన్ మహనీయుడు ఈ రాష్ట్రంలో 150 సంవత్సరాల క్రితం సాగు నీటి రంగం చరిత్రకు పునాది వేసి, డెల్టా ప్రాంతానికే కాకుండా, ఆనాడు ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన వ్యక్తులలో కాటన్ మహనీయుడు ఒకరు. సాక్షాత్ మన దేశ ప్రధాని మన్మోహన్ సింగ్ గారు, మన ముఖ్య మంత్రి డా. వైయస్ రాజ శేఖర రెడ్డి గారిని, ఈ రాష్ట్రానికి దేశ ప్రధాని మన్మోహన్ సింగ్ గారు వచ్చినప్పుడు కాటన్ మహనీయుడి గారితో పోల్చుతూ, మరల తిరిగి 150 సంవత్సరాల చరిత్రను తిరగ వ్రాస్తున్న మన ముఖ్య మంత్రి డా. వైయస్ రాజ శేఖర రెడ్డి గారు అనే విషయాన్ని మనందరం కూడా గమనించాలి. 150 సంవత్సరాల క్రితం కాటన్ మహనీయుడు ఏ విధంగా అభివృద్ధి చేశాడో, మరల తిరిగి అదే దిశలో మన ముఖ్య మంత్రి డా. వైయస్ రాజ శేఖర రెడ్డి గారు దానిని తిరిగి పునరావృత్తం చేస్తూ, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశలో వున్నారని చెప్పి కూడా సాక్షాత్తు మన దేశ ప్రధాని కూడా ప్రశంసలు కురిపించిన విషయం కూడా మనం అందరం గమనించాలి.

సా.4.10

జలయజ్ఞం పేరుతో కోటి ఎకరాల భూమిని సాగులోకి తీసుకురావడం సామాన్యమైన విషయం కాదు. 32 లక్షల ఎకరాల ఆయకట్టుని స్థిరీకరణ చేయడం చాలా గొప్ప అభివృద్ధి అని తెలియజేస్తున్నాను. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని ఎకరాల భూమిని సాగుచేసిందో సభ్యులకు, రాష్ట్ర ప్రజలకు కూడా తెలుసు. రాష్ట్రంలో కొత్తగా కడుతున్న 14 ప్రాజెక్టులు పూర్తి అయ్యి 12 లక్షల ఎకరాల భూమిని సాగులోకి తేవడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టులలో తాడిపూడి ఎల్ఐ స్కీము, వంశాధార ఫేజ్ –1, పుష్కర ఎల్ఐ స్కీము, చొక్కారావు ఇరిగేషన్ ప్రాజెక్టు, ఆలీ సాగర్ ప్రాజెక్టు, తోటపల్లి బ్యారేజ్, పులిచింతల కెఎల్‌రావు సాగర్ ప్రాజెక్టు, జంఝావతి, పోలవరం ఇందిరా సాగర్ ప్రాజెక్టు, గుండ్లకమ్మ రిజర్వాయర్, వినుకొండ ప్రాజెక్టు, కల్వకుర్తి, గురు రాఘవేంద్ర, నెట్టెంపాడు, గుత్ప, గాలేరు, నగరి, హంద్రి–నీవా సుజల స్రవంతి, గండికోట, కేసీ కెనాల్ మోడ్రనైజేషన్, కృష్ణా డెల్టా మోడ్రనైజేషన్, శ్రీరాం సాగర్ వరద కాలువ, పెన్నా అహోబిలం బాలెన్సింగ్ రిజర్వాయిర్, బాగారెడ్డి సింగూరు, శ్రీపాదసాగర్ ఎల్లంపల్లి

ప్రాజెక్టులను నిర్మించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి డా.వై.యస్.రాజశేఖర రెడ్డి గారు ప్రాణహిత –చేవెళ్ల అనే ప్రాజెక్టును 25,000 కోట్ల రూపాయలతో శ్రీకారం చుట్టడం జరిగింది.

గతంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రాణహిత– చేవెళ్ల అనే ప్రాజెక్టు కావాలని మొసలి కన్నీరుతో పాదయాత్ర చేసిన సంగతి కూడా సభ్యులందరికీ తెలుసు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, వ్యవసాయరంగంలో బీటీ ప్రత్తి విత్తనాల కిలో ధర 1800 రూపాయలు ఉంటే దానిని మన ముఖ్యమంత్రి డా.వై.యస్.రాజశేఖర రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత విదేశ సంస్థలతో మాట్లాడి బీటీ ప్రత్తి విత్తనాల ధరను కిలో 650 రూపాయలకు తగ్గించారు. దీని వల్ల రాష్ట్రంలోని ప్రత్తి రైతులకు సుమారు 2000 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిన విషయాన్ని కూడా మనం గమనించాలి. గౌరవ ముఖ్యమంత్రి డా.వై.యస్.రాజశేఖర రెడ్డి గారి పరిపాలనలో రైతు రాజు అయ్యాడు. ఇది రైతు ప్రభుత్వం. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా ఉంది. రైతులు ఈ సంవత్సరం 190 లక్షల టన్నుల ఆహారధాన్యాలను పండిస్తున్నారు. టిడిపి పరిపాలనలో 1,00,030 టన్నులు మాత్రమే ఆహారధాన్యాల ఉత్పత్తి జరిగింది. రాష్ట్రంలో జరుగుతున్న గణనీయమైన అభివృద్ధిని మనం గమనించాలి. టిడిపి గత తొమ్మిది సంవత్సరాల ప్రజా కంఠక పాలన మరచిపోయి, ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గుప్తుల కాలం నాటి స్వర్ణ యుగాన్ని తలపించే విధంగా అభివృద్ధిని సాధించుకున్నాము.

రైతుల వ్యవసాయానికి ప్రధానమైనది ఉచిత విద్యుత్. ఉచిత విద్యుత్‌ను 24 లక్షల మంది రైతాంగానికి 1000 కోట్ల యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా సప్లై చేస్తున్నాం. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు త్రీ హెచ్‌పీ క్రింద 1995 లో 150 రూపాయల విలువైన త్రీ హెచ్‌పీ మోటరుకు 825 రూపాయలకు పెంచడం జరిగింది. దీని వల్ల రైతాంగంపై ఆర్థికంగా భారం పడి, కరెంటుబిల్లు కట్టలేని పరిస్థితి ఏర్పడింది. చాలా మంది రైతులు బిల్లులు కట్టలేక మోటార్లను ఆపివేసి డీజిల్ ఆయిల్ మీద మోటార్లను వాడుకునేవారు. ఈ రోజు రైతులకు ఉచితంగా విద్యుత్‌ను సప్లై చేయడమే కాకుండా బకాయిలు కూడా రద్దు చేసిన ఘనత మన ముఖ్యమంత్రిగారికే దక్కింది. సుమారు 1200 కోట్ల రూపాయల బ కాయిలను ఈ ప్రభుత్వం రద్దు చేసింది. ఎస్సీ, ఎస్టీ లు ఉన్న గిరిజన ప్రాంతాల్లో 22 కోట్ల రూపాయల వరకు పేరుకుపోయిన సర్చార్జిలను రద్దు చేసింది. నాలుగు సంవత్సరాల కాంగ్రెస్‌పాలనలో ఒక్క సారి కూడా విద్యుత్ చార్జీలను పెంచలేదు. పరిశ్రమలకు ఇచ్చే కరెంటు చార్జీలు కూడా సుమారు మూడు సార్లు తగ్గించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ హయాంలో రైతుల గోళ్లు వూడకొట్టి కరెంటు చార్జీలను వసూలు చేయడమే కాకుండా, కరెంటు చార్జీలు కట్టని వారి మీద పోలీసు కేసులు పెట్టి వేధించడం జరిగింది. అనేకసార్లు కరెంటు బిల్లులు క ట్టని వారి మీద లాఠీ చార్జి చేసి, దుర్భాషలాడిన విషయాన్ని రైతులు మరచిపోలేదు. తెలుగుదేశం పార్టీ గతంలో అటువంటి ఘనకీర్తిని తెచ్చుకుంది.

పేదవానికి కడుపు నిండా తిండి ఉండాలి. రాష్ట్రంలో సుమారు 80 శాతం మంది పేదలకు తెల్లకార్డులు ఉన్నాయి. తెల్లకార్డులు ఉన్న ప్రతివారికి కిలో రెండు రూపాయలకు బియ్యం గొప్ప వరం లాంటిది. పేదలు సుఖ సంతోషాలతో ఉండడానికి ఇది గొప్ప కార్యక్రమం. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో ఎన్.టీ.రామారావు గారు రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తే దానిని చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చిన తర్వాత, దానికి తూట్లు పొడిచే విధంగా కిలో బియ్యం ధరను రు.5.50 కు పెంచడం జరిగింది. మద్యపాన నిషేధాన్ని సంపూర్ణ మద్యపాన నిషేధంగా అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి దానిని

సడలించడాన్ని ప్రజలు గమనించారు. మార్కెట్‌లో కిలో బియ్యం ధర 15 రుపాయలు ఉన్నప్పటికీ కూడా 1,80,00,000 మందికి 2,000 కోట్ల సబ్సిడీతో ఉగాది నుండి ఎంతో ఘనంగా పండుగ వాతావరణంలో కిలో రెండు రూపాయల బియ్యాన్ని ప్రజలు అందుకోబోతున్నారు. అందుకే ఈ యుగాన్ని స్వర్ణయుగంగా చెప్పాలి. కోట్లాది మంది ప్రజలకు ఇది మేలు చేసే కార్యక్రమం అని మనం గమనించాలి. గతంలో వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు ప్రతిపక్ష నాయకులుగా ఉన్నప్పుడు రాష్ట్రంలోని మహిళలకు, మహిళా సాధికారిత ఇస్తామన్నారు. ఆ మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా సాధికారత ఇస్తూనే , గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న డ్వాక్రా గ్రూపులు 1.25 రుపాయల వడ్డీ కడుతుంటే, దానిని 0.25 వడ్డీకే దానిని తగ్గించారు.

మిస్టర్ స్పీకర్ః ఉదయభాను గారూ, మీరు మాట్లాడడం మొదలు పెట్టి 40 నిముషాలు పూర్తయ్యింది, ఐదు నిముషాలలో పూర్తి చేయండి.

శ్రీ ఎస్ ఉదయభానుః అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు వారు చేయని పనులు కూడా చేశామని చెప్పడానికి నాలుగు గంటల సమయాన్ని తీసుకున్నారు. నాకు కనీసం 1.30 గంటల సమయం కావాలని తమరిని కోరుతున్నాను.
సా.4.20

ఈ పావలా వడ్డీ పథకం ద్వారా ఈ రాష్ట్రంలో 80 లక్షల మందికి ప్రత్యక్షంగా ప్రయోజనం కలుగుతున్న విషయం కూడా మనమందరం గమనించాలని కోరుతున్నాను. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయకబృందాలకు ఆర్థిక పరిపుష్టత కలుగచేసేందుకు ఈ పావలా వడ్డీ పథకం వారికి ఒక వరంలాంటిది. ఈ నాలుగు సంవత్సరాల్లో రూ. 13 వేల కోట్లు వివిధ బ్యాంకుల నుండి పావలా వడ్డీకే ఋణాలు పొందారు. రాబోయే సంవత్సరంలో దీన్ని మరో 10 వేల కోట్ల వరకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కేవలం 6 లక్షల 70 వేల గ్రూపులుంటే, ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సభ్యుల సంఖ్య 90 లక్షలకు పెరిగి, 7 లక్షల గ్రూపులకు చేరుకున్నాయి అంటే మరి ఈవేళ ప్రత్యేకంగా గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి చిన్నారెడ్డిగారు వచ్చిన తర్వాత అన్ని జిల్లా కేంద్రాలను తిరుగుతూ పావలా వడ్డీ పథకం లక్ష్యాన్ని నాలుగైదు రెట్లు పెంచడం, సభ్యుల్ని కొత్త గ్రూపుల్లో చేర్చడం జరుగుతోంది. పావలా వడ్డీ పథకాన్ని ఇందిరమ్మ పథకం కింద గృహాలు కట్టుకునే వారందరికీ కూడా బ్యాంకుల నుండి అదనంగా మరో రూ. 20 వేల ఋణ సౌకర్యాన్ని కల్పించడం, ఆ 20 వేల రూ.లకు కూడా పావలా వడ్డీ పథకాన్ని వర్తింప చేయడం అంటే, నిజంగా ఈవేళ ఇందిరమ్మ గ్రామాల్లో ఈ విధంగా ఇళ్ల నిర్మాణం ఇతోధికంగా జరుగుతున్నది . అందుకే రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి ఎంతో చక్కగా అభివృద్ధి చెందుతూ, పావలా వడ్డీ పథకం విజయవంతం అవుతోందని చెప్పడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను. అలాగే పావలా ప్రభంజనం మహిళా స్వయం సహాక సంఘాలకు, అలాగే చేనేత కార్మికులకు, మాజీ సైనికులు, మైనార్టీలు అందరికీ ఈ పావలా వడ్డీ పథకాన్ని వర్తింప చేయడానికి కృషి జరుగుతోంది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వడ్డీ భారం తడిసి మోపెడు అయి అన్ని వర్గాలు అప్పుల ఊబిలో కూరుకునిపోయి, ఈ రాష్ట్రాన్ని ఋణాంధ్రప్రదేశ్‌గా మార్చి, దేశం పాలకులు పాపం మూటకట్టుకుని, పేదల ఉసురు పోసుకున్నారు.

ఇందాక నేను చెప్పినట్లుగా జలయజ్ఞం ద్వారా రాష్ట్రంలో ఆయకట్టు విస్తీర్ణాన్ని అధికం చేయడంలో ఈ రాష్ట్రం సాధించిన ప్రగతి చూస్తే, 2009 మార్చి నాటికి 31 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు అందించడం

కోసం ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే ఈ రాష్ట్రంలో రైతులకు మనం ఋణాలు ఇవ్వడమే కాకుండా, ప్రత్యేకించి కౌలు రైతులందరికీ కూడా ఋణాలిచ్చిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమ్మంత్రి రాజశేఖర్‌రెడ్డిగారికే దక్కింది. గతంలో వ్యవసాయం చేసుకునే రైతులకు కూడా సరిగా ఋణాలు అందించకపోవడమే కాకుండా, వడ్డీ రేటు కూడా 12 శాతం ఉండేది. దాంతో రైతులు ఋణాల్ని సక్రమంగా చెల్లించేవారు కాదు. అయితే ఈవేళ స్వంతంగా వ్యవసాయం చేసుకునే రైతులకే కాకుండా, కౌలు రైతులకు కూడా సహకార, వాణిజ్య బ్యాంకులు ద్వారా ఋణ సౌకర్యం కల్పిస్తున్నాయంటే, ఈ ప్రభుత్వం వ్యవసాయానికి పెద్ద పీట వేయడమే. కౌలు రైతులకు కూడా ఋణాలు ఇస్తున్నారన్న విషయం మనమందరం గమనించాలి. అదే విధంగా గత ప్రభుత్వ కాలంలో 7 శాతం ఉన్న వడ్డీ రేటును 5 శాతానికి తగ్గించడం, సహకార బ్యాంకులే కాకుండా, వాణిజ్య బ్యాంకులు కూడా తక్కువ వడ్డీకే ఋణ సౌకర్యం కల్పించి, ఎక్కువ ఋణాలు మంజూరు అయ్యే విధంగా ఎప్పటికప్పుడు సమావేశాలు జరపడం కూడా ఈ ప్రభుత్వం చేస్తున్న పనుల్లో చెప్పుకోదగ్గ అంశంగా నేను భావిస్తున్నాను.

అదే విధంగా ఈ రాష్ట్రంలో ప్రతి రైతు తాను విస్తృతంగా పంటను పండించడమే కాకుండా, పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధరను ఈ ప్రభుత్వం కల్పిస్తోంది. అంటే ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో వ్యవహరిస్తోంది. ఈనాడు ఏ రైతు కూడా తనకు గిట్టుబాటు ధర రాలేదంటూ ఈ రాష్ట్రంలో బాధ పడే పరిస్థితి లేదు. అదే విధంగా ఈవేళ పంట దిగుబడి బాగా పెరిగింది. పంట విస్తీర్ణం పెరిగింది. గిట్టుబాటు ధరలు పెరిగాయి. ఈ విధంగా వ్యవసాయ రంగంలో కనీవినీ ఎరుగని మార్పులు వచ్చాయన్న విషయాన్ని మనమందరం గమనించాలి. అలాగే అన్నపూర్ణ ఆనందం, పంట పొలాలు పంట సిరులతో కళ కళలాడాలి. ఆత్మహత్యలే శరణ్యమన్న దుర్భర పరిస్థితుల్ని అధిగమించి, రైతులు ఆత్మ స్థయిర్యంతో ముందుకు వెళ్లి పంటల మీద దృష్టి పెట్టడంతో ఆహారధాన్యాల ఉత్పత్తి రికార్డు స్థాయికి చేరుకుంటోంది. 2006-07 సంవత్సరంలో 162 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయితే, 2007-08 సంవత్సరంలో 190 లక్షల టన్నులకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నాము. అదే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వ్యవసాయమే దండుగ అన్నారు. ఆ రోజున హైటెక్ పోకడలు పోయి రైతులకు సరైన సూచనలు ఇవ్వకుండా దిక్కుతోచని స్థితిలో రైతుల్ని వదిలివేసి, అప్పుల పాలు చేసి, ఋణాల ఊబిలోకి నెట్టివేయడంతో అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2003-04 లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 136 లక్షల టన్నులకు పడిపోయిన వాస్తవాన్ని మనమందరం గమనించాలి.

ఇక అధ్యక్షా, పశుక్రాంతి పథకం అమలు విషయానికి వస్తే, భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇప్పటి వరకు ఇటువంటి పథకం అమలు జరగలేదు. మన రాష్ట్రంలోనే ప్రప్రథమంగా అమలు చేయడం జరుగుతోంది. ప్రత్యేకంగా ముర్రా జాతి అనే పశువుల్ని హర్యానా రాష్ట్రం నుండి తెప్పించి, వాటిని ఈ రాష్ట్రంలో అభివృద్ధి చేసి తద్వారా రాష్ట్రంలో పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచేందుకు మన ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. రాష్ట్రంలో పశువుల సంఖ్య బాగా పెరగాలి, ఉన్న సంఖ్య కన్నా అధికంగా కొత్త జాతి పశువులని తేవాలని ప్రభుత్వం ఆలోచించి, పశుక్రాంతి పథకాన్ని అమలు జరుపుతోంది. ముర్రా అనే జాతి పశువులు ఉత్పత్తి మన రాష్ట్రంలో లేదు. కాబట్టి అటువంటి పశువుల్ని మన రాష్ట్రంలో పెంచేందుకు వీలుగా పాడి పశువులు పెంచే వారికి ఋణాలివ్వడానికి కూడా ప్రభుత్వం ముందుకు వస్తోంది. పాల ఉత్పత్తి గణనీయంగా పెరగాలంటే కొత్త రకమైన జాతి పాడి పశువుల్ని ఈ రాష్ట్రంలో పెంచాలి. అందుకే హర్యానా రాష్ట్రం నుండి 1 లక్షా 32 వేల ముర్రా జాతి

పాడి పశువుల్ని తీసుకుని రావాలని, తద్వారా పాల ఉత్పత్తిని ఈ రాష్ట్రంలో అధికం చేయాలని, అందుకు గాను న్న, సన్నకారు రైతాంగానికి ఋణాలివ్వాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

*అదే విధంగా ఈ పథకం కింద పాడి పశువులు పెంచుకునేందుకు వీలుగా మహిళలకు కూడా ఋణ సహాయం అందిస్తోంది. తమ భర్తల సంపాదనతోపాటు తాము కూడా పాల వ్యాపారంతో ఎంతో కొంత ఆర్థిక పరిపుష్టత పెంచుకోవాలని చెప్పి వారికి కూడా సంవత్సరానికి రూ. 48 వేలు అంటే నెలకు సుమారుగా రూ.4 వేలు పైగా ఆదాయం వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఆదాయం పెంచేందుకు ఏ విధమైన మెళకువలు పాటించాలని చెప్పేందుకు గాను వెటర్నరీలో నిష్ణాతులైన వారి చేత కాలిక్యులేట్ కూడా చేయించడం జరుగుతోంది. ఏ ప్రాంతంలో అయినా సరే ఒక రెండు పశువుల్ని, రెండు గేదెల్ని ఒక కుటుంబానికి ఇచ్చి,* ఋణంలో సగం వరకు సబ్సిడీగా ఇస్తూ, ఈ లక్షా 32 వేల పశువులతో ఈ రాష్ట్రంలో పాల ఉత్పత్తి 7935 మెట్రిక్ టన్నులకు చేరుకోవాలని ప్రభుత్వం ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకున్నది. ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే, అనాడు పశువులన్నీ వట్టి పోయాయి అధ్యక్షా. వట్టిపోయిన పాడిపశువులు బక్కచిక్కిపోయి, కబేళాలకు తరలించడం జరిగింది. ఆనాడు సరైన ప్రోత్సాహం ఉండేది కాదు. మరి ఈనాడు ప్రోత్సాహమే కాకుండా ఆర్థిక వనరులు కల్పించడంతోపాటు సబ్సిడీ కూడా ఇచ్చి రైతాంగానికి మేలు చేసే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేపడుతున్నదంటే నిజంగా ఇది రైతుల అదృష్టం. నిజంగా రైతు రాజు అవడానికి ఇవన్నీ తార్కాణాలు. అదే విధంగా భూ పంపిణీ.

సా . 4 . 30

భూ పంపిణీ కూడా మనం గత నాలుగు సంవత్సరాల నుండి చూస్తున్నాము . నాలుగు విడతలుగా రాష్ట్రంలో, తాతల కాలం నుండి చిన్నకారు, సన్నకారు రైతాంగం, ఎకరం, రెండు ఎకరాలు ఉండి, సరైన భూమి హక్కు పత్రాలు లేక బ్యాంకులలో గానీ, సొసైటీలలో గానీ రుణాలు దొరకక, ప్రైవేటు వడ్డీకి నూటికి రు . 4, 5 వంతున తెచ్చి, వ్యవసాయం గిట్టుబాటు లేక అనేకరకాలుగా పేదవారు ఇబ్బందులకు గురౌతుంటే డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు పాదయాత్రలో ఇవన్నీ చూచి ప్రత్యేకంగా భూ పంపిణీ అనే వినూత్నమైన కార్యక్రమం తెచ్చి 6 లక్షల ఎకరాల పైన, నాలుగున్నర లక్షల మంది రైతాంగానికి హక్కు కలిగించేవిధంగా పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చిన ఘనత ఈ రాష్ట్రప్రభుత్వానికి దక్కుతుంది . గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమంలో పట్టాదారు పాసు పుస్తకాలు కావాలని రైతులు పదే పదే చెప్పులరిగేలా తిరిగినా కూడా ఎటువంటి ఉపయోగం లేకుండా పోయింది . ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం హయాములో వచ్చిన మొదటి సంవత్సరంలోనే అర్హత ఉన్న అందరికీ హక్కుపత్రాలను ఇవ్వడంతో పాటు పట్టాదారు పాసుపుస్తకాలతో పాటు వ్యవసాయ భూములను బాగుచేసుకోవడం కోసం, రాళ్లు రప్పలు చెట్లను తొలగించడం కోసం వాళ్లకు ఇందిరప్రభ అనే కార్యక్రమం ద్వారా వడ్డీ లేకుండా, ఉచితంగా, ప్రతివారు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ప్రభుత్వం ఇచ్చింది . ఇందిరప్రభ క్రింద సుమారు రు . 5 కోట్లు కేటాయించి ఉచితంగా భూములు అభివృద్ధి చేసుకుని అనేకరకాలుగా మామిడి, జామ, నిమ్మ వంటి పండ్లతోటలు చేసుకుంటూ వారు సంతోషంగా ఉన్నారు . ఈ విధంగా భూ పంపిణీ వలన రైతాంగానికి మేలు జరిగింది . ఇందిరమ్మ పథకం రాష్ట్రంలో జరుగుతున్న కార్యక్రమాలలో ముఖ్యమైనది, మన ముఖ్యమంత్రిగారికి ప్రీతిపాత్రమైన కార్యక్రమం . ఈ పథకంలో దశలవారీగా మూడుదశలలో ప్రతివారికి, ప్రతిగ్రామంలోను పూరిపాక లేకుండా ప్రతివారికి చిన్నగూడు లాంటిది

కల్పించాలని ఆర్‌సిసి శ్లాబ్‌తో చిన్నగది కట్టుకోవాలని రు . 25 వేలు, రు . 3 వేలు మరుగుదొడ్డి, రు . 5 వేలు స్థలం చదును చేసుకోడానికి సుమారు రు . 30 వేల పైచిలుకు ఇందిరమ్మ గ్రామాలలో ఇండ్లు కట్టుకునే కార్యక్రమం ఎంతో ముమ్మరంగా జరుగుతున్నది . గత రెండు సంవత్సరాలలో చూస్తే 20 లక్షల ఇండ్లు పూర్తి అయినాయి . సాలీనా 7 లక్షల ఇండ్లు పూర్తి పూర్తవుతూ, 20 లక్షలు పూర్తి కాబడి, మరొక 20 లక్షలు రాబోయే సంవత్సరం పూర్తిచేయాలని ప్రభుత్వం అంచనావేయడం జరిగింది . 40 లక్షల ఇండ్లు భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేదు . ఇందిరమ్మ గ్రామాల క్రింద ఈ విధంగా కట్టిన ఘనత మన రాష్ట్రానికే దక్కుతుంది. పేదలు గౌరవంగా గుండెమీద చేయివేసుకుని ఆనందంగా , ఇంటికి యజమానులం అయ్యామని గర్వంగా చెప్పుకునే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడింది . ఆనాడు తెలుగుదేశం పార్టీ హయాములో ఇండ్లు కట్టుకోవాలని, ఆ ప్రాంత నాయకులు, అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా ఒక్క ఇల్లు మంజూరు కాలేదు . ఇల్లు తీసుకోవడం కోసం వెళ్లినవారు రు . 2 వేలు లంచం ఇచ్చే పరిస్థితి రోజులలో ఉండేది . ఇప్పుడు స్వర్ణయుగంగా అడిగిన ప్రతివాడికి పార్టీలకు, కులాలకు, వర్గాలకు అతీతంగా ప్రజానీకానికి ఇళ్లు ఇచ్చి ఆదరించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది . ఇవన్నీ అభివృద్ధికి సంకేతాలు .

పెన్షన్ల విషయానికి వస్తే ప్రతినెల 1 వ తేది వరకు అర్హులైన ప్రతి ఇంటి తలుపు తట్టి గ్రామ అధికారులు, గ్రామ సర్పంచ్ రు . 200 సొమ్మును తు చ తప్పకుండా ప్రతినెల ఇస్తున్నారు . ఆనాడు ఎంతోమందికి పెన్షన్లు ఇవ్వలేదు . కొంతమందికి ఆరునెలలకు ఒకసారి నెలకు రు . 75 వంతున ఇస్తే ఇపుడు ప్రతినెల రు . 200 ఇస్తుంటే ఇది స్వర్ణయుగం కాదా . ఒకవైపు కిలో రు . 2 లకే బియ్యం , మరొకవైపు రు . 200 పెన్షన్, ముసలివారికి 70 సంవత్సరాలు దాటి దిక్కులేని పరిస్థితి ఉన్నవాళ్లకు ఆత్మస్థైర్యం కలిగించేవిధంగా ఆనందమయంగా జీవితం గడపడానికి ఈ రు . 2 కిలో బియ్యం ఒక వరం లాంటిదని తెలియజేస్తున్నాను . అంగన్‌వాడి కేంద్రాలలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాములో పనిచేస్తున్న టీచర్లకు, హెల్పర్లకు జీతాలు పెంచాలని అడిగితే, గుర్రాలతో తొక్కించి, అరెస్ట్‌చేసి వారిని ఏవిధంగా అనేకరకాలుగా ఇబ్బందులకు గురిచేశారో రాష్ట్రప్రజానీకానికి తెలుసు . ఈ ప్రభుతం అంగన్‌వాడీ సెంటర్లు పెంచడమే కాకుండా, అందులో పనిచేసే వారి జీతభత్యాలు అంగన్‌వాడీ టీచర్లకు రు . 400, హెల్పర్స్‌కు రు . 200 పెంచి వారు జీవితాలను ఆనందంగా గడిపేవిధంగా , వారికి ఆత్మస్థైర్యం కలిగించేవిధంగా అటువంటి అవకాశం వారికి కల్పించి ఈ ప్రభుత్వం అంగన్‌వాడి సెంటర్లను ప్రోత్సహించిన విషయం తెలుసుకోవాలి .

చేనేత కార్మికులకు ప్రభుత్వం చేయూత ఇచ్చింది . చేనేత కార్మికులు వారు నేసిన గుడ్డను ఎవరూ కొనే పరిస్థితి లేదు . తెలుగుదేశం ప్రభుత్వం హయాములో ఆప్కో సెంటర్లు ప్రోత్సాహం లేక మూసివేసి, అందులో పనిచేస్తున్న ఉద్యోగులను రిట్రెంచ్ చేయడం జరిగింది . చేనేత కార్మికులు వారు నేసిన వస్త్రాలకు సరైన ఆదరణ లేక అనేకచోట్ల ప్రకాశం జిల్లా, చీరాల లాంటి ప్రాంతాలలో , తెలంగాణాలో కరీంనగర్ జిల్లాలో ,చాలామంది , ఆనాడు మనం చాలాసార్లు చూచాము . చేనేత కార్మికుల బ్రతుకులు దిక్కుతోచని పరిస్థితులలో ముఖ్యమంత్రి డా వై ఎస్ రాజశేఖర రెడ్డి గారు వారికి చేయూతనిచ్చి ప్రత్యేకంగా రు . 37 కోట్లుతో 11 ప్రాజెక్టులు ఏర్పాటుచేసి ఫండ్ ఇచ్చి, పునరుద్ధరించి, తద్వారా 1 లక్ష 7 వేల మంది చేనేత కార్మికులకు ఉపాధి కల్పించిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో జరిగింది .

అలాగే రేషన్‌కార్డులు తెలుగుదేశం ప్రభుత్వ హయాములో ప్రతి జన్మభూమి కార్యక్రమంలో కూడా షామియానాల క్రిందకు వచ్చినవారిలో 80 శాతం మంది తెల్లకార్డుల కోసం వచ్చేవారు . ప్రతి జన్మభూమికి వినతిపత్రాలు ఇవ్వడం తప్ప ఎటువంటి ప్రయోజనం కలగలేదు . ఎటువంటి తెల్లకార్డులు రాలేదు . ఆ విధంగా తిరిగి తిరిగి విసిగి వేసారిపోయి, జన్మభూమిని బహిష్కరించే పరిస్థితి వచ్చింది . కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో గౌ . ముఖ్యమంత్రి డా . వై.ఎస్ రాజశేఖర రెడ్డిగారు రాగానే తెల్లకార్డుల వెల్లువ ఏ విధంగా ఉందో మనం చూశాము . అడిగిన, అర్హత ఉన్న ప్రతివాడికి తలుపుతట్టి ఐరిస్ విధానం ద్వారా తెల్లరేషన్‌కార్డులు ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుంది . తెల్లకార్డుల ద్వారా అనేకమంది పేద విద్యార్థులు, పేద రోగులు , అనేకరకాల ప్రజానీకం, అనేక రకాల అవకాశాలు ఈ ప్రభుత్వంలో వాడుకోడానికి అవకాశం ఉంది . ఆ విషయం మనం గమనించాలి .
సా. 4.40

ఐ.టి. ఎగుమతుల విషయానికొస్తే, ఈ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలలో ఐ.టి. ఎగుమతులు చాలా ముఖ్యమైనవి. పారిశ్రామిక రంగానికి సైతం డా. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సాహకాలు ప్రకటించడంతో పారిశ్రామిక ఎగుమతులు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. 2006-07 సంవత్సరంలో పారిశ్రామిక ఎగుమతుల విలువ రు.40,600 కోట్లు కాగా అందులో ఐటి ఎగుమతుల విలువ రు.18582 కోట్లు కావడం విశేషం . అదే గత ప్రభుత్వపు చీకటి రోజులలో పారిశ్రామికాభివృద్ధి బాగా కుంటుపడిపోయింది. హైదరాబాదులో తప్ప ఎక్కడా అభివృద్ధి చెందలేదు. 2003-04లో పారిశ్రామిక ఎగుమతుల విలువ రు.15,380 కోట్లు మాత్రమే వుండేవి. ఐటి పేరు ఘనంగా చెప్పుకునే పాలకుల హయాంలో ఐటి డొల్లతనానికి నిదర్శనంగా వుండేది.

అట్లానే ఫాబ్‌సిటీ. అంతర్జాతీయ హార్డ్‌వేర్ రంగంలో స్థానం కల్పిస్తూ, దేశంలోనే తొలి ఫాబ్‌సిటీ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. వేలాది మందికి ఫాబ్‌సిటీలో బంగారు భవిష్యత్తు వుంది. ఆనాడు కేవలం హైటెక్ మాటలు చెప్పి అభివృద్ధి చేయకపోగా, విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాలకు, చిన్న చిన్న పట్టణాలకూ కూడా ఐటి రంగాన్ని విస్తరించి ఎగుమతులను చేయడం ద్వారా ఆ రంగాన్ని ప్రోత్సహించడం ఈ ప్రభుత్వం యొక్క గొప్ప లక్ష్యం . ఐటిలో అసాధారణ ప్రగతి వుంది. ఐటి వల్ల 1,00,600 మందికి ఉపాధిని కల్పించిన ఘనత మా కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది. కాని గత ప్రభుత్వ హయాంలో హైటెక్ ముఖ్యమంత్రిగా కేవలం ప్రచారం చేసుకున్నారు కాని వాస్తవంగా ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఘంటాపథంగా చెప్పగలను.

అట్లానే మూసివేసిన పరిశ్రమలు. గత ప్రభుత్వ హయాంలో పెట్టుబడులు లేక, ప్రోత్సాహకాలు లేక షుగర్ పరిశ్రమ, చేనేత పరిశ్రమ, పాల ఉత్పత్తి పరిశ్రమ ఖాయిలా పడ్డాయి. షుగర్ పరిశ్రమను మూసివేయడం వల్ల ఎన్ఎస్ఎఫ్ వంటి పెద్ద పెద్ద సంస్థలలో పనిచేసే ఉద్యోగులు బజారు పాలయ్యారు, వారి జీవన పరిస్థితులు చిన్నాభిన్నమయ్యాయి. ఆ ప్రభుత్వం చేసిన పొరపాటును కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సరిచేసింది. ఖాయిలా పడిన పరిశ్రమలను తిరిగి తెరిపించి వాటికి ప్రోత్సాహకాలను రాయితీలను తక్కువ వడ్డీలకు రుణాలను అందజేసి, తొలగించిన ఉద్యోగులకు తిరిగి ఉద్యోగాలను కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది.

స్థానిక సంస్థలను పటిష్టపరచాలని, వాటిని బలోపేతం చేయాలని మహాత్మా గాంధీజీ కలలు కన్నారు. గ్రామ స్వరాజ్యం రావాలని ప్రజలందరూ కూడా కలలు కన్నారు. రాజీవ్ గాంధీ గారి స్ఫూర్తితో 73, 74 రాజ్యాంగ సవరణల ప్రకారం స్థానిక సంస్థలకు పూర్తి అధికారాలను బదలాయించడం జరుగుతోంది. గత ప్రభుత్వపు చీకటి రోజులలో కేవలం పంచాయతీ సర్పంచ్ నామ మాత్రంగా వుండేవాడు. జన్మభూమిలో నోడల్ ఆఫీసర్‌ను వేస్తే, ఆయనే చక్రవర్తిగా వుండేవాడు, సర్పంచ్ ఎటువంటి అధికారాలు లేకుండా వుండేవాడు. ఆ విధంగా వారు స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసారు. కాని ఈనాడు ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధికి ఒక గౌరవాన్ని కల్పిస్తూ, హక్కులతోపాటుగా అధికారాలను కూడా బదలాయించడం జరిగింది, వారి జీత భత్యాలను పెంచిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. అట్లాగే రాజీవ్ యువశక్తి ద్వారా 1.06 లక్షల మంది యువకులకు ప్రయోజనం చేకూరింది. మన రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎటువంటి ఉద్యోగ నియామకాల ప్రక్రియ చేపట్టక ఖాళీగా వుండేవారు. కానీ ఈనాడు సర్వీసు కమీషన్ ద్వారా గ్రూప్ 1, గ్రూప్ 2 పోస్టులను, ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ వేకెన్సీలను నింపుతూ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతోంది.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

సర్వీసు కమీషన్ ద్వారా రిక్రూట్‌మెంట్లు జరుగుతున్న మాట వాస్తవం . మీరు 2006వ సంవత్సరంలో ఎన్ని ఉద్యోగాలు వచ్చాయి, 2007వ సంవత్సరంలో ఎన్ని ఉద్యోగాలు వచ్చాయనే గణాంకాలను చూస్తే మీకే తెలుస్తుంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, అనేక విధాలుగా ప్రాధాన్యతలను ఇస్తూ, అనేక రాయితీలను ఇస్తూ పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సకల చర్యలను తీసుకుంటున్నది. భారత దేశంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో మూడవ రాష్ట్రం . మొదటి రాష్ట్రం మహారాష్ట్ర, రెండోది గుజరాత్, మూడోది మన రాష్ట్రం . ఒకప్పుడు 11వ స్థానంలో వున్న మన రాష్ట్రం నేడు మూడవ స్థానంలోకి వచ్చింది. ముఖ్యమంత్రి గారు ఎంతో ముందు చూపుతో పారిశ్రామికంగా ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో అనేక ప్రోత్సాహకాలు, రాయితీలను ఇస్తూ ముందుకు తీసుకెళ్లడం జరుగుతోంది.

ఇక మైనారిటీల అభివృద్ధి విషయానికి వస్తే, గత ప్రభుత్వంలో మైనారిటీలకు 1994-2004 మధ్య గల 10 సంవత్సరాల కాలంలో రు.148 కోట్లు కేటాయిస్తే, ఈనాడు ఈ ప్రభుత్వం 2007-08 లో రు.145 కోట్లు, 2008-09లో రు.177 కోట్లు కేటాయించడమే కాకుండా కరీంనగర్, నల్గొండ జిల్లాలలో ఉర్దూ భాషను అధికార భాషగా గుర్తించి, ఆ భాషను గౌరవించడం జరిగింది. సంక్షేమ రంగంలో కాని, అభివృద్ధి కార్యక్రమాలలో కాని ఈ రాష్ట్రం ఎంతో ముందంజలో వుంది. ఈ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. అటువంటి చక్కటి కార్యక్రమం మన దేశంలోనే కాదు, ప్రపంచంలో కూడా ఎక్కడా అమలు జరగడం లేదు. పేదలకు సామాజిక, ఆరోగ్య అభివృద్ధిని కల్పించడం కోసం మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిగారు వినూత్నమైన పద్ధతిలో ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధి కూడా నిజంగా ఎక్కడా లేదు.

మ.4.50

ఈ రోజు షుమారు ఒక లక్షలాది పేద రైతులకు రు.300 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లక్ష మంది పేద రోగులకు ఈ ప్రభుత్వం సహాయం చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడు

గారు కేవలం 9 సంవత్సరాల్లో రు.30 కోట్లు మాత్రమే విడుదల చేశారు. ఈ నాలుగు సంవత్సరాల ఈ ప్రభుత్వ హయాంలో రు.300 కోట్లు చేశారు. లక్ష మంది పేద రైతులకు సహాయం అందించింది. ఆ రోజు చీకటి రోజులలో చంద్రబాబునాయుడు ప్రభుత్వ హయాంలో రు.30 కోట్లు ముఖ్యమంత్రి సహాయం నిధి చేశారు. అప్పటికి ఇప్పటికీ చూస్తే ఎంత అభివృద్ధి జరిగిందో తెలుగుదేశం పార్టీ సభ్యులు గుండె మీద చేయి వేసుకుని ఆలోచించాలి. ఈ రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందిందో ఆలోచన చేయాలని కోరుతున్నాను. అదే విధంగా, ఇందిరమ్మ గ్రామాలలో ఊరూరా, మైనర్ ఇరిగేషన్ చెరువులు త్రవ్వించారు. ప్రధాన మంత్రి ప్రత్యేక ప్యాకేజ్‌లాంటివి కూడా చాలా జరుగుతున్నాయి. ఈ విధంగా ఈ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చెప్పుకోవా లంటే తమరు ఇచ్చిన సమయం చాలదు. ఎన్ని రోజులు చెప్పినా ఈ నాలుగు సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధికి సమయం చాలదు. ప్రధానమైన విషయాల గురించి చర్చించాము. ఈ రోజు ఈ అభివృద్ధిని అందరూ దృ ష్టిలో పెట్టుకొని ఈ ద్రవ్య వినిమయ బిల్లును అందరూ ఆమోదించాలని సభ్యులను కోరుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డిః అధ్యక్షా, చాలా దురదృష్టకరం. 40 పద్దులు ఉంటే, 6 పద్దుల మీద చర్చ జరిగింది. 34 పద్దుల మీద చర్చ జరగకుండా మొత్తం గిలిటెన్ చేసుకొని ఈ రోజు ద్రవ్య వినియోగ బిల్లు మీద మనం చర్చించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇది చాలా బాధాకరమైన విషయం. 4 సంవత్సరాల బడ్జట్‌ని ఈ రోజు పూర్తి చేసుకుంటున్నాము. గత బడ్జట్ చూస్తే, 2006-07 సంవత్సరానికి రు.56,501.81 కోట్లు, 2007-08లో రు.79,598.94 కోట్లు, 2008-09లో రు.1.455 లక్షల కోట్లతో బడ్జట్‌ని ప్రవేశపెట్టడం జరి గింది. వాటితోబాటు అప్పులు చూసినట్లయితే, 2003-04లో రు.58,777 కోట్ల అప్పులు, 2004-05లో రు.66,393 కోట్లు, 2005-06లో రు.70,408 కోట్లు, 2006-07 సంవత్సరానికి రు.75,421 కోట్లు, 2007-08లో రు.83,888 కోట్లు, 2008-09లో రు.93,593.8 కోట్లు అప్పు పెరిగింది. దీనికి వడ్డీ 2008-09లో మొత్తం తెచ్చిన అప్పుకు రు.8,629 కోట్లు ప్రభుత్వం అప్పుకు వడ్డీ చెల్లించడం జరుగు తుంది. గత సంవత్సరం 2007-08లో మొత్తం బడ్జట్ రు.79,598.94 కోట్లు అయితే ఈ డబ్బు ఎంత ఖర్చు పెట్టారు. దేనికి దేనికి పెట్టారు? బడ్జట్‌లో ప్రవేశపెట్టిన ప్రకారంగా పెట్టడం కాకుండా వారి ఇష్టానుసా రంగా డబ్బు అటూ, ఇటూ డైవర్ట్ చేసి వాడుకోవడం జరిగింది. దేనికి ఇంత పెట్టాలని దానికి సంబంధించిన వివ రాల సమాచారం వారి దగ్గర ఉందో లేదో తెలియదు. ఎవరికీ అర్థంకాని పరిస్థితి కనబడుతోంది. ముఖ్యంగా, ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనారిటి వర్గాలకు సంబంధించిన వారు పెద్ద ఎత్తున మన రాష్ట్రంలో ఉన్నారు. ఈ రోజు రాష్ట్రంలో ఎస్‌సి,ఎస్‌టిలకు ఉప ప్రణాళిక ప్రకారంగా, ఎస్‌సిలకు 16.2 శాతం, ఇచ్చినట్లయితే ఎస్‌టిలకు 6.6 శాతం నిధులు కేటాయించవలసిన అవసరం ఉంది. కానీ వీరి జనాభా నిష్పత్తి ప్రకారంగా బడ్జట్‌లో నిధులు కేటాయించకుండా కేటాయించినవి ఖర్చు చేయకుండా ఈ వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుంది. మహా రాష్ట్రలో ఎస్‌సిలకు నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చేయడంవల్ల పిల్లలకు బాగా చదువుకునే అవకాశం కల్పిస్తున్నారు. గేట్ పరీక్ష వ్రాసే విద్యార్థులకు బయట దేశాలకువెళ్లడానికి విద్యార్థులకు రు.20.00 లక్షలు మహారాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది. ఎస్‌సి,ఎస్‌టిలకు మన రాష్ట్రంలో నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చేసినా కావలసిన నిధులు కేటాయించకపోవ డంవల్ల అవి ఊరికే, ఉత్సవ విగ్రహాలుగా ఉండే పరిస్థితి వచ్చింది. ఎస్.సి,ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులు ఈ రోజు భర్తీ చేయకుండా అన్ని ఖాళీలు పెట్టడం జరుగుతుంది. బిసిల విషయంలో రాష్ట్రంలో 4 కోట్ల మంది ఉన్నారు. దీనిలో 60 రకాల వృత్తుల వారున్నారు. కేవలం ఈ బడ్జట్‌లో రు.896.60 కోట్లు మాత్రమే కేటాయించారు. రాష్ట్రంలో వారు 50 శాతం జనాభా ఉన్నారు. బిసి వర్గాలు, వివిధ వృత్తులలో వివిధ రంగాలలో ఉన్నారు. మొత్తం జనాభా మన రాష్ట్రంలో ఉన్న వారిలో చూస్తే 50 శాతం ఉంటే, సంక్షేమం కోసం కేటాయించింది కేవలం బడ్జట్‌లో ఇచ్చింది చాలా తక్కువ. వీరి సంక్షేమం ఏ విధంగా జరగవలసి ఉందో ఆలోచించవలసిన అవసరం

ఉంది. చాలా ఎక్కువగా ఈ బడ్జెట్‌లో ఈ వర్గాలకు నిధులు కేటాయించవలసిన అవసరం ఉంది. ఈ రోజు ఫెడరేషన్ ఏర్పాటు చేశారు. రజక ఫెడరేషన్ ఉంది. రాష్ట్రంలో వీరు 30 లక్షల మంది ఉన్నారు. ఈ సంవత్సరం రు.1.18 కోట్ల నిధులు కేటాయించారు. ఈ వృత్తుల మీద ఆధారపడిన వారు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారి సంక్షేమం కోసం ఈనాడు రు.18 లక్షలు మాత్రమే కేటాయించారు. ఈ వృత్తుల మీద ఆధారపడిన వారు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారి సంక్షేమం కోసం ఇంత తక్కువ కేటాయించడం వల్ల ఏ విధంగా ఈ వృత్తిని ఆదుకోవడానికి అవకాశం ఉంటుంది. దయచేసి రజక వృత్తిదార్లకు అదనంగా డబ్బు కేటాయించివలసిన అవసరం ఉంది. నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ కూడా ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో 20 లక్షల మంది ఉన్నారు. ఈ సంవత్సరం రు.70 లక్షలు మాత్రమే కేటాయించారు. వారు బాగా ఉంటే అందరూ అందంగా ఉండడానికి అవకాశం ఉంటుంది. వారు సంక్షోభంలో పడితే తరువాత జుట్టు పెరిగి అందరూ చూడడానికి అసహ్యంగా ఉండే పరిస్థితి ఉంది. వారి సంక్షేమాన్ని చూడాలి. ఇప్పుడు కేటాయించిన రు. 70 లక్షలు ఏ మాత్రమూ సరిపోదు. ఇంకా పెద్ద మొత్తంలో వారి సంక్షేమం కోసం వారి వృత్తిని కాపాడడానికి ఆ విధంగా కేటాయించవలసిన అవసరం ఉంటుంది. వడ్డెర ఫెడరేషన్ గురించి ఆలోచిస్తే, వీరు రాష్ట్రంలో 30 లక్షల మంది ఉన్నారు. కేవలం రు. 50 లక్షలు మాత్రమే కేటాయించారు. ఈ వడ్డెర పని చేసేవారు కంకర కొట్టేవారు, మట్టి పని చేసే వారు, పార పని చేసే వారు రకరకాల పని చేస్తున్నారు. వీరికి చాలా తక్కువగా కేటాయించారు. వారికి కూడా డబ్బు అదనంగా పెంచవలసిన అవసరం ఉంది. అదే విధంగా, గొర్రెల, మేకల ఫెడరేషన్ ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో 10 లక్షల కుటుంబాలు ఉంటే కేవలం ఈ సంవత్సరం రు.15 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. గొర్రెలు, మేకలు బాగా అభివృద్ధి కావాలంటే వాటిని ఇంకా పెంచాలంటే, గొర్రెలు, మేకలు కాసుకునేవారు గొర్రె కాపర్లను ముందు ఎంకరేజ్ చేయవలసిన అవసరం ఉంది. వారికి కావలసిన లోన్స్ ఇప్పించడంలో రాయితీలు కల్పించడంలో ఈ రు.15 కోట్లు ఏ మాత్రమూ సరిపోదు. వారికి కూడా అదనంగా పెంచవలసిన అవసరం ఉంది. వారు ఈ విషయంలో అనేకసార్లు ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ చేశారు.

**సా.5.00**

ఇక మత్స్యకారుల విషయానికి వ స్తే మనం మొన్ననే ఇక్కడ చర్చించుకున్నాము. వారి సంక్షేమం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు అదనంగా బడ్జెట్ కేటాయించినట్లు తెలిపారు. వీళ్లు 20 లక్షల మంది వరకు వున్నారు. వాళ్లకు రు. 97 కోట్ల 86 లక్షల 87 వేలు మాత్రమే బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. వాళ్లు మన రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో వున్నారు. చాలా పేదరికంలో వున్నారు. వాళ్లకు ఇళ్లు గాని, ఇళ్ల స్థలాలు కాని లేవు. వాళ్లకు సరియైన వైద్య సౌకర్యాలు లేవు. వాళ్ల పిల్లల చదువులకు గ్యారంటీ లేదు. కాబట్టి మత్స్యకారులకు ఇంకా అదనంగా బడ్జెట్ కేటాయించి వారిని ఆదుకోవాల్సిన అవసరమున్నది. ఇక చేనేత రంగం విషయానికి వస్తే గతంలో ప్రతిపక్షనేతగా వున్న ఇప్పటి గౌరవ ముఖ్యమంత్రి గారు చేనేత కార్మికుల ఆత్మహత్యల విషయంలో మేం అధికారంలోకి వస్తే ఏ ఒక్క చేనేత కార్మికుడా ఆత్మహత్య చేసుకోకుండా కాపాడతామని, వారి ఆకలిచావులను అరికడతామని, వాళ్ల వృత్తిని కాపాడతామని చెప్పటం జరిగింది. చేనేత కుటుంబాలు మన రాష్ట్రంలో 14 లక్షలుండగా వారికి కేటాయించిన బడ్జెట్ కేవలం రు. 164 కోట్ల 48 లక్షలు మాత్రమే. చేనేత రంగం ఒకప్పుడు మన దేశంలోనే ఒక ప్రత్యేక గుర్తింపును కలిగివుండి ఎంతో ప్రసిద్ధి పొందివుండేది. అలాంటి చేనేతరంగం ప్రస్తుతం పూర్తిగానిర్వీర్యమైపోయింది. మన చేనేత కార్మికులకు ఇప్పటికి కూడా సరియైన పని దొరకక వాళ్లు వలసలు పోతూనే వున్నారు. చేనేత కార్మికులు ఇప్పటికీ ఆకలి చావులకు, ఆత్మహత్యలకు గురి అవుతూనే వున్నారు. కాబట్టి అలాంటి చేనేతకారులకు, చేనేత కార్మికులకు మరింతగా బడ్జెట్ కేటాయించి వాళ్లకు బ్యాంకుల ద్వారా రుణాలివ్వడానికి, సబ్సిడీకి అర్హత కలిగించేందుకు వీలుగా వాళ్లకు అవసరమైన

మేరకు రుణాలు విరివిగా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అప్పుడు మాత్రమే ప్రభుత్వానికి ఒక గౌరవం, ప్రతిష్ట కలుగుతుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. అదేవిధంగా కల్లుగీత ఫెడరేషన్ వున్నది. కల్లుగీత పని మీద ఆధారపడిన వారు దాదాపు పది లక్షల కుటుంబాల వరకు మన రాష్ట్రంలో వున్నారు. అట్లాగే దాదాపు 50 లక్షల మంది గీత కార్మికులున్నారు. కల్లు గీత సందర్భంలో యాక్సిడెంట్లకు గురై కాళ్లూ చేతులూ కోల్పోయినవారు, చనిపోయినవారూ ఎంతోమంది వున్నారు. నాలుగు సంవత్సరాలవుతున్నా అలాంటివారికి ఎక్స్ గ్రేషియా చెల్లింపు విషయం ఇంకా పెండింగులో వున్నది. వాళ్ల దాని కోసం ఎక్సయిజ్ డిపార్ట్‌మెంటు చుట్టూ తిరుగుతున్నారు. అయినప్పటికీ అధికారులు వాళ్లకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపు విషయంలోచాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఎన్నిసార్లు అప్పీల్ చేసుకన్నా పట్టించుకోని పరిస్థితుల్లో వాళ్లు డైరెక్ట్‌గా హైకోర్టుకు పోయే పరిస్థితికి సిద్ధమవుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 766 జీవోతెచ్చి మునిసిపాలిటీ ఏరియాలలోని 1800 కల్లుదుకాణాలను రద్దు చేసి వాళ్ల పొట్టలు కొట్టిన సందర్భంలో వాళ్లు తమ జీవనాధారం కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి వచ్చినందున ఆ జీవోను రద్దు చేయాలని హైదరాబాదులో వేలాదిమందితో అనేకసార్లు ర్యాలీలు, ధర్నాలు నిర్వహించినా ఈ ప్రభుత్వం కనికరించని పరిస్థితుల్లో ఈ రోజున వాళ్లు ఉపాధి కోల్పోయిన కొంతమంది, అంటే 159 మంది గీత కార్మికులు ఆత్మహత్యలు కూడా చేసుకున్న పరిస్థితి వున్నది. ఇప్పటికి కూడా అక్కడక్కడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి కొనసాగుతున్న నేపథ్యంలో ఆయా కుటుంబాల వారిని ఆదుకోవడానికి ఆ 766 జీవోను ప్రభుత్వం తప్పక సవరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అప్పుడు మాత్రమే ఆ ప్రజలకు ఈ ప్రభుత్వం మీద ఆ వర్గాల వారికి నమ్మకం, విశ్వాసం కలుగుతుందని గుర్తు చేస్తున్నాను.

అట్లాగే తెలంగాణాలో చాలామంది వాయిద్య కళాకారులున్నారన్న సంగతి తమకు తెలియనిది కాదు అధ్యక్షా. వాయిద్య కళాకారులంటే గంగిరెద్దుల వాళ్లు, బుడబుక్కలవాళ్లు, హరికథలు, బుర్రకథలు ఒగ్గుకథలు మొదలైనవి చెబుతూ తమ జీవనం కొనసాగించే అనేకమంది కళాకారులు తెలంగాణాలో చాలామంది వున్నారు. అట్లాగే వృత్తిపని చేసుకొని జీవనం కొనసాగించే వడ్రంగులు, కమ్మర్లు, కుమ్మర్లు, స్వర్ణకాదరులు, కంచర్లు, దర్జీలు మొదలైన వారుఅనేకమంది వున్నారు. అలాంటి వృత్తి పనివారికి సంబంధించిన ఫెడరేషన్స్ కూడా వున్నాయి. వాటికి చైర్మన్లు కూడా వున్నారు. అయితే వాళ్లు ఎలాంటి పని లేకుండా ఖాళీగా కూర్చోవలసివస్తున్నది. ఎందుకంటే వాటికి సంబంధించిన నిధులు, విధుల విషయంలో ప్రభుత్వం మాత్రం పట్టించుకోవటం లేదు. అందువల్ల రాష్ట్రంలోని వృత్తి పని వారందరికీ న్యాయం జరిగేవిధంగా ఆయా ఫెడరేషన్లకు అవసరమైన నిధులు, విధులు కల్పించి వాటి ని క్రియాశీలం చేయాల్సిన అవసరమున్నదని మీ ద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇక గిరిజనులు ఏజన్సీ ప్రాంతాల్లోనూ, మైదాన ప్రాంతాల్లోను కలిపి మొత్తం మన రాష్ట్రంలో సుమారుగా 60 లక్షల మంది వున్నారు. వారికి రు.877కోట్ల 88 లక్షలు బడ్జెట్ కేటాయించారు. అది ఏమాత్రం సరిపోదు. వారి జనాభాకు సరిపడినంత డబ్బు వాళ్లకు కేటాయించి వాళ్లకు న్యాయం చేయాల్సిన అవసరమున్నది. ఇక 500 జనాభా దాటిన గిరిజనతండాలను గ్రామపంచాయతీలుగా మార్చాలన్న అంశం చాలాకాలంగా ఆయా సంఘాలనుండి వస్తున్న డిమాండు. అయితే ప్రభుత్వం ఆ దిశలో ఇంకా చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. కొండల్లో, గుట్టల్లో నివసిస్తున్న గిరిజనులు రోడ్లు, త్రాగునీరు, విద్య, వైద్యం వంటి కనీస మౌలిక వసతులు లేకుండా అల్లాడిపోతున్నారు. వాళ్లకు కనీస మౌలిక వసతులు కల్పించాలంటే ప్రభుత్వం కేటాయించిన ఈ బడ్జెట్ ఏ మాత్రం సరిపోదు. కనుక వారికి అదనంగా బడ్జెట్ కేటాయించి వారి

సంక్షేమం పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అట్లాగే మన రాష్ట్రంలోని 800కు పైగా మైదాన ప్రాంత గ్రామాలను ఏజన్సీ గ్రామాలుగా గుర్తించాలన్న ప్రతిపాదన కేంద్రం వద్ద 20 ఏళ్లకు పైగానే పెండింగ్‌లో వున్నది. ఆ విషయంలో కేంద్రం వద్ద ఒత్తిడి తెచ్చి వాటిని సాధించుకోవాల్సిన అవసరమున్నది. అదేవిధంగా మైనారిటీలు మన రాష్ట్రంలో 82 లక్షల 32 వేల మంది వున్నారు. వారు మన రాష్ట్ర జనాభాలో 11 శాతం వరకు వున్నారు. వారిలో అనేక మంది దారిద్ర్య రేఖకు దిగువన వున్నారు. అలాంటి వారి కోసం కేవల రు.181 కోట్ల 20 లక్షల85 వేలు మాత్రమే కేటాయించారు. అది ఏ

మాత్రం సరిపోదు. వారిలో అనేకమంది చదువుకోలని పరిస్థితుల్లో వున్నారు. అలాంటి వారి పిల్లల చదువు కోసం అవసరమైన చర్యలు తీసుకొని వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని యుపిఎ ప్రభుత్వంవచ్చిన తరువాతనే సచార్ కమిటీని వేశారు. ఆ సచార్ కమిటీ నివేదికలోని సిఫారసులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదు?

(గౌ.ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

సా.5.10

మైనారిటీ వర్గాలకు సంబంధించినటువంటి ప్రజల యొక్క ఇబ్బందులు ఏవిధంగా వున్నాయి, మీరు అధ్యయనం చేయండని చెప్పి సచార్ కమిటీని నియమించారు. మొత్తం పరిశీలించి, స్టడీ చేసి, మైనారిటీ వర్గాలకు సంబంధించిన ప్రజల యొక్క సమస్యలు ఈ విధంగా వున్నాయని చెప్పి సచార్ కమిటీ రిపోర్టును సమర్పించినా కూడా దాన్ని అమలు చేయడం లేదు. సచార్ కమిటీ రిపోర్టును అమలు చేసినట్లయితే ఆ వర్గాలకు చాలా వరకు న్యాయం జరుగుతుంది. కాబట్టి ప్రభుత్వం ఈ విషయంపై సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుని ఆ వర్గాల వారిని ఆదుకోవడానికి ప్రయత్నం చేయాలి. కోట్ల రూపాయల విలువ చేసే వక్ఫ్ బోర్డు ఆస్తులున్నాయి ఈరోజు . ఆ వక్ఫ్ బోర్డు ఆస్తులను ప్రభుత్వం అమ్ముకుని ఇతర అవసరాలకు వాడుకుంటోంది గానీ మైనారిటీ వర్గాలకు సంబంధించిన షాదీఖానాలు గానీ, ఉర్దూ మీడియం స్కూల్స్ గానీ, మసీదులు గానీ, మదరసాలు గానీ, వక్ఫ్‌బోర్డు ఆస్తులకు కావలసిన రక్షణ గానీ, వాటికి కాంపౌండు వాల్స్‌గానీ ఏర్పాటు చేయడం లేదు. అనేకమంది శాసనసభ్యులు ఆ మైనారిటీ వర్గాలకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వానికి చాలా లెటర్లు కూడా ఇవ్వడం జరిగింది. ఏవిధంగానైతే వాళ్ల ఆస్తులు అమ్ముకుని ప్రభుత్వం వేరే అవసరాలకు వాడుకుంటుందో, అదే విధంగా వారి అవసరాలు తీర్చాలి, వారి సమస్యలను పరిష్కారం చేయాలి, వారి ఆస్తులకు రక్షణ కల్పించాలి అనేది దృష్టిలో పెట్టుకుని ఆ రకంగా మైనారిటీ వర్గాల సమస్యలు పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేయాలి.

అధ్యక్షా, ఈరోజు 67 శాతం గ్రామీణ జనాభా వ్యవసాయంపై ఆధారపడి వుంది. వ్యవసాయంపై ఆధారపడుతున్న 67 శాతం గ్రామీణ జనాభాకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం ఏవిధంగా బాధ్యత తీసుకుంటోందనే విషయాన్ని చూస్తే, వారికి కల్తీ లేని విత్తనాలు, కల్తీ లేని పురుగుమందులు, కల్తీ లేని ఎరువులు సప్లై చేయడం లేదు, గిట్టుబాటు ధరలు కల్పించడం లేదు. అనేక సందర్భాలలో కల్తీ విత్తనాలు వేసుకుని పంటలు నష్టపోయిన రైతులు చాలా మంది వున్నారు. కల్తీ పురుగు మందులు, కల్తీ ఎరువుల అమ్మకానికి పాల్పడుతున్న వారి మీద కఠిన చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. రైతులు తాము పండించిన ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి కావలసిన గోదాముల ఏర్పాటు, వారికి లోన్లు ఇప్పించే విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వుంది. ప్రభుత్వం నియమించిన జయతీఘోష్ కమిషన్, రామచెన్నారెడ్డి

కమిషన్, డాక్టర్ స్వామినాథన్ కమిషన్, వీటిలో ఏ ఒక్క కమిషన్ రిపోర్టును కూడా ప్రభుత్వం అమలు చేయడం లేదు. ప్రభుత్వం నియమించిన కమిషన్లే ఇవి . జయతీఘోష్, రామచెన్నారెడ్డి, డాక్టర్ స్వామినాథన్ వీళ్లు వ్యవసాయ రంగాన్ని మొత్తం అధ్యయనం చేసి రైతుల స్థితిగతులను అర్థం చేసుకుని పేజీలకు పేజీలు రిపోర్టులు కష్టపడి తయారుచేసి, ప్రభుత్వానికి సమర్పించారు. వ్యవసాయరంగం అభివృద్ధి చెందాలంటే, రైతులు క్షేమంగా వుండాలంటే, ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకోవాలి, ఏవిధంగా రైతాంగాన్ని ఆదుకోవాలని చెప్పి వాళ్లు ఎంతో కష్టపడి అన్ని కోణాల నుంచి అధ్యయనం చేసి రిపోర్టును అందించడం జరిగింది. దాన్ని అమలు చేయకుండా ప్రక్కన పెట్టడం వల్ల ఈరోజు రైతాంగం చాలా నష్టపోతున్నారు. మాది రైతు ప్రభుత్వమని చెప్పు కుంటున్నారు, రైతు ప్రభుత్వమని చెప్పినపుడు, రైతుల సంక్షేమానికి సంబంధించి ఒక చక్కటి రిపోర్టు ఇస్తే, దాన్ని అమలు చేయడానికి ఇబ్బందేమిటో చెప్పండి. ఇప్పుడైనా ప్రభుత్వం ఆ కమిషన్ రిపోర్టును అమలు చేయ డానికి ప్రయత్నం చేయాలి.

అలాగే పంటల బీమా పథకం గురించి చెప్పాలి. మొన్న కురిసిన అకాల వర్షాల వల్ల మిర్చి, వరి పంటలు దెబ్బతిన్నాయి. తోటలు దెబ్బతిన్నాయి. ఈ పంటలు దెబ్బతిన్నపుడు రైతులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలాంటి రైతులను ఆదుకోవడానికి పంటల బీమా పథకం అమలు చేస్తే, యూనిట్ వారీగా, లేక విలేజ్ వారీగా, లేక సర్వే నెంబర్ వారీగా, రైతు వారీగానైనా పంటల బీమా పథకం అమలైతే, అప్పుడు మాత్రమే ధైర్యంగా వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తాను, పంటలు పండిస్తాను అనే నమ్మకంతో ఉంటాడు. ఏ కారణం చేతనైనా పంటలు దెబ్బతింటే ఇన్సూరెన్స్ వుంది కాబట్టి పంటల బీమా పథకం వర్తింపజేస్తారనే విశ్వాసం, ధైర్యం రైతుకు ఉంటుంది. ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వదు, పంటల బీమా పథకం అమలు చేయరు. పంటలు చేతికొస్తే రైతు అదృష్టం, పంటలు దెబ్బతింటే దురదృష్టం . పంటలు నష్టపోయి రైతులు దివాళా తీసి అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులున్నాయి. అందుకని పంటల బీమా పథకాన్ని అమలు చేయడానికి ప్రభుత్వానికి వున్న ఇబ్బందేమిటి? అని అడుగుతున్నాను. ఈనాడు రైతులు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటున్నపుడు ఇన్సూరెన్స్ ఎమౌంటును కట్ చేస్తున్నారు. బ్యాంకులు ఆ డబ్బును తీసేసు కుంటున్నాయి. రైతులు నష్టపోతున్నారు. కొన్ని సంవత్సరాల నుంచి రైతు సంఘాలు, మేమందరమూ మొత్తుకుంటున్నా అది అమలయ్యే పరిస్థితి లేదు. కావున పంటల బీమా పథకం ఖచ్చితంగా అమలు కావాలి. 2007-08 సంవత్సరంలో దీనికి రూ. 75 కోట్లు మాత్రమే కేటాయించారు, దీన్ని రెట్టింపు చేయవలసిన అవ సరం వుంది ఈ బడ్జెటులో . ఇప్పుడు అది ఏమాత్రం సరిపోయే పరిస్థితి లేదు.

అదే విధంగా వ్యవసాయ విస్తరణకు సంబంధించి ప్రతి వెయ్యి రైతు కుటుంబాలకు లేక 2500 ఎకరా లకు ఒక వ్యవసాయ అధికారిని నియమించాలి. ఎందుకంటే రైతాంగాన్ని ఎడ్యుకేట్ చేయాలి. చిన్నచిన్న రైతులు, పేదవారు, చదువు రాని వాళ్లు చాలా మంది వున్నారు. ఏఏ భూముల్లో ఏఏ పంటలు పండించాలో వారికి అవగాహన లేదు. ఏఏ భూములకు ఏఏ ఎరువులు వాడాలి, ఏ విధంగా వాడాలి, ఏ రోగాలు వచ్చినపుడు ఏ మందులు వాడాలో అవగాహన లేక చాలా మంది రైతులు నష్టపోతున్నారు. అందుకే ప్రతి 2500 ఎకరా లకు ఒక వ్యవసాయాధికారిని , ఏ స్థాయిలోనైనా గానీ, నియమించ వలసిన అవసరం వుంది. అప్పుడే వ్యవ సాయం అభివృద్ధి కావడానికి అవకాశం వుంటుంది.

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు రైతులు చాలా నష్టపోతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చిన పుడు ఈ పంటల బీమా పథకం ఎప్పుడైతే అమలు కాదో దానికి ప్రత్యేకంగా స్పెషల్ ప్యాకేజీ క్రింద ప్రభుత్వం

నుంచి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. నిన్న, మొన్న పంటలు దెబ్బతిన్నాయి, మనం చూస్తున్నాం, మీ జిల్లాలో మీ ప్రాంతంలో కూడా కొన్ని పంటలు దెబ్బతిన్నట్లుగా పత్రికలలో చూశాం మేడమ్. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట లకు నష్టం వాటిల్లినపుడు, ఇళ్లు ఆస్తులకు నష్టం ఏర్పడినపుడు వారిని ఆదుకోవడానికి స్పెషల్ ప్యాకేజీ ఉండవ లసిన అవసరం వుంది.

ఈరోజు చెరకు రైతులు చాలా నష్టపోతున్నారు. టన్నుకు రూ. 1500 ల కన్నా తక్కువ గాకుండా వారికి ఇవ్వవలసిన అవసరం వుంది. రోజురోజుకు మన రాష్ట్రంలో చెరకు పంట తగ్గిపోతోంది. దీని విషయంలో ప్రభుత్వం ఆలోచించాలి. మన రాష్ట్రంలో 50 లక్షల సన్నకారు, చిన్నకారు రైతులున్నారు. వాళ్లు బ్యాంకుల్లో ఒకసారి రుణాలు తీసుకుని మళ్లీ పొందలేకపోతున్నారు. 28.2.2008 నాటకి వున్న సన్నకారు, చిన్నకారు రైతుల రుణాలను మాఫీ చేయాలి. కరువు ప్రాంతాలలో ఐదు ఎకరాల వరకు నిర్ణయించిన పరిమితిని సడ లించాలి. కౌలు రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల నుంచి తీసుకున్న రుణాలు మాఫీ అయ్యేవిధంగా ప్రత్యేక మైన రుణ విమోచన చట్టం వెంటనే ప్రభుత్వం తీసుకరావాలని మేము డిమాండు చేస్తున్నాం . ఫిబ్రవరి, 2008 లోపల రుణాలు చెల్లించిన వారికి కూడా ఈ ప్యాకేజీ అమలు చేయాలి. పావలా వడ్డీకి రైతులకు రుణాలు ఇప్పించాలి, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నాం . బీడులుగా మారుతున్న భూములు 2004-05 లో 44.70 లక్షల హెక్టార్ల భూమి వుంటే, 2006-07 లో 47.49 లక్షల హెక్టార్లుంటే, నికర సాగు 2004-05 వ సంవత్సరంలో 104.31 లక్షల హెక్టార్లుంటే, 2005-06 లో 108.39 లక్షల హెక్టార్లు, 2006-07 లో 102.39 లక్షల హెక్టార్లు, ఈ రకంగా మన రాష్ట్రంలో నికర సాగు భూములు గానీ, బీడు భూముల పరిస్థితి గానీ వుంది. ఆయకట్టును లోకలైజ్ చేయడానికి ప్రత్యేకంగా కొన్ని ప్రాజెక్టులు తీసుకొస్తామని ప్రభుత్వం చెప్పడం జరిగింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఒకటో దశ క్రింద 9.60 లక్షల ఎకరాలకు గాను 3 లక్షల ఎకరాలు మాత్రమే ఇరిగేట్ అవుతోంది. నాగార్జునసా గర్ కుడి, ఎడమ జోన్లు చూస్తే 4.43 లక్షల ఎకరాలకు గాను రెండు లక్షల ఎకరాలు, ప్రకాశం బ్యారేజీ కుడి కాలువ రెండో జోను క్రింద 0.72 లక్షల ఎకరాలకు గాను 0.22 లక్షల ఎకరాలు మాత్రమే ఇరిగేట్ అవుతోంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దగ్గర దగ్గర రూ. 46వేల కోట్లతో 50 లక్షల ఎకరాలకు నీరు అందించడానికి భారీ ప్రాజెక్టులు చేపడతామని చెప్పడం జరిగింది.
సా. 5.20

రెండు సంవత్సరాలలో పూర్తి చేసే ప్రాజెక్టులు 8, అయిదు సంవత్సరాలలో పూర్తి చేసే ప్రాజెక్టులు 18 అని చెప్పారు. రెండు సంవత్సరాలలో పూర్తి చేసే ప్రాజెక్టుల విషయం ఎంతవరకూ వచ్చిందో చూడాలని కోరుతున్నాను. అలీసాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా నిజామాబాద్ జిల్లాలో 53.793 ఎకరాలకు నీళ్లు వదలాలి. కానీ ఇంతవరకూ వదలలేదు. గుత్పా ఎత్తిపోతల పథకం ద్వారా 38,792 ఎకరాలకు నీళ్లు ఇవ్వాలి. ఇంతవరకూ ఇవ్వలేదు. దేవాదుల ఎత్తిపోతల పథకానికి మూడు సార్లు ట్రయల్ రన్ చేశారు, విఫలమయ్యారు. దానికి ఆరు పైప్‌లైన్లు వేశారు. ఒకటి స్పేర్‌లో ఉంటుంది, 5 పనిచెయ్యవు. ఒక పంపుసెట్ మోటార్‌ని కూడా అమర్చారు. ప్రాజెక్టును దశలవారీగా విడగొట్టారు. 38 TMCలు అని అన్నారు. ఇంతవరకూ ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. 46 వేల కోట్ల రూపాయలతో 26 ప్రాజెక్టులను రెండు సంవత్సరాలలో కొన్ని, మూడు సంవత్సరాలలో కొన్ని, అయిదు సంవత్సరాలలో కొన్ని పూర్తి చేస్తామని అన్నారు. ఏ ఒక్క ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో కంప్లీట్ కాలేదు. కొన్ని ప్రాథమిక దశలో, కొన్ని మధ్యలో ఉన్నాయి. కొన్నింటికీ టెక్నికల్ శాంక్షన్ రాలేదు. ఈ రకమైన పరిస్థితులున్నప్పుడు ఈ ప్రాజెక్టులను ఎప్పటివరకూ కంప్లీట్ చేస్తారని అడుగుతున్నాను. ఇంకా మనకు

కేవలం ఒక్క సంవత్సరం మాత్రమే ఉంది. తరువాత ఎన్నికలు వస్తాయి. శ్రీరాంసాగర్ రెండవ దశ ద్వారా 44 వేల ఎకరాలకు నీళ్లు అందించే విషయమై కాకతీయ కాలువను తవ్వవలసిన అవసరం ఉంది. ప్రధాన కాలువ పూర్తి కాలేదు. ఇందిరాగాంధి, ఎన్. టి. రామారావు గారు, చంద్రబాబు నాయుడు గారు, ప్రస్తుత ముఖ్యమంత్రి గారు భూమి పూజలు చేసి వెళ్లారు. పనులు పూర్తి కావడానికి మరో దశాబ్ధ కాలం పడుతుందని అనిపిస్తుంది. ఎప్పటికి పూర్తవుతాయో అర్థం కావడం లేదు. శ్రీరాంసాగర్ వరద కాలువ ద్వారా కరీంనగర్ జిల్లా కు1.30 లక్షల ఎకరాలు, వరంగల్ జిల్లాకి 0.60 లక్షల ఎకరాలు, నల్గొండ జిల్లాకు 0.30 లక్షల ఎకరాలకు మూడు జిల్లాలకు కలిపి 2.20 లక్షల ఎకరాలకు నీళ్లు అందిస్తామని డిజైన్ చేయబడింది. 1985 లో ఇందిరాగాంధి గారు జనగాంలోని నిడుకొండ గ్రామసభలో హామీ ఇచ్చారు. శ్రీ పి. వి. నరసింహారావు గారు కూడా శంఖుస్థాపన చేశారు. ఆ శిలఫలకాలు మిగిలాయి తప్ప పనులు జరగడం లేదు. ఈ విధమైన పరిస్థితులున్నాయి. మా నల్గొండ జిల్లా ఎస్.ఎల్.బి.సికి సంబంధించి మొన్న బోర్ మిషన్‌ని గౌరవ ముఖ్యమంత్రి గారు ఓపెన్ చేశారు. ఎప్పుడో స్టార్ట్ కావలసిన ఈ పనులు నత్తనడకన నడుస్తున్నాయి. దీనికి బడ్జెట్‌లో నిధులు నామమాత్రంగా కేటాయించారు. అది త్వరగా పూర్తి కావాలంటే ఎక్కువ డబ్బు కేటాయించాలని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఎస్.ఎల్.బి.సి వరద కాలువ పనులు నత్తనడకన నడుస్తున్నాయి. ఆ వరద కాలువను పూర్తి చేసినట్లయితే 80 వేల ఎకరాలకు నీళ్లు వస్తాయని, రెండు వందల చెరువులు నిండడానికి కూడా అవకాశం ఉంది. టెయిల్ పాండ్ ప్రాజెక్ట్ గురించి ఈ సభలో రెండు, మూడు సార్లు ప్రస్తావించారు. జెన్కో వారితో 450 కోట్ల రూపాయలతో నిర్మాణం చేయిస్తామని అన్నారు. అక్కడ నామమాత్రంగా పనులు జరుగుతున్నాయి. ఈ విధంగా చేస్తే ఆ ప్రాజెక్ట్ పూర్తి కాదు. ఆ ప్రాజెక్ట్ పూర్తి అయితే నీటిని ఎక్కువగా నిలువ చేసుకోడానికి అవకాశం ఉంది. కాబట్టి ఆ టెయిల్‌పాండ్ ప్రాజెక్టును పూర్తి చెయ్యడానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

అధ్యక్షా, నాగార్జునసాగర్ దగ్గర కాలువలు, కాలువల లాగే ఉన్నాయి. ఒక్క దానికి కూడా తూములు, షటర్స్ లేవు. కావలసిన ఇంజినీర్లు లేరు, సిబ్బంది లేరు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ప్రపంచంలోనే పెద్ద ప్రాజెక్ట్. ఇంత చారిత్రత్మక ప్రాజెక్ట్ విషయంలో నిర్లక్ష్యం జరుగుతుంది. ఆ ప్రాజెక్టుకు కావలసినంత మంది ఇంజనీర్లను, సిబ్బందిని నియమించాలి. రిపేర్స్ నిమిత్తం మూడు వేల కోట్ల రూపాయల నిధులు ప్రపంచబ్యాంక్ నుండి తీసుకొస్తామని చెప్పారు. చెప్పడమే కాని పనులు మాత్రం చెయ్యడం లేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ పనులను తొందరగా పూర్తిచెయ్యకపోతే ఇబ్బంది వస్తుంది. ఆ డ్యామ్‌కు రక్షణ కూడా కరువయ్యింది. నాగార్జునసాగర్ డ్యామ్ కాలువ పైన ఉన్న లిఫ్ట్స్ ద్వారా నల్గొండ జిల్లాలోని లక్ష ఎకరాలకు నీళ్లు అందించాలని ప్రాజెక్ట్ ప్రారంభంలో మద్రాస్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఒప్పందం చేసుకున్నాయి. నల్గొండ జిల్లాకు నీళ్లు ఇవ్వలేకపోతున్నాము, లిఫ్ట్స్ ఏర్పాటు చేసి లక్ష ఎకరాలకు నీళ్లు అందించాలని ఒప్పందం చేసుకున్నారు. ప్రాజెక్ట్ మెయింటనెన్స్ లో అంతర్భాగంగా లక్ష ఎకరాలకు నీళ్లు అందించాలని లిఫ్ట్స్ ఏర్పాటు చేశారు. ఆ లిఫ్ట్స్‌కి కరెంట్ ఇస్తామన్నారు. రైతులనే నడుపుకోమన్నారు. రైతులు నడుపుకోలేరు. ఆలిఫ్ట్స్‌ని సెపరేట్‌గా చూడాలి. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ అంతర్భాగంగా ఆ లిఫ్ట్స్‌ను చూడవలసిన అవసరం ఉంది. దీని విషయమై ప్రభుత్వం ఆలోచించాలి. అనేక సార్లు నేను, జానారెడ్డి గారు, మిగతా శాసనసభ్యులు కూడా చెప్పడం జరిగింది. దీనిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ఇప్పటికైనా ఈ విషయం గురించి ఆలోచించాలని కోరుతున్నాను. 8 తెలంగాణా జిల్లాలకు ముఖ్యమైన ప్రాజెక్టులు ప్రాణహిత, ఎల్లంపల్లి, చేవెళ్ల. వీటి ద్వారా 8 తెలంగాణా జిల్లాలకు 50 లక్షల ఎకరాలకు నీళ్లు అందిస్తామని చెప్పారు. దీనికి 20 వేల కోట్ల రూపాయలు కావాలి. కాని బడ్జెట్‌లో 260 కోట్లరూపాయలు కేటాయించారు. ఈ ప్రాజెక్ట్ ఎంతో అవసరం అని మన శాసనసభ్యులు, మంత్రులు

ప్రయత్నం చేస్తున్నారు. దీనికి చాలా ఎక్కువ మొత్తంలో డబ్బు కేటాయించి, ఈ ప్రాజెక్టును పూర్తి చేసి 8 తెలంగాణా జిల్లాలకు నీళ్ల అందించే కార్యక్రమం చెయ్యాలని కోరుతున్నాను. అదే విధంగా ప్రాధాన్యతా క్రమంలో ప్రాంతీయతత్వాలు వస్తున్నాయి. తెలంగాణా వాదం వస్తుంది. మన రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి కాకపోవడం వల్ల ఇటువంటివి వస్తున్నాయి. వెనుకబడిన ప్రాంతాలన్నీ అభివృద్ధి చెయ్యాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉండాలని, ఆ రకంగా నిధులు కేటాయించాలని కోరుతున్నాను. తెలంగాణా, రాయలసీమ, కోస్తా జిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసినట్లయితే ప్రత్యేక వాదనలు లేకుండా ఉండేవి. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చెయ్యడానికి ప్రత్యేక నిధులు, ప్రత్యేక ప్యాకేజీని తీసుకొచ్చి, ప్రాజెక్టులను నిర్మించాలని, పరిశ్రమల ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నాను. అప్పుడు మాత్రమే ఈ ప్రాంతీయ తత్వాలు పక్కకి వెళ్తాయి. ఈ విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలి. ఆనాడు పుచ్చలపల్లి సుందరయ్య గారు చెప్పారు.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: మా రంగన్నకి వాళ్ల లీడర్ ఉంటే మాట్లాడడానికి అవకాశం ఇవ్వడని అంతా ఇప్పుడు చెబుతున్నారు. నోముల నర్సింహయ్య గారుంటే వాళ్ల పార్టీ సభ్యులెవ్వరికీ మాట్లాడే అవకాశం ఇవ్వడు. రంగన్నా! నాలుగు సంవత్సరాలలో మాట్లాడవలసింది ఒక రోజే మాట్లాడతానంటే ఎట్లా? దయచేసి తొందరంగా పూర్తి చెయ్యి. ఇంకా చాలా పార్టీల సభ్యులు మాట్లాడాలి. నా రిక్వస్ట్ ఏమిటంటే, తొందరగా పూర్తి చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి: అధ్యక్షా, ఒకరినొకరు మీరు ఆరోపణలు చేసుకోడానికి, తిట్టుకోడానికి అయితే రెండు గంటల టైం ఇస్తారా? నేను విషయాలు చెబుతుంటే టైం ఇవ్వరా?

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: రంగన్నా ! పార్టీ స్ట్రెంగ్త్‌ను బట్టి మాట్లాడడానికి టైం ఫిక్స్ చేస్తారు. చాలా ఐటెమ్స్ డిమాండ్స్‌లో మాట్లాడడానికి అవకాశం రాలేదు కాబట్టి సమయం ఇస్తున్నాము. ఈ టైమ్‌కల్లా ముగించాలని అనుకున్నాము. అయినా సభ అయ్యేటప్పటికి రాత్రి 9.00 గంటలు అయ్యేటట్లు ఉంది. తొందరగా పూర్తి చేస్తే ఆన్సర్ తొందరగా వస్తుంది.

శ్రీ జె. రంగారెడ్డి: మీ రిక్వెస్ట్‌ని అర్థం చేసుకున్నాను. రాక రాక అవకాశం వచ్చింది. అన్నీ పాయింట్స్ కవర్ చెయ్యడానికి ప్రయత్నం చేస్తాను.

మేడ మ్ డిప్యూటి స్పీకర్: మీకింకా ఎంత సమయం కావాలి?

శ్రీ జె. రంగారెడ్డి: పది నిమిషాలలో ముగిస్తానమ్మా.
సా.5.30

మేడం డిప్యూటీ స్పీకర్ః రంగారెడ్డిగారూ, మీరు అయిదు నిమిషాల్లో ముగించండి.

శ్రీ జె.రంగారెడ్డిః అధ్యక్షా, పది నిమిషాల్లో ముగిస్తాను. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాంతీయ బోర్డులను ఏర్పాటుచేసింది. తెలంగాణ ప్రాంతీయ అభివృద్ధి బోర్డు ఛైర్మన్‌గా మా జిల్లాకు చెందిన శాసనసభ్యులు శ్రీ పురుషోత్తమరెడ్డిగారిని నియమించారు. నన్ను అక్కడ ఛైర్మన్‌గా

కూర్చోపెట్టారు కానీ నిధులు ఇవ్వలేదని ఆయన రోడ్లు పట్టుకొని తిరుగుతున్నారు. ప్రాంతీయాభివృద్ధి బోర్డులను ఏర్పాటుచేసినందున వాటికి కావలసిన నిధులు, విధులు ఇవ్వకుండా ఊరికే కూర్చోపెట్టినందువలన ఉపయోగం ఏమీ లేదు. కూర్చొని, కూర్చొని ఓపికలేక ఆయన బయట తిరిగి ఏదేదో మాట్లాడడం జరుగుతున్నది. కాబట్టి వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఏర్పాటుచేసిన ప్రాంతీయ అభివద్ధి బోర్డులకు నిధులు కేటాయించవలసిన అవసరముంది. కావున ఆ దిశలో ఆలోచించమని కోరుతున్నాను.

610 జీవో అమలు గురించి ఏర్పాటైన సభా సంఘంలో నేను కూడా సభ్యునిగా ఉన్నాను. గిర్‌గ్లానీ కమిషన్ నివేదిక గానీ, ప్రెసిడెన్షియల్ ఉత్తర్వులతోబాటు క్యాబినెట్ కూడా నిర్ణయం తీసుకుంది కావున నిర్ణయాలను యథాతథంగా అమలుచేయాలని నిర్ణయించింది. ప్రెసిడెన్షియల్ ఉత్తర్వులను, గిర్‌గ్లానీ ఏకసభ్య సంఘం నివేదికలోని అంశాలను, కేబినెట్ ఆమోదించిన విషయాలతోబాటు హైకోర్టు ఉత్తర్వులను కూడా వెంటనే అమలుచేయాలని కోరుతున్నాను. ఆరు సూత్రాల పథకానికి అనుగుణంగా కూడా తీసుకున్న నిర్ణయాలను వెంటనే అమలుచేయడంలో ఇబ్బంది ఏమీ లేదు కావున వెంటనే అమలుచేయాలి. 610 జీవోను కొన్ని శాఖలు అమలుచేయాలని ప్రయత్నిస్తున్నాయి, అందువలన కొంతవరకు న్యాయం జరుగుతుంది. ఈ ఉత్తర్వులను సక్రమంగా అమలుచేసినచో ప్రాంతీయ అసమానతలు చాలావరకు తగ్గుతాయి. కావున ఈ విషయాన్ని సీరియస్‌గా ఆలోచించాలని మరొకసారి కోరుతున్నాను.

అదే విధంగా వ్యవసాయ కూలీలు కోటీ యాభై లక్షల మంది ఉన్నారు. దేశంలోకెల్లా ఎక్కువ మంది వ్యవసాయ కూలీలు మన రాష్ట్రంలోనే అధిక సంఖ్యలో ఉన్నారు. వారికి సంబంధించి ఇండ్ల స్థలాలు, ఇండ్లు గానీ, రేషన్ కార్డులు గానీ, పెన్షన్లు గానీ, అవసరమైన వైద్య సౌకర్యంతోబాటు, వారు నివసిస్తున్న ప్రాంతాల్లో కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో అనేక రకాల ఇబ్బందులున్నాయి. వారికి పెన్షన్లు పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది. వ్యవసాయ కూలీలు లేకపోతే, వారు శ్రమ చేయకపోతే వ్యవసాయం లేదు. వ్యవసాయ రంగానికి వారెంతో ముఖ్యమైనవారు. అందుకని వ్యవసాయ కూలీల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాలలోని పేద కుటుంబాల్లో ఒకరికే కాకుండా, ఆ కుటుంబంలో పనిచేసేవారు ఎంతమంది ఉంటే అందరికి ఆ పథకంకింద పని కల్పించేందుకు ఆ చట్టంలో మార్పులు తీసుకరావాలి. ఇవాళ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతో వారు అనేక ఉద్యమాలు చేస్తున్నారు. యువకులను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. యువజన సంక్షేమంకోసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేవలం 154 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం జరిగింది. రాష్ట్రంలో సుమారు ఒకటిన్నర కోటి మంది యువకులున్నారు కావున కనీసం 1100 కోట్ల రూపాయలు కేటాయిస్తే కానీ వారి సమస్యలు పరిష్కారం కావు. 2007-08 సంవత్సరంలో రాజీవ్ యువశక్తి పథకం కింద నలభై కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించి ముప్పై అయిదు వేల మంది యువతను నిర్లక్ష్యం చేశారు. వారిలో కేవలం 5514 మందికి మాత్రమే ఏడు కోట్ల రూపాయలను ఈ పథకంకింద రుణంగా ఇచ్చారు. రాజీవ్ యువశక్తి పథకానికి 500 కోట్ల రూపాయలు సబ్సిడీకోసం కేటాయించాలని యువజన సంఘాలు కోరుతున్నాయి.

యువకుల క్రీడలకు కావలసిన స్టేడియాలు అభివృద్ధి చేయడానికి కేవలం 32 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. ఈ మొత్తం ఏ విధంగానూ సరిపోదు కావున పెంచవలసిన అవసరముంది.

రెండున్నర లక్షలు ఖాళీ పోస్టులను భర్తీ చేస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరగడానికి అవకాశముంది కావున ఈ విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

రాష్ట్రంలో గ్రామసేవకులు 50 వేల మంది ఉన్నారు. వారికి వేతనంగా 1300 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. వారు గ్రామానికి సేవ చేయాలి, మనకు సేవ చేయాలంటే వారు ఎలా చేయగలరు. వారి వేతనం కనీసం మూడు వేలకు పెంచాలని కోరుతున్నాను. మన పొరుగునున్న రాష్ట్రాలలో ఆ విధంగా ఇస్తున్నారు. గ్రామసేవకులు ఈరోజు కూడా వచ్చి ప్రభుత్వానికి విన్నవించారు. రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులలో భవన నిర్మాణ కూలీలు సుమారుగా కోటి మంది వరకు ఉన్నారు. వీరి విషయంలో సమగ్రమైన చట్టాన్ని తీసుకరావాలని ఎప్పటినుంచో నేను కోరుతున్నాను. ఈ విధంగా అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమంకోసం సమగ్రమైన చట్టాన్ని తీసుకరావడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

అదే విధంగా కాంట్రాక్టు కార్మికులు, ఔట్‌సోర్సింగ్ రంగంలో పనిచేస్తున్నవారు, విద్యా వాలంటీర్లుగా పనిచేస్తున్నవారు వివిధ రకాల ఉద్యోగాల్లో పనిచేస్తున్నారు. ఈ విషయమై గౌరవ ముఖ్యమంత్రిగారితో కూడా మాట్లాడాం. ఈ రంగంలో పనిచేస్తున్నవారు సుమారు 5.5 లక్షల మంది ఉన్నారని తెలుస్తుంది. వీరందరినీ ఏవిధంగా తీసుకోవాలనే విషయంలో ముఖ్యమంత్రిగారితో, పంచాయతీరాజ్ శాఖామంత్రి దివాకరరెడ్డిగారితో మాట్లాడినపుడు ఆలోచిస్తామని చెప్పారు. 5.5 లక్షలమంది విషయమై త్వరితగతిన ఒక నిర్ణయం తీసుకొని వారికి కూడా కనీస వేతనాల చట్టాన్ని అమలుచేయమని కోరడం జరిగింది. వారికి జీతాలు కూడా ప్రతి నెలా రావడంలేదు. వారికి వచ్చే జీతం కూడా చాలా తక్కువ కావున, అది కూడా సకాలంలో చెల్లించలేకపోతే వారు ఏ విధంగా బతకగలుగుతారు. వారిలో చాలా మంది పది, పదిహేను, ఇరవై సంవత్సరాలనుంచి పనిచేస్తుంటే, కనీస వేతనాలు కూడా చెల్లించకుండా, చెల్లించే మొత్తం కూడా సకాలంలో చెల్లించకపోతే వారి జీవనం చాలా కష్టమవుతుంది కావున అటువంటి వారినందరినీ పర్మనెంట్ చేసే విధానం కూడా ఉండాలని తెలియజేస్తున్నాను.

శ్రామిక మహిళలు చాలా కష్టపడి పనిచేస్తున్నారు. బీడీ తయారీ రంగంలో సుమారు పది లక్షల మంది మహిళలు పనిచేస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకంలో కూడా చాలా మంది మహిళలు పనిచేస్తున్నారు. వారికి సంబంధించిన వేతనాల సమస్యలను పరిష్కరించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిపై చర్చ జరుగుతున్నది. శాసనసభలో అవినీతిపై చర్చ జరిగే అవకాశం లేకపోవడంతో చర్చ జరగడంలేదు. ప్రాజెక్టుల నిర్మాణంలో అనేక అవకతవకలు జరిగాయని, అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చాయి. కాగ్ కూడా తన నివేదికలో అవకతవకలు జరిగాయని స్పష్టంగా తెలియజేసింది. ప్రభుత్వం అవినీతిని అరికట్టలేకపోతే ఏ కార్యక్రమం కూడా సక్రమంగా ముందుకు పోదు. అవినీతిని అరికట్టినపుడే, నియంత్రించినపుడే ప్రభుత్వానికి పేరు వస్తుంది, పనులు కూడా సక్రమంగా జరుగతాయని నేను తెలియజేస్తున్నాను.

గృహనిర్మాణంలో కూడా చాలా అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వానికి మంచిపేరు రావాలంటే అవినీతిని అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు కింది స్థాయి నుంచి పై స్థాయివరకు తీసుకుని అదుపు చేయాలి. ఆ విధంగా అదుపుచేస్తే, అవినీతికి పాల్పడుతున్నవారిపై చర్య తీసుకుంటే ప్రభుత్వంచేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలలో ప్రభుత్వానికి సంబంధించి పనులు మెరుగుపడడానికి అవకాశముంటుంది. ఉదాహరణకు మా నల్గొండ జిల్లాలో ఇసుకక్వారీల వేలంపాట

విషయంలో అక్రమాలు జరగబోతుంటే, ప్రభుత్వానికి దాదాపు ఇరవై కోట్ల రూపాయల ఆదాయం రావలసి ఉంటే, కొంతమంది వ్యక్తులు కుమ్మక్కై కోటి రూపాయలకు చేజిక్కించుకోవాలని చూస్తే మేం అడ్డుకోవడం జరిగింది.

అలాగే కర్నూలులో కూడా ఇసుక క్వారీల వేలంపాట అదే విధంగా జరిగిందని తెలిసింది. ఆ విధంగా ప్రభుత్వానికి వచ్చే కోట్లాది రూపాయల రెవిన్యూను కొంతమంది మధ్య దళారీలు, కాంట్రాక్టర్లు కాజేయాలని చూస్తున్నారు. వీటి విషయంలో ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలోచించి అటువంటివాటిని అరికట్టడానికి చర్యలు తీసుకోవలసిన అవసరముంది. అదే విధంగా రాష్ట్రంలో శాంతిభద్రతల గురించి చెప్పాలి. పెద్దలు, హోంమంత్రిగారు ఇప్పుడు సభలో లేరు. రాష్ట్రంలోని మహిళలపైన అనేక రూపాల్లో హింస పెరుగుతుంది.

సా.5.40

దేశంలోనే మన రాష్ట్రం మొదటిస్థానంలో ఉన్నట్లు లెక్కలు తెలుపుతున్నాయి . క్రైమ్ బ్యూరోలో 2006లో 16,646 నేరాలు 2007లో 19,929 కేసులు రిజిష్టర్ అయ్యాయి. ప్రతీ మూడు నిమిషాలకు ఒక మహిళ మీద దౌర్జన్యం, ప్రతీ 15 నిమిషాలకు ఒక మహిళ మీద కిడ్నాప్, ప్రతీ 29 నిమిషాలకు ఒక మహిళ మీద అత్యాచారం పేరుతో , ప్రతీ 30 నిమిషాలకు ఒక మహిళ మీద లైంగిక వేధింపు ప్రతీ 77 నిమిషాలకు ఒక వర కట్న మరణము జరుగుతున్నాయి. అంతేకాకుండా, బాలికలను అమ్ముకొని పేదరికాన్ని ఆధారంగా చేసుకొని వ్యభిచార గృహాలలో మహిళలను తోస్తున్నారు. అరబ్ దేశాలలో అక్రమంగా వ్యాపారం చేస్తున్నారు. బెల్ట్ షాప్స్ ద్వారా మద్యం విక్రయాలు పెరగడం వల్ల హింస పెరుగుతోంది. మహిళా కమీషన్‌ని పునరుద్ధరించాలి. మహిళా హింస, హత్యల నివృత్తికి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. మీడియా అశ్లీల దృశ్యాలు నిషేధించాలి. మీడియా మానిటరి అథారిటిని ఏర్పాటు చేయాలి. బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, కాలేజీలు ఇటువంటి ప్రాంతాల్లో పికెట్‌లు ఏర్పాటు చేయాలి. అదే విధంగా, హోమ్ గార్డ్స్ జీతాలు పెంచవలసిన అవసరం ఉంది. హోమ్ గార్డ్, కానిస్టేబుల్స్‌తొ వెట్టి చాకిరి చేయించుకుంటున్నారు. వారికి జీతం పెంచవలసిన అవసరం ఉంది. రోడ్ల విషయంలో ప్రత్యేకంగా గౌరవ మంత్రి దివాకర రెడ్డిగారు కొంచెం శ్రద్ధ వహించాలి. ప్రత్యేకంగా మన రాష్ట్రంలో పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది జాతీయ రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. ప్రతి రోజూ 50,100 మందికి తక్కువ చనిపోవడం లేదు. పేపర్‌లో చూడగానే ఒకే దగ్గర నలుగురు, ఐదుగురు, పది మంది వరకూ చనిపోవడం చూస్తున్నాము. అంతటా జాతీయ రహదార్లను ఫోర్ లైన్ రోడ్లను ఏర్పాటు చేయడానికి మన నియోజకవర్గంలోని రాష్ట్ర రహదారులను పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్ హ్యాండోవర్ చేసుకొని చర్యలు తీసుకోవాలి. మా నియోజకవర్గంలో మేము అనుభవిస్తున్నాము. అనేకసార్లు డిడిఆర్‌సి మీటింగ్‌లో మంత్రిగారికి చెప్పడం జరిగింది. రోడ్ల నిర్మాణం అధ్వాన్నంగా ఉంది. రోడ్ల కోసం కేటాయింపులు సరిగ్గా లేదు. ఈ రోడ్ల మీద ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని ఈ ఆర్ అండ్ బి రోడ్లు, పంచాయితీ రాజ్ రోడ్ల మీద శ్రద్ధ తీసుకొని వాటిని డెవలప్ చేయడానికి ప్రయత్నం చేయాలని ప్రత్యేకంగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇక విద్యా రంగం విషయంలో చూస్తే, కేటాయింపులు చాలా తక్కువగా ఉన్నాయి. విద్యారంగం అభివృద్ధి కావాలంటే, అందరికి విద్య అందించాలంటే రాష్ట్ర ప్రభుత్వం బడ్జట్‌లో అదనంగా కేటాయించాలి. ఇప్పుడు కేటాయించిన డబ్బు ఏ మాత్రమూ సరిపోవడం లేదు. విద్యారంగాన్ని మరింత అభివృద్ధి పరచడానికి బడ్జట్‌లో ఈ సంవత్సరం కేటాయించిన డబ్బు 10.62 శాతం మాత్రమే కేటాయించాము. కాబట్టి ఈ రకంగా ఈ విద్యా రంగం విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలి. ఈ విద్యా రంగాన్ని మూడు విభాగాలుగా చేసి మూడు శాఖలకు ముగ్గురు మంత్రులను నియమించడం జరిగింది. దానిని మరింత అభివృద్ధి పరచడానికి పేదవారికి వైద్యం అందుబాటులోకి తేవాలి. హుజింగ్‌కి సబంధించి ఆ డిమాండ్‌లో మాట్లాడాము. దయచేసి పాత ఇల్లు

రిపేర్‌కి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలి. చాలా మంది పేదవారు ఈ పెంకుటిల్లు తీసివేసి గోడలు కట్టి, స్లాబ్ రేకులు వేసుకోవడానికి అవకాశం కల్పించాలని తమ ద్వారా కోరుతున్నాను. మంత్రిగారు కూడా స్పెసిఫిక్‌గా పరిశీలించి ఎక్కడెక్కడ అవసరం ఉందో ఇళ్లు రిపేర్లు మంజూరు చేసే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇల్లుకి ఇచ్చే డబ్బు ఏ మాత్రమూ సరిపోవడం లేదు. కనీసం గ్రామాల్లో రు.60,000 నుండి రు.65,000 వరకూ పట్టణంలో రు.1.00 లక్ష వరకూ సరిపోతుంది. ప్రభుత్వం ఇచ్చే డబ్బుకి బ్యాంకర్స్ ముందుకు రావడం లేదు. బ్యాంక్‌వారు పేచీ పెడుతున్నారు. దీనికి సంబంధించి రెవ్యూ సమావేశాలు జరుగుతున్నాయి. బ్యాంకర్స్ ఎవరూ ముందుకు రావడం లేదు. పనులు నమ్మకంగా జరిగినా, ఇళ్ల నిర్మాణం ఫేజ్- 1-11-111, ఇందిరమ్మ ఇళ్లు పూర్తి కావాలంటే ప్రత్యేకంగా బ్యాంకర్స్‌ని ఒప్పించి లోన్స్ ఇప్పించడం, యూనిట్ కాస్ట్ పెంచడం చేయాలి. పాత ఇళ్ల రిపేర్లకి మంజూరు చేయించాలి. ఆ విధంగా ఆ రకమైన ఆలోచనతో ఇళ్ల స్కీమ్ ముందుకు తీసుకువెళతారని ఆశిస్తూ, ఈ విషయాలు పాయింట్స్‌గా చెప్పాము. మేము చెప్పిన మంచి విషయాలు, సలహాలు స్వీకరించి సానుకూలంగా అర్థం చేసుకొని వాటన్నింటిని పరిగణనలో తీసుకొని అవన్నీ పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తే ప్రభుత్వానికి, వారికి మంచి పేరు వస్తుంది, లేకుంటే ప్రజలు ఇబ్బంది పడతారు, ప్రజలు వారిని వ్యతిరేకిస్తారని తెలియచేస్తూ, నాకు ఈ అవకాశం కల్పించినందుకు ముందుగా తమకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఈ రోజు మ.12.15 ని.లకు పెద్దలు రోశయ్యగారు ఈ అప్రాప్రియేషన్, సప్లిమెంటరీ అప్రాప్రియేషన్ రెండు బిల్లులు సభలో ప్రవేశపెట్టారు. వీటికి సంబంధించి ఇందులో ఉన్న కొన్ని లోటుపాట్లు, ఇందులో ఉన్న కొన్ని విషయాలు ప్రజలకు ఏ విధంగా బడ్జెట్‌లో వెసులుబాటు ఉందో చెబుతాను. ఈ రోజు సప్లిమెంటరీ అప్రాప్రియేషన్‌కి సంబంధించి, అప్రాప్రియేషన్ బిల్లుకి సంబంధించి బడ్జెట్ ఆమోదం చేయాలి. దీనికి సంబంధించి ఇవన్నీ కూడా ఉద్యోగుల జీతభత్యాలు పెంచి సంక్షేమ పథకాల గురించి ప్రధానంగా వీటికి సంబంధించిన అంశాలు కొద్దిగా వాటి గురించి మాట్లాడవలసిన అవసరం ఉంది. ఇది ఆఖరి బడ్జెట్. ఒక రకంగా ఎన్నికల వరాల బడ్జెట్. అందులో అనేకమయిన కొత్త పథకాలకు శ్రీకారం చుట్టారు. ఈ పథకాలకు సంబంధించిన సమస్యల మీద ఇందులో ఉన్న లోటుపాట్లకు సంబంధించి తప్పకుండా విధిగా, బాధ్యతగా మా పార్టీ నుండి అభిప్రాయం చెప్పవలసిన అవసరం ఉంది. కాబట్టి తమని ఏదో ఈ వాదనలు, ప్రతివాదనలు కాకుండా ఫ్యాక్ట్స్ మీద మా అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నాను. వీటికి సంబంధించిన విషయాలు మనందరికి తెలుసు. రాష్ట్రంలో పోయిన సారి రు.80,000 కోట్లకు, ఇప్పుడు రు.1.00 లక్ష కోట్లకు పైబడి బడ్జెట్ ఉంది. బిల్లు ఆమోదం చేయాలి. వీటి వల్ల పేద ప్రజలకు ఎంత ఉపయోగపడుతుందనేది చూడాలి. కాకికి ఎంగిలి మెతుకులు వేసినట్లు ఆ విధంగా విదిలించినట్లుగా ఈ పరిస్థితి ఉంది. పేద ప్రజలకు ఆశలు పెట్టి ఆకాంక్ష తీర్చని బడ్జెట్‌గా కనబడుతోంది. ఆశలు బాగా ఉన్నాయి. దీకి సంబంధించిన విషయాలు చూస్తే, బడ్జెట్‌లో ఎలా అయినా రు.70,000 కోట్లు పరోక్ష పన్ను వసూలు ప్రజల నుండి వస్తుంది. ముఖ్యమంత్రిగారే చెప్పారు. ప్రతీ వస్తువు మీద పరోక్ష పన్ను వసూలు చేస్తున్నాము. ఇది ప్రజల డబ్బు. దీనికి ప్రభుత్వం కస్టోడియన్‌గా వ్యవహరించి సరైన పద్ధతిలో ఒక విధి, విధానంగా ఈ సంక్షేమ పథకాల అమలుకి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. దానికి సంబంధించి రు.15,000 కోట్లు దాదాపు ప్రైవేట్ అప్పులు ఇతర పద్దులు తీసుకువస్తాయి. భూముల వేలం ద్వారా మరొక రు.12,000 కోట్లు తీసుకువస్తామన్నారు. అందుకే ఇదంతా పరోక్ష పన్నుల రూపంలో ప్రజల నుండి స్వీకరిస్తున్నది. కాబట్టి తమ దృష్టికి తెస్తున్నాను. ఈ రోజు ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు, జీవన స్థితిగతులకు సంబంధించి ఒకటి, రెండు అంశాలు ప్రస్తావించాలని అనుకుంటున్నాను. ప్రధానంగా, గతంలో సంక్షేమ పథకాలు అనేకం ఉన్నా అది ఏ రకంగా

అమలవుతున్నాయి, మధ్య దళారుల చేతులకు పోతున్నాయి, ఏ విధంగా నిర్వీర్యం అవుతున్నాయనే విషయాలు పరిశీలించాలి. ప్రధానంగా గ్రామాలలో ఉంటున్న చేతి వృత్తులవారి గురించి నాకన్నా ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు చెప్పారు. ఈ రోజు ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ వచ్చిన తరువాత చేతి వృత్తులు తల క్రిందలయి చిందరవందర అయ్యాయి.

సా.5.50

వాళ్లు అందరూ కూడా బజారుపాలు అయ్యే పరిస్థితి ఉన్నది. మనమందరం చూస్తున్నాము. వాళ్లకు సంబంధించినటువంటి కుమ్మర, కమ్మర, వడ్ల ఇతర చేతి వృత్తులకు సంబంధించినటువంటి చేనేత, గీత, మత్స్య ఇటువంటి అనేక వంటి వాటికి సంబంధించిన వాటిపైన ఆలోచించాలి. మనకు స్వాతంత్ర్యం వచ్చి అరవై సంవత్సరాలు గడుస్తున్నా ఇవాళ సగటు మానవుని యొక్క జీవన ప్రమాణాలు ఎలా ఉన్నాయి? తన కాళ్ల మీద తాను నిలబడి బ్రతకగలిగే పరిస్థితులు ఏర్పడలేదు. ఇప్పటికీ పరాన్నజీవులుగానే వారు జీవనం గడుపుతున్నారు. ప్రభుత్వం వారు మాత్రం అభివృద్ధి బాగా జరిగిందని చెప్పుకుంటున్నారు. మన రాష్ట్రంలో ఉన్న తొమ్మిదికోట్ల ప్రజల భవిష్యత్తుకు సంబంధించిన బడ్జెట్ ఇది. అందుకని వాళ్ల స్థితిగతులపైన మనం పరిశీలన చెయ్యవలసిన అవసరం ఉంది.

అర్జున్‌సేన్ గుప్తా గారు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పార్లమెంటరీ సభ్యులు. కమీషన్ వేస్తే ఆయన దేశమంతా పర్యటించి స్టడీ చేసి చెప్పినదేమంటే ఈ దేశంలో రోజుకు ఇరవై రూపాయలు సంపాదించే వారి సంఖ్య 70 శాతం ఉంది. ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు గురించి బ్రహ్మాండంగా ప్రచారం సాగిస్తోంది. బడ్జెట్‌లో భూముల అమ్మకాల ద్వారా రు. 12 నుండి రు. 15 వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూర్చుకోవాలని చూస్తోంది. ఉన్న భూములన్నీ ప్రభుత్వమే అమ్ముకునే పరిస్థితి ఉంటే పేద ప్రజలకు, అట్టడుగు వర్గాల ప్రజలకు లేదా ప్రభుత్వ అవసరాలకు భూమి ఎక్కడినుండి వస్తుంది? అందువల్ల ప్రభుత్వం భూములను తన ఆధీనంలో ఉంచుకొని ల్యాండ్ బ్యాంక్‌లాగా ఉంచితే బాగుంటుంది. అలా చెయ్యకపోవడం చాలా విచారకరం . ఇవాళ పట్టణాలలో ఉండేటువంటి ఎస్‌సి, ఎస్‌టి, బిసి ప్రజానీకం ఇళ్ల స్థలాలు లేక తల్లడిల్లుతున్నారు. అనేకమంది ఆందోళనలతో పోరాటాలకు సిద్ధమవుతున్నారు. ఇప్పుడు పోరాటాలు సాగుతున్నాయి. 60 సంవత్సరాల స్వాతంత్ర్యంలో వాటికి సంబంధించి ప్రభుత్వం వైపు నుండి కొంత ప్రయత్నం చేస్తున్నట్లు కనబడుతున్నా సమస్య ఇంకా జటిలంగా ఉన్నది. ఇవాళ భూములన్నీ కూడా పట్టణాలలో, నగరాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్థుల చేతులలో ఉన్నాయి. పేదలకు ఇళ్ల స్థలాలు దొరికే పరిస్థితి లేదు. పేదలకే కాదు భవిష్యత్తులో మధ్యతరగతి ప్రజానీకానికి కూడా ప్రభుత్వ విధానాలవల్ల పట్టణాల పక్కన కూడా దొరికే పరిస్థితిలేదు. మన రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రజల సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతూ ఉన్నది. దానిని మనం ఎలా తగ్గించాలి అనేదానిపైన ఎక్సర్‌సైజ్ చెయ్యాల్సిన అవసరం ఉంది.

పెద్దలు శ్రీ కోనేరు రంగారావుగారి కమిటీ సిఫారసులను అమలు చేస్తున్నామని చెబుతున్నారు. కానీ వాటి గురించి బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. ప్రభుత్వ భూములు ఏ విధంగా దురాక్రమణలకు గురవుతున్నాయి? ఏ విధంగా అన్యాక్రాంతమవుతున్నాయో పరిశీలించడానికి ఆయనకు తగిన సిబ్బందిని, కావలసిన ఏర్పాట్లను, అధికారాలను ఇవ్వకపోవడం వల్ల ఆ సిఫారసులు కాగితాలవరకే పరిమితమయ్యాయి తప్ప అమలుకు నోచుకోలేదు.

రెవిన్యూ మినిష్టరుగారు "మేము చాలా చట్టాలకు సవరణలు తీసుకువస్తున్నాము. మా ప్రభుత్వం భూ యజ్ఞం ద్వారా ప్రజలకు భూములన పంపిణీ చేస్తోంది '' అని చెప్పారు. మీరు ప్రభుత్వ భూములను ఎవరైతే ఆక్రమించుకున్నారో వారికి పట్టాలు ఇస్తున్నారు గానీ పేదలకు కాదు. భూములకు సంబంధించిన చట్టాలకు ఈ ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తోంది. ఇందిరమ్మ గృహాల ద్వారా అందరికీ ఇండ్లను కట్టించి ఇస్తున్నామని చెబుతున్నారు. కానీ పట్టణాలలో అది పెద్ద సమస్యగా ఉన్నది. దీనిన మంత్రిగారు కూడా ఒప్పుకున్నారు. ఈ సమస్యను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఏ విధమైన ప్రయత్నం చెయ్యడం లేదు. ఇండ్ల స్థలాలకు సంబంధించిన సమస్య పేదలకు శాపంగా మారుతోంది.

పేదలకు పక్కా ఇళ్లు కట్టించి ఇవ్వడానికి ఇందిరమ్మ ఫేజ్ 1, ఫేజ్ 11, ఫేజ్ 111 కూడా శ్రీకారం చుట్టారు. మంచిదే. దీని పట్ల మేము విభేదించేదేమంటే పథకాలు బాగున్నాయి కానీ అమలు విషయంలో అనేక సమస్యలు ఉన్నాయి. ఈ నాడు స్టీలు, సిమెంట్, ఇటుక, ఇసుక రేట్లు బాగా పెరిగిపోయాయి. మేము 60 లక్షల ఇండ్లు కట్టిస్తామన్నారు. మంచిదే. కానీ బడ్జెట్‌లో మీరు పెట్టిన కేటాయింపులు ఏ మాత్రం చాలదు. మీరు ఇచ్చే డబ్బుతో పేదవారికి ఇళ్లు కట్టుకోవడానికి ఏ మాత్రం సరిపోదు. కాబట్టి రు. 70 వేల వరకు గ్రామాలలో లక్ష రూపాయలవరకు పట్టణాలలో డబ్బు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

పెన్షన్ గురించి మాట్లాడాలంటే అర్హులైన వారు ఇంకా చాలా మంది మిగిలి పోయారు. " బిందెడు మంచినీళ్లలో ఒక విషపు చుక్క చాలు'' అన్నట్లుగా మన ఊళ్లో వంద మందికి ఇచ్చి ఇరవై మందికి ఇవ్వకపోతే ఆ ఇరవై మందే ఏమీ ఇవ్వలేదని ప్రభుత్వాన్ని నిలదీస్తారు. రేపు సభ్యులు ప్రజాపథానికి, గ్రామసభలకు గ్రామాలకు వెడితే ఇదే సమస్య ఎదురవుతుంది.

పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ గురించి చెప్పాలంటే గత ప్రభుత్వంలో కార్డులకు సంబంధించిన సంఖ్య అంతే ఉంటే ఈ ప్రభుత్వం రాగానే ఐరిష్ కెమెరాలు తెప్పించి అందరికీ ఇస్తామని చెప్పారు. కానీ అందులో కూడా అనేక అవకతవకలు జరిగాయి. ఒక్కొక్కళ్లు రు. 500, రు. 1000 రూపాయలు ఇచ్చి పింక్ కార్డు ఉన్నవాళ్లు వైట్ కార్డు తీసుకున్నారు. ఇవాళ వైట్ కార్డు లేకపోతే పెన్షన్ రాదు, ఇళ్లు రావు, ఆరోగ్య పథకం వర్తించదు. ఇవన్నీ కూడా వైట్‌కార్డుతో ముడి పడి ఉన్నాయి. ఈ విషయాన్ని చాలా సందర్భాలలో మేము ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. కార్డ్సు విషయంలో అనర్హులకు వైట్ కార్డులు వచ్చాయి అర్హులకు పింక్ కార్డులు వచ్చాయి. కాబట్టి పింక్ టు వైట్ కన్వర్షన్ జరిగేలా చూడాలి.
సా.6.00

ప్రజాపథంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు అల్లరి చేశారు. మేము కూడా ప్రభుత్వం కార్డ్సు ఇస్తుందని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తామని చెప్పాము. మళ్లా ఏప్రిల్ 7 నుంచి ప్రజా పథం అంటున్నారు. కిలో రెండు రూపాయలకు బియ్యం పథకం ప్రవేశపెడుతున్నారు. కిలో రెండు రూపాయలకు బియ్యం పథకానికి బడ్జెటులో 1980 కోట్ల రూపాయలు కేటాయించినారు. అయితే మరింత అల్లరి అయ్యే అవకాశం వుంది. బియ్యం ధర తగ్గిన తరువాత ఈ రకంగా పేద వాడికి పింక్ కార్డు వుంటే డబ్బు ఉన్న వాడికి, భూమి ఉన్న వాడికి, వైట్ కార్డు వుంటే ఏ రకంగా న్యాయం అని చెప్పి నేను అడుగుతున్నాను. దానికి సంబంధించి అనేక సందర్భాలలో ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చాము. అందువల్ల ఇప్పటికైన పింక్ కార్డు నుంచి వైట్ కార్డు కన్వర్షన్‌కి సాఫ్ట్‌వేరు రావడం లేదని చెబుతున్నారు. దానిని కూడా తొందరగా పూర్తి చేయకపోతే నేను చెప్పినట్లు ప్రజలందరిలో తీవ్రమైన

అసంతృప్తులు వస్తాయని చెప్పి నేను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. దీనిని ఒక మంచి సూచనగా గుర్తించుకొని అమలు చేసేదానికి ప్రయత్నం చేయమని చెబుతున్నాను. అలాగే వైట్ కార్డులు పెరిగిన పర్శంటేజికి కిరోసిన్ కోటా పెరగలేదు. ముఖ్యమంత్రిగారు కూడా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చి ప్రయత్నం చేశారు అయినా ఫలితం దక్కలేదు. అందువల్ల తప్పనిసరిగా కిరోసిన్ కోటా పెంచాలని మొన్న చర్చ కూడా జరిగింది. మనకు అసలు గ్యాస్ దొరకడం లేదని షార్టేజి అయిపోయాయని, గ్యాస్ సప్లయి చేసే పరిస్థితి లేదు. ఇక్కడ కిరోసిన్ లేదు, అక్కడ గ్యాస్ సిలిండర్లు లేవు. అందువల్ల పేద వాళ్లు, మధ్యతరగతి వాళ్లు, ఆవేదన చెందుతున్నటువంటి బాధ పడుతున్న పరిస్థితి వుంది. అందువల్ల కిరోసిన్ కోటా పెంచేదానికి మరింత కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకొచ్చి ప్రభుత్వం సీరియస్‌గా ప్రయత్నం చేయాలని చెప్పి తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. అలాగే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి. మొన్న ముఖ్యమంత్రిగారు కందిపప్పు మీద కిలోకు 5 రూపాయలు తగ్గిస్తామని, పామ్‌ఆయిల్ మీద కిలోకు 8 రూపాయలు తగ్గిస్తామని చెప్పారు. ఇవాళ ప్రభుత్వం తగ్గించడం కాదు టోకు వ్యాపారస్థులు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. ఆహార ధాన్యాలు గోడౌన్సులో వేలాది టన్నులు నిలువ వుంచుకుంటున్నారు. గత ఎన్‌డిఎ ప్రభుత్వంలో 2003 చట్టం మూలంగా వాళ్లకి నిల్వ ఉంచుకొనే అవకాశం వచ్చింది. ఆ చట్టానికి సవరణ తేవాలని కూడా పార్లమెంటులో మా పార్టీకి సంబంధించిన ప్రయత్నాలు సాగిస్తావున్నారు. ఆ చట్టానికి సవరణ తేవడం కాని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ విభాగానికి ఉన్న అధికారాలను ఉపయోగించి నిఘావిభాగం మరింత సీరియస్‌గా పనిచేసి అక్రమంగా నిల్వచేసిన నిత్యావసర వస్తువులను బయటకు తీసి పేద ప్రజలకు సరసమైన ధరలకు పంపిణీ చేసే దానికి చర్య తీసుకోవాలని చెప్పి తెలియపరుస్తున్నాను. ఆహార సలహా సంఘాల సమావేశాలు జిల్లా స్థాయిలో కాని మండల స్థాయిలో కాని గ్రామ స్థాయిలోకాని జరగడం లేదు. కిలో రెండు రూపాయలకు బియ్యం పథకం క్రింద కోట్ల రూపాయలు డబ్బు పెట్టిన తరువాత అది నిర్వీర్యం కాకూడదు, ప్రజలకు చెందాలి, పేదవాళ్లకి అందే దానికి తరచుగా నిత్యావసరవస్తువులకు సంబంధించిన పంపిణీ విషయంలో ఆహార సలహా సంఘాల సమావేశాలు రెగ్యులర్‌గా జరిగే దానికి చర్య తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను. విద్యకు సంబంధించి బడ్జెటులో కేటాయింపులు సంతృప్తికరంగా ఉన్నాయని నేను భావించడం లేదు. విద్య ఇవాళ ప్రయివేటు వైపు పోయింది కార్పొరేటు మయమయిందని నేను చెప్పడం లేదు. గత అనేక సంవత్సరాల నుంచి 10వ తరగతివరకే ప్రభుత్వం దృష్టి సారిస్తావుంది. ఇంటర్‌మీడియట్ నుంచి డిగ్రీ స్థాయివరకు ఇవాళ ప్రయివేటు కళాశాలలు కార్పొరేటు సంస్థల ధారదత్తం అయిపోయిన పరిస్థితి నేను చెప్పనక్కరలేదు. ఇవాళ విద్య సామాన్యులకు అందలేటువంటి పరిస్థితి ఏర్పడింది. కళాశాలలో కాంట్రాక్టు లెక్చరర్సు పనిచేస్తున్నారు. ప్రాథమిక విద్యలో విద్యా వాలంటీర్స్‌కి సంబంధించి కొత్తగా జూనియర్ కళాశాలలు లేవు, డిగ్రీ కళాశాలలు లేవు. ఇవాళ ఎంతో సాంకేతిక పరిజ్ఞానం పెల్లివెరిసింది, ప్రజలకు నాలెడ్జి అవసరం వుంది, పరిజ్ఞానం అవసరం వుందని చెబుతావుంది. ఇలాంటి దశలో విద్యను అంతా గాలికి వదిలివేసి కార్పొరేట్ మయం చేస్తూ అసలు పేద వాళ్లు 10వ తరగతివరకే డ్రాపౌటు అవుతున్నారు. నిన్న పిల్లలకు సంబంధించిన ఎగ్జిబిషన్‌కు మీరు కూడా వచ్చారు అందరం చూశాము. 10వ తరగతి డ్రాపౌటు సంఖ్య ఎక్కువ అయిపోతుంది. అందులో పేద వాళ్లు ఎక్కువ అయిపోయినారు. దాని విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మరిన్ని ఎక్కువగా జూనియర్, డిగ్రీ కళాశాలలు మంజూరు చేసేందుకు ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. ఇవాళ రెసిడెన్షియల్ కాలేజస్, హాస్టల్సుకు సంబంధించిన విషయంలో కూడా కొంత ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోబడ్డా మరన్ని చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. అలాగే వైద్యానికి సంబంధించి గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కాంట్రాక్టు డాక్టర్సు, పారామెడికల్ సిబ్బంది కాంట్రాక్టు పద్ధతిలో వున్నందున సరైనటువంటి ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడం లేదు. సాచివేత వైఖరితో హెడ్ క్వార్టర్సులో ఉండనటువంటి

పరిస్థితి ఏర్పడింది. వైద్యానికి సంబంధించి ఇవాళ బడ్జెటులో 3,097 కోట్ల రూపాయలు కేటాయించాము. ఆరోగ్య పథకం ఇప్పటికే ప్రవేశపెట్టబడి బాగా ఉపయోగపడుతుందని వింటున్నాము. ఇంకా కొన్ని జిల్లాలలో ఏప్రియల్ 7వ తేదీ నుంచి ప్రవేశపెడుతున్నారు. ఇలాంటి అంశాలపైన వైద్య సిబ్బందిని రెగ్యులర్‌గా నియామకాలు చేయమని అలాగే వాళ్లకి ఉద్యోగ భద్రత కల్పించడం , విధులు సరిగా నిర్వహించమని చెప్పడం ఇలాంటి పరిణామాలపైన మనం ఆలోచన చేయాలి. ప్రభుత్వ పరంగా ఉన్న జిల్లాస్థాయి ఆసుపత్రులలో రాష్ట్ర స్థాయి ఆసుపత్రులలో వాటికి సంబంధించి మరింత నైపుణ్యం వచ్చే పద్ధతుల్లో మెరుగైన సదుపాయలు అందించాలి. ఆసుపత్రులలో అనేక రకాలైన టెస్టులు బ్లడ్ టెస్టు, యూరిన్ టెస్టు అలాంటి సదుపాయలు లేకపోతే మన ఆసుపత్రుల పట్ల ప్రజలకు ఆసక్తి పోతుంది. ఇప్పటికే మన రాష్ట్రంలో ప్రయివేటు నర్సింగ్ హోమ్‌లు, కార్పొరేటు ఆసుపత్రుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. ఊహకు అందనంత పెరిగిపోయింది. ఇప్పటికే దాదాపు నూటికి 90 శాతం మంది ప్రయివేటు ఆసుపత్రులను ఉపయోగించే పరిస్థితి కనపడుతుంది. ప్రభుత్వ వైద్యం నామమాత్రంగా ఉన్నటువంటి పరిస్థితి. అందువల్ల దీనికి సబంధించిన విషయంలో కేటాయింపులు ఎక్కువ చేసి టీచింగ్ ఆసుపత్రులను ఎక్కువ చేయాలి. వైద్యానికి సంబంధించి ముగ్గురు మంత్రులు ఉన్నారని పదేపదే చెబుతున్నారు.ఎక్కువ సంస్కరణలు తీసుకొని వస్తామని మార్పు తీసుకొని వస్తామని బాగా మెరుగైన వైద్య సదుపాయలు ఏర్పాటు చేస్తామని చెప్పడం మంచిదే నేను కాదనడం లేదు. మీరు ముగ్గురు మంత్రులను పెట్టుకుంటారో నలుగురు మంత్రులను పెట్టుకుంటారో మాకు సంబంధం లేదు. కాని ఇవాళ వీటిపైన చెకప్ ఏది, కార్పొరేటు ఆసుపత్రికి టెస్టులకు పోతే వేల రూపాయలు తీసుకుంటున్నారు. ఆపరేషన్ ఎన్నో వేల రూపాయలు తీసుకుంటున్నారు. ఒక రకంగా పేద వారు ఆసుపత్రికిపోతే అప్పుల పాలు అవుతున్నారు తప్ప ఏ మాత్రం ఆయనకు నయంకాని పరిస్థితి లేకుండా పోతుంది అందువల్ల వీటిపైన ఒక నియంత్రణ అవసరమని ఫ్లోర్ లీడర్సు మీటింగ్‌లోకూడా మాట్లాడుకున్నాము. నియంత్రణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించడం ఆపరేషన్ అయిన తరువాత వాటికి ఇచ్చేటటువంటి బిల్లు విషయంలో కాని సీరియస్‌గా ప్రయత్నం చేస్తే బాగుంటుందని తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను. మహాత్మాగాంధీగారు గ్రామసీమలు ఈ దేశానికి పట్టుకొమ్మలని చెప్పినారు. గ్రామ సీమలల్లో ఉన్నటువంటి పరిస్థితులు మనం ఒకసారి నెమరు వేసుకోవాలి. మీకు కూడా తెలుసు, గౌరవ శాసన సభ్యులు కూడా మీ నియోజకవర్గానికి వెళ్లినప్పుడు ఎలక్ట్రిక్ పోలు కావాలన్నా మనల్ని అడుగుతున్నారు. ఇవాళ స్థానికసంస్థలు అన్నీ కూడా నిర్వీర్యమైనటువంటి పరిస్థితులు ఉన్నాయి. గత ప్రభుత్వ కాలంలో అమలు కాలేదని చెప్పివేసి అప్పుడు అనేక ఆంధోళనలు జరిగాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మేము చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలోచెప్పారు. ఇవాళ కాగ్ రిపోర్టు చూస్తే వాళ్లు చెప్పినారు. 10 అధికారాలు బదలాయించినట్టే బదలాయించింది తప్ప కాగితాలువరకే వున్నది తప్ప అమలు కావడంలేదు.

సా.6.10

వారికి అసలు నిధులు, అధికారాలు లేవు. వారు ఏమి చేయాలి? మన భారత దేశంలో ప్రధానంగా కేరళను ఆదర్మంగా తీసుకుంటే గ్రామ పంచాయితీలు, గ్రామాలకు సంబంధించిన విషయంలో అసలు బడ్జెటులోనే వాళ్లు స్థానిక సంస్థలకు 39 శాతం కేటాయిస్తున్నటువంటి పరిస్థితి వుంది. ఇక్కడ మనం 73వ రాజ్యాంగ సవరణ ద్వారా 29 అంశాలు, 74వ రాజ్యాంగ సవరణ ద్వారా 18 అంశాలు మునిసిపాలిటీలకు ఇవ్వాలి. ఇవ్వడం లేదు. అందువల్ల ఇక్కడ నిర్వీర్యం అవుతున్న పరిస్థితి వుంది. అందువల్ల మనం ఈ బడ్జెటులో వారికి కనీస సాధారణ నిధిని కూడా మనం సకాలంలో వారికి విడుదల చేయడం లేదు. ఈ రోజు అనేకమైన సమస్యలు వున్నాయి. అందువల్లనే సర్పంచులు ఆందోళనలో వున్నారు. యంపిటిసీలు ఆందోళనలో

వున్నారు. మండలాధ్యక్షులు మాకు అధికారాలు ఏవి అని అంటున్నారు? జడ్పిటిసిలు మాకు అధికారాలు ఏవి అని అంటున్నారు? స్థానిక సంస్థలలో వున్న ప్రజా ప్రతినిధులు రోజు రోజుకు ఆవేదన, ఆందోళన పడుతున్నటువంటి పరిస్థితులను మనం అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. గ్రామ పంచాయితీలలో త్రాగు నీరుకు సంబంధించి కూడా బాగా కరెంట్ బిల్లులు పేరుకుపోతే, మేము కట్టలేమంటే, ఇప్పుడు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ రకంగా గ్రామ పంచాయితీలను మరియు మునిసిపాలిటీలను పరిపుష్టి చేయాలి. వారికి నిధులు, బాధ్యతలు ఇస్తే మంచిదని, ఈ రోజు మునిసిపాలిటీల్లో డ్రింకింగ్ వాటర్ టాక్స్, వేకేంట్ టాక్స్, అండర్ గ్రౌండ్ టాక్స్, ప్రాపర్టీ టాక్స్‌లని కూడా పెంచుతున్నారు. ఈ రోజు త్రాగు నీటికి సంబంధించి నేను చెప్పనక్కర లేదు. మంచి నీటి వాడకం ఎక్కువ అయిన తర్వాత ఎక్కువ లోతుకు పోవల్సి వస్తుంది. అంటే భూగర్భ జలాలకు సంబంధించి ఫ్లోరైడ్ కంటెన్సీ ఎక్కువగా రాష్ట్రంలో వచ్చింది. అనేక జిల్లాలు నల్గొండ, అనంతపురం ఇలాంటివి వాటిని చెప్పనక్కర లేదు. దాని విషయంలో కూడా ప్రత్యేకంగా ఏదైతే వుందో, నిధులు కేటాయించినప్పటికి కూడా టెండర్స్ పిలిచి వాటిని అమలు పరచడంలో, పనులు పూర్తి చేయడంలో మరి అధికారుల నిర్లక్ష్యం. మనకు ఏదైతే వుందో, ఎంత ప్రయత్నించిన దాని వల్ల అమలు కానటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. అందువల్ల మనం శాసన సభ్యులుగా ప్రజలకు జవాబుదారులం. మేము ఓట్లు వేశాం. మిమ్మలను గెలిపించాం. త్రాగు నీరు అందించడం లేదు. త్రాగు నీటికి శాంక్షన్ అయిందని చెప్పితే, ఏమి లాభం మాకు. మాకు మంచి నీరు అందిస్తారా లేదా అని వాళ్లు అడుగుతున్నారు. ఇక్కడనేమో పనులు అయ్యే పరిస్థితి లేదు. అందువల్ల, దీనికి సంబంధించి కూడా ఫ్లోరైడ్ కంటెన్సీ వున్న ఏరియాలలో వున్న వారికి కూడా పరిశుభ్రమైన మంచి నీరు అందించే విషయంలో సీరియస్‌గా ప్రయత్నం చేయాలని, అలాగే మునిసిపాల్టీలలో వున్నటువంటి సమస్యలను కూడా మురికి వాడలలో పబ్లిక్ ట్యాంక్స్ ఇచ్చే దానికి కూడా మరల ప్రయత్నం చేయగలుగుతారని తమ ద్వారా నేను మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. అలాగే, రహదారులకు సంబంధించి ఈ రోజు ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్ చాలా చోట్ల చాలా మంది చెబుతున్నారు. హైదరాబాదు, విజయవాడ ఏమిటి ఈ రోడ్డు అని చెప్పి, ఆ రోడ్ల పరిస్థితి ఏమని అడుగుతున్నారు. బడ్జెటు మంజూరు అయిందని చెప్పుతున్నారు. ఇప్పుడు చెప్పి, చేయకపోతే ప్రజలు మాకు ప్రభుత్వం ఏమి చేసిందని అడుగుతారు. అందు వల్ల, గుంతలు పడ్డ రోడ్డులను మరమ్మతు చేసే పరిస్థితి లేదు. బస్సులు కూడా నిలిపి వేస్తున్న పరిస్థితి వుంది. ఆగిపోతున్నా పరిస్థితి వుంది. ఇలాంటి దశలో బడ్జెటులో కేటాయింపులు ఏదైతే వుందో, బడ్జెటులో ఈ సారి బాగానే పెట్టారు. అందువల్ల వీటిని తొందరగా టేక్ అప్ చేయండి. ఇది కాగితాల వరకే పరిమితం కాకూడదని, ఈ కేటాయింపులు అమలు కావాలని కోరుతున్నాను, తర్వాత పంచాయితీ రాజ్‌లో అయితే అసలు మెయింటెనెన్స్ గ్రాంట్ వుండదు. ఒక వేళ ఉన్నా నామమాత్రంగానే వుంటుంది. ఎక్కడికక్కడ గుంతలు పడి ప్రజల నుంచి వ్యతిరేకత ఎదుర్కోవల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అందువల్ల దాని విషయంలో కూడా సీరియస్‌గా ప్రయత్నం చేయాలనికోరుతున్నాను. గత 5,6 మాసాల క్రితం వరదలు వచ్చాయి. మొన్న కూడా అకాల వర్షాలు వచ్చాయి. ఆ అకాల వర్షాలు వచ్చినప్పుడు దాని వల్ల, రోడ్లు కొట్టుకొనిపోయి, అంటే బ్రిడ్జిలు కూడా తెగిపోయినాయి. వాటికి ఇప్పటికి కూడా పర్మనెంట్ స్ట్రక్చర్‌కు సంబంధించి ప్రపోజల్స్ పంపిస్తున్నా, ఇంకా సాంక్షన్స్ కావు. ఇంకా పెండింగ్‌లో వుంటాయి. అక్కడ ప్రజలు అడుగుతారు. ఏమింటండీ ఎంఎల్‌ఏ గారు మేము ఇచ్చినవి, ఎంత వరకు వచ్చాయని అడుగుతారు. అందువల్ల, ప్రభుత్వం వైపు నుంచి కూడా సీరియస్‌నెస్ అనేటువంటిది అవసరం అందులో పంచాయితీ రోడ్లు అంటే గ్రామాలలో వుండే ప్రజలకు ఉపయోగ పడే రవాణకు తోడ్పడేటటువంటివి. ఈ రోజు వాహనాలు కూడా ట్రాక్టర్స్, వ్యవసాయానికి ఉపయోగించేవి అన్ని కూడా పెరిగిపోయినవి. కాబట్టి, వీటికి సంబంధించిన విషయంలో ప్రభుత్వం వైపు నుంచి సీరియస్‌గా వుండాల్సిన అవసరం వుందని చెప్పి నేను తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను.

అలాగే, ఈ రోజు సంక్షేమానికి సంబంధించి మొన్ననే ముఖ్య మంత్రి గారు సభలో చాలా బ్రహ్మాండంగా చెప్పారు. సంక్షేమ బాట పట్టామన్నారు. 1, 2 తారీకులలో సంక్షేమ బాట 7 వరకు ఎసిమేట్స్ వచ్చాయి. 15 వరకు శాంక్షన్స్ ఇస్తామని అన్నారు. ఏవి శాంక్షన్స్? ఇంకా సాంక్షన్స్ కావు. ఎక్కడ వున్నాయి శాంక్షన్స్? ఇప్పటి వరకు ఆ సమస్య గురించి దాఖలాలు లేవు. దాని విషయంలో కూడా పరిశీలన జరిగాలి. అలాగే, యస్సీ, యస్టీ, బిసీ, మైనారిటీలకు సంబంధించిన హాస్టల్స్ విషయంలో కూడా ఈ రోజున మేము చూశాం. ఈ హాస్టల్స్ స్థితిగతుల విషయంలో కూడా చాలా పర్మినెంట్ బిల్డింగ్స్ దగ్గర కొన్ని సౌకర్యాలు, కొన్ని మరమ్మతులు అవసరమని, మౌలిక సదుపాయాలు టాయిలెట్స్ అవసరమని, కొన్ని చెప్పాం. వాటికి తొందరగా మంజూరు ఇచ్చి, టేకప్ చేయమని కోరుతున్నాం. ఇందులో కేటాయింపులు లేవు. కాని, మేము అదనంగా కేటాంపులు ఇస్తామని సభలో గౌరవ ముఖ్య మంత్రి గారు చెప్పారు. కాబట్టి, దాని ఎప్పటివరకు చేస్తారని అడుగుతున్నాను. అలాగే, నోడల్ ఏజెన్సీకి సంబంధించి సభలో సుదీర్ఘ చర్చ జరిగింది. యస్సీ, యస్టీలకు సంబంధించి పెద్ద ఎత్తున ఆందోళన గత సంవత్సరంలో జరిగింది. ఒక ప్రత్యేక సీనియర్ ఆఫీసర్ను కూడా పంపించాం. వాళ్లు వచ్చి రిపోర్టు కూడా ఇచ్చారు. ఇక్కడేమో అమలుకు సంబంధించి జీఓలు వచ్చినాయి. కాని, దాని అమలుకు సంబంధించి పరిణామాలు చోటు చేసుకోవడం లేదు. రూ. 6, 531 కోట్లు కేటాయించారు. అయితే, వీటికి సంబంధించి ఏ మాత్రం కూడా లక్ష కోట్లు ఎక్కడ? ఈ సంక్షేమానికి వేయి కోట్లు ఎక్కడ? 15 శాతం యస్సీలకు బడ్జెట్లో పెట్టాలి. 6.6 శాతం యస్టీలకు బడ్జెట్లో పెట్టాలి. అందువల్ల దీనికి సంబంధించిన నోడల్ ఏజెన్సీ ప్రక్రియ ప్రారంభం కావాలి. దాని అమలు ప్రారంభం కావాలి. అప్పుడే, యస్సీ, యస్టీలకు ఈ ప్రభుత్వం పైన నమ్మకం వస్తుందిని, ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకున్నప్పుడు అమలు చేయకపోతే వ్యతిరేకత కూడా పెరుగుతుందని చెప్పేసి తమ ద్వారా నేను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. అలాగే, ఈ రోజు యస్సీ, యస్టీ, బిసీలకు బ్యాక్ లాగ్ పోస్టులు కూడా ఇంకా భర్తీ చేయలేదు. అందువల్ల వీటికి సంబంధించిన విషయంలో కూడా సీరియస్గా భర్తీ చేసే దానిలో సీరియస్గా ఆలోచన చేయమని చెప్పి, తమ ద్వారా నేను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. అలాగే, ఈ రోజున అనేకమైనటువంటి సమస్యలకు సంబంధించి ఈ రోజు అసంఘటిత రంగ కార్మికుల గురించి వారికి చట్టం తీసుకొని వస్తామని చెప్పారు. సీనియర్ అధికారులను పంపించారు. మద్రాస్కు లేదా మహారాష్ట్రకు అక్కడ చూసి వస్తామని పంపించారు. ఈ రోజు అసంఘటిత రంగ మునకు సంబంధించి కేంద్ర స్థాయిలో చట్టమును దానిని అమలు చేయుట గురించి ఇక్కడ ఆలోచించడం లేదు. అలాగే, ఇక్కడ కూడా దానికి అవసరమైన పద్ధతిలో చట్టం తీసుకొని వస్తారని అన్నారు. దాని పట్ల ఆలోచన లేదు. ఈ రోజు దాదాపు 50 లక్షల వరకు అసంఘటిత రంగ కార్మికులు వున్నారు. వాళ్లు భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు మరియు ఇతర రకాల రంగాలలోని కార్మికులు అందరు వున్నారు. వాళ్లకు సంబంధించిన విషయంలో సంక్షేమ రంగం పట్టించుకోనే పరిస్థితి లేదు. అందువల్ల, ప్రభుత్వ పరంగా కూడా పని చేస్తున్నటువంటి మధ్యాహ్న భోజన వర్కర్లు, పని చేసే ఉద్యోగులు, లేదా ICDCలో పని చేస్తున్న ఉద్యోగులకు, టీచర్స్కు జీతాలు పెంచినారు. అయితే, వారి సమస్యలు కోకొల్లలుగా వున్నాయి. వాటికి సంబంధించిన విషయంలో పరిష్కారం చేసే దానికి సీరియస్గా ప్రయత్నం చేయమని చెప్పేసి తమ ద్వారా నేను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. అలాగే, ఈ రోజున వ్యవసాయ రంగానికి సంబంధించి మనది వ్యవసాయ దేశం, ఆంధ్ర దేశం అంటే అన్న పూర్ణ ఒక రకంగా మనం రైతాంగానికి సంబంధించినటువంటి అనేక రకాలైనటువంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వున్నాం. హెల్ప్ లైన్లు పెట్టాం. ఆత్మహత్యల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రధాన మంత్రి ప్యాకేజీ అని చెపుతున్నాం. ఈ రోజు వ్యవసాయానికి సంబంధించి వ్యవసాయాధికారుల ఉద్యోగాలు అన్ని కూడా ఖాళీగా వున్నాయి. మీ దగ్గర ఎట్లా వున్నారో గాని, నా నియోజక వర్గానికి ఒక వ్యవసాయాధికారి మాత్రం వున్నాడు. మిగిలిన పోస్టులు అన్ని ఖాళీలే. అందువల్ల ఈ రకంగా

ఆదర్శ రైతులను పెట్టారు. ఆదర్శ రైతులు ఏమి చేస్తారో, నేను చెప్పలేను. కాంగ్రెస్ కార్యకర్తలు, ఇంకొక కార్యకర్తలు అని కాదు. ఈ రోజు వ్యవసాయం చేసుకొనే వాళ్లు వుంటే, దానిపైన సలహాలు ఇచ్చి వాళ్లకు కూడా బాధ్యతలు వుండి, సలహాలు ఇచ్చే పరిస్థితి వుంటే బాగుంటుంది. తప్పు, అది ఏదో నామ మాత్రంగా జయతీ ఘోష్ కమీషన్ చెప్పిందిని, మేము ఆదర్శ రైతులను పెట్టామని అనుకుంటే అది సరి కాదని, నేను ఈ సందర్భంగా చెప్పదలచుకున్నాను. అందువల్ల ఈ వ్యవసాయం పట్ల ప్రధానంగా అందులో పశు పోషణ ప్రధాన అంశం. ఈ పశు ఆసుపత్రులలో పశు వైద్య అధికారుల ఉద్యోగ ఖాళీలు చాలా వున్నాయి. కొత్త ఆసుపత్రులు ఇచ్చేటువంటి పరిస్థితి లేదు. అందువల్ల, దాని విషయంలో జాగ్రత్తలు తీసుకోలేనందువల్ల పశువులు చాలా వరకు చనిపోతున్నటువంటి పరిస్థితి వుంది. వ్యవసాయాభివృద్ధి అంటే పశుగణాభివృద్ధి కూడా అవసరం. ఈ రోజు పాలు ఇచ్చేటటువంటి బర్రెలు, ఆవులు లేదా వ్యవసాయానికి ఉపయోగపడే పశువులు వీటన్నింటి పట్ల కూడా మనం శ్రద్ధ తీసుకోవాలి.

సా.6.20

నేడు గ్రామాలలో నూటికి, 70 శాతం మంది ప్రజలు ఉంటున్నారు. వారిలో వ్యవసాయం మీద ఆధారపడి జీవనం గడిపే వారి సంఖ్య గణనీయంగా ఉంది. గ్రామాల్లో ఉన్న పశువుల హాస్పిటల్స్‌లో వైద్యులను కూడా నియమించాలని తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. హార్టీకల్చర్ విషయంలో పండ్లతోటల పెంపకం, మార్కెట్‌లపై కూడా సీరియస్‌గా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం వ్యవసాయదారులకు మద్దతు ధరలు, గిట్టుబాటు ధరలను కల్పించడానికి పూనుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సాంస్కృతిక రంగాల మీద ఆధారపడి ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజల వైఖరిని గురించి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లాము. గతంలో పెండింగ్ ఉన్న ఫించన్ల బకాయిలను చెల్లించడానికి కోరడం జరిగింది. గ్రామాలలో నివసిస్తూ , వృత్తిని నమ్ముకొని ఉన్న 10,000 మంది కళాకారులకు ఫించన్ల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద తీసుకోవలసిన అవసరం ఉంది. సాంస్కృతిక కార్యకలాపాలను నిర్వహించుకొనుటకు జిల్లాకు ఒక ఆడిటోరియంను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. వికాలాంగుల ఫించన్లను పెంచిన విషయం మా దృష్టికి వచ్చింది. వికలాంగుల మీద ఇంకా ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

జలయజ్ఞం పేరుతో మన రాష్ట్రంలో నేడు పెద్ద ఎత్తున ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోంది. ప్రాజెక్టుల నిర్మాణ కార్యక్రమం మంచిదని మా పార్టీ తరపున మేము చెప్పాము. మా పార్టీ తరపున ప్రాజెక్టుల నిర్మాణ కార్యక్రమాలను రెండు సార్లు పరిశీలించాము. ప్రాజెక్టుల నిర్మాణంలో గల నాణ్యాతా లోపాలు, డిజైన్లలో మార్పులు, అక్కడ జరుగుతున్న అవినీతి కార్యకలాపాలను మేము ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాం. ప్రాజెక్టులలో భూమి కోల్పోయిన వారికి చెల్లించిన నష్ట పరిహారం నేటి ధరలకు అనుగుణంగా లేవని మేము ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం. ప్రభుత్వ భూములని అసైన్ చేసిన ప్రజలకు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని నేటి వరకు చెల్లించలేకపోయాం. ఆ విషయంలో కూడా ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ప్రాజెక్టుల నిర్మాణంలో టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ రెండు సంవత్సరాలలో ఎనిమిది ప్రాజెక్టులు, ఐదు సంవత్సరాలలో పందొమ్మిది ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. మా నియోజక వర్గంలోని శ్రీరామ్ సాగర్ వరద కాలువ నిర్మాణంకోసం పరిపాలనా మంజూరు అయి ఆరు నెలలు పూర్తి అయినా ఇప్పటివరకూ టెండర్లు పిలవలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. రిజర్వాయర్‌లకు ఇప్పటివరకూ టెండర్లు పిలవకపోతే, కెనాల్స్‌కు టెండర్లు పిలవడంలో జాప్యమైతే మరొక సంవత్సరంలో వాటి పరిమితి కాలం

పూర్తవుతుంది.  ఒక ప్రాజెక్టు నిర్మాణానికి మూడు సంవత్సరాల సమయం పడుతుంది.  ఐదు సంవత్సరాలలో ప్రాజెక్టు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు.

గోదావరి జలాల విషయంలో చాలా సందేహాలు ఉన్నాయి.  ఈ మధ్య మేము ముఖ్యమంత్రి గారిని కలిసినప్పుడు ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని చెప్పారు.  దానికి కార్యరూపం రావాలని మేము కోరుతున్నాం.  ఇచ్చంపల్లి ప్రాజెక్టు బ్రిటిష్ కాలం నుండి, నైజాం కాలం నుండి దానిపై ప్లాన్లు వేసి కొంత కట్టడాలను జరిపించారు.  కట్టడాల సమయంలో కొంతమంది ఇంజనీర్లు కూడా చనిపోయారు.  ఆ ప్రాజెక్టుకు చాలా ప్రాముఖ్యత ఉంది గనుక నిదులను కేటాయించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.  తెలంగాణా ప్రాంతములోని కాంతాలపల్లి ప్రాజెక్టుకు సంబందించి ఇంజనీర్లు ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు.  దానికి బడ్జెట్‌లో  కేటాయింపులు ఇవ్వలేదు.  దానికి కూడా బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.  నాగార్జున సాగర్ టేల్‌పాండ్, దుమ్ముగూడెం ప్రాజెక్టుల వద్ద సీరియస్‌గా పని చేయకపోతే తెలంగాణా ప్రాంతంలో అభివృద్ధి కార్యకలాపాలు జరగడం లేదని నిరాశ నిస్పృహలు మాకు కలుగుతున్నాయి.  వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఒక బిల్లును కూడా ప్రవేశపెట్టారు.  అభివృద్ధి కార్యక్రమాలకు మాటలు చెపితే సరిపోదు, చేతలు చేయాలి.  కాంతాలపల్లి ప్రాజెక్టును పూర్తి చేస్తే 12 లక్షల ఎకరాల భూమికి నీటి సరఫరా చేయగలము.  ప్రాజెక్టుల సంబందించిన విషయంలో ఇంజనీర్ల సంఖ్య పెంచమని, జాగ్రత్తలు తీసుకోమని, నిఘా విభాగాలను పెంచమని ప్రభుత్వానికి అనేక సూచనలు చేశాం.  కానీ ప్రభుత్వం నిర్లక్ష ధోరణిని అవలంబిస్తోంది.  బడ్జెట్‌లో 19,000 కోట్లు అంటే  మొత్తం బడ్జెట్‌లో  20 శాతం కేటాయించారు.  మంచి నిర్ణయమే కానీ అమలు విషయంలో సీరియస్‌గా వ్యవహరిస్తే మంచిదని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.  సాంస్కృతిక రంగంతోబాటు, గ్రామీణ క్రీడల విషయంలో గ్రామాలలో యువకులను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.  బడ్జెట్ కేటాయింపులలో కేవలం 6 కోట్లు సాంస్కృతిక రంగానికి, గ్రామీణ క్రీడలకు నామమాత్రపు కేటాయింపులు చేశారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తీవ్రంగా ఉంది.  రాష్ట్రంలోని సాంఘిక , ఆర్థిక సమస్యల వలన నక్సలైట్లు, తీవ్రవాదుల సమస్యలు  వస్తున్నాయి.  గ్రామీణ ఉపాది హామీ పథకం పెట్టాము.  ఈ పథకం ద్వారా కార్మికులకు 100 రోజులు పని కల్పిస్తున్నాము.  కానీ పూర్తిగా వంద రోజులు అందరికి పని దొరకడం లేదు. కేవలం 40, 30 రోజులు మాత్రమే పని దొరుకుతోంది. దానిని సరైన పద్ధతిలో పరిశీలించవలసిన అవసరం ఉంది. ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.1,500  జీతాలను చెల్లిస్తున్నారు.  వారికి జీతాలను పెంచాలి.  అవినీతికి పాల్పడిన వారి మీద చర్యలు తీసుకోండి కానీ ఉపాధి హామీ పథకాన్ని అభాసుపాలు చేయకండి. ఈ పథకం పేదప్రజలకు వరప్రసాదం లాంటిది.  కూలీలకు అది ఉపయోగపడే పథకం. కేంద్రంలో వామపక్షాలు, యూపీఏ కలసి  ఈ చట్టాన్ని తీసుకువచ్చాయి. ఈ పథకం వల్ల కూలీలు ఆర్థికంగా నిలబడుగలుగుతున్నారు. ఈ చట్టాన్ని సమర్థవంతంగా  అమలు చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.  మహిళల స్వశక్తి సంఘాల గురించి ప్రభుత్వం సీరియస్‌గానే పని చేస్తోంది.  మహిళలకు ఒక్కొక్క మండలంలో ఒక కోటి, రెండు కోట్ల రూపాయల వరకు ఖర్చుపెడుతున్నారు.   మహిళా సంఘాలకు కేటాయించిన నిధులను వాటి విధానాన్ని ఈ మధ్య పరిశీలిస్తే వాటిలో కూడా  అవినీతి  కనిపిస్తోంది.  మహిళలు కూడా చాలా ఉత్సాహంగా ముందుకు వచ్చి, వారు వంటింటికే పరిమితం కాకూడదని, వారు కూడా వ్యాపారం చేయగలమని చాలా చాకచక్యంగా చెపుతున్నారు.  గతంలో రివాల్వింగ్ ఫండ్ పేరుతో  వడ్డీ లేకుండా డబ్బును ఇచ్చేది.  నేడు ఆ పరిస్థితి లేదు. ఇళ్లు కట్టించి ఇచ్చే విషయంలో కూడా మహిళలకు  మేము అనేక సూచనలు చేశాం. వారి ద్వారానే బిల్లులను ఇప్పిస్తున్నాం.

సా.6.30

అందువల్ల వారికి సంబంధించిన విషయాల్లో మరింత ప్రోత్సహకాలు కల్పించాలి. అదే విధంగా గ్రామీణ కుటీర పరిశ్రమలాంటివి పెట్టి వారిని మరింతగా ప్రోత్సహించాలి. మీరేదో పావలా వడ్డీకి ఋణాలిచ్చేసి, బయట నుండి అప్పులు తెచ్చుకోకుండా మేము సహాయం చేస్తున్నామనే పద్ధతిలో కాకుండా, వాళ్లు తమ స్వంత కాళ్లపై నిలబడి, రానున్న కాలంలో మరింత ఆర్థికాభివృద్ధి చెందేందుకు తోడ్పడాలి. ఈవేళ చదువుకున్న వాళ్ల సంఖ్య తక్కువుగా ఉన్నప్పటికీ, వాళ్లు మాత్రం తమ పిల్లల్ని చదివించుకొంటున్నారు. మార్పు వస్తోంది. కాబట్టి దాన్ని గమనించి తప్పనిసరిగా మనం దృష్టి పెడితే మంచిదని, మరిన్ని జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉందని తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను.

అట్లాగే పరిశ్రమలకు సంబంధించిన విషయనికి వస్తే, మన రాష్ట్రంలో పెద్ద పెద్ద పరిశ్రమలు వస్తున్నాయి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు విస్తరిస్తే తప్ప నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదు. ఈవేళ మనం రాజీవ్ యువశక్తి పథకం అమలు చేస్తున్నాము. అయితే ఇప్పటికీ నిరుద్యోగులు బ్యాంకులు ఇచ్చే ఋణాల మీద ఆధారపడవలసి వస్తోంది. బ్యాంకులు మాత్రం ఋణాలు అంత సులభంగా ఇవ్వడం లేదు. అప్పులివ్వడం లేదు. అప్పు ఇవ్వకపోతే మనం సబ్సిడీ ఇచ్చే పరిస్థితి లేదు. ఇదంతా ఇంటర్ లింక్. సమస్యలు వస్తున్నాయి. బ్యాంకు వాళ్లను బతిమలాడవలసి వస్తోంది. బ్యాంకు గుమ్మాల దగ్గరకు పోయి, అర్థించవలసిన పరిస్థితి వస్తోంది. కాబట్టి అటువంటి పరిస్థితులు కాకుండా, యువకుల్లో సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించి, వారి చేత ఎక్కువుగా చిన్న చిన్న పరిశ్రమలు నెలకొలకొల్పేంచే విధంగా ప్రభుత్వం చూడవలసిన అవసరం ఉంది.

ఈనాడు ప్రత్యేక ఆర్థిక మండళ్ల గురించి దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతున్నది. దాదాపు రెండు, మూడు, నాలుగు వేల ఎకరాలను ఒక్కొక్క సెజ్‌కు ప్రభుత్వం లీజుకు ఇస్తున్నది. దాని మీద చర్చ జరుగుతున్నది. వ్యవసాయానికి ఉపయోగపడని భూముల్ని సెజ్‌ల ఏర్పాటు కొరకు ఇచ్చినట్లయితే బాగుంటుంది. వ్యవసాయానికి ఉపయోగ పడే భూముల్ని ఇస్తే, ఆ భూములు తీసుకున్న సెజ్‌లు ఆఖరికి రియల్ ఎస్టేట్ వ్యాపారస్థులుగా మారిపోతే రైతులకు అన్యాయం జరుగుతుంది. ఒకవేళ భూములు ఇచ్చినా, వారు పరిశ్రమలు పెట్టకపోతే దాని మీద పర్యవేక్షణ, నిఘా లేకపోతే అన్యాయం జరిగిపోతుంది. అందువల్ల దానికి సంబంధించిన విషయంలో సెజ్‌లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ అమలుచేసే దానికి సీరియస్‌గా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను.

ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కార్మికులకు సంబంధించి వారు తమ సొసైటీల నుండి తీసుకున్న ఋణాల్ని రద్దు చేస్తూ ప్రకటన చేసింది. అయితే గీత కార్మికులు, రజకులకు సంబంధించి ఆయా ఫెడరేషన్లు ఉన్నాయి. ఆ ఫెడరేషన్ల నుండి కూడా గీత కార్మికులు, రజకులు అప్పులు తీసుకున్నారు. కాబట్టి ఆయా ఫెడరేషన్ల నుండి వాళ్లు తీసుకున్న ఋణాల్ని కూడా రద్దు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. అలా చేయకపోతే, మత్స్య కార్మికులకు చేశారు మాకు చేయలేదనే భావం వీళ్లల్లో కలుగుతుంది. వ్యత్యాసాలు వస్తాయి. దాని వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. కాబట్టి ఆ విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని, ఇలాంటి అంశాలపైన ప్రత్యేక చొరవ తీసుకుని పరిష్కారానికి కృషి చేయాలని చెప్పి తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తూ, మేము చెప్పిన సలహాల్ని, సూచనల్ని అమలు చేయమని చెపుతున్నాము. వాటిని ప్రభుత్వం

గుర్తిస్తే మంచిదని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియపరుస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ ముగిస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI : Madam, before I come to the appropriation bill for the coming financial year 2008-09, I would like to discuss the supplementary estimates for the current year 2007-08 presented by the Hon'ble Finance Minister.

After claiming in his budget speech for 2008-09 that the total budgetary expenditure for this year would be Rs.79,598.94 Crores as per the revised estimates as against the budget estimates of Rs.80,966.60 Crores, the Finance Minister has now come up with supplementary estimates of Rs.7,278.34 crores, which would push up the total expenditure in the current year to Rs.86,877.29 Crores. So, instead of the total expenditure being lowered by Rs.1,397.66 crores, we are going to have additional expenditure of Rs.5,880.69 crores over the budget estimates for the year.

As per the revised estimates for 2007-08, the total receipt of the State are estimated at Rs.79,865.84 crores as against the budget estimates of Rs.81,021.61 Crores, showing a shortfall of Rs.1,155.87 crores. Now, if you add the additional expenditure of Rs.7,278.35 crores to the revised estimates of total expenditure, the Finance Minister needs additional revenues of Rs.7,011.55 crores to meet the expenditure commitments.

incidentally, the supplementary demands relate to as many as 33 demands out of 40 demands. No additional funds have been sought only for 7 demands. I would like to know from the Hon'ble Finance Minister from where, he is getting the revenues or funds for financing this huge supplementary expenditure for the current year.

Unless the Finance Minister is able to raise the huge additional resources to finance the supplementary expenditure, I am afraid that he will end running up a huge revenue deficit and in the process, he may miss the targets stipulated under the Fiscal responsibility and Budget Management Act. The revenue surplus of Rs.450.79 crores shown in the revised estimates may actually turn into a deficit running into thousands of crores of rupees.

One good news for the Finance Minister is that the State may get some additional grants and higher share in taxes from the Central Government. The Finance Minister had presented the budget estimates for the year 2008-09 assuming the State's share in the Central Taxes – such as Corporate Tax, Income Tax, Wealth Tax, Custom Duties, Union Excise Duties and Service Tax – to be Rs.12,597.43 crores.

The Union Finance Minister presented the central budget for 2008-09 on 29.02.2008, which shows that the State's share in the Central Taxes would be Rs.13,169.09 crores. Thus, the State will be richer to the extent of Rs.571.61 crores. The State is also poised to get more funds by way of non-planned grants-in-aid, central Assistance for the State Plan and assistance for central Scheme etc.

A closer look at the collection of the State Revenues such as Value Added Tax, Stamps & Registration fees, State Excise, Motor Vehicles Taxes and other taxes and duties during the current year up to January 2008 shows that there is a huge shortfall in all these taxes as against the stipulated target. While achieving the targets for the current year, look elusive, the Finance Minister has come up with more ambitious targets for the next financial year. I would request the Finance Minister to be more realistic in budget formulation and not be carried away by the bureaucracy which too, often leads the Ruling Party up to the garden path.

It is unfortunate that though the State Assembly held sittings for as many as 32 days during the budget session, most of the budgetary demands could not come up for discussion in this House, due to disruption in proceedings almost everyday. Except for the first batch of 6 demands relating to Social Welfare, Backward Class Welfare, Tribal Welfare, Minority Welfare, Women, Child & Disabled Welfare and Housing, all the other 34 demands have been guillotined. Important demands relating to Education, Irrigation, Energy, Roads & Buildings, Panchayat Raj, Urban Development, Home, Revenue etc, have passed without any discussions.

This sad state of affairs prevails in every budget session. Our Party strongly lodges protest over the mass guillotining of demands. It is not proper to apportion blame to the main opposition or the Ruling Party for this sorry state of affairs. Every political party and every Member has the onerous responsibility of ensuring that this House functions in an orderly manner and takes up and finishes the listed agenda without any obstructions or distractions everyday. If we fail to do this, we may be failing to come up to the expectations of the people who have elected us and sent us here to represent them and highlight their aspirations and grievances.

Regarding the Minorities, I would like to know from the Finance Minister the plan allocation enmarked for Minorities welfare in the XI Plan out lay for the State covering the Financial years 2007-08 to 2011-12. I have been repeatedly demanding that the State Government should enmark substantial outlay for the Minorities welfare in keeping with the proportion of Minorities by about total population of the State. I would like the Finance Minister to spell out the total size of the XI Plan for the Stte and allocation for the various sectors including the Minority welfare.

During the discussions on Minorities Welfare in this House on several occasions earlier, I had referred to the Prime Minister's new 15 point program for the Welfare of the Minorities announced in June 2006. Unlike the previous 15 point program unveiled in 1983 and 1985 respectively, the recast program focuses action sharply on the issue intimately linked with the Social, educational and economic upliftment of Minorities and provides for enmarking of outlays in certain schemes so that the progress is monitorable.

In the Central Budget for the year 2008-09, the Union Finance Minister has enmarked substantial allocations for 9 schemes – Integrated Child Development Services, Sarva Siksha Abhiyan, Kasturba Gandhi Balika Vidyalaya, Swarna Jayanti Gram Swarozgar Yojana, Swarna Jayanti Shahari Rozagar Yojana, Sampoorna Grameena Rozagar Yojana, Indira Awas Yojana, Jawahar Lal Nehru National Urban Renewal Mission and Upgradation of Industrial Training Industries – included in the new 15 point program for the welfare of minorities. Out of this huge outlay, 15% of the allocation to be enmarked for minorities welfare. But, it is so unfortunate tht in spite of this, the allocation has not been made nor the State Government has utilized this beautiful program or 15 point revised program for the welfare of Weaker sections, except for conducting 1 or 2 meetings and constituting the Committees is not going to solve the problem of minorities. Minorities need to be addressed seriously. We have been taken for a ride and always been living in hopes and always hopes have been built up that the minorities will be given this and given that, but if we have to see the share of land, the share of Muslim Minorities is just 1%. If we again have to see the share of minorities in Housing, it is only 4.5% and if we have to see the share in employment whether permanent, contractual or temporary, the share of muslims is 3.5%. If we have to again the share of employment of IAS and IPS, before emergence of the State of Andhra Pradesh, the percentage of Muslim IAS and IPS was 22%. Later, it fell to 15% and now, it is hardly 1%. So, we need to look into this, Under the RTI Act, I sought the information of recruitments taken place. In that, it is noted that Muslims were not appointed as Sweepers and Attenders and also in Gazette post, we were less than 1% not even 1%. The question is if the Educational Muslims are backward, but couldn't the

Government office have Muslim Scavenger or Sweeper? But, Muslims were not given their share.

These allocations are to be apportioned to the State and Union Territories on the basis of below poverty line population of minorities and physical targets and financial outlays enmarked. Since, Andhra Pradesh is getting substantial assistance from the Central Government for all these Central Schemes, I request the Hon'ble Finance Minister to ensure that necessary allocations for these schemes are made for minorities in the State. The Ministries/ Department concerned should issue necessary guidelines for implementation of these schemes in so far as minorities are concerned.

In the recent Union budget which was presented in February 2008, just for Sarva Shiksha Abhiyan Program, Andhra Pradesh State would be getting Rs.1,000 Crores. In that Rs.1,000 crores, if 15% is being allocated for minorities and upliftment of education of Minorities, I think, the Minorities will really come up and the sad state of Urdu schols will be very good and the drop out level would come down and the Schools will have more students, more teachers and more passing out results.

I would like to bring to the notice of the Finance Minister that, as far as minority welfare budget is concerned, two quarters are released and the third quarter is under process and not yet released. I request the Hon'ble Finance Minister to please release this third Quarter immediately and also the 4th quarter and also for Hyderabad DWACRA 55 groups are sanctioned, but from December 2006, they are waiting for the cheques to be released. At the same time, on behalf of my Prty, I welcome the waiver of loan for minorities and I have requested for inclusion of Chief Minister's Relief Fund and Prime Minister's Relief Fund program schemes because many Muslim youths are going to the Courts as they are the defaulters in CMRY and PMRY schemes. This would help the Muslim minorities.

Earlier also, I have spoken about the Muslim Member from the Public Service Commission. From last two years, I have been repeatedly requesting. There is only one vacancy which needs to be filled with minority member in the Public Service Commission. But, still tht has not been done and also in the Government Pleader. In Government Pleaders also, only in two Departments, Mulsims are the Government Pleaders. When the Government say that they are giving 5%, atleast 5 percent should have been given. In the TDP, total Govt Pleaders were 19 and in the Congress regime, there are only two muslim Govt Pleaders. Also the recent notification issued for 16,000 and odd recruitment in the Police Department, the Advertisement, notification which has come in Yesterday's Newspaper, never had B.C,' E' Category. When in this House, the Hon'ble Finance Minister and the Hon'ble Minister for Minority Welfare has spoken and gave me clarification that 4% reservation would be given on police recruitment, not only in Police recruitment, but upcoming and forthcoming recruitment in the State. I request through you Madam to the Government to issue another notification today, making it clear that BC "E" 4%reservations for muslims also would be there in these recruitments.

About demand for 2nd official commission, I have repeatedly demanded the 2nd official commission has to be constituted, because, Urdu has always been neglected. Today, I had questioned 3-Language fomula. 3-Language formula clearly says that it is constitutionally binding on all the State Government. In Telugu Medium schools also if there are 10 students of mother tongue, one Telugu teacher should be there to teach them Urdu. In Hindi medium schools also, if there are 10 students, there would be a teacher to teach Urdu.

సా.6.50

In any Telugu Medium school if there are ten students with mother tongue of Telugu, teacher should be there to teach. For Hindi medium school, if there are ten students, there should be a teacher. But what about the Urdu medium school? The Urdu medium school is closed because there is no strength and because there is no building and because no rent is paid on time. I request the Government to take up this issue seriously because Andhra Pradesh is the only State which has really given Urdu its due respect and has really treated Urdu in a very proper manner. There are rules and regulations. We have Acts also. There is Official Languages Act, which clearly says that along with Telugu, Urdu is also given due place and respect, but in reality it is not getting implemented. It is the sweetest language of the country and in Telangana people speak Urdu. Urdu should be given its due respect.

If we have to come on the Municipal Corporation of Hyderabad, in the demands Municipal Corporation was given only Rs.150 crore. We have to give matching money also for JNNURM. We do not have money. In Hyderabad City we know what is the status of roads. There is traffic-jam on the roads. The vehicular movement has increased everyday. This House would be surprised to know that after the emergence of Greater Hyderabad Municipal Corporation, the total number of vehicular traffic in Greater Hyderabad limits has gone up to 24 lakh. In Mumbai it is only 18 lakh. The roads in the city are not able to take the burden of so many vehicles. Public transport should also be improved. We are widening the roads, but bus-bays are not provided. I have been requesting in the House since a long time to provide four feet road if we widen the road to 14 feet or 10 feet, so that we can have bus bays. It is only the buses that cause more traffic problem. Traffic congestion is there. Small hawkers are blamed, small rickshaw pullers are blamed, bandiwalas are blamed and dabbawalas are blamed that they are jamming the traffic. In fact it is not the small and petty business people that create traffic problem, but it is only the buses that jam the traffic. Let us create a separate bus bay and bus-stand to allow the buses to move freely, take the passengers freely and go on freely. Let us provide bus-stands for the smooth movement of traffic.

Madam, metro train project is still pending. It is said that the work has started, but it is not really started. Out of 54 kilometres stretch of metro line, only 7 kilometres is allocated for Old City. It is an injustice done to Old City. Whatever development takes place, it is in the new City only. Take the case of stadia; it is in new City. Take the case of Hi-Tech City; it is in the new city. Take the case of parks; it again is in the new city. Even the playgrounds are in new city. Nothing is there in the old city. People of old city are questioning us, "You people are supporting the Government. What has old city got?" Hon'ble Chief Minister with kind heart announced Rs.2000 crore package to old city. It is

yet to be implemented. Charminar pedestrianisation is not done. Nothing has happened in old city. When T.D.P. was in power, the then Hon'ble Chief Minister Chandrababu Naidu Garu came to old city not once or twice, but twelve times. But no development has come in old city. No development came there, Madam. The old city got only one thing, i.e., encounter of Azam and Aziz. The people there got blood and bullet. Young boys were arrested in T.D.P. regime and sent to Gujarat in fake case of murder of Hiren Pandya. We hoped that Hon'ble Chief Minister Dr.Rajasekhara Reddy Garu would really do justice to old city, change it and make it a real happening city where Kohinoor was found, where traders used to be there on the banks of Musi. Madam, Musi is there, flowing with dirt. But no development has taken place. Shamshabad Airport has come. Where are the link roads? Srisailam road is there. P.V.Narsimha Rao Express Way is just lying there. No link roads are provided.

Madam, a ration card-holder has to go beyond five kilometres to take his ration. The number of cards has increased. There was earlier one ration shop for 200 card-holders. But now there is only one shop for about 4000 card-holders. Though the number of cards has increased, the number of shops has not increased. Why always injustice is done to old city? QQSUDA was formed, but no funds were released. I found that in the demands except Rs.5 crore, nothing was provided. I would like to say that it is not sufficient even for salaries. Only Rs.5 crore has been given to QQSUDA.

ర.7.00

Madam, SETWIN buses and mini-buses are run in new city, but not a single bus is operated in old city. Why this injustice to old city? No RTC buses are run in the old city. Maximum number of bus-stands are there in old city. But buses plying there are very less. National Institute of Construction is at Hi-tech city. I was repeatedly requesting for opening of its office for giving training to Muslim youth in collaboration with SETWIN, but it has not been implemented. The old city has so much of unemployment. Everybody says that old city has I.S.I. activities and anti-social elements. Let us be very realistic. Idle man's mind is a devil's workshop. When a man is idle, he gets used by other elements. When he does not have work to do, he is used as a tool by others. Please give old city employment, playgrounds and equal job opportunities. Then old city people also will come forward to contribute their share for the improvement of the State. I would also like to say what happened recently in old city. Everybody knows about the law and order situation. There was a bomb blast in Macca Masjid. The people died in the blast were Muslims. After the bomb blast, police resorted to firing. That was uncalled for. There was no necessity for firing. In the firing, the people died were

Muslims. After that, arrests were made. The arrested people were also Muslims. Not only that, recently Muslim women were arrested in Saidabad.

جناب اکبرالدین اویسی: سعید آباد میں مسلمان عورتوں کو پکڑا گیا، جیل میں ڈالا گیا، ان کو کئی دنوں تک ضمانت نہیں ملی، اور الزام لگایا جاتا ہے کہ ان عورتوں نے جا کر پولیس اسٹیشن میں گڑبڑ کی، پولیس اسٹیشن میں توڑ پھوڑ مچائی۔ لیکن کیوں توڑ پھوڑ مچائی، کیوں گڑبڑ کی؟ اس بات پر کوئی توجہ نہیں دیتا۔ میڈم! کوئی بھی جا کر خواہ مخواہ کے تو گڑبڑ نہیں کرے گا۔ پولیس والے ایک معصوم بچہ کو بغیر اطلاع کے اٹھا کر لے گئے۔

These women have not gone to attack the police station. But this is happening. At Gokul Chat we had a bomb bast and the case was handed over to C.B.I. Still no enquiry has been conducted. When we come to flyovers, we have seen the Panjagutta flyover falling down. Population of Hyderabad has increased to one crore. But at the same time the population of dogs in Hyderabad has increased to 8 lakh. Every day minimum 100 to 200 people are getting bitten by dogs. All the hospitals have a shortage of Rabies injection. Cooking gas is not available. Not a single house was given to Muslims. I can challenge in the august House that not a single house was given to the Muslims in my Constituency. What are we gaining? Nothing. On the other hand, thousands and thousands of acres of wakf land is lost. On 27th February, the issue of 2 acres of land in Maheswaram was raised. In this House I fought for years. I was able to get 2 acres from APIIC, transferred in the name of Wakf Board. What did the Wakf Board do? On 27th this order was issued. There is one order. With the order on rent of Rs.7000/- they gave away that land on lease for three years. Why? We fight here and get the land and those people sitting in Wakf Board give it on lease as if it is their ancestral property.

جناب اکبرالدین اویسی: وہ لوگ ان کے باپ کی جاگیر کی طرح بانٹ رہے ہیں، دے رہے ہیں جس کو چاہے من مانی طریقہ سے، لوٹ رہے ہیں۔ ان کو کوئی پوچھنے والا نہیں۔ درگاہ حسین شاہ ولیؒ کے پاس کتنی زمین گئی؟

Madam, it is so sad that on the Hussain Shavali Rahamatulla land issue Advocate General gives the reference of Ayodhya Ram Mandir case. Is it a Government? This is a secular State. Advocate General should be given clear instructions not to mention such things. He goes on record and says that inam land is not a wakf land and jagir land is not a wakf land. Inam Abolition Act is there. But in Section 5 amendment came, which clearly exempts endowment, temple, mosque and dargah land. Where are the minorities being led? This is a very serious thing. From four

years I have been shouting and claiming. Please give us justice and equal share in jobs, lands, houses, equal opportunities as others get. But nothing has been given. Only I would like to say that the Government was kind enough to give Muslims scholarships on par with B.Cs., but hostels were not opened. And also for construction of graveyards Rs.5 crores was given. I request the Finance Minister to please enhance this fund from Rs.5 crores to Rs.18 crores because a demand for Rs.18 crore was given by Minorities Welfare Department. What happened to the 3rd phase of Krishna Water? The city's total requirement of water is 520 mgd. The present supply is only 223 mgd. What about Godavari waters? What happened to Kirloskar's report? About street-lights I can say the total city is in dark. In the nights there is no light. There is more of dog biting. People are attacked. This should be taken care of. There are not only dogs, but mosquitoes. I would request the Hon'ble Ministers to please come with me to old city or to my residence for lunch or dinner and stay in the evening in the lawns and see. We cannot eat food because of mosquitoes. If you open your mouth, mosquitoes will enter. So much of problem is there. It is a very serious thing. Malaria is spreading like anything. Diphtheria is there. 70% of old city is suffering from Diphtheria. The Government should take measures to control it.

Madam, when it comes to electricity, in the old city there is no power at all. I don't know whether farmers are getting or not because I do not come from rural area. But as far as urban areas are concerned, I am telling that that every day there is power-cut in the old city.

جناب اکبرالدین اویسی: ایک ایک گھنٹہ، دو دو گھنٹے اندھیرا رہتا ہے، مچھر آنگ پر گر رہے ہیں، بچوں کو پڑھنا ہے، پڑھ نہیں سک رہے ہیں، نالے بہ رہے ہیں، گندگی ہے، یہ عالم اولڈ سٹی کا ہے میڈم۔ اور پھر اولڈ سٹی چھوڑیئے، بنجارہ ہلز کو دیکھئے۔

Many people might be living in MLAs' colonies. They can say how many times power is being cut. It is a very sad state, Madam. Sir, Hon'ble Home Minister is now coming. I would like to bring to his notice the crime position in Hyderabad. Up to 31st December, 2007 the cases pending in the Court are 89279. About 32279 cases are pending in High Court for several years. About 20000 cases are pending for more than five years. 37000 cases are pending for five years. This House would be shocked to know which I have revealed just now. In Hyderabad crime has gone up so much. Every day the Reserve Bank of India, Hyderabad Branch burns fake currency worth Rs.1 crore. When I spoke, the General Manager, R.B.I. told me that previously they had 4 people to burn the currency, but now they need 15 people just to burn the fake currency. Where is

the money coming from? This fake currency is spoiling the economy of not only the State, but also the country. The crime rate has gone up so bad that we really do not know as to what is going to happen. Sir, the actual strength of police in twin cities is 8374. Total number of cases reported in Hyderabad in 2004 was 17505, while it is 16435 (2005), 17773 (2006), 18466 (2007). Coming to vehicle thefts it is 1435 (2006) and it has gone up to 1488(2007). Robberies 449 (2004), 467(2005) and 573(2006), Murders 240 (2004), 240(2005) and 275(2006). The dacoities registered in 2006 are 2565. Sir, the amount looted is Rs.14.84 crores (2004) while the amount recovered was only Rs.4.16 crore. The amount looted is Rs.21.75 crore (2006) and amount recovered is 80% because of the Mumbai police who came and recovered. Gambling dens are also running like anything in the city. Money lending on interest in old city is very high. The money lender brings the loanee and beats him black and blue. People are getting Satta money. Satta has seen its heights in Dabeerpura and other areas. I have spoken in this House about it that people are collecting Satta. People send their children to school giving one rupee or two rupees and that boy puts even that little money in Satta. We have to finish it. Nobody is taking serious note of it. In spite of our telling people to finish gambling, a new thing has come up, i.e., video gams, and T.V. games. Everywhere these games have become gambling dens. Previously there were carrom board clubs, where betting was there. Now video games have come up. All these things are there. What is the new city having? New city youth is also getting spoiled and lot of drugs is coming into the city. Narcotics is coming. Many youngsters are getting used to narcotics. I have the details. It is very sad that the future generation of the nation is getting addicted to drugs. There is nobody to catch them and put them behind the bars. Chain snatching is 275 (2005), 516 (2006) and 790 (2007). Every year daily 40 to 50 grams of gold chain is getting snatched. Every year six kilograms of gold is getting snatched. It is not a small amount. This is the state of law and order in our State.

రా.7.10

Before concluding, I want to raise my strong protest for once again tabling the C & A.G. Report by the Government on the last day of budget session. I may recall that in March, 2007 also the Government has tabled the C & A.G. Report on the last day of the budget session. This gives very little time to the Members to go through the voluminous records and makes it difficult for the Members to prepare themselves to speak on the Appropriation Bill. I would say that the Government is cleverly seeking to avoid discussion on C & A.G. Report. The report, which is tabled today reveal several observations on the functioning of state public sector undertakings, the revenue earning departments and the local bodies.

The C & A.G. Report on Revenue Receipts for the year ending 31st March, 2007 shows that there are collection of arrears in commercial taxes, land revenue taxes, vehicle taxes, stamp duty, registration fee, purchase taxes, sugar cane, state excise, state taxes and electricity duty etc., amounting to Rs.5842 crores, out of which Rs.2289 crores are pending for more than five years. More over, the test audit records on these taxes reveal under assessment and short levy of revenues amounting to Rs.1173 crores in 1058 cases. Madam, I just got only few hours to study the C & A.G. Report that was placed on the Table today. Every time the C & A.G. Report points out the Government on piling up of huge arrears of revenue, under assessment and short levy of revenues amounting to thousands of crores of rupees. I would therefore, request the Hon'ble Finance Minister to disclose about the efforts being made by the various revenue earning departments for the collection of arrears and the measures initiated against the officials and the tax payers for short levy of revenues. Why are they not collecting properly?

(MR. SPEAKER IN THE CHAIR)

As on 31st March, 2007 the state had fifty-six PSUs., comprising fifty-three Government Companies and three statutory corporations, out of which thirty-five Government Companies are functioning and eighteen remained non functional. The total investment in thirty-eight working PSUs' is Rs.33,195 crores and the budgetary support provided in the form of capital loans, grants and subsidies disbursed to the working PSUs' amounts to Rs.5,346 crores. The guarantees provided to the fifteen PSUs' as on 31st March, 2007 amounts to Rs.18278 crores. What is alarming is that most of the Government Companies and statutory corporations have been finalizing their accounts for a period ranging from 1-10 years. Eleven working PSUs' have finalized their accounts for the year 2006-07, only ten PSUs' have earned an aggregate profit of Rs.443 crores and only one PSU has declared a dividend of Rs.21-00 crores. The accumulated losses for three Government Companies are Rs.1208 crores and the accumulated losses for one more corporation amounts to Rs.1398 crores. I would like the Hon'ble Finance Minister to please spell out the steps taken to compel the Government Companies to finalize their accounts in time, to tone up the functioning of the working public sector units and to reduce the accumulated losses and make them work profitably. Other wise, the PSUs' will continue to remain as a drain to the state exchequer. And the goal of public employment to large number of people through PSUs' would remain illusive.

MR. SPEAKER: You have taken almost forty-five minutes. Please conclude.

SRI AKBARUDDIN OWAISI: I agree that it is lot of time. I thank you very much but I am speaking very much on the Appropriation Bill. I may be given another ten minutes to complete.

The C & A.G. Report on the local bodies reveal that the collection of property taxes, which is a major source of tax revenue in urban local bodies, is fluctuating. A substantial amount of taxes and non-taxes are pending in urban local bodies. The Andhra Pradesh Municipal Manual adopted by the state government is yet to be implemented and the District Planning Committee have not been constituted so far in the state. Several deviations to the prescribed guidelines and diversion of funds in the utilization of XI and XII Financial Grants has been noticed. I would request the Hon'ble Finance Minister to take steps to implement the C & A.G. recommendations on the urban local bodies, including the steps to improve the collection of arrears of taxes and non-tax revenues, timely compilation of accounts, establishment of District Planning Committees and timely release of Grants to the Urban Local Bodies.

Through you, I would like to raise about the plight of Wakf Tribunal. There is only one Judge and a Clerk sitting there. There is no one else there. With regard to Endowments, Government has promised to constitute three tribunals. If there are three Wakf Tribunals, one each for Andhra, Rayalaseema and Telangana, wakf properties would be saved a lot.

Sir, I may recall the Minorities Welfare Minister's statement admitting that the part of the Mir Mahmood Saheb Pahadi is under the illegal occupation of Siasat Editor Mr. Zahid Ali Khan and the notices have been issued to him. I would like to know the details of notice and the efforts being made to recover the said land. I may also recall that the newly constructed building of Siasat Daily is located in the GraveYard situated in Shirman Wadi. When they were digging, bones have come out and the Press is working in the premises of wakf. What action has been taken in this regard?

I have also mentioned about the Sarva Shiksha Abhiyan scam. The Editor of Siasat Daily is running an N.G.O., viz., Minority Development Forum and they are eating the money meant for the poor children. They have not appointed the Teachers but collecting money, they are not enrolling the children and collecting the money from the Government. Even under the Mid Day Meal Scheme they are not giving food but collecting money from the Government. I have got the information under the Right to Information Act that reveals that every month they are collecting Rs.1.50 lakhs from the Government. Rs.1.50 lakhs is not a small amount. The Government has ordered and

gave an assurance in this House that they would be stopping further funds and further sanctions to that particular N.G.O. I hope that an inquiry would be conducted in this regard.

Lastly, about the rape and murder of Ayesha Mira the Government has handed over the case to C.B.I. What has happened to it? The parents of the girl are going up and down and I would request that justice should be done in the case. Sir, Ayesha Mira was raped once and murdered but there was one more girl by the name Mariam Fatima. I have raised this matter in this House. This girl was not only raped by Amir Ali Kha, the son of Zahid Ali Khan, the Editor of Siasat Daily but was also sold to a brothel house in Pune. When the Maharashtra police rescued this girl, she gave a statement that these are the people, who have raped her and sold her to the brothel house in Pune. This girl got infected with AIDS and I request that justice should be done to this girl by handing over the case to C.B.I., as was done in the case of Ayesha Mira.

With these words, I conclude my speech. I thank you very much.

MR. SPEAKER: Thank you. There is a request coming from the Congress Party. Kindly leave it because we are running very late. కిషన్‌రెడ్డి గారూ, మాట్లాడండి.......... మీరు అనేకసార్లు అనేక సందర్భాలలో చాలా మాట్లాడారు. కనుక దయచేసి మీరు ఐదు నుండి ఏడు నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీ జి.కిషన్ రెడ్డిః సార్, బడ్జెట్ సెషన్ చివరి రోజు కాబట్టి ఈ రోజు అప్రాప్రియేషన్‌పై చర్చ జరుగుతున్నది. నాకు మాట్లాడడానికి కనీసం అరగంటైనా సమయం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః అంత సమయం లేదు. అయినా మీరు ప్రారంభించండి. తొందరగా ఎట్లా పూర్తి చేయాలో నేను మీకు గైడ్ చేస్తుంటాను.

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, లక్షకోట్ల రూపాయలకు పైగా ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఇది. కాబట్టి బాగా చర్చించి అందరి అభిప్రాయాలను తీసుకొని సమగ్రంగా మార్పులూ చేర్పులూ చేసినప్పుడే రాష్ట్రం మరింత ముందుకు పోవడానికి అవకాశముంటుందని నేను అనుకుంటున్నాను.

రా.7.20

కానీ దురదృష్టం, అవన్నీ జరగకపోవడం నిజంగా చాలా బాధాకరం . ఈ అసెంబ్లీ యొక్క మౌలిక లక్ష్యం చట్టాల మీద చర్చించాలని, బడ్జెటు మీద చర్చించాలని . ఎందుకంటే ఈ బడ్జెటు కోసమే మనం 30 రోజులు కేటాయించుకుంటున్నాం . జరుగుతున్న 50, 51 రోజుల్లో ఎక్కువ సమయం, ఎక్కువ రోజులను ఈ బడ్జెటు మీద చర్చించాలనే కేటాయించుకుంటున్నాం . ఆ 30 రోజుల్లో పూర్తిగా బడ్జెటు మీద చర్చ జరగకపో

వడం, అనవసరంగా సభా సమయం వృధా కావడం, దాని మూలంగా మౌలిక లక్ష్యాలను ఈ అసెంబ్లీ ద్వారా చేరుకోలేకపోతున్నాం . దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ప్రవేశ పెట్టని విధంగా మన రాష్ట్రంలో లక్ష కోట్ల బడ్జెటును ప్రవేశపెట్టామని ప్రభుత్వం గొప్పగా, పెద్దగా చెప్పుకుంటోంది. ఎంత పెద్ద స్థాయిలో బడ్జెటు పెట్టారో, అంతే పెద్ద స్థాయిలో ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రధానమైన వ్యవసాయ రంగం గానీ, వెల్ఫేర్ విషయంలో గానీ, జనాభా ఎంత వుందో ఆ జనాభాకు అనుగుణంగా బడ్జెటు పెంచలేకపోయారు. అప్పులు పెరిగిపోయి ప్రజల జీవన వ్యయంపై తీవ్ర ప్రభావం చూపించే పరిస్థితి ఏర్పడింది. లోటు లేని బడ్జెటు బాగానే వుంది. అయితే అదే స్థాయికి అప్పులు చేరిన విషయాన్ని ఆలోచించవలసిన అవసరం వుంది. 2000 సంవత్సరంలో ప్రారంభమైన అప్పుల పరంపర ఈరోజు వరకూ కొనసాగుతోంది. బడ్జెటు ప్రకారం రాష్ట్ర రుణ భారం రూ. 93593 కోట్లు ఈరోజు వుంది. దీని ప్రకారం రాష్ట్రంలో పుట్టిన ప్రతి శిశువు మీద, రాష్ట్రంలో ప్రతి ఒక్కరి మీదా రూ. 10628 ల అప్పు వుంది. మద్యం అమ్మకాల ద్వారా రూ. 10వేల కోట్లు, భూముల అమ్మకాల ద్వారా సుమారు రూ. 12 వేల కోట్లు రాబట్టుకోవాలని ఏదైతే ఆలోచన వుందో అది సరైనది కాదు. సాగునీటి ప్రాజెక్టుల పేరుతో విపరీతమైన దోపిడీ జరుగుతోంది, దాన్ని అరికట్టవలసిన అవసరం వుంది. ఈ సమాజంలో పుండు ఒక చోట వుంటే మందు ఒక చోట పెడుతున్నట్లుగా వుంది పరిస్థితి. పేదరికం, దారిద్ర్యం తో బాధపడుతునన వెనుకబడిన, అణగారిన వర్గాలను ఆదుకోవడం కోసం మనం చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఈరోజు మద్యం అమ్మకం ద్వారా రాష్ట్రంలో రూ. 10వేల కోట్లు వస్తాయని ప్రభుత్వం ఎక్స్‌పెక్ట్ చేస్తుంది. ఈరోజు చాలా విచారకరమైన విషయమేమంటే, ఆదాయ వనరులు లేకున్నా కేటాయింపుల వ్యయం అధికంగా చూపించి ప్రజలను మోసం చేయడానికా? ఈ ఫిబ్రవరి నాటికి ఎక్సైజ్ శాఖ ద్వారా రూ. 3776 కోట్లు వస్తుందనుకుంటే, ఈరోజు 21 శాతం అధికంగా బడ్జెటును enhance చేసి చూపించడం జరిగింది. ఎక్సైజ్ ఆదాయం బాగా పెరగడం అభివృద్ధికి, సంక్షేమానికి సంకేతమని ప్రభుత్వం ప్రత్యక్షంగా, పరోక్షంగా చెప్పడం జరుగుతోంది. ఈరోజు అబ్కారీ శాఖ ఏదైతే వుందో దాని పేరు మార్చుకుంటే బాగుంటుంది. శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రధానమంత్రిగా వున్నపుడు మద్య నిషేధానికి సంబంధించిన సందేశాన్ని ఆరోజు రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చారు. ఆమె చెప్పిన మాటలు – మద్య నిషేధంపై దేశ వ్యాప్తంగా ఉద్యమం రావలసిన ఆవశ్యకత వుంది, మద్యపానం వంటి దురాచారాలను మనం సమాజం నుంచి రూపుమాపేవరకు జాతి క్షేమాన్ని కోరే వారం కాబోమని శ్రీమతి ఇందిరాగాంధీగారు చెప్పారు. దాని కోసం వారు 12 అంశాల కార్యక్రమాన్ని ప్రజల ముందు, రాష్ట్రాల ముందు, రాష్ట్ర ప్రజల ముందు పెట్టారు. మద్యపానాన్ని ప్రోత్సహించేటటువంటి ప్రకటనలు నిలిపివేయడం, హోటళ్లు, రెస్టారెంట్లు, హాస్టల్స్, క్లబ్బుల సమావేశాలలో మద్య పానాన్ని పూర్తిగా నిలిపివేయడం, కార్మికులను మద్యపాన దురలవాటుకు దూరంగా ఉంచడానికి పారిశ్రామిక ప్రాంతాలకు సమీపంలో మద్య దుకాణాలను నిషేధించడం,పట్టణాలలో, గ్రామాలలో, జాతీయ రహదార్లు, నివాస ప్రాంతాలకు, విద్యా సంస్థలకు, ధార్మిక సంస్థలకు కార్మిక వాడలకు సమీపంలో ఈ మద్య దుకాణాలను తొలగించడం, వివిధ ప్రాంతాలలో జీతాలను చెల్లించే రోజున సమగ్ర నిషేధం అమలు చేయుట, మోటార్ డ్రైవర్స్, పైలట్లు డ్యూటీలో వున్నపుడు మద్యం సేవించకుండా ఖచ్చితంగా నిఘా ఉంచడం, ఈ రకంగా మౌలికమైన మద్యపాన నిషేధానికి సంబంధించి శ్రీమతి ఇందిరాగాంధీగారు 12 అంశాల కార్యక్రమాన్ని దేశ ప్రజల ముందు పెట్టడం జరిగింది. ఇందిరాగాంధీ స్ఫూర్తితో కొనసాగుతున్న ప్రభుత్వం మాది అని చెప్పుకుంటున్నపుడు, మద్యానికి బానిసలైన వారి పట్ల మీ కన్‌సర్న్ ఏమిటి? ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తించవలసిన అవసరం వుంది. ఎన్నికల ప్రణాళికలోని పేజీ నెంబర్ 17లో ఆరోజు కాంగ్రెస్ పార్టీ వాళ్లు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. మద్యపానానికి బానిసలైన వారి పట్ల, సమాజంలో ముఖ్యంగా మహిళలు ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుంది, మద్యపానా

నికి బానిసలు కావడం వల్ల కలిగే నష్టాన్ని ప్రజలకు తెలియజేయడానికి, బెల్ట్ షాపులు మూతవేయడం, పబ్బులు, బార్ షాపులు అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోవడాన్ని నివారించడానికి కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతుందని చెప్పారు. అలాగే ఎన్నికల ప్రణాళికలోని పేజీ నెంబర్ 28 లో చెప్పారు, అన్ని మద్యం బెల్ట్ షాపుల మూసివేతకు కాంగ్రెస్ పార్టీ ఆదేశాలు జారీ చేస్తుందన్నారు. మద్యపాన దూరాచారానికి తీవ్ర స్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్వహించి దశల వారీగా మద్యపాన నిషేధం ప్రవేశపెట్టడానికి కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా కృషి చేస్తుందని ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. మీరు అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలైంది, మరి మద్యపాన నిషేధం అమలు జరుగుతోందా? మద్యపాన నిషేధం అమలు చేయ డానికి మీరు దశల వారీ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారా? మద్యం అమ్మకం ద్వారా మీ బడ్జెటులో నిధులు పెంచు కుంటున్నారు. ఈరోజు ప్రభుత్వం ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరం వుంది. దశల వారీగా మద్యపాన నిషేధం చేస్తామన్నారు. నాలుగు సంవత్సరాలుగా నిషేధం ఏ దశలో వుందో ఒకసారి ఆలోచించాలి. ప్రజారో గ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆర్టికిల్–47 ప్రకారం సారా పై నిషేధం విధించారు యన్.టి. రామారావుగారు. కానీ దురదృష్టం, తెలుగుదేశం పార్టీ చెప్పుకుంటున్న చంద్రబాబు నాయుడుగారు ఆరోజు అధికారంలో వున్న ప్పుడే మద్యపాన నిషేధం ఎత్తేయడం జరిగింది. ఈరోజు బెల్ట్ షాపులు గానీ, పర్మిట్ షాపులు గానీ, తాగడం వల్ల కలిగే అనర్థాలను గ్రామ స్థాయిలోని ప్రజలకు తెలియజెప్పడానికి, వారిని చైతన్యపరచడానికి సదస్సులు, దశల వారీగా మద్యపాన నిషేధం కోసం , పేద ప్రజలకు మద్యం అందుబాటులో లేకుండా చేయడం, మద్యం ప్రకటనలపై నిషేధం వంటి కార్యక్రమాలను ఈ ప్రభుత్వం ఏమైనా చేపట్టిందా? అని అడుగుతున్నాను. గ్రామ గ్రామాన, వీధివీధిన ,బెల్ట్ షాపులు లేని గ్రామం, మద్యం అందుబాటులో లేని వీధి ఈరాష్ట్రంలో లేదనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : కిషన్‌రెడ్డిగారూ, మీదగ్గర చాలా అంశాలు వున్నాయి. బ్రీఫ్‌గా మెన్షన్ చేస్తే మీదగ్గర వున్న పేపర్స్‌ను కవర్ చేసే స్కోపు ఉంటుంది. ఒకే అంశంపై you stuck too long.

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఇది ఒక సామాజికమైన అంశం సార్.

మిస్టర్ స్పీకర్ : నేను దాన్ని dispute చేయడం లేదు. అటువంటి అంశాలు మీదగ్గర చాలా వున్నట్లు కనబడుతోంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి : పగలంతా కష్టపడి, కల్తీ సారా, కల్తీ మద్యం కోసం బెల్ట్ షాపులో ఖర్చు చేసి, తాగి తూలుతూ భర్తలు ఇంటికి చేరుకుంటుంటే అనేక మంది భార్యలు ఆవేదన చెందుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చూసి బాధ పడుతున్నారు. గ్రామీణ ఆర్థిక పరిస్థితిని ఛిన్నాభిన్నం చేసున్న ఈ మద్యం బెల్ట్ షాపులను ప్రభుత్వం తన ఆదాయ లక్ష్యాలను సాధించడం కోసం, మద్య వ్యాపారస్తులను ప్రోత్సహిస్తూ వాడవా డలా, గ్రామ గ్రామాన విస్తరించుకుంటున్నారు. కుటుంబాల ఆరోగ్యం క్షీణిస్తోంది. సంపాదించుకున్న డబ్బును దుర్వినియోగం చేసుకుని, ఆరోగ్యం పాడు చేసుకుని , కుటుంబ గౌరవాన్ని బజారుపాలు చేసుకుని, సమాజంలో విలువలు పోగొట్టుకుని జీవచ్ఛవాల్లా బతుకుతున్న పేద ప్రజలు, మధ్య తరగతి ప్రజలు, రైతులు, రైతు కూలీల పరిస్థితి ఏ రకంగా వుందో ఈ ప్రభుత్వం, ఈ పవిత్రమైన అసెంబ్లీ ఆలోచన చేయవలసిన అవ సరం వుంది. భవిష్యత్తులో బాగు పడాలని, , భావి భారత పౌరులుగా పైకి రావాలని కోరుకుంటున్న సందర్భంలో, బాలికలు చదువు మానేసి పలుగు, పార పట్టి కార్మికులుగా మారవలసిన దుస్థితి ఎందుకు ఏర్పడిందో ఆలో

చన చేయవలసిన అవసరం వుంది. కట్టుకున్న భర్త, కడుపున పుట్టిన సంతానం మద్యం మత్తులో తూగు తుంటే, గ్రామ గ్రామాన ఆరోగ్యం దెబ్బతిని కుటుంబాలు ఇబ్బందులకు గురవుతుంటే, ఆ ఆడపడుచులు చేసే ఆర్తనాదాలు ఈ ప్రభుత్వానికి వినబడవా? రాజశేఖర్ రెడ్డిగారికి వినిపించడం లేదా? రెక్కాడితేగానీ డొక్కా డని శ్రమ జీవులు తమ రక్తాన్ని చెమటగా మార్చి రోజంతా కష్టపడి సంపాదించిన డబ్బు ప్రభుత్వ ఖజానాలో నిధుల రూపంలో జమ కావాలి కాబట్టి, ఆవిధంగా ప్రభుత్వం శ్రమ దోపిడీ చేస్తుంటే కుటుంబాలు ఆవేదనకు గురవుతున్నాయి, ఇది సంక్షేమ రాజ్యమా? ఆలోచన చేయవలసిన అవసరం వుంది. రాష్ట్రంలో మొత్తం మీద 70 వేల బెల్టు షాపులుమూడు పువ్వులు ఆరు కాయలుగా కాంగ్రెస్ పరిపాలనలో కొనసాగుతున్నాయి. ఒక్కొక్క బెల్టు షాపు నుంచి రెండు నుంచి మూడు వేల వరకు ప్రభుత్వ అధికారులు రోజూ వసూలు చేస్తుంటే ఈ ప్రభుత్వం ఏమి చేస్తోందో ఆలోచన చేయండి.

ఈరోజు మహిళల సంక్షేమం కోసం పావలా వడ్డీకి రుణాలు ఇస్తున్నామని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తు న్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తామని చెప్పి బడ్జెటులో నిధులు కేటాయించారు. మహిళల సాధికారత దెబ్బతినే విధంగా, పేద కుటుంబాలు, మధ్య తరగతి ప్రజల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపిస్తున్న టువంటి మద్యం అమ్మకాల ద్వారా రూ. 10 వేల కోట్లు కొల్లగొట్టాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందంటే, ఇక సంక్షేమం గురించి ఆలోచించే నైతిక హక్కు ఈ ప్రభుత్వానికి ఎక్కడ వుందని నేను ప్రశ్నిస్తున్నాను.
రా. 7.30

ఇందిరాగాంధిని ఆశాయాలను నెరవేరుస్తామని చెబుతున్నారు. ఎయిడ్స్ మీద మొన్న మీటింగ్ జరిగింది. ఎయిడ్స్ నివారణకు పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు చేస్తున్నాము. అది భయంకరమైన వ్యాధి. ఎయిడ్స్‌కి ట్రీట్‌మెంట్ లేదు, దీని బారిన పడకూడదని అనేక రకాలుగా ప్రయత్నం చేస్తున్నాము. ప్రపంచ వ్యాప్తంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈరోజు మద్యానికి బానిసలై అనేక మంది చనిపోతున్నారు. మద్యానికి బానిసలై నా నియోజకవర్గంలో ఎంతో మంది యువకులు చనిపోతున్నారు. దీని పై ప్రభుత్వం దగ్గర లెక్కలున్నాయా? ఎయిడ్స్ గురించి ప్రచారం చేస్తున్నాము. ఎయిడ్స్ గురించి డబ్బులు రావడం కోసం మద్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. మద్యం కారణంగా ఎంత మంది చనిపోతున్నారో ప్రభుత్వం వద్ద లెక్కలున్నాయా అని అడుతున్నాను. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నాము కాబట్టి మద్యం తాగండి. మేము పావలా వడ్డీకే రుణాలు ఇస్తున్నాము కాబట్టి మీ భర్తలు తాగి వచ్చి కొట్టినా ఫరవా లేదు, మీ భర్తలు చనిపోతే మేము వితంతు పెన్షన్స్ ఇస్తామన్నట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుంది. ఆబ్కారీ శాఖ పేరు మార్చాలని కోరుతున్నాను. మద్య నిషేధ శాఖగా కొనసాగించే హక్కు ఈ ప్రభుత్వానికి ఉందా అని అడుగుతున్నాను. నిత్యావసర వస్తువులు లేని గ్రామాలు, రోడ్లు, మంచినీళ్లు, కరెంట్ లేని గ్రామాలుండొచ్చు, విద్య, వైద్యం అందని గ్రామాలుండొచ్చు కాని మద్యం దొరకని గ్రామాలుండవని అంటున్నాను. గ్రామ గ్రామంలో మద్యాన్ని బెల్టుషాపుల ద్వారా సరఫరా చేస్తున్నారు. ఫలితంగా పచ్చని పల్లెలు మద్యం మత్తులో ఊగుత్తున్నాయి. రెండు రూపాయాలకు కిలో బియ్యం ఇస్తాము కాబట్టి మీరు బాగా తాగి మా బొక్కసాన్ని నింపండని ప్రభుత్వం ప్రజలకు చెబుతుంది. అయిదు రూపాయలు, ఆరు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వవలసి ఉంటే దానిని రెండు రూపాయలకే ఇస్తామని చెబుతున్నారు. మిగిలిన డబ్బును మద్యం తాగమని ప్రోత్సహిస్తున్నారా అని అడుగుతున్నాను. హైస్కూల్ చదివే విద్యార్థులు, ఇంటర్ చదివే విద్యార్థులు మద్యం మత్తులో చిక్కుకుంటున్నారు. యువత జీవితాలలో ఈ మద్యం విషం చిమ్ముతుందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ మద్యం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి, గృహ హింస నిత్యకృత్యం అవుతుంది, మాన భంగాలు పెరుగుతున్నాయి. ఇది

నా ఆరోపణ కాదు.        పోలీసు డిపార్ట్‌మెంట్, సామాజిక సంస్థలు పరిశోధన చేసి చెప్పారు. హత్యలకు, ఆత్మహత్యలకు మద్యం కారణం అవుతుంది అని చెప్పారు.

ఇంటింటా ఇందిరమ్మ రాజ్యం అని ప్రచారం చేసిన ప్రభుత్వం, బెల్టు షాపులను ప్రోత్సహించడం వల్ల ఏ రకంగా ఇందిరమ్మ రాజ్యం వస్తుందని అడుగుతున్నాను. గుప్తుల కాలం నాటి స్వర్ణయుగమా, మద్యపాన యుగమా చెప్పండని అడుగుతున్నాను. బాగా తాగండి, తాగి రోగాలు తెచ్చుకోండి, మేము రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని పెట్టామని ప్రభుత్వం చెబుతుంది. మీ భర్తలు బాగా తాగి ఆరోగ్యాన్ని గుల్లచేసుకుని, చనిపోయినా ఫరవాలేదు మీకు వితంతు పెన్షన్స్ ఇస్తామని మహిళలకు చెబుతున్నారు. మీ భర్తలు బాగా తాగి సంపాదనను ఇంటికి తేకపోయినా ఫరవాలేదు మీకు పావలా వడ్డీ పథకం పెట్టామని ఈ ప్రభుత్వం చెబుతుంది. మీ పిల్లలు తాగి వృద్ధాప్యంలో మిమ్మల్ని చూడకపోయినా ఫరవాలేదు, తాగి మా బొక్కసాన్ని నింపితే మేము పెన్షన్స్ ఇస్తామని ఈ ప్రభుత్వం చెబుతుంది. కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఇది బడ్జెట్‌కు సంబంధించి విషయం. ఈ బడ్జెట్‌లో మీరు చెప్పినటువంటి ఎన్నికల ప్రణాళికకు విరుద్ధంగా చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: మీరు మాట్లాడే విషయాలను ఎవరూ డిస్‌ప్యూట్ చెయ్యడం లేదు. ఒకే పాయింట్ పై ఇంత స్ట్రెచ్ చేస్తే అన్ని పాయింట్స్ కవర్ అవ్వవు.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, నా నియోజకవర్గంలో బస్తీలలో సాయంకాలం తిరగలేని పరిస్థితి ఉంది. అనేక మంది యువకులు మద్యం తాగి చనిపోతున్నా ప్రభుత్వం సర్వే చెయ్యడం లేదు.    లెక్కలు తీస్తే ఈ ప్రభుత్వం మద్యపాన నిషేధం పెట్టవలసిన అవసరం వస్తుంది. అందుకే చెయ్యడం లేదు. ఈరోజు అనేక రకాలుగా నేరాలు పెరుగుతున్నాయి. దీనికి ఇంటర్‌లింక్ ఉంది. ఈ ప్రభుత్వంలో ఆస్తి తగాదాలు, దొంగతనాలు, మహిళలపై దౌర్జన్యాలు పెరుగుతున్నాయి. గతంలో కూడా ఉన్నాయి. రాజశేఖర రెడ్డి గారు మాది సంక్షేమ రాజ్యమని చెప్పారు. దొంగతనాలు, దోపిడీలను అరికట్టడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా అని అడుగుతున్నాను. ఇది ఏ రకంగా స్వర్ణ యుగమని అంటున్నాను. నిన్న మీరు కూడా చైల్డ్ మేరేజెస్‌కి సంబంధించి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈరోజు మనం నాల్గవ స్థానంలో ఉన్నాము. 18 సంవత్సరాల లోపు వివాహాలు మన రాష్ట్రంలో జరుగుతున్నాయి. దేశంలో in an average 44 % ఉంటే మన రాష్ట్రంలో 54.7 శాతం ఉంది. శిశుమరణాల రేటు 61 శాతం, అయిదు సంవత్సరాల లోపు పిల్లల మరణాల రేటు 88.5 శాతం, మహిళా అక్షరాస్యత 51 శాతం, పురుషులలో అక్షరాస్యత 71 శాతం ఉంది. ఇవన్నీ ఆలోచించాలి.

అధ్యక్షా, ఏజెన్సీలో మరణాలు పెరిగిపోతున్నాయి. నేను ఏజెన్సీ ప్రాంతాలను తిరిగివచ్చాను. గిరిజన ప్రాంతాలలో ఐటిడిఏలున్నాయి, వైద్యం కోసం ఖర్చు పెడుతున్నామని ప్రభుత్వం చెబుతుంది. నేను ఈ ఫోటోలను మీకు పంపిస్తాను. అనేక మంది గిరిజన సోదరులు అనారోగ్యం పాలై చనిపోయారు. ఈ ఫోటోలను ఒకసారి చూడాలని కోరుతున్నాను.   ఈ ప్రభుత్వం భూముల అమ్మకం ద్వారా, మద్యం అమ్మకం ద్వారా ఆదాయాన్ని పెంచుకుంటుంది.    గాంధి హాస్పిటల్‌లో, ఉస్మానియా హాస్పిటల్‌లో మార్చురీలు నెల రోజుల నుండి, రెండు నెలల నుండి శవాలు కుప్పలుగా పడి ఉన్నాయి. ఈ ఫోటోలు కూడా మీకు పంపిస్తాను. ఎన్.జి.ఓలతో కలిసి నేను ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లాను. ఎన్.జీ.ఓలకు భూములు వద్దు, హైదరాబాద్‌కు ఇరవై కిలోమీటర్లలో మాకు స్థలాన్ని కేటాయించండి, ఆ స్థలాలలో అనాద శవాలను కాలుస్తామని చెప్పాము.

అనాథ శవాలను కాల్చడానికి ప్రభుత్వం వద్ద భూమి లేదు కాని ఎస్.ఇ.జెడ్‌ల పేరు మీద పెద్ద పెద్ద కంపెనీలకు వేలాది కోట్ల రూపాయల విలువ చేసే భూములను ఇస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ అదీనంలో ఉన్న ఎలక్ట్రికల్ క్రిమేషన్ వద్దకు వెళ్తే అక్కడ అనాద శవాలను కాల్చనివ్వడం లేదు. ఈ రకంగా డెడ్ బాడీస్ క్రుంగి కృశించిపోతున్నాయి. ఈ ఫోటోలు మీకు పంపిస్తాను, ఇవి తీసుకోండి. టి.డి.పి హయాంలో చిన్నగా భూపేలం ప్రారంభమైనది. పెద్ద పెద్ద కంపెనీలకు భూములు కేటాయిస్తున్నారు. IMG భారత్‌కు 850 ఎకరాలు, యం.ఆర్. ప్రాపర్టీస్ సంస్థకు 530 ఎకరాల భూమిని కేటాయించారు. IMG భారత్‌కు కేటాయించిన భూమిని రద్దు చేసిన ప్రభుత్వం యం.ఆర్ ప్రాపర్టీస్‌కి సంబంధించిన భూమిని ఎందుకు రద్దు చెయ్యలేదని అడుగుతున్నాను.

రా.7.40

ల్యాంకోకు 450 ఎకరాలు ఇచ్చారు. కోకాపేటలో 200 ఎకరాలు, బుద్వేల్‌లో 256 ఎకరాలు, మామిడిపల్లిలో 60 ఎకరాలు పలు సంస్థలకు ఇచ్చారు. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు స్థలం ద్వారా 850 కోట్ల రూపాయలు, నందగిరి హిల్స్‌లో 250 కోట్ల రూపాయలు, పోచారంలో 450 కోట్ల రూపాయల విలువైన భూమిని, తెల్లాపూర్‌లో 200 కోట్ల రూపాయల భూములను ఇన్ఫోసిస్ లాంటి ప్రైవేట్ సంసలకు అప్పగించారు. రావిరాలలో వంద ఎకరాలు, రాయదుర్గంలో 184 ఎకరాలు, బాచుపల్లిలో వంద ఎకరాలు, నిజాంపేటలో స్వాతంత్ర్య సమరయోధులకు చెందిన ఎనభై కోట్ల రూపాయల విలువచేసే పదెకరాల భూమిని ప్రభుత్వం పరోక్షంగా తీసుకున్నది. విశాఖపట్నంలో పుప్పాడలో 10,880 ఎకరాలు, దుబాయ్ కంపెనీ ఆల్‌రఖా కంపెనీకి 2621 ఎకరాలు, సరూర్‌నగర్‌లో విక్టోరియా హోంకు చెందిన 65 ఎకరాల భూమిని ఏవిధంగా తీసుకుని కేటాయిస్తున్నారని ప్రశ్నిస్తున్నాను. కాకినాడులో ప్రత్యేక ఆర్థిక మండళ్లకోసం 10,330 ఎకరాల భూమిని పదహారు గ్రామాలను పూర్తిగా తరలించి, అంగీకరించని రైతుల మీద కేసులు పెట్టి వేదిస్తున్నారు. అదే విధంగా మెదక్ జిల్లాలో కూడా రైతులకు జైలుకు పంపిస్తున్నారని ఈ సభకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః కిషన్‌రెడ్డిగారూ, మీరు పూర్తి చెయ్యండి. ఇప్పటికే మీరు ప్రారంభించి అర గంట సమయం అయింది.

శ్రీ జి.కిషన్‌రెడ్డిః అధ్యక్షా, రాజీవ్ గృహకల్ప కాస్తా రాజీవ్ భ్రమకల్పగా మారింది. రాజీవ్ గృహకల్ప పథకం కింద హైదరాబాదు నగరానికి సంబంధించి ఇంతవరకు ఇండ్ల నిర్మాణం చేయలేదు. రాష్ట్రంలో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల గురించి ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. వారి అజెండాలో ఈ అంశం అసలు లేనట్లు ప్రభుత్వం ప్రవర్తిస్తున్నది. సామాన్య ప్రజల జీవన వ్యయం పెరిగి, సామాన్య, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులు గానీ, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొనేవారు జీవనం కొనసాగించలేని పరిస్థితులున్నాయి. వారు సంపాదించే ఆదాయం వారి తిండి ఖర్చులకు కూడా సరిపోవడంలేదు. మన రాష్ట్ర బడ్జెట్ మాత్రం లక్ష రూపాయలకు పెంచారు కానీ, అదే విధంగా రాష్ట్ర ప్రజల జీవన వ్యయం పెంగిందా? ఆ విషయాన్ని ప్రభుత్వం ఎప్పుడైనా పట్టించుకుందా? ఆలోచించిందా? అసలు ప్రభుత్వమే పరోక్షంగా, ప్రత్యక్షంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే విధంగా ప్రయత్నిస్తున్నది. పెట్రోల్, డీజిల్ ధరలు, వంటగ్యాస్ ధరలు విపరీతంగా పెరిగినాయి. ధరల నియంత్రణ అసలు మీ అజెండాలో లేదన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. బియ్యం, నూనె, ఉప్పు, పప్పుల ధరలు పెరిగినందున ప్రజలపై విపరీతంగా భారం పడుతున్నది. రైతులు పంటలు పండించినా వారికి గిట్టుబాటు ధరలు రావడంలేదు. ఉత్పత్తి చేసిన రైతుకు

సరైన ధర రావడంలేదు, వినియోగదారులకు సరైన ధరలకు నిత్యావసర వస్తువులు అందడంలేదు, కానీ మధ్య దళారులు మాత్రం ధరలు పెంచి దోపిడీ చేస్తుంటే ప్రభుత్వం నిస్సహాయ స్థితిలో చూస్తూ ఉంది. అధ్యక్షా, మీ జిల్లాలో కూడా పసుపు పండించిన రైతులు ఏరకంగా ఇబ్బందులు పడుతున్నారో మీకు కూడా తెలుసు. మిర్చి పంటకు ధర రాక రైతులు పంటను పొలంలోనే తక్కువ ధరకు అమ్ముకోవలసి వస్తుంది.

బలహీన వర్గాలైన వెనుకబడిన తరగతుల సంక్షేమానికి, చేతివృత్తులు చేసుకొనేవారికి సంబంధించిన విషయాల గురించి ఈ ప్రభుత్వం అసలు ఆలోచించడంలేదు. ఈ ప్రభుత్వం అనేక ప్రాథమిక సమస్యలను వాయిదా వేస్తున్నది. ఎస్సీ కులాల వర్గీకరణ చేసి ఇప్పటికి నాలుగు సంవత్సరాలైనది. మీ ప్రభుత్వం రాగానే వర్గీకరణ సమస్యపై ఉద్యమం ప్రారంభమైంది. వర్గీకరణకు అనుకూలంగా, వ్యతిరేకంగా ఉద్యమాలు ప్రారంభమైనాయి. 610 జీవో అమలను మీ ప్రభుత్వం వాయిదా వేసింది. అలాగే తెలంగాణ అంశాన్ని కూడా నాలుగు సంవత్సరాలు విజయవంతంగా వాయిదా వేశారు. పేదలకు ఇచ్చే కిరోసిన్ కోటాను తగ్గించారు. వంటగ్యాస్ కొరత తీర్చలేదు. రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదు.

నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ అమ్మకంపై శాసనసభా సంఘాన్ని వేసిన తరువాత, ఆ కమిటీ నివేదిక అందజేస్తే ఆ నివేదికను ఇంతవరకు అమలుచేయలేదు. జయతీ ఘోష్ కమిటీ నివేదికను అమలు చేయలేదు. వోక్స్‌వ్యాగన్‌కు చెల్లించిన పదకొండు కోట్ల రూపాయలు ఇంతవరకు రాబట్టుకోలేకపోయారు. హైదరాబాదుకు కృష్ణా జలాల మూడవ దశ గురించి పట్టించుకోవడంలేదు. రాష్ట్రంలోని జాతీయ రహదారులు అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. మద్యపాన నిషేధం అమలుచేస్తామని, బెల్టు షాపులు మూసివేస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానంచేసి, అధికారంలోకి వచ్చిన తరువాత వాటి గురించి అసలు పట్టించుకోవడంలేదు. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరచడంకోసం 500 కోట్ల రూపాయలతో కార్పస్ ఫండ్ ఏర్పాటుచేస్తామన్నారు. ఇప్పటికి రాష్ట్రంలో మీరు అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలైంది. సాధారణ ఎన్నికలు వచ్చే సంవత్సరం జరుగనున్నా, మీరు కార్పస్ ఫండ్ గురించి అతీ గతీ లేదు. మీరు సీబీఐకి అప్పగించిన కేసుల్లో ఒక్కదానిలో కూడా ఇంతవరకు విచారణ పూర్తి కాలేదు. మత తీవ్రవాదాన్ని అదుపుచేసేందుకు ప్రత్యేక చట్టం తెస్తామని చెప్పారు. ఆక్టోపస్ అనే పోలీసు వ్యవస్థ ఏర్పాటుచేస్తామన్నారు, అదీ పట్టించుకోలేదు. పరిస్థితులన్నీ ఈ విధంగా ఉంటే ఏ రకంగా మీ ప్రభుత్వ కాలాన్ని స్వర్ణయుగం అంటున్నారు? ఏ విధంగా మీ ప్రభుత్వాన్ని స్వర్ణయుగం అంటున్నారు.

ఈ ప్రబత్వం ప్రవేశపెట్టినది ద్రవ్య వినిమయ బిల్లు కాదు, ద్రవ్య దుర్వినియోగ బిల్లు అని తెలియజేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

## ప్రకటన

## అవిశ్వాస తీర్మానంపై చర్చ నిమిత్తం శాసనసభ సమావేశాలను పొడిగించడం గురించి

MR.SPEAKER: I have an announcement.

I am to announce to the House that as per the decision of the Business Advisory Committee meeting held today the 28th March, 2008, the House will sit on 31st March, 2008 and 1st and 2nd April, 2008 to discuss the No Confidence Motion on the Council of Ministers, given by Sri Nara Chandrababu Naidu Garu, Leader of the Opposition and

the time schedule for the debate as decided would be for 19 hours. In the said 19 hours, T.D.P. will get 5 hours, Indian National Congress will get 6 hours, C.P.I.(M), C.P.I., M.I.M. and B.J.P. will get 30 minutes each and J.P., B.S.P. and S.P. will get 20 minutes each. For the reply it will be 5 hours.

## ప్రభుత్వ బిల్లులు (కొనసాగింపు)

This has to be strictly adhered by all political parties. ఈ సమయాన్ని మీ అందరితో చర్చించి నిర్ణయించడం జరిగింది. When the discussion comes up I will be reminding them. This is the time limit, which has been fixed. Now winding up. Kesav Garu, you are winding up. మీ పార్టీ సీనియర్ నాయకులు జనార్ధనరెడ్డిగారు చాలా ఎక్కువ సమయం తీసుకున్నారు కావున మీరు తక్కువ సమయంలో ఎక్కువ చెప్పి ముగించండి.

శ్రీ పి.కేశవ్: అధ్యక్షా, మీరు నేను ప్రారంభించకముందే, మీకు ఎక్కువ సమయం ఇవ్వడంలేదని, తొందరగా ముగించండి అని చాలా నీట్‌గా చెబుతున్నారు. ఎక్కువ సమయంలేదు కాబట్టి తక్కువ సమయంలోనే మీరు ఇచ్చిన ఆదేశాలను పాటించడానికి ప్రయత్నం చేస్తాను. ఈరోజు ఇప్పటికే చాలా మంది వక్తలు మాట్లాడారు. మా పార్టీనుంచి కూడా మాట్లాడారు కావున నేను కొన్ని ప్రధానమైన ప్రభుత్వ వైఫల్యాల గురించి మాట్లాడదలచుకుంటున్నాను. రోశయ్యగారు ప్రవేశపెట్టి ద్రవ్య వినిమయ బిల్లును మేం పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. ఇది పేదల వ్యతిరేక బడ్జెట్. ఈ బడ్జెట్ సామాన్య మానవడి జీవితంపై భారంవేసిన బడ్జెట్‌గా మేం భావిస్తున్నాం. ఈ రాష్ట్రంలో నిత్యం నిరసనలు, ప్రతి వారం ప్రదర్శనలతో సాగుతుండడమే దీనికి ప్రత్యక్ష నిదర్శనం. పేదవారు, కడుపు మండినవారు రోజూ ఏదో ఒక చోట ధర్నాలు, నిరసనలు చేస్తున్నారంటే ఈ ప్రభుత్వ పనితీరు ఎట్లా ఉందో తెలుసుకోవడానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం. ఈ ప్రభుత్వం పెద్దఎత్తున తమది రైతు రాజ్యంగా ప్రచారం చేసుకుంటూ, రైతులకు ఎంతమాత్రం ఒరగబెట్టిందో, ఎంత మేలు చేసిందో సభకు క్లుప్తంగా అయిదు నిమిషాల్లో వివరిస్తాను. ఆ తరువాత ప్రభుత్వం సమీక్ష చేసుకోవాలన్సిన అవసరముంది.

ఈ ప్రభుత్వంలో రైతుల గురించి అతి ఎక్కువగా మాట్లాడే వ్యక్తి, అతి తక్కువగా ఆలోచించే వ్యక్తి ఎవరంటే వ్యవసాయ శాఖామంత్రిగారు. ఎంతో ప్రధానమైన అంశం ఈ రోజు ఈ సభలో చర్చిస్తుంటే వారు సభలో లేరు. ఆయన మాటలు మాత్రం కోటలు దాటుతాయి కానీ ఆయన చేతలు మాత్రం గడప దాటవు. వారు పొలంబాట పడుతున్నామని ఆర్భాటంగా ప్రకటించారు. ఆ బాట ప్రకటించిన తరువాత ఒక్క రోజైనా వారు పొలంలో అడుగుపెట్టిన సందర్భం లేదు. ప్రతివారం పొలంబాట అని చెప్పిన వ్యక్తి వారాలు, నెలలు, సంవత్సరాలు గడచిపోతున్నా పొలంబాట మాత్రం లేకుండా పోయింది.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, ఇదే సమయంలో శాసనపరిషత్ కూడా జరుగుతున్నది. Some of the Ministers are in the Council. కౌన్సిల్‌లో బిల్లుల మీద చర్చ జరుగుతున్నది. వారు మరలా ఈ సభకు వచ్చిన తరువాత, వారు వివరణ ఇవ్వడానికి అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.కేశవ్: అధ్యక్షా, రఘువీరారెడ్డిగారిమీద నాకు వ్యక్తిగతంగా ద్వేషం ఏమిలేదు. వ్యవస్థ గురించి మాత్రమే చెబుతున్నాను. వ్యవసాయ శాఖమంత్రిత్వ శాఖ రైతులకు సహాయమందించడంలో, సరైన

సమయంలో సలహాలు, సూచనలు ఇవ్వడంలో ఘోరంగా విఫలమైంది. మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయి కానీ చేతులు దాటడంలేదు. అందుకు ప్రత్యక్ష నిదర్శనాలు చెబుతాను. రైతులు ఎన్నో కష్టాలు పడుతున్నారు. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని నిలబడాల్సిన పరిస్థితుల్లో, ప్రభుత్వం వారికి అండగా నిలబడాల్సిన పరిస్థితుల్లో ప్రభుత్వమే వారిని కష్టాలలోకి నెట్టే పరిస్థితి వచ్చింది. ఏ జిల్లాల్లో చూసినా రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు దొరకవు, దొరికినా సకాలంలో దొరకవు, దొరికిన విత్తనాల నాణ్యత విషయం దేవుడికే ఎరుక. ఎరువుల కొరత, బ్లాక్ మార్కెటింగ్ ఇవన్నీ కూడా రైతుల జీవితాలను మరింత దుర్భరం చేస్తున్నాయి. ఇదీ రైతు రాజ్యంలో రైతుల పరిస్థితి. మంత్రిగారు మాట్లాడుతూ చాలా పెద్ద పెద్ద విషయాలు చెప్పారు. ఈ సభలో ఉన్నవారిలో దాదాపు అందరం రైతు కుటుంబాలనుంచి వచ్చినవారమే. జయతీ ఘోష్ కమిషన్, స్వామినాథన్ కమిషన్ వేస్తే రైతులకు కొంతైనా మేలు జరుగుతుందని చాలా సంతోషించాం. వారు చేసిన నాలుగు మంచి సూచనలు అమలయినా చేస్తే రైతులకు కొంతలో కొంతవరకైనా కష్టాలు తీరతాయని అనుకున్నాం. కానీ ఆ సూచనలు అమలుకు నోచుకోకుండా పోయాయి. కేవలం ప్రచారం కోసం ఆర్భాటంగా ప్రచారం చేసుకోవడం కోసమే చేస్తున్నారు తప్ప పనితీరులో ఏమాత్రం మార్పు లేదు. దేవుడు కరుణిస్తే నాలుగు వర్షాలు పడితే పండే పంటలే గానీ ఈ ప్రభుత్వంవల్ల రైతులకు ఒరిగింది ఏమీ లేదు. ఈ ప్రభుత్వం చేపట్టిన చర్యలవల్ల పండిన పంటలు లేవు.

రా.7.50

దేవుడి కరుణ గురించి తరువాత వస్తాను, వాన దేవుడికి వందనాల వరకూ కూడా పోవాలి. అంత తొందరగా అయిపోలేదు. రాజీవ్ టెక్నాలజీ మిషన్ అన్నారు. అది ఎక్కడ ఉందో అడ్రెస్ కూడా లేకుండా పోయింది. ల్యాబ్ టూ ల్యాండ్ అన్నారు. ప్రయోగాలు మాత్రం ప్రయోగశాలకే పరిమితమైపోయినాయి గానీ ఎక్కడ గూడా ప్రజల వద్దకు వచ్చిన సందర్భాలు లేవు. హెల్ప్ లైనని ఆరోజన్నారు. ఆర్భాటంగా ప్రకటించారు. పొలంబాట అన్నారు. 9 సంవత్సరాల్లో 3000 మంది చనిపోయారని చెప్పి సాక్షాత్తూ ముఖ్యమంత్రి గారు మా మీద ప్రచారం చేసి, ఆయన ప్రజా ప్రస్థానంలో ప్రధాన ప్రచారాంశంగా పెట్టుకొని అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చాక దాదాపు 5000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. ఎంత మంది రైతుల జీవితాలను బాగు చేశారు. వారి ఆత్మ ఘోష ఈరోజు ఈ ప్రభుత్వానికి వినిపించడం లేదా? దానికి ఈ ప్రభుత్వం ఏమి సమాధానం చెబుతుందని నేను అడుగుతున్నాను.

రైతుల ప్రాణాలు కాపాడడం ప్రక్కన పెట్టండి. ఈ ప్రభుత్వం లోని పెద్దలు అడగడుగునా రైతులను అవమానించే రకంగా కూడా మాట్లాడుతున్నారు ఈ ప్రభుత్వంలోని పెద్దలు. ఒకాయన మందు, బిర్యానీలే రైతుల బ్రతుకులు అంటారు. మరొకాయన సోమరిపోతులు, చేతగాని వారు రైతులు అంటారు. ఇంకొక ఆయన రైతు ఆత్మహత్యలు మానసిక రోగమే అంటారు ఈ ప్రభుత్వంలో ఉన్న పెద్దలు. మరొకాయన వరి వేస్తే తల్లి రొమ్ము నుంచి రక్తం త్రాగినట్లే అంటారు. ఎందుకు సార్ ఈ సూటిపోటి మాటలు. మట్టిని నమ్ముకొని, మట్టిని దున్నుకొని వారి బ్రతుకులను ఛిద్రం చేసుకొని, మట్టి మనుషులుగా బ్రతికి, మనకింత అన్నం పెడుతున్నందుకా వీళ్లు అడుగడుగునా రైతులను అవమానం చేస్తున్నది. వీళ్లా రైతు రాజ్యం గురించి చెప్పుకొనేది అని నేను అడుగుతున్నాను.

బడ్జెట్‌లో వ్యవసాయం విషయానికొస్తున్నాను. రైతు రాజ్యం అని చెప్పుకొంటూ వ్యవసాయం కోసం ఎంత కేటాయింపులు చేశారు? 2004 లో బడ్జెట్ కేటాయింపుల్లో 6 శాతం ఉంటే ఈరోజు 3.93 శాతానికి

తగ్గిపోయింది. బడ్జెట్ కేటాయింపులను తగ్గించేసి రైతులకు మేము న్యాయం చేస్తున్నామంటే ఏ రకంగా మమ్మల్ని నమ్మమంటారు? అంటే మాట సాయం చేస్తున్నారనా? లేక నైతిక స్థైర్యం ఇస్తున్నారనా? ఇది పూర్తిగా రైతులకు ఏ రకంగానూ న్యాయం చేయనటువంటి ప్రభుత్వం. ఇక వరి విస్తీర్ణం విషయానికొస్తే, ఏమి చేశారో ఈ ప్రభుత్వం చాలా గొప్పలు చెప్పుకుంటోంది. వరి విస్తీర్ణం గురించి రెండే రెండు మాటలు చెబుతున్నాను. 2001 లో 42,42,000 హెక్టార్లలో వరి పండింది. 2006-07 లో 38,95,000 కు పడి పోయింది. విస్తీర్ణం తగ్గిపోయింది. గతంలో దిగుబడి కోటీ ఇరవై నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు ఉంటే ప్రస్తుతం కోటీ పదిహేను లక్షల మెట్రిక్ టన్నులకు దిగిపోయింది. దిగుబడి తగ్గిపోయింది. విస్తీర్ణం తగ్గిపోయింది. బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గిపోయినాయి, రైతులకు కష్టాలు పెరిగాయి. ఇదేనా రైతు రాజ్యం, ప్రగతి అని నేను ప్రశ్నిస్తున్నాను.

అగ్రి కల్చర్ ఎక్స్‌టెన్షన్ విషయానికొస్తే, ఆనాడు 7800 మందిని మల్టీ పర్పస్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లుగా పెడితే వారిని ఒక్క కలంపోటుతో తీసివేసారు వీరు. ఏమంటే మేము ఆదర్శ రైతులను పెడుతున్నామన్నారు. చాలా సంతోషపడ్డాను. ప్రతి గ్రామానికి ఒకరు వస్తే కొంతైనా మేలు జరుగుతుందని. ఈ ఆదర్శ రైతులు ఎవరు సార్? బెల్టు షాపు ఓనర్లు, బ్లాక్ మార్కెటింగ్ చేసుకునేవాళ్లు, ఎకరం లేకుండానే సెంటు పూసుకొని తిరిగే వాళ్లు. వ్యవసాయం గురించి తెలియని వాళ్లు, వీళ్లా సార్ వ్యవసాయం గురించి ప్రజలకు నేర్పించేది. ఇటువంటి వారు రచ్చబండ దగ్గర కూర్చుని చెబితే అసలు రైతులు గుండె పగిలి చస్తారనే విషయాన్ని ఈ ప్రభుత్వానికి చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు, మంత్రి గారు చెబుతున్నారు. కాంగ్రెస్ వారినే ఆదర్శ రైతులుగా నింపుతున్నారని మేము ప్రతి రైతు దగ్గరా ఆరోపణలు చేశాం. అవును కాంగ్రెస్ వారికే ఇస్తాం మీరూ కాంగ్రెస్‌లో చేరండి అంటున్నారు. సార్ ఈ ప్రభుత్వానికి కాంగ్రెస్ వారు దత్త బిడ్డలా? ప్రజా ధనంతో ఒక పార్టీ వారిని చేర్చడమనేది చాలా అనైతికమైన చర్యగా మేము భావిస్తున్నాం. ఏ రకంగా చూసినా రైతులకు ఏ మాత్రం న్యాయం చేయలేని ప్రభుత్వం. ఈ ప్రభుత్వం పాలనలో రైతులకు వ్యయం పెరిగింది. ప్రభుత్వ సాయం తగ్గింది. ఇదీ ఈ ప్రభుత్వం వ్యవసాయానికి ఇచ్చిన నిర్వచనం అని గుర్తు చేస్తూ ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాం.

నిత్యావసర వస్తువుల విషయానికొస్తే, సామాన్యులు, మధ్యతరగతి వారి జీవనాన్ని పూర్తిగా ఇబ్బందుల పాలు చేసినటు వంటి పరిస్థితి. ఉప్పులు, పప్పులు నిప్పులైపోయాయి. ముట్టుకుంటే చేతులు కాలే పరిస్థితి ఏర్పడింది. చింతపండు, మంచి నూనె, ఉల్లిపాయలు, వెల్లుల్లి కొనడానికి మార్కెట్‌కు పోవాలంటే సాహసం చేయలేని పరిస్థితి. మా శాసన సభ్యులు సుదీర్ఘంగా చెప్పారు. శ్రీమతి సుజాత, శ్రీమతి సునీత, శ్రీమతి ఉమ, శ్రీమతి జయమ్మ, శ్రీమతి అరుణమ్మ వీరందరూ దీని మీద చాలా సుదీర్ఘంగా మాట్లాడినా కూడా ప్రభుత్వం నుంచి ఏ మాత్రం సానుకూల స్పందన రాలేదు. నిత్యావసర వస్తువుల ధరలు ఈనాడు ఎక్కడున్నాయి? చుక్కల్లో ఉన్నాయి. ముఖ్యమంత్రి గారు కూడా పొద్దున లేస్తే హెలికాప్టర్‌లలో తిరుగుతూ ఉంటారు. అవి కూడా వారితోపాటే గాలిలోనే పైకి చేరుతున్నాయి. వారిని కూడా నేను కోరుతున్నాను. మీరు క్రిందకు దిగి రండి, ఆ నిత్యావసర వస్తువుల ధరలను కూడా క్రిందకు తీసుకు రండని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఎందుకంటే ప్రజా జీవనంలో సుదీర్ఘంగా ఎన్నో ఆటుపోట్లు చూసిన వ్యక్తిగా ముఖ్యమంత్రి గారంటే గౌరవం ఉంది. అయితే వారు పాదయాత్ర చేసినప్పుడు అనుకొన్నట్టున్నారు ఈ లక్ష్యానికి రావాలని. వారు ముఖ్యమంత్రి అయిన తరువాత మాత్రం నడక మరచి పోయారు. వారు తిరిగి, తిరిగి హెలికాప్టర్లు అలసి పోయాయి, అరిగిపోయినాయి, కొత్త హెలికాప్టర్లు కూడా వచ్చేసాయి. వారు హెలికాప్టర్‌లో తిరిగినటువంటి దాని మీద ఒక

శ్వేతపత్రం ప్రకటిస్తే చాలా సంతోషంగా ఉంటుంది. కష్టమేమీ లేదు, నష్టమేమీ లేదు ప్రజలకు మంచి జరగాలని ఇవన్నీ చెబుతున్నాను.

(అంతరాయం)

ధరలను నేల మీదకు దించండి, మీరు కూడా నేల మీదకు దిగి రండని కోరుతున్నాను. అది మీకు కష్టమైతే మేమేమీ చేయలేని పరిస్థితులు. మేము అడిగేది ఒక్కటే. మీరు తిరగండి. మేము కాదనడం లేదు. కాని ప్రజలకు మంచి చేయండి. ప్రజా సమస్యలను కూడా అంతే వేగంగా పరిష్కారం చూపించండని అని మేము కోరుతున్నాం. ధరలను నియంత్రించేందుకు ఎన్నికల ముందు మేము ఖచ్చితంగా మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌కి నిధులు కేటాయిస్తామని చెప్పారు. ఎక్కడ కేటాయించారు? మునిసిపల్ ఎన్నికలకు ముందు మూడు రోజులు మాత్రం ధరలను నియంత్రించారు. మున్సిపల్ ఎన్నికలు అయిపోయిన సాయంత్రం 5 గంటలకల్లా దుకాణాలు మూసివేసారు. మరలా ఎన్నికలు వస్తుంటే మరలా మార్కెట్ నియంత్రణ గురించి మాట్లాడుతున్నారు తప్ప నాలుగు సంవత్సరాల్లో నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో ఈ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందింది కాబట్టే ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాం సార్.

వైద్యోనారాయణో హరి అన్నారు పెద్దలు. వైద్యులు దేవుడి తో సమానమని అర్థం. ఈ మధ్య ప్రజలు చెబుతున్నారు వైద్యం కోరిన వాళ్లు హరీ అనే పరిస్థితికి ఈ ప్రభుత్వం వచ్చింది. ఏ రకంగా చూసినా సామాన్యులకు మాత్రం వైద్యం దొరకడం లేదు. వైద్యమో, వైద్యమో అని సామాన్యులు అంటుంటే మద్యమో, మద్యమో అని ప్రభుత్వానికి వినిపిస్తున్నది. మద్యం ద్వారా ఖజానాను నింపుకునే ప్రయత్నం చేస్తున్నారు గానీ సామాన్యులకు వైద్యం అందించే ఆలోచన మాత్రం ప్రభుత్వానికి రాలేదు. ఇది ఎక్కడ చూసినా వినిపిస్తున్నది. ఇంకో విషయం అసలు ఆరోగ్య శాఖ అర్థం కాకుండా పోయింది. మూడు ముక్కలు చేసారు. ప్రజల జీవితాలతో మూడు ముక్కలాట ఆడుకుంటున్నారు. ముగ్గురు మంత్రులు దేనికి అంటే ఒకరేమో బ్రెడ్‌కు, ఒకరేమో బ్లడ్‌కు, ఒకరేమో బెడ్‌కు అని ప్రజలు చెప్పుకొంటున్నారు. ఎవరు ఎక్కడ ఏ రోగానికి ట్రీట్‌మెంట్ ఇస్తారో తెలియని పరిస్థితికి వచ్చారు. గట్టిగా మాట్లాడితే ఆరోగ్యశ్రీ అంటారు. ఎవరి సిరి పెంచడానికి చేసారు ఇది. కార్పోరేట్ ఆసుపత్రులను మాత్రం బ్రహ్మాండంగా చేసారు. ప్రభుత్వ ......

SRI N.KIRAN KUMAR REDDY : Sir, I just want to brush up my knowledge, reintroduction of liquor బిల్లులో ఆయనే మాట్లాడారని అనుకొంటున్నాను సార్. కేశవ్ గారే ఈ రాష్ట్రంలో ప్రొహిబిషన్ తీసివేసి లిక్కర్ ఇంట్రడ్యూస్ చేయాలని మోషన్ మూవ్ చేసినట్లు నేను చదివినట్లు నాకు గుర్తుంది, అది కరెక్టో, తప్పో చెబితే బాగుంటుంది సార్.

శ్రీ పి.కేశవ్ : కిరణ్‌కుమార్ గారికి మెమరీ ఉందో లేదో గానీ అసిస్టెన్సు చాలా బాగుంది సార్. ఖచ్చితంగా నేనే మాట్లాడాను. దేశ విభజన గురించి గాంధీజీ కన్నా వ్యతిరేకించిన వ్యక్తి ఈ దేశంలో ఎవరూ లేరు. చివరకు ఆయనే దేశ విభజన చేయమన్నారు. ఎందుకు చేయమన్నారంటే ఈ దేశంలో గూండాలు పెరిగి పోకూడదు. ఈ శాసనసభలోకి మాఫియా ముఠాలు రాకూడదని ఆరోజు నేను చెప్పాను సార్. ఇంకా చెప్పాలంటే ఆరోజు కమ్యూనిస్టుల గురించి ఏమి చెప్పారు, కమ్యూనిస్టులు ఎందుకు రష్యాలో మార్పులు కోరారనే దాని గురించి మాట్లాడాను సార్. అది చూడకుండా కూడా మరలా నేను చెప్పగలను. కిరణ్‌కుమార్ గారితో నేను ప్రైవేట్‌గా చెప్పగలను సార్. అయితే మారిన కాల మాన పరిస్థితుల వల్ల పెరిగి పోతున్న మాఫియా ముఠాల

వల్ల రేపు పొద్దున శాసనసభలో నాయకులు కాదు, మాఫియా ముఠా లీడర్లు వచ్చే పరిస్థితి వచ్చింది కాబట్టి ఆ రోజు ప్రభుత్వ అదుపు జరగాల్సిన అవసరం ఉందని చెప్పాను సార్. అదే మాటను ఖచ్చితంగా ఈ రోజు కూడా చెబుతున్నాను.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి : 60 మందో, 70 మందో తెలుగుదేశం ఎం‌ఎల్‌ఏలకు సంబంధం ఉందని ఇక్కడ నుంచి అప్పటి ముఖ్యమంత్రి గారు అనౌన్స్ చేసారు. ఆ ఫిగర్ 60 మందా, 70 మందా ఎంత మంది ఎంఎల్‌ఏలకు ఇల్లీగల్ లిక్కర్‌లో సంబంధం ఉందో చెప్పండి.
రా.8.00

SRI P.KESHAV : Sir, unfortunately, most of them have now joined Congress Party.

(The entire House burst into laughter)

MR.SPEAKER : Then you must say, fortunately.

డా. వై.యస్.రాజశేఖరరెడ్డి : తెలుగుదేశం పార్టీ వాళ్లు ఏమీ మాట్లాడకుండా ఉంటే మర్యాదలు నిలబడతాయి. 5 ఏళ్ల తరువాత వచ్చే వాళ్లు వస్తారు, వెడతారు గానీ అనవసరంగా మాట్లాడి మీరు చాలా ఇబ్బంది పడుతున్నారు.

శ్రీ పి.కేశవ్ : సార్ రాత్రి 8 గంటలు ఐపోయింది, వినేవాళ్లు ఎవరూ లేరు ఎందుకీ కంఠశోష ఐదు నిముషాలు మాట్లాడి కూర్చుందాము అనుకున్నాను. ముఖ్యమంత్రిగారు వచ్చాక కొత్త ఉత్సాహం వచ్చి కొన్నైనా వారికి వినిపించాలనుకొని మాట్లాడడం మొదలు పెట్టాను. నిన్న రఘువీరారెడ్డిగారు కూడా ఎక్కువ మాట్లాడవద్దు అని ఆయన తక్కువ మాట్లాడి కూర్చున్నారు. సార్, మాకీ వైద్య శాఖ అసలు అర్థం కావడం లేదు. మరి ముఖ్యమంత్రిగారిదాకా ఈ విషయం వచ్చిందో లేదో తెలియదు కానీ, బెడ్ ఒకరు, బ్లేడ్ ఒకరు, బ్రెడ్ ఒకరు పంచుకున్నారని ప్రజలంతా అనుకొంటున్నారు. ఎవరు ఏ డాక్టరు వద్దకు పోవాలో అర్థం కావడం లేదు. ఇక్కడ నుండి మొదటిది బహూశ చిన్నారెడ్డి గారి కాన్‌స్టిట్యూయన్సీ అనుకుంటా. మహబూబ్ నగర్ జడ్జర్ల వైపు ఒక మంత్రిగారు వెడతారట. దాని ముందున్న బాలానగర్‌కు ఒక మంత్రిగారు వెడతారట. దాని కన్నా ముందున్న ఘనా పూర్‌కు ఒక మంత్రిగారు వెడతారట. ఎవరంటే ముగ్గురూ డాక్టర్లే. ఒకరు పి.హెచ్.డిలు మరొకరు ఇంకొకటి. ఏదేమైనా ప్రజలు హాస్పటళ్లకు వెడితే డాక్టర్లు లేరు, మందులు లేవు. ముఖ్య మంత్రిగారిని డాక్టరుగా చూడాలనుకుంటే పేపర్లో రోజు కోటువేసి చూపిస్తారు. కనీసం కథలన్నా మార్చరు. అవే కథలు, కథనాలు. కనీసం వ్రాసే వ్యక్తినన్నా మారిస్తే బాగుంటుంది. ఒక డాక్టరు ముఖ్యమంత్రి అయ్యారంటే వైద్య సేవలు బాగుంటాయని ఆశిస్తారు. కానీ ఈ రాష్ట్రంలో వైద్య సేవలు పూర్తిగా నిర్లక్ష్యం చెయ్యబడ్డాయి. డాక్టరు నాగం జనార్ధన రెడ్డిగారు దాని గురించి సుదీర్ఘంగా మాట్లాడాలనుకొన్నారు. కానీ తమరు సమయం ఇవ్వలేదని బయట చాలా సేపు బాధపడ్డారు.

( తెలుగు దేశం పార్టీ సభ్యులు నవ్వసాగారు)

ఈ ప్రభుత్వం కార్పొరేట్ వైద్యాన్ని పెంచి ప్రాథమిక వైద్యాన్ని పూర్తిగా చంపేస్తోంది సార్ . ప్రభుత్వం తన ప్రాథమిక విధిని కూడా మర్చిపోతున్నది. రోశయ్యగారు లేచి మీరు డాక్టర్లను చూపించండి నేను

ఉద్యోగాలు ఇస్తాను అంటారు. అది మా డ్యూటీనా? జరుగుతున్న లోపాలను చూపించడమో, లేదా సలహాలు ఇవ్వడమో చేస్తాము. 20 లక్షల మంది అధికార యంత్రాంగం పై స్వారీ చేస్తూ వారు చెయ్యలేకపోతున్నారు. దానిని మేము వారి అశక్తతగా భావించాలా? లేక అసమర్ధులుగా భావించాలా?

డా. కె.రోశయ్య : మిగిలినటువంటి వాటి గురించి నేనేమీ మాట్లాడను గానీ, మీరు బహుశ మీరు చూచి ఉండరు. మీ పార్టీ వైపునుండి ఒక మహిళా సభ్యురాలు ఆవిడ కూడా డాక్టరే. వారు మాట్లాడుతూ ఒక్క డాక్టరును వెయ్యలేదు, ఒక్క నర్సును వెయ్యలేదు, అసలు వైద్య శాఖే లేదు అంటుంటే తల్లీ డాక్టర్లు కావాలంటున్నావు, మేము ఎన్నో ప్రకటనలు ఇచ్చాము కానీ కావలసినంతమంది రావడం లేదు. ఇప్పుడు మీకు తెలిసిన వారెవరిపైనా అప్లికేషన్లు ఉంటే straight away, walk - in - interview కి పిలుస్తాము అన్నాను. అంతేగానీ ప్రజలు మిమ్మల్ని వద్దన్న తరువాత ఆ బాధ్యత మిమ్మల్ని ఎందుకు చెయ్యమంటాను? మీరు విశ్రాంతి తీసుకోండి అని ప్రజలు అంటే మీకు విశ్రాంతి ఇస్తాముగానీ మిమ్మల్ని కష్టపెడతానా?

(ట్రెజరీబెంచెస్ వైపు నుండి నవ్వులు కొనసాగాయి)

శ్రీ పి.కేశవ్ : సార్, ఒక్కటి మాత్రం స్పష్టంగా చెబుతున్నాను, కడుపు నొప్పికి కాలు నొప్పికి కనీసం ఈ రోజు వైద్యం అందడం లేదు. ఏమన్నా అంటే ఒకటే మంత్రం జపిస్తున్నారు ఆరోగ్య శ్రీ ,ఆరోగ్యశ్రీ అని. ఈ రోజు పదుల సంఖ్యలో ప్రజలకు వైద్యం చేసి, వేల సంఖ్యలో ఉన్న పేద ప్రజలకు వైద్యం అందకుండా చేస్తూ పైకి చాలా గొప్పగా ప్రచారం చేసుకోవడం చాలా దారుణమైన విషయం . వైద్య రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నందుకు గానూ, ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. ముఖ్యమంత్రిగారే స్వయంగా డాక్టరు. పేద ప్రజల గురించి ఆయన పట్టించుకుంటారు అనుకునే పరిస్థితి ఈ నాడు ఈ ప్రభుత్వంలో లేదు.

విద్యారంగం గురించి నేను ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. వారి చుట్టూతా ఉన్నవాళ్లే స్కాములలో ఇరుక్కుపోతే, సామాన్యులు ఇంకెవరి దగ్గర చెప్పుకుంటారు సార్? వివరాలలోకి నేను పోదల్చుకోలేదు. విద్యాగంధం వెల్లివిరియాలని కేంద్రప్రభుత్వం నిధులను ఇస్తే వాటిని కూడా నేడు మిస్ గైడ్ చేసే పరిస్థితి వస్తే అటువంటి వారిమీద కూడా చర్యలు తీసుకోలేకపోతే మనం ప్రజలకు ఎటువంటి సందేశాన్ని ఇవ్వగలం ?

ఈనాడు ఈ ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాలగురించి మాట్లాడుతోంది. వెనుకబడిన ప్రాంతాలలోని పిల్లలకు సరైన విద్యాబుద్ధులు చెప్పిస్తే ప్రాంతాలు వాటంతట అవే అభివృద్ధి చెందుతాయి. వాళ్ల చదువుగురించి వచ్చిన నిధులను కూడా సవ్యంగా ఖర్చు పెట్టలేని పరిస్థితులలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది సార్. దేనిమీదా విచారణలు లేవు. దేనినీ ఒక కొలిక్కి తీసుకువచ్చే పరిస్థితులు లేవు .

విద్యను ప్రైవేటీకరణ చేసే దిశలో కాన్సెప్ట్ స్కూల్స్ అనేది వింటున్నాం సార్. విద్యను కొనుక్కునే పరిస్థితి వచ్చింది. వసతి గృహాలలోని దుర్భర వాతావరణ విషయానికి వస్తే నాలుగు సంవత్సరాలుగా ఏ ఒక్కరు దాని గురించి పట్టించుకోలేదు. దేవేందర్‌గౌడ్‌గారు ఈ శాసనసభలో ఆ విషయం ప్రస్తావించిన తరువాత తమరు ప్రతి ఒక్క శాసనసభ్యులు వసతి గృహాలను తనిఖీ చెయ్యాలని కోరితే ఆ రెండు రోజులు అధికార యంత్రాంగం కొద్ది మంది ప్రజా ప్రతినిధులు వెళ్లారే తప్ప ఏ ఒక్కరు కూడా మళ్లా హాస్టలు వైపుకు వెళ్లలేదు సార్ . ఈ రోజు వసతి గృహాలన్నీ చాలా దయనీయ పరిస్థితులలో ఉన్నాయి. రాజకీయ ఉద్దేశాలతో ఏ

మాత్రం మాట్లాడడం లేదు. మన రాష్ట్రంలో మంచి విద్య పూర్తిగా రావాలి అని భావించేవాడిని విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలనే స్పష్టంగా చెబుతున్నాను. ప్రభుత్వం ఇప్పుడు కేటాయించిన దానికి రెండింతలు, మూడింతలు కేటాయించినా కూడా ఈ ప్రభుత్వానికేమీ నష్టం లేదు. నాలుగు వందల మంది అమ్మాయిలు నాలుగు బాత్‌రూములు వాడుకుంటున్నారంటే దానికి సమాధానంగా ఈ విషయం మీరున్నప్పుడు గుర్తుకు రాలేదా అన్నారు. ఇదేనా సార్ అధికారంలో ఉన్న వారు ఇవ్వవలసిన సమాధానం ? బడ్జెట్ లో మీరు ఏం చేస్తున్నారని లోటుపాట్లను ఎత్తి చూపిస్తే వాటి సరిచేసుకొని, సరిదిద్దుకోవలసింది పోయి మళ్లీ ప్రశ్నలు వేస్తే దీనికి సమాధానం రాబోయే ఎన్నికలలో ప్రజలే చెబుతారు.

ఇక స్టూడెంట్ టీచర్ రేషియో 1:40 ఉంది. వాటి గురించిన సమీక్షలు కూడా జరగడం లేదు. విద్యా శాఖ అనేది విద్యార్థుల పరీక్షల విషయంలోగానీ, వారి భవిష్యత్తు గురించిన సమీక్షలు జరుగుతున్నట్లుగా పేపర్లల్లో ఎక్కడా చూడడం లేదు. డియస్‌సి లు ఒక్క సంవత్సరానికే పరిమితం అవుతున్నాయి తప్ప మళ్లీ దాని ప్రస్తావనే తీసుకురావడం లేదు.

మధ్యాహ్న భోజన పథకం – అధ్వాన్న భోజన పథకంగా తయారయింది. పత్రికలలో చదివిన ఆదిలాబాదు జిల్లాలో జరిగిన దయనీయమైన సంఘటన గురించి చెబుతాను సార్ . ఉడకబెట్టిన కోడిగుడ్డు తింటూ నీరు అందక పసిబాలుడు మృతి. ఇంతకన్నా దయనీయమైనది ఏమైనా ఉందా సార్? గట్టిగా మేమడిగితే ఆ గుడ్లు కూడా ఆపేస్తారేమో అనిపిస్తోంది. మంచినీళ్ల వంటి కనీస సౌకర్యాలనందిచవలసిన ప్రభుత్వం ఎక్కడా ఏ విషయానికీ స్పందించడం లేదు. ముఖ్యమంత్రిగారు అధికారులందరికీ ఒకే సందేశం ఇచ్చినట్లున్నారు పేపర్లల్లో ఏమి వచ్చినా మీరేమీ పట్టించుకోవద్దు అని. అధికార యంత్రాంగమంతా నిర్లక్ష్యంగా తయారయింది సార్. ఇది భవిష్యత్తులో ఈ రాష్ట్ర ప్రజానీకానికి పెద్ద శాపంగా మారుతుందని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను సార్ . ప్రభుత్వపు ఈ నిర్లక్ష్యవైఖరికి నిరసనగా మేము ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాము.

చేనేత కార్మికులు, చేతి వృత్తులు, బిసి కులాల విషయానికి వస్తే ఈ ప్రభుత్వం ఎందుకో కక్ష సాధింపుగా వ్యవహరిస్తోంది. గతంలో ఆదరణ పేరుతో వారికి పనిముట్లు ఇవ్వడానికి మేము ఎంతోకొంత ప్రయత్నిస్తే , రాజీవ్ అభ్యుదయ పథకం పెట్టాము రు.12వందల కోట్ల రూపాయలతో ప్రారంభించాము అని అధికార పార్టీ వారు గొప్పగా చెబుతున్నారు. తొలి సంవత్సరం ఖర్చు పెట్టినది రు. 5 కోట్లు, మలి సంవత్సరం ఖర్చు పెట్టింది రు. 10 కోట్లు మొత్తం 15 కోట్లు ఖర్చు పెట్టారు. ఇంకా ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి మా ఆవేదనను అర్థం చేసుకోండి సార్.
రా.8.10

దానికి సంబంధించిన కేటాయింపులు లేవు అనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. దానికి నిరసనగా ఈ రోజు బిల్లును వ్యతిరేకిస్తున్నాను. ఈ ప్రభుత్వం పెద్దగా చెప్పుకొనేటటువంటి రొండేరెండు ఒకటి పెన్షన్లు, రెండవది పక్కా ఇళ్లు, పక్కా ఇళ్ల గురించి మాట్లాడితే ఎన్.టి.రామారావుగారి గురించి మాట్లాడాలి దానికి కూడా ఇందిరమ్మ పేరు పెట్టుకున్నారు. పెడితేపెట్టారు. వీళ్లు ఇచ్చే సబ్సిడీ ఎంత? 7 వేల రూపాయలు , 2002లో 7 వేల రూపాయలు సబ్సిడి, 2008లో 7 వేల రూపాయలు సబ్సిడి, స్టీల్‌ధర 12 వేల రూపాయలు వున్నది 60 వేల రూపాయాలు అయిపోయింది. సిమెంటు 80 రూపాయలు వుంటే 240 రూపాయలు

అయిపోయింది. ఇసుక, లేబరు ప్రతి ఒక్కటి పెరిగిపోయిన తరువాత 7 వేల రూపాయలు సబ్సిడి ఇచ్చి ఏమి కట్టుకోమంటారు. ఆ 7 వేల రూపాయలు ఏమి అయిపోతుంది అంటే ఇల్లు రాసే వాడికి, బిల్లు రాసే వాడికి 7 వేల రూపాయలు సమర్పించుకోవడంతో సరిపోతుంది అది. ఇందిరమ్మ ఇళ్లలో ఫైనల్‌గా మిగిలేది ఏమంటే కట్టుకున్న ఇంటికి కప్పు వుండదు, వాళ్లకి చేతిలో అప్పు మాత్రమే వుంటుంది. ఇది ఇందిరమ్మ ఇళ్ల ప్రసావన, ఎక్కడ చూసినా ఇదే. పెన్షన్సు గురించి ఎంత నేను తక్కువ మాట్లాడితే అంత మంచిది. మగవాళ్లకు విదవరాళ్ల పెన్షన్సు ఇచ్చిన సంఘటనలు ఉన్నాయి. యువకులకు వృధాప్య పెన్షన్సు వచ్చాయి. వృద్దులకు ఏమో వృధా ప్రదాస్తాలుగా అవి రాకుండా పోయాయి. పెన్షన్సు ఎదో వీళ్లే కనిపెట్టినట్టు వీళ్లే ఇచ్చినట్లు చెబుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మొన్నటి దాకా ఉండేవి మా ప్రభుత్వం వచ్చే వరకు 4 లక్షల పెన్షన్సు వుండేవి, 4 లక్షల పెన్షన్సును 2004కు 40 లక్షల పెన్షన్సు చేశాము. ఐస్టాండ్ సబ్జెక్టు టు కరక్షన్ చెప్పండి సత్యదూరం అయిన మాట చెప్పవలసిన అవసరం కాని అగత్యం కాని మాకు లేదు. మీరు చెప్పండి, కౌంటర్ చేస్తాము.

డా.జి.చిన్నారెడ్డి: అధ్యక్షా, 2003-04 వరకు ఈ రాష్ట్రంలో కేవలం 18 లక్షల పెన్షన్సు మాత్రమే వుండేటివి. ఆ తరువాత 3 లక్షల పెన్షన్సు గౌరవ ముఖ్యమంత్రిగారు మొదటి సంవత్సరం వారు మంజూరు చేయడం జరిగింది. దానితో 21 లక్షల పెన్షన్సు అయినాయి. ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు అయిన తరువాత మొదటి విడత రెండవ విడతలలో 25 లక్షల పెన్షన్సు ఇవ్వడం జరిగింది. ఆ ప్రకారంగా ఈ రాష్ట్రంలో 48 లక్షల పెన్షన్సు ఇవ్వడం జరుగుతోంది. మూడవ విడత ఎంపిక కూడా దాదాపు కావచ్చినది అవి 14 లక్షల పెన్షన్సు వస్తాయని మేము అందరం భావిస్తున్నాము. 62 లక్షల పెన్షన్సు ఇవ్వబోతున్నాము. మీ ప్రభుత్వం దిగిపోయే నాటికి 18 లక్షల పెన్షన్సు ఉన్నాయి, ఇవాళ 62 లక్షల పెన్షన్సు కాబోతున్నాయి. ఒకసారి కరక్టు చేసుకోమని చెబుతున్నాను. డబ్బు కూడా వితంతువు అయితే 50 రూపాయలు వుండేవి అదే వృధాప్య పెన్షన్సు అయితే 75 రూపాయాలు వుండేటివి, గౌరవ ముఖ్యమంత్రిగారు మొదటి సంవత్సరం దానిని 100 రూపాయలు చేయడం జరిగింది. ఇవాళ ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు అయిన తరువాత నెలకు 200 రూపాయలు ఇస్తూవున్నారు. వికలాంగులకు వాళ్ల పర్శంటేజిని బట్టి 200 రూపాయలు నుంచి 700 రూపాయలకు పెంచడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకోవడం జరిగిందని నేను మనవిచేస్తున్నాను. వికలాంగులకు ఇది వరకు 18 సంవత్సరాలు దాటితోనే పెన్షన్ వుండేది ఇవాళ 18 సంవత్సరాలు తీసివేసి 5 సంవత్సరాల నుంచే వికలాంగులకు పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ పి.కేశవ్: అధ్యక్షా, ఆ వివరాలు ఏమైనా వుంటే మంత్రిగారిని సభముందు చర్చకు పెట్టమనండి పెన్షన్సుకు పునాదులు ఎక్కడ నుంచి వచ్చాయి? నందమూరి తారకరామారావుగారు మొట్టమొదటిసారి ఇచ్చిన విషయాన్ని మర్చిపోతున్నారు. మేమే పెన్షన్సు ఇచ్చామని చెప్పుకొనే ప్రయత్నం చేస్తున్నారు. 35 రూపాయలు నుంచి 75 రూపాయలు చేసిన విషయాన్ని మర్చిపోయి ఈ రోజు 200 రూపాయలు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఈ రోజు 200 రూపాయలకు మార్కెట్‌లో ఏమి సరుకులు వస్తున్నాయి అనేటటువంటిది మంత్రిగారు వస్తే పెన్షన్సు తీసుకొనే లబ్దిదారుల దగ్గరకు వెళ్లి నేను నిరూపిస్తాను. ఆ రోజు 75 రూపాయలే ఎక్కువ ఈ రోజు 200 రూపాయలు తక్కువ అనేటటువంటి విషయాన్ని మంత్రిగారికి ప్రభుత్వానికి అర్ధం అయ్యేరీతీలో చెబుతాము. ఉప్పు, పప్పుల గురించి రెండు నిముషాల క్రితం మాట్లాడాము. నిత్యావసరధరలు 300 శాతం పెరిగిపోయింది. మీరు 200 రూపాయలు పెంచారు, మీరు మంచి పనే చేశారు. కాని దానికి ఎంతో జరిగిపోయిందని ప్రచారం కల్పించుకోవలసిన ఆవసరం లేదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ఇక లా అండ్ ఆర్డర్ గురించి మిత్రులు సభలో సుదీర్ఘంగా మాట్లాడారు. నేను అనేక సార్లు మాట్లాడాను కాబట్టి చాలా తక్కువ మాట్లాడుతాను. అయితే బాగా కదిలించేటటువంటిది ఆయేషా మీరా సంఘటన, లుంబిని పార్క్, గోకుల్‌చాట్, మక్కామసీద్, జరిగిన సంఘటనలు దోపిడీలు, దొమ్మీలు, యథేచ్ఛగా సాగుతున్నా ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా చూస్తుంది. పెరుగుతున్నటువంటి విషయాన్ని ఇంతవరకు అక్బరుద్దీన్‌ఒవైసీగారు స్టేట్ రికార్డు చూపించారు. మాఫియాలు పెరిగిపోతున్న సంఘటనలు ఈ రోజు ప్రభుత్వం ఒక స్పష్టమైన సంకేతాలు ఇవ్వవలసిన అవసరం వున్నది . సమర్థులైన అధికారులు అసమర్థులుగా ముద్రపడుతున్నారు. ఈ రోజు విజయవాడలో ఉన్న ఆఫీసరు కావచ్చు, అనంతపురం జిల్లాలో వున్న ఆఫీసర్ కావచ్చు, సమర్థులుగా పేరుపొంది, ఈ ప్రభుత్వంలో వారు చెప్పింది వినడంలేదనే కారణంతో ట్రాన్సఫర్ చేస్తూవుంటే అసమర్థులుగా వాళ్లు ,ఈ రోజురేపొద్దున రాష్ట్రానికి ఒక తప్పుడు సంకేతం బయటకు వెళుతుందని విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ఉద యాన్నే గనులు గురించి భూముల గురించి చాలా సుదీర్ఘంగా చర్చ పోయింది. రూపాయికి ఎకరా, రెండు రూపాయలకు పేపరు, పావలా ప్రచారం, ఇది ఈ రోజు ప్రభుత్వ పనితీరు. మనం పూర్వం విన్నాం చారాణా మురిగీకో బారాణా మసాల అని అట్లా వుంది , పావలా, పావలా, పావలా అంటే ముప్పావలా ప్రచారం మీద ఖర్చు పెడుతున్నారు. వర్షం పడితే రైతు గుండెలు అవిసిపోతున్నాడు. పేపర్లో చదివాము కృష్ణా జిల్లాలో తడిసిన మిర్చి చూసి గుండె ఆగిన రైతు అని ముఖ్యమంత్రుగారిని ఫోటోలో వానదేవుడికి వందనాలు అని వేస్తారు. దేముడు పేపర్ చూస్తు న్నాడో, దేముడికి డిలివరీ ఇచ్చేటటువంటి వ్యక్తి ఎవరో మాకు తెలియడం లేదు. ఆ రెండు పత్రికలు దేముడు చూస్తాడని వచ్చింది. ఆ రెండు పత్రికల్లో అడ్వర్‌టైజ్‌మెంట్సు వచ్చాయి, మిగిలిన దాంట్లో రాలేదు. ఇది సరైనటువంటి చర్య కాదు. ప్రజల ధనాన్ని ఆ రోజు ప్రచారానికి వాడుతున్నారు అనేటటువంటి పెద్దఎత్తున ఆరోపణలు చేసినటువంటి ముఖ్యమంత్రిగారు దీనికి సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. నా అంచనాల ప్రకారం దానికి పదింతలు ఈ రోజు ప్రభుత్వం ప్రచారం మీద ఖర్చు పెడుతుంది. బయటకు వెళితేనే తెలిసేది నా ప్రజలకు తెలిస్తే చాలు, చాలా సంతోషం వారు చేసేది మేము చెప్పేది ప్రజల కోసమే. కాని ప్రింటు చేసినటువంటి బుక్ ఇంటర్నేషనల్ స్టాండర్డు ఆ రకంగా అయినా ప్రజలకు ఒక మంచి క్వాలిటి పేపర్ ఎట్లావుంటుంది చూసే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేసింది. ఈ ప్రచార హోరులో అంతకాలం మోసం చేయలేము, అంత కాలం కొందరిని మోసం చేయగలము, కొంత కాలం అందరిని మభ్యపెట్టలేము అనే విషయాన్ని కూడా ప్రభుత్వానికి గుర్తు చేస్తూ ఈ ప్రభుత్వం ప్రచారం చేసుకున్నటువంటి దానికి ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని చెప్పి కోరుతున్నాను. ఇది అప్రాప్రియేషన్ బిల్లు కాదు ఇది మిస్ అప్రాప్రియేషన్ బిల్లు . This House authorizes the Congress Government to misappropriate public funds.అనే తీర్మానాన్ని ప్రవేశపెడితే అప్రాప్రియేట్‌గా వుంటుందని చెప్పి నేను కోరుతున్నాను. ప్రజా పక్షాళన పేరుతో అధికారానికి వచ్చిన ఈప్రభుత్వం మహా ప్రస్తావనతో ముగిసేటటువంటి రోజులు దగ్గర పడ్డాయి అని మీకు తెలియచేస్తూ ఈ బిల్లును వ్యతిరేకిస్తూ ధన్యవాదాలు తెలియపరుస్తున్నాను.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, ఈనాడు పెద్దలు ఏడుగురు సభ్యులు మాట్లాడారు. శ్రీ నాగం జనార్దనరెడ్డిగారు, ఉదయభానుగారు, శ్రీ జె.రంగారెడ్డిగారు, చాడా వెంకటరెడ్డిగారు, శ్రీ అక్బరుద్దీన్ ఒవైసిగారు, శ్రీ జి.కిషన్‌రెడ్డిగారు, కన్‌క్లూజన్‌లో మిత్రులు కేశవ్‌గారు మాట్లాడారు. నేను కొందరి ఉపన్యాసాలు సంపూర్ణంగా వినే అవకాశం లేకపోయింది. అవతల హౌస్‌లో రెండు బిల్సు వుంటే వాటిని పూర్తి చేసుకొని రావడానికి అక్కడికి వెళ్లా అందువల్ల స్వయంగా వినలేకపోయాను. కొంత సమాచారం తెలుసుకున్నాను

ఎవరు ఏమి మాట్లాడినారు అని, వినడంలో ఉండేటటువంటి అనుభూతి తెలుసుకోవడంలో ఉండదు. కాని కేశవ్‌గారు మాట్లాడినది సంపూర్ణంగా విన్నా, జనార్దనరెడ్డిగారిది కూడా విన్నాను. మొట్టమొదటి మాట ఏమంటే కేశవ్‌గారి కన్‌క్లూజన్‌లో ఇది అప్రొప్రియేషన్ బిల్లు కాదు మిస్ అప్రొప్రియేషన్ అని వారు ఆంధ్రప్రదేశ్ శాసన సభ అంతా కూడా మిస్ అప్రొప్రియేషన్‌ది ఆథరైజేషన్ ఇస్తునట్లుగా ఒక తీర్మానాన్ని ప్రతిపాదన చేస్తున్నారు, ప్రపోజ్ చేశారు కదా?

రా.8.20

ఒక సలహా ఇచ్చారు. నేను ప్రవేశ పెట్టిన బిల్లుకు వ్యతిరేకించి మీరు ఆ బిల్లును ప్రవేశపెడుతున్నారని అనుకున్నాను. అధ్యక్షా, అసలు మామూలుగా మన అందరికీ భారత రాజ్యాంగం పట్ల గౌరవం వున్నటువంటి వాళ్లము. చట్ట సభలలో నేను వచ్చిన తర్వాత, రాజ శేఖర రెడ్డి గారు వచ్చిన తర్వాత ప్రవేశపెట్టే పద్ధతి కాదు. రాష్ట్రం గాని, కేంద్రం గాని వచ్చే ఆర్థిక సంవత్సరమునకు 2008-2009కి ఇంత ఖర్చు పెట్టాలని, అనుకుంటున్నాం. శాసన సభకు బడ్జెటు ప్రజెంట్ చేశాం. బడ్జెటును గెలిటెన్ చేసిన తర్వాత ఆ డబ్బును డ్రా చేయడానికి కావలసిన అథారిటీని తీసుకునే దానికి సంబంధించిన అప్రొప్రియేషన్ బిల్లు అని అంటారు. బడ్జెటులో లక్ష కోట్ల నాలుగు వందల ముప్పయి ఆరు కోట్లు ఖర్చు పెడుతామని అన్నాము. ఎండోమెంట్ డిపార్టుమెంట్ బడ్జెటులోకి రావు. మన బడ్జెటులోకి రాని ఖర్చును కూడా కలుపుకుంటే ఒక లక్ష ఎనిమిది వందల ముప్పయి ఒక కోట్లకు వస్తుంది. దీనిని మీ అందరూ కూడా ఆమోదించాలని, నేను ఈ బిల్లు ప్రవేశపెట్టాను. సహజంగా మంచి మంచి సలహాలు ఇస్తారు. అనుభవమైనటువంటి వాళ్లు, చాలా కాలం పరిపాలన చేసినటువంటి వాళ్లు అని నేను ఆశించాను. ఉదయం జనార్ధన్ రెడ్డి గారు మొదలు పెట్టుడంతోనే వారి ఆగ్రహాన్ని అంతటిని కూడా నేను ఏదో నాలుగు విషయాలు మాట్లాడుతారని, నేను వినుదామని అనుకున్నాను. ఎంత సేపు కూడా సెట్టెం పాడు, కల్వకుర్తి, సెట్టెం పాడు, కల్వకుర్తి, మధ్యన ఎల్లంపల్లి, సార్, మొత్తం మూడు గంటలు మాట్లాడారు. అయితే interrptions కూడా వున్నాయి. నేను కాదని అనను. interrptionsఅనేక రకాలుగా వచ్చాయి. మా దగ్గర నుంచే కాదు. మీ నాయకుడు కూడా interrptions చేశారు. మొత్తం చాలా ఆసక్తిగా మాట్లాడుతారు. ఎందుకంటే మూడు హ్యాండ్ బ్యాగ్స్‌ను మూడు రోజుల నుంచి వెంబడి పెట్టుకొని వస్తున్నారని, నాకు ఒక మిత్రుడు చెప్పాడు. నేను ఏమి అనుకున్నానంటే ఒక్కొక్క బ్యాగ్‌లో ఎంత మందుగుండు సామాగ్రి వుందో, ఒక్కొక్క బ్యాగ్‌లో ఎంత చిత్ర విచిత్రాలు వున్నావో తెలుసుకోవడం కోసం కొంచెం బికాంప్లెక్స్ ఎక్కువ తీసుకొని ఈ రోజు కూర్చోన్నాను. తీరా చూస్తే కనీసం చిన్న తాటాకు టపాయ కూడా దానిలో లేదు.

(తెలుగు దేశం సభ్యుడు నాగం జనార్ధన్ రెడ్డి గారు తమ స్థానం వద్ద మాట్లాడానికి నిలుచున్నాడు)

జనార్ధన్ రెడ్డి గారు దయచేసి కూర్చోండి. ఎందుకంటే ఉదయం మీరు మాట్లాడుతున్నప్పుడు ప్రశాంతంగా నేను విన్నాను. సార్, నేను చాలా గౌరవ ప్రధంగా జనార్ధన్ రెడ్డి గారు అని అన్నాను. ఆ మాట నేను పేరు చెప్పడం, పేరు తీసుకోవడం మీకు అభ్యంతకరం అయితే, నేను ఆ మాట మాట్లాడను.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః సార్, మీరు ఇప్పుడు కూడా నాకు అవకాశం ఇవ్వలేదు. ఇది ఫస్టు టైమ్ ఇచ్చారు. ఉదయం నేను మాట్లాడుతుంటే, ఎన్నిసార్లు interrptions చేసింది. 1.15 నిమిషాలు interrptions అయ్యాయి. ఓపికగా వున్నాను. నేను ఇప్పటికి కూడా స్పష్టంగా చెబుతున్నాను. ఎల్లంపల్లిలో ...........

Mr. Spekar: No Yellampally, enough yes Minister garu

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణములో అవినీతి జరిగిందనేది ప్రధానమైనటువంటి అంశం. దానిలో వారికి లోతుగా తెలిసినటువంటి అంశం. కంకర ఎంత, సిమెంట్ ఎంత? ఎంత లోతు తీశారు? ఎన్ని టన్నులు తీశారు? అంటే దగ్గరలో వున్నారు. గనుక సంపూర్ణమైన వివరాలు కూడా తెలిసి వారు కొన్ని ప్రాజెక్టుల గురించి మాట్లాడారు. బాగా నాలెడ్జ్ వుండి మాట్లాడడం చాలా సంతోషం. మాకు తెలుస్తుంది. యాక్చువలీ గుంటూరు జిల్లాలో మామూలుగా ఒక ప్రాజెక్టు పెడుతున్నారు. కృష్ణ మీద పులిచింతల అని, మా నరేంద్రకు మాకు చాలా సంతోషం. సార్, పులి చింతల కడుతుంటే, సార్, నేను గుంటూరు జిల్లాలోనే పుట్టాను. బహుశ జనార్ధన్ రెడ్డి గారి కంటే వయస్సులో పెద్ద అని అనుకుంటున్నాను. సబ్జెక్టు టూ కరెక్షన్. ఎందుకంటే ఆయనకు కోపం వస్తుందోమో, అట్లా కాదు. సార్, ఇప్పుడు పులి చింతల ప్రాజెక్టులో ఎంత సైజ్ కంకర వాడుతున్నారు? ఎంత ఇసుక వేస్తున్నారు? సిమెంట్ ఏ కంపెనీది చేయించారు? అవి నేను ఎప్పుడు చూడను. అది కాంట్రాక్టర్ చూస్తుంటాడు. But any way వారు కొన్ని చార్జెస్ పెట్టారు. కాబట్టి అవినీతి దానిలో చోటుచేసుకుంటుందనే భావన కలిగిన వారు కాబట్టి, బాగా లోతుగా పరిశీలన చేయడం అభినందనీయం. దానిని తప్పు పట్ట లేదు. కాని, నేను ఏమంటానంటే, 9 సంవత్సరాల పరిపాలన కాలంలో మీరు కూడా పరిపాలనలో తగినటువంటి భాగస్వాములు కలిగినటువంటి వాళ్లు.

(అంతరాయం)

గతంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం జరిగినప్పుడు శ్రీ రాం సాగర్ పథకం క్రింద గతంలో 27 ప్యాకేజి పనులకు కాంట్రాక్టు ఒప్పందం ప్రకారం విలువ 491 కోట్లు కాగా, చివరకు రివైజ్ చేసి 631 కోట్లు అంటే 28.32 శాతం అధికంగా చెల్లించారు. ఇది అధికార పూర్వకంగా వచ్చిన కామెంట్ అధ్యక్షా, శ్రీ రాం సాగర్ వరద కాలువల నిర్మాణంలోను అదే ప్రభుత్వం, అదే విధంగా వ్యవహరించింది. 28.40 కిలో మీటర్ల వరకు 27 మట్టి పనుల ప్యాకేజిలకు 2002, 2003,2004 సంవత్సరాలలో రూ.176 కోట్ల 75 లక్షలు అంచనా వ్యయానికి అంటే కిలో మీటరుకు 6 కోట్ల 23 లక్షలు రూపొందించారు. అందులోనే వంతెనలు, తదితర నిర్మాణాలకు రూ.110 కోట్లు అంటే కిలో మీటరుకు రూ. 3 కోట్ల 87 లక్షలు అంచనా వేశారు. ఇలాగు అనేకమైనటువంటి approach కాలంలో అగ్రిమెంట్ విలువ రూ.133 కోట్లు కాగా, చివరకు చెల్లింపు మాత్రం రూ.253 కోట్ల 40 లక్షలు ఇచ్చారు. అంటే అంచనా వ్యయం కంటే రూ.183 కోట్లు, 38 శాతం ఎక్కువ ఇచ్చారు.
రా.8.30

డా. నాగం జనార్ధన రెడ్డి: రోశయ్య గారూ, మీరు తప్పుడు సమాచారం ఎందుకు చెపుతారు?

శ్రీ కొణిజేటి రోశయ్య: అధ్యక్షా, కొంతమందికి తెల్లవారి లేచిన దగ్గర నుండి అబద్దాలు చెప్పడం, ఎదుటి వారిని నిందించడం అలవాటు. అలాంటి వారు మారాలంటే కష్టం. వారు కొన్ని ప్రాజెక్టుల మీద చార్జి పెట్టారు. ఎన్నో సార్లు ఆరోపణలు చేశారు, ఎంక్వయిరీలు కోరారు, ప్రాజెక్టుల గురించి మాట్లాడారు. అప్రాప్రియేషన్ గురించి కూడా ఇప్పుడు వారు మాట్లాడారు.

డా. నాగం జనార్ధన రెడ్డి: రోశయ్య గారూ మీరు మాట్లాడేవి సత్యాలు. మీరు సత్య హరిచంద్రునికి వారసులు.

శ్రీ కొణిజేటి రోశయ్యః అధ్యక్షా, ప్రాజెక్టుల గురించి నేను ఎప్పుడూ మాట్లాడలేదు. బహుశా ఇప్పుడే మొదటి సారి ప్రాజెక్టుల గురించి నోరు విప్పుతున్నాను. వారు రోజూ అదే పాట పాడినవారు, అప్రాప్రియేషన్ బిల్లు మీద కూడా మాట్లాడతారా? నేను మాత్రం మాట్లాడకూడదా? వారు ఆ విధంగా మాట్లాడటం న్యాయం కాదు.

డా. నాగం జనార్ధన రెడ్డిః అధ్యక్షా, నాకు ఒక్కసారి కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదు. నాకు మైకు ఇప్పించండి.

MR.SPEAKER: Now, that is enough.

శ్రీ కొణిజేటి రోశయ్యః అధ్యక్షా, పొద్దున జరిగిన చర్చలో అప్రాప్రియేషన్ బిల్లు పెడితే, దానికి వారు మిస్ అప్రాప్రియేషన్ బిల్ అని ముద్దు పేరు పెట్టారు. దానికి కూడా నేను కాదనలేదు. ప్రతిపక్షనాయకులుగా ఉండి అప్రాప్రియేషన్ బిల్లును మిస్, అప్రాప్రియేషన్ బిల్లు అని వారంటారని ఎందుకు నేను అనుకుంటాను? కానీ, వారు శాసనసభా సమయాన్ని మిస్ అప్రాప్రియేట్ చేశారు. వారి ఉపన్యాసంలో కనీసం ఒక్క మంచి మాట అయినా అంతర్లీనంగా వినపడదు. వారు డబ్బు వచ్చే మార్గం ఒకటి నాకు చెపుతామన్నారు. జనార్ధన రెడ్డిగారూ, నాకు మతిమరుపు ఉంది, మీరు కాగితం మీద ఖజానాకు డబ్బు వచ్చే మార్గం వ్రాసి ఇవ్వండి, నేను ప్రయత్నం చేస్తాను అని చెప్పాను. అదే సమయంలో నాకు ఒక సందేహం కలిగింది. డబ్బు రావడానికి మార్గం ఉంటే వారు ఎందుకు వదిలి పెడతారు? ఖజానాకు డబ్బును తెప్పించే వారే కదా, కనుక మీరు అధికారంలో ఉన్నప్పుడు ఆ ప్రయత్నం చేయకుండా, నాకు సలహా ఇవ్వడంలో ఏదో మోసం ఉంది అని అనుకుంటున్నాను.

అధ్యక్షా, వారు మాట్లాడుతూ విద్యా రంగం నానాటికీ దిగజారిపోయింది అన్నారు. వైద్య రంగం గురించి కూడా మాట్లాడారు. విద్య, వైద్య రంగాల గురించి కూడా నేను మెల్లగా వివరిస్తాను. ఈ రోజు ఆంధ్రజ్యోతి పేపర్‌లో, *★★''భూకేటాయింపులన్నీ గమనిస్తున్నాం'' "రాష్ట్ర హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు''. న్యాయస్థానాలు, న్యాయస్థానాల తీర్పుల గురించి మాట్లాడటం, న్యాయస్థానాల మధ్య నూతన వివాదాలు తీసుకువచ్చే ప్రయత్నం నేను చేయను. వాటి గురించి నేను ఒక్క మాట కూడా మాట్లాడను. కానీ అది జడ్జిమెంటు కాదు. కోర్టులో కేసు జరుగుతునప్పుడు ఒక న్యాయమూర్తి ఓరల్‌గా కామెంట్ చేశాడు. నేను మాట్లాడుతున్నప్పుడు మా మిత్రులు రన్నింగ్ కామెంటరీ చేసినట్లుగానే ఆయన కూడా బెంచ్ మీద ఉండి ఒక కామెంట్ చేశాడు. ఆ కామెంట్‌లో ఏమన్నాడంటే, ★★ ''ఇది ఏ రాజకీయ నాయకుడి ఆరోపణ కాదు'' ''ప్రతిపక్షాల విమర్శలే కాదు'' '' మీడియా సృష్టి అంతకంటే కాదు'' సాక్షాత్తు రాష్ట్ర హైకోర్టు వ్యాఖ్య. "భూములన్నీ పరాధీనమవుతున్నాయి'' ప్రభుత్వమే పెద్ద ★★ వ్యవహరిస్తోంది. ప్రభుత్వం చేపట్టే భూ కేటాయింపులన్నింటినీ గమనిస్తున్నాం అంటూ ఉన్నత న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తెలంగాణా ప్రాంతంలో తెలంగాణేతర అధికారులను నియమించి రికార్డులను తారుమారు చేస్తున్నారని కూడా వ్యాఖ్యలు చేశారు. అధ్యక్షా, జడ్జిమెంట్ వచ్చిన తర్వాత, ★★ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కానీ, నేను ఒక విషయం మనవి చేస్తున్నాను. హైకోర్టుకు , చట్ట సభలకు ఎవరికి ఉండే పరిధి వారికి ఉంటుంది. మన దేశంలో గౌరవనీయమైన పదవిలో ఉన్న లోక్‌సభ స్పీకర్ సోమనాథ్ చటర్జీగారు, తేది 28.03.2008 మాగజైన్

* Expunged as ordered by the Chair.

ఫ్రంట్‌లైన్‌లోని కొన్ని extracts చదివి వినిపిస్తాను. వెంకటేష్ రామకృష్ణ అనే వ్యక్తి ఇంటర్వ్యూ చేసి, ఇంటర్వ్యూ extracts వ్రాశారు. అందులో కొన్ని అంశాలను తమరికి వినిపిస్తున్నాను.

Don't you think that the elected representatives are also responsible for this situation?

See, it has become very fashionable to abuse the Legislature. Out of 545 Members, some 50 have some question marks over their character and credibility. But, when you talk about them, you say even the remaining 499 Members are bad. The majority of the media are more interested in covering disruptions, commotions, and phrases. Do the Newspapers and Television channels cover serious discussions, debates, and interventions seriously? In my view, most of the media have no space for serious issues concerning the people. ఇది నా మాట కాదు. సోమనాథ్‌చటర్జీ గారి ఇంటర్వ్యూలో ఇచ్చిన మాట.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కొణిజేటి రోశయ్యః పుస్తకం బాగుందంటావా? దీనిలోని కంటెంట్ బాగుందంటావా?

Sir, I am raising the doubt, whether the Chief Justice has been recorded properly because sometimes there are lot of people mistake a judicial observation for a Judgment. When you make a Judgment, you have to give the reasons for that. But so many things are said without any rhyme or reason. One former Chief Justice has said that for 30 years, the Legislature in India has not done anything good.

Sir, the executive has its own obligations. I am not going to exercise Judicial Authority. Can the Legislature take upon itself the role of appointing Judges on the grounds that the Judiciary is not functioning effectively? Is there any substitute for the Lok Sabha, which is rightly called the House of the people? There is this oft repeated opinion that the Judiciary has been compelled to take an activist role because the other wings of the democracy are not functioning. Now, if I turn this argument a little bit, can I say that since the Judiciary has 3 crore pending cases, the Legislature shall intervene to dispose of them. Why are you looking into only one aspect of non functioning? How many Orders are passed by the State or Central Governments every day, and how many are squashed? The Supreme Court has changed its own decisions so many times. What does it mean? It means that the people are prone to making errors whatever position you hold? My only contention is that nobody should assume that he is infalliable. You respect each other and allow each institution to carry out its tasks. This assumption of infallibility is not good for a democratic country. If Legislature is not doing its job, the people will kick us out. India has shown the people's alertness to protect democracy in a magnificient manner. The Governments have been changed so many times by the people exercising the democratic option.

రా.8.40

సార్, నేను దీన్ని వినిపించడంలోని సారాంశం పెద్దలందరికీ తెలియదని కాదు, చాలా మంది అడ్వకేట్స్ ఉన్నారు. వారు బహుశా ఇలాంటి ఇంటర్వ్యూస్ కాని, జడ్జిమెంట్స్ కాని చూసే ఉంటారు. అనుభవం లేదని కాదు. కాకపోతే ఇవ్వాళ ఒక న్యూస్‌పేపర్‌లో వస్తే, మార్నింగ్ మాట్లాడినటువంటి పెద్దలు దీన్ని చూపించి ఇలా హైకోర్టు అన్నది ★★ అని. దీంట్లో కూడా ఏముందో చూశారా అధ్యక్షా.....

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్ , పెద్దలు రోశయ్యగారు సోమనాథ చటర్జీగారి వ్యాఖ్యలు, వారు ఇచ్చిన ఇంటర్వ్యూ సారాంశం చెప్పారు. సందర్భం మనం ఇక్కడ ఒకసారి చూసుకుంటే, ఆంధ్ర జ్యోతిలో వచ్చిన ఒక ఆర్టికల్‌ను వారు రిఫర్ చేస్తూ, ఈనాడు హైకోర్టు జడ్జిగారు ఒక suo motu కేసులో ల్యాండ్ అలాంట్‌మెంట్స్ బై ది గవర్నమెంట్ గురించి....

శ్రీ కె. రోశయ్య : అది సుమోటో కేసు కాదు...

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : Yes, as per this statement I am talking. ఒక పౌరుడు లేఖ రూపంలో హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్లాడు. దాన్ని ఫిర్యాదుగా స్వీకరించిన హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసిందని చెప్పి పత్రికలో వచ్చింది.

శ్రీ కె. రోశయ్య : అది suo motu కేసు ఎట్లా అవుతుంది?

SRI T.DEVENDER GOUD: Yes, they have taken it as a petition. Itself as a petitionగా తీసుకున్నారు. దీనిపైన జడ్జిగారు కొన్ని కామెంట్స్ చేశారు. దాన్ని పత్రిక వారు ప్రచురించారు. అయితే ఈ జడ్జిగారి యొక్క కామెంట్స్‌ను మీరు అబ్జెక్టు చేస్తూ మీరు ఇప్పుడు ఈ ప్రకటన చేశారా? లెజిస్లేటర్స్ యొక్క లిమిటేషన్స్ ఏమిటి, అదే విధంగా జ్యుడీషియరీ యొక్క లిమిటేషన్స్ ఏమిటి అని చెప్పదలచుకున్నారా? కొద్దిగా ఎన్‌లైటన్ చేస్తే, what is the limitation of the Judiciary? మూడు లక్షల కేసులు మీ దగ్గర పెండింగులో ఉన్నాయి, మేమైనా ఇంటర్‌ఫియర్ అయితే బాగుంటుందా అని చెప్పిచెప్పి మీరు సోమనాథ్ చటర్జీ గారు ఇచ్చిన ఇంటర్వ్యూ అంశాలను చెప్పారు. వారు ఏదో సందర్భోచితంగా చెప్పి ఉండొచ్చు. ఆ విధంగా కామెంట్ చేయడం తప్పు అని మీరు చెప్పదలచుకున్నారా? దానికి రిలేటెడ్‌గా మీరు ఆ యొక్క ఆర్టికల్‌ను చదివి వినిపించారా? మాకు అర్థం కాక మిమ్మల్ని అడుగుతున్నాము రోశయ్యగారూ. You kindly elaborate me. మీరు దయచేసి హౌజ్‌కు ఎన్‌లైటన్ చేయండి. దానికి, దీనికి మీరు లింకప్ చేసి ఏదైనా చెపుతున్నారా? జడ్జిగారు చేసిన కామెంట్స్ తప్పు అని అంటున్నారా? ఇదే సమస్యపైన అపోజిషన్ పార్టీగా అనేక సందర్భాల్లో చెప్పాము. అయ్యా, ★★ అయి, భూముల్ని అలొకేట్ చేస్తోందని....

మిస్టర్ స్పీకర్ : ఎస్....మినిస్టర్‌గారూ....

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : జ్యుడీషియరీకి లెజిస్లేచర్‌కు మధ్యలో ఎవరి పవర్స్ ఎక్కడ ఉండాలి, ఎవరెవరు ఏయే లిమిటేషన్స్‌లో ఉండాలి అని చెప్పదలచుకుంటే, దానిపైన వాళ్లను మాట్లాడమనండి. మా అభిప్రాయం కూడా చెపుతాము. లేదూ, ఇందులో వచ్చిన ఆర్టికలే తప్పంటారా? దాని గురించి చెప్పమనండి. నాకు అభ్యంతరం లేదు. కాని సోమనాథ్‌గారు ఇచ్చిన ఇంటర్వ్యూకి , డైరక్టుగా ఇక్కడ చేసిన కామెంట్స్‌కు మీరు పోల్చి చెప్పేందుకు చేస్తున్న ప్రయత్నం ద్వారా ఏమి చెప్పదలచుకున్నారో ఎలాబరేటెడ్‌గా చెప్పితే అప్పుడు మనం మాట్లాడుకోవచ్చు అధ్యక్షా. హైకోర్టు ఎప్పుడూ కూడా చెప్పని మాటల్ని కూడా, ఇదే నవగ్రహాల కేసులో తప్పుగా ఇంటర్‌ప్రిటేషన్ ఇచ్చి మాకు హైకోర్టు మద్ధతు ఇచ్చిందని చంకలు కొట్టుకున్నారే ఇదే శాసనసభలో. ఈరోజు అదే హైకోర్టు వారు మీరు చేస్తున్న భూ కేటాయింపులన్నీ మేము చూస్తున్నాము, మీరు

ఇష్టానుసారంగా చేస్తున్నారు, మీ భూ కేటాయింపులు దుర్మార్గంగా ఉన్నాయిని బెంచ్ నుండి వచ్చిన కామెంట్స్‌ను పత్రిక వాళ్లు ప్రింట్ చేస్తే దాన్ని పట్టుకుని మీ లిమిటేషన్స్‌లో మీరు ఉండండి అని లెజిస్లేటర్స్‌గా మేము చెప్పదలచుకున్నాము అని సోమనాథ చటర్జీగారి ఆర్టికల్‌ను అడ్డం పెట్టుకుని ఈనాడు రోశయ్యగారు చెప్పదలచుకున్నారా? ఆ విషయాన్ని ముందు వారిని క్లారిఫై చేయమని చెపుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : పెద్దలు దేవేందర్ గౌడ్‌గారూ, నేను ఏ కాగితం అడ్డు పెట్టుకోక్కర్లేదు. ఎవర్నీ అడ్డం పెట్టుకోక్కర్లేదు. నేను ఈ దేశంలో .....

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మీరు చదివిన ఆర్టికల్‌కు రిలవెన్సీ ఏమిటి మరి?

శ్రీ కె. రోశయ్య : కాగితాలు పట్టుకొచ్చి, చూపిస్తే దాని అర్థం ఏమిటండీ? దేనికి చూపిస్తున్నారు?

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MR.SPEAKER: You just wanted to elaborate.

శ్రీ కె.రోశయ్య : దేవేందర్‌గౌడ్‌గారూ, మీరు గౌరవ ప్రదంగా టైమ్ అడిగితే నేను కూర్చొన్నాను. దయచేసి నా సమాధానానికి అడ్డు రాకండి. మీరు ప్రశ్నలు వేసినపుడు నేను జవాబు చెప్పాలా వద్దా?

MR.SPEAKER: After he completes. మీరు ఒకటి అడిగారు. వారిని చెప్పనీయండి. I will come to you.

(అంతరాయం)

`First let him complete. మీరు వారిని అడిగారు in what contest అనే మాట అన్నారు. He is referring to that now.

శ్రీ కె.రోశయ్య : సార్, నేను ఒక్కటే మాట అన్నది. సోమనాథ్ చటర్జీ గారు కేవలం కోర్టుల అబ్జర్వేషన్సే కాకుండా, మీడియా గురించి కూడా ఒక మాట అన్నారు. లేటస్టుగా 28, మార్చి అంటే ఈ రోజు తేదీతో వచ్చిన మ్యాగజిన్ అది. అంటే, ఈవేళ ఇక్కడ జరిగిన చర్చలు గాని మరొకటి గాని వారికి చెప్పి, మీరు రియాక్ట్ కండి అని చెప్పింది కాదు, వారిని ఎప్పుడో ఇంటర్వ్యూ చేశారు, అది ఇవ్వాళ పుస్తకంలో ప్రింటు అయింది. దీంట్లో రెండు యాస్పెక్ట్స్ ఉన్నాయి అధ్యక్షా. కోర్టులు ఎట్లా ఫంక్షన్ చేస్తున్నాయి అనే మాట చెప్పారు. రెండవది, మీడియా ఎట్లా పని చేస్తున్నదని. నేను మొట్ట మొదట్లో చెప్పాను గౌడ్‌గారు. ఏమన్నాను? చట్ట సభకి, జ్యుడీషియరీకి వివాదం తెచ్చి, వివాదస్పదుడిని కావాలనే కోరిక లేదు. కాని కోర్టు జడ్జిమెంట్‌లో కాకుండా, ఒక మాట అన్నారు. అది కూడా ఎప్పటి కేసు? 2005 లో ఇదే దినపత్రికలో 29-6-2005వ తేదీన ప్రచురించిన ఒక క్లిప్పింగు ఏమి చెపుతున్నదంటే, దాంట్లో చాలా వివరాలున్నాయి. 25 ఏళ్ల క్రితం మొదలు పెట్టారు, ఒకాయన ఎక్కడో ఉద్యోగస్తుడిగా ఉండి ప్రస్తుతం ఢిల్లీలో, ఇదెప్పటి సంగతి సార్, 29-6-2005నాడు వ్రాసింది, ఉన్న అధికారి సబ్ కలెక్టరుగా ఉన్నపపుడు అంటే దాదాపు 25 ఏళ్ల క్రితం జారీ అయిన ఒక పట్టాను ఆధారంగా చూపారు, కాని ఇలాంటి పట్టా ఉన్నట్లు ప్రభుత్వ రికార్డుల్లో లేదు, ఇలాంటి కేసులు భారీ సంఖ్యలో ఉన్నాయని ప్రభుత్వం గుర్తించింది, సార్ ప్రభుత్వం అంటే, మీరు గవర్నమెంట్‌లో ఉన్నా,

మేము గవర్నమెంట్‌లో ఉన్నా, government is government. సార్, ఇవ్వాళ ఈ జడ్జిమెంట్‌లో సర్కారు అని అన్నారు. అంటే నేటి సర్కారు అని గాని, నిన్నటి సర్కారు అని గాని, మొన్నటి సర్కారు అని గాని అనలేదు పాపం. కాని, ఇది 2005లో రిపోర్టు అయిన కేసు. 25 ఏళ్ల నుండి ఉన్న కథ అని ఆంధ్రజ్యోతిలో వ్రాశారు. మేము వచ్చిన తర్వాత పర్ష్యూ చేస్తున్నట్లుగా కూడా వ్రాశారు. అయితే కింద ఉండే ఆఫీసర్లు ఎప్పుడో 25 ఏళ్ల నాడు అంటే బహుశా రాజశేఖర్‌రెడ్డిగారు అప్పుడే లెజిస్లేటర్ అయి ఉంటాడు......

శ్రీ కె. అచ్చన్నాయుడు : మీరు .....

శ్రీ కె. రోశయ్య : నేనా? నేను ఊర్లో కూర్చొని చిల్లర కొట్టు చేసుకుంటున్నాను.

(సభలో నవ్వులు)

సార్, 25 ఏళ్ల నాడు జరిగిన కేసు అని చెప్పి , విజయవాడ రహదారి వెంట ఎకరం ధర 5 కోట్ల రూ.లు ఉంది. కాని బడా వ్యాపారులు కొందరు కొన్నేళ్ల కిందట, అధ్యక్షా, తమరు కూడా సావధానంగా వినమని మనవి చేస్తున్నాను, కేవలం కొన్ని వేల రూపాయలకు కొన్నట్లుగా తామే రికార్డులు సృష్టించుకుని ఈ భూముల్ని ఆక్రమించినట్లుగా అధికారులు గుర్తించారు. అధ్యక్షా, 2005లో ఆంధ్రజ్యోతిలో వచ్చిన రిపోర్టు కంటెంటు ఇది. సరే ఆనాడు ఎవరు ఉన్నారు ఏమిటి అనేది వేరే విషయం.

రా . 8 . 50

నేరుగా ఈ గవర్నమెంట్‌కు , అంటే ఈ రోజు అధికారంలో ఉన్న ప్రభుత్వానికి అంటగట్టి, ఈ కాగితం తెచ్చి రాజశేఖర రెడ్డిగారి ముఖానికి అంటించి వ్యవహారం చేస్తారా ? బాధ్యత కలిగనవారు చదవాలా వద్దా ? పైపెచ్చు దీనిపై ఎడ్జర్నమెంట్ మోషన్ ఇస్తారా ? ఎప్పుడు జరిగిందో, ఏమి జరిగిందో తెలుసుకుని ఫైనల్‌గా , రాజశేఖర రెడ్డిగారు గానీ, వారి ప్రభుత్వంలో ఉన్న నాలాంటివాళ్లం గానీ దోషులమనిగానీ , అంతకుముందు ఉన్న ఇంకెవరన్నాగానీ దోషులని తేలిన తరువాత మీరు తీసుకువచ్చే కాగితం అక్కరలేదు . మీరు ఎలిగేషన్ చేయవచ్చు . చార్జ్ చేయవచ్చు .

( అంతరాయం )

జవాబు చెప్పాల్సిన చోట అన్నింటికీ చెబుతాను . జవాబు చెప్పాల్సిన అవసరం లేని రన్నింగ్ కామెంటరీ ఉంటే ఇగ్నోర్ చేస్తాను . వీటికి నేను మనవిచేసేది ఒకటే . ఒక కామెంట్ వస్తే దానిని , అప్రాప్రియేషన్ బిల్ మీద ఎవరికి తోచింది వారు మాట్లాడారు.. నేను స్థూలంగా, ప్రతి మాటకు మాట కాదు . నేను స్థూలంగా చర్చకు వచ్చిన విషయాల గురించి ప్రస్తావించి నాకు తెలిసిన మేరకు , మాకు వచ్చింది మీకు సంతృప్తి ఉన్నా లేకపోయినా , మీకు సంతృప్తి ఉండదని నాకు తెలుసు . నా సమాధానం చెబుతాను . మీరు ఇది మాట్లాడకూడదు, అది మాట్లాడకూడదు, మేము ఎత్తినదానికే జవాబు చెప్పాలంటే, ఏమి న్యాయం కేశవ్‌గారూ, మీరు ఎన్ని మాట్లాడారు ? కనుక ............

( అంతరాయం )

ఫరవాలేదు . కాగితాలు ఉన్నాయి . కొంచెం వయస్సు పెద్దదయింది కాబట్టి కాగితాలు వెతుక్కోవడంలో మీ అంత చురుకుతనం లేదు .

( అంతరాయం )

అచ్చన్నాయుడు మాట్లాడకుండా ఉంటే అందరికీ అవకాశం వస్తుంది . అధ్యక్షా, చాలా మాట్లాడారు . మిత్రులు మాట్లాడిన దాంట్లో విద్య కనపడకుండా పోయిందని ................

MR SPEAKER: Now, he has raised very important point. He has referred to the Judgment and observations of the Court, which has come out in the News paper and then, subsequently, he has also mentioned radio interview with the Hon'ble Speaker of Lok Sabha and the Hon'ble Speaker's concern on various issues. One is the Legislative functioning and the other is Parliamentary functioning. In Parliamentary functioning, the Hon'ble Speaker mentioned that there could be 10% of the Parliamentarians who are not performing, but the blame is on the entire Parliament, which is unfortunate. Then, he spoke about very important discussions which happen in the House, unfortunately they go un-reported. These are the concerns. Then, of course, he spoke about Judicial and Legislative function. Yes, both are definitely independent and both are well within their jurisdiction. If somebody feels that, legislature is not functioning to its expectation, there could be feeling that even Judiciary also may not, because with the number of cases coming up. These are the observations which have come-up. His reference is not of today, it is 25 years back. Today, you are trying to wreck it up. So this is not the way that is what his intention was. Let us not get into that. That is not the intention of Minister garu. Now, we will leave it here. He has read out the Newspaper and read out the magazine and then, he tried to interpret it...

-INTERRUPTIONS-

SRI P. KESHAV: Sir, then, let them go on record.

మిస్టర్ స్పీకర్ ః అందుకే నేను క్లారిఫై చేస్తున్నాను . Will you please sit down. That is enough now. The Hon'ble Minister's intention is very clear. Why do you want to complicate the issue?

( అంతరాయం )

శ్రీ కె . రోశయ్య ః రికార్డులలోకి వెళదామా ? నా ఛాయిస్ నాకు ఉంటుంది .

( అంతరాయం )

అధ్యక్షా, వారు మొత్తం మూడున్నర గంటలు పైన మాట్లాడారు . మొదటి పది నిముషాలలో ఇది పట్టుకుని వచ్చి చూపించి చదివితే ఏమి ఇంప్రెషన్ వెళుతుంది ? మీరు నేను కాకుండా ఎవరన్నా సరే, ఏ శాసనసభ్యుడినయినా ప్రశ్నించి దీని అర్థం ఏమిటంటే, ★★ అని చదివి వినిపించితే ఏమి మెసేజ్ పంపుతున్నారు ? అందుకనే దాని పూర్వాపరాలు చెప్పి, అదే ఆంధ్రజ్యోతిలో ఏ స్టోరీనయితే బేస్ చేసుకుని చెప్పారో అది స్యూమోటో అని పెద్దలు దేవేందర్ గౌడ్‌గారు అన్నారు . పిటీషన్ స్యుమోటో అంటారని నాకు తెలియదు . అయినా మీరు చెప్పినమాటను నేను డిస్‌ప్యూట్ చేయడంలేదు . I take it as right thing. ఆయన అన్న మాట కూడా జడ్జిమెంట్‌లో పార్ట్ కాదు . కాకుండా ఉన్నదానిని ఇట్లా రిపోర్టు చేశారు . ఆ రిపోర్టును ఈ శాసనసభలోకి పట్టుకుని వచ్చి, ఈ శాసనసభలో ఇంప్రెషన్ కలిగించడానికి, ★★ అనే అభిప్రాయం కలిగించడానికి చేసిన

ప్రయత్నానికి నేను సమాధానం చెబుతున్నాను . అంతేకానీ, మరల యాస్పిరేషన్ కాని, మరల ఏమన్నా అన్నానా ? గవర్నమెంట్ కాదు, కేశవ్‌గారు ★★ అని నేను ఏమన్నా అన్నానా ?

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR SPEAKER: One Minute. Will you please sit down? All of you, please sit down

శ్రీ కె . రోశయ్య ః అచ్చన్నాయుడుగారూ, మీ అన్నయ్యకు వచ్చిన గుణాలు కొన్నయినా తెప్పించుకో . ఏమి పద్ధతయ్యా ఇది ? ప్రతిమాటకు రన్నింగ్ కామెంటరీ చేస్తావు .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః దేవేందర్ గౌడ్‌గారూ, you wanted clarification on the matter which you have mentioned. మినిస్టరుగారు ఏదయితే మ్యాగజైన్ కోట్‌చేశారో, మీ అప్రహెన్షన్ ఏముందంటే, Is there anyÿ aspersions being caused or a judgment which has been delivered?

మినిస్టరుగారు ఏదన్నా అభిప్రాయం వ్యక్తంచేసే విధంగా వున్నారా అనేది మీ కంటెన్షన్ . The Minister while replying made it very clear that He is not casting aspersions on any one. సోమనాథ్ చటర్జీగారు ఇచ్చిన ఆ ఇంటర్వ్యూని he has only read out the interview which is broad based. వారే మాట్లాడేప్పుడు చెప్పారు. వారు చెప్పదలచుకున్న ఉద్దేశ్యం ఏమిటి అనేది ultimately, he is the Minister, who is replying. వారే చెబుతున్నారు . Let him complete.
దేవేందర్ గౌడ్‌గారూ, మీకు అనుమానం ఉంది . నేను చెప్పడం కాదు . మీరు వినండి . నేను చెప్పడం కాదు . మీరు అడిగారు .

రా. 9.00

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

MR SPEAKER: What I am saying is, you had a doubt... Will you please listen to me? You had a doubt, which the Minister is repliying మినిస్టర్ గారు రిప్లయ్ చేస్తున్నారు. మీ అంశాన్ని నేను చెప్పడం కాదు, మీరు కూడా ఒక అంశాన్ని అడిగారు, దాని పైన మినిస్టర్ గారు రిప్లయ్ చేస్తున్నారు. Let him reply.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

శ్రీ కె.రోశయ్య ః సర్, నేను ఇంకొక మాట కూడా చెబుతున్నాను. నేను ఎవరి మీదా యాస్పర్షన్స్ చేయడానికి కాదు. వారు ఒక దినపత్రిక తీసుకొచ్చి ఒక రాంగ్ ఇంప్రెషన్ క్రియేట్ చేయడానికి ప్రయత్నం చేస్తే, దాని ఆధారంగా అట్లా రిపోర్టింగ్ కాని, అటువంటి మాటలు కాని సబబు అయినది కాదని నా మాటగా కాకుండా లోక్‌సభ స్పీకర్ ఇచ్చిన ఇంటర్వ్యూను పోల్చి చెప్పాను. అంతే కాని, ఎవరినీ ఉద్దేశించి అనలేదు. వారికి బహుశా మిగతా విషయాల జోలికి వెళ్లడం ఇష్టం లేదేమో నాకు తెలియదు. వారు అనేకమైన విషయాలను గురించి మాట్లాడారు. వాటికి జవాబు చెప్పాలా అక్కరలేదా ?

( తెలుగుదేశం సభ్యులచే తిరిగి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః మీరు ఏమి మాట్లాడుతున్నారు ? దేవేందర్ గౌడ్ గారూ, he is clarifying on it. He is clarifying the issue... What is this? Where is the question of being unfair. You have raised a matter. If you are not serious.... Yes Minister garu... I mean, you cannot put words in somebody's mouth. What is this?

( తిరిగి అంతరాయం )

వారు మాట్లాడారు. He is the man who has to clarify. You wanted him to clarify. He is clarifying.

శ్రీ కె.రోశయ్య ః విద్య విషయంలో మేము ఏమి చేశామనే ఒక మాట నేను క్లుప్తముగా వివరించడానికి ప్రయత్నం చేస్తాను. కొంతమంది గౌరవ సభ్యులు విద్యా రంగం సర్వనాశనం అయిపోయింది, వైద్య రంగం ముక్కలు చెక్కలైపోయి దిక్కు మాలిన పరిస్థితుల్లోకి వెళ్లిపోయిందని అన్నారు. ఏవేవో చెప్పారు. 2015 నాటికి నూరు శాతం అక్షరాస్యత సాధించాలని ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో వున్నది. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని 10వ తరగతి వరకూ అమలు చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వం 10వ తరగతి వరకూ 100 శాతం ఎన్‌రోల్‌మెంట్ సాధించడం కోసం అన్ని పాఠశాలలకు భవనాలు, అదనపు తరగతి గదులను నిర్మించి, టీచర్ల నియామకం వంటి మౌలిక సదుపాయాలను కల్పించి, ఉన్నత పాఠశాలలను అభివృద్ధి చేస్తాము. 10 వ తరగతి పరీక్షా కేంద్రాలలో అవసరమైన ఫర్నిచర్‌ను ఏర్పాటు చేయడం కోసం రు.50 కోట్లు కేటాయించాము. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన .......

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

MR SPEAKER: Minister garu, one minute. One Minute Please. Minister garu, one Minute. Yes, please sit down, Devender Goud garu, please sit down now, you see I am not taking cognizance ... I want to set the records straight. Will you please sit down for a minute. You see, first let me get the House in order. నేను మాట్లాడేటపుడు వినండి. ..please sit down ...... ఒక్క నిమిషం నాకు క్లారిఫికేషన్ ఇవ్వడానికి అవకాశం ఇవ్వడం లేదని మీరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేను ఇవ్వను అని చెప్పాను. దాని మీద మీరు రకరకాలైన కామెంట్స్ చేస్తున్నారు. which I have ignored. But, will you please listen? You have raised a very sensitive and delicate matter. Both the sides have raised a very sensitive matter. You please listen to me A very sensitive matter had been raised. You see. Please sit down. Now the question here is ... (interruption from D Members). Atachannaidu garu, please sit down. A matter of very serious concern had been raised in this House, whether from the Hon'ble Finance Minister or subsequently by the Deputy Leader here. While speaking on some observations reported in the Newspaper, and matter related to the interview, I mean by the Hon'ble Speaker. దానిపైన దేవేందర్ గౌడ్ గారు you wanted a clarification, నేను చెప్పాను కూడా. చెప్పినపుడు మినిస్టర్ గారు మాట్లాడుతూ వారు చెప్పారు. Now the issue here is, a matter is of very sensitive concern has been raised in this House. The question here was if the Hon'ble Minister while replying has said, there is no question of casting aspersions అని అన్నపుడు any reasonably experienced person will leave the matter there. We cannot convert such kind of issue into a debate. That is what my intention was. Subsequently, ఆ తరువాత సబ్‌సీక్వెంట్‌గా మీరు ఎన్నో మాటలు చెబుతూ పోయారు. Then why did I keep quiet? మీరు మైకు కావాలి, కావాలి అన్నారు. మైకు రాకుంటే అనేక మాటలు అనేసారు. kindly listen to me, but the matter is, as a responsible person sitting in this Chair, it is my responsibility when the Hon'ble Minister had said "my intention is not that", we have to leave it there. .ఆ ఇస్యూ

కాక  if there was any other issue, you can raise.  ఒకసారి కాదు, 10 సార్లు అడగండి. but you told, “you are not fit”.  Especially the people who are sitting in the first bench, we have to control our emotions, I am telling everyone.  A matter cannot be interpreted.

.

SRI G. KISHAN REDDY: He is withdrawing it Sir.

మిస్టర్ స్పీకర్ :  ఎవరు అనుకున్న పద్ధతులలో వారు ఇంటర్‌ప్రెట్ చేయడం మంచిది కాదు. ఏ వ్యక్తి అయితే ఆ మాట అన్నారో, it is right for him to say that and when the Hon’ble Minister replied that it is no way in that because, there is no question of casting any aspersions.  We have to leave it there.  దాని సబ్‌సీక్వెంట్‌గా మీరు మిగతా ఇష్యూస్ ఏవైతే వున్నాయో, అవి మీరు ఏదంటే అది మాట్లాడండి. That is a different thing. But on this particular issue, I wanted the House to go on record.  The House has to be very clear on this matter which the Hon’ble Minister said.  If the record is set straight....Now, there is no need to further elaborate on that.

(interruption)

I have been trying to put this point forward.  What is that you commented? Each one of you? I do not want to mention that.  Don’t you think, as a responsible person sitting in this Chair, is it not my duty to see that the such things do not come-up.  So this House has definitely a responsibility and the persons at the helm of it are more responsible to ensure that it functions in its limit as enshrined and as laid in the Constitution that is, what I am trying to say.

దానిని మనం అటూ, ఇటూ ట్విస్ట్ చేసి, మీరు ఆరోపణ వారిపైన చేస్తారు, వారు మీ పైన చేస్తారు. కాబట్టి మీరు వేరే ఇష్యూస్ మీద అడగండి    That is a different issue మీరు బయటకు పోతానంటే కూర్చోమని చెప్పాను.  Now please leave the matter here. I just wanted to clarify. That’s my intention.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :  సర్, వాళ్లు మమ్మల్ని మైకులో తిడతారు.  వారు చెప్పేది రికార్డులోకి వెళుతుంది, మేము చెప్పేది రికార్డులోకి పోదు.

MR SPEKER: Will you please go back to your seats?  Since he has said that matter that is closed. Anything you want to say? Please speak.

రా.9.10

శ్రీ టి. దేవేందర్ గౌడ్:  అధ్యక్షా, మేము చాలా బాధతో ఉన్నాము.  మా బాధను ఎక్స్‌ప్రెస్ చేస్తున్నాము. మేము ఎలిగేషన్ చేయడానికిగాని లేక రోశయ్యగారిని తిట్టడానికి మైక్ అడగలేదు.  బేసికల్లీ ఒక ముఖ్యమైన పాయింట్.  ఒక చిన్న పిల్లవాడు, ఈ రోజు వచ్చిన లెజిస్లేటర్ మెంబర్ కాకుండా సీనియర్‌మోస్ట్ లెజిస్లేటర్, మినిస్టర్, ప్రధానమయిన అంశాన్ని హౌజ్‌లో  సఫీషియంట్ టైమ్ తీసుకొని చదివి రెండు ఇన్‌స్టిట్యూషన్స్ మీద కామెంట్ చేశారు.  దాని మీద కొంత క్లారిఫికేషన్ అడిగాను.  ఆయన చెప్పిన క్లారిఫికేషన్ మీరు కన్‌వర్ట్ చేసి నాకు ఎక్స్‌ప్లనేషన్ చెబుతున్నారుతప్ప దాని మీద మేము ఏమీ బాధ పడుతున్నామో, ఒక  నిమిషం క్లారిఫికేషన్ ఇవ్వాలన్నా, మీరు ఇవ్వకపోవడం కొంత బాధ అవుతుంది.  ఇది అందరి హౌజ్.  కనీసం అపోజిషన్ పార్టీ  ఇంత అడుగుతుందని  చెప్పి  అయినా ఇవ్వవచ్చును కదా?

( అంతరాయం )

MR.SPEAKER: Why do you have it all the time twisted? అప్పటి నుండి మీకు ఎంతో చెప్పాను. నేను చెప్పింది ఈ ప్రత్యేకమైన అంశం మీద, ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ. మీరు అడిగారు తప్పు లేదు. వారు చెప్పారు. The matter was closed there. That is my intention.

( అంతరాయం )

Enough is enough. Please sit down.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: మీరు ఒకవేళ ఆ పేపర్ చదువుతూ, ఆర్టికల్ చదువుతున్న సందర్భంలో ఆయనను ఆపి ఉంటే మిమ్ములను అప్రోచ్ చేసేవాడిని. ఆయన ఆర్టికల్ మొత్తం చదివారు. రిలవెన్స్ ఏమని పేపర్లో జడ్జ్ కామెంట్స్ పత్రికలో వ్రాసిన కామెంట్స్ రెండు విషయాలు, రెండు ఇన్‌స్టిట్యూషన్స్ మీద ఆయనను తప్పు పట్టే ప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నం ఏ సందర్భంలో చేశారని అడగడానికి నా ప్రయత్నం నేను చేశాను. ఆయన ఉద్రిక్తంగా అన్నారా, పొరపాటున అన్నారా? ★★చెప్పే మాట పాసాన్ చేశారు. రికార్డ్ నుండి తొలగించండి.

( అంతరాయం )

MR.SPEAKER: You are totally deviating. These matters should not go on record. Now that is enough. నేను అందుకే చెప్పాను. ఇప్పుడు మీరు వారు కలిసి...I want to set it straight. He has made it very clear. Please sit down. Let the Hon'ble Minister clarify.

డా. కె. రోశయ్య ★★ అంటే నేను ఆ విషయం చదివి వినిపించాను. ప్రభుత్వం చూసుకుంటోంది. ★★ అంటే అఫీషియల్‌గా ప్రభుత్వం చూసుకుంటుందని అన్నాను. పొరపాటున జడ్జ్‌ని అనే చౌకబారు మనిషిని నేను కాను. ఒకవేళ మీకు అలా వినిపించి ఉంటే, నన్ను క్షమించండి, వినికి డి లోపంతప్ప నేను అనలేదు. నేను అన్నది, ★★అంటే దాని విషయం ప్రభుత్వం చూసుకుంటుందిఅని అన్నాను. నేను ఛెయిర్‌ని ఎప్పుడూ ఏమీ అనలేదు. ఎవరి మీ ద కూడ పిటీషన్ పెట్టేవాడిని కాదు. ముద్దాయిగా వెళ్లలేదు. పిటీషనర్‌గా కేసు వేసి వెళ్లలేదు. పిటీషనర్‌కి నాకు సంబంధం లేదు. నేను ఒక్కటే, మీడియా ప్రెస్ కటింగ్స్ తీసుకువచ్చి చూపించారు. కాబట్టి అలా చెప్పాను. నా భావన అదే, ఇంకేమి కాదు.

( అంతతరాయం )

MR.SPEAKER: This is what you wanted to convey. This is what I wanted to listen. This is what I wanted to set the record straight. వారు చెప్పారు. మీరుచెప్పిన తరువాత వారు చెప్పారు.

డా. కె. రోశయ్య: కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో సక్సెస్ పథకం అమలుచేయాలని నిర్ణయించాము. ఈ పథకం కోసం 2008-09 బడ్జట్‌లో రు.1,00 కోటి కేటాయించాము. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ....

MR.SPEAKER: Kishan Reddu Garu, you are a witness today to what are the comments they made. In the larger interest of the House I am ignoring them. Otherwise, the Chair is so competent and powerful to take action and the action taken today would have been a landmark.

(INTERRUTPIONS)

If you have regrets, you would have withdrawn them. Unfortunately, you have not done it.

డా. కె. రోశయ్యః రెసిడెన్షియల్ స్కూల్స్‌లో మౌలిక సదుపాయాలు లేవని అందరూ మాట్లాడుతున్నారు. లేకపోవడం ఈ మూడు సంవత్సరాలలో రాలేదు.

(శ్రీ టి. దేవేందర్‌గౌడ్ నాకు దమ్ము ఉంటే నేనుమళ్లీ వస్తాను. ఏమి దబాయిస్తున్నావ్అని మైక్ లేకుండా మాట్లాడసాగారు )

MR.SPEAKER: I don't want to stoop to those levels.

( ఈ సందర్భంలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల నుండి కొంత మంది సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి మాట్లాడసాగారు )

MR.SPEAKER: Minister Garu, you leave it here.

డా. కె. రోశయ్యః ఏమయినా, ఎప్పుడయినా చూడండి, చట్ట సభలో ఉద్రిక్త వాతావరణం చేయవచ్చు కానీ, దానిని ఒక పాయింట్ దగ్గర సర్దుకోవాలి. దేవేందర్‌గౌడ్ గారు ఏమి మట్లాడారు? సభాపతిఅనే గౌరవం లేకుండా నోటికి వచ్చిన మాటలు మాట్లాడారు కదండీ. అవన్నీ విని వారు కాబట్టి భరించారు, కానీ ఇంకొకరయితే భరించేవారు కాదు. దయచేసి....

(శ్రీ ఇ. దయాకరరావు నుండి అంతరాయం )

దయాకరరావు, నిన్ను శాసనసభలో భరించగలగడం వారికే కాదు, అందరికీ మామూలు కాదు.

( మళ్లీ శ్రీ ఇ. దయాకరరావు నుండి అంతరాయం )

మామూలుగా మన ఇద్దరం తోక పెంచుకుందాము, ఎవరిది ఎక్కువ ఉంటుందో, నిన్ను భరించడమా? నేను ఉండవలసిన మోతాదులో ఉన్నాను. ఏమీ ప్రమాదం లేదు. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో మౌలిక సదుపాయాలు ఏమీ లేవు. ఆచరణలో చేశారు. ఈ నాలుగు సంవత్సరాల నుండి ఉన్న సదుపాయాలు పోయాయా? అంతకుముందు నుండి పోయాయా ఒక్కసారి ఆలోచించాలని కోరుతున్నాను. ఈ స్కూల్స్ ఎన్ని సంవత్సరాల నుండి ఉన్నాయి. సరిగ్గా హాస్టల్స్ లేవు. అంగీకరిస్తాను. మెరుగుపరచవలసిన అవసరం ఈ రోజే కాదు. చాలా రోజుల నుండి ఉంది. గతంలో మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడు సవ్యంగా సర్టిఫికేట్ ఇవ్వడానికి లేదు. హాస్టల్స్ లో టాయిలెట్స్ తక్కువగా ఉన్నాయి. ఇదివరలో టాయిలెట్స్ ఎక్కువగా ఉంటే, నలుగురికి ఒక టాయిలెట్ ఉంటే, మేము వచ్చిన తరువాత పడగొట్టి అలా దుర్మార్గం చేస్తే వారు నిందించవచ్చు. మేము ఈ రోజు రు.400 కోట్లు ఖర్చు పెట్టి ఆరు నెలల్లో ఇవన్నీ పూర్తి చేయాలి కాబట్టి ఆడపిల్లలు త్రాగడానికి నీరు ఉండాలి. టాయిలెట్స్ కట్టిన తరువాత సరిపోదు, అందులో రన్నింగ్ వాటర్ ఉండాలి. మంచినీరు ఉండాలి, మౌలిక సదుపాయాల కోసం రు.400 కోట్లు ఈ సంవత్సరం కేటాయించాము, 5,000 ఉన్నత పాఠశాలలో

కంప్యూటర్స్ ఏర్పాటు చేయడం కోసం రు.60 కోట్లు కేటాయించాము. రాజమండ్రి, నిజామాబాద్, కడప, నల్గొండలలో నాలుగు కొత్త విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేశాము. నాకు తెలిసినంతవరకూ, ఒక్కొక్క పరిపాలనా కాలంలో ఒకరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒకటి లేక రెండు విశ్వవిద్యాలయాలు వచ్చాయేమో, నాకు తెలియదు, డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ప్రజల అవసరాలు దృష్టిలో పెట్టుకొని జిల్లాకు ఒక యూనివర్సిటి చొప్పున నాలుగు విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, హార్టీ కల్చర్‌కి ఒక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఇదివరకు ఎవరికీ ఆలోచన రాలేదు. ఎంత సేపూ అగ్రికల్చర్‌లో భాగంగా చూశారు. కాబట్టి ఒక ప్రత్యేకమైన హార్టీ కల్చర్‌కి ఒక యూనివర్సిటి , వెటర్నరీకి పెట్టాలని ముఖ్యంగా ఇంప్రూవ్ అవుతుందని చేశారు. రైతుకు వచ్చిన ఆదాయం కేవలం పంట మీద రావడం లేదు. కొన్ని సందర్భాల్లో పంట మీద పెట్టిన పెట్టుబడి కూడా రాకుండా ఇబ్బంది పడుతున్నారు. అలైడ్ వృత్తులలో కొంత ఆదాయం వస్తోంది. కాబట్టి వాటన్నింటికి కలిపి ఎక్కువ ఖర్చు పెట్టాలని అనుకొన్నాము.
రా.9.20

శ్రీకాకుళం, మహబూబ్‌నగర్ మరియు కర్నూలు జిల్లాలలో మూడు వెటర్నరీ విశ్వవిద్యాలయలను 2008-09లో ఏర్పాటు చేయటానికి నిర్ణయం తీసుకున్నాం . అట్లాగే దశలవారీగా ప్రతి జిల్లాలో ఒక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. విజయనగరం,పులివెందుల,కొండగట్టు, కరీంనగర్ జిల్లాలలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేయబోతున్నాము. రాబోయే విద్యాసంవత్సరంలో మెదక్‌లోని ఐఐటిలో తరగతులు ప్రారంభించబోతున్నాము. మిగిలిన రెండు ఐఐటిలకు కొంత టైం తీసుకొని ప్రారంభించటం జరుగుతుంది. 21 అంశాల్లో ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ గ్రాడ్యుయేట్ కోర్సులను ఏర్పాటు చేయబోతున్నాము.విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మూడు విశ్వ విద్యాలయాలలో ఫినిషింగ్ స్కూల్స్ ప్రారంభించబోతున్నాము. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం,వరంగల్ మరియు ఆదిలాబాదు జిల్లాలలోని గిరిజన ప్రాంతాలలో ఐదు కొత్త డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయబోతున్నాము. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయబోతున్నాము. ట్రిపుల్ ఐటిలు మూడింటిని రు.3600 కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేయటానికి నిర్ణయం తీసుకొని, వాటికి స్థలాలు కూడా సేకరించి ఫౌండేషన్ కూడా వేయటం జరిగింది. పనులు వేగంగా చేస్తాము.

సార్, మొత్తం as a whole on education చూసినట్లయితే 2000-01లో రు.3799కోట్లు, 2001-02లో రు. 3909 కోట్లు, 2002-03లో రు.3935 కోట్లు, 2003-04లో రు.4485 కోట్లు, 2004-05లో రు.4503 కోట్లు, 2005-06లో రు.5199 కోట్లు, 2006-07లో రు.5985 కోట్లు, 2007-08లోరివైజ్డ్ ఎస్టిమేట్స్ ప్రకారం రు. 8047 కోట్లు, 2008-09లో రు.10,686 కోట్లు బడ్జెట్‌లో కేటాయించామని మనవి చేస్తున్నాను. కనుక విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాము తప్ప విస్మరించలేదని తెలియజేస్తున్నాను. సర్, 11వ పంచవర్ష ప్రణాళికలో విద్య, వైద్య రంగాలకు కేంద్రం ఎక్కువ స్ట్రెస్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాలను కూడా ఆ రంగాలకు ఎక్కువ మొత్తాలను కేటాయించాలని కోరుతున్నది. దానిని మనసులో పెట్టుకొని విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత నిస్తున్నాము. మిత్రులు కేశవ్‌గారు వైద్య రంగానికి సంబంధించి డాక్టర్లే లేరని రోశయ్యగారు వాపోయారని అన్నారు. నిజమే. ఉన్నపరిస్థితిని చెప్పాను గాని అసలు డాక్టర్లు, నర్సులు లేకున్నా ఉన్నారని చెప్పి ఆత్మద్రోహం చేసుకోవటం కాని, మిమ్మల్ని వంచించేందుకు కాని ప్రయత్నం చేయలేదు. ఉన్న ఫ్యాక్ట్ చెప్పాను. ఇవ్వాళ అకడమిక్ లైన్‌లో డెఫిసియన్సీ వుందని మీ అందరికీ తెలుసు. జనార్థన రెడ్డి గారు డాక్టర్ కాబట్టి ఆయనకు అన్ని విషయాలూ తెలుసు. ఇవ్వాళ పబ్లిక్, ప్రైవేట్ సెక్టార్‌లో అనేక కాలేజీలున్నాయి.

కాని అకడమిక్ లైన్‌లో సరియైన క్వాలిటీ డాక్టర్లు దొరకడంలేదు. కాళ్లూ చేతులూ పట్టుకొని బ్రతిమిలాడినా ఎవ్వరూ రావటం లేదు. విపరీతమైన కాంపిటీషన్ వున్నది. పైగా ఇవ్వాళ అనేక సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్స్ కాని, కాలేజీలు కాని వచ్చాయి. వాళ్లు లక్షా, లక్షన్నర, రెండు లక్షలు ఇస్తామని చెపుతున్నప్పుడు మనం ఇచ్చే రు.30, 40 వేలకు ఎవ్వరూ రావటం లేదు. ఆ విధంగా అకడమిక్‌లైన్ వైపు మనం కొంతవరకు మెతకబడ్డాము. అనుకోవటం కాదు కాని 1992లో నాలుగు ప్రైవేట్ మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయాలనుకున్నప్పుడు సిద్ధాంతరీత్యా ఆరోజున సరస్వతిని మీరు బజారున పెట్టి విక్రయం చేస్తున్నారని ఆందోళన జరిపితే చివరికి ఆనాటి ముఖ్యమంత్రి జనార్ధన రెడ్డి గారి పదవి పోయేంతవరకు పోయింది. ఆనాడు ఆ కాలేజీలు రావటానికి వ్యతిరేకించకపోయివున్నట్లయితేఈపాటికి ఆ అకడమిక్ సైడ్ ఇంత ఇబ్బంది వుండేది కాదని నేననుకుంటున్నాను. నేను వైద్యున్ని కాకపోయినా మా ముఖ్యమంత్రి గారు వైద్యులు కాబట్టి వైద్య రంగాన్ని అనేక రీతుల్లో బలోపేతం చేయటానికి ప్రయత్నం చేస్తున్నారు. శ్రీకాకుళంలో, ఒంగోలులో మరియు ఆదిలాబాదులో మూడు వైద్య కళాశాలలను ఏర్పాటు చేయబోతున్నాము. ఈ మూడు మాత్రమేకాకుండా హైదరాబాదులోని చెస్ట్ హాస్పిటల్‌లో 750 పడకలతో కొత్తగా ఒక హాస్పిటల్ మరియు కాలేజీని ఏర్పాటు చేయబోతున్నాము. నిమ్స్ హాస్పిటల్‌ను రు.150 కోట్ల కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నాము. రెండు నర్సింగ్ కళాశాలు ఏర్పాటు చేశాము. ఇంకా చేయలనే ఆలోచన కూడా వున్నది. వైద్య రంగానికి సంబంధించినంతవరకు గతంలో కాదు ఇతర రాష్ట్రాలతో పోల్చుకున్నా చాలా ఎక్కువ స్టెప్స్ తీసుకున్నామని ధైర్యంగా చెప్పగలుగుతాను. వైద్య రంగానికి సంబంధించి డాక్టర్ల రిక్రూట్‌మెంటు, హాస్పిటల్ ఇవే కాకుండా అసలు బేసిక్ నీడ్స్ గురించి ఆలోచిస్తున్నాము. గ్రామీణ ప్రాంతాలలో1570 పిహెచ్‌సిలున్నాయి. వాటిలో సరియైన డాక్టర్లు లేరు. వుంటే పక్కనున్న టౌన్ నుంచి వారికి ఎప్పుడు దయ కలిగితే అప్పుడొస్తారు. మీరు కచ్చితంగా ఇన్ని గంటలు పని చేయాలని కఠినంగా వుండే పరిస్థితి లేదు. ఏమన్నా అంటే రిజైన్ చేసి వెళ్లిపోతామంటా రు. వాళ్లను బ్రతిమిలాడాల్సి వస్తుంది. ఈ పరిస్థితుల్లో మేం కడప, శ్రీకాకుళం, రేపు ఒంగోలులో ఏర్పాటు చేయబోయే మెడికల్ కాలేజీలకు పార్షియల్ అటానమీ ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నాము. అంటే డాక్టర్లను ఇక్కడ రిక్రూట్ చేసి ఎక్కడికైనా పొమ్మంటే పోయే పరిస్థితి లేదు కనుక ఒక జిల్లాలో ఏర్పాటు చేయబోయే మెడికల్ కాలేజీ ఏ యూనివర్సిటీలోకి వస్తుందో ఆ యూనివర్సిటీ పరిధిలో స్థానికంగా వున్న డాక్టర్లతో నెగోషియేట్ చేసి వారికి కాస్త తక్కువ ఇస్తామని ఒప్పించి అయినా సరే అక్కడివాళ్లనే అపాయింట్ చేసినట్లయితే వాళ్లకు కొంత కాన్‌సంట్రేట్ చేసే అవకాశముంటుందన్న పద్ధతిలో ఆయా కాలేజీలకు పార్షియల్ అటానమీ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాము. ఇక గ్రామీణ అత్యవసర ఆరోగ్య రవాణా సేవల్ని రాష్ట్రమంతటా విస్తరించి గ్రామీణులకు ఉచిత వైద్య సేవల్ని సులభంగా అందించే ఏర్పాటు చేశాము. ప్రస్తుతం 500 అంబులెన్సులు రోజుకు 2800 మందికి అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నాయి. సత్యం ఫౌండేషన్ సహకారంతో అంటే EMRI ద్వారా ఆరోగ్య సమాచారం, సలహాలు, సూచనలు అందించటం కోసం 104 ఫోన్ నెంబర్ ద్వారా చర్యలు తీసుకున్నాము. 104 ఫోన్ నెంబర్ ద్వారా అందించే వైద్య సేవల్ని టెలిమెడిసిన్ అని స్పష్టంగా చెప్పలేను కాని డయేరియా, హెడేక్, ఫీవర్ లాంటి చిన్న చిన్న వాటికి డాక్టర్ దగ్గరకు వెళ్లే శ్రమ లేకుండానే ఇంటిదగ్గర్నుంచే 104 టోల్‌ఫ్రీ ఫోన్ ద్వారా అక్కడున్న డాక్టర్‌ను గాని, స్టాఫ్ నర్స్‌ను కాని సంప్రదించి సలహా పొందవచ్చు. some how, బేసిక్ ట్రీట్‌మెంట్ కోసం పనికొస్తుంది కాబట్టి దాని ద్వారా అక్కడున్న డాక్టర్ లేదా నర్స్ ద్వారా తగిన అడ్వైజ్ తీసుకోవచ్చు. అంతేకాకుండా ఇవ్వాళ ఇంటి దగ్గర్నుంచే అవసరమైన వైద్యసలహాల కోసం ఈ టోల్ ఫ్రీ 108 ఫోన్ నెంబర్ పాపులర్ అయ్యింది. It can be called as a tele medicine. దానికి సంబంధించిన టెక్నాలజీ సత్యం ఫౌండేషన్‌కు చెందిన EMRI వాళ్లది. వాళ్లకు మనమే అంబులెన్స్ ఇస్తున్నాము. అందులోని ఎక్విప్‌మెంట్స్

ఇస్తున్నాము. నెలకు రు. 14000/-ల మెయింటెనెన్స్ ఇస్తున్నాము. ఎందుకైనా మంచిదని నెలకు రు. 4 వేలు రిపేర్లకోసం ఇస్తున్నాము. దానికి సంబంధించిన రికరింగ్ ఎక్స్పెండిచర్లో నూటికి 95 శాతం మనమే ఇస్తున్నాము. 108ను ఇన్వెంట్ చేసింది, ఆ టెక్నాలజీ వాళ్లదే కనుక పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ క్రింద మనం వాడుకుంటున్నాము. కొంతమంది మాట్లాడారు. మీ దగ్గర అంబులెన్సులున్నాయి కదా. వాటిని మీరే ఉపయోగించుకోవచ్చును కదా అన్నారు. నేను ఆరోగ్య శాఖ మంత్రిగా రెండు, మూడు సార్లు పని చేసే అవకాశమొచ్చింది. ఒకసారి నేను కర్నూలుకు వెళ్లినప్పుడు చూశాను. అక్కడి మెడికల్ కాలేజీ మరియు హాస్పిటల్కు సంబంధించి అంబులెన్సులు కాని, జీపులు కాని కార్లు కాని మొత్తం వాహనాలు 54 వున్నాయి. కాని అవన్నీ ఎట్ల వున్నాయంటే వాటినన్నింటినీ చెట్ల క్రింద వుంచారు. వాటిని రాళ్లు పెట్టో లేక కర్రలు పెట్టో లేపే పరిస్థితుల్లో వున్నాయి. అక్కడీ టీవీ ఛానల్ వాళ్లు ఆ విషయాన్ని కవర్ చేసే శారు. వాస్తవాలను మనం అంగీకరించాలి కదా? అట్లాగే వస్తున్న మార్పులను కూడా మనం గమనించాలి. ఆ టీవీ వాళ్లను అవన్నీ బాగా పని చేస్తున్నాయి అని బుకాయించలేము కదా? అందువల్ల వాటిని సక్రమంగా ఉపయోగించుకోవటానికి పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ క్రింద 108 టోల్ఫ్రీ ఫోన్ నెంబర్ ద్వారా ప్రజలకు అత్యవసర ఆరోగ్య సేవలు, వైద్య సలహాలు, సూచనలు అందించటం కోసం వినియోగిస్తూ వారికి కావలసిన సపోర్ట్ కూడా మేము ఇస్తున్నాము. అట్లాగే మండలానికి ఒకటి చొప్పున మినీ హాస్పిటల్ లాగా ఒక వ్యాన్లో బేసిక్ ట్రీట్మెంటు మరియు ప్రాథమిక టెస్టులు చేసేందుకు వీలుగా అవసరమైన సరంజామాతో మినీ హాస్పిటల్ లాంటి ఒక మొబైల్ వ్యాన్ పిహెచ్సి పరిధికి దూరంగా వున్న గ్రామాలకు నెలకు ఒక రోజు చొప్పున ప్రతి గ్రామానికి వెళ్లి గ్రామీణ ప్రజలకు వైద్య సేవలందించే విధంగా ఏర్పాటు చేశాము.

**రా.9.30**

మెడికల్ అండ్ హెల్త్కు సంబంధించినంత వరకు బడ్జెటరీ కేటాయింపులు ఎంత హెచ్చుగా చేశామో దయచేసి ఒకసారి పరిశీలన చేయమని కోరుతున్నాను. 2000-01 లో రూ. 1360 కోట్లు, 2001-02 సంవత్సరంలో రూ. 1433 కోట్లు, 2002-03 లో రూ. 1336 కోట్లు, 2003-04 లో రూ. 1452 కోట్లు, 2004-05 లో రూ. 1493 కోట్లు, 2005-06 లో రూ. 1625 కోట్లు, 2006-07 లో రూ. 1870 కోట్లు, 2007-08 రివైజ్డ్ ఎస్టిమేట్స్లో రూ. 2726 కోట్లు, 2008-09 లో బడ్జెటు ఎస్టిమేట్స్ రూ. 3369 కోట్లు కేటాయిస్తున్నాం . అంటే almost more than double. కనుక మనీ ప్రొవైడ్ చేయడంలో గానీ , ఎక్విప్ మెంట్ ఇవ్వడంలో గానీ, recruitment of doctors విషయంలో గానీ we are putting our maximum efforts. డాక్టర్లను ఏజన్సీ ఏరియాలో పెట్టాలని ఒక స్పెషల్ అడ్వర్టయిజ్మెంట్ ఇచ్చి వారికి ఒక ఆకర్షణీయంగా – మీరు ఒక రెండు సంవత్సరాలు ఇక్కడ పని చేయండి, then you will become eligible for going to P.G. Course అని చెప్పాం . సార్, మెడిసిన్ లో పి. జి. కోర్సు బయట చేయాలంటే లక్షలు కాదు, కోట్ల రూపాయల వరకు పోతోందని అంటున్నారు. అలాంటిది in service candidate గా, జీతం ఇచ్చి చదువుకోవడానికి అవకాశం కల్పించడమంటే ఇంత కంటె పెద్ద ఎట్రాక్షన్ ఏమి వుంటుంది సార్? ఇది కొంత పని చేస్తుందనే ఉద్దేశ్యంతో ఆ డాక్టర్సను రమ్మంటే అక్కడ కూడా sufficient గా రావడం లేదు, proper response లేదు. Walk-in-interviews కు పిలిస్తే కూడా రావడం లేదు. పిహెచ్సి లలో గానీ, కొత్తగా పెట్టిన మెడికల్ కాలేజీలలో గానీ డాక్టర్ల కొరత తీవ్రంగా వుంది. లేదని చెప్పడం కాదు . ఇక్కడ చదువుకున్న చాలా మంది విదేశాలకు వెళ్లి స్థిరపడుతున్నారు. వారిది తప్పని నేను అనను . ఎట్రాక్టివ్గా వారికి అక్కడ జీతాలు ఇస్తున్నారు, కొన్ని అవకాశాలున్నాయి కాబట్టి వాళ్లు వెళుతున్నారు. ఇక్కడ ప్రైవేటు హాస్పిటల్స్ కూడా గవర్నమెంట్ హాస్పిటల్స్లో ఇచ్చే జీతాలకన్నా ఎక్కువగా డాక్టర్స్కు ఇస్తున్నారు. ఆ ఎట్రాక్షన్ కూడా

వుంది. అందువల్ల డాక్టర్ల రిక్రూట్‌మెంట్ కోసం సకల ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ కూడా ఇంకా కొంత వెలితి ఉందనే మాట మనవి చేస్తున్నాను.

గుంటూరు, కర్నూలు, వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నాం . దయా కర్‌రావుగారికి ఇంట్రస్ట్ వుంది, హాస్పిటల్స్ పట్ల శ్రద్ధ తీసుకుంటారు. ఎవరికైనా సుస్తీ చేస్తే, వాళ్లు తన దగ్గరకు వచ్చినపుడు తీసుకెళ్లి వైద్యం చేయిస్తారు, అలాగే రాఘవరెడ్డి గారు కూడా . మాకు కనుమూరి బాపిరాజు అనే మెంబర్ వుండేవారు, పాపం ఆయన, ఆయన భార్య ఇద్దరూ కూడా – ఎవరైనా వాళ్ల నియోజకవర్గం నుంచి వస్తే ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించి పంపిస్తారు, కొందరికి ఆ రకంగా ఇంట్రస్ట్ వుంటుంది .

అధ్యక్షా, వ్యవసాయ రంగం గురించి చెప్పడానికి ఇక్కడ వ్యవసాయ శాఖామాత్యులు లేరు, ఆయన కౌన్సిల్‌లో వున్నారు. వారి ప్రియమిత్రులు కేశవ్‌గారు మాట్లాడుతూ, వ్యవసాయ శాఖామంత్రి వ్యవసాయమే మరచిపోయారు, అసలు వ్యవసాయంలో ఏమీ అభివృద్ధి లేదన్నారు. అది సత్యదూరమైన మాట, అది అబద్ధ మని అంటే మళ్లీ అన్‌పార్లమెంటరీ అవుతుందేమో, అలా అనను, సత్యదూరమైన మాట అంటున్నాను. చెప్పిన మాట ప్రకారం వ్యవసాయ రంగానికి నాలుగు సంవత్సరాలుగా అంటే కరెక్టుగా మూడు సంవత్సరాల పది మాసాల నుంచి ఉచిత విద్యుత్ ఇస్తున్నామా లేదా? ఈవిధంగా ఉచితంగా విద్యుత్ ఇవ్వడమన్నది రైతులకు, వ్యవసాయానికి తోడ్పాటు ఇవ్వడమా కాదా? రైతులు బకాయి పడిన వ్యవసాయ విద్యుత్ ఛార్జీలు సుమారు రూ. 1300 కోట్లు, కరెక్టుగా చెప్పాలంటే రూ. 1287 కోట్ల బకాయిలను మేము అధికారంలోకి రాగానే రద్దు చేశాం . ఇది ఎంత రిలీఫ్ ! అలాగే సహకార రుణాలను రీషెడ్యూల్ చేసి, సహకార సంస్థల నుంచి రైతులకు ఇచ్చే రుణాలపై వడ్డీ రేట్లను ఐదు శాతానికి తగ్గించాం . వాణిజ్య బ్యాంకులు వ్యవసాయ రంగానికి ఇచ్చే రుణా లపై కేంద్రంలో వున్న యుపిఏ ప్రభుత్వం ఏడు శాతానికి తగ్గించింది. వచ్చే సంవత్సరం రైతులకు పావలా వడ్డీకి వ్యవసాయ రుణాలు ఇవ్వాలని నిర్ణయించాం, అందుకోసం బడ్జెటులో రూ. 310 కోట్లు కేటాయించడం జరిగింది. ప్రధానమంత్రి ప్యాకేజీ క్రింద 16 జిల్లాలలో 2006 సంవత్సరం వరకున్న రుణాలపై వడ్డీని మాఫీ చేయడంతో బాటు రుణాలను రీషెడ్యూల్ చేయడం జరిగింది. ఈ పథకం క్రింద 45,86,115 మంది ప్రత్య క్షంగా లబ్ధి పొందుతారని అంచనా వేయడం జరిగింది. ఈ పథకం క్రింద రూ. 1850 కోట్ల వడ్డీ మాఫీ చేయడం జరుగుతోంది. 2003-04 వ సంవత్సరంలో రూ. 9019 కోట్లున్న వ్యవసాయ రుణాలు సగటున 26 శాతం వృద్ధి చెందుతూ, ప్రస్తుత సంవత్సరానికి రూ. 22650 కోట్లకు చేరుతాయి. గత ప్రభుత్వ హయాంలో సగటు వృద్ధి కేవలం 16 శాతం మాత్రమే, అలాంటిది ఈరోజు 26 శాతానికి పెరిగింది.

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం భారీగా బడ్జెటులో కేటాయింపులు చేస్తూ, అన్ని ప్రాజెక్టులను దశల వారీగా పూర్తి చేస్తాం . మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 15 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరు అందించింది. 2009 మార్చి నాటికి 16 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడంతోబాటుగా, మొత్తం 30 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు కు నీరు అందిస్తాం . 2003-04 సంవత్సరంలో 136. 97 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి వుంటే, మా ప్రభుత్వం చేపట్టిన వివిధ రైతు ప్రోత్సాహక చర్యల వల్ల ఈ సంవత్సరం లేటెస్ట్ అంచనాల ప్రకారం 199 లక్షల మెట్రిక్ టన్నులకు చేరు తుందని అంచనా . ఇప్పటికి 190 లక్షలకు వచ్చింది, రబీలో కొంత వస్తుంది. ఇంత వరకు ఇది మన రాష్ట్రంలో రికార్డు ప్రొడక్షన్. గత నాలుగు సంవత్సరాలుగా మన రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి సగటున 7.8 శాతం వృద్ధి చెందితే, టిడిపి 9 సంవత్సరాలు అధికారంలో వున్న కాలంలో సగటు వృద్ధి కేవలం 1.29

శాతం మాత్రమే.  గత నాలుగు సంవత్సరాలలో వ్యవసాయ రంగం ఆదాయం సగటున 8.31 శాతం వృద్ధి చెందితే, టిడిపి అధికారంలో వున్న 9 సంవత్సరాల కాలంలో సగటు వృద్ధి కేవలం 2.89 శాతం మాత్రమే.

అధ్యక్షా, మా ప్రభుత్వం చేపట్టిన పొలం బడి కార్యక్రమం .....  ఇంతకు ముందు మీరు నవ్వారు, పొలం బడి లేదు, ఏమీ లేదని.

శ్రీ పి. కేశవ్ ః  సార్, పొలం బాట లేదు . మంత్రిగారు వారానికి ఒకరోజు పొలం బాటకు వెళతామన్నారు, అక్కడే వారి సద్ది తింటామన్నారు, అయితే ఇప్పటికీ ఒక్కరోజు కూడా వెళ్లలేదు.

శ్రీ కె. రోశయ్య ః  కేశవ్, నేను ఒకరోజు ఆయన ఇంటికి వెళ్లినపుడు, మంత్రిగారు ఎక్కడున్నారని అడిగితే, పొలంలో వున్నారని చెప్పారు.  అప్పుడు నేను బయటకు వెళ్లి చూస్తే నిజంగా ఆయన పొలంలోనే వున్నారు.  అధ్యక్షా, మా ప్రభుత్వం చేపట్టిన పొలం బడి, రైతు చైతన్య యాత్రలు, ఆదర్శ రైతులు, సీడ్ విలేజ్ వంటి విస్తరణ కార్యక్రమాలు వ్యవసాయోత్పత్తులు బాగా పెరగడానికి దోహదపడ్డాయి.  వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలలో 50 శాతం వృద్ధి సాధించడానికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో 'రాష్ట్రీయ కృషి వికాస యోజన ' అనే పథకాన్ని అమలు చేయదలిచాం .  ఇందుకోసం బడ్జెటులో రూ. 439 కోట్లు కేటాయించాం .  అంతేగాకుండా రుణాలు మాఫీ చేశాం .  ఆ రుణాల మాఫీ సంతృప్తి ఇస్తుందని గానీ, రైతులకు అన్నీ సవ్యంగా జరుగుతాయనే భావన లేదు.  ఇక్కడ రైతాంగంలో ఒక భావన వుంది.  అది కొంత వరకు వాస్తవమే, కాదనడం లేదు.  న్యాయంగా, సకాలంలో ఎవరైతే వడ్డీతో సహా రుణాలు చెల్లిస్తున్నారో వారికి అన్యాయం జరుగుతోందనే భావన వుంది.  డబ్బు కట్టకుండా కాలం గడిపే వారికి, bad debts అంటేమే, వాళ్లందరికీ write off చేస్తున్నారనే భావన వుంది.  ఈ భావన తప్పని చెప్పడానికి వీలులేదు.  ఇది దృష్టిలో పెట్టుకుని, కట్టిన వాళ్లు కట్టని వాళ్లని కాకుండా రైతులందరికీ, వ్యవసాయానికి ఇతోధికంగా తోడ్పాటు ఎలా ఇవ్వాలని ఆలోచన చేస్తున్నాం .  కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పథకం మరొక రకంగా వచ్చింది.  ఇంకా రైతుకు ఏమైనా చేయగలమా, పంట పండిన తర్వాత, ప్రతి ఎకరానికి ఏమైనా ఇంత సబ్సిడీ లేదా బోనస్ కానీ ఇవ్వడానికి అవకాశం వుందా అని అనేక రకాలైన ఆలోచనలు కూడా చేస్తున్నామనే మాట మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, యస్టీ యస్సీ, బిసి, మైనారిటీలకు చెందిన విద్యార్థులందరికీ సంతృప్త స్థాయిలో (saturation) స్కాలర్‌షిప్పులు అందించాలన్నదే మా ప్రభుత్వ విధానం .  రాష్ట్రంలో వున్న యస్టీ, యస్సీ, బిసి హాస్టళ్ల స్థాయిని పెంచాలని నిర్ణయించాం .  వచ్చే ఆర్థిక సంవత్సరానికి మెస్ ఛార్జీలను 3 నుంచి 8 వ తరగతి విద్యార్థులకు 40 శాతం, 8 నుంచి 10 వ తరగితి విద్యార్థులకు 30 శాతం పెంచాలని నిర్ణయించాం .  హాస్టల్ విద్యార్థులకు రెండు జతల బట్టల స్థానంలో నాలుగు జతల బట్టలు అందించాలని నిర్ణయించాం .  వెనుకబడిన తరగతులు, అల్పసంఖ్యాక వర్గాల విద్యార్థులకు ట్యూషన్ ఫీజు రియాంబర్స్‌మెంట్‌ను యస్సీ, యస్టీ విద్యార్థులతో సమానంగా ఇస్తాం .  ప్రతి శాసనసభ్యుని నియోజకవర్గంలో బిసి కళాశాల విద్యార్థినులకు ఒక హాస్టల్ నిర్మించాలని నిర్ణయం తీసుకున్నాం .

గిరిజన ప్రాంతాలలో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములపై ఒక్కొక్కరికి నాలుగు ఎకరాల వరకు యాజమాన్య హక్కులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.  గత నాలుగు సంవత్సరాలలో నాలుగు విడతలుగా భూమి లేని నిరుపేదలకు భూమి పంపిణీ చేశాం .  వచ్చే సంవత్సరం నుంచి కిలో బియ్యం రెండు

రూపాయలకు అందిస్తాం . వచ్చే సంవత్సరం అంటే ఉగాది కొత్త సంవత్సరం నుంచి . అందుకోసం రూ. 1980 కోట్లు ఖర్చు చేస్తాం . దశల వారీగా ప్రతి శాసనసభ నియోజక వర్గంలో అనాధ శరణాలయం నెలకొల్పబోతున్నాం . అందుకోసం రూ. 23 కోట్లు కేటాయించాం .

అధ్యక్షా, ఇంతకు ముందు మిత్రులు ఫించన్ల గురించి మాట్లాడారు. ఈరోజు ఈ పింఛన్ల సంఖ్య పెరుగుతూ వుంది. గతంలో మీరు ప్రభుత్వంలో వున్న సమయంలో ఇవి సుమారు 18లక్షలు వుండేవి. ఈ రోజు ఆ సంఖ్య బాగా పెరిగింది. మార్చి 31 నాటికి ప్రభుత్వం లక్ష్యం ప్రకారం అవి 60 లక్షలకు చేరాలి.
రా.9.40

వేగంగా అర్హులందరికీ పెన్షన్స్ ఇస్తున్నాము. తమకు తెలుసు. ఇది వరకూ పెన్షన్స్ కావాలన్నా, వైట్ కార్డ్స్ కావాలన్నా సీలింగ్ ఉండేది. ఈ ఊరికి ఇన్ని వైట్ కార్డులని, ఇని ఓల్డేజ్ పెన్షన్స్ అని ఉండేవి. ఆ నెంబర్‌కి మించి ఇచ్చేవారు కారు. కొత్తవారికి ఉండేవి కావు. ఓల్డేజ్ సంఖ్య పెరిగింది. ఓల్డేజ్ పీపుల్ యం.ఆర్.ఓ దగ్గరకు వెళ్లి అయ్యా, నాకు వయసు వచ్చింది, ఆధారం లేదు, నాకు పెన్షన్ కావాలని అడిగితే, మీ ఊరిలో ఇదివరకూ పెన్షన్ ఉన్న వారు ఎవరైనా మరణిస్తే, ఆ పేరు అడిగి తీసుకురా, ఆ ఖాళీని నీతో భర్తీ చేస్తాము. అంతేకాని, కొత్తగా పెన్షన్స్ ఇవ్వమని అనేవారు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన డా.ఎన్. జనార్ధన్‌రెడ్డిచే అంతరాయం)

జనార్ధన్‌రెడ్డి గారు! మరీ సత్యదూరమైన మాటలు మాట్లాడబాకండి. ఆ విధంగా ఏ యం.ఆర్.ఓ అయినా చెబితే, అతని మీద ఎంక్వయిరీ చేయించకుండానే చర్య తీసుకొని తరువాత ఎంక్వయిరీకి ఆదేశిస్తాము. ఇప్పుడు కూడా ఉన్నారని చెబుతున్నారు. కమాన్, ఎవరో ఏ యం.ఆర్.ఓనో చెప్పండి.

(తెలుగుదేశం పార్టీకి చెందిన డా.ఎన్. జనార్ధన్‌రెడ్డిచే అంతరాయం)

ఓ.కె! ఏ అధికారి అయితే వాడే.

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి: సార్, హైదరాబాద్ సిటీలో ఎక్కడెక్కడ ఇచ్చారో చెప్పమనండి. ఇందిరమ్మ ఫస్ట్ ఫేజ్ కి సంబంధించి పెన్షన్స్ ఇస్తున్నారు. ఇప్పుడు మళ్లీ ఎవరైనా 65 ఏళ్ల కొత్తవాడు వస్తే, వాళ్లు ఏమని చెబుతున్నారు. ఏదైనా వేకెన్సీ వస్తే ఇస్తాము లేకపోతే లేదని చెబుతున్నారు. ఎవరైనా చస్తేనే ఇస్తామంటున్నారు. ఇందిరమ్మ కమిటీల పై ఇదే శాసనసభలో చర్చ జరిగింది. జె.సి దివాకర రెడ్డి గారున్నారు. ఆయన ఏమన్నారంటే, సెలక్షన్‌కి ఇందిరమ్మ కమిటీలకు ఏ విధమైన సంబంధం లేదని అన్నారు. కేవలం కాంగ్రెస్ వాళ్లనే సెలక్ట్ చేసి ఇస్తున్నారు. ముసలి వాడికి ఇవ్వడం లేదు. మేము నిరూపించడానికి సిద్ధంగా ఉన్నాము. ఫస్ట్ ఫేజ్, సెకెండ్ ఫేజ్ పెన్షన్స్‌కి సంబంధించి మహబూబ్‌నగర్‌లో డి.ఆర్.డి.ఏ ఆఫీసులో ఎన్ని పెన్షన్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయో చెప్పమనండి. వరంగల్‌లో 14 వేల మందికి తప్పుడు పెన్షన్స్ ఇచ్చారు. ఇవ్వాళ అంతా సక్రమంగా జరిగిపోతుందని చెప్పారు. మేము ప్రభుత్వాన్ని ఒక్కటే అడుగుతున్నాము. అర్హులందరికీ పెన్షన్స్, ఇళ్లు ఇస్తామని అంటున్నారు, ఆకాశమే హద్దు, సాచురేషన్ అని చెబుతున్నారు. ఎందుకు వివక్ష చూపిస్తున్నారు? తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారికి ఎందుకు ఇవ్వడం లేదు? అందరికీ ఇవ్వమని ప్రభుత్వం ఆదేశాలు ఇస్తుందా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : సార్, ఆదేశాలు ఇవ్వవలసిన పని లేదు. ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇళ్లు, పెన్షన్స్, వైట్ కార్డ్స్ విషయంలో పార్టీని క్రైటీరియాగా తీసుకొని ఇవ్వవలసిన పనిలేదని చెప్పాము. పేదరికం అర్హతగా తీసుకొని ఇవ్వమన్నాము. దీంట్లో కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ అని లేదు. మా ఊరిలో అర్హత ఉన్నప్పటికీ మా పార్టీ వాడికి ఇవ్వలేదని మీ దగ్గర సరైన ఇన్‌ఫర్మేషన్ ఉంటే నాకే లెటర్ రాయండి.

(తెలుగుదేశం పార్టీకి చెందిన డా.ఎన్. జనార్ధన్‌రెడ్డిచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దాంట్లో ఏమి ఇబ్బంది లేదులే!

శ్రీ కె. రోశయ్య: దేవేందర్ గౌడ్ గారు! మీరు హోం మినిస్టర్‌గా ఉన్నప్పుడు ఏదైనా విలేజ్‌కి వెళ్లినప్పుడు, వేరొక డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన రిప్రజెంటేషన్స్ అక్కడి వారు ఇస్తే మీరు సంబంధిత డిపార్ట్‌మెంట్‌కు పంపిస్తారా పంపించరా? మీకు ఇవ్వకూడదా? ఎట్లా అండీ? ఇంత అనుభవం ఉండి మీరు ఈ విధంగా మాట్లాడితే ఎట్లా?

(అంతరాయం)

నాకు పంపించండి. నేను ఎవరికి పంపించాలో వారికి పంపించి విచారణ చేయిస్తాను.

మిస్టర్ స్పీకర్: జనార్ధన్‌రెడ్డి గారు! మీకు ప్రాబ్లం ఉంటే పోనీ నాకు పంపించండి. నేను కన్సర్న్డ్ మినిస్టర్ గారికి పంపిస్తాను.

(సభలో నవ్వులు)

శ్రీ కె. రోశయ్య: సార్, పెద్దలు రంగారెడ్డి గారు డెట్ ఆఫ్ ది స్టేట్ రోజురోజుకీ పెరుగుతుంది అన్నారు. మనంతట మనం కావాలని అప్పు తెచ్చుకోడానికి అవకాశం లేదు. FRBF చట్టం 2005లో చేసుకున్నాము. అక్కడ ఒక సీలింగ్ ఉంది. చట్టం చేసుకున్న ఏ రాష్ట్రం వారికైనా సరే, FRBF చట్టం పాస్ చేసుకొని దానికి లోబడి పని చేసే వారికి ప్లానింగ్ కమీషన్ ఒక నిబంధన పెట్టింది. రాష్ట్ర స్థూల ఆదాయంలో 3%కి మించకుండా అప్పు తీసుకురావాలని నిబంధన ఉంది. 2009 మార్చి 31వ తేదీకి 3% కంటే మనకు తక్కువగానే ఉంది. మొత్తం స్థూలంగా అంకె చూసినప్పుడు వంద రూపాయలుంటే ఇవ్వాళ వెయ్యి రూపాయలు అవుతుంది. మేము యాభై రూపాయలిచ్చినప్పుడు అప్పుడున్న పరిస్థితులలో అదే ఎక్కువ, మీరు ఇప్పుడిస్తున్న 250 రూపాయలకంటే అది ఎక్కువే అని ఇందాక వాళ్లే చెప్పారు. ఒక పద్ధతి ప్రకారంగా డెట్స్ తీసుకురావడం జరుగుతుంది. అంతేకాకుండా, యాక్చువల్‌గా మనం అనుకున్న దానికంటే కొంత తక్కువ డెట్ బారో చేసి చేస్తున్నాము. అభివృద్ధి చేస్తున్న ఏ రాష్ట్రానికైనా కొన్ని పరిమితులుంటాయి. రెవెన్యూ డెఫిసెట్స్‌కి సంబంధించి మీకు బాగా తెలుసు. 2009 మార్చి 31 నాటికి జీరోకి తీసుకురావాలి. అయిదేళ్లు క్రమంగా ఫిస్కల్ మేనేజ్‌మెంట్ బాగుంటే, మన రాష్ట్రానికి 6,830 కోట్ల రూపాయలు ఉచితంగా కేంద్రం తోడ్పాటు ఇస్తుంది. ఆ తోడ్పాటుకు అందుకోడానికి మనం అర్హత సంపాదించుకున్నాము. 2009, మార్చి 31 అని కాదు. 2007, మార్చి, 31కే రెవెన్యూ సర్‌ప్లస్‌కి వచ్చాము. కాస్తో కూస్తో కాదు. 2,700 కోట్ల రూపాయలు. నిన్న ప్రెజెంట్ చేసిన బడ్జెట్‌లో చెప్పాను. 2007-2008 లో రెవెన్యూ సర్‌ప్లస్‌ను సాధించుకున్నాము. 2008-09 లో రెవెన్యూ డెఫిసెట్ తగ్గించుకోడానికి we are bound to achieve over progress. కేంద్రప్రభుత్వం

ఇస్తున్న incentive కి మనం అర్హత సంపాదించుకున్నాము. ప్రాపర్టీ, లయబిలిటీ రెండూ compare చేస్తే, వెనకటి పరిస్థితులు వేరుగా ఉన్నాయి. గతంలో రూపాయి అప్పుకు సరిపోయే ప్రాపర్టీస్ లేవు. ఇప్పుడు మేము గ్రాడ్యువల్‌గా efficient and effective management వల్ల ఆ రేషియో కూడా సంతృప్తికరంగా ఉంది. ఆ రేషియో 1:1 కాకుండా 1:1.01 కి తీసుకురాగలిగాము. నెట్ బారోయింగ్స్ ఇన్ క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ గురించి ఒకసారి ఫిగర్స్ చదివి వినిపిస్తాను. 1999 - 2000 లో నెట్ బారోయింగ్స్ 5,209 కోట్ల 2 లక్షల రూపయాలు దాంట్లో క్యాపిటర్ ఎక్స్‌పెండీచర్, ఎసెట్స్ క్రియేట్ చెయ్యడానికి 1992 కోట్ల 22 పైసలు మాత్రమే పెట్టడం జరిగింది, మిగతాది రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ క్రింద పోయింది. 2000-2001 లో 6,536 కోట్ల 92 లక్షల రూపాయలు బారో చెయ్యడం జరిగింది. దాంట్లో 2723 కోట్ల యాభై లక్షల రూపాయలు మాత్రమే క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ మిగతా 3900 కోట్ల రూపాయలు రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ క్రింద పోయింది. 2001-02 లో 6,841 కోటి 21 లక్షల రూపాయలు బారో చేస్తే, 3090 కోట్ల 96 లక్షల రూపాయలు మాత్రమే క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్, మిగతాది రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ క్రింద పోయింది. 2002-03 లో 7,590 కోట్ల 98 లక్షల రూపాయలు బారోయింగ్స్ అయితే క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ 3,796 క్లో 7 లక్షల రూపాయలు, 2003-04 లో నెట్ బారోయింగ్స్ 8,486 కోట్ల 93 లక్షల రూపాయలు, క్యాపిటల్ ఎక్‌పెండీచర్ 4250 కోట్ల 87 లక్షల రూపాయలు. మొత్తం అయిదేళ్లలో 34, 865 కోట్ల 11 లక్షల రూపాయలు బారోయింగ్స్ అయితే, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ 15 వేల 853 కోట్ల రూపాయలు.
రా.9.50

మా హయాంలో అనగా 2004-05వ సంవత్సరంలో నెట్ బారోయింగ్స్ 7622.93 కోట్లు అయితే క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ 5414.28 కోట్లు, అధక్షా, ఇప్పుడు చెప్పేవి కాస్త జాగ్రత్తగా సభ్యులు నోట్ చేసుకోవాలి. 2005-06లో నెట్ బారోయింగ్స్ 4014.34 కోట్లు కాగా క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ 7661.68 కోట్లు, 2006-07లో నెట్ బారోయింగ్స్ 5013.88 కోట్లు కాగా, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ 9904 కోట్లు, 2007-08లో రివైజ్డ్ బడ్జెట్ అంచనాల ప్రకారం నెట్ బారోయింగ్స్ 8466 .54 కోట్లు కాగా, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ 12,912.33 కోట్లు. అలాగే 2008-09లో బడ్జెట్ అంచనాల ప్రకారం నెట్ బారోయింగ్స్ 9705.14 కోట్లు అయితే క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌గా మేం ప్రపోజ్ చేసింది 17851.84 కోట్ల రూపాయలు. ఈ బడ్జెట్ వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కావున ఇది ఇప్పుడే కంప్లీట్ కాలేదు. కంప్లీట్ అయిన నాలుగు సంవత్సరాలలో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ నెట్ బారోయింగ్స్‌కన్నా ఎక్కువగా ఉంది. మా ప్రభుత్వం హయాంకన్నా ముందున్న సంవత్సరాలతో పోల్చి చూస్తే నెట్ బారోయింగ్స్ కంటె క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ తక్కువగా పెట్టారు కాబట్టి ఆ గుంతలను, ఎత్తుపల్లాలను సరిచేసుకుంటూ మరలా ఒక గౌరవప్రదమైన స్థాయికి ఈ ప్రభుత్వం చేరుకుందని మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

చాడ వెంకటరెడ్డిగారు లోకల్ బాడీస్‌కు ఇవ్వవలసిన అధికారాలు ఇవ్వలేదని, నిధులు కూడా తగినన్ని ఇవ్వవలేదని చెప్పారు. కళాకారులకు వృద్ధాప్య ఫించన్లు గురించి కూడా మాట్లాడారు. అందుకోసం 2008-09లో 494.54 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించాం.

పంచాయతీరాజ్ సంస్థలకు devolution ఆఫ్ పవర్స్‌కు సంబంధించినంతవరకు 73rd Constitution (Amendment) Act enlisted 29 subjects to be devolved to Panchayat Raj institutions, out of which initially 4 subjects which are of larger interest with the public in the rural areas

have been prioritized for devolution and orders were issued in respect of nine subjects devolving 40 functions involving the following subjects, wherein orders have already been issued devolving powers to Panchayat Raj institutions. 1) Agriculture including agriculture extension, 2) Animal husbandry, dairying, poultry, 3) Fisheries, 4) Health and sanitation including hospitals, primary health centres, dispensaries and family welfare, 5) Education including primary and secondary schools and adult and non-formal education, 6) Drinking water, 7) Poverty alleviation programme, 8) Woman and child welfare and 9) Social Welfare including welfare of handicapped and mentally retarded. After reviewing the operationalisation of G.Os., already issued, next course of action will be taken for devolving the other subjects. నేను సభలో లేని సమయంలో మిత్రులు అక్బరుద్దీన్ ఒవైసీగారు మాట్లాడారని మిత్రులద్వారా తెలిసింది. ఆయన ఇంగ్లీష్‌లో మాట్లాడితే నాకు అర్థమవుతుంది కానీ ఉర్దూలో మాట్లాడితే నాకు అర్థం కాదు. నాదగ్గర ఉన్న సమాచారమే పూర్తి సమాచారమని నేను అనను. నాకు ఇచ్చిన సమాచారాన్ని I will try to present. వారు ఖర్చు గురించి మాట్లాడారని తెలిసింది. 2007-08 లో 7288.33 కోట్ల రూపాయలు అదనపు ఖర్చు కింద పెట్టారు కదా, How do you meet అని తమరి ఉద్దేశం . Centrally sponsored and Central Aided Schemes including Finance Commission ద్వారా 1962.12 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. సర్దుబాట్ల ద్వారా 2976.24 కోట్ల రూపాయలు వస్తుంది. రెండూ కలిపితే 4938.68 కోట్ల రూపాయలు వస్తుంది. అది కాకుండా స్టేట్ ప్లాన్ స్కీం కింద మన రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టేందుకు అదనంగా 1181.12 కోట్లు కేటాయించాం. ప్రణాళికేతర వ్యయం కింద 1168.56 కోట్లు. రెండూ కలిపితే 2349.68 కోట్లు పెట్టాం. కొన్ని శాఖల్లో సేవింగ్స్ ఉన్నాయి. ఆ సేవింగ్స్ ద్వారా లేకపోతే సప్లిమెంటరీ డిమాండ్స్ అవసరంలేని చోట మనం సర్దుబాటు చేసుకోవలసింది 2348 కోట్లు. ఈ రాష్ట్రంలో సరుబాటు చేసుకొనే ఆస్కారం ఉంది. ఆ విశ్వాసంతోనే మేం ఆ మాట చెపుతున్నాం.

ఎస్సీ ఉపప్రణాళికకు పర్సెంటేజి ఆఫ్ టోటల్ ప్లాన్ మాన్‌డేటరీ 16.2 శాతం ఉంది. ప్రణాళికలో కేటాయించింది 8524.21 కోట్లు. పర్సంటేజీ ప్రకారం చూస్తే 17.56 శాతం వస్తుంది. ట్రైబల్ సబ్ ప్లాన్ పర్సంటేజికి కేటాయించవలసినది మొత్తం ప్రణాళికలో 6.6 శాతం ఉంది. కానీ మనం కేటాయించింది 3763.79 కోట్ల రూపాయలు కాగా పర్సంటేజీ చూస్తే 7.55 వస్తుంది. జాతీయ స్థాయిలో నిర్ణయించిన లక్ష్యాలకంటే అదనంగా మన రాష్ట్రంలో కేటాయించాం. ఇంకా పెంచవలసిన అవసరం ఉందనే మాట కూడా నేను అనుకుంటున్నాను. అలాగే మిగిలిన సంక్షేమ శాఖలకు కేటాయింపుల గురించి కొంతమంది సభ్యులు మాట్లాడారు. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి, షెడ్యూల్డు కులాల సంక్షేమానికి, మైనారిటీల సంక్షేమానికి తగిన నిధులు ఇవ్వలేదని చెప్పారు. ఆ శాఖకు ఉన్న అవసరాలు, డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ఇచ్చామని చెప్పలేం. మనకున్న వనరులను ఎంతవరకు వీలుంటే ఎంతవరకు చేయగలమో చూసి సహాయం చేసేదానికి మేం ప్రయత్నం చేశాం. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి సంబంధించి 2000-01లో 184 కోట్లు కేటాయిస్తే, 2001-02లో 206 కోట్లు, 2002-03లో 250 కోట్లు, 2003-04లో 340 కోట్లు కేటాయించాం. వారు ప్రభుత్వంలో ఉన్న ఆ నాలుగు సంవత్సరాలలో వారి సంక్షేమానికి కేటాయించింది 988 కోట్ల రూపాయలు. మేం అధికారంలోకి వచ్చిన తరువాత 2004-05లో 238 కోట్లు, 2005-06లో 327 కోట్లు, 2006-07లో 414 కోట్లు, 2007-08 బడ్జెట్ అంచనాల ప్రకారం 533 కోట్లు, మొత్తం కలిపితే 1512 కోట్ల రూపాయలు కాగా, వారి ప్రభుత్వ హయాంలో కేవలం 988 కోట్ల రూపాయలు కేటాయించారు.

సాంఘిక సంక్షేమ శాఖకు వారి ప్రభుత్వ హయాంలో 2444 కోట్ల రూపాయలు ఖర్చుపెడితే మా ప్రభుత్వం నాలుగేళ్ల హయాంలో 4151 కోట్ల రూపాయలు కేటాయించాం. గిరిజన సంక్షేమంకోసం వారు

నాలుగు సంవత్సరాలలో 1267 కోట్ల రూపాయలు కేటాయిస్తే మేం 2181 కోట్ల రూపాయలు కేటాయించాం. అల్పసంఖ్యాకవర్గాల సంక్షేమంకోసం వారు నాలుగేళ్ల కాలంలో 187 కోట్ల రూపాయలు కేటాయిస్తే, మేం మా ప్రభుత్వ నాలుగేళ్ల కాలంలో 277 కోట్ల రూపాయలు కేటాయించాం. మహిళాభివృద్ధి శాఖకు వారు 1246 కోట్ల రూపాయలు కేటాయిస్తే మేం 2451 కోట్ల రూపాయలు కేటాయించాం. ఆవిధంగా సంక్షేమ శాఖలన్నింటికీ వారు మొత్తం కేటాయించిది 6096 కోట్ల రూపాయలు కాగా, మేం 10578 కోట్ల రూపాయలు కేటాయించాం. ఏ రంగంలో చూసినా అభివృద్ధికి దోహదపడే దానికి మేం అందరికీ సహాయం చేసేందుకు ఉన్న అవకాశాలను మ్యాక్జిమం చేసున్నాం. ఇంకా అవసరమైనపుడు మాకు ఉన్న వెసులుబాటును బట్టి ఇంకా అధికంగా కూడా చేస్తున్నామని చెబుతున్నాను.

బీసీ సంక్షేమానికి చేసిన కేటాయింపులను కూడా సరిపోల్చి చెబుతాను. 2000-01లో బడ్జెట్ కేటాయింపులు 218.95 కోట్లు, 2001-02లో 227.49 కోట్లు, 2002-03లో 256.47 కోట్లు, 2003-04లో 257.80 కోట్లు కేటాయించారు.

(అప్పుడు మొత్తం బడ్జెట్ ఎంత ఉందో అది కూడా చెప్పమని డా.నాగం జనార్థనరెడ్డి అన్నారు)

బడ్జెట్ పెరగకపోతే అన్నీ ఎట్లా పెరుగుతాయి? జనార్థనరెడ్డిగారూ, మరలా నా పేరు తీశారని అనకండి. మీరు రెఫర్ చేశారు కాబట్టి అడుగుతున్నాను.

రా.10.00

టోటల్ బడ్జెట్ పెరిగితే తప్ప కేటాయింపులు ఎట్లా పెరుగుతాయి జనార్థన్‌రెడ్డి గారు?

(పర్సెంటేజీ చెప్పండని సభ్యులు శ్రీ నాగం జనార్థన్‌రెడ్డి అన్నారు)

టోటల్ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గత సంవత్సరం రు.80500 కోట్లు అన్నీ రకాలుగా ఆదాయం వస్తుందని, దాన్ని ఖర్చు పెట్టాలని శాసనసభ దగ్గర 2007-08 కి పర్మిషన్ తీసుకొన్నాం. 2008-09కి అంచనా ఆదాయం ఎంత వస్తుందనుకుంటే రు.100436 కోట్లు వస్తాయని అంచనా వేసుకొన్నాం. దాన్ని ఖర్చు పెట్టడానికి వివిధ పద్దులకు పెంచి మా శక్తి కొలదీ అభివృద్ధికి దోహదపడే రకంగా ప్రజా సంక్షేమానికి ఇతోధికమైన ప్రాధాన్యత ఉండే రకంగా ఈ రెండూ బ్యాలెన్సు చేసుకొని బడ్జెట్‌ను ప్రజెంట్ చేయడం జరిగింది. కనుక నేను మనవి చేసేదేమంటే ఈ బడ్జెట్ ప్రజలందరికీ మేలు చేకూర్చే బడ్జెట్. ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించే బడ్జెట్. కనుక నేను కోరేదేమంటే ఎవరెన్ని మాట్లాడినా వాటిని సలహాలుగా తీసుకొంటాను, నేను విమర్శలుగా తీసుకోవడం లేదు, మీ మంచి సలహాలను మనసులో పెట్టుకొని అమలు పరచేదానికి ప్రయత్నం చేస్తాను.

వెల్ఫేర్‌కు సంబంధించినంత వరకూ ఒక్క మాట గుర్తుపెట్టుకోవాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఎవరైనా కానివ్వండి అంటే మిగిలిన వారందరికి కూడా వస్తాయి. డైరెక్ట్‌గా వారికిచ్చిన కేటాయింపులు మాత్రమే కాకుండా పెన్షన్‌ల క్రింద ఇస్తున్నాం. ఎక్కువ శాతం ఈ వర్గాలకే 75 నుంచి 80 శాతం వరకూ చెందుతాయి. అలాగే ఆరోగ్యశ్రీ వల్ల, పావల వడ్డీ పథకం వల్ల కూడా ఈ వర్గాలకే వస్తాయి. NREGP క్రింద కూడా ఈ వర్గాలకే వస్తాయి. వైట్ కార్డులు కూడా వీరికే వర్తిస్తాయి. నేను మనవి చేసేదేమంటే నేరుగా ప్రోగ్రామ్‌ల పేరుతో ఖర్చు పెడుతున్నాం. హౌసింగ్ పట్టాల సరఫరా కానివ్వండి, రెండు రూపాయలకు కిలో బియ్యం వచ్చే ఉగాది నుంచి ఇస్తున్నాం. ఇవన్నీ డైరెక్ట్‌గా రూపాయలు, పైసలలో మనం లెక్క వేయలేం. కానీ రాష్ట్రం మొత్తం తీసుకున్న

డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌లో మేజర్ షేర్ అంటే 3/4 షేర్ పైన చెప్పిన వర్గాలకే చెందుతుంది. అది కూడా కలుపుకుంటే వారికి చాలా వరకూ న్యాయం చేసానని అనుకొంటున్నాను. ఇంకా ఎక్కడన్నా డెఫియన్సీ ఉంటే సంవత్సరంలో మాకు కలిగే అవకాశాన్ని బట్టి సర్దుబాటు చేసే దానికి ప్రయత్నం చేస్తామని మరొక్కసారి మనవి చేస్తూ దయచేసి ఈ Appropriation Bill ని ఆమోదించవలసిందిగా కోరుచున్నాను.

Andhra Pradesh Appropriation Bill, 2008

MR.SPEAKER: The Question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 2008(L.A.Bill No.21 of 2008) be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title

MR.SPEAKER: The question is:

"That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Andhra Pradesh Appropriation (No.2) Bill, 2008

MR.SPEAKER: The question is:

"That Andhra Pradesh Appropriation (No.2) Bill, 2008 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title

MR.SPEAKER: The question is:

"That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Andhra Pradesh Appropriation Bill, 2008

**Andhra Pradesh Appropriation (No.2) Bill, 2008**

SRI K.ROSAIAH: Sir, with your permission, I beg to move:

“That the Andhra Pradesh Appropriation Bill, 2008 and Andhra Pradesh Appropriation (No.2) Bill, 2008 be passed.”

MR.SPEAKER: Motion moved. The question is:

“That the Andhra Pradesh Appropriation Bill, 2008 and Andhra Pradesh Appropriation (No.2) Bill, 2008 be passed.”

(Pause)

The motion was adopted and the Andhra Pradesh Appropriation Bill, 2008 and the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2008 were passed.

MR.SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m. on Monday, the 31st March, 2008.

(The House adjourned at 10.05 p.m. to meet again at 8.30 a.m. on Monday, the 31st March, 2008.)